# తెలుగు వాచకం

(సెకండరీ స్థాయి)

205 (TELUGU)



జాతీయ సార్వత్రిక పాఠశాల - కొత్తఢిల్లీ

(మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ)

భారత ప్రభుత్వం

**National Institute of Open Schooling**

A-24-25, Institutional Area, Sector-62, NOIDA-201309 (U.P.)

# తెలుగు వాచకం

(సెకండరీ స్థాయి)


సంపాదక మండలి

ప్రధాన సంపాదకులు

**శ్రీ వి. కృష్ణమాచార్యులు**

విశ్రాంత సంచాలకులు- యస్.సి.ఇ.ఆర్.టి. - హైదరాబాద్

సహసంపాదకులు

**డా॥ వి.వి. యల్. నరసింహారావు**

విశ్రాంత సంచాలకులు ప్రాంతీయ కార్యాలయం

జాతీయ సార్వత్రిక పాఠశాల - హైదరాబాద్

**డా॥ దహగాం సాంబమూర్తి**

విశ్రాంత ప్రధానాచార్యులు

ప్రభుత్వ విద్యాకళాశాల - వరంగల్

**డా॥ ఎన్. ఎస్. రాజు**

ప్రాధ్యాపకులు

కేంద్రీయ విశ్వవిద్యాలయం - హైదరాబాద్

**శ్రీ జి. వేంకటస్వామి**

విశ్రాంత ఉపన్యాసకులు

యస్.సి.ఇ.ఆర్.టి. - హైదరాబాద్



**National Institute of Open Schooling**

A-24-25, Institutional Area, Sector-62,

NOIDA-201309 (U.P.)

Printed on 60 GSM NIOS Water Mark Paper.

© National Institute of Open Schooling

Reprint : November, 2015 (6,000 copies)

Published by the Secretary, National Institute of Open Schooling, A-24/25, Institutional Area, Sector-62, NOIDA-201309 and Printed at M/s I.G. Printers Pvt. Ltd. 104, DSIDC Complex, Okhla Indl. Area, Ph.-1, New Delhi - 110020

# రచయితల బృందం

డా॥ ఎ. జయంతి

శ్రీ యం.యల్. నరసింహం

కాశీనాథుని నాగేశ్వరరావు

డా॥ [illegible] లక్ష్మీనారాయణ శర్మ

డా॥ ఆర్ వేణు

డా॥ రమణ

డా॥ ముక్తేవిభారతి

డా॥ నిర్మల

శ్రీ రామాచార్యులు

# ముందుమాట

భారత ప్రభుత్వంవారి మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో దేశంలోని అన్ని వర్గాల వారికి విద్యావకాశాలను విస్తరించాలనే నిర్ణయంమేరకు 'జాతీయ సార్వత్రిక పాఠశాలల సంస్థ' ఆవిర్భవించింది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా ఎందరో బాలబాలికలకు, ఇతరులకు తాము నిలిపివేసిన చదువును కొనసాగించడానికి గత కొద్ది సంవత్సరాల నుండి విషయ ప్రణాళికలను రూపొందించి విద్యావంతులను చేయడానికి విస్తృత కార్యక్రమాలను చేపట్టింది.

ఈ నేపథ్యంలోనే జాతీయ విద్యావిధానం సిఫారసుచేసిన విద్యాప్రణాళికను దృష్టి యందుంచుకొని, సార్వత్రిక పాఠశాలల విద్యాప్రణాళికలను పునర్నవీకరించాలని సంస్థ నిర్ణయించింది. ఈ నిశ్చయంలో భాగంగా వివిధ బోధనాంశాలకు విషయప్రణాళికలను రూపొందించు క్రమంలో ప్రస్తుత తెలుగు భాషా విషయప్రణాళిను నవీకరించుటకు సిద్ధపడింది. ఈ నవీకరించిన విషయప్రణాళిక విద్యార్థుల అవసరాలు, అసక్తులు, పరిసరాలు మొదలైన అంశాలతోబాటు సాధారణ పాఠశాల విద్యావిషయప్రణాళికల నిర్మాణ ఉద్దేశాలతో సమతుల్యత సాధనను దృష్టియందుచుకొని రూపొందింపబడింది.

ప్రస్తుత తెలుగుభాషా విషయప్రణాళిక (Syllabus) ను సిద్ధంచేయుటలో కింది ఉద్దేశాలు ప్రాతిపదికలయ్యాయి.

ఈ విషయప్రణాళికను అధ్యయనం చేయుట ద్వారా విద్యార్థులు

- చతుర్విధభాషా నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.
- నిర్దిష్టమైన, నిర్దుష్టమైన భావవ్యక్తీకరణ చేస్తారు.
- భాషాసాహిత్యాలయందు మక్కువను పెంచుకుంటారు.
- వివిధ సాహిత్య ప్రక్రియలను పరిచయం చేసుకుంటారు.
- సముచితమైన మనోవైఖరులను పెంపొందించుకొని తెలుగుభాషను, తెలుగుభాషా సంప్రదాయాలను గౌరవిస్తారు.
- తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తిస్తారు. అభినందిస్తారు.
- తెలుగువారైనందులకు, తెలుగు వచ్చినందుకు గర్విస్తారు.
- తెలుగులో సృజనాత్మక రచన చేయగల శక్తిని పెంచుకుంటారు.
- మానవీయ విలువలను, సద్గుణాలను అలవరచుకుంటారు.
- జాతీయ సమైక్యతను, అంతర్జాతీయ భావనల విస్తరణకు కృషిచేస్తారు.

- సాహిత్యాన్ని ఆస్వాదించి రసానుభూతి చెందుతారు.
- విస్తృత పఠనం చేస్తూ భాషాభిరుచిని పెంపొందించుకుంటారు.

ఈ విషయ ప్రణాళికల తయారీలో పై ఉద్దేశాలతో బాటు భాష అభ్యసన కనిష్ఠ ప్రమాణాలుగా గుర్తించబడిన భావావగాహనం, ప్రాయోగిక వ్యాకరణం, స్వయం అధ్యయనం, భాషోపయోగం, శబ్దజాలంపై అధికారం అనే అంశాలను కూడా విద్యార్థుల్లో పెంపొందించేందుకు అనువైన పాఠ్యాంశాలను కూర్చుట జరిగింది.

**ఈ విషయప్రణాళికలో**

- రూపవైవిధ్యతగల పలు సాహిత్య ప్రక్రియల పరిచయం
- ప్రాచీన, అర్వాచీన రచయితలు చేసిన రచనల ఎంపిక
- విస్తృత అభ్యాసవేదికల నిర్మాణం
- ఆధునిక వ్యవహార భాషలో వివరణలు
- ప్రతిపాఠానికి భూమిక, రచయిత పరిచయం, కొత్తపదాల పట్టిక, బోధన ద్వారా సాధించాల్సిన అభ్యసన ఫలితాలు చేర్చుట జరిగింది.

వీటితోబాటు ఈ విషయప్రణాళికలో జాతీయ విద్యావిధానం (1986) విదాన కార్యాచరణ పత్రం (1992), నవీకృత విద్యాప్రణాళిక (NCERT) (2002) లు సిఫారసుచేసిన నవీకరించిన విద్యాప్రణాళికల్లోని మౌలిక లక్షణాలను దృష్టియందుంచుకొనుట జరిగింది. సార్వత్రిక పాఠశాల విద్యార్థుల అవగాహనాస్థాయి, అర్హనాస్థాయి నియత విద్యాసంస్థల్లో విద్య నభ్యసిస్తున్న వారి స్థాయికి ఏమాత్రం తీసిపోని విధంగా జాగ్రత్త వహించుట జరిగింది. సార్వత్రిక పాఠశాలల సంస్థ నిర్ణయం మేరకు స్త్రీలసాధికారత, శాస్త్రీయదృక్పథం, పర్యావరణ పరిరక్షణ, వసుధైక కుటుంబభావన, క్రీడలు, గిరిజన సంస్కృతి, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం మొదలైన అంశాలను కూడా ఈ ప్రణాళికలో చేర్చుట జరిగింది.

సెకండరీస్థాయి నియతవిషయ ప్రణాళికతో తులతూగే ఈ విషయ ప్రణాళికను రెండుభాగాలుగా విభజించుట జరిగింది. పద్యం, గద్యం కోసం వాచకం-1, ఉపవాచకంకోసం వాచకం-2గా కూర్చడమైంది.

ఇన్ని అంశాల సమాహారంగా రూపొందిన ఈ విషయ ప్రణాళికను

| | | |
|---|---|---|
| పద్యం | - 10 పాఠాలు | - 150 గంటలు (అధ్యయన కాలం) |
| గద్యం | - 15పాఠాలు | - 24గంటలు (అధ్యయన కాలం) |
| ఉపవాచకం | - 1 | - 75 గంటలు (అధ్యయన కాలం) |

బోధన, అధ్యయనం కోసం సిద్ధంచేయుట జరిగింది.

విద్యాక్షేత్రంలో అత్యంత ప్రభావకారియైన దృశ్యశ్రవ్య విధానానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ అయా పద్యగద్య ఉపవాచక పాఠాలకు సంబంధించిన సామగ్రితో ఒక పుస్తకాన్ని కూడా రూపొందించుట జరిగింది.

ఈ విషయ ప్రణాళిక అధ్యయనంలో భాగంగా అభ్యసన మూల్యాంకనం

- మౌఖికం - 10 మార్కులు
- నియోజనాలు - 10 మార్కులు (మూడు నియోజనాలిచ్చి, ఉత్తమమైన రెంటిని పరిగణనలోకి తీసుకోవాలి. 2 x 5 = 10 మార్కులు)
- కోర్సుచివరి పరీక్ష - 80 మార్కులు

ఇలా మొత్తం 100 మార్కులుగా ఉండాలని సూచించడమైంది.

ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించడానికి, ఆ ఫలితాలను మూల్యాంకనం చేయడానికి వీలుగా ప్రతిపాఠంలో భూమిక, రచయిత పరిచయం, పదపట్టిక, కీలక భావనలు-తాత్పర్యం, పాఠగత ప్రశ్నలు, పాఠాంత ప్రశ్నలు, పాఠ్యేతర అంశాలు, వ్యాఖ్య విశేషాంశాలను ఆధునిక ప్రామాణిక భాషలో (వ్యవహారికం) కూర్చడమైంది. విద్యార్థులకు ఆత్మీయమైన పాఠ్యాంశాల్లో పాఠగత వ్యాకరణాన్ని, సామాన్య వ్యాకరణాంశాల్ని ఏర్పికగా కూర్చుట జరిగింది. చదివినంతనే సులభంగా అర్థమయ్యే విధంగా పాఠాంత ప్రశ్నలకు, పాఠగత ప్రశ్నలకు సమాధానాలు రాసి ఆశించిన అభ్యసన ఫలితాలను విద్యార్థులు సాధించవచ్చు. అదనపు పాఠ్యాంశాలలో భాగంగా అపరిచిత పద్యం, గద్యం, కథాపూరణం, వ్యాసరచన, ఆత్మకథ, డైరీ, భాషాక్రీడలు మొదలగువాటిని చేర్చుట జరిగింది. వాచకంలోని ప్రతిపుటలో కింద ఒక సూక్తిని చేర్చుట జరిగింది. వీటినన్నిటినీ అధ్యయనం చేయుటద్వారా విద్యార్థులు భాషను సమర్థంగా అభ్యసించి నిత్యజీవితంలో దానిని దోషరహితంగా ఉపయోగించగలరనే విశ్వాసం ఉంది.

ఈ వాచకాలు ఆశించిన ప్రమాణాల సాధనకు తోడ్పడుతాయని ఆశిస్తూ...

- సంపాదకమండలి

# వందేమాతరం

-బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం...
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం - వందేమాతరం

**భావం :**

భారతమాతకు వందనం, తియ్యని నీటితో, కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైరుతో విలసిల్లే భారతమాతకు వందనం. రాత్రులు తెల్లని వెన్నెలలతో పులకిస్తూ విరబూసిన చెట్లతో శోభిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో, మాకు సుఖాలు కలిగిస్తూ వరాలనిచ్చే భారతమాతకు వందనం.

గమనిక : స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గీతం యావద్భారత దేశాన్ని ఉత్తేజితులుగావించింది. దీని స్వాతంత్ర్య విప్లవ గీతంగా భారతీయులందరూ గానం చేశారు. ఇది బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేక సింహగర్జనలా దేశమంతా మారుమ్రోగింది. దేశభక్తికీ, స్వాతంత్ర్యపిపాసకూ ఈ గీతం ప్రతీకగా నిలిచింది.

1. శ్రీదేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి రచించిన 'జయ జయ జయ ప్రియభారత జనయిత్రీ, దివ్యధాత్రి' అనే గేయాన్ని కూడా సేకరించి విద్యార్థులు కంఠస్థం చేయాలి. ప్రతి సమావేశంలో ఈ రెండు గేయాలను సుస్వరంతో పాడాలి.
2. డా॥ దాశరథి రచించిన 'తల్లి భారతి వందనం' అనే గేయాన్నికూడా సేకరించి చదవాలి.

# జాతీయ గీతము

జనగణమన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగ,
ఉచ్ఛల జలధి. తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిషమాగే!
గాహే తవజయ గాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# మా తెలుగుతల్లి

- శంకరంబాడి సుందరాచారి

మా తెలుగుతల్లికీ మల్లెపూదండ
మా కన్నతల్లికీ మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరులుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నా పాటలే పాడుతాం
జై తెలుగుతల్లీ! జై తెలుగుతల్లీ!

**ఉపాధ్యాయులకు సూచన :**

ఈ గీతాన్ని విద్యార్థులు లయబద్ధంగా పాడాలి.

# సారే జహాఁసె అచ్ఛా

- మహ్మద్ ఇఖ్బాల్

సారే జహాఁసె అచ్ఛా హిందూస్తాఁ హమారా
హమ్ బుల్ బులేఁ హై ఇస్‌కీ, యే గుల్ సితాఁ హమారా ॥
పరబత్ వో సబ్ సే ఊంఛా హమ్‌సాయా ఆస్‌మాఁ కా
వో సంతరీ హమారా! వో పాస్‌బాఁ హమారా ॥
గోదీమె ఖేల్‌తీ హైఁ ఇస్‌కీ హజారోఁ నదియాఁ
గుల్‌షన్ హై జిన్ కే దమ్ సే రష్ కె జినాఁ హమారా ॥
మజ్ మబ్ నహీఁ సిఖాతా ఆపస్‌మె బైర్ రఖ్‌నా
హిందీ హైఁ హమ్, వతన్ హైఁ హిందూస్తాఁ హమారా॥

**భావం**

ప్రపంచంలో ల్లా మన భారతదేశం ఉత్తమమైంది. ఇది మనకో ఉద్యానవనం. మన మిక్కడ బుల్బుల్ పిట్టలం. ఆకాశాన్నంటే ఆ మహోన్నత పర్వతం ఆ పక్కన మనకు కాపలాగా రక్షణగా నిలిచివుంది. ఈ దేశమాత ఒడిలో వేలాది నదులు ఆడుకుంటున్నాయి. ఈ నదీజలాలలతో వికసించిన పూదోటను చూసి స్వర్గమే అసూయపడుతున్నది. మతం పరస్పర వైరాన్ని బోధించదు. మనమంతా భారతీయులం. మన దేశం భారతదేశం.

# విషయసూచిక

పాఠం | పేజీ నెం.


1. సుభాషితాలు (నీతిపద్యాలు) వేమన, బద్దెన, మారద వెంకయ్య
2. రాయడం నేర్చుకుందాం
3. దేశభక్తి (దేశభక్తి గేయాలు) - గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు
4. భిన్నత్వంలో ఏకత్వం (జాతీయ సమైక్యత)
5. నీవేమైనా చేయగలవు (వచన గేయం)
6. శాస్త్రదృష్టి (శాస్త్రీయవ్యాసం)
7. ఎందుకు పారేస్తాను నాన్నా (కథ) - (చాసో) చాగంటి సోమయాజులు
8. మహేంద్రోదయం (ఆధునిక పద్యం) - దాశరథి కృష్ణమాచార్యులు
9. స్వభాష (భాషా సంబంధ వ్యాసం) - పానుగంటి లక్ష్మీనరసింహారావు
10. లలితకళలు (కళాసంబంధ వ్యాసం)
11. బాపూజీ (ఆధునిక పద్యం) - గుఱ్ఱంజాషువా
12. తాళ్ళపాక తిమ్మక్క (రచయిత్రి ప్రధాన వ్యాసం) - ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ
13. దుర్గాబాయిదేశ్‌ముఖ్ (స్త్రీప్రధానవ్యాసం)
14. శివతాండవం (గేయం) పుట్టపర్తి నారాయణాచార్యులు
15. గిరిజనులు - సంస్కృతి (గిరిజనజాతులపై వ్యాసం)
16. సీతాస్వయంవరం (ప్రాచీనపద్యం) - కుమ్మరి మొల్ల
17. విజయనగర సామ్రాజ్యం (ప్రాచీన నగర సంస్కృతి పై వ్యాసం) - సురవరం ప్రతాపరెడ్డి
18. క్రీడలు (క్రీడల సంబంధ వ్యాసం)
19. ప్రహ్లాదచరిత్రము (ప్రాచీనపద్యం) - బమ్మెర పోతన
20. కొంగ ఎండ్రి (గ్రాంధిక వచనం)- పరవస్తు చిన్నయసూరి
21. పర్యావరణ పరిరక్షణ (పర్యావరణ సబంధ వ్యాసం)
22. తుల్యభాగజననం (ప్రాచీన పద్యం) - శ్రీనాథుడు
23. ఎన్నికల భాగోతం (నాటిక)
24. సౌపర్ణోపాఖ్యానం (ప్రాచీన పద్యం) - నన్నయభట్టు
25. సమాచార సాంకేతిక విజ్ఞానం (ఆధునిక వ్యాసం)

## వివిధ పాఠాల్లో పొందుపరచిన అంశాలు

| పాఠం | సామాన్య వ్యాకరణం | అదనపు అంశాలు | పాఠ్యేతర అంశాలు |
|---|---|---|---|
| 1. సుభాషితాలు | | | పద్యభావాలు, చిత్రం చూసి వాక్యాలు రాయడం |
| 2. రాయడం నేర్చుకుందాం | వర్ణాలు | - | - |
| 3. దేశభక్తి - | - | - | గేయభావం,సంభాషణ - చిత్రం ఆధారంగా వాక్యాలు రాయడం |
| 4. భిన్నత్వంలో ఏకత్వం | భాషాభాగాలు | లేఖ-1 | పద్యభావం, సంభాషణరచన |
| 5. నీవేమైనా చేయగలవు | - | లేఖ-2 | అపరిచిత గీతం - గద్యం |
| 6. శాస్త్రదృష్టి | లింగం, వచనం, వాచకం, కళలు, దృతప్రకృతికాలు, విభక్తులు,క్రియలు ఔపవిభక్తులు, | - | అపరిచిత గీతం - గద్యం |
| 7. ఎందుకు పారేస్తాను నాన్నా | వాక్యం | లేఖ-3 | బాహ్యావలోకనం, వర్ణన, వాడుక భాష |
| 8. మహేంద్రోదయం | సంధులు, తెలుగు సంధులు | - | పరిచిత గద్యం, ఫోటో ఆధారిత రచన |
| 9. స్వభాష | - | లేఖ-4 | క్లుప్తీకరణ, సంభాషణ |
| 10. లలితకళలు | సంస్కృతసంధులు | - | చిత్రరచన, కళాకారులపై ఐదేసి వాక్యాలు |
| 11. బాపూజీ | సమాసాలు | - | పద్యభావం, దినచర్యరచన, ఉద్యోగానికి దరఖాస్తు |
| 12. తాళ్ళపాక తిమ్మక్క | శబ్దాలంకారాలు | | |
| 13. దుర్గాబాయిదేశ్‌ముఖ్ | - | - | అపరిచిత గద్యం |
| 14. శివతాండవం | అర్థాలంకారాలు | - | సంభాషణ, గళ్ళనుడికట్టు |
| 15. గిరిజనులు - సంస్కృతి | - | | పదాలు ఉపయోగించి వ్యాసం, అపరిచిత గద్యం, చిత్రాధారిత గద్యం రాయడం |
| 16. సీతాస్వయంవరం | ఛందస్సు, గణాలు, గురులఘువులు | - | అపరిచిత పద్యగద్యాలు, చిత్రకథ రాయడం |
| 17. విజయనగర సామ్రాజ్యం | - | - | అపరిచిత గద్యం, పద్యం, ఊరికథ |

| | | | |
|---|---|---|---|
| 18. క్రీడలు | - | - | - |
| 19. ప్రహ్లాదచరిత్రము | ఛందస్సు, వృత్తాలు జాతులు, ఉపజాతులు | - | అపరిచిత గద్యం |
| 20. కొంగ ఎంట్రి | వాక్య నిర్మాణం, | - | అపరిచితగద్యం, పదపట్టిక మనిఆర్డరు ఫారం, చిత్రకథ రాయడం |
| 21. పర్యావరణ పరిరక్షణ , | | | |
| 22. తుల్యభాగజననం | ఛందస్సు | - | పద్యపఠనం, అపరిచిత గద్యం |
| 23. ఎన్నికల భాగోతం | సంభాషణ | - | అపరిచిత గద్యం |
| 24. సౌవర్ణోపాఖ్యానం | - | - | - |
| 25. సమాచార సాంకేతిక విజ్ఞానం | - | - | - |

పాఠం-1

# 1.0 సుభాషితాలు

(నీతిపద్యాలు)

*- బద్దెన, వేమన, మారద వెంకయ్య, ఏనుగు లక్ష్మణకవి*

## 1.01 భూమిక

మన తెలుగు సాహిత్యంలో శతకాలకు ప్రత్యేక స్థానం ఉంది. కొందరు కవులు తమ ఇష్టదేవతలను స్తుతిస్తూ భక్తి శతకాలు రాశారు. మరికొందరు లోక వ్యవహారం, ధర్మం, నీతిని తెలపడానికి శతకాలు చెప్పారు. శతకంలో ఏ పద్యానికి ఆ పద్యమే ముక్తకం. దేనికదే పూర్తి భావాన్ని ఇస్తుంది. శతకంలో ప్రతి పద్యం చివర మకుటం ఉంటుంది. శతకంలో నూరులేక నూట ఎనిమిది పద్యాలుంటాయి. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి ఇలాంటి శతకాలను వల్లెవేస్తారు. వాళ్లు పెద్దవాళ్లయ్యాక ఆ పద్యాల్ని సందర్భాన్నిబట్టి ఉదాహరిస్తారు. శతకాలు పెద్దలు మనకిచ్చిన నీతి సూత్రాలుగా, మార్గదర్శకాలుగా ఉన్నాయి. ఇప్పటికీ కవులు కొత్తకొత్త శతకాలను రాయడం మనం చూస్తున్నాం. ఈ పద్యాలను చక్కగా చదివితే లోకజ్ఞానం కల్గుతుంది.

## 1.02 కవుల పరిచయం

**సుమతి శతకం రాసింది బద్దెన.** ఈయన భద్రభూపాలుడుగా ప్రసిద్ధుడు. బద్దెన 13వ శతాబ్దంవాడు. ఈయన సుమతి శతకం, నీతి శాస్త్రముక్తావళి అనే కృతులు రాశాడు. ఈ శతకం సంస్కృత, కన్నడ, ఆంగ్ల భాషల్లోకి అనువదింపబడింది.

సుమతి శతకంలోని పద్యాలు అనుప్రాసలతో, సులభశైలిలో ఉంటాయి. ఈ పద్యాల్లోని నీతి అందరకు సులభంగా అర్థం అవుతుంది. చదువుకున్న తెలుగువాళ్ళలో సుమతి శతక పద్యాలు రానివాళ్లు లేరు అనడం అతిశయోక్తికాదు.

**వేమన శతకం చెప్పింది యోగివేమన.** ఈయన 17వ శతాబ్దంవాడు. వేమన దేశసంచారం చేస్తూ తాను దర్శించిన అంశాలపై ఆశువుగా పద్యాలు చెప్పాడు. ఇవి ఆటవెలది ఛందంలో ఉన్నాయి. వేమన ప్రజాకవి. ఈయన చెప్పే సత్యాలు, సూక్తులు, మాటలు సామాన్యులకు సైతం అర్థం అవుతాయి. తేనెలొలికే తెలుగు పదాలతో, చక్కని దృష్టాంతాలతో పద్యాలు చెప్పేనైపుణ్యం ఈ కవి సొంతం. సంఘాన్ని సంస్కరించడానికి వేమన తన కవిత్వాన్ని ఆయుధంగా వాడాడు. ఈ కవి చెప్పిన అనేకమైన అంశాలు ఈనాటి మన సమాజానికి కూడా అతికినట్లుంటాయి.. సమాజంలోని అన్ని అంశాల్నీ ఆయన పరిశీలించినట్లు, ఈ శతకం నిరూపిస్తుంది.

**భాస్కరా!** అనే మకుటం గలది భాస్కర శతకం. దీన్ని మారద వెంకయ్య రాశాడు. ఈయన 17వ శతాబ్దం వాడని చెప్తారు. లోకరీతిని దృష్టాంతాల ద్వారా చెప్పడం వలన జనానికి ఈ పద్యాలు బాగా నచ్చుతాయి. భాస్కర శతకంలోని అంశాలు ఈనాటికీ పలువురి నోళ్ళలో నానుతున్నాయి. ఈ కవి సూర్యనారాయణుని భక్తుడు. అందువలన 'భాస్కరా!' అనే మకుటంతో శతకం రాశాడు. ఈ శతకంలోని పద్యాలు ఉత్పలమాల, చంపకమాల మొదలగు ఛందస్సుల్లో ఉన్నాయి. ఈ పద్యాలు అకారాది అక్షర క్రమంలో ఉండడం మనం గమనింపవచ్చు. ఈ కవి దృష్టాంతాలుగా లోకంలో జరుగుతున్న అంశాల్ని, పురాణకథాంశాల్ని స్వీకరించాడు. ఈ శతకం కవి (మారద వెంకయ్య) లోకజ్ఞతకు, పాండిత్యానికి నిదర్శనం. విద్యావంతులు ఈ శతకంలోని పద్యాల్ని, దృష్టాంతాలను తరచుగా ఉదాహరించడం మనం గమనించవచ్చు.

**భర్తృహరి** అనే రాజకవి, పండితుడు సంస్కృత భాషలో **సుభాషిత త్రిశతి** రాశాడు. ఈ సుభాషిత త్రిశతిని తెలుగులోకి చాలా మంది అనువదించారు. అలాంటి అనువాదాలలో ఏనుగు లక్ష్మణకవి చేసిన అనువాదం బాగుంది.

**ఏనుగు లక్ష్మణకవి** 17వ శతాబ్దం చివరివాడు. ఈయన రామేశ్వర మాహాత్మ్యం, విశ్వామిత్ర చరిత్ర, గంగామాహాత్మ్యం, నరసింహదండకం, కాళీదండకం, ఆదిత్య హృదయం, రామవిలాసం మొదలైనవి రాశాడు. ఏనుగు లక్ష్మణకవి ఆంధ్రీకరించిన సుభాషిత త్రిశతిలో 'నీతిశతకం' అనే భాగం చాలా ప్రజాదరణ పొందింది. ఈ పద్యాల్లో చెప్పిన నీతులు, నీతివాక్యాలు తెలుగు జాతీయాల్లాగా వాడబడుతున్నాయి. ఈ కవి ఉత్పలమాల, చంపకమాల, కందం, తేటగీతి మొదలైన ఛందస్సులలో పద్యాలు రాశాడు. ఈ పద్యాలు చక్కని సందేశాలనిస్తాయి.

## 1.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు
- శతక కవులిచ్చిన సందేశాలను గ్రహిస్తారు.
- ఈ పద్యాల్లోని లోకరీతిని ప్రస్తుత సమాజరీతితో పోల్చగలుగుతారు.

## 1.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| సుమతి | ఇమ్ముగ | మను | కల్ల |
| మహి | గిట్టు | వేము | సాధనము |
| ధర | రసజ్ఞత | నిరర్థకము | వదాన్యుడు |
| అంబుధి | వాంఛితము | గూఢము | పూరుషాళి |
| పూసెజ్జ | శాకము | శాల్యోదనము | అంబరము |
| భూరిమయాంగదము | | వాణి | |

## మూలపాఠం-1

### 1.05 మూలపాఠం-1

**అ) సుమతి శతకం పద్యాలు**

ఇమ్ముగ చదువని నోరును
అమ్మాయని పిలిచి అన్నమడుగని నోరున్
తమ్ముల పిలువని నోరు
కుమ్మరి మను ద్రవ్వినట్టి గుంటర సుమతీ! 1

ఇమ్ముగ = బాగుగా
మను = మట్టి, మన్ను
సుమతి = మంచి మనస్సు, మంచిమతి

వినదగు నెవ్వరు సెప్పిన
విని నంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ! 2

వేగపడు = తొందరపడు
కల్ల = అబద్ధం
మనుజుడు = మనుష్యుడు
మహి = భూమి

**ఆ) వేమన శతకం పద్యాలు**

తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి?
పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా!
విశ్వదాభిరామ వినుర వేమ! 3

గిట్టు = నశించు

అనగ ననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తీయనుండు
సాధనమున పనులు సమకూరుధరలోన
విశ్వదాభిరామ వినుర వేమ! 4

అతిశయిల్లు = రాణించు, బాగుపడు
వేము = వేప
సాధనం = అభ్యాసం
సమకూరు = జరుగు, లభించు
ధర = భూమి

చిత్తశుద్ధి గలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువగాదు
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత?
విశ్వదాభిరామ వినుర వేమ! 5

చిత్తం = మనసు
శుద్ధి = పరిశుభ్రం · స్వచ్ఛత
కొదువ = తక్కువ

## పాఠగత ప్రశ్నలు -1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. అమ్మను ఆప్యాయంగా పిలువని నోరు దేనితో సమానం? ( )
అ) తోలుతిత్తి ఆ)కుమ్మరి తవ్విన మట్టిగుంట ఇ)బొమ్మ ఈ)మట్టి

2. కల్ల-నిజము తెలిసిన మనిషి ఎవరు? ( )
అ)నీతిపరుడు ఆ)బుద్ధిలేనివాడు ఇ)అవినీతిపరుడు ఈ)జిత్తులమారి

3. చెదలు ఎక్కడ పుడుతుంది? ( )
అ) మట్టిలో ఆ)చెట్టులో ఇ)పుట్టలో ఈ)ఇంటిలో

4. 'విశ్వదాభిరామ వినుర వేమ!' అని శతకం చెప్పిందెవరు? ( )
అ) బద్దెన ఆ)వేమన ఇ)మారన ఈ)భాస్కరుడు

5. పనులు ఎలా సమకూరుతాయి? ( )
అ)మంత్రాలతో ఆ)పూజలతో ఇ)సాధనంతో ఈ)అదృష్టంతో

**జవాబులు** : 1-ఆ, 2-అ, 3-ఇ, 4-ఆ, 5-ఇ.

## 1.06 మూలపాఠం - 2

**ఇ) భాస్కర శతకం పద్యాలు**

*రసజ్ఞత = భావం గ్రహించి ఆనందించగలగటం*
*నిరర్థకము = పనికిరానిది*
*సంయుతులు = కూడినవారు*
*మెచ్చుడం = ఇష్టపడటం*
*పదనుగ = ఒప్పుగా*
*ఇంపు = రుచి, అందము*
*భాస్కరా = ఓ సూర్యుడా!*

చం॥ చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణ సంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా! 6

*వదాన్యుడు = దాత*
*పరోపకారం = ఇతరులకు ఉపకారం*
*అంబుధి = సముద్రం*
*మేఘుడు = మేఘరాజు*
*జలంబులు = నీరు*
*వాంఛితము = కోరిక*
*సమస్తము = మొత్తము, సకలము*
*ఇంపెసలార = ఒప్పుగా*

ఉ॥ దానము సేయగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో
నైన పరోపకారమునకై యొక దిక్కున దెచ్చియైన నీ
బూనును; మేఘు డంబుధికి బోయి జలంబులదెచ్చి యీయడే
వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా! 7

### ఈ) సుభాషితాలలోని పద్యాలు

మ॥ ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూసెజ్జపై
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం
బొకచో బొంత ధరించు, నొక్కకతరిన్ యోగ్యాంబర శ్రేణి; లె
క్కకు రానీయడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్ 8

ఒకచో = ఒకచోట
పవ్వళించు = పండుకొను
పూసెజ్జ = పూలపాన్పు
ఉత్కృష్ట = మంచి
శాలి + ఓదనం = వరి అన్నం
యోగ్య = విలువైన, మేలైన
అంబరం = వస్త్రం
శ్రేణి = వరుస, మొత్తం

ఉ॥ భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదు పుష్పసుగంధ జలాభిషేకముల్
భూషలుగావు పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్ 9

భూషలు = సొమ్ములు, ఆభరణాలు
మర్త్యులు = మానవులు
తారహారములు = ముత్యాల దండలు
పవిత్రవాణి = మంచిమాట
భూరి = గొప్ప
వాగ్భూషణం =మాటలో అలంకారము
కేశపాశము = వెంట్రుకల కొప్పు
సుగంధ = మంచి వాసనగల

ఉ॥ విద్యనిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్యయశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్యనెరుంగనివాడు మర్త్యుడే 10

నిగూఢ = రహస్యముగ దాచబడిన
గుప్తము = దాచబడినది
భోగకరి = భోగములనిచ్చునది
యశస్సు = కీర్తి
విత్తము = ధనము
నృపాలుడు = రాజు
పూరుషాళి = పురుషుల సమూహం
మర్త్యుడు = మానవుడు

## పొరగల ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. రసజ్ఞతలేని చదువు' ఎలాంటిది? ( )

అ) అర్థవంతమైనది ఆ)నిరర్థకమైనది ఇ)తగినది ఈ)నేర్వదగినది

2. కింది వారిలో వదాన్యుడు ఎవరు? ( )

అ) మేఘుడు ఆ) వాయువు ఇ) నీరము ఈ) అగ్ని

3. సుఖదుఃఖాలను లెక్కించక కృషిచేసేవారెవరు? ( )

అ)సోమరి ఆ)కార్యసాధకుడు ఇ)అవివేకి ఈ)బలశాలి

4. నిగూఢ గుప్తమగు విత్తము ఏది? ( )

అ)సొమ్ములు ఆ)భూమి ఇ)ఖనిజసంపద ఈ)విద్య

5. పవిత్రవాణి - అనే పదానికి అర్థం. ( )

అ) తాతమాట ఆ) సూటిమాట ఇ) పెద్దమాట ఈ) మంచిమాట

**జవాబులు** : 1-ఆ, 2-అ, 3-ఆ, 4-ఈ, 5-ఇ.

## 1.07 కొన్ని పద్యాలకు ప్రతిపదార్థాలు

*చం॥ చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా*
*చదువు నిరర్థకంబు గుణ సంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం*
*బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం*
*పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!*

భాస్కరా = ఓ భాస్కరుడా
చదువు + అది = చదువు
ఎంతన్ కల్గిన = ఎంతయున్నా
రసజ్ఞత = రసహృదయం, రసాన్ని తెలుసుకొనేశక్తి
ఇంచుక = కొంచెము
చాలకున్నన్ = చాలకపోయినచో లేకపోతే
ఆ చదువు = అట్టి చదువు
నిరర్థకంబు = అర్థము లేనిదౌతుంది
గుణసంయుతులు = గుణముగల్గినవారు, మంచివారు
మెచ్చరు ఎచ్చటన్ = ఎక్కడకూడా మెచ్చరు
పదనుగ = ఒప్పుగా
మంచికూర = మంచిదైన (రుచికరమైన) శాకము
నలపాకము = నలుడనే రాజుచేసిన వంటవలె
చేసిననైనన్ = చేసినాకూడా
అందున్ = ఆ కూరలో (దానిలో)
ఇంపు + ఒదవెడున్ = రుచికల్గించెడు
ఉప్పు లేక = లవణం లేకపోతే
రుచి = రుచి
పుట్టగనేర్చునటయ్య = ఎలావస్తుందయ్యా, ఎలాపుడుతుందయ్యా('పుట్టదు' అని భావం)

*ఉ॥ దానము సేయగోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో*
*నైన పరోపకారమునకై యొక దిక్కున దెచ్చియైన నీ*
*బూనును; మేఘు డంబుధికి బోయి జలంబులదెచ్చి యీయడే*
*వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా!*

భాస్కరా = ఓ భాస్కరుడా
దానముచేయగోరిన = దానంచేయాలని కోరుకున్న
వదాన్యునకు = (దానంచేయాలని కోరుకున్నవాడు) దాతకు
ఈయగ = ఇచ్చుటకు
శక్తిలేనిచోనైన = శక్తి లేకపోతే కూడా
పర + ఉపకారమునకు + ఐ = ఇతరులకు ఉపకారం (చేయాలనే కోర్కెతో) చేయుటకు
ఒకదిక్కునన్ = ఏదో దిక్కునుండి
తెచ్చియైనన్ = తెచ్చైనా
ఈ పూనును = ఇవ్వడానికి సన్నద్ధుడౌతాడు
మేఘుడు అంబుధికిన్ = మేఘుడు సముద్రానికి
పోయి = వెళ్ళి
జలంబులన్ = నీటిని
తెచ్చియీయడే = ఇస్తాడుగదా!
వాన = వర్షం
సమస్తజీవులకు = అన్ని ప్రాణులకు
వాంఛితము + ఇంపు + ఎసలార = కోరిక తీరునట్లుగా

*మ॥ ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూసెజ్జపై*
*నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం*
*బొకచో బొంత ధరించు, నొక్కకతరిన్ యోగ్యాంబర శ్రేణి; లె*
*క్కకు రానీయడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్*

ఒకచో = ఒకచోట
నేలను = నేలపై
పవ్వళించు = పడుకుంటాడు
ఒకచో = ఒకచోట
ఒప్పారు = ఒప్పుగా కనబడతాడు
పూవు సెజ్జపైన్ = పూలపాన్పుపై
ఒకచో = ఒకచోట
శాకములు + ఆరగించున్ = కూరలు తింటాడు
ఒకచోన్ + ఉత్కృష్ట = ఒకచోట శ్రేష్ఠమైన
శాలి ఓదనంబు = శాలి అనే అపురూపమైన ధాన్యంతో వండిన అన్నాన్ని
ఒకచో = ఒకచోట
బొంతధరించున్ = (చిరిగిపోయిన, మాసిపోయిన గుడ్డల్ని కలిపి కుట్టిన ముతక వస్త్రము) లాంటిది కట్టుకుంటాడు

ఒక్క+ ఒక్క = ఒక్కొక్క

తరిన్ = సమయంలో

యోగ్య+ అంబరశ్రేణి = శ్రేష్ఠమైన అందమైన బట్టలు

కార్యసాధకుడు = పనిని సాధించేవాడు

దుఃఖంబున్ = విచారాన్ని

సుఖంబున్ = సుఖాన్ని

మదిన్ = మనస్సులో

లెక్కకు రానీయుడు = లెక్కపెట్టడు

*ఉ॥ భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్*
*భూషిత కేశపాశ మృదు పుష్పసుగంధ జలాభిషేకముల్*
*భూషలుగావు పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి వా*
*గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్*

మర్త్యునకు = మానవునకు

భూరిమయ + అంగద = సంపదలతో నిండిన (కూడిన) భుజకీర్తులు, ('వంకీ'లు. భుజాలకి ధరించేవి)

తారహారముల్ = ముత్యాలదండలు

భూషలు కావు = అలంకారాలు కావు

భూషిత = అలంకరించబడిన

కేశపాశము = జుట్టుముడి (కొప్పు, జెడ)

మృదు = మెత్తనైన

పుష్పసుగంధము = పూల సువాసనతో కూడిన

జల + అభిషేకముల్ = నీళ్ళతో చేసిన అభిషేకాలు, పన్నీటి స్నానాలు

భూషలు కావు = అలంకారాలు కావు

పురుషుని = మగవాణ్ణి

పవిత్రవాణి = శ్రేష్ఠమైన మాట

భూషితుజేయు = అలంకరింపజేస్తుంది

వాక్ + భూషణమే = మాట అనే అలంకారమే

సుభూషణము = మంచి అలంకారము

భూషణముల్ = ఇతర అలంకారాలు

అన్నియున్ = అన్నీ

నశియించును = నశిస్తాయి

ఉ॥ విద్యనిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్యయశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్యనెరుంగనివాడు మర్త్యుడే

విద్య = చదువు
నిగూఢ గుప్తము = రహస్యంగా దాగియున్న
విత్తము = ధనము
పూరుషాళికిన్ = పురుషులందరికీ
రూపం = అందమైన శరీరం
విద్య = చదువు
యశంబు = కీర్తి (కల్గించేది)
భోగకరి = భోగాలను కల్గించేది
విదేశబంధుడున్ = విదేశాల్లో చుట్టం వంటిది
విద్య = చదువు
విశిష్టదైవతము = గొప్పదైన, శ్రేష్ఠమైన దేవత
విద్యకు = చదువుకు
సాటి = పోలికయైన (సమానమైన)
ధనంబు లేదు+ఇలన్ = ధనము ఈ లోకంలో లేదు
విద్య = చదువు
నృపాల = రాజుల (చేత)
పూజితము = పూజింపబడేది
విద్య = చదువును
ఎఱుంగనివాడు = తెలియనివాడు
మర్త్యుడే = మానవుడేనా (మానవుడికి చదువు మిక్కిలి ముఖ్యం అని భావం)

## 1.08 తాత్పర్యాలు - కీలకభావనలు

**ఒకటో పద్యం** : ఓ మంచి మనసుగలవాడా! చక్కగా చదువలేని నోరు, అమ్మా అని ప్రేమతో పిలువని నోరు, అనురాగంతో తమ్ముళ్లను పిలువని నోరు ఎందుకూ పనికిరావు. అవి కుమ్మరి మన్ను కోసం త్రవ్విన గుంటల వంటివి.

**రెండో పద్యం** : ఓ మంచి మనసుగలవాడా! ఎవ్వరు చెప్పినా, దానిని శ్రద్ధగా వినాలి. వినిన తర్వాత ఆ విన్న దానిని గురించి లోతుగా ఆలోచించాలి. దానిలోని మంచి, చెడు తెలుసుకోవాలి. అలా నిదానంగా వివేకంతో ఆలోచించి మంచి చెడ్డలను (సత్యాసత్యాలను) తెలుసుకొనేవాడే నీతిమంతుడు.

**మూడో పద్యం:** ఓ వేమనా! తల్లిదండ్రులను ప్రేమతో పోషించలేని కొడుకు పుట్టినా, గిట్టినా ఒకటే. పుట్టలోని చెదలు పుట్టినా, గిట్టినా ఏం ప్రయోజనం? అలాంటి కొడుకు కూడా చెదలవలె నిష్ప్రయోజనమే.

**నాల్గో పద్యం:** ఓ వేమనా! అభ్యాసం చేస్తూ ఉంటే రాగం (సంగీతం) బాగా వస్తుంది. వేపాకు కూడా రోజూ తినడం అలవాటు చేసుకొంటే క్రమంగా అది చేదు అనిపించదు. అలాగే ఏదైనా పనిని సాధించాలంటే, అలుపులేని సాధన, కృషి చెయ్యాలి. అప్పుడే మన లక్ష్యాలు నెరవేరుతాయి.

**ఐదో పద్యం:** ఓ వేమనా! మంచి మనసుతో పుణ్యం చేస్తే, అది కొంచెమే అయినప్పటికీ ఫలితం బాగా ఉంటుంది. మహావృక్షం అయిన మఱ్ఱికూడా చిన్న గింజనుంచే వస్తుంది గదా!

**ఆరో పద్యం:** ఓ భాస్కరా! ఎంత చదువు నేర్చినా రసజ్ఞత లేకపోతే అది ఎందుకూ పనికిరాదు. అలాంటి విద్యను గుణవంతులు మెచ్చరు. నలుని వంటి వంటవాడు నేర్పుగా కూరను చేసినా, ఆ కూరలో ఉప్పు వేయకపోతే రుచి రాదుగదా!

**ఏడో పద్యం:** ఓ సూర్యుడా! దానగుణంకలవాడు తనదగ్గర సొమ్ములేకున్నా దానం చేయడం మానడు. ఎక్కడి నుంచి అయినా కావలసిన సొమ్మును తెచ్చి, అర్థులకు (అడిగినవారికి) దానం చేస్తాడు. మేఘుడు సముద్రం వద్దకు వెళ్లి నీటిని గ్రహించి తెచ్చి జీవరాశికి వానగా ఇవ్వడం లేదా!

**ఎనిమిదో పద్యం:** కార్యం సాధించాలని కృషి చేసే వ్యక్తి ఒక్కొక్కప్పుడు నేల మీద పడుకోవచ్చు, ఒక్కోసారి పూలపానుపు పైన పవ్వళించవచ్చు, ఒకసారి ఆకులు, కాయలు తిని ఉండవచ్చు, ఒక్కోసారి మంచి వరి అన్నం తినవచ్చు. ఒకసారి చిరిగిన బొంతను ధరించవచ్చు. ఒక్కొక్కసారి మంచి వస్త్రములు వేసుకోవచ్చు. ఏది ఏమైనా తన లక్ష్యం సాధించడమే ఆ వ్యక్తికి ముఖ్యం. అన్నం, వస్త్రం, నిద్ర వంటివాటిని అంతగా పట్టించుకోడు. కార్యసాధనకు దీక్ష, కృషి అవసరం.

**తొమ్మిదో పద్యం:** మానవులు అందంకోసం ధరించే ఆభరణాలు నిజమైన అందాన్ని ఇవ్వలేవు. మంచి జుట్టు, పూలు, సుగంధద్రవ్యాలు, పన్నీటి స్నానాలు, అలంకారాలు అందం ఇవ్వవు. వ్యక్తిని నిజంగా అలంకరించేవి, అందంగా చూపేవి అతని పలుకులే. మిగిలిన భూషణములు అన్నీ నశిస్తాయి. కాబట్టి మంచి మాటలే మంచి అలంకారాలుగా రాణిస్తాయి.

**పదో పద్యం** : విద్య రహస్యంగా దాచబడిన సొమ్ము (డబ్బు). అందం ఇస్తుంది, కీర్తిని తెస్తుంది. సుఖాలను ఇస్తుంది. విద్య గురువులాగా తోడ్పడుతుంది, కొత్త ప్రదేశాలలో బంధువులా తోడ్పడుతుంది. విద్య దైవంతో సమానం. విద్యగల వాళ్లు రాజులు కూడా పూజిస్తారు. అటువంటి విద్యతో పోల్చదగిన ధనం ఏదీ లేదు. కనుక విద్య నేర్వనివాడు మానవుడే కాదు.

## 1.09 పారగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

అన్నము + అడుగని - అన్నమడుగని - ఉత్వసంధి

కొంచెము + ఐన - కొంచెమైన - ఉత్వసంధి

ఇంపు + ఒదవెడు - ఇంపొదవెడు - ఉత్వసంధి

పర + ఉపకారము - పరోపకారము - గుణసంధి

శాలి + ఓదనం - శాల్యోదనం - యణాదేశసంధి

జల + అభిషేకముల్ - జలాభిషేకముల్ -సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

తల్లిదండ్రులు - తల్లి మరియు తండ్రి - ద్వంద్వ సమాసం

మల్లీవృక్షం - మల్లీ అనేపేరుగల వృక్షం - సంభావనాపూర్వపద కర్మధారయం

మంచి కూర - మంచిదైన కూర - విశేషణపూర్వపద కర్మధారయం

నృపాల పూజితము - నృపాలురచేత పూజింపబడునది - తృతీయా తత్పురుషసమాసం

యోగ్యాంబర శ్రేణి - యోగ్యమైన అంబరముల యొక్కసమూహం - షష్ఠీతత్పురుషసమాసం

కేశపాశము - కేశముల యొక్కపాశము - షష్ఠీతత్పురుషసమాసం

పవిత్ర వాణి - పవిత్రమైన వాణి (వాక్కు) - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

సుభూషణము - సు (మంచి)దైన భూషణము - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

**ఇ) ప్రకృతులు - వికృతులు**

అంబ - అమ్మ

పుణ్యము -పున్నెము

గుణము - గొనము

కార్యము - కర్జము

**ఈ) వ్యుత్పత్త్యర్థాలు**

1. అంబుధి - నీటికి నెలవైనది - సముద్రము
2. నృపాలుడు - నరులను పాలించువాడు - రాజు
3. పుత్రుడు - తల్లిదండ్రులను పున్నామ నరకం నుండి రక్షించువాడు - కుమారుడు

## 1.10 వ్యాఖ్య - విశేషాంశాలు

అ) బద్దెన సుమతి శతకాన్ని కంద పద్యాల్లో రాశాడు. ఇతని శైలి సులభంగా ఉంటుంది. సామాన్య జనులకు సైతం తెలిసిన పలుకుబళ్లు, ఉదాహరణలు, పోలికలు ఇవ్వడం ఈ కవి ప్రత్యేకత.

ఇక్కడ ఇచ్చిన మొదటి పద్యంలో కవి నోటి ప్రయోజనం చెప్పాడు. నోరు మంచిదైతే ఊరు మంచిది ఔతుంది గదా! మనిషి తన వాళ్లను ఆప్యాయంగా (నోటితో) పిలవాలి. అలా ఆప్యాయత చూపకపోతే, ఆప్యాయంగా పిలవకపోతే, ఆ నోరు మట్టి గుంట లాంటిది అని కవి చెప్పాడు. మనం దీనిలోని నీతిని గ్రహించి, మన నోళ్లతో మంచి మాటలు మాట్లాడాలని తెలుసుకోవాలి. అయిన వారిని అనురాగంతో పిలవాలి.

రెండో పద్యంలో కవి తొందర పనికిరాదనే నీతిని చాటాడు. ఎవరు చెప్పినా, దాన్ని శ్రద్ధగా వినాలి. విన్న వెంటనే అనాలోచితంగా ఆవేశం ప్రదర్శించగూడదు. తాను విన్నదాన్ని గురించి బాగా ఆలోచించాలి. వివేకంతో నిజం, అబద్ధం తెలుసుకోవాలి. ఆ తర్వాతే తగిన నిర్ణయం తీసుకొని, ఆపై తగిన చర్య తీసుకోవాలి. ముఖ్యంగా చాడీలు చెప్పేవాళ్ల మాటలు విని తొందరపడవద్దు అని కవి చెప్పాడు.

ఆ) వేమన ఆటవెలది పద్యాల్లో శతకం చెప్పాడు. నిత్యం జనం అనుభవంలో ఉండే దృష్టాంతాలను పద్యం మూడో పంక్తిలో చెప్పడం ఈ కవికి అలవాటు. ఈ దృష్టాంతాలు సామెతలుగా మారిన సందర్భాలు కూడా ఉన్నాయి. వేమన తేటతెలుగు పదాలతో, తేలికైన శైలిలో పద్యాలు చెప్పాడు.

వేమన చెప్పిన (ఈపాఠంలో ఇచ్చిన పద్యాల్లో) మొదటి పద్యంలో కొడుకుల కర్తవ్యం గురించి చెప్పాడు. తనను కని, పెంచి పెద్దజేసిన తల్లిదండ్రుల మీద అనురాగం, ప్రేమ లేని పుత్రులు చెదలవంటి వాళ్లని కవి చెప్పాడు. తల్లిదండ్రుల్ని ప్రేమానురాగాలతో పోషించే పుత్రులే మంచి వారని కవి భావం. ఇప్పటి సమాజంలో కొడుకులు తమ తల్లిదండ్రుల్ని నిర్లక్ష్యం చేయడం మనం చూస్తున్నాం. అది మంచిదికాదు. మనుషులు అందరూ కవి చెప్పిన భావాన్ని గుర్తించి, తమ కన్నవారిపట్ల మన్నన, మర్యాద చూపాలి.

రెండో పద్యంలో కవి, మనం ఏదైనా పనిని పలుమార్లు చేస్తూంటే అది బాగా అలవడుతుంది అని చెప్పాడు. అభ్యాసం ద్వారా కష్టమైన పనుల్ని తేలికగా చేయవచ్చు. అభ్యాసం అలవాటుగా మారుతుంది. కనుక కష్టమని భయపడిగాని ఈ పని నాకు రాదు అని గాని భావింపక దీక్షతో పలుమార్లు చేసిన దానినే చేస్తూ ఉంటేనే లక్ష్యాన్ని సాధించగలం. చేదైన వేపాకు కూడా రోజూ తింటూ ఉంటే కొంత కాలానికి చేదు అనిపించదుగదా! లక్ష్యాల్ని సాధించడానికి పరిశ్రమ, అభ్యాసం అవసరం అని మనం గుర్తించాలి.

వేమన మూడో పద్యంలో మంచి మనసుతో మనం పనులు చెయ్యాలి అని చెబుతున్నాడు.

మఱ్ఱి విత్తనం చాలా చిన్నదిగా ఉంటుంది. కానీ దానిలోంచి పుట్టే మొక్క మహావృక్షం అవుతుంది. చిన్న విత్తనం నుంచి పెద్దచెట్టు వచ్చినట్లు మంచి మనసుతో చేసిన పని యొక్క ఫలితం గొప్పగా ఉంటుంది. మనం ఏపనినైనా చిత్తశుద్ధితో చేస్తే మంచి ఫలితాలు సాధించగలం అని గ్రహించాలి.

ఇ) మారద వెంకయ్య అనే కవి భాస్కర శతకాన్ని రచించాడని తెలుసుకున్నాం. లోకజ్ఞత ఈ పద్యాల్లో మనకు దర్శనమిస్తుంది. కవి లోకంలోని దృష్టాంతాలను తన రచనలో వాడాడు. ఈ దృష్టాంతాలు జనానికి తెలిసినవే. అందువలన ఈ పద్యాలు జనానికి చేరువ అయ్యాయి. ఈయన ఉత్పలమాల, చంపకమాల అనే వృత్తాలలో శతకం రాశాడు.

భాస్కర శతకం నుంచి తీసుకొన్న మన పాఠంలోని తొలిపద్యంలో చదువుకు రసజ్ఞత అవసరం అనే అంశం నొక్కిచెప్పాడు కవి. రసజ్ఞత అంటే సానుభూతితో భావాన్ని గ్రహించి ఆనందించగలగటం, వివేకంతో అర్థం చేసికోవడం, తరచి చూడడం అని గ్రహించాలి. విద్యకు పరమార్థం వివేకం. పాకశాస్త్రంలో ప్రవీణుడైన నలుడు కూరవండినా, దాన్లో తగినంత ఉప్పు వెయ్యాలి. ఉప్పులేని కూర రుచిగా ఉండదు అనే సత్యం మనందరికీ తెలుసు. రసజ్ఞత లేని చదువు ఉప్పులేని కూరవంటిది. కనుక మనం ఎంత చదువు చదివినా, ఎన్ని డిగ్రీలు సాధించినా రసజ్ఞత లేకపోతే అవన్నీ నిరర్థకమే! మన చదువు సార్థకం కావాలి అంటే మనకు రసజ్ఞత కూడా ఉండాలి.

భాస్కర శతకంలోని రెండో పద్యంలో కవి దాత గొప్పదనాన్ని చెప్తున్నాడు. దానం చేయడమే దాతగుణం. దాతవద్ద ఏమీ లేకున్నా, పేదరికంతో ఉన్నా, ఎవరైనా వచ్చి 'దేహి' అన్నప్పుడు, అడిగిన వాళ్ల కోరికలు తీర్చడానికి దాత వెనుకాడడు. ఎక్కడి నుంచి ఐనా తెచ్చి అర్థులకు అడిగింది ఇస్తాడు. ఇదే దాత యొక్క గొప్పదనం. దీనికి కవి చక్కని దృష్టాంతం చెప్పాడు. మేఘుడు సముద్రానికి వెళ్లి నీటిని ఆవిరి రూపంలో గ్రహించి, మోసుకొని వచ్చి, నీటికోసం నిరీక్షించే జీవరాశికి వానరూపంలో ఇస్తున్నాడు. ఇలా పరోపకారం చేసే గొప్ప వ్యక్తులు మన సమాజంలో కూడా ఉన్నారు.

ఈ) భర్తృహరి సుభాషిత త్రిశతిని ఏనుగు లక్ష్మణకవి కూడా ఆంధ్రీకరించాడని తెలుసుకున్నాం. ఏనుగు లక్ష్మణకవి చేసిన అనువాదం జనాదరణ పొందింది. సంస్కృతం నుంచి అనువదించడం మూలాన కొన్ని సంస్కృత సమాసాలు పద్యాల్లో కనిపిస్తాయి. పండితులు ఈ పద్యాల్ని తరచుగా ఉదాహరిస్తుంటారు. ఏనుగు లక్ష్మణకవి అనువాదం స్వతంత్రరచనగానే కనిపిస్తుంది. ఈ కవి వాడిన పలుకుబళ్లు తెలుగు జాతీయాలుగా వాడుతున్నారు.

సుభాషితాల్లోని మొదటి పద్యం కార్యసాధకుడి దీక్షను చెప్తుంది. లక్ష్యాన్ని సాధించడమే తన కర్తవ్యం అని శ్రమించే వ్యక్తిని, ఇతరమైన ఇబ్బందులు, అడ్డంకులు ఏమీ చేయలేవు. వాటిని చూచి ఈ వ్యక్తి వెనుకాడడు. దీక్షాపరుడు తాను తినేతిండి, ధరించే వస్త్రం, పడుకొనే మంచం తదితర విషయాలను దృష్టిలో ఉంచుకోడు. అతని దృష్టి లక్ష్యంపైనే ఉంటుంది. మనం

కూడా ఏదైనా సాధించదలిస్తే, ఈతని వలెనే మిగిలిన వాటిని పరిగణించక దీక్షతో శ్రమించాలి. లక్ష్యాన్ని సాధించడమే పరమావధిగా తలచాలి. అలా కృషి చేస్తే ఫలితం సాధించవచ్చు. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అంటారు గదా!

సుభాషితాలలోని రెండోపద్యం మాట యొక్క గొప్పదనాన్ని తెలుపుతుంది. వ్యక్తులు అందంగా కనిపించడానికి తాపత్రయ పడడం సహజం. అందంగా కనిపించడానికి బంగారు ఆభరణాలు ధరిస్తారు, వెంట్రుకలను సాగసుగా అమర్చుకుంటారు, పరిమళ ద్రవ్యాలు పూసుకుంటారు, కొందరు పన్నీటి స్నానాలు కూడా చేస్తారు. ఇలా అందంగా కనిపించడానికి అలంకరించు కొనేవాళ్లు, ఆ అలంకారాలన్నీ నశిస్తాయని తెలుసుకోరు. పైపై మెరుగులన్నీ నశించేవే. మనిషికి నిజమైన అలంకారం అతని వాణి (మాట) మాత్రమే. మంచి మాటలే మనిషికి నిజమైన అందాన్ని ఇస్తాయి. ఇది చిరకాలం ఉంటుంది. అని కవి చెప్పాడు. 'వాగ్భూషణమే సుభూషణము' అన్నది నిజం. కనుక మనుష్యులు ఇలాంటి నిజమైన అలంకారాన్నే ధరించాలి. అంటే చక్కగా, పవిత్రంగా (కల్మషంలేకుండా) మాట్లాడాలి అని గ్రహించాలి. మంచి మాటలనే భూషలు పొందడానికి కృషి చెయ్యాలి.

ఇక మూడో పద్యంలో కవి విద్యయొక్క గొప్పదనం చెప్తున్నాడు. మనిషికి విద్య ధనం, అందం, కీర్తి, సుఖాలనిస్తుంది, గురువు కూడా. కొత్తచోట బంధువులా తోడ్పడుతుంది అని చెప్తూ అలాంటి విద్య దైవమే అంటాడు కవి. విద్య దైవం వంటిది అనడంలో విద్యయొక్క గొప్పదనం కవి చెప్పకనే చెప్పాడు. అలా మనుష్యులు తమకు సర్వస్వమైన విద్యను సాధించాలి గదా! దొంగలు దోచలేని ధనం విద్య. రాజులు సైతం విద్యావంతుల్ని పూజిస్తారు. అలాంటి గౌరవం ఇచ్చే విద్యను నేర్వడం మన కర్తవ్యం. మరి విద్యరాని వ్యక్తి బ్రతికి ఉన్నా, చనిపోయిన వానితో సమానం, జీవచ్ఛవం అని అర్థం.

## 1.11 పాఠాంత ప్రశ్నలు

**(అ) కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. సుమతి శతకం రచించిన కవి ( )

అ) మారన ఆ)వేమన ఇ)బద్దెన ఈ)భర్తృహరి

2. 'పుట్టలోని చెదలు పుట్టదాగిట్టదా' అన్న కవి ( )

అ)బద్దెన ఆ)వేమన ఇ)భర్తృహరి ఈ)మారన

3. వేమన శతకం ఏ ఛందస్సులో ఉన్నది? ( )

అ) ఆటవెలది ఆ)తేటగీతి ఇ)ఉత్పలమాల ఈ)ద్విపద

4. భాస్కర శతకం రచించిన కవి ( )

అ) బద్దెన ఆ)వేమన ఇ)మారన ఈ)ఏనుగు లక్ష్మణకవి

5. 'అంబుధి' అనే పదానికి అర్థం ( )

అ) పర్వతం ఆ)అడవి ఇ)ఆకాశం ఈ)సముద్రం

6. 'విద్యనెరుంగని వాడు మర్త్యుడే' అన్న కవి ( )

అ) వేమన ఆ)బద్దెన ఇ)మారన ఈ)ఏనుగులక్ష్మణకవి

**ఆ) కింది ఒక్కొక్క ప్రశ్నకు ఇరవై మాటల్లో జవాబు రాయండి.**

1. కుమ్మరి మన్ను తవ్విన గుంట వంటి నోరు ఏది?
2. పుత్రుడు ఎలా ఉండాలి?
3. ఏ చదువు నిరర్థకము?
4. మేఘుడు వదాన్యుడు అని చెప్పడానికి కారణం ఏమిటి?
5. మానవులకు నిజమైన అలంకారం ఏది? వివరించండి.

**ఇ) కింది ఒక్కొక్క ప్రశ్నకు యాభై మాటల్లో జవాబు రాయండి.**

1. వదాన్యుల గొప్పతనం ఏమిటి?
2. కార్యసాధకుడు ఏంచేస్తాడు?
3. విద్య యొక్క గొప్పదనం రాయండి?
4. 'భూషలుగావు మర్త్యులకు' అనే పద్యభావాన్ని రాయండి.
5. శతకాల లక్షణాలేవి?

**ఈ) కింది ఒక్కొక్క ప్రశ్నకు వంద మాటల్లో జవాబు రాయండి.**

1. మీ పాఠ్యాంశంలోని భాస్కరశతక పద్యాల ద్వారా నీవు గ్రహించిన అంశాలేవి?
2. ఏనుగు లక్ష్మణకవి చెప్పిన సుభాషితాలను గురించి రాయండి?
3. ఇద్దరు శతక కవులను గురించి, వాళ్ల రచనలను గురించి రాయండి?

**ఉ) కింది ఒక్కొక్క పదాన్ని ఉపయోగించి ఒక్కొక్క సొంత వాక్యం రాయండి.**

పరోపకారము ..........................................................................................

కార్యసాధకుడు ......................................................................................

పవిత్రవాణి ..........................................................................................

విశిష్టము...............................................................................................

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.**

1. అమ్మా యని ...................................... అన్నమడుగని నోరు
2. కని కల...................................... తెలిసిన మనుజుడే పో నీతిపరుడు
3. అనగనగ ...................................... మతిశయిల్లుచునుండు
4. మేఘుడంబుధికిపోయి......................................దెచ్చియీయడే
5. లెక్కకు రానీయడు......................................దుఃఖంబున్, సుఖంబున్ మదిన్.

**ఋ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

6. విద్య................................గుప్తమగు విత్తము (నిగూఢ / ప్రగాఢ)
7. పురుషుని................................భూషితుజేయు (సువాణి / బవిత్రవాణి)
8. విద్య నృపాల................................ (పూజితము / గౌరవము)
9. నలపాకము చేసిననైన నందునింపాదవెడినుప్పులేం................................పుట్టదు. (రుచి / వాసన)
10. వాన................................జీవులకు వాంఛిత మెప్పసలార భాస్కరా! (పరతత్వ సమస్త)

## 1.12 పాఠ్యేతర అంశాలు

**అ) కింది పద్యం చదివి, దాని భావం రాయండి.**

గంగి గోవుపాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తిగలుగు కూడా పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం : ..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఆ) కింది పద్యం చదివి భావం రాయండి.

బలవంతుడ నాకేమని
పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
బలవంతమైన సర్పము
చలిచీమల చేతచిక్కి చావదె సుమతీ!

భావం : ..............................................................................

..............................................................................

..............................................................................

..............................................................................

..............................................................................

ఇ) కింది చిత్రాన్ని చూచి పదివాక్యాలు రాయండి.



పాఠం-2

# 2.0 రాయడం నేర్చుకుందాం

## 2.01 భూమిక

విద్యావంతులం అనిపించుకోవాలంటే ముందుగా మనం నేర్చుకోవలసింది చదవడం, రాయడం. అక్షరాభ్యాసం చేయించి పిల్లలను బళ్ళో వెయ్యటం మనకు తెలిసిందే కదా! అక్షరాలు దిద్దబెట్టడం అంటే రాయడం, చదవడం, నేర్పటమే. బాగా చదువుకున్నవాళ్లు తమ జ్ఞానాన్ని పుస్తకాల ద్వారా అందజేస్తారు. అటువంటి పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. ఆ పుస్తకాలను ఉపయోగించుకోవడానికి మనం చదవడం నేర్చుకోవాలి. పుస్తకాలు చదువుతుంటే పుస్తకాల్లో ఉండేవి కూడా మనం మాట్లాడుకునే మాటలేనని మనకు తెలుస్తుంది. మరి మాటలకూ రాతకూ ఏమిటి సంబంధం? 'మాట్లాడడం' అంటే? భాష ఎందుకుంది? రాత ఎందుకుంది? రాయడం ఎట్లా నేర్చుకోవాలి? మొదలైన విషయాలను గురించి ఈ పాఠంలో తెలుసుకుందాం.

## 2.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు....

- భాష అంటే ఏమిటో, భాష ప్రయోజనాలు ఏమిటో గ్రహిస్తారు.
- మాట్లాడడం, రాయడం అంటే ఏమిటో గ్రహిస్తారు.
- మాటలకూ, రాతకూ ఉన్న సంబంధాన్ని తెల్సుకుంటారు.
- రాయడంవల్ల కలిగే ప్రయోజనాలు గ్రహిస్తారు.
- రాయడం అలవడటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను క్రోడీకరిస్తారు.

## 2.03 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| ఇంద్రధనుస్సు | ప్రకటించడం | వ్యక్తపరచడం |
| సముదాయం | బంధువులు | పరిమితి |
| బ్రహ్మాండం | అక్షరం | స్థిరత |
| ప్రాచీనులు | కట్టుబాటు | దోషాలు |
| అతిశయిల్లు | అలవరచు | ఆకళింపు |
| సమకూరు | సాధన | |

## 2.04 మూలపాఠం:1

### భాష అంటే ఏమిటి?

మూగవాళ్ళు = మాటలు రానివాళ్ళు
వయస్సు = ఈడు, ప్రాయం

మనం మాట్లాడేది భాష. మాట్లాడుతున్నాం అంటే భాషను ఉపయోగిస్తున్నామన్నమాట. మూగవాళ్ళు తప్ప మాట్లాడడం రానివాళ్ళు ఉండరు కదా! మాట్లాడడం మనం చాలా చిన్న వయసులోనే నేర్చుకుంటాం. అసలు, మనం ఎందుకు మాట్లాడుతాం? ఒక్కసారి ఆలోచించండి.

స్నేహితుడు = మిత్రుడు
ఇంద్రధనుస్సు = హరివిల్లు
ప్రకటించడం = వెలికి చెప్పడం
తెలియజేయు = చెప్పు

మీకు ఒక వస్తువు కావాలి. అది మీ స్నేహితుడి దగ్గర ఉంది. మీరు వెళ్ళి అతన్ని అడుగుతారు. ఆకాశంలో ఇంద్రధనుస్సు ఏర్పడింది. మీకు ఆనందం కలిగింది. అది మీరు పక్కవాడికి తెలియజేయాలనుకుంటారు. అప్పుడు ఆ విషయం పక్కవాడికి చెప్తారు. మీరు కొత్తచోటికి వెళ్లారు. అక్కడ మీకు తెలియని విషయాలను గురించి ఇతరులను అడుగుతారు.

సందర్భం = సన్నివేశం
భావాలు = ఆలోచనలు

ఈ మూడు సందర్భాలలోనూ మీరు ఏం చేస్తారు? మాట్లాడుతారు. ఎందుకు? మీ మనస్సులో కలిగిన భావాన్ని ప్రకటించడానికి. మాట్లాడడం అనే పని పైకి ఎట్లా కనిపిస్తున్నది? నోటితో ధ్వనులు చేయటంగా కనిపిస్తున్నది. ఆ ధ్వనులే మన భావాలను తెలుపుతున్నాయి. కనుక భాష నోరుచేసే ధ్వనుల రూపంలో ఉంటుంది.

సముదాయం = గుంపు, సమూహం

అయితే మన మనసులోని భావాలను వ్యక్తంచేసే నోటి ధ్వనుల సముదాయమే భాష అని చెప్పుకోవచ్చు కదా!

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. మనం మాట్లాడుతున్నది ( )

అ) భాష ఆ)భావం ఇ)నృత్యం ఈ)గీతం

2. మాట్లాడటం రానివాళ్ళు ( )

అ)ఉండరు ఆ)ఉంటారు ఇ)ఉండవచ్చు, ఉండకపోవచ్చు ఈ)తెలియదు

3. మనం తెలియని విషయాలను తెలుసుకొనేది ( )

అ) కలంనుండి ఆ)మనసుండి ఇ)ఇతరుల నుండి ఈ)వస్తువు నుండి

4. సముదాయం అనే పదానికి అర్థం ( )

అ)గుంపు ఆ) సందర్భం ఇ)సహృదయం ఈ)సంఘం

5. మన భావాలను తెలిపేవి ( )

అ)నాడీ తంత్రులు ఆ)ధ్వనులు ఇ)రెప్పలు ఈ)చెవులు

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-అ, 5-ఆ.

## మూలపాఠం -2

### రాయడం అంటే ఏమిటి? రాయడం ఎందుకు?

ధ్వనుల రూపంలో ఉన్న భాషను లిపి రూపంలో పెట్టడమే రాయడం. రాయడం ఎందుకు? మాట్లాడడం ద్వారా భావప్రకటన జరగాలంటే మాట్లాడే వ్యక్తీ, వినే వ్యక్తీ కావాలి. ఆ ఇద్దరూ ఒకే సమయంలో ఒకేచోట ఉండాలి. అప్పుడే భావ ప్రకటన సాధ్యం అవుతుంది.

లిపిరూపం = రాతరూపం

రాయడం ద్వారా భావప్రకటన జరగాలంటే రాసే వ్యక్తీ, చదివే వ్యక్తీ కావాలి. కాని ఆ ఇద్దరూ ఒకే సమయంలో ఉండనక్కర్లేదు. ఒకేచోట ఉండనక్కర్లేదు. రాసేవాడు తన భావాలను ఒక కాగితం మీదరాస్తే దాన్ని ఎవరైనా ఎప్పుడైనా చదివి ఆ భావాన్ని తెలుసుకోవచ్చు. అంటే ఒకసారి రాస్తే ఎంత మందికైనా, ఎంత కాలానికైనా అందుబాటులో ఉంటుంది.

భావప్రకటన = భావవ్యక్తీకరణ
కాలపరిమితి = సమయానికి హద్దు

ఇదే ఇంకొకవిధంగా చెప్పవచ్చు. మాట్లాడం ద్వారా జరిగే భావ ప్రకటనకు కాలపరిమితి ఉంటుంది. అంటే మాట్లాడినప్పుడే భావ ప్రకటన జరుగుతుంది. దానికి స్థల పరిమితి కూడా ఉంటుంది. అంటే మాట్లాడినచోట మాత్రమే భావప్రకటన జరుగుతుంది. కాని రాయడం ద్వారా జరిగే భావప్రకటనకు కాలపరిమితి లేదు. స్థల పరిమితి లేదు. అంటే రాసిన దాన్ని ఎక్కడికైనా పంపవచ్చు. ఎన్ని రోజుల తర్వాతైనా చదవవచ్చు. ఇది రాతవల్ల కలిగే ఒక ప్రయోజనం.

స్థలపరిమితి = స్థలానికి హద్దు
వెలువడు = బయల్పడు
బ్రహ్మాండమైన = గొప్పదైన

ఇక రెండో ప్రయోజనం ఏమిటో చూద్దాం.

ఒకే భావాన్ని లేదా ఒకే విషయాన్ని ఎక్కువసార్లు చెప్తామనుకోండి. ఒక్కొక్కసారి ఒక్కొక్క విధంగా చెప్తాం. అంటే చెప్పినప్పుడల్లా మాటలూ వాక్యాలూ మారుతాయి. విషయం మారదు.

ఉదాహరణకు 'నిన్న సాయంత్రం ఇక్కడ పెద్ద వాన కురిసింది' అనే విషయాన్ని ఆశ్చర్యం ప్రకటిస్తూ ఒక వ్యక్తి వేరువేరు సమయాల్లో అన్నాడనుకోండి. అది వేరువేరు మాటలలో వెలువడుతుంది. ఎట్లాగంటే...

వెలువడుట = వెలికివచ్చుట

'నిన్న సాయంత్రం ఇక్కడ బ్రహ్మాండమైన వాన కురిసిందండీ!'

'నిన్న సాయంత్రం ఇక్కడ ఏం వాన కురిసిందండీ! అబ్బ! చెప్పలేను'.

'అబ్బ! నిన్న సాయంత్రం ఇక్కడ పెద్దవాన! ఆకాశం చిల్లులు పడిందనుకోండి'.

చిల్లులు = రంధ్రాలు

'నిన్న సాయంత్రమండీ, ఇక్కడ ఎంత పెద్దవాన కురిసిందనుకున్నారు!'

ఇట్లా ఎన్ని రకాలుగానైనా అనవచ్చు. మాటల తీరు మారింది కాని మూలభావమూ, విషయమూ ఒకటే, కనుక నోటితో చెప్పే విషయం పలు విధాలుగా వెలువడుతుంది. ఇదే కాగితం మీద రాశామనుకోండి. ఇక అది మారదు. అంటే మనం తెలిపే విషయానికి రాత 'స్థిరత'ను సమకూరుస్తుంది.

స్థిరత = కదలికలేనిది

మూలభావం = మొదటి భాషలోని భావం
అక్షరం = క్షరంకానిది, నాశనం కానిది
ప్రాచీనులు = పూర్వమువారు
క్షరం = నాశనం

ఇందువల్లనే మన ప్రాచీనులు లిపిని అక్షరం అన్నారు. అక్షరం అంటే నాశనం కానిది. నోటి మాటలతో చెప్పినదాన్ని మళ్ళీ అదే విధంగా చెప్పమంటే చెప్పలేం. అంటే ఆ వాక్యం నశించినట్లే కదా! అదే వాక్యాన్ని రాశామనుకోండి. అది మారకుండా అట్లాగే ఉంటుంది. ఈ ఉద్దేశంతోనే లిపిని అక్షరం అనటం జరిగింది.

కట్టుబాటు = నిబంధన

రాతవల్ల కలిగే మరొక ప్రయోజనం కూడా ఉంది. ఇది మనిషి నిజాయితీకి సంబంధించింది. ఒక వ్యక్తి ఒక మాట చెప్పాడనుకోండి. తర్వాత అతను 'నేనట్లా అనలేదు' అనవచ్చు. అదే విషయాన్ని ఒక కాగితం మీద రాసి సంతకం పెడితే ఇక మాట మార్చటానికి వీలులేదు కదా! కనుక రాత సమాజ జీవనంలో ఒక కట్టుబాటును తీసుకువస్తుంది.

ఇంతవరకు రాయడం వల్ల కలిగే మూడు ప్రయోజనాలను తెలుసుకున్నాం. అవి:

- రాసిన విషయం ఎక్కడ ఉన్నవారికైనా, ఎంతకాలం తర్వాతనైనా అందుబాటులో ఉంటుంది.

సమకూరు = కల్గు

- మనం తెలిపే విషయానికి రాత స్థిరతను సమకూరుస్తుంది.
- రాత మనుషులను తమ మాటలకు కట్టుబడి ఉండేలా చేసి సమాజ జీవనంలో ఒక కట్టుబాటును తీసుకువస్తుంది.

అయితే రాయడం కూడా భాషేనా? అనే ప్రశ్న కలుగుతుంది. మనం మాట్లాడేది భాష అని చెప్పుకున్నాం. మరి రాయడం కూడా భాషేనా? నిజానికి మాట్లాడేదే భాష. రాసేది భాషకు ప్రతినిధి. ఉదాహరణకు ఒక వ్యక్తి ఫోటోను తీసుకుందాం. ఫోటోయే ఆ వ్యక్తా? కాదు. కాని ఫోటో చూసి ఇతను ఫలానా వ్యక్తి అని గుర్తిస్తాం. అంటే ఆ ఫోటో ఆ వ్యక్తికి ప్రతినిధి అన్నమాట. అట్లాగే లిపి కూడా! 'లిపి' భాషకు ప్రతినిధి.

ఉచ్చరించు = నోటితో అను

నోటితో ధ్వనులుగా ఉచ్చరించిన మాటలను తగిన గీతలతో రాస్తే లిపి అవుతుంది.

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. రాయడం ద్వారా భావప్రకటన జరగడానికి కావలసింది ( )
అ) రాసేవ్యక్తి, చదివేవ్యక్తి ఆ) రాసేవ్యక్తి, వినేవ్యక్తి ఇ) వినేవ్యక్తి, చదివేవ్యక్తి ఈ) చదివేవ్యక్తి, పాడేవ్యక్తి

2. ఒకే విషయాన్ని మనం పలుసార్లు చెపితే ( )
అ) మాటలు వాక్యాలు మారవు ఆ) మాటలూ వాక్యాలు మారతాయి ఇ) అలంకారాలు అవుతాయి ఈ) ఒకేవిధంగా ఉంటాయి

3. మన ప్రాచీనులు అక్షరాన్ని ( )
అ) ధ్వని అన్నారు ఆ) నాశనం లేనిదన్నారు ఇ) మాణిక్యం అన్నారు
ఈ) రత్నమన్నారు

4. కట్టుబాటు అనే పదానికి అర్థం ( )
అ) కట్టిన బాట ఆ) అలంకరణం ఇ) కట్టుబొట్టు ఈ)నిబంధన

5. రాత భాషకు సమకూర్చేది ( )
అ) స్థిరత ఆ)క్రమత ఇ) బలం ఈ) అలంకారం

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఆ, 4-ఈ, 5-అ.

## 2.06 మూలపాఠం-3

**రాయడం ఎన్ని రకాలు?**

రాయడాన్ని ముఖ్యంగా రెండు కోణాల్లోనుంచి చూడాలి. ఒకటి: రాతకు ఉపయోగించే లిపిని చక్కగా రాయడం. దీన్ని రాత పని అందాం. రెండు: భాషాదోషాలు లేకుండా చక్కగా రాయడం. దీన్నే శైలి అందాం.

*కోణం = మూల, వైపు*
*దోషం = తప్పు*

**రాతపని:** రాతకు ఉపయోగించేవి లిపులు. వీటిని చక్కగా నేర్చుకోవాలి. అందంగా రాయడం ఒక కళ. మన తెలుగు లిపులు (వీటినే మామూలు వ్యవహారంలో అక్షరాలు అంటారు) గుండ్రంగా ఉంటాయి. కాపీ రాయడం, చూచిరాత రాయడంవల్ల మంచి దస్తూరిని అలవరచుకోవచ్చు. రాసేటప్పుడు పంక్తులు వంకర పోకుండా రాయడం అలవాటు చేసుకోవాలి. కాగితం మీద ఎడమవైపునా, కుడివైపునా కొంత చోటును వదిలి రాయాలి. ఇట్లా వదిలిన చోటును మార్జిను అంటారు. అట్లాగే కాగితం పైనా కింద కూడా కొంత చోటు వదలాలి.

పేరా మొదలు పెట్టేటప్పుడు కనీసం మూడు అక్షరాల చోటును వదిలిపెట్టాలి. పేరాకు పేరాకు మధ్య ఒక పంక్తికి కావలసిన చోటును వదలాలి. రాసేటప్పుడు ఒక పంక్తిలో ఒక మాటనుగాని, ఒక అక్షరాన్ని గాని పొరపాటున వదిలి వేసినట్లైతే ఆ వదిలి వేసిన మాటను లేదా అక్షరాన్ని రాయవలసిన చోట పంక్తిలో పై భాగాన రాయవచ్చు. ఏ అక్షరాల మధ్య కొత్తగా చేర్చదలచుకున్నామో ఆ అక్షరాల మధ్య దిగువన X అనే గుర్తును రాసి ఆ అక్షరాల పై భాగాన రాయాలి.

*పొరపాటు = తప్పు*
*పంక్తి = వరుస*
*మధ్య = నడుమ*
*విరామం = విశ్రాంతి*

విరామ చిహ్నాలను జాగ్రత్తగా పాటించాలి. ఒక వాక్యం పూర్తికాగానే ఫుల్‌స్టాపును తప్పనిసరిగా వాడాలి. ఈ విరామ చిహ్నాలు చాలా ఉన్నాయి. కాని ముఖ్యమైనవి కొన్ని చూద్దాం.

*పాటించు = అనుసరించు*
*చిహ్నం = గుర్తు*

**'.' చుక్క లేదా ఫుల్‌స్టాప్ :**

దీన్ని వాక్యం చివర ఉంచాలి.

**'?' ప్రశ్నార్థకం :** వాక్యం ప్రశ్న రూపంలో ఉంటే ఆ వాక్యం చివర ('?')ను వాడాలి.

ఉదా: మీ పేరు ఏమిటి?

మీరు ఎక్కడికి వెళ్ళారు?

రవి ఎప్పుడు వస్తాడు?

రేపు మీ తమ్ముడు వస్తాడా? మొదలైనవి.

**'!' ఆశ్చర్యార్థకం :** ఆశ్చర్యాన్ని, మెచ్చుకోలును ప్రకటించే వాక్యాల చివర ('!') ను వాడాలి.

ఉదా: ఈ బొమ్మ ఎంత బాగుందో!

ఇంత మంచి కథ నువ్వే రాశావా!

ఆహా! ఓహో! అలాగా! వంటి పదాలు ఆశ్చర్యార్థక పదాలు. ఈ పదాల తర్వాత కూడా '!' ను వాడాలి.

**'(,)' కామా :** చదివేటప్పుడు కొంచెం ఆపవలసిన చోట (,) ను వాడాలి.

ఉదా: నిన్న ఇక్కడికి కమల, రవి, సుగుణ వచ్చారు.

సీత పాటపాడినా, వీణ వాయించినా బాగుంటుంది.

శైలి : భాషాదోషాలు లేకుండా రాయడానికి ఏం చెయ్యాలి? బాగా రాయడం ఎట్లా అలవాటు చేసుకోవాలి? అనే విషయాలు ఇప్పుడు చెప్పుకుందాం.

"అనగ నన‌గ రాగ మతిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!"

అనే వేమన పద్యం మీరు చదివే ఉంటారు. సాధన చేస్తే సాధ్యం కాని పనిలేదు. పాడగా పాడగా రాగంలో అందం పెరుగుతుంది. అదే విధంగా రాయగా రాయగా బాగా రాయడం అలవడుతుంది. బాగా రాయడం అలవరుచుకోవాలంటే ఎక్కువగా రాయడమే మార్గం. ఎంత ఎక్కువగా రాస్తే అంత బాగా రాయగల్గుతాం. కనుక తప్పులు వస్తాయేమో అనే భయం లేకుండా ఎప్పుడూ ఏదో ఒక విషయం మీద తోచినది రాస్తూ ఉండాలి. వార్తాపత్రికలూ, కథలూ, వ్యాసాలూ చదవడం అలవాటు చేసుకోవాలి. చదివేటప్పుడు పదాలు, వాక్యాలూ ఎట్లా వాడుతున్నారో ఒక కంట కనిపెడుతూ చదవాలి. మనం మాట్లాడే భాషలోని మాటలతో

వాక్యాలతో వాటిని పోల్చి చూసుకుంటూ చదవాలి. అట్లా చదవడం అలవాటు చేసుకుంటే రాయడం బాగా అలవడుతుంది.

**రాసేటప్పుడు కింది అంశాలు మనసులో పెట్టుకోండి**

- చిన్న చిన్న వాక్యాలలో రాయడానికి ప్రయత్నించడం.
- రాతలో మనం చెప్పదలచుకున్నది చెప్పగలిగామా అని చూసుకుంటూ ఉండడం.
- వ్యాకరణాన్ని బాగా ఆకళింపు చేసుకొని తప్పులు లేకుండా రాయడం.

*ఆకళింపు చేసుకోవడం = అర్థం చేసుకోవడం, గ్రహించడం*
*లేఖ = ఉత్తరం*

ఇప్పుడు 'రాయడం ఎన్ని రకాలు' అనే ప్రశ్నకు సమాధానం చెప్పుకుందాం.

'రాయడం' అనే పనిని కింది విధాలుగా విభజించవచ్చు.

మిత్రులకూ, బంధువులూ, అధికారులకూ లేఖలు రాయడం; ఏదైనా ఒక విషయం మీద వ్యాసం రాయడం; వార్తాపత్రికలకు వార్తలు రాయడం, కథలూ, నవలలూ వంటి సృజనాత్మక రచనలు చేయడం మొదలైనవి.

*బంధువులు = చుట్టాలు*
*సృజనాత్మక = కల్పనాత్మక*

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. రెండు కోణాల్లో చూడాల్సిన అంశం. ( )

అ) రాయడం ఆ) మాట్లాడడం ఇ) చదవడం ఈ) వినడం

2. ప్రశ్న వాక్యం చివర ఉంచాల్సిన గుర్తు ( )

అ) (!) ఆ) (?) ఇ) (.) ఈ) (,)

3. 'బంధువులు' అనే పదానికి అర్థం ( )

అ) స్నేహితులు ఆ)బందూకులు ఇ) చుట్టాలు ఈ)శత్రువులు

4. సృజనాత్మక రచనకు ఉదాహరణ: ( )

అ) వ్యాసం ఆ)కథ ఇ) లేఖ ఈ) వార్త

**జవాబులు :** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఆ.

## 2.07 కీలకభావనలు

- మనం మాట్లాడుతున్నది భాష.
- మాట్లాడుతున్నాం అంటే భాషను ఉపయోగిస్తున్నాం.
- మనం పలు సందర్భాల్లో మాట్లాడుతాం.

- భాష నోరుచేసే ధ్వనుల రూపంలో ఉంటుంది.
- మన మనసులోని భావాలను వ్యక్తంచేసే నోటి ధ్వనుల సముదాయం భాష.
- ధ్వని రూపంలోని భాషను లిపి రూపంలో పెట్టడమే రాయడం.
- రాయడం ద్వారా జరిగే భావ ప్రకటనలో రాసేవ్యక్తీ, చదివేవ్యక్తి ఉంటారు.
- మాట్లాడే రూపానికి కాలపరిమితి, స్థలపరిమితి ఉంటుంది. రాయడం ద్వారా జరిగే భావప్రకటనకు కాల, స్థల పరిమితులు లేవు.
- ఒకే భావాన్ని, విషయాన్ని ఎన్నిసార్లు చెప్తే అన్నిసార్లు మాటలు మారతాయి.
- రాత మనం తెలిపే విషయానికి స్థిరతను సమకూరుస్తుంది.
- లిపినే అక్షరం అంటారు. అక్షరం అంటే నాశనం కానిది.
- రాత సమాజజీవనంలో ఒక కట్టుబాటును తీసుకువస్తుంది.
- ఫొటో వ్యక్తికి ప్రతినిధి ఐనట్లే లిపి భాషకు ప్రతినిధి.
- రాయడంలో రాతపని, శైలి అనే రెండు కోణాలుంటాయి.
- అందంగా గుండ్రంగా రాయాలి.
- మార్జిన్ వదిలి రాయాలి.
- విరామచిహ్నాలు పాటిస్తూ రాయాలి.
- పదానికి పదానికి మధ్య, వాక్యానికి వాక్యానికీ మధ్య, పేరాకు పేరాకు మధ్య తగినంత స్థలం వదలాలి.
- రాయగా రాయగా బాగా అందంగా రాయొచ్చు.
- పత్రికలూ, కథలూ, వ్యాసాలు చదవాలి.
- మాట్లాడేభాషలోని మాటలతో వాక్యాలతో పోలుస్తూ చదవడం అలవాటు చేసుకుంటే రాయడం బాగా అలవడుతుంది.
- చిన్న వాక్యాల్లో రాయాలి.
- చెప్పాల్సింది రాతలో రాశామా అని చూడాలి.
- వ్యాకరణానికి సంబంధించిన అంశాలు ఆకళింపు చేసుకోవాలి.
- సృజనాత్మక రచనలు చేయటానికి ప్రయత్నించాలి.

## 2.08 పాఠగత వ్యాకరణాంశాలు

**అ. సంధులు**

ఒక్కొక్క - ఒక్క + ఒక్క - అత్వసంధి

చెప్పాడనుకోండి - చెప్పాడు + అనుకోండి - ఉత్వసంధి

కురిసిందనుకున్నారు - కురిసింది + అనుకున్నారు ఇకార సంధి

ఆశ్చర్యార్థకం - ఆశ్చర్య + అర్థకం - సవర్ణదీర్ఘసంధి

**ఆ. సమాసాలు**

ఇంద్రధనుస్సు ఇంద్రుని - యొక్క ధనుస్సు - షష్ఠీతత్పురుష సమాసం

భావప్రకటన - భావం యొక్క ప్రకటన - షష్ఠీతత్పురుష సమాసం

కాలపరిమితి - కాలం యొక్క పరిమితి - షష్ఠీతత్పురుష సమాసం

పెద్దవాన - పెద్దదైన వాన - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

మూల భావము - మూలముదైన భావము - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

సమాజ జీవనం - సమాజం యొక్క జీవనం - షష్ఠీతత్పురుష సమాసధి

**ఇ. జాతీయాలు**

అందుబాటు - అందుకోవడానికి దగ్గరగా, చేరువలో

కట్టుబాటు - నియమం, నిబంధన

అలవరచుకొనుట - నేర్చుకొనుట

పాటించుట - చేసిచూపుట

పోల్చిచూచుట - పోలికచెప్పుట

అలవాటుచేసుకొనుట - అలవరచుకొనుట

ఆకాశం చిల్లుపడుట - ధారగా వర్షం పడుట.

**ఈ. ప్రకృతులు - వికృతులు**

ఆశ్చర్యం - అచ్చెరువు

భాష - బాస

అక్షరం - అక్కరం

దోషం - దోసం

## 2.09 సామాన్య వ్యాకరణాంశాలు

**వర్ణాలు**

మనం మాట్లాడుతున్నప్పుడు భాష ధ్వనుల రూపంలో ఉంటుందన్నది మనకు తెలును. భాష ద్వారా విషయాన్ని తరువాతి కాలంలోని వారికి లేదా మన నుండి దూరంలో ఉన్నవారికి తెలియజేయడానికి మనం లిపిని ఉపయోగిస్తాం. లిపి బద్ధం చేసిన భాషతోబాటు దానికి

వ్యాకరణ నియమాలు కూడా ఏర్పడతాయి. భాషకు ముఖ్యమైన ధ్వనులు, లిపులు, వర్ణాలు మొదలైన వాటిని గూర్చి కొంచెం తెలుసుకుందాం.

మనం నోటితో వివిధ రకాలుగా ధ్వనులు చేస్తాం. ఈ ధ్వనులు చేయడానికి మననోటిలోని వివిధ అవయవాలు తోడ్పడుతున్నాయి. మనంలోనికి గాలి పీల్చుకొని వెలుపలికి వదులుతున్నప్పుడు ఆ గాలి కంఠభాగంలోని స్వరపేటికను తాకుతుంది. స్వరపేటిక కదులుతూ చేసిన కంపనాలకు నోటిలోని అవయవాలు ఓ స్పష్టమైన ధ్వనులుగా మారుస్తాయి. ఈ ధ్వనులనే మనం లిపిబద్ధం చేస్తాం. లిపిబద్ధం చేసిన అక్షరాలనే వర్ణాలని కూడా అంటాం.

వర్ణాలలో మనందరకు చిన్నప్పటినుంచీ పరిచితమైన అచ్చులు, హల్లులు అని రెండు రకాలున్నాయి. వీటినే వర్ణాలు అని అంటారు.

ఇవి భాషలో అర్థాన్ని నిర్ణయించడంలో ఉపయోగపడే "మిక్కిలి చిన్నవైన విభాగాలు". అచ్చులను స్వరాలు అని కూడా అంటారు. వీటిని గురించి తెలుసుకుందాం.

**అ) స్వరాలు**

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఎ. ఏ, ఐ, ఒ, ఓ, ఔ. (16). ఇవి స్వతంత్రంగా పలుకబడతాయి. వీటిని ప్రాణాలు అనీ అచ్చులు అనీ అంటారు. (ఇప్పుడు ఋ, ౠ, ... .... అనే అక్షరాలు ఎక్కువగా వాడుకలో లేవు)

**ఇ) వ్యంజనాలు**

నోటిలో పుట్టిన స్థానాన్నిబట్టి వీటికి సంకేతాలున్నాయి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | - | కంఠ్యాలు - కంఠ మందు పలికేవి |
| చ | ఛ | జ | ఝ | ఞ | - | తాలవ్యాలు -దవడలసాయంలో పలికేవి |
| ట | ఠ | డ | ఢ | ణ | - | మూర్ధన్యాలు - మూర్ధం (తల) సాయంతో పలికేవి |
| త | థ | ద | ధ | న | - | దంత్యాలు - దంతాల సాయంతో పలికేవి |
| ప | ఫ | బ | భ | మ | - | ఓష్ఠ్యాలు - పెదవుల సాయంతో పలికేవి |

కంఠ్యాలు, తాలవ్యాలు అనే విధంగా చేసిన అయిదు విభాగాలను 'క' వర్గం, 'చ' వర్గం, 'ట' వర్గం, 'త' వర్గం, 'ప' వర్గం అని వ్యవహరిస్తారు. వీటినే స్పర్శాలని అంటారు. పైన నిలువుగా 1వ వరుసలోనివి పరుషాలు. 3వ వరుసలోనివి సరళాలు. 2వ, 4వ వరుసలలోని వాటికి మహా ప్రాణులనీ వర్గయుక్కులనీ పేరు. 5వ వరుసలోనివి అనునాసికాలు.

| | | |
|---|---|---|
| య, ర, ల, వ | - | అంతస్థాలు |
| శ, ష, స, హ | - | ఊష్మాలు |
| ళ | - | మూర్ధన్యం |
| ఱ | - | ఇది కొన్ని ముద్రిత గ్రంథాలలో కనిపించే వర్ణం. దీనిని 'ర' లా పలుకుతాం. దీనిని శకటరేఫమని కూడా అంటాం. |

క్ష ఇది ప్రత్యేక వర్ణంగా వర్ణమాలలో ఉంది. నిజానికి ఇది క ష ల సంయుక్తాక్షరం. ప్రత్యేక వర్ణం కాదు.

పరుషాలు, సరళాలు కాకుండా మిగిలిన వ్యంజనాలను స్థిరాలు అంటారు. వ్యంజనాలకు హల్లులు, ప్రాణులు అని కూడా పేర్లు.

**ఉ) ఉభయాక్షరాలు**

**ఇవి మూడు**

ం - నిండు సున్నా. ఇది అనునాసికం

ఁ - అర సున్నా.

ః - విసర్గ, ఇది ఊష్మం

సున్నాను బిందువు అనుస్వారము అంటారు. ఇప్పటి ఉచ్చారణలో అరసున్న లేదు. కొన్ని ముద్రిత గ్రంథాలలో ఇది కనిపిస్తుంది. అంతఃపురం మొదలైన పదాలలో ఉన్న ఊష్మధ్వనిని విసర్గ అని అంటారు. ఈ మూడింటినీ ఉభయాక్షరాలని అంటారు.

క్, గ్ అనేవే అసలు వ్యంజనాలు ఉచ్చారణ సౌలభ్యం కోసం అకారంతో కలిపి క, గ అనే విధంగా పలుకుతాం. వర్ణమాలలో చూపుతాం ఇలాగే అం, అఁ, అః అనే వాటిని కూడా పలుకుతాం. స్వరాలు సహజంగా అక్షరాలవుతాయి. కేవలం వ్యంజనాలు అక్షరాలు కావు. వ్యంజనాలు స్వరాలతో కలిసి అక్షరాలవుతాయి. అంటే గుణింతాలలోనివి అక్షరాలు.

**కింది పదాలను పలికి చూడండి.**

చేక్కని - (తెలుగు పదం)

చంపకం - (సంస్కృత పదం)

ఈ పదాలను పలికారుకదా! రెండు పదాల్లోనూ చకారం అకారంతోనే ఉన్నా, ఉచ్చారణలో భేదం ఉంది. చక్కనిలోని 'చ' ను ఒకలాగానూ, చంపకంలోని 'చ' ను మరోలాగానూ పలుకుతాం. దీని ఉచ్చారణను దానికీ, దాని ఉచ్చారణను దీనికీ మార్చి చూడండి! ఎంతో ఎబ్బెట్టుగా ఉన్నట్టు మీకు అనిపిస్తుంది. అంటే ఎక్కువమంది అలా పలకరు. అపుడు మనం అనుకున్న అర్థంరాదు. అంటే భాషా వ్యవహారంలో ఇబ్బంది కలుగుతుంది. ఇలాగే జేనుము-జంతువు అనేపదాలను కూడా పలికి చూడండి. ఈ భేదం అవి నోటిలో పుట్టే స్థానాన్నిబట్టి వచ్చింది. సంస్కృతంలో తెలుగులో అఆ ఉఊ ఒఓ లతో కూడిన చే, జే లు దంత్యాలనీ ఇఈ ఎఏలతో కూడిన చజలు తాలవ్యాలనీ వ్యాకరణ గ్రంథాలలో ఉంటుంది.

లిపిలో మనం ఈ భేదాన్ని చూపం.

**దంత్య చజలు గల పదాలు**

చలి, చాప, చుట్టం, చూపు
చొప్ప, చోటు, జల్లు, జాతర, జట్టు
జాలు మొదలైనవి.

వీటిని రాయడం కూడా కిందివిధంగా ఉంటుంది.

ఉదా: చేలి, చేప, జాలు, జల్లు

**తాలవ్య చజలు గల పదాలు**

చిల్లు, చీమ, చెట్టు,
చేను, జిడ్డు, జీలుగు, జెర్రి, జేజే మొదలైనవి.

ఈ అంశాలను మీరు పాఠాలు చదువుతున్నపుడు ఆయా అక్షరాలను పలికి చూడండి. వాటిని పలికిన తీరును బట్టి ఏ గుంపుకు చెందుతాయో జ్ఞాపకముంచుకోండి.

ఇక కింది అక్షరాలు ఏ గుంపుకు, ఏ రకానికి చెందినవో తెల్పండి.

| | | |
|---|---|---|
| ఇ .......................... | అ .......................... | త .......................... |
| ఆ .......................... | చ .......................... | ఋ .......................... |
| మా .......................... | జ .......................... | న .......................... |
| ర .......................... | వ .......................... | హ .......................... |

ఇక అన్ని వర్ణాలు అక్షరాలు కావు. అచ్చులు, గుణింతాలు మాత్రమే అక్షరాలు అని తెలుసుకోవాలి. కాని వర్ణాలను, అక్షరాలను ఒకే అర్థంలో వాడడం, ముద్రణలో కనిపించే ఏ లిపి సంకేతాన్నైనా అక్షరం అనడం వాడుకలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది.

**పదాలు**

కొన్ని అక్షరాలు కల్సి పదాలౌతాయి. అయితే ఇలా కల్సినవన్నీ పదాలుకావు. అంటే ఇలా కల్పిరాసిన అక్షరాలగుంపు ఒక అర్థాన్నీయాలి. అలా అర్థాన్ని ఇచ్చే అక్షరాల గుంపే పదమౌతుంది. ఈ పదాల్లో

- రెండేసి అక్షరాలుండవచ్చు.
- మూడేసి అక్షరాలుండవచ్చు.
- నాల్గేసి అక్షరాలుండవచ్చు.
- ఐదేసి లేదా అంతకన్న ఎక్కువ అక్షరాలు కూడా ఉండవచ్చు.

**పదబంధాలు**

కొన్ని పర్యాయాలు భాషలో మనం రెండు, మూడు అంతకన్న ఎక్కువ పదాలను కల్పి రాస్తాం. ఇలా కల్పి రాసిన పదాలను పదబంధాలంటాం. పదబంధంగా కూడినపుడు ఇవి జాతీయాలు, నుడికారాలు, సంధులు, సమాసాలు కావచ్చు.

**నిఘంటువు**

పదాలు, పదబంధాలకు సమానార్థకపదాలుంటాయి. ఇలా అర్థాలను సూచించే పుస్తకాలను 'నిఘంటువు'లు అంటారు. నిఘంటువు అంటే పదాలకు అర్థాలను తెలిపే పుస్తకం. నిఘంటువులోని పదాలకూర్పు ఆ వర్ణమాలలోని అక్షరాల క్రమంలో ఉంటుంది. ఈ క్రమంలో చూస్తేనే మనకు పదాల అర్థాలు తెలుస్తాయి. ఇందుకోసం మీ నిఘంటువును చూడండి. వీలైతే ఒక నిఘంటువును సొంతానికి కొనండి. దీనివలన మీకు చాలా పదాలకు అర్థాలు తెలుస్తాయి. మీ పదజ్ఞానం పెరుగుతుంది.

నిఘంటువులోని పదాలు, వాటి మొదటి అక్షర క్రమం దిగువ విధంగా ఉంటుంది.

**అచ్చులకు :** అం, అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ

**హల్లులకు :** కం, క, కా, కి, కీ, కు, కూ, కృ, కౄ, కె, కే, కై, కొ, కో, కౌ,

ఇట్లే ఇతర హల్లులకు కూడా చెప్పవచ్చు.

పదాల్లోని మొదటి అక్షరం తర్వాత రెండో, మూడో అక్షరాలుకూడా వర్ణక్రమంలోనే ఉంటాయి. దిగువ ఉదాహరణ చూడండి.

| **పదాలు** | **నిఘంటు క్రమం** |
|---|---|
| 1. అవధి | 1. అనారోగ్యం |
| 2. అవసరం | 2. అపరాధం |
| 3. అనారోగ్యం | 3. అవధి |
| 4. అపరాధం | 4. అవసరం |
| 5. ఆరోగ్యం | 5. ఆరోగ్యం |

**ఇక కింది పదాలను నిఘంటు క్రమంలో రాయండి.**

| | |
|---|---|
| 1. ఇంద్రధనుస్సు | 1. |
| 2. సముదాయం | 2. |
| 3. బంధువులు | 3. |
| 4. పరిమితి | 4. |
| 5. అక్షరం | 5. |
| 6. దోషాలు | 6. |

## 2.10 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది వాటిలో ప్రతిప్రశ్నకు ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) మనం ఎందుకు మాట్లాడుతాం

2) రాయడం అంటే ఏమిటి

3) రాయడం ఎన్నిరకాలు

**ఆ. కింది వాటిలో ప్రతిప్రశ్నకు యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) భాష ఏ రూపంలో ఉంటుంది?

2) రాయడంవల్ల కల్గే ప్రయోజనాలేవి?

3) రాతపని ఎట్లా ఉండాలి?

**ఇ. కింది వాటిలో ప్రతిప్రశ్నకు వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1) భాష అంటే ఏమిటి? వివరించండి.

2) మాట్లాడడం ద్వారా జరిగే భావ ప్రకటనను రాయడం ద్వారా జరిగే భావప్రకటనకు గల భేదాలేవి?

3) విరామ చిహ్నాలేవి అవి ఎలా, ఎప్పుడు ఉపయోగించాలి?

4) శైలి అంటే ఏమిటి? రాసేప్పుడు దృష్టియందుండాల్సిన అంశాలేవి?

5) చదవడం, రాయడం యొక్క అవసరాన్ని వివరించండి.

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.**

1. మాట్లాడడం మనం చాలా ...................... వయస్సులోనే నేర్చుకుంటాం.

2. భాష నోరుచేసే ...................... రూపంలో ఉంటుంది.

3. మాట్లాడటం ద్వారా జరిగే భావప్రకటనకు ...................... ఉంటుంది.

4. మనం తెలిపే విషయానికి రాత ......................ను సమకూరుస్తుంది.

5. మనం మాట్లాడేది బాష. రాసేది భాషకు ......................

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. రాయడాన్ని ముఖ్యంగా ...................... చూడాలి. (కోణాల్లోంచి/త్రిభుజాల్లోంచి)

2. సాధనచేస్తే ......................కాని పనిలేదు. (అసాధ్యం/సాధ్యం)

3. చదివేపుడు కొంచెం ఆపవల్సినచోట ...................... వాడాలి (,/.)

4. బాగా రాయడం అలవాటు పరచుకోవాలంటే ఎక్కువగా ...................... మార్గం. (మాట్లాడడమే/రాయడమే)

5. రాసేపుడు ...................... వంకరపోకుండా రాయడం అలవాటుచేసుకోవాలి. (పంక్తులను/అక్షరాలను)

పాఠం-3

# 3.0 దేశభక్తి

- శ్రీ గురజాడ అప్పారావు
- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## 3.01 భూమిక

జనని, జన్మభూమి స్వర్గం కన్నా మిన్న గదా. దేశమంటే అందరికి అభిమానం, భక్తి ఉండాలి. దేశభక్తిని ఎలా ప్రకటించాలో ఈ పాఠంలోని గేయాలు చదివి తెలుసుకోవచ్చు.

## 3.02 కవుల పరిచయం

**'దేశభక్తి'** గేయాన్ని శ్రీ గురజాడ అప్పారావు రాశారు.

ఈయన వ్యావహారిక భాషలో కవిత్వాన్ని రాసిన మొదటికవి. శ్రీ అప్పారావు 1910లో రాసిన 'ముత్యాల సరములు' అనే ఖండకావ్య సంపుటంలోని దీ గేయం.

శ్రీ అప్పారావు 1862లో జన్మించారు. 'కన్యాశుల్కం' అనే నాటకం, 'దిద్దుబాటు' అనే కథానికల సంపుటి, 'నీలగిరి పాటలు' అనే గేయసంపుటి వీరి ఇతర రచనలు. ఆధునిక యుగకర్తగా, నవయుగ వైతాళికుడుగా శ్రీ అప్పారావు వాసికెక్కారు. వీరు ప్రధానంగా సంఘసంస్కర్తలు.

**'జన్మభూమి'** గేయాన్ని **శ్రీ రాయప్రోలు సుబ్బారావు** రాశారు. వీరు నవ్యకవిత్వోద్యమానికి నాందిపలికి కనీసం రెండు తరాల యువకులకు స్ఫూర్తినిచ్చిన ఆచార్యులు. ఈ గేయం 'ఆంధ్రావళి' అనే ఖండకావ్య సంపుటం లోనిది.

శ్రీ రాయప్రోలు 1892లో జన్మించారు. శ్రీ గురజాడలా వీరి కవిత్వం కూడా సామాన్య మానవులలోకి విస్తరించింది. లలిత, తృణకంకణం, అనుమతి, కష్టకమల, స్నేహలతాదేవి, స్వప్నకుమారము, జడకుచ్చులు వీరి ఇతర రచనలు. శ్రీ రాయప్రోలు గొప్ప భావుకుడు.

ఈ గీతాలు దేశభక్తిని ప్రబోధిస్తాయి.

## 3.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవటం వల్ల మీరు...

- గురజాడ, రాయప్రోలుల కవితలలో వ్యక్తమైన దేశభక్తిని గురించి తెలుసుకుంటారు.
- మానవత్వపు విలువల గురించి తెలుసుకుంటారు.
- భారతదేశపు ఔన్నత్యం గురించి తెలుసుకుంటారు.

- కవితలలోని భావార్థాలను అవగాహన చేసుకుంటారు.
- ఈ కవులు సులభమైన శైలిలో కవిత్వాన్ని చెప్పిన విధం తెలుసుకుంటారు.
- ముత్యాల సరం ఛందస్సును గురించి తెలుసుకుంటారు.

## 3.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| ఎగయు | కత్తివైరం | దీపించు |
| దుర్గం | పాటుపడు | పీఠం |
| భావసూత్రం | వట్టిమాటలు | విశ్వం |
| వైరం | వ్యర్థకలహం | స్పర్థ |
| సోకు | దీపించు | ధారబోయు |
| మగతనం | అలరు | |

## 3.05 మూలపాఠం-1



గురజాడ అప్పారావు

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా;
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్।

వొట్టిమాటలు = వ్యర్థమైన మాటలు, ప్రయోజనంలేని మాటలు

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయ్;
తిండికలిగితె కండగలదోయ్
కండ గలవాడేను మనిషోయ్।

పాటుపడవోయి = కష్టపడవోయి

పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే;
వ్యర్థ కలహం పెంచబోకోయ్
కత్తివైరం కాల్చవోయ్।

స్పర్థ = పోటి
వైరం = పగ, శత్రుత్వం
వాణిజ్యం = వ్యాపారం
వ్యర్థకలహం = అనవసరమైన పోట్లాట
కత్తివైరం = హింసాయుతమైన శత్రుత్వం

స్వంతలాభం కొంతమానుకు
పొరుగువాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్।

స్వంతలాభం = సొంత ప్రయోజనం
పొరుగువాడు = పక్కవాడు

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. ముత్యాల సరాలు రాసింది ఎవరు? ( )

అ) జాషువా ఆ) గురజాడ ఇ) రాయప్రోలు ఈ) కృష్ణశాస్త్రి

2. 'మంచి అన్నది పెంచుమన్నా' అన్న కవి ఎవరు? ( )

అ) జాషువా ఆ) గురజాడ ఇ) రాయప్రోలు ఈ) కృష్ణశాస్త్రి

3. దేశమంటే ఏమిటి? ( )

అ) మనుషులు ఆ)దేశపటాలు ఇ) కొండలు, అడవులు ఈ) నాయకులు

4. మనం ఎవరికి తోడ్పడాలని కవి చెప్పాడు. ( )

అ) శత్రువులకు ఆ) మిత్రులకు ఇ) పొరుగువారికి ఈ) పిల్లలకు

5. 'కట్టిపెట్టు' అనే పదానికి అర్థం ఏమిటి? ( )

అ) వదిలిపెట్టు ఆ) మూటగట్టు ఇ) దాచిపెట్టు ఈ) పాతిపెట్టు

**జవాబులు** : 1-ఆ, 2-ఆ, 3-అ, 4-ఇ, 5-అ

## 3.06 మూలపాఠం-2

ఏ దేశమేగినా, ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండుగౌరవము


రాయప్రోలు సుబ్బారావు

*పీఠం = ఆసనం, పీట*
*పొగడుట = కీర్తించుట*

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జండాలు ఆడునందాక

*సోకు = తాకు, ప్రసరించు*
*జండా = జెండా, పతాకం*

తమ తపస్సులు ఋషుల్ ధారపోయంగ,
శౌర్యహారము రాజచంద్రులర్పింప
భావసూత్రము కవిప్రభువులల్లంగ
రాగదుగ్ధము భక్తరత్నముల్ పిదుక

*శౌర్యహారము = వీరత్వమను పూలమాల*
*రాజచంద్రులు = రాజులలో శ్రేష్ఠులు*
*భావసూత్రం = కవిత్వం (అభిప్రాయాల), అల్లిక*
*ప్రభువు = రారాజు*
*రాగదుగ్ధం = ప్రేమ అనే పాల*

సౌందర్యం = అందం
ఎగయు = ఎగురు, పైకి లేచు
దివ్య = పవిత్రమైన
విశ్వం = లోకం
దీపించు = ప్రకాశించు
పుత్రుడు = కుమారుడు

దిక్కులకెగదన్ను తేజమ్ముపెలుగ
రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ
జగముల నూగించు మగతనంబెగయ
సౌందర్యమెగబోయు సాహిత్యమలర
వెలిగినదీ దివ్య విశ్వంబు పుత్ర!
దీపించె నీ పుణ్యదేశంబు పుత్ర!!

## పాఠగత ప్రశ్నలు -2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. జన్మభూమి గేయం ఏ గ్రంథంలోనిది ( )

అ) ముత్యాలసరాలు ఆ) ఆంధ్రావళి ఇ) నీలగిరిపాటలు ఈ) లలిత

2. 'నిలుపరా నిజాతి నిండుగౌరవం' అనిన కవి ( )

అ) రాయప్రోలు ఆ) గురజాడ ఇ) గిడుగు ఈ) జాషువా

3. 'భావసూత్రములు అల్లిన వారు ( )

అ) ప్రభువులు ఆ) కవులు ఇ) మంత్రులు ఈ) ఋషులు

4. రాగదుర్గము పితికిన వారు ( )

అ) ప్రభువులు ఆ) కవులు ఇ) భక్తులు ఈ) ఋషులు

5. దేశానికి శౌర్యహారములు అర్పించినవారు? ( )

అ) రాజులు ఆ) కవులు ఇ) భక్తులు ఈ) ఋషులు

**జవాబులు :** 1-ఆ, 2-అ, 3-ఆ, 4-ఇ, 5-అ

## 3.07 కీలక భావనలు

- దేశమంటే మనుషులే కాని మట్టికాదు.
- దేశస్థులకు సోమరితనం పనికిరాదు.
- ఆరోగ్యమే మహాభాగ్యం.
- మనుషులు సోదరభావంతో మెలగడమే అసలయిన 'దేశభక్తి'.
- మాతృదేశాన్ని మించిన దేశం మరొకటి ఉండదు.
- భారతదేశ ఔన్నత్యం శాశ్వతమైంది
- అన్ని కళలకు, వీరత్వానికి, మేధాశక్తికి భారతభూమిని మించింది మరొకటి లేదు.
- దేశప్రాచీన వైభవాన్ని కీర్తించి, భారతీయుల మధ్య సహోదర భావాన్ని పెంపొందించి దేశభక్తిని చాటాలి.

## 3.08 భావం, వ్యాఖ్య, విశేషాంశాలు

- శ్రీ గురజాడ గొప్ప మానవతావాది. 'దేశభక్తి'కి ఈయన చెప్పిన అర్థం మానవతావాదాన్ని తెలుపుతుంది. మాతృదేశాన్ని ప్రేమించటం అంటే దేశప్రజల్లో మంచితనాన్ని పెంచటమే అని కవి చెప్తున్నాడు. అనవసరమైన మాటలతో కాలాన్ని వ్యర్థపుచ్చక ఉపయోగకరమైన పనుల ద్వారా దేశభక్తిని చాటవలసిందంటున్నాడు.

*దేశమును ప్రేమించుమన్నా*
*మంచి అన్నది పెంచుమన్నా;*
*వొట్టిమాటలు కట్టిపెట్టోయ్*
*గట్టిమేల్ తలపెట్టవోయ్।*

- 'శ్రమైక జీవన సౌందర్యం' - అంటే కష్టపడి జీవించటంలోని అందం - విలువను కవి గుర్తించాడు. అందుకే పాడిపంటలు పొంగిపొర్లే విధంగా దేశప్రజలందరిని శ్రమించమంటున్నాడు. అయితే శ్రమచేయడానికి కండబలం కావాలి. కండకావాలి అంటే తిండి తినాలి. కడుపునిండా తిండి తినగలిగినప్పుడే ఆరోగ్యం ఉంటుంది. ఈ విధంగా 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న సూక్తిని కవి మనకు మరోసారి తెలియజేస్తున్నాడు.

*పాడిపంటలు పొంగిపొర్లే*
*దారిలో నువు పాటుపడవోయ్;*
*తిండికలిగితె కండకలదోయ్*
*కండ కలవాడేను మనిషోయ్।*

- విద్య, వ్యాపారం రెండు వేరువేరు విషయాలు. విద్యనార్జించటం విద్యార్థి వ్యాపకం. 'స్పర్థయా వర్ధతే విద్యా' అన్నది ఆర్యోక్తి. పోటీపడి చదవటం వల్లనే చదువు వృద్ధిపొందుతుంది అని అర్థం. కవి ఇక్కడ స్పర్ధ అన్న పదానికి 'ఆరోగ్యకరమైన పోటీ' అన్న అర్థాన్ని చెప్తున్నాడు. ఈ పోటీలో పగ, ద్వేషం కాక ఆరోగ్యకరంగా పోటీ మాత్రమే ఉండాలి. అట్లాగే వాణిజ్యంలో కూడా ఇతర వ్యాపారస్థులను మించాలనే కోరికతో అందులోని మెలకువలను అర్థంచేసుకొని వ్యాపార దక్షతను పెంచుకోగలం. కానీ దీనికొరకు అనవసరమైన కలహాలను పెంచుకోరాదని, హింసతోకూడిన పనులకు పూనుకోరాదని కవి హెచ్చరిస్తున్నాడు. దీని ద్వారా కవి గాంధీగారి అహింసా సిద్ధాంతాన్ని బోధిస్తున్నాడు.

*పూను స్పర్ధను విద్యలందే*
*వైరములు వాణిజ్యమందే;*
*వ్యర్థ కలహం పెంచబోకోయ్*
*కత్తివైరం కాల్చవోయ్।*

- బాలలూ! దేశభక్తి గేయంలోని మొత్తం సారాంశం ఈ నాలుగుపంక్తులలోనే ఇమిడి ఉంది. 'పరోపకారార్థం ఇదం శరీరం' అన్నది ఆర్యోక్తి. 'ఇతరులకు ఉపకారం చెయ్యటం కోసమే మన దేహముంది' అని దీని అర్థం. ఈ భావాన్నే శ్రీ గురజాడ సులభమైన మాటల్లో, సరళమైన భావంలో ఎంత గొప్పగా ఉదాత్తంగా చెప్పాడో చూడండి. మనిషి స్వార్థాన్ని కొంత వదులుకొని ఇతరులకు తోడ్పడటంలోనే దేశాభివృద్ధి, దేశౌన్నత్యం దాగున్నాయన్నది దీనిభావం. 'మానవసేవయే మాధవసేవ' అన్నారు పెద్దలు. అదే విధంగా శ్రీ గురజాడ దేశమంటే నదీనదాలు, కొండలు, గుట్టలు, సముద్రాలు మాత్రమే కాదు, దేశంలో మనచుట్టూ జీవించే మనుషులే దేశం అన్న గొప్ప మానవతావాదాన్ని చాటిచెప్పారు. మనిషిని మనిషి ప్రేమించడమే 'దేశభక్తి' అవుతుందని వారు మనకు తెలిపారు.

*స్వంతలాభం కొంతమానుకు*
*పొరుగువానికి తోడుపడవోయ్*
*దేశమంటే మట్టికాదోయ్*
*దేశమంటే మనుషులోయ్।*

## 3.09 భాషశైలి

గురజాడవారు ఈ గేయంలో వాడుకభాషను ఉపయోగించారు. గిడుగు రామ్మూర్తి పంతులుగారి వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రచారం చేయడానికి దీనిని సాధనంగా

వాడుకున్నారు. పొట్టి, గట్టి, ఓయ్ లాంటి వ్యావహారిక పదాల ప్రయోగం రచనల్లో వారే మొదలు పెట్టారు.

ఈ గేయంలోని శైలి సరళసుందరంగానూ, సుబోధకంగానూ ఉంది.

## 3.10 పాఠగత వ్యాకరణాంశాలు

### అ. సంధులు

ప్రేమించుము + అన్నా - ప్రేమించుమన్నా - ఉత్వసంధి
దేశము + అంటే - దేశమంటే - ఉత్వసంధి

### ఆ. సమాసాలు

గట్టిమేల్ - గట్టిదైన మేలు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
దేశభక్తి - దేశమందు భక్తి - సప్తమీ తత్పురుష సమాసం
పాడిపంటలు - పాడి మరియు పంట - ద్వంద్వసమాసం

### ఇ. ప్రకృతులు వికృతులు

| | | |
|---|---|---|
| గౌరవము | - | గారము |
| పీఠము | - | పీట |
| రాజు | - | రేడు |
| భక్తి | - | బత్తి |

### ఈ. జాతీయాలు

| | | |
|---|---|---|
| వొట్టిమాటలు | - | ఉత్తమాటలు |
| పొంగిపొర్లడం | - | పొంగిపొరలి ప్రవహించడం |

### ఉ. జంటపదాలు

పాడిపంటలు

### ఊ. వ్యతిరేకార్థ బోధక పదాలు

| | | |
|---|---|---|
| దేశి | x | విదేశి |
| మంచి | x | చెడు |
| లాభం | x | నష్టం |
| విద్య | x | అవిద్య |
| వైరం | x | స్నేహం |

## 3.08 జన్మభూమి - భావం, వ్యాఖ్య, విశేషాలు

శ్రీ రాయప్రోలు గొప్ప భావుకతావాది. వీరి దేశభక్తి స్వాభిమాన పూర్వకమైంది. ఈ గీతం ఎత్తుగడలోనే దేశభక్తి భావం ఉపందుకునేలా చేస్తుంది.

1. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అన్నది ఆర్యోక్తి మనకు జన్మనిచ్చినతల్లి, మనం పుట్టిన దేశం స్వర్గం కంటే గొప్పవి అని అర్థం. కాబట్టి భారతీయుడైన వాడు ఏ దేశంలో స్థిరపడినప్పటికీ, ఎంత ఉన్నతమైన పదవులు అలంకరించినప్పటికీ తన మాతృభూమి అయిన భారతభూమినే పొగడాలి. తన జాతి గౌరవాన్ని నిలపాలి అంటూ ఉద్వేగపూరితంగా కవి ప్రబోధించారు.

*ఏ దేశమేగినా, ఎందుకాలిడిన*
*ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన*
*పొగడరా నీతల్లి భూమి భారతిని*
*నిలుపరా నీ జాతి నిండుగౌరవము*

2. శ్రీ గురజాడ తరువాత జాతీయతాభావాన్ని, దేశభక్తి భావాన్ని అంతగొప్పగా వ్యక్తీకరించిన వారు శ్రీ రాయప్రోలు వారే. భారతదేశం కర్మభూమి. వేల సంవత్సరాల గొప్ప సంస్కృతికి, నాగరకతకు ఆలవాలమైన దీ భూమి. భారతీయులు శాంతి సహనాలకు, శౌర్యపరాక్రమాలకు, మేధాసంపదకు పెట్టింది పేరు. అందుకే కవి సగర్వంగా భరతభూమి వంటి భూమి, భారతీయుల వంటి పౌరులు, ఈ భువిపై ఎక్కడా లేరన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. సూర్యుని వెలుతురు తాకే ఈ విశ్వం అంచులవరకు, సప్తసముద్రాలపై మన జెండాలు ఆడునంతవరకు ఈ ఘనత కొనసాగుతుందన్న నమ్మకం వారిలో కనిపిస్తుంది.

*లేదురా ఇటువంటి భూదేవి యెందు*
*లేరురా మనవంటి పౌరులింకెందు*
*సూర్యుని వెలుతురుల్ సోకునందాక*
*ఓడల జెండాలు ఆడునందాక*

3. శ్రీ గురజాడ జాతీయతాభావానికి, దేశభక్తికీ మానవతావాదాన్ని ఆలంబనగా తీసుకుంటే శ్రీ రాయప్రోలు భారతదేశ ప్రాచీన వైభవాన్ని, భారతీయ సాంస్కృతిక విశేషాల్ని, ఆధ్యాత్మిక ఘనతను ఆధారంగా గ్రహించారు. ఈ భరతభూమి పుణ్యభూమి. మహర్షులు తమ తపస్సును ధారపోసిన భూమి. ప్రసిద్ధులైన రాజులు తమ శౌర్యాన్ని భరతమాత కంఠహారంగా అలంకరించిన భూమి. వాల్మీకి, వ్యాసుడు, కవిత్రయం లాంటి కవుల కవిత్వంతో అలరారిన భూమి. త్యాగరాజు, రామదాసు, మీరాబాయి లాంటి భక్తుల మీగడతరకల్లాంటి భక్తిరాగాలు దిశల నావరించిన భూమి. రాళ్ళలో తేనెలూరించే సంగీతం మనదే. సౌందర్యాన్ని కలబోసుకున్న సాహిత్యం మనదే. ఇన్ని ఘనతలు కలిగిన ఈ భరతఖండం సమస్త విశ్వంలో దీప్తిమంతమైంది.

*తమ తపస్సులు ఋషుల్ ధారపోయంగ,*
*శౌర్యహారము రాజచంద్రులర్పింప*
*భావసూత్రము కవి ప్రభువులల్లంగ*
*రాగదుగ్ధము భక్తరత్నముల్ పిదుక*
*దిక్కులకెగదన్ను తేజమ్ము వెలుగ*
*రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ*
*జగముల నూగించు మగతనంబెగయ*
*సౌందర్యమెగబోయు సాహిత్యమలర*
*వెలిగినదీ దివ్య విశ్వంబు పుత్ర*
*దీపించె నీ పుణ్యదేశంబు పుత్ర*

స్వాభిమానంతో కూడుకున్న వీరి 'దేశభక్తి' అంతకు ముందెవ్వరు అందించలేనంత చైతన్యాన్ని అందించింది. బాలలూ! చూచారుగా, ఇద్దరు ప్రముఖ కవులు దేశభక్తి భావాన్ని ఎంత చక్కగా మనకు అందించారో. కాబట్టి బాలలమైన మనం చిన్ననాటినుండే దేశభక్తిని పెంపొందించుకోవాలి.

ఈ రెండు గేయాలను మీరు రాగయుక్తంగా పాడటం నేర్చుకొనేందుకు 'నేషనల్ ఓపెన్ స్కూల్' వారు అందించే ఆడియోక్యాసెట్లను ఉపయోగించండి.

## 3.09 భాష - శైలి

రాయప్రోలు వారు సరళ గ్రాంథిక భాషను ఉపయోగించినప్పటికీ, దేశీయపదాలను, నుడికారాలను పద్యంలో చక్కగా అతికేలా వాడారు. పద్యాల ఎత్తుగడ, పద్యాల్లో ఉపయోగించే సంబోధన వీరి శైలిలోని ప్రత్యేకతలు. 'రాగదుర్గము'లాంటి నూతన పద బంధాలను వీరు చాలా సృష్టించారు.

## 3.10 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

ఆడు + అందాక - ఆడునందాక - నుగాగమసంధి

ఇంక + ఎందు - ఇంకెందు - అకారసంధి

మగతనంబు + ఎగయ - మగతనంబెగయ - ఉకారసంధి

**ఆ) సమాసాలు**

నిండుగౌరవము - నిండైన గౌరవము - విశేషణపూర్వపద కర్మధారయ సమాసము

సూర్యుని వెలుతురు - సూర్యునియొక్క వెలుతురు - షష్ఠీతత్పురుష సమాసము

శౌర్యహారము - శౌర్యమనెడి హారము - రూపక సమాసము

రాగదుర్గము - రాగమనెడి దుర్గము - రూపక సమాసము

దివ్యవిశ్వం - దివ్యమైన విశ్వం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

**ఇ) పదబంధాలు**

రాగదుర్గము, భావసూత్రము

**ఈ) వ్యతిరేకార్థ బోధక పదాలు**

గౌరవము x అగౌరవము

పొగడు x తెగడు

వెలుతురు x చీకటి

## 3.11 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది వాక్యాల్లోని ఖాళీలను సరైన క్రియాపదాలతో పూరించండి.**

1) తల్లిదండ్రులు పిల్లలు తమ వంశప్రతిష్ఠలను ........................ అని ఆశిస్తారు. (నిలుపుతారు / అలరించుతారు)

2) పున్నమివేళ వెన్నెల ......................... (ధారపోస్తుంది / దీపిస్తుంది)

3) కవులు కవిత్వాన్ని ......................... (అల్లుతారు / పిదుకుతారు)

4) పూను స్పర్థను ......................... (విద్యలందే / వాణిజ్యమందే)

5) దారిలోనువు ......................... (పొంగిపొర్లవోయి / పాటుపడవోయి)

**ఆ. కింది పదాలకు వ్యతిరేకార్థబోధక పదాలను గుర్తించండి.**

1) వైరం ......................... (స్నేహం / మోహం)

2) విద్య ......................... (చదువు / అవిద్య)

**ఇ. కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. 'దేశభక్తి' గేయం రచయిత ఎవరు? ( )
అ) చిలకమర్తి ఆ) రాయప్రోలు
ఇ) గురజాడ ఈ) శ్రీశ్రీ

2. దేశభక్తి గేయం ఏ ఖండకావ్య సంపుటం లోనిది? ( )
అ) ముత్యాల సరములు ఆ) ఆంధ్రావళి ఇ) బాపూజీ ఈ) లలిత
3. 'వొట్టిమాటలు' అనే పదానికి సరైన అర్థం -
అ) ఉపయోగం లేని మాటలు ఆ) అందరూ ఉపయోగించే మాటలు
ఇ) నీరసమైన మాటలు ఈ) వీరోచితమైన మాటలు

4. కింది పంక్తుల్లో సరైన దానిని గుర్తించండి. ( )
అ) దేశమంటే నదీనదాలు, కొండలు గుట్టలు
ఆ) సొంత లాభం పొరుగువాడి మేలుకే
ఇ) దేశం బాగుపడాలంటే మనుషులు తినడం మానివేయాలి
ఈ) దేశమంటే మట్టికాదు, మనుషులు

5. కత్తివైరం అంటే ( )
అ) కత్తివంటి వైరం ఆ) హింసాయుత వైరం ఇ) కత్తిలేకుండా వైరం ఈ) కత్తే వైరం

6. 'వైరం' కు వ్యతిరేక పదం ( )
అ) పగ ఆ) శత్రుత్వం ఇ) స్నేహం ఈ) బంధం

7. 'స్పర్థ' ఈ పదానికి అర్థం ( )
అ) సాము ఆ) పోటీ
ఇ) స్నేహం ఈ) వైరం

8. గురజాడ దేశభక్తికి ఈ కిందివి ఆధారం ( )
అ) వ్యాపారపు విలువలు ఆ) మానవీయమైన విలువలు
ఇ) భావుకతా వాదం ఈ) స్వార్థం

9. దేశీయులంతా ఒకరినొకరు......... ( )
అ) ద్వేషించుకోవాలి ఆ) అసహ్యించుకోవాలి
ఇ) ప్రేమించాలి ఈ) తిట్టుకోవాలి

10. సొంతలాభం....... ( )
అ) పెంచుకోవాలి ఆ) కొంతమానుకోవాలి
ఇ) అసలు మానుకోరాదు ఈ) ఇతరులకుపయోగించాలి

11. 'నిండు గౌరవము' అనేది........ ( )
అ) నుడికారం ఆ) సామెత
ఇ) క్రియ ఈ) నూతన పదబంధం

12. 'స్వర్గం' కంటే గొప్పవి ( )
అ) ఆహారం, నిద్ర ఆ) జననీ, జన్మభూమి
ఇ) ధనం, సుఖం ఈ) పదవి, అధికారం

13. తమ తపస్సులు ధారపోసినవారు ( )
అ) దేవతలు ఆ) మనుష్యులు
ఇ) గంధర్వులు ఈ) ఋషులు

14. 'ఏదేశమేగినా, ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమిభారతిని' అనే గేయం రాసింది
అ) గురజాడ ఆ) రవీంద్రుడు ( )
ఇ) రాయప్రోలు ఈ) విశ్వనాథ

15. 'దుగ్ధం' అనే పదానికర్థం ( )
అ) భాగం ఆ) పాలు
ఇ) నీళ్ళు ఈ) నిప్పు

16. 'భావసూత్రం' అనే మాటకర్థం ఏది? ( )
అ) భావాల అల్లిక ఆ) పాటల అల్లిక
ఇ) పదాల అల్లిక ఈ) అక్షరాల అల్లిక

**జవాబులు :** 1-ఇ, 2-అ, 3-అ, 4-ఈ, 5-ఆ, 6-ఇ, 7-ఆ, 8-ఆ, 9-ఇ, 10-ఆ, 11-అ, 12-ఆ, 13-ఈ, 14-ఇ, 15-అ, 16-అ.

**ఈ. కింది వాటికి ఉదాహరణలు రాయండి.**

1. దంత్యచజలు.................................................................

2. తాలవ్యచజలు .................................................................

3. ఉభయాక్షరాలు .................................................................

4. కంఠ్యాలు.................................................................

5. అంతస్థాలు .................................................................

**ఉ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. గురజాడ దేశాన్ని గురించి ఏం చెప్పాడు?

2. స్పర్థ, వైరం గురించి గురజాడ ఏం చెప్పాడు?

3. దేశమాతకు ఋషులు, రాజులు ఏమి అర్పించారు?

4.మనం ఏదేశం వెళ్లినా దేశభక్తిని ఎలా చాటాలి?

**ఊ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. గురజాడ బోధించిన దేశభక్తిని వివరించండి.

2. దేశానికి కవులు, భక్తులు ఏం అర్పించారు?

**ఋ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1. గురజాడ రచనలను గురించి రాయండి.

2. రాయప్రోలు ప్రబోధించిన దేశభక్తిని గురించి రాయండి.

**ఎ. కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. కత్తివైరం .................................................................

2. నిండుగౌరవం .................................................................

**ఏ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. లేదురా ఇటువంటి .................... ఎందు.
2. శౌర్య .................... రాజచంద్రులర్పింప
3. రాగదుర్గము .................... రత్నముల్ పిదుక
4. సౌందర్యమెగబోయు .................... మలర
5. వెల్గినదీ .................... విశ్వంబు పుత్ర

**ఐ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. పాడిపంటలు .................... దారిలో నువు పాటుపడవోయ్ (పొంగిపొర్లే/ఉప్పొంగే)
2. పూను .................... విద్యలందే (వైరము/స్పర్థలు)
3. స్వంత .................... కొంత మానుకు (నష్టము/లాభము)
4. దేశమంటే ....................కాదోయ్ (ప్రజలు/మట్టి)
5. వ్యర్థ .................... పెంచబోకోయ్ (కలహం/స్నేహం)

**ఒ. కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి వాటికి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటు క్రమం | అర్థాలు |
|---|---|---|
| 1. పాటుపడు | 1.................... | .................... |
| 2. పీఠం | 2.................... | .................... |
| 3. సోకు | 3.................... | .................... |
| 4. దీపించు | 4.................... | .................... |
| 5. అలరు | 5.................... | .................... |
| 6. ధారవోయు | 6.................... | .................... |
| 7. వైరం | 7.................... | .................... |
| 8. స్పర్థ | 8.................... | .................... |
| 9. విశ్వం | 9.................... | .................... |
| 10. వట్టిమాటలు | 10.................... | .................... |

## 3.12 పాఠ్యేతర అంశాలు

**అ. కింది గేయభావాన్ని క్లుప్తంగా రాయండి.**

వందేమాతరమని భారత - వర్షంబును నుతియించుదము
సందేహంబులు మాని సమాన-స్వాతంత్ర్యంబును బడయుదము
కులభేదంబుల జాతిభేదముల - గోతులలోబడకుందుదము
సలలితమగు నొక లక్ష్యము పెట్టుక - సత్యము తోడుతమెలగుదము

*- గరిమెళ్ళ సత్యనారాయణ*

భావం: ..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

**ఆ. సంభాషణ రాయడం**

రమేశ్ డాక్టర్ డిగ్రీ పూర్తి చేసిన యువకుడు. సొంత ఊరికి ఎంతో కొంత సేవ చేయాలన్న కోరికతో, గ్రామంలోనే ఒక ఆసుపత్రి ప్రారంభించాడు. గ్రామస్థులకు ఆరోగ్యం, విద్యతోపాటు వారి మూఢ నమ్మకాలను రూపుమాపటం లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి, ప్రజలకు దగ్గరయ్యాడు. ఆ సంవత్సరం గ్రామ సర్పంచుగా ఎన్నికయ్యాడు. గ్రామంలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రాథమికవిద్య, వయోజన విద్య, పశువుల ఆసుపత్రి, రోడ్లు, మంచినీటి వసతి, మురుగుకాలువలు, బస్సులు, వీధిదీపాలు మొదలయిన వాటి గురించి గ్రామంలోని పెద్దలతో రమేశ్‌కు జరిగిన సంభాషణను ఊహించి రాయండి.

గ్రామ పెద్దలు (గ్రా.పె.) :..................................................................................................

రమేష్ :..................................................................................................

గ్రా.పె. :..................................................................................................

రమేష్ :..................................................................................................

గ్రా.పె. :..................................................................................................

రమేష్ :..................................................................................................

గ్రా.పె. :..................................................................................................

రమేష్ :..................................................................................................

ఇ. కింది చిత్రాల్లో ఉన్న నాయకులను గుర్తించి వారిని గురించి ఐదేసి పంక్తులు రాయండి.



మహాత్మా గాంధి

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

ఈ.



నెహ్రూ

ఉ.



సరోజినీ నాయుడు

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

ఊ.



అల్లూరి సీతారామరాజు

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

పాఠం-4

# 4.0 భిన్నత్వంలో ఏకత్వం

## 4.01 భూమిక

ప్రపంచంలో భారతదేశానికి ఒక ప్రత్యేక స్థానముంది. దీని సంస్కృతి విశిష్టమైనది. భిన్నమైన దైనా ఏకత్వం కల్గినది. ఈ దేశప్రజల ఆచార వ్యవహారాలు ఆయా సంస్కృతి నాగరకతలకు అద్దంపడతాయి. అందరూ భారతీయులనే భావన ఒక అంతరసూత్రంగా ఈ దేశం ముందంజ వేస్తోంది. తాత్కాలికంగా ఆటంకాలెదురైనా వాటిని అధిగమించి అందరూ ఒకతాటిపై నిలిచి సమైక్యాన్ని చాటటం భారతీయుల ప్రత్యేకత. మత సామరస్యం, భాషా సామరస్యం, జాతీయ సమైక్యాలు మన జాతికి జీవనాడులు. ఈ పాఠం ఈ విషయాలనే స్పష్టం చేస్తుంది.

## 4.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు

- కులాలు, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని గ్రహిస్తారు.
- భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శిస్తారు.
- జాతీయ సమైక్యాన్ని పెంపొందించే అంశాలను గుర్తిస్తారు.

## 4.03 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| పుట్టిల్లు | స్రవంతి | ధీరత్వం |
| అభ్యుదయం | మనుగడ | అభినందన |
| పరిరక్షించుట | భంగం | సౌహార్దం |
| శ్రీలు | సహనం | ప్రతీక |
| సౌభ్రాత్రం | మమత | స్మరణము |
| వన్నె | సన్మతి | శ్రవణము |
| వర్గం | పరతత్వము | క్రీడలు |
| దర్శనాలు | సౌలభ్యం | భిన్నత్వం |
| సహజీవనం | ప్రేరేపించు | కీర్తించుట |

## 4.04 మూలపాఠం-1

మనది భారతదేశం.

మనం భారతీయులం.

ప్రపంచంలోని దేశాలలో... మన భారతదేశానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. అందుకు కారణం ఇది భిన్న సంస్కృతులకూ, సంప్రదాయాలకూ కాణాచి కావడమే. వీరులకూ, శూరులకూ, కవులకూ, కళాకారులకూ, త్యాగులకూ, యోగులకూ మనదేశం పుట్టిల్లు కావడమే.

అందుకే "భారతదేశం యొక్క అభ్యుదయం మన కార్యదీక్షపై ఆధారపడి ఉంది" అన్నారు స్వామి వివేకానందులు.

శ్రీలు పొంగిన ఈ జీవగడ్డలో వాల్మీకి, వ్యాసుడు, నన్నయ, పోతన, తిక్కన వంటి మహాకవులు - బ్రహ్మంగారు, వేమనలాంటి సంఘసంస్కర్తలు - దయానందుడు, అరవిందుడు, వివేకానందుడు వంటి తత్త్వవేత్తలు - గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ వంటి నవభారత నిర్మాతలు - నేతాజీ, భగత్‌సింగ్, శివాజీ, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవవీరులు పుట్టి పెరిగారు; దేశానికి గర్వకారణంగా నిలిచారు. వారందరికీ మనమెంతో ఋణపడి ఉన్నాం! వారి అడుగుజాడల్లో పయనిద్దాం. మన సంస్కృతి విశేషాలను పరిరక్షిద్దాం!

కాణాచి = చిరకాల వాసస్థానము,
ఉనికిపట్టు = ఉండేచోటు, స్థానం
సంస్కృతి = మంచితో కూడిన జీవన పద్ధతి
సంప్రదాయం = చిరకాలంగా వస్తున్న పద్ధతి
పుట్టిల్లు = పుట్టిన ఇల్లు
అభ్యుదయం = ప్రగతి
పరిరక్షించుట = కాపాడుట
శ్రీలు = సంపదలు
సంస్కర్తలు = మంచిమార్పు తెచ్చేవారు
సౌభ్రాత్రం = మంచి సోదరలక్షణం
లలితకళలు = సంగీత సాహిత్య, చిత్రలేఖన, నృత్య, శిల్పాదులు

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భిన్నసంస్కృతులకూ, సంప్రదాయాలకు కాణాచియైన దేశం ( )

అ) భారతదేశం ఆ)బంగ్లాదేశ్ ఇ)చైనా ఈ)నేపాల్

2. 'భారతదేశ అభ్యుదయం మన కార్యదీక్ష పై ఆధారపడి ఉందని' అన్నవారు. ( )

అ) నెహ్రూ ఆ)వివేకానందుడు ఇ)అరవిందుడు ఈ)గాంధీజీ

3. విప్లవవీరుల్లో ఒకరు ( )

అ) అంబేద్కర్ ఆ) గాంధీ ఇ)నేతాజీ ఈ)నెహ్రూ

4. నవభారత నిర్మాతల్లో ఒకరు ( )

అ) నన్నయ ఆ)అల్లూరి ఇ)అరవిందుడు ఈ)అంబేద్కర్

5. అరవిందుడు ఒక ( )

అ) మహాకవి ఆ)విప్లవవీరుడు ఇ) పండితుడు ఈ)తత్వవేత్త

**సమాధానాలు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-ఈ.

## 4.05 మూలపాఠం-2

### మన సంస్కృతి సంప్రదాయాలు

మన సంస్కృతికి సంప్రదాయాలకు భాష, భావం, మతం, సాంఘికజీవనం. లలితకళలు, విద్య, విజ్ఞానం, వినోదం, సర్వమానవ సౌభ్రాత్రం, జాతీయ సమైక్యత ఆధారాలు.

భంగం = ఆటంకం
నిరంతరం = ఎల్లప్పుడు
కర్తవ్యం = చేయాల్సినపని

వీటిని నిరంతరం పరిశీలనా దృష్టితో చూస్తూ, ఆచరించడమే సంప్రదాయం యొక్క మొదటి కర్తవ్యం. మానవతకు భంగం వాటిల్లని ఏ సంస్కృతి ఐనా ఏ సంప్రదాయమైనా ఆచరణ యోగ్యమే, ఆదరణీయమే.

మనసా = మనస్సులో
వాచా = మాటల్లో
కర్మణా = చేతల్లో

అందుకే మనకంటూ కొన్ని కట్టుబాట్లనీ, ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాం. జాతీయగీతాన్ని, ప్రార్థనాగీతాన్ని, త్రివర్ణపతాకాన్ని సమకూర్చుకున్నాం. భిన్నమతాలకు, భిన్నసంస్కృతికి, భిన్న సంప్రదాయాలకు, భిన్న కులాలకు ప్రాంతాలకు, భాషలకు సమానత్వాన్ని సదా సమకూర్చాలని రాజ్యాంగంలో నిర్దేశించుకున్నాం. కుల, మత భేదం మంచి "పండితాస్సమ దర్శినః" అనే గీతావాక్యాన్ని మనసా, వాచా, కర్మణా ఆచరిస్తూ జీవిస్తున్నాం....

పండితాస్సమదర్శినః = జ్ఞానం కలవారు అందర్నీ అన్నిటినీ సమానంగా చూస్తారు

"పసుల వన్నెవేరు పా లేక వర్ణమౌ
పుష్పజాతి వేరు పూజ ఒకటె
దర్శనములు వేరు దైవంబు ఒక్కటే
విశ్వదాభిరామ వినుర వేమ"

వన్నె = రంగు
వర్ణం = రంగు
దర్శనములు = ఇవి ఆరు

అని పాడుకుంటూ సహజీవనం సాగిస్తున్నాం.

ఐనా కొన్ని సమయాల్లో మన సమాజంలో కుల, మత, వర్గాల పోరాటాలు, సంకుచితత్వం... కసి,పగ, ద్వేషం.... మొదలైనవి మనలోని ఏకత్వానికి భంగం కల్గిస్తున్నాయి. ఐతే, ఈ **కులభేదాలు.... ఆదిలో లేవు.** వృత్తులపరంగా యాదృచ్ఛికంగా, జనజీవన స్రవంతిలో మధ్యలో వచ్చి చేరినవే.

ఆది = మొదలు
సహజీవనం = కల్సిమెల్సి జీవించడం
పోరాటం = యుద్ధం, జగడం

ఇంకా లోతుగా వెళ్ళి చెప్పాలంటే... ఒకే ఆలోచనా ధోరణులు గల ఆది మానవులు ఒక గుంపుగా ఏర్పడటం చేత వారివారి ఆలోచనలతో, సాటి మానవుల మనుగడలో తమవంతు కర్తవ్యంగా శ్రమ విభజన చేసుకోవడంలో ఇవి ఏర్పడ్డాయని చెప్పుకోవచ్చు.

స్రవంతి = చిన్ననది
యాదృచ్ఛికం = కాకతాళీయం, అనుకోకుండా

మానవతకు భంగం కలిగించేవే కులాలైతే... అవి ఎంత పెద్దవైనా... వాటి లోతులు ఎంత పెద్దవైనా మనకు అక్కర్లేదు. వాటి కోటలను కూల్చేద్దాం... మానవులంతా ఒకటేనని చాటుదాం. "దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్" అని గుర్తుచేద్దాం. అందుకే "మంచి చెడ్డలు మనుజులందున యెంచి చూడగ రెండె..." అని గురజాడ తమ కవితలో చెప్పారు.

మనుగడ = జీవనం
భంగం = ఆటంకం

## పాఠగత ప్రశ్నలు-2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. 'పండితాః సమదర్శినః' అనే వాక్యం ( )

అ) గీతావాక్యం ఆ) భారతవాక్యం ఇ)రామాయణవాక్యం ఈ)సాధారణవాక్యం

2. 'వన్నె' అనే పదానికి అర్థం ( )

అ) రంగు ఆ)రుచి ఇ)వాసన ఈ)వస్త్రం

3. దర్శనాలు వేరైనా దైవం ( )

అ) దైవమే ఆ)ఒకటే ఇ)శూన్యమే ఈ)క్షేమమే

4. మనలోని ఏకత్వానికి భంగం కల్గించేవి ( )

అ) ఆడంబరాలు ఆ)అనురాగాలు ఇ)కులమతాలు ఈ) కక్షలు

5. 'దేశమంటే మనుషులోయ్' అన్నవారు ( )

అ) గురజాడ ఆ)దాశరథి ఇ)కుందుర్తి ఈ) సినారె

**జవాబులు** : 1-అ, 2-అ, 3-ఆ, 4-ఇ, 5-అ.

## 4.06 మూలపాఠం-3

*ఏకం సత్‌విప్రాః బహుధావదంతి = ఒకటే ఉన్నది, దానినే అనేకమంటూ విజ్ఞులు చెపుతారు*
సహనం = ఓర్పు
మమత = ప్రేమ

ఈ కులాల చుట్టూ.... ఎన్నెన్నో మతాలు బీరకాయపీచులా అల్లుకొన్నాయి. హిందువులూ, మహమ్మదీయులూ, జైనులు, బౌద్ధులు, క్రైస్తవులు, జొరాష్ట్రియన్‌లు, సిక్కులు... ఇలా పలుమతాలు. అన్ని మతాల్లోనూ ప్రవహించేది మానవత్వమే... ఆలోచిస్తే, వాటిని దర్శిస్తే. అందుకే వేదకాలంనుండి భారతీయులు పరమత సహనాన్ని పాటిస్తూ వస్తున్నారు. "ఏకం సత్, విప్రాః బహుధా వదంతి" అనే వేదసూత్రం ఈ భావాన్నే పలుకుతుంది.

ఈ కులాలు మతాలు పెరిగిన విధంగానే దేవుళ్ళ సంఖ్య పెరుగుతూ వచ్చింది. దేవుళ్ళెందరైనా భక్తితత్వం ఒక్కటే, పూలు ఎన్నైనా పూజ ఒక్కటే, మనుషులెందరైనా మమత ఒక్కటే.... అందుకే మన జాతిపిత మహాత్మా గాంధీ

*సన్మతి = మంచిబుద్ధి*

"రఘుపతి రాఘవ రాజారాం
పతిత పావన సీతారాం
ఈశ్వర అల్లా తేరేనాం
సబ్‌కో సన్మతి దే భగవాన్" అంటూ ప్రార్థించేవారు.

గాంధీజీ దృష్టిలో మానవ సేవే మాధవ సేవ. మన భారతీయ తత్వశాస్త్రం మానవుడే

మహనీయుడు; దేవాధిదేవుడు అంటుంది. మన ఆధ్యాత్మిక లోకం సర్వప్రాణులూ ఒక్కటే దైవ స్వరూపాలే.... "ఆత్మవత్ సర్వభూతాని" అంటూ "లోకాస్సమస్తాః సుఖినో భవంతు" అని ప్రార్థిస్తుంది. ఈ విధంగా ఆలోచించే శక్తి వేదభూమి కర్మభూమిలో జన్మించిన భారతీయులకే దక్కింది.

మహనీయుడు = గొప్పవాడు
ఆత్మవత్ సర్వభూతాని - జీవకోటి నావంటిదే
దేవాధిదేవుడు = దేవదేవుడు
దైవస్వరూపాలు = దేవుని రూపాలు

లోకాః సమస్తాః సుఖినోభవంతు = లోకాలన్నీ సుఖంగా ఉండుగాక!

## పాఠగత ప్రశ్నలు-3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. కులాలచుట్టూ బీరకాయ పీచుల్లా అల్లుకున్నవి ఏవి? (     )

అ) మతాలు ఆ)అనురాగాలు ఇ)ద్వేషాలు ఈ)భేదాలు

2. వేదకాలం నుండి భారతీయులు పాటిస్తున్నది (     )

అ) పరమతద్వేషం ఆ)పరమత సహనం ఇ)పరభోజనం ఈ)పరకృతవేషం

3. 'రఘుపతిరాఘవరాజారాం' అని అన్నవారు (     )

అ) నెహ్రూ ఆ)నేతాజీ ఇ) గాంధీజీ ఈ)పటేల్

4. గాంధీజీ దృష్టిలో మానవసేవ (     )

అ) ఆత్మసేవ ఆ)స్వయంసేవ ఇ)బాలసేవ ఈ)మాధవసేవ

5. 'సహనం' అనే పదానికి అర్థం (     )

అ) ఓర్పు ఆ)ప్రేమ ఇ)త్యాగం ఈ)స్నానం

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 4.07 మూలపాఠం-4

మనదేశంలో అనేక భాషలున్నాయి అవి ఎన్నైనా, వాటి పేరు ఏదైనా జ్ఞానం ఒక్కటే. అందుకే

"కుండ కుంభ మండ్రు; కొండ పర్వతమండ్రు
ఉప్పు లవణ మండ్రు; ఒకటి గాదె?
భాషలన్ని వేరు పరతత్వ మొక్కటె
విశ్వదాభిరామ వినుర వేమ"

అన్నారు వేమనగారు. అందుచేత భాషాభేదాలని మనం కీచులాడుకోవడం క్షేమం కాదు. బాష భావప్రకటనకు మాత్రమే కాని, భేదాలను పెంచుకోవడం కోసం కాదు.

ఖండాలు = భూభాగాలు
పరతత్వము = భగవంతుని లక్షణం
కీచులాడుకొను = కొట్లాడుకొను, వాదులాడుకొను

సౌలభ్యం = సులభం

ప్రపంచాన్ని ఖండాలుగా విభజించినట్లే పరిపాలనా సౌలభ్యం కోసం మన దేశాన్ని రాష్ట్రాలుగా, జిల్లాలుగా, మండలాలుగా విభజించుకున్నాం. శరీరంలోని భాగాలన్నీ కలిస్తేనే శరీరం అయినట్టుగా దేశంలోని రాష్ట్రాలు, ప్రాంతాలు, సంస్కృతులు, ఆచారాలు, అలవాట్లు, భాష, భావం వగైరాల మూలస్వరూపం ఒక్కటిగా నిలిస్తేనే, ఈ భిన్నత్వంలో ఏకత్వం ఏర్పడితేనే, దీనికై కృషి చేసిన వ్యక్తులను భారతీయులుగా, వారు నివసించే దేశాన్ని భారతదేశంగా పిలుస్తాం.

ఇల = భూమి
ప్రేరేపించు = రెచ్చగొట్టు, ఎగదోయు
ధీరులు = ధీరత్వం కలవారు

అలాకాక ఏ ప్రాంతం విడిపోయినా దేశసమగ్రత దెబ్బతింటుంది. కాబట్టి ఇలలోనూ, కలలోనూ అలాంటి భావనను ఊహించరాదు... అలా ఊహించినా వాటిని ప్రేరేపించినా అది నేరం, మాతృద్రోహం అవుతుంది. అందుకనే....

"ఏ దేశమేగినా ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా యెవ్వ రెదురయిన
పొగడరా నీతల్లి భూమిభారతిని
నిలుపరా నీజాతి నిండుగౌరవము
లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి ధీరు లింకెందు" అన్నారు రాయప్రోలు సుబ్బారావుగారు. ఇందుకోసం మనమంతా దీక్షబూనుదాం.

## పారంగత ప్రశ్నలు-4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భాషలెన్నైనావాటి భావం ( )

అ)వేరు ఆ)ఒకటి ఇ)రెండు ఈ)పలు విధాలు

2. దేశాన్ని రాష్ట్రాలుగా విభజించడానికి కారణం ( )

అ)పరిపాలనా సౌలభ్యంకోసం ఆ)ఆర్థిక స్వావలంబనకోసం ఇ)వ్యాపార లావాదేవీలకోసం ఈ) అభివృద్ధికోసం

3. భిన్నత్వంలో ఏర్పడాల్సింది ( )

అ) సమగ్రత్వం ఆ) సమత్వం ఇ)ఏకత్వం ఈ)అనేకత్వం

4. 'ఏదేశమేగినా ఎందుకాలిడినా' అనే గేయరచయిత ( )

అ) సినారె ఆ)దాశరథి ఇ) గురజాడ ఈ)రాయప్రోలు

5. 'ఇల' అనే పదానికి అర్థం ( )

అ) భూమి ఆ)తల ఇ)ఇల్లు ఈ)ఇప్పుడు

**జవాబులు :** 1-అ, 2-అ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 4.08 మూలపాఠం-5

ఇక భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేవి మన పండుగలు పబ్బాలు. దసరా, దీపావళి, మొహర్రం, హిందువులు, మహ్మదీయులు కలిసి జరుపుకుంటారు. అలాగే సిక్కు, బౌద్ధ మతస్థులను అన్యమతస్థులుగా ఏ హిందువు భావించడు.

దసరా వేషాలు, వినాయక చవితి సంబరాలు, సంక్రాంతి ముగ్గులు, దీపావళి పటాసుల సంబరాలు... క్రిస్మస్. దసరా, మొహరం పరస్పరాభివందనాలు సిక్కుల వైశాఖి మేళ, రంజాన్, చాతుర్మాస్య వ్రతాలూ, పుష్కరాలు, కుంభమేళా, యాత్రా సందర్శనాలు అన్నీ భారతీయులకు శుభసూచకాలే... బంధుమిత్రుల సమాగమాన్ని సోదరుల నగటు మనుషుల పట్ల సౌహార్దాన్ని కలుగజేసే చలివేంద్రాల్లాంటివి. ఇవన్నీ జాతీయ సమైక్యతకు ప్రతీకలు

భగవద్గీత, రామాయణం, భారతం, భాగవతం, ఉపనిషత్తులు, స్మృతులు, శాస్త్రాలు, సంహితలు, ఖురాన్, బైబిల్, గురు గ్రంథసాహెబ్, జైన బౌద్ధ దర్శనాలు.... భారతీయులందరికీ ఆదరణీయాలే గాక విశ్వమానవ కల్యాణ కవచాలు. భిన్నత్వంలో ఏకత్వాన్ని బోధించే విశ్వగీతికలు.... అలాగే మన దేశంలోని పుణ్యనదులు, యాత్రాస్థలాలు యావద్భారతమంతటా ఉండటం కూడా ఏకత్వమే!

వేదకాలం నుండి నేటిదాక వైదిక సంస్కృతి, గిరిజన సంస్కృతి, జానపద సంస్కృతి, నవభారత సంస్కృతి, స్వాతంత్ర్యోద్యమం వల్ల ఏర్పడ్డ జాతీయతా భావం, లౌకికరాజ్యం, ప్రజాస్వామ్యం, ప్రణాళికలు, ఆర్థిక విధానం, విద్యావిధానం, క్రీడలు, రవాణా సౌకర్యాలు, శాస్త్రీయ దృక్పథాలు, హేతువాద దృష్టి, పోరాటాలు, ఉద్యమాలు, సంస్కరణలు, లలిత కళలు, సాహిత్యం... అన్నీ భిన్నత్వంలో ఏకత్వాన్ని సమకూర్చేవే.... వీటన్నింటిలోనూ పూలదండలో దారం దాగున్నట్లుగా మానవత్వం అనే అమృతసూత్రం దాగుంది.

భారతీయుడు తన ముందుకు స్వర్గమే దిగి వచ్చినా 'నాకు అక్కర్లేదు; మా అమ్మ భారతమాత చరణస్మరణ శ్రవణ కీర్తనలే చాలంటాడు. నిజమే మనమంతా ఇందుకోసం కృషి చేయాలి. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని అందుకే అన్నారు.

పరస్పరాభివందనాలు = ఒకరినొకరు నమస్కరించడం
సౌహార్దం - మంచిమనస్సు
సాదరణీయాలు = ఆదరించతగినవి
విశ్వమానవ కల్యాణ కవచాలు = ప్రపంచంలోని మనుషులందరికీ మేలు కలిగించే రక్షణకవచాలు
ప్రతీక = గుర్తు, చిహ్నం
విశ్వగీతిక = ప్రపంచపుపాట
చలివేంద్రము = చల్లటి నీటిస్థలం
వ్రతము = నోము
పుష్కరము = పన్నెండేళ్ళు
సమాగమము = కలయిక
సౌహార్దము = స్నేహము

క్రీడలు = ఆటలు
భిన్నత్వం = వేరువేరు

చరణస్మరణ శ్రవణ కీర్తనలు = పాదాలు స్మరించటం, వాటిని గూర్చి వినటం, పాడటం

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి = తల్లి, పుట్టిన దేశం స్వర్గంకంటె గొప్పవి.

## పాఠగత ప్రశ్నలు-5

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేవి ( )

అ) పండుగలు ఆ)వేషాలు ఇ)గృహాలు ఈ)గీతాలు

2. విశ్వమానవ కల్యాణకవచం వంటిది ( )

అ) మనుచరిత్ర ఆ)భగవద్గీత ఇ) మేఘసందేశం ఈ)రాజ్యాంగం

3. పూలదండలో దారం దాగి ఉన్నట్లున్న అమృతసూత్రం ( )

అ) వాగర్థం ఆ)శరీరత్వం ఇ)మానవత్వం ఈ)దానవత్వం

4. ప్రతీక అనే పదానికి అర్థం ( )

అ) ప్రకోపం ఆ)ప్రధానం ఇ)ప్రత్యేకం ఈ)చిహ్నం

5. భారత భాగవతాలు అనేవి ( )

అ) పవిత్ర గ్రంథాలు ఆ) రాజ్యాంగ సూత్రాలు ఇ) చట్టాల వివరణలు ఈ) ఆలోచనలకు రూపాలు

**జవాబులు :** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ

## 4.09 కీలక భావనలు

- మనదేశం భారతదేశం. మన మంతా భారతీయులం.
- మనదేశం భిన్న సంస్కృతులకు, సంప్రదాయాలకు కాణాచి.
- వివేకానందుడు మనదేశఅభ్యుదయం, మన కార్యదీక్షపై ఆధారపడి ఉంది అని చెప్పారు.
- మనగడ్డలో పలువురు సంఘసంస్కర్తలు, తత్వవేత్తలు, నవభారతనిర్మాతలు, విప్లవవీరులు పుట్టి పెరిగారు.
- భాష, భావం, మతం, సమాజజీవనం, కళలు, విద్య, విజ్ఞానం, వినోదం, సౌభ్రాతృత్వం, సమైక్యం మన సంస్కృతి సంప్రదాయాలకు ఆధారాలు.
- మనం ఒక రాజ్యాంగాన్ని, కట్టుబాట్లను ఏర్పాటు చేసుకున్నాం.
- కులమతభేదం మరచిపోయి అందర్నీ సమదృష్టితో చూడాలి.
- మనలోని ఏకత్వాన్ని నిల్పుకోవాలి.
- ఒకరికష్టాలు మరొకరం పంచుకోవాలి.
- దేశమంటే మనుష్యులని మనమంతా గుర్తించాలి.

- కులాలచుట్టూ ఎన్నో మతాల బీరకాయ పీచులు అల్లుకొన్నాయి.
- పరమత సహనం భారతీయుల సంప్రదాయంగా వస్తోంది.
- మానవసేవే మాధవసేవ. లోకమంతా సుఖంగా ఉండాలని మన ఆధ్యాత్మిక లోకం చెప్తోంది.
- మన దేశంలోని భాషలు వేరైనా, భావం మాత్రం ఒకటే.
- ఏ దేశమేగినా భారతమాతను కొలవాలని రాయప్రోలు చెప్పాడు.
- పండుగలు, పబ్బాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతాయి.
- మన ప్రాచీన సాహిత్యం భిన్నత్వంలో ఏకత్వాన్ని బోధించే విశ్వగీతిక.
- పూలదండలో దారంలోవలె మన జీవన విధానంలోనే మానవత్వం అనే అమృతసూత్రం దాగి ఉంది.

## 4.10 పాఠగత వ్యాకరణాంశాలు

### అ. సంధులు

ప్రత్యేకము - ప్రతి + ఏకము - యణాదేశసంధి

దేవాదిదేవుడు - దేవ + ఆదిదేవుడు - సవర్ణదీర్ఘసంధి

పుట్టిల్లు - పుట్టు + ఇల్లు - ఉత్వ సంధి

అభ్యుదయం - అభి + ఉదయం - యణాదేశసంధి

దయానందుడు - దయా + ఆనందుడు - సవర్ణదీర్ఘసంధి

రాజ్యాంగం - రాజ్య + అంగం - సవర్ణదీర్ఘసంధి

విశ్వదాభిరామ - విశ్వదా + అభిరామ - సవర్ణదీర్ఘసంధి

సమాగమము - సమ + ఆగమము - సవర్ణదీర్ఘసంధి

### ఆ. సమాసాలు

భారతదేశం - భారతమను పేరుగల దేశం - సంభావనా పూర్వపదకర్మధారయ సమాసం

భిన్నసంస్కృతులు - భిన్నమైన సంస్కృతులు - విశేషణపూర్వపద కర్మధారయసమాసం

సంస్కృతి, సంప్రదాయాలు - సంస్కృతి మరియు సంప్రదాయాలు - ద్వంద్వసమాసం

కార్యదీక్ష - కార్యమునందు దీక్ష - సప్తమీతత్పురుష సమాసం

జనజీవనం - జనుల యొక్క జీవనం - షష్ఠీతత్పురుష సమాసం

**ఇ. జాతీయాలు**

అడుగుజాడలు - పాదముద్రలు

భంగంవాటిల్లుట - ఆటంకంకల్గుట

బీరకాయపీచు - బీరకాయలోని పీచువంటిది - దూర సంబంధం

కీచులాడుట - కొట్లాడుట

చలివేంద్రము - చల్లని నీటి కేంద్రం

**ఈ. ప్రకృతులు వికృతులు**

| | | |
|---|---|---|
| వర్షం | - | వన్నె |
| పుష్పము | - | పువ్వు |
| దైవము | - | దయ్యము |
| కుంభము | - | కుండ |
| పర్వము | - | పబ్బము |
| కక్ష | - | కచ్చె |

## 4.11 సామాన్య వ్యాకరణాంశాలు

**భాషా భాగాలు**

ఇంతకు ముందటి పాఠంలో మీరు అక్షరాలు, ఉచ్చారణను బట్టి చేసిన వాటి విభాగాలను గూర్చి తెలుసుకున్నారు. ఈ పాఠంలో మరిన్ని అంశాలు తెలుసుకుందాం. మనం మాట్లాడుతున్న భాష సాధారణంగా వాక్యాల రూపంలో ఉంటుంది ఈ వాక్యాల్లో పదాలుంటాయి. పదాల్లో అక్షరాలుంటాయి. అంటే కొన్ని అక్షరాలు కలిస్తే పదాలవుతాయి. కొన్ని పదాలు కలిసి వాక్యమవుతుంది. భాషలో చాలా పదాలుంటాయి. ఈ పదాలను వ్యాకరణశాస్త్ర వేత్తలు కొన్ని భాగాలుగా విభజించారు. వీటిని భాషా భాగాలంటారు. అవి దిగువ విధంగా ఉన్నాయి.

**1. నామవాచకాలు :** "నా పేరు **రాజా**. మా ఊరు **కొవ్వూరు**. నేను **విశాఖపట్టణం** వెళ్లడానికి **గోదావరి** నదిని దాటాలి. అక్కడ **ఆంధ్ర విశ్వవిద్యాలయం** ఉంది. దాంట్లో చాలామంది **విద్యార్థులు** చదువుతున్నారు. అక్కడున్న **గ్రంథాలయం**లో ఎన్నో **పుస్తకాలు** ఉంటాయి."

ఈ వాక్యాల్లో పెద్ద అక్షరాలున్న పదాలను గమనించండి, వాటిలో మనుష్యుల పేర్లు, నదులు, ఊర్లు మొదలైనవాటి పేర్లు, సముదాయాల పేర్లు, జాతిని సూచించే పదాలు వంటివని మనం గుర్తించగలం. వీటిని నామవాచకాలంటారు. వీటిని విశేష్యాలని కూడా అంటారు.

**2. సర్వనామాలు :** రామారావు ఒక ఉద్యోగి.అతనికి ఇద్దరు పిల్లలున్నారు. వారి మధ్య నడిచిన

సంభాషణ ఇలా ఉంది.

"**మీరు ఏం** చేస్తున్నారు?"

"**మేం** సరస్వతీదేవిగారి పుస్తకం చదువుతున్నాం"

"**ఆమె ఎవరు**?"

"**ఆమె** గొప్ప రచయిత్రి"

"**ఆవిడ** ఏం రాశారు?"

"కథానికలు రాశారు".

"**ఎన్ని**?"

"అనేకం"

పై వాక్యాలలో పెద్ద అక్షరాలున్న పదాలు వ్యక్తులకో, వస్తువులకో, దేనికో ఒకదానికి బదులుగా వాడబడ్డాయి. అంటే అవన్నీ నామవాచకాలను సూచిస్తున్నాయి కదూ! ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను సర్వనామాలు అని అంటారు.

**3. విశేషణాలు :** "ఏడుకొండలు **మంచి** పిల్లవాడు. అతడు **అందంగా** ఉంటాడు. అతడు అంత **పొట్టి** కాదు, **పొడుగూ** కాదు. ఎప్పుడూ **తెల్లని** బట్టలు కట్టలేదు. అతణ్ణి చూసి రెండు రోజులైంది.

ఈ వాక్యాల్లో పెద్ద అక్షరాలున్న పదాలు ఆ వాక్యాలలోని నామాల సర్వనామాల గుణాలను తెలియజేస్తున్నాయి కదూ! ఇలా విశేషాలను,అంటే గుణాన్నో, లక్షణాన్నో తెలిపే పదాలకు విశేషణాలని పేరు.

**4. క్రియలు :** "అమ్మ అన్నం **వండుతోంది**. నాన్న ఉత్తరం **రాస్తున్నాడు**. అన్నయ్య సైకిలు **తొక్కుతున్నాడు**. అక్క నవల **చదువుతోంది**. నేనింటికి **వచ్చేటప్పటికి** ఇవీ మా యింట్లో వాళ్ళు **చేస్తున్న** పనులు. నేను **పిలిస్తే** ఒక్కరూ **పలకలేదు**." పై వాక్యాలలో పెద్ద అక్షరాలున్న పదాలు వాళ్లు చేస్తున్న పనులు కదూ! '**వండడం**' ఒక పని, '**రాయడం**' ఒక పని. ఇలాగే '**తొక్కడం**', '**చదవడం**', '**రాయడం**' (వచ్చేటప్పటికి),'**చేయడం**', '**పిలవడం**', '**పలకడం**' ఇవన్నీ పనులను తెలియజేసే పదాలు. ఇలాంటి పదాలను 'క్రియలు'అని అంటారు.

**ఉదా:** రవి చదువుకుంటున్నాడు'.
రవి అన్నం **తిని** చదువుకుంటున్నాడు'.

ఈ వాక్యాలలో 'చదువుకుంటున్నాడు' అనే క్రియ ఆ వాక్యంపూర్తి కావడాన్ని సూచిస్తుంది. 'తిని' అనే క్రియ వాక్యం పూర్తి కాకపోవడాన్ని సూచిస్తుంది. వాక్యంపూర్తవడం అంటే పని అయిపోవడం. ఇక పని గురించిన ప్రశ్న పుట్టదు. వాక్యం పూర్తి కావడాన్ని సూచించే క్రియ సమాపక క్రియ. వాక్యం పూర్తి కాకపోవడం అంటే ఇంకా పని ఉండడం. పని గురించిన

ప్రశ్న పుడుతుంది.వాక్యం పూర్తి కాకపోవడాన్ని సూచించే క్రియ **అసమాపక క్రియ**. ఉదాహరణః చదివి, తిని, చూచి, చూడక, చదువుతూ, తింటూ, చూస్తూ మొదలైనవి.

**5. అవ్యయాలు :** "**ఆహా!**" ఎంత గొప్పగా నటించాడండీ ఆయన. '**ఓహ్హోహో! బావురే!**' అంటూ ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించిన తీరు చాలా బావుంది. **తరవాత** ఆ నటుడు ఏ రసం చూపుతాడో అని అనుకున్నా. క్షణంలో '**అయ్యో! కటకటా!**' **అంటూ** ఆయన కరుణరస భరితమైన నటన చూపించాడు. '**మరి**' ఇలాంటి గొప్ప నటులు చాలా తక్కువ మంది ఉంటారు. '**కాబట్టి**' ఆయనను మనం గౌరవించాలి".

పై వాక్యాలలో పెద్ద అక్షరాలున్న పదాలు (కింద గీత ఉన్నవి) ఒక భావానికి మరో భావాన్ని కలుపుతూ చెప్పడానికి మధ్య వాడే పదాలు. ఈ రెండు రకాలైన పదాలను అవ్యయాలంటారు. ఇంకాచాలా రకాల అవ్యయాలున్నాయి. వాటి గురించి పై తరగతుల్లో తెలుసుకుంటారు.

మీరు చదివిన పాఠంలో వివిధ భాషాభాగాలను చెందిన పదాలున్నాయి ప్రతి భాషాభాగానికి సంబంధించిన పదేసి పదాలను వేరుగా పట్టికలుగా రాయండి.

కింది వాటికి మీ పాఠం నుండి రెండేసి ఉదాహరణలు రాయండి.

1. నామవాచకాలు ...................................................
2. సర్వనామాలు ...................................................
3. క్రియలు ...................................................
4. విశేషణాలు ...................................................
5. అవ్యయాలు ...................................................

**అదనపు అంశాలు లేఖ-I :**

**మొదటి భాగం**

మీరు ఇంతకు ముందు పాఠాల్లో రాయడం ఎందుకు, ఎలారాయాలి, ఎలా చదవాలో తెలుసుకున్నారు. పాఠాల కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు కూడా రాశారు. మీ అభిప్రాయాలను ఇతరులకు చెప్పడానికి ఉపయోగించే రచనలను గూర్చి కొంత తెలుసుకోవాల్సి ఉంది. ఈ రచనలలో లేఖలు కూడా ఉంటాయి. లేఖను మనం వాడుక భాషలో 'ఉత్తరం' అనీ, 'జాబు' అనీ అంటాం. రోజూ పోస్ట్‌మన్ ఉత్తరాలు తెచ్చి ఇవ్వడం మీరు చూస్తూనే ఉంటారు. అసలు లేఖ అంటే ఏమిటి? లేఖలో ఏయే అంశాలు ఉంటాయి? అనే విషయాలు తెలుసుకుందాం.

**లేఖ-లేఖలోని భాగాలు**

లేఖ అంటే ఏమిటి? లేఖ అంటే మనం మామూలు భాషలో ఉత్తరం అంటామే, అదే! లేఖ అనే మాటకు రాయబడినది అని అర్థం. అయితే మనం ఒక కాయితం మీద ఏం రాసినా అది లేఖ అవుతుందా?కాదు, రాసిన ప్రతిదీ లేఖ కాదు. లేఖకు ఒక ముఖ్య లక్షణం ఉంది.

ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ మరొక వ్యక్తినిగాని ఒక సంస్థనుగాని ఉద్దేశించి రాసింది లేఖ. అంటే లేఖను రాసేవారు ఫలానావ్యక్తికి లేదా ఫలానా సంస్థకు అని ఉద్దేశించి రాస్తారు. కనుక ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ మరొక వ్యక్తికి లేదా సంస్థకు రాసినదాన్నే 'లేఖ' అనే పదంతో వ్యవహరిస్తాం.

లేఖలో మూడు భాగాలుంటాయి.

1. రాసేవారిచిరునామా, తేదీ 2. విషయభాగం 3. లేఖ అందుకునే వారి చిరునామా రాసేవారి చిరునామా, తేదీ. ప్రతిలేఖలోనూ రాసేవారి చిరునామా తప్పనిసరిగా ఉండాలి. దీనివల్ల లేఖను ఎవరు రాశారో తెలుస్తుంది. లేఖను అందుకునేవారు ఆ లేఖకు జవాబు ఇవ్వాలంటే రాసేవారి చిరునామా అవసరం కదా! అట్లాగే లేఖను ఎప్పుడు రాశారో తెలియటానికి రాసిన తేదీ కూడా అవసరం.

**విషయభాగం:** ఇందులో నాలుగు విభాగాలుంటాయి. అవి: (1) సంబోధన (2) ప్రధాన విషయం (3) సెలవు తీసుకోవటం (4) సంతకం

**(1) సంబోధన:** మనం ఎవరికి ఉత్తరం రాస్తున్నామో వారిని సంబోధిస్తూ లేఖను మొదలు పెట్టాలి. అయితే ఈ సంబోధన ఉత్తరం రాసేవారికీ ఉత్తరం అందుకునే వారికీ మధ్య ఉన్న సంబంధాన్ని బట్టి మారుతుంది. వీటిని గురించిన వివరాలను, ఏయే వ్యక్తుల మధ్య ఎటువంటి సంబోధనలు వాడాలి అనే అంశాలను లేఖ-2 అనే పాఠంలో చదువుకుందాం

**(2) ప్రధాన విషయం:** ఉత్తరం రాసేవారు ఉత్తరం అందుకునే వారికి తెలపదలచుకున్న సమాచారమే ప్రధాన విషయం. దీన్ని ఒక్కొక్కరకం లేఖలో ఒక్కొక్కవిధంగా ప్రారంభిస్తారు. ఒక విషయాన్ని సూటిగా స్పష్టంగా రాతలో తెలపటం బాగా అలవాటు చేసుకోవాలని 'రాయటం నేర్చుకుందాం' అనే పాఠంలో చదివారు కదా! అందులో చెప్పిన అంశాలను బాగా ఆకళింపు చేసుకుంటే లేఖలోని ముఖ్యవిషయాన్ని కూడా చక్కగా రాయగలుగుతాం.మనం ఉత్తరం ఎవరికి రాస్తున్నామో వారికి అర్థమయ్యే విధంగా రాయాలి. విరామచిహ్నాలను సరిగా ఉపయోగించాలి. చాలా విషయాలు రాస్తున్నప్పుడు పేరాలుగా విభజించటం అవసరం. లేఖలలో రేపు, నిన్న, ఈ రోజు వంటి పదాలు వాడడం కంటే తేదీలు వాడటం మంచిది. ఉదాహరణకు 'నేను రేపు సాయంత్రం కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాను. రైలు స్టేషనుకు

రాగలవు' అని రాయకూడదు. 'నేను ఫలానా తేదీ సాయంత్రం కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాను' అని రాయాలి.

**(3) సెలవుతీసుకోవటం:** లేఖను ముగించే ముందు 'చిత్తగించవలెను' 'గ్రహించవలెను' 'ఇట్లు విధేయుడు' 'ఇట్లు మీ కుమారుడు' మొదలైన విధంగా సంతకానికి ముందు సెలవు తీసుకొనే వాక్యాలు  రాస్తారు. ఇది 'సంబోధన' వలెనే వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాన్ని బట్టి మారుతుంది. లేఖలలోని రకాలను బట్టి కూడా మారుతుంది. ఈ వివరాలను 'లేఖ-2' అనే పాఠంలో తెలుసుకుంటారు.

**(4) సంతకం:** లేఖను రాయడం పూర్తి చేసిన తర్వాత లేఖకు దిగువభాగంలో కుడి పక్కన లేఖ రాసిన వ్యక్తి సంతకం చెయ్యాలి. సంతకం లేని ఉత్తరాలకు విలువ ఉండదు.

లేఖ అందుకొనే వారి చిరునామా: మనం ఉత్తరం ఎవరికి రాస్తున్నామో వారికి ఉత్తరం అందాలంటే వారి చిరునామా లేఖలో తప్పనిసరిగా ఉండాలి. చిరునామాలు ఎట్లా రాయాలి అనే అంశం తరువాత చెప్పుకుందాం.

## 4.12 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ఒక్కో ప్రశ్నకు ఇరవై మాటల్లో జవాబులు రాయండి.**

1. స్వామి వివేకానందులు మన దేశాన్ని గూర్చి ఏమన్నారు?
2. మనం ఎవరి అడుగుజాడల్లో నడుచుకోవాలి?
3. మన రాజ్యాంగంలో ఏమి నిర్దేశించుకున్నాం?
4. జాతిపిత ఏమన్నారు?
5. వేమన చెప్పిన దేమిటి?

**ఆ. కింది ఒక్కో ప్రశ్నకు యాభై మాటల్లో జవాబులు రాయండి.**

1. మనపండుగలు పబ్బాల విశేషమేమి?
2. మనదేశ సంస్కృతులేవి?
3. భిన్నత్వంలో ఏకత్వానికి ఒక ఉదాహరణ చెప్పండి.
4. 'దేశమంటే మట్టికాదోయ్' అన్న గురజాడ భావాన్ని వివరించండి.
5. సంస్కృతి, సంప్రదాయాలు ఏయే అంశాలపై ఆధారపడతాయి.

**ఇ. కింది ఒక్కో ప్రశ్నకు వంద మాటల్లో జవాబులు రాయండి.**

1. 'పండితాస్సమదర్శినః' అనే గీతావాక్యాన్ని మనం ఎలా అనుసరిస్తున్నామో తెల్పండి?

2. 'ఆత్మవత్సర్వభూతాని' అంటే ఏమిటో తెల్పండి?

3. రాయప్రోలు మనకు ప్రబోధించినదేమిటి?

4. వేమన భాషల గురించి ఏమని చెప్పారు?

**ఈ. కింది వాటికి ఉదాహరణలు రాయండి:**

1. ఊష్మాలు ..........................................

2. దంత్యాలు ..........................................

3. అంతస్థాలు ..........................................

4. మూర్ధన్యాలు ..........................................

5. ఓష్ఠ్యాలు ..........................................

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. భారతదేశం యొక్క ............................ మన కార్యదీక్షపై ఆధారపడియుంది.

2. మన సంస్కృతి విశేషాలను ............................

3. మానవతకు ............................ కల్గించేవే కులాలు

4. మానవులంతా ............................ చాటుదాం

5. మన దేశంలో ............................ భాషలున్నాయి.

**ఊ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. ఏ ప్రాంతం విడిపోయినా దేశ ............................ దెబ్బతింటుంది (సమైక్యం/శతృత్వం)

2. భిన్నత్వంలో ..............................................చాటేవి మన పండుగలు (బహుత్వాన్ని / ఏకత్వాన్ని)

3. జననీ జన్మ భూమిశ్చ ............................ గరీయసి? (స్వర్గాదపి/నరకాదపి)

4. పూలదండలో దారం దాగున్నట్లు మానవత్వం అనే ............................ సూత్రం దాగుంది.(అమృత/విష)

5. భాషలన్ని వేరు ............................ (భావ/అర్థ) మొక్కటే.

**ఋ. కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి వాటికి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటుక్రమం | అర్థాలు |
|---|---|---|
| 1. స్త్రీలు | 1.................... | .................... |
| 2. సౌభ్రాత్వం | 2............................ | ............................ |
| 3. దర్శనాలు | 3............................ | ............................ |
| 4. సహజీవనం | 4............................ | ............................ |
| 5. సన్మతి | 5............................ | ............................ |
| 6. మమత | 6............................ | ............................ |
| 7. కీర్తించుట | 7............................ | ............................ |
| 8. భిన్నత్వం | 8............................ | ............................ |
| 9. స్రవంతి | 9............................ | ............................ |
| 10. సౌలభ్యం | 10............................ | ............................ |

## 4.13 పాఠ్యేతర అంశాలు

**అ. కింది పద్యం చదివి దాని భావం రాయండి.**

'పసుల వన్నె వేరు పాలేక వర్ణమౌ
పుష్పజాతి వేరు పూజ ఒకటె
దర్శనములు వేరు దైవంబు ఒక్కటె
విశ్వదాభిరామ వినుర వేమ'

భావం : ..........................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**ఆ. కింది సన్నివేశాన్ని సంభాషణ రూపంలో రాయండి.**

భారతీయుడు తన ముందుకు స్వర్గమే దిగివచ్చినా నాకు అక్కర్లేదు మా అమ్మ భారతమాత చరణస్మరణ శ్రవణ కీర్తనలే చాలంటాడు. నిజమే 'జననీజన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి'

రాము:..............................................................................................

రహీం :..............................................................................................

రాము:..............................................................................................

రహీం :..............................................................................................

రాము:..............................................................................................

రహీం :..............................................................................................

పాఠం - 5

# 5.0 నీవేమైనా చేయగలవు

- బోయి భీమన్న

## 5.01 భూమిక

కవితలంటే గేయాలకు దగ్గరగా ఉండి ఆలోచించిన కొద్దీ కొత్త భావాలను తెలియజేసే రచనలు. ఇవి పాడుకోవటానికంటే ఆలోచించడానికి ఎక్కువగా ఉపయోగపడతాయి. మనస్సుకు అందని భావాలను సైతం చెప్పే ఆర్ద్రత, పదాల విరుపు, లయ, సామాజిక ప్రయోజనం వీటిలో ఉంటుంది.

'నీవేమైనా చెయగలవు' అనే ఈ కవితలో మానవుడికి కావలసిన హితబోధ, చేయాల్సిన కర్తవ్యం, సాధించాల్సిన ప్రగతిని గురించి చెప్పడం జరిగింది. మంచి మనస్సు ఉంటే నీవేమైనా మంచిపని చేయగలవనడం ఈ కవిత సారం.

## 5.02 కవి పరిచయం

ఈ పాఠం బోయి భీమన్న రాసిన 'పాటలతోట' నుండి గ్రహించబడింది. ఈయన కవిగా సుప్రసిద్ధుడు. 19.9.1911లో తూర్పుగోదావరి జిల్లా, మామిడికుదురు గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు నాగమ్మ, పల్లయ్య. వీరు పద్యం, గేయంవంటి అన్ని ప్రక్రియలలో రచనలు చేశారు. ప్రేమ, మానవత్వం వీరి రచనలలోని ప్రధానాంశాలు. ప్రభుత్వం వీరికి 'పద్మశ్రీ' బిరుదునిచ్చి గౌరవించింది. అలాగే ఆంధ్ర విశ్వకళా పరిషత్తు 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీవిద్యాపీఠం గౌరవ డాక్టరేట్‌ను ఇచ్చి సత్కరించింది. సాంఘిక న్యాయంకోసం, తమ రచనల ద్వారా వీరు కులమతాలపై పోరాటం చేశారు.

పాలేరు, కూలిరాజు, అనసూయ, జానపదుని జాబులు, దీపసభ, మధుబాల, ధర్మంకోసం పోరాటం, రాగవాసిష్ఠం, మానవుని మరోమజిలీ, పైరుపాట, చిత్రకళాప్రదర్శనం, పిల్లి శతకం గుడిసెలు కాలిపోతున్నాయి - మొదలైనవి వీరి ఇతర రచనలు.

వీరి శైలి మృదుమధురంగా ఉంటూ జాతీయ భావాలతో సరళంగా, సుందరంగా, సుబోధకంగా ఉంటుంది. మానవుడు సాధించలేనిది ఏదీ లేదు, సంకల్పబలం ప్రధానం అన్న విషయాన్ని ఈ పాఠంలో కవి నొక్కిచెప్తాడు.

## 5.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు....

• ప్రజ్ఞకు ప్రగతికి తామే కారకులని గ్రహిస్తారు.

• పరిశ్రమే మీ సౌభాగ్యమని గ్రహిస్తారు.
• మంచిమనసే మనుషుల్ని ఉత్తముల్ని చేస్తుందని గ్రహిస్తారు.
• 'సర్వసమానత్వం కోసం, సాంఘిక న్యాయంకోసం కవిత్వం ద్వారా ఉద్యమం సాగించవచ్చు'
అనే ఈ కవి హృదయాన్ని ప్రస్తుతిస్తారు.

## 5.04 కొత్త పదాలు

| | | |
|---|---|---|
| దైవం | పరిశ్రమ | జ్ఞాని |
| ప్రజ్ఞ | సమస్తం | వ్యాకోచించు |
| జాతినిర్మాత | సహస్రం | విశ్వం |
| ఫలవృక్షం | సౌరభం | గ్రహములు |
| వగచు | విన్యాసం | తారాసీమ |
| దాసోహం | తేజస్సు | సేద్యం |
| అభయంకరం | పరిమళం | ఓజస్సు |

## 5.05 మూలపాఠం

నీ మనసే నీ దైవం
నీ ప్రజ్ఞే నీ ప్రగతి,
నీవే నీ జాతి నిర్మాతవు
నీవే నీ సుఖశాంతుల కర్తవు; 1

*దైవం = భగవంతుడు*
*ప్రజ్ఞ = బుద్ధి; తెలివి*
*ప్రగతి = అభివృద్ధి, ముందుకు సాగటం*
*నిర్మాత = తయారుచేసేవాడు*
*కర్త = పనిచేయగలవ్యక్తి, యజమానుడు*

ఫలవృక్షం పెంచేవా
ఫలములారగించేవు,
ముళ్ళమొక్క నాటేవా
ముళ్ళుగుచ్చి వగచేవు 2

*ఫలవృక్షం = పండ్ల చెట్టు*
*ఫలములు = పండ్లు*
*ఆరగించు = తిను*
*వగచు = ఏడ్చు*

నీకు నీవె దాసోహం
నీకు నీవె అభయంకరం,
నీ పరిశ్రమే నీ సౌభాగ్యం
నీవే నీకు సమస్తం 3

*దాసోహం = శరణు వేడు*
*అభయంకరం = భయంలేకుండా చేసేది*
*పరిశ్రమ = ప్రయత్నం, పాటుపడటం*
*సౌభాగ్యం = అదృష్టం, ధనం*
*సమస్తం = అంతా*

సహస్రదళ పద్మంపై
సౌరభమే మనస్సు,
మనోమధుర విన్యాసమె
మానవతేజస్సు 4

*సహస్రం = వేయి*
*దళం = రేకు*
*సౌరభం = వాసన*
*విన్యాసం = రచన*
*తేజస్సు = కాంతి*

నిజాలు నిలకడపై తెలుస్తాయి.

వికసించు = పూయు, తెరచుకొను
పరిమళం = సువాసన
విశ్వం = ప్రపంచం
వ్యాకోచించు = [illegible]

పద్మం వికసించుకొలది
పరిమళం వ్యాపించు.
వేగం పెరిగేకొలదీ
విశ్వం వ్యాకోచించు! 5

సీమలు = గ్రహాలు, నక్షత్రాలు
[illegible] వాటి ప్రదేశాలు
సేద్యం = వ్యవసాయం
లోకాంతర వాసులు = ఇతర
లోకాలవారు (ప్రదేశాలవారు)
స్నేహం = మైత్రి
నెరపుట = చేయుట

ఏ గ్రహతారాసీమల
ఏ సేద్యం చేసేవో,
ఏ లోకాంతరవాసుల
తో స్నేహం నెరపేవో 6

మనోవేగం = మనస్సు యొక్కవేగం
కాంతివర్షాలు = కాంతి సంవత్సరాలు

మనసును గెల్చినవాడవు
మనోవేగమొక లెక్కా
కోటి కాంతివర్షాలను
గుప్పిటగొని రాగలవు 7

మహోమహస్సు = గొప్ప ఉత్సవం
మహత్ = గొప్పదైన
ఓజస్సు = శ్రేష్ఠత, తేజము

మనోవేగమేనోయ్ ఈ
మహామహస్సు
మంచిమనసె పురుషోత్తమ
మహదోజస్సు,

జ్ఞాని = వేదాంతి, జ్ఞానముగలవాడు

జ్ఞానివి నీవు నీ
వేమైనా చేయగలవు. 8

## పాఠగత ప్రశ్నలు

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. సుఖశాంతుల కర్త ( )

అ) నీవు ఆ) అతడు ఇ) ఆమె ఈ) వారు

2. ఫలవృక్షం పెంచితే ఆరగించేవి ( )

అ) కాయలు ఆ) పళ్ళు ఇ)కూరలు ఈ) బూరెలు

3. లోకాంతర వాసులతో నెరపినది ( )

అ)యుద్ధం ఆ)బంధుత్వం ఇ)స్నేహం ఈ)శత్రుత్వం

గడ్డివామును కాల్చడంవల్ల సముద్రం నీరు వేడెక్కదు.

4. మనసును గెల్చినవారికి లెక్కలేనిది ఏది? ( )

అ) చేత ఆ)మాట ఇ)కాలినడక ఈ)మనోవేగం

5. పద్మం వికసిస్తే పరిమళం ఏమవుతుంది? ( )

అ) వ్యాపిస్తుంది ఆ)పెరుగుతుంది ఇ)నశిస్తుంది ఈ)వస్తుంది

**జవాబులు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ**

## 5.06 కీలక భావనలు

- మంచికి చెడ్డకు అన్నింటికీ నీవే కర్తవు. నీ ప్రజ్ఞ, నీ ప్రగతి, నీ జాలి, అన్నీ నీపైనే ఆధారపడి ఉన్నాయి.
- నీవు ఏ మొక్కనాటితే ఆ ఫలాన్ని పొందుతావు. ఫలవృక్షం పెంచితే ఫలాలు, ముళ్ళ చెట్టు పెంచితే ముళ్ళు నిన్ను గుచ్చుతాయి.
- నీవు భయంలేనివాడివి. నీ కృషే నీకు భాగ్యాన్ని అందిస్తుంది. నీవే నీకు దాసుడవు. నీవు నీకే భయంలేకుండా చేసుకుంటావు. నీవే మొత్తానివి.
- నీవు తేజోమూర్తివి. ప్రయత్నిస్తే నీవు పరిమళించగలవు.
- పద్మం వికసిస్తే సువాసన వ్యాపిస్తుంది. వేగం పెరిగితే విశ్వం వ్యాకోచిస్తుంది.
- నీవు స్నేహం చేయదగ్గవాడవు, శ్రమజీవివి. గ్రహాలు, తారాసీమలతో స్నేహం చేశావు. లోకాంతరవాసులతో స్నేహం చేశావు.
- మనస్సును గెలిచిన నీకు మనోవేగం లెక్కకాదు.
- ఈ మహామహస్సంతా మనోవేగమే. నీ మంచిమనస్సే పురుషోత్తముని మహాకాంతిపుంజం.
- నీవు జ్ఞానివి, ఏమైనా చేయగల సమర్థుడవు.

## 5.07 తాత్పర్యాలు - కీలక భావనలు - విశేషాంశాలు

1. ప్రపంచంలో ప్రాణికోటికి ప్రధానమైనది మనసు. కోరికలకు మూలం మనసు. కష్టాలకు మూలం మనసు. కాబట్టి కోరికలను జయిస్తే కష్టాలే ఉండవు. మరి కోరికలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యం? అంటే మానవుడు మంచిని, పెరుగుదలను కోరే మంచి కోరికలు ఉండాలి.

అందుకే ఇక్కడ నీ మనస్సే దైవం అంటున్నాడు కవి. దానికి మంచి బుద్ధి తోడుకావాలి.

అప్పుడు నీ అభివృద్ధి కూడా మంచిదే అవుతుంది. ఇక నీయంతట నీవే భారతజాతిని చక్కగా మలచుకోగలవు. దీనివల్ల తేలిందేమిటంటే ఈ సుఖశాంతులన్నింటికీ నీవే కర్తవని.

2. నీవు చేసే పనులవల్లే - నీకు మంచి చెడ్డా జరుగుతాయి. నీవు నాటి పెంచిన మొక్క, పండ్లను ఫలించేదైతే అది చెట్టయ్యాక పళ్ళనే ఇస్తుంది. ఒకవేళ నీవు ముళ్ళమొక్కను నాటితే, అది ముళ్ళనే ఇస్తుంది, పళ్ళను ఏమాత్రం ఇవ్వదు. ఆ ముళ్ళుగుచ్చుకుంటే నీవే బాధపడతావు.

3. అసలు చెడ్డపని చేయడమెందుకు? బాధపడటమెందుకు? దీనికి నీకు నీవే దాసుడవు. నిన్ను నీవే రక్షించుకోగలవు. నీవు భయంలేనివాడవు. ఇందుకోసం నీవు చేసే పనే, సౌభాగ్యాన్ని ఇస్తుంది. ఆ అదృష్టం ఎక్కడో ఉందని వెతుక్కోకుండా నీకు నీవే సమస్తమని, నీవే సమర్థుడవని తెలుసుకో. ప్రయత్నించు, చక్కని ఫలితాన్ని పొందగలవు.

4. మానవుడి మేధస్సు చాలా గొప్పది. అది చదివిన కొద్దీ వికసిస్తూ ఉంటుంది. అక్కడున్న వేయిరేకులు విచ్చుకుంటూనే ఉంటాయి. నీ చదువూ, సంస్కారం, ప్రయత్నం మంచిదైతే నీ మనస్సు తెలివితేటలతో పరిమళిస్తూనే ఉంటుంది. తెలివి అనే కాంతిరేఖలు విచ్చుకుంటూనే ఉంటాయి. ఇదే మానవ తేజస్సు.

5. నీలోని మేధస్సనే పద్మం వికసించే కొద్దీ దానిలోని పరిమళం అంతటా వ్యాపిస్తుంది. దీనివేగం పెరిగేకొద్దీ విశ్వం కూడా వికసిస్తుంది.

6. నీవిక్కడే కాకుండా ప్రపంచమంతా తిరిగితిరిగి సూర్యచంద్రాది గోళాలపై సైతం విహరించి, ఎంతో శ్రమించి విజ్ఞానం సంపాదించావు. అందుకై ఎంత కృషి, సేద్యం చేశావో, ఊహకు అందకుండా ఉంది.

7. అందుకే ఓ మనిషీ, నీలో చాలా ప్రతిభ పెరిగింది. మనస్సును స్వాధీనపరుచుకున్నావు. దాన్ని గెలుచుకున్నావు. కాబట్టే దానికంటే వేగంగా పరుగెత్తే కాంతి వర్షాలను గుప్పిట్లో బంధించుకోగలిగావు. నీవు సామాన్యుడవు కావు.

8. నీవు గొప్పవాడివి కాబట్టే నీ తెలివితేటలతో, సంస్కారంతో కూడిన మనసుతో పండుగ చేసుకొంటున్నావు. అందుకే సర్వప్రాణులలో బుద్ధిజీవివై ఉత్తముడవై గొప్ప శ్రేష్ఠతను సాధిస్తున్నావు. నీవు జ్ఞానివి, సర్వజ్ఞుడవు. నీవనుకుంటే ఏదైనా, ఏమైనా చేయగలవు.

ఇందులో హితబోధ, కర్తవ్యపాలన గురించిన అంశాలు చెప్పబడ్డాయి. గ్రహాలు, తారలు, లోకాంతరవాసులు అనే అంశాల ప్రస్తావన కనబడుతుంది. నిఘంటువులు గ్రహాలకి, నక్షత్రాలకి ఒకే అర్థం చెప్పాయి. ఈ నక్షత్రాలు స్వయం ప్రకాశకాలు.

సూర్యుడు మనకు చాలా చేరువలో ఉన్న గ్రహం. మండుతున్న వాయుగోళం. సౌర కుటుంబంలో సూర్యుడు, నవగ్రహాలు, 46 ఉపగ్రహాలు, చిన్నచిన్న శిలాశకలాలు ఉన్నాయి. నవగ్రహాలు : 1.బుధుడు, 2. శుక్రుడు, 3.భూమి, 4.కుజుడు (అంగారకుడు), 5.గురుడు

(బృహస్పతి), 6. శని, 7. వరుణుడు (యురేనస్), 8.ఇంద్రుడు (నెప్ట్యూన్), 9.యముడు (ప్లూటో).

## 5.08 పాఠగత వ్యాకరణాంశాలు

**అ. సంధులు**

దాసోహం - దాసః + అహం - విసర్గసంధి

మనోమధురం - మనః + మధురం - విసర్గ సంధి

పురుషోత్తమ - పురుష + ఉత్తమ - గుణసంధి

మనోవేగం - మనః + వేగం - విసర్గసంధి

**ఆ. సమాసాలు**

సుఖశాంతులు - సుఖము శాంతి - ద్వంద్వసమాసం

అభయంకరం - భయంలేనిది - నఙ్‌తత్పురుష సమాసం

మానవ తేజస్సు - మానవులయొక్క తేజస్సు - షష్ఠీతత్పురుష సమాసం

మంచిమనసు - మంచిదైన మనసు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

తారాసీమ - తారల యొక్కసీమ - షష్ఠీతత్పురుష సమాసం

సహస్రదళములు - సహస్ర సంఖ్య గల దళములు - ద్విగుసమాసం

**ఇ. వ్యతిరేకార్థబోధక పదాలు**

సౌభాగ్యం - దారిద్ర్యం

వికసించు - ముకుళించు

వ్యాకోచించు - సంకోచించు

**ఈ. జాతీయాలు**

దాసోహం అను - శరణు వేడుట,

సేవకు అంగీకరించుట - అణగి ఉండుట

గుప్పిటగొని వచ్చు - చేతిలో పట్టుకొనివచ్చు, స్వాధీనం చేసుకొను

**ఉ. నానార్థాలు**

స్నేహం - మిత్రత్వం, నూనె

కోటి - నూరులక్షలు, కోణము లేదా అంచు లెక్కలేనన్ని

పురుషోత్తముడు - గొప్పవ్యక్తి, విష్ణువు

ఫలం - ఫలితము, పండు

దళం - సైన్యం, పూల రేకు

సేద్యం - వ్యవసాయం, పని

వర్షం - వాన, సంవత్సరం

**iii. ప్రకృతులు - వికృతులు**

స్నేహం - నెయ్యం

సుఖం - సుకం

## 5.09 అదనపు అంశాలు-లేఖ-II

ఇంతకు ముందు పాఠంలో లేఖ అంటే ఏమిటో, లేఖ రాస్తున్నప్పుడు పాటించాల్సిన సంప్రదాయాలేమిటో కొంత తెలుసుకున్నారు. లేఖలలోని రకాలు కొన్నిటిని తెల్సుకుందాం

లేఖలలో చాల రకాలున్నాయి. కొన్ని ముఖ్యమైన వాటిని ఇక్కడ తెలుసుకుందాం, లేఖలు రాసేది వ్యక్తులు కావచ్చు. సంస్థలు కావచ్చు. రాసే వారిని బట్టి విషయాన్ని బట్టి లేఖలను కొన్ని రకాలుగా విభజించవచ్చును.

**వ్యక్తిగత లేఖలు :**

ఇవి ఒక వ్యక్తి మరొక వ్యక్తికి రాసేవి. స్నేహితులకూ, బంధువులకూ రాసే ఉత్తరాలు ఇటువంటివే. వీటిలో క్షేమ సమాచారం, ఇతర వ్యక్తిగత విషయాలు ఉంటాయి.

అర్జీలు, దరఖాస్తులు, ఫిర్యాదులు, సెలవు చీటీలు, పత్రికలకు రాసే లేఖలు: ఇవి వ్యక్తులు సంస్థలకు రాసే లేఖలు. సంస్థలకు రాయటం అంటే సంస్థలోని అధికారులకు రాయటం అని గ్రహించాలి.

**అర్జీలు:**

వీటిని వినతి పత్రాలు అని కూడా అనవచ్చు. ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తులు ఒక సంస్థకు ఒక సహాయాన్ని చేయమని లేదా ఒక పనిని చేయమని కోరుతూరాసే లేఖలే అర్జీలు. ఉదాహరణకు మీ వీధిలో ఒక పోస్టుబాక్సును పెట్టమని మీకు దగ్గరలో ఉన్న పోస్టాఫీసు వారికి మీరు రాసే లేఖను అర్జీ అనవచ్చు.

**దరఖాస్తు :**

ఒక వ్యక్తి ఒక సంస్థలో ఉద్యోగం కోరుతూ రాసే లేఖ దరఖాస్తు. సాధారణంగా సంస్థలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పుడే పత్రికలలో ప్రకటనలు చేసి అర్హత కల వారి దగ్గర్నించి

దరఖాస్తులు కోరతాయి. అప్పుడు మనం దరఖాస్తు పెట్టకోవచ్చు.

**ఫిర్యాదులు :**

ఒక సంస్థవల్లగాని, ఒక వ్యక్తివల్ల గాని మీకు ఏదైనా ఇబ్బంది లేదా నష్టం కలిగినందనుకోండి, అప్పుడు మీరు దానికి సంబంధించిన అధికారులకు ఆ విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకోమని కోరవచ్చు. అట్లా కోరుతూ రాసే లేఖలు ఫిర్యాదులు.

**సెలవుచీటీలు:**

విద్యార్థులు ఉపాధ్యాయులకు, ఉద్యోగులు తమ అధికారులకు సెలవు కోరుతూరాసే లేఖలే సెలవు చీటీలు.

**పత్రికలకురాసే లేఖలు:** సమాజంలో జరిగే సంఘటనలమీద, రాజకీయ విషయాల మీద మన అభిప్రాయాలను ప్రజలకు తెలపవచ్చు. అట్లా తెలపటానికి మనం ఆయా పత్రికల సంపాదకులకు లేఖలు రాయవచ్చు. ఆ లేఖలను పత్రికలు ప్రచురిస్తాయి. అందరూ చదువుతారు. ఆ విధంగా మన అభిప్రాయాలు ఇతరులకు తెలుస్తాయి.

వ్యాపార లేఖలు, వ్యవహార లేఖలు మొదలైనవి: వీటిలో చాలా రకాలున్నాయి. ఇక్కడ మనం వీటిని గురించి చాలా స్థూలంగా చెప్పుకుందాం.

వ్యాపారలేఖలు:

ఒక సంస్థ తన వ్యాపారానికి సంబంధించిన విషయాలలో ఇతర వ్యక్తులతోనూ సంస్థలతోనూ ఉత్తరప్రత్యుత్తరాలు జరపవలసి ఉంటుంది. వాటిని వ్యాపారలేఖలు అంటారు.

**వ్యవహార లేఖలు:**

ప్రభుత్వ కార్యాలయాలు తమ విధి నిర్వహణలో భాగంగా జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలను వ్యవహార లేఖలు అంటారు. వీటిలో మళ్లీ చాలా రకాలు ఉన్నాయి. అధికార లేఖలు, అర్ధ అధికార లేఖలు, మెమొరాండంలు మొదలైనవి.

వీటిని ఇంకా వివరంగాపై తరగతులలో తెలుసుకోవచ్చు.

## 5.10 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ఒక్కో ప్రశ్నకు ఐదారు మాటల్లో సమాధానాలు రాయండి.**

1) ఏ మొక్క నాటితే ఏం ఫలం వస్తుంది?

2) కృషిని నమ్ముకుంటే ఏం జరుగుతుంది?

**ఆ. కింది ఒక్కోప్రశ్నకు యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) మనసును గురించి బోయి భీమన్న ఏమన్నారు?
2) అదృష్టం గురించి నీ అభిప్రాయమేమి?

**ఇ. కింది ఒక్కోప్రశ్నకు వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1) నీవేమైనా చేయగలవు అనే పాఠ్యాంశంలో కవి అభిప్రాయం ఏమిటి?
2) బోయి భీమన్న గురించి రాయండి.

**ఈ. కింది వ్యాకరణ కార్యాలకు మీ పాఠం నుండి రెండేసి ఉదాహరణలీయండి.**

1. నామవాచకం ........................................
2. సర్వనామం ........................................
3. క్రియ ........................................
4. విశేషణం ........................................

**ఉ. కింది పదాలు ఏ భాషాభాగాలకు చెందుతాయో తెల్పండి.**

1. నీవు ........................................
2. ఫలవృక్షం ........................................
3. సౌభాగ్యం ........................................
4. వ్యాపించు ........................................

**ఊ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. నీవే నీ ............................ కర్తవు.
2. నీవే ............................ సమస్తం.
3. మనోమధుర ............................ మానవతేజస్సు.
4. వేగం పెరిగే కొలది ............................ వ్యాకోచించు.
5. మనస్సు ............................మనోవేగమొకలెక్కా.

**ఋ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. కోటి కాంతి వర్ణాలను ............................ రాగలవు (గుప్పిటగొని/వేలితోగొని)

2. మంచి మనసె ............................ మహదోజస్సు (పరమోత్తమ/పురుషోత్తమ)

3. పద్మం వికసించుకొలది ............................ వ్యాపించు (పరిమళం/పరాగం)

4. ఏ వాసులతో స్నేహం నెరపేవో (భూలోక/లోకాంతర)

5. సహస్రదళ పద్మంపై ............................ మనస్సు (సౌరభమే/పరాశక్తియే)

**ౠ. కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి వాటికి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటుక్రమం | అర్థాలు |
|---|---|---|
| 1. దైవం | 1) ............................ | ............................ |
| 2. ప్రజ్ఞ | 2) ............................ | ............................ |
| 3. జాతి నిర్మాత | 3) ............................ | ............................ |
| 4. ఫలవృక్షం | 4) ............................ | ............................ |
| 5. దాసోహం | 5) ............................ | ............................ |
| 6. తేజస్సు | 6) ............................ | ............................ |
| 7. పరిమళం | 7) ............................ | ............................ |
| 8. తారాసీమ | 8) ............................ | ............................ |
| 9. ఓజస్సు | 9) ............................ | ............................ |
| 10. సేద్యం | 10) ............................ | ............................ |

## 5.11 పాఠ్యేతర అంశాలు

**అ. కింది జాతీయగీతం చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

జనగణ మన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబు, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, వంగ!

వింధ్య, హిమాచల, యమునా, గంగ,
ఉచ్ఛల జలధి తరంగ!
తవ శుభ నామే జాగే!
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయ గాథా!
జనగణ మంగళ దాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!

1. ఈ గీతం ఏ సమయాల్లో పాడుతారు?

జవాబు: ..........................................................................................

2. ఈ గీతం రాసింది ఎవరు?

జవాబు: ..........................................................................................

3. కవి ఎవరిని ఉద్దేశించి ఈ గీతం రాశాడు?

జవాబు: ..........................................................................................

**ఆ. కింది వచనం చదివి, దానికింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1993 అక్టోబరు రెండవ తేదీ నుండి మహిళాసమృద్ధి యోజన పథకం దేశమంతటా ప్రారంభం అయింది. మనదేశంలో 70% ప్రజలు గ్రామాలలోనే ఉన్నారు. వాళ్లకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చేందుకు, వాళ్లకాళ్లపై వాళ్లు నిలబడేట్లు చేయడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం మహిళల్లో పొదుపును ప్రోత్సహిస్తుంది. ఈ పథకం కింద 18 సంవత్సరాలు దాటిన స్త్రీలు తమ పేరున పోస్టాఫీసులో ఒక ఖాతా తెరవవచ్చు. సంవత్సరానికి ఒక మహిళ రూ.300 మేరకు తన ఖాతాలో పొదుపు చేస్తే, ప్రభుత్వం 25% అంటే రూ.75 ప్రోత్సాహంగా ఇస్తుంది. కేంద్ర మహిళా శిశు అభివృద్ధిశాఖ ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తుంది.

**ప్రశ్నలు:**

అ) మహిళా సమృద్ధియోజన ఎప్పుడు ప్రారంభం అయింది?

జవాబు: ..........................................................................................

ఆ) పోస్టాఫీసులో ఖాతా తెరవడానికి అర్హులెవరు?

జవాబు: ..........................................................................................................

ఇ) మహిళా సమృద్ధి యోజన పథకం ఎందుకు ప్రవేశపెట్టబడింది?

జవాబు: ..........................................................................................................

ఈ) ఈ పథకాన్ని అమలు పరిచే వారెవరు?

జవాబు: ..........................................................................................................

పాఠం -6

# 6.0 శాస్త్రదృష్టి

- కొడవటిగంటి కుటుంబరావు

## 6.01 భూమిక

సమస్త జ్ఞానానికి మూలాధారం అనుభవం. సాధన ద్వారా జ్ఞానం, అవగాహన పెంపొందుతాయి. అన్ని సిద్ధాంతాలకు మూలం పరిశీలన. ఐతే అనుభవాల ఫలితాల నుండి కలిగే శాస్త్రదృష్టి, శాస్త్రవైఖరి వ్యక్తిని అన్వేషణాశీలిని చేస్తాయి. కొత్త విషయాలను కనుగొనే దిశలో వ్యక్తిని ప్రోత్సహిస్తాయి. ఈ విధమైన దృక్పథాన్ని కల్గించే విషయాలు ఈ వ్యాసంలో చక్కగా వివరించబడ్డాయి.

## 6.02 రచయిత పరిచయం

కొడవటిగంటి కుటుంబరావు (1909-1980) ఆధునిక తెలుగు వచన రచయితలలో లబ్ధప్రతిష్ఠుడు. సరళమూ, సూటిదనమూ, స్పష్టతా, వాడి, వేడి ఉన్న వచన రచన కుటుంబరావు ప్రత్యేకత. ఆధునిక వచనరచనకు ఒక ప్రత్యేకతను సంతరించిన కొడవటిగంటి తెలుగు సాహిత్యంపై తనదైన ముద్రవేశాడు.

కుటుంబరావు పలు నవలలు, నాటికలు, కథలు, గల్పికలు, వ్యాసాలు రాశాడు. ఈయన రాసిన నవలల్లో 'చదువు' చాలా ప్రసిద్ధమైనది. ఈయన రాసిన వందలాది వ్యాసాలు సాహిత్యం, వైద్యం, విజ్ఞానం, కళలు, సంస్కృతి, సినిమాలు, తత్వశాస్త్రం మొదలైన వివిధ విషయాలకు సంబంధించినవి.

కుటుంబరావు శాస్త్రీయదృష్టిగల రచయిత. ప్రస్తుత వ్యాసం ఈయన రాసిన తాత్విక వ్యాసాల నుండి గ్రహించబడింది. పాఠకుల్లో శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన ఈ విధమైన వ్యాసాలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి. ఈ వ్యాసం తెలుగు స్వతంత్ర అనే వారపత్రికలో మొదట (6-1-1950) ప్రచురించబడింది.

ఈ వ్యాసం శాస్త్రదృష్టి యొక్క ప్రాముఖ్యం ఏమిటో, శాస్త్రజ్ఞానాన్వేషణ ఏ విధంగా జరగాలో వివరిస్తుంది. ప్రకృతిలో జరిగే ప్రతిసంఘటన వెనుక ఒక భౌతిక కారణం ఉంటుందని అది అన్వేషించడానికి వీలుంటుందని శాస్త్రజ్ఞులు విశ్వసిస్తారు. ఈ విశ్వాసం ఆధారంగా ప్రయోగాలు చేసి, కార్యకారణ సంబంధాన్ని గుర్తిస్తారు. ఇదే విషయాన్ని విద్యార్థులు గ్రహించి శాస్త్రదృష్టిని అలవరచుకుంటారని ఆశిస్తున్నాము.

## 6.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు...

- శాస్త్రదృష్టి అవసరాన్ని గుర్తిస్తారు.
- నిజజీవితంలో శాస్త్రదృష్టిని అలవరచుకుంటారు.
- శాస్త్రదృష్టికి, తాత్వికదృష్టికి గల భేదాలను గ్రహిస్తారు.
- శాస్త్రజ్ఞానంలోని స్థూల, సూక్ష్మరూపాలను గ్రహిస్తారు.
- అనుభవానికి వచ్చిన సంఘటనలకు గల కారణాలను విశ్లేషిస్తారు.
- లౌకికదృష్టిని, శాస్త్రదృష్టిని పోల్చిచూస్తారు. ఈ సమాజంలోని నమ్మకాలను పరిశీలించి వాటియందలి సత్యాన్ని గ్రహిస్తారు.
- శాస్త్ర పరిశోధనా పద్ధతి ప్రాముఖ్యాన్ని గుర్తిస్తారు.
- స్వతంత్ర ఆలోచనా పద్ధతికి శ్రీకారంచుట్టి శాస్త్రీయదృష్టిని, వైఖరులను అలవర్చుకొంటారు.

## 6.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| శాస్త్రదృష్టి | వార్షికం | జగత్తు |
| ఫలవంతం | అధిగమించడం | ఆధ్యాత్మికచింతన |
| అన్వేషణ | స్థూలం | సూక్ష్మం |
| సంఘటన | ప్రాముఖ్యం | రుజువు |
| అతిశయోక్తి | అనుక్షణం | పరిశోధన |
| భౌతికం | ఆధ్యాత్మికం | పారలౌకికం |
| ఇంటిల్లిపాది | ఉభయతారకం | ముముక్షువు |
| సర్వోత్తమం | అక్కర | సంకుచితం |
| జడపదార్థం | కుదుళ్ళు | నికరము |

## 6.05 మూలపాఠం-1

పూనాలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌వారి 37వ వార్షిక సమావేశం ముగిసింది. దీనిని ప్రారంభిస్తూ డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు శాస్త్రదృష్టి యొక్క ప్రాముఖ్యం గురించి చెప్పారు. శాస్త్రకృషివల్ల గలిగే ఫలితాలన్నింటిలోకీ శాస్త్రదృష్టి సర్వోత్తమమని ఆయన అన్న మాటలో అతిశయోక్తిలేదు.

ప్రారంభించు = మొదలుపెట్టు
అతిశయోక్తి = అధికంగా చెప్పినమాట
వార్షిక = సంవత్సర
ప్రాముఖ్యం = గొప్పతనం
సర్వోత్తమం = అన్నిటిలోకెల్లా మంచిది

కళాదృష్టిలాగే శాస్త్రదృష్టి కూడా మానవుడికి అడుగడుగునా అక్కరకు వస్తుంది. మానవుడికి జగత్తుతో గల సంబంధాలన్నింటి మీదా దాని ప్రభావం ఉంటుంది. శాస్త్రదృష్టి మానవుడి కృషికి ఒక మార్గం చూపి దాన్ని ఫలవంతం చేస్తుంది. ఈ శాస్త్రదృష్టి ఎటువంటిది? దీన్ని ఎట్లా సాధించాలి? ఈ ప్రశ్నలు కలుగుతాయి.

శాస్త్రదృష్టి తాత్వికదృష్టిలాగా విశాలమైనదీ కాదు, స్వార్థపరుడి దృష్టిపలె సంకుచితమైనదీ కాదు. అది ప్రత్యక్షానుభవాలను దాటి వెళ్ళదు. ఇష్టానిష్టాలను అధిగమించటానికి జంకదు. భౌతిక, లౌకిక విషయికమైనది. దాని ద్వారా మనకు సృష్టి రహస్యాలు తెలియకపోవచ్చు. మన ఆధ్యాత్మిక చింతనకది ఉపకరించకపోవచ్చు. కాని ప్రకృతి రహస్యాలను అది మనకు వెల్లడి చేస్తుంది. మన లౌకిక జీవితాలను పై అంతస్తుకు చేరవేస్తుంది.

శాస్త్రజ్ఞానాన్వేషణ ఏ విధంగా జరిగేదీ తెలుసుకుంటే, మనకు శాస్త్రదృష్టిని గురించి తెలిసే అవకాశం ఉంది.

శాస్త్రవిజ్ఞానం రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి స్థూలమైనది. మరోటి సూక్ష్మమైనది. సృష్టిలో ఎన్ని రకాల జీవరాసులున్నాయి? ఆకాశాన ఎన్ని రకాల గోళాలున్నాయి? కనిపించే జడపదార్థాల తాలూకు మూలపదార్థాలెన్ని? ఈ విధమైన జ్ఞానాన్వేషణ స్థూలమైనది. ఇంతకన్న చాలా సూక్ష్మమైనది సత్యాన్వేషణ. విషయజ్ఞానం యొక్క కుదుళ్ళే సత్యాలు.

జగత్తు = ప్రపంచం
సాధించుట = సంపాదించుట (ప్రయత్నంతో)
కృషి = ప్రయత్నం
అక్కర = అవసరం
సంకుచితము = పరిమితము
అధిగమించు = దాటు
అన్వేషణ = వెదుకుట
చింతన = ఆలోచన
ఉపకరించు = సాయపడు
వెల్లడిచేయు = ప్రకటించు
లౌకిక = లోకసంబంధమైన
జడపదార్థం = కదలనిపదార్థం
కుదుళ్ళు = మూలాలు

## పాఠాంతర ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 37వ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది? (    )

అ) పూనా ఆ)ఢిల్లీ ఇ)కోల్‌కత ఈ)హైదరాబాదు

2. శాస్త్రవిజ్ఞానం ఎన్ని రకాలు? (    )

అ) రెండు ఆ)మూడు ఇ)నాలుగు ఈ)ఐదు

3. తాత్వికదృష్టి ఎలాంటిది? (    )

అ) సంకుచితం ఆ)స్వల్పం ఇ)విశాలం ఈ) భౌతిక, లౌకిక విషయికమైనది

4. జ్ఞానాన్వేషణకంటే సూక్ష్మమైనది ఏది? (    )

అ)శాస్త్ర ఆ)తాత్విక ఇ)సత్యాన్వేషణ ఈ)కళాదృష్టి

5. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశాన్ని ఎవరు ప్రారంభించారు? (    )

అ)నెహ్రూ ఆ)డా॥శ్యామప్రసాద్‌ముఖర్జి ఇ)సర్దార్‌పటేల్ ఈ)తిలక్

6. శాస్త్రజ్ఞానాన్వేషణ ద్వారా కలిగే లాభం ఏమిటి? (        )

అ)శాస్త్రదృష్టి  ఆ)ఆధ్యాత్మిక చింతన  ఇ)తాత్వికదృష్టి  ఈ)కళాదృష్టి

7. సృష్టిలో కనిపించే జడపదార్థాల గురించి చేసే జ్ఞానాన్వేషణ ఏది? (        )

అ) సూక్ష్మమైంది  ఆ)విస్తృతమైంది  ఇ)స్థూలమైంది  ఈ)తేలికైంది

**జవాబులు** : 1-అ, 2-అ, 3-ఈ, 4-ఇ, 5-ఆ, 6-అ, 7-ఇ.

## 6.06 మూలపాఠం-2

ప్రకృతిలో జరిగే ప్రతి సంఘటనకు వెనక ఒక భౌతిక కారణం ఉంటుందని, అది అన్వేషించ డానికి వీలున్నదనీ శాస్త్రజ్ఞుడు విశ్వసిస్తాడు. రోజూ తూర్పున సూర్యుడు ఉదయించి పడమట అస్తమించడం లగాయతు, ఆటలమ్మపోసిన పిల్లలందరికీ ఒకే రకం వ్యాధి లక్షణాలుండడం వరకూ ప్రతి సంఘటనకూ వెనుక ఉండే కారణాలను అన్వేషిస్తాడు. మలేరియా వచ్చిన వారంతా పూర్వజన్మలో ఒకే విధమైన పాపం చేసి ఉంటారని ఎవరైనా విశ్వసించి సంతృప్తి పడవచ్చు. శాస్త్రజ్ఞుడికది చాలదు. ఇటువంటి సత్యం శాస్త్రదృష్టిని సంతృప్తి పరచదు. ఎందుచేత?

సంఘటన = సన్నివేశం
విశ్వసించుట = నమ్ముట
అస్తమించుట = క్రుంకుట
వ్యాధి = రోగం
పరిశోధన = కొత్తదాన్ని కనుగొనుట
క్రిమి = వ్యాధిని కలిగించే సూక్ష్మజీవి
రుజువు = సాక్ష్యం

పూర్వజన్మలో ఏదో ఒక దానం చెయ్యని వాళ్ళందరికీ ఈ జన్మలో కంటికలక వస్తుందని మాటవరసకి సిద్ధాంతం చేద్దాం. సిద్ధాంతాలు చేయడానికి శాస్త్రజ్ఞుడు ఎంత మాత్రమూ వెనకాడడు. కాని ఆ సిద్ధాంతం నిజమో కాదో రుజువయ్యే దెట్లా? రుజువయ్యే అవకాశం ఉంటే ఏ సిద్ధాంతాన్నయినా పరిశోధనకు పెట్టి చూస్తాడు శాస్త్రజ్ఞుడు. టైఫాయిడ్ జ్వరంతో బాధపడేవాడి రక్తంలో ఒక కొత్త క్రిమి అనగా ఆరోగ్యవంతుడి రక్తంలో కనిపించనిది ఉన్నట్టయితే, రోగకారణం అదేననే సిద్ధాంతంతో బయలుదేరతాడు. కాని అంతటితో తృప్తిపడడు. టైఫాయిడ్ జ్వరంతో బాధపడే వారందరి రక్తంలోనూ ఆ క్రిమి అతడికి కనిపించాలి. అక్కడితో కూడా శాస్త్రజ్ఞుడు ఆగడు. ఆ క్రిమిని ఆరోగ్యవంతుడి రక్తంలోకెక్కించి టైఫాయిడ్ జ్వరం తెప్పించినప్పుడు గాని శాస్త్రజ్ఞుడి శాస్త్రదృష్టి తృప్తిచెందదు.

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ప్రకృతిలో జరిగే ప్రతిసంఘటనవెనుక ఏమి ఉంటుంది? (        )

అ) భౌతికకారణం ఆ) ఆధ్యాత్మికత  ఇ) ఆత్మవిశ్వాసం  ఈ)దైవికశక్తి

2. పూర్వజన్మలో పాపంచేసిన వారికి మలేరియా వస్తుందని చాలా మంది నమ్మితే శాస్త్రజ్ఞుడ నమ్మడు. కారణం? ( )

అ)పరిశోధనలు చెప్పాయని ఆ)పరిశోధనలు నిరూపించాయని

ఇ)మూఢవిశ్వాసమని ఈ) శాస్త్రదృష్టిని సంతృప్తి పరచలేదని

3. పూర్వజన్మలో ఏదో ఒక దానం చెయ్యని వాళ్ళకి ఈ జన్మలో వస్తుందని చెప్పిన తీరు

అ)జన్మం ఆ)శాస్త్రం ఇ)నమ్మకం ఈ)సిద్ధాంతం ( )

4. సంఘటన వెనుక గల కారణాన్ని అన్వేషించడమే... ( )

అ)శాస్త్రజ్ఞుని అవలక్షణం ఆ)శాస్త్రజ్ఞుని లక్షణం

ఇ)శాస్త్రజ్ఞుని ఆత్మవిశ్వాసం ఈ)శాస్త్రజ్ఞుని ఆధ్యాత్మిక దృక్పథం

5. తాను ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని నమ్మడానికి ముందు శాస్త్రజ్ఞుడు ఏంచేస్తాడు? ( )

అ) భౌతిక దృష్టితో ఆలోచిస్తాడు ఆ)పరిశోధనకు పెట్టి చూస్తాడు

ఇ) ఆధ్యాత్మిక దృష్టితో ఆలోచిస్తాడు ఈ) అలౌకిక దృష్టితో ఆలోచిస్తాడు

**జవాబులు** : 1-అ, 2- ఈ, 3- ఈ, 4-ఆ, 5-ఆ.

## 6.07 మూలపాఠం-3

కాని శాస్త్రదృష్టి కలవాడు ఈ విశ్వాసాలను సత్యాలని ఎన్నటికీ భ్రమపడడు. అనుక్షణమూ తనకు జరిగే అనుభవం తన విశ్వాసాలను ఎంతవరకు బలపరుస్తున్నదో, ఎంత వరకు ఖండిస్తున్నదో, తన విశ్వాసాలను బలపరిచే అనుభవాలలో కాకతాళీయం ఎంత ఉన్నదో, తన అనుభవాలను ఖండించే అనుభవంలో తన భ్రమలు ఎంతవరకు పాల్గొంటున్నాయో వెయ్యి కళ్లతో కనిపెట్టి ఉంటాడు.

తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆగ్రహంవల్ల తనకు తలనొప్పి వచ్చిందని ఎవరన్నా అంటే, ఆ విశ్వాసాన్ని మనం గర్హించనవసరం లేదు. కాని ఆ తలనొప్పి వచ్చిన మనిషి, మరొకరు అటువంటి తలనొప్పిని అర్థణా మందుతో పోగొట్టుకోవటం చూసి కూడా ఆ మందు వాడి చూడకపోతే, అతనికి సత్యం తెలుసుకొనే ఇచ్ఛ లేనందుకూ, రుజువుగాని విశ్వాసాన్ని సత్యంగా భ్రమించినందుకూ మనం గర్హించవలసి ఉంటుంది.

కాని పై ఉదాహరణలో ఒకటి తెలుసుకోవాలి. లౌకికానుభవానికి అలౌకిక కారణాలను విశ్వాస మాత్రంగా ఆమోదించడమే శాస్త్రదృష్టికి విరుద్ధం. అనుభవానికి భౌతిక కారణాలన్నీ అన్వేషించిన తరువాత అలౌకిక కారణాలను ఆమోదించవచ్చు. అలౌకిక కారణాలు ఆమోదించటమంటే శాస్త్రదృష్టిలో సమస్యను గాలికి వదలటమన్న మాట.

*అనుక్షణము = ప్రతిక్షణము*
*ఖండించు = తప్పనిచెప్పు*
*కాకతాళీయం = కాకి తాటిచెట్టుపై వాలగానే దాని పండు కిందపడటం (ఇది ఒక జాతీయం) అనుకోకుండా జరుగుట*
*గర్హించుట = నిరసించుట*
*ఇచ్ఛ = కోరిక*
*ఆగ్రహం = కోపం*
*రుజువు = నిరూపణ*

*విరుద్ధం=వ్యతిరేకం*
*భ్రమ = భ్రాంతి, లేనిది ఉన్నట్లు అనిపించడం*
*లౌకిక= లోకసంబంధమైన*
*ఆమోదించుట= ఒప్పుకొనుట*

ఇంకొక ముఖ్య విషయమేమంటే శాస్త్రదృష్టి గలవాడు చొప్ప కోసం తాటి చెట్టెక్కడు. అతని విశ్వాసాలకు ఆధారం ఉండేటట్టు చూసుకుంటాడు. సత్యాలు కాదగిన విశ్వాసాల సత్యాన్నే అన్వేషిస్తాడు గాని ప్రతి తలాతోకాలేని సిద్ధాంతాన్ని ఊహించుకుని అది అసత్యమని రుజువుచేస్తూ కూర్చోడు. సాధ్యమైనంత వరకు తన అనుభవానికి సన్నిహితంగా ఉండే సత్యాలనే పరిశోధిస్తాడు. అంత దగ్గరగా సత్యం దొరక్కపోతే ఒక్కొక్క అడుగే దూరంగా పోతాడు. అంతేకాని, దూరం నుంచి దగ్గరకు రాడు. సత్యాన్వేషి ఇంకొకటి కూడా చేయటానికి సిద్ధంగా ఉంటాడు. ఇవాళ సత్యమని రుజువైనది, రేపు మరొక అనుభవం ద్వారా అసత్యమని రుజువైతే, మరికొంత అన్వేషణ చేయటానికి సిద్ధంగా ఉంటాడు.

సన్నిహితం = దగ్గర
అసత్యం = నిజంకానిది, అబద్ధం
సిద్ధం = తయారి

## పాఠగత ప్రశ్నలు -3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. శాస్త్రదృష్టి కలవాడు సత్యాలని భ్రమపడనివి. ( )

అ) విశ్వాసాలు ఆ)నమ్మకాలు ఇ)కారణాలు ఈ) సంతోషాలు

2. 'కాకతాళీయం' అనే పదబంధాన్ని ఏమని పిలుస్తారు? ( )

అ) సామెత ఆ)జాతీయం ఇ)లోకోక్తి ఈ)మాట

3. ఏ దృష్టిగలవాడు చొప్పకోసం తాటిచెట్టు ఎక్కడు? ( )

అ) లౌకికదృష్టి ఆ)శాస్త్రదృష్టి ఇ)మతదృష్టి ఈ)భౌతికదృష్టి

4. లౌకిక అనుభవానికి అలౌకిక కారణాలను విశ్వసించడం దేనికి విరుద్ధం?( )

అ) మతదృష్టికి ఆ)శాస్త్రదృష్టికి ఇ)అలౌకికదృష్టికి ఈ)లౌకికదృష్టికి

5. శాస్త్రదృష్టికలవాడు దేనిని అన్వేషిస్తాడు? ( )

అ) అసత్యం ఆ) విశ్వాసం ఇ)అనుభవం ఈ)సత్యం

**జవాబులు :** 1-అ, 2-ఆ, 3-ఆ, 4-ఆ, 5- ఈ.

## 6.08 మూలపాఠం-4

శాస్త్రదృష్టిని గురించి తేలికగా మాట్లాడే వర్గం ఒకటి ఉన్నది. మనిషికి భౌతిక క్షేమం కంటే ఆధ్యాత్మిక క్షేమం ప్రధానమనీ, లౌకిక చింతన కంటే పారలౌకిక చింతనలకు శాస్త్రదృష్టి అడ్డం వస్తుందనీ వారంటారు. వారి వాదనలో అబద్ధం ఏమీ లేదు. కాని శాస్త్రదృష్టి తాను

వర్గం = గుంపు
క్షేమం = సుఖం
ప్రధానం = ముఖ్యం
చింతన = ఆలోచన

పితృదేవతలు = చనిపోయిన తాతముత్తాతలు
నయం = నయం, బాగు
ముముక్షువు = మోక్షాన్ని పొందాలనుకున్న వాడు
ఉభయతారకం = రెంటికీ మంచిది
భంగం = నష్టం
జోక్యం = (పనిలో) కల్పించుకోవడం
కించిత్తు = కొంచె
అవలంబించు = అనుసరించు
ఇంటిల్లిపాది = ఇంటిలోని అందరూ
నికరము = ఖచ్చితము

సాధించలేనిదాన్ని సాధించిపెట్టేట్టు నటించదు. రూపాయి డబ్బులిస్తే మన పితృదేవతలను స్వర్గానికి పంపేవారికన్నా, శాస్త్రదృష్టిని ఒక వంక ఖండిస్తూ మరొకవంక తమ రోగాలు నయం చేసుకోవటానికి నికరమైన మందులు మాత్రమే పుచ్చుకొనేవారి కన్నా శాస్త్రదృష్టి చాలా రెట్లు నయం. లౌకిక క్షేమానికి భంగం కాకుండా ముముక్షువులు కాగోరేవారు లౌకిక వ్యవహారాలకు సంబంధించినంత వరకైనా శాస్త్రదృష్టితో వ్యవహరిస్తే ఉభయతారకంగా ఉంటుంది గాని, లౌకికదృష్టినీ, శాస్త్రదృష్టినీ ఖండించడం వల్ల రెంటికీ చెడడం జరగవచ్చు.

అదీగాక, అలౌకిక చింతనలో మునిగి ఉన్నవాడు శాస్త్రదృష్టితో వ్యవహరించటం లేదని ఎవరూ అనరు. అటువంటివాడితో ఒకరికి గాని మరొకరితో వాడికి గాని సామాన్యంగా జోక్యం ఉండదు. చాలా చిన్న విషయాలలో కూడా కించిత్తయినా శాస్త్రదృష్టి అవలంబించలేని వాళ్ళతోనే సాటి మానవులకు బాధ కలుగుతుంది. తన కూతురికి ఎవడు రాసిపెట్టి ఉంటే వాడే మొగుడౌతాడని కూర్చున్న తండ్రి చెడ్డ తండ్రి అవుతాడు. ఏదన్నా వస్తువు పోగొట్టుకుని అది ఎక్కడపోయి ఉంటుందో ఓర్పుగా ఆలోచించక, ఏదో ఒక చోట వెతికి అక్కడే పెట్టానన్న మూఢవిశ్వాసంతో ఇంటిల్లిపాదినీ దొంగల్ని చేసేవాడు 'న్యూసెన్సు'గా తయారుకాక తప్పదు. ఈ విధంగా లక్షలకొద్దీ ఉదాహరణలివ్వచ్చు. ఏ ఆధ్యాత్మిక దృష్టీ కూడా వీరిని సరి అయిన పౌరులుగా చేయలేదు.

## పాఠగత ప్రశ్నలు -4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. మనిషికి ప్రధానంకాని క్షేమం ( )

అ) భౌతిక క్షేమం ఆ)ఆధ్యాత్మిక క్షేమం ఇ)పారలౌకిక క్షేమం ఈ)శాశ్వత క్షేమం

2. రోగాలు నయం చేయడానికి వాడే మందులు. ( )

అ)నికరమైనవి ఆ)హానికరమైనవి ఇ)తియ్యటివి ఈ)నాటువి

3. ఇంటిల్లిపాది అంటే ( )

అ)తండ్రి ఆ)తల్లి ఇ)పిల్లలు ఈ)ఇంట్లోవాళ్లందరు

4. శాస్త్రదృష్టిలేని వాళ్లతో సాటిమానవులకు కలిగేది. ( )

అ)సంతోషం ఆ)దుఃఖం ఇ)బాధ ఈ)కోపం

5. పారలౌకిక చింతనలకు అడ్డం వచ్చేది ( )

అ)లౌకిక దృష్టి ఆ)శాస్త్రదృష్టి ఇ)అలౌకికదృష్టి ఈ)లౌకికచింతన

**జవాబులు** : 1- ఆ, 2-అ, 3- ఈ, 4-ఇ, 5-అ.

## 6.09 మూలపాఠం-5

పై విషయం ఆధారంగా కింది విషయాన్ని కూడా చదవండి.

శాస్త్రపరిశోధనకు అన్వేషణాపద్ధతి ఆధారం. అన్వేషణాపద్ధతి పరిశోధకుడి వైఖరిలో ఎన్నో మార్పులను తెస్తుంది. ఈ వైఖరిని అలవర్చుకోవడానికి కొన్ని చిత్తవృత్తులు అవసరం. వాటిలో కుతూహలం, అణకువ, సందేహాత్మకభావం, నిష్పాక్షిక దృష్టి, పరాజయానికి భయపడకపోవడం, స్వతంత్ర ఆలోచనాపద్ధతి ముఖ్యమైనవి. ఈ వైఖరులనే శాస్త్రీయవైఖరులని, శాస్త్రీయదృష్టి అని అంటారు.

వైఖరి = దృక్పథం
చిత్తవృత్తి = మానసిక ప్రవర్తన
కుతూహలం = తెల్సుకోవాలనే కోరిక
అణకువ = అణిగియుండుగుణం
సందేహం = అనుమానం
నిష్పాక్షికం = పక్షపాతంలేని
పరాజయం = ఓటమి

శాస్త్రవేత్త తాను అనుసరించే అన్వేషణలో అనుసరించే పద్ధతిని బట్టి ఆ పరిశోధనాఫలం ఆధారపడి ఉంటుంది. క్రమపద్ధతిలో వీటిని అనుసరిస్తే, అప్పుడు కొత్త విషయాలను కనుగొనవచ్చు. లేనిచో ఆశించిన ఫలితాలు భిన్నంగా ఉంటాయి. లేదా అసలే లభించకపోవచ్చు. కాబట్టి శాస్త్రీయదృష్టి ఎప్పుడు శాస్త్రీయ వైఖరితో కూడి ఉంటుంది. చెట్టుపై నుండి ఆపిల్ పండు రాలిపడ్డప్పుడు ఆ దృశ్యాన్ని న్యూటన్ చూశాడు. వెంటనే అతని మనస్సులో పండు నేలపై ఎందుకుపడింది? ఎలా పడింది? అనే సందేహాలు కలిగాయి. ఇలా సందేహాలు కల్గడమే ఒక విషయాన్ని తెలుసుకోవాలనే కుతూహలానికి కారణం కాబట్టి శాస్త్రదృష్టికి కుతూహలం ఒక మూలాధారం. ఇలాగే తదితర శాస్త్రవైఖరులు కూడా.

## పాఠగత ప్రశ్నలు -5

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. శాస్త్రపరిశోధనకు ఆధారమైన పద్ధతి ( )

అ) అన్వేషణాపద్ధతి ఆ)స్థూలపద్ధతి ఇ)సూక్ష్మపద్ధతి ఈ)సిద్ధాంతపద్ధతి

2. అన్వేషణాపద్ధతి పరిశోధకునిలో తెచ్చేమార్పులు ( )

అ)అవగాహనంలో మార్పులు ఆ)వైఖరిలో మార్పులు ఇ)అనుభూతిలో మార్పులు ఈ)అనుభవాల్లో మార్పులు

3. శాస్త్రవేత్త అనుసరించే పద్ధతిపై ఆధారపడినది ( )

అ)ప్రతిపాదన ఆ)ప్రతిఫలం ఇ)పరిశోధనాఫలం ఈ)పరిశీలన

4. చెట్టుపై నుండి ఆపిల్ పడటాన్ని చూచిన శాస్త్రవేత్త ( )

అ) అరిస్టాటిల్ ఆ)డార్విన్ ఇ)ఐన్‌స్టీన్ ఈ)న్యూటన్

అలవరచుకొన్న అలవాట్లే నడవడిగా రూపొందుతాయి.

5. శాస్త్రదృష్టికి మూలాధారమైనది ( )

అ)కుతూహలం ఆ)ఆధ్యాత్మిక వాదం ఇ)నైతికవాదం ఈ)తార్కికవాదం

**జవాబులు:** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 6.10 కీలకభావనలు

- శాస్త్రకృషివల్ల కల్గే ఫలితాల్లోకెల్లా శాస్త్రదృష్టి మిక్కిలి ఉత్తమమైంది.
- కళాదృష్టి కూడా మానవుడికి అవసరమైందే. దీనితోపాటే శాస్త్రదృష్టి కూడా.
- శాస్త్రదృష్టి ప్రకృతిరహస్యాలను వెల్లడిచేస్తుంది.
- శాస్త్రవిజ్ఞానం రెండు రకాలుగా ఉంటుంది. అవి (1)స్థూలమైనది, (2)సూక్ష్మమైనది
- విషయజ్ఞానం యొక్క కుదుళ్ళే సత్యాలు.
- ప్రకృతిలో జరిగే ప్రతిసంఘటనకు వెనక ఒక భౌతిక కారణం ఉంటుంది.
- సాధారణ సత్యాలు శాస్త్రదృష్టిని సంతృప్తి పరచవు.
- కార్యకారణసంబంధం పరిశోధిస్తే తప్ప శాస్త్రజ్ఞుడి శాస్త్రదృష్టి తృప్తిచెందదు.
- శాస్త్రదృష్టి కలవాడు విశ్వాసాలను సత్యాలని భ్రమపడడు.
- సత్యాన్ని గుర్తించే కోరిక లేనందుకు మనం గర్హించవల్సి ఉంటుంది.
- శాస్త్రదృష్టి కలవాళ్ళు చొప్పకోసం తాటిచెట్టెక్కరు.
- శాస్త్రవేత్త ఎప్పుడూ అన్వేషణచేయడానికి సిద్ధంగా ఉంటాడు.
- శాస్త్రదృష్టిని గూర్చి కొందరు తేలికగా మాట్లాడుతారు.
- శాస్త్రదృష్టి తాను సాధించలేనిదాన్ని సాధించినట్లు చెప్పదు.
- జీవితంలో ఎల్లప్పుడూ శాస్త్రదృష్టి ఉంటే అది ఉభయతారకమౌతుంది.
- శాస్త్రపరిశోధనకు అన్వేషణ పద్ధతి ఆధారం.
- కుతూహలం, అణకువ, సందేహాత్మకత, నిష్పాక్షికదృష్టి, పరాజయానికి భయపడకపోవడం, స్వతంత్ర ఆలోచనాపద్ధతి అన్వేషణాపద్ధతిలో ముఖ్యమైనవి.
- పరిశోధన ఫలితం శాస్త్రవేత్త అనుసరించే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది.
- శాస్త్రీయదృక్పథం, శాస్త్రీయదృష్టి, శాస్త్రీయవైఖరులు శాస్త్రజ్ఞుడికి అవసరం.
- న్యూటనుకు గల కుతూహలం అతడిని పరిశోధనకు పురికొల్పింది.
- శాస్త్రదృష్టి, శాస్త్రీయవైఖరి అలవర్చుకున్నవారు గుడ్డి నమ్మకాలను విశ్వసించరు.

యుద్ధంకన్నా యుద్ధం తాలూకు భయమే ఎంతో భయంకరంగా ఉంటుంది.

## 6.11 పాఠగత వ్యాకరణాంశాలు

**అ. సంధులు**

సర్వ + ఉత్తమము - సర్వోత్తమము - గుణసంధి
స్వ + అర్థం - స్వార్థం - సవర్ణదీర్ఘసంధి
జ్ఞాన + అన్వేషణ - జ్ఞానాన్వేషణ - సవర్ణదీర్ఘసంధి
కుదుర్లు + ఏ - కుదుర్లే - ఉకారసంధి
వేంకట + ఈశ్వరుడు - వేంకటేశ్వరుడు - గుణసంధి

**ఆ. సమాసాలు**

శాస్త్రదృష్టి - శాస్త్రంతో కూడిన దృష్టి - విశేషణపూర్వపదకర్మధారయం
జ్ఞానాన్వేషణ - జ్ఞానం కొరకు అన్వేషణ - చతుర్థీతత్పురుషం
అనుక్షణము - క్షణము క్షణము - అవ్యయీభావసమాసం

**ఇ. ప్రకృతులు - వికృతులు**

దూరము - దవ్వు

**ఈ. జాతీయాలు**

కాకతాళీయం - అనుకోకుండా
తలాతోకా - తల మరియు తోక
తేలికగా మాట్లాడు - కించపరచినట్లు మాట్లాడు, తక్కువచేసి మాట్లాడు

## 6.12 సామాన్య వ్యాకరణాంశాలు

**లింగం**

లింగం అంటే చిహ్నం. ఓ గుర్తు. పురుష, స్త్రీ, నపుంసక వర్గాలను సూచించే చిహ్నాలు ఇవి. అందుకే వీటికి పులింగం, స్త్రీలింగం, నపుంసక లింగం అని అంటారు.

**పుంలింగం** - పురుషులు, వారి విశేషాలను తెలిపేది. ఉదా : రాముడు, గుణవంతుడు, ధీరుడు మొదలైనవి.

**స్త్రీలింగం** - స్త్రీలను, వారి విశేషణాలను తెలిపేది. ఉదా : సత్య, రాధ, అందగత్తె, సుందరి మొదలైనవి.

**నపుంసకలింగం** - స్త్రీ పురుషులు కాని వాటని, వాటివిశేషాలను తెలిపేది. ఉదా: పేరు, మనస్సు, మంచి, మెత్తన మొదలైనవి.

### వాచకం

వాచకం అంటే చెప్పేది. తెలుగులో మూడు వాచకాలున్నాయి. అవి:

• మహద్వాచకం - పురుషవాచకాలను వాటి విశేషణాలను తెలిపేది. ఉదా: రాముడు, గుణవంతుడు మొదలైనవి.

• మహతీవాచకం - స్త్రీవాచకాలని, వాటి విశేషణాలను తెలిపేది. ఉదా: సీత, గుణవంతురాలు మొదలైనవి.

• అమహద్వాచకం - పశుపక్షులు, జడవస్తువులు, వాటి విశేషణాలను తెలిపేది. ఉదా: సింహం, మర్రిచెట్టు మొదలైనవి

### వచనం

తెలుగులో వచనాలు రెండు. అవి :
**ఏకవచనం** - ఒకే ఒక వస్తువును సూచించేది. ఉదా: రాముడు, పుస్తకం మొదలైనవి
**బహువచనం** - ఒకటికన్నా ఎక్కువ వస్తువులను సూచించేది. ఉదా : రాములు, పుస్తకాలు మొదలైనవి
బహువచనంలో మూలపదానికి లు, రు, ఌ, ంద్రు మొదలైనవి ప్రత్యయాలు చెరతాయి.
ఉదా : పుస్తకం - పుస్తకాలు
పగతుడు - పగతురు, విలుకాడు - విలుకాఌ, కోడలు - కోడండ్రు

కాని కొన్ని పదాలు ఎల్లప్పుడూ ఏకవచనంలోనే ఉంటాయి. అవి గోదావరి, బంగారం, బియ్యం, తెలుపు, నిన్న, అక్కడ, వరి, ఈడు మొదలైనవి.

కొన్ని పదాలు ఎల్లప్పుడు బహువచనంలోనే ఉంటాయి. అవి :
ముంగురులు, వడ్లు, పెసలు, అచ్చునగాయలు, అందరు, ఎందరు మొదలైనవి.

### ద్రుతప్రకృతికాలు - కళలు

తెలుగుభాషలోని పదాలన్నీ కళలు - లేదా ద్రుతప్రకృతికాలని రెండు విధాలు.

ద్రుతం అంటే న-కారం : ద్రుతం చివర ఉన్నపదాలు ద్రుతప్రకృతికాలు. ఉదా: నిన్, కిన్, కంటెన్, చేసినన్, వచ్చిన్, తాను, నేను, ఎల్లన్ మొదలైనవి.

ద్రుతం చివరలేని పదాలు కళలు. ఉదా: రాముడు, పొయిరా, ఊరక, అక్కట, పొడు, గోడ, అప్పుడు మొదలైనవి.

ఆధునిక భాషలో ద్రుతప్రకృతికాలు అంతగా వాడుకలో లేవు.

### విభక్తులు - ఔపవిభక్తికాలు

విభక్తులను 'కారకాలు' అంటారు. ఇవి క్రియాపదంతో అన్వయం పొందేవి లేదా అన్వయం

కల్గించేవి. తెలుగు విభక్తులన్నిటికీ క్రియతో సంబంధముంది. ఇవి అక్షర రూపంలోగాని, పదాల రూపంలోగాని ఉంటాయి. వీటికి ప్రత్యేకంగా అర్థం చాలా వరకు ఉండదు. వీటినే నామవిభక్తులు అని కూడా అంటారు. ప్రత్యయాలని కూడా అంటారు. ఇవి ఎనిమిది.

● ప్రథమావిభక్తి : డు, ము, వు, లు అనే ప్రత్యయాలు. ఉదా: రాముడు, వృక్షము, గోవు, గోవులు మొదలైనవి. రమ, ఉమ, అన్న, అక్క, మొదలైనవి కూడా ప్రథమావిభక్తి చివర ఉన్న పదాలే.

● ద్వితీయావిభక్తి : నిన్, నున్, లన్, కూర్చి, గురించి అను ప్రత్యయాలు. ఉదా: రాముని, సీతను, వంటను మొదలైనవి.

● తృతీయావిభక్తి : చేత, చే, తోడ, తో అనే ప్రత్యయాలు. ఉదా: కత్తిచేత, కత్తితో మొదలైనవి.

● చతుర్థీవిభక్తి : కొఱకు, కై అనే ప్రత్యయాలు. ఉదా : రామునికై, సీతకొరకు మొదలైనవి.

● పంచమావిభక్తి : వలన, కంటె, పట్టి అనే ప్రత్యయాలు. ఉదా: స్త్రీవలన, రామునికంటె మొదలైనవి.

● షష్ఠీవిభక్తి : కు, యొక్క, లోపల అనే ప్రత్యయాలు. ఉదాం రామునియొక్క, నాకు మొదలైనవి.

● సప్తమా విభక్తి : అందు, న అనే ప్రత్యయాలు. ఉదా: దిక్కులందు, ధనమున మొదలైనవి.

● సంబోధనా ప్రథమావిభక్తి : ఓ, ఓయి, ఓరి, ఓసి అనే ప్రత్యయాలు. ఉదా: ఓ రామా!, ఓయి రామా! మొదలైనవి.

ఆధునిక భాషలో ఈ ఎనిమిది రకాల ప్రత్యయాలు అంతగా వాడుకలో లేవు. కి, కు, ని, ను అనేవి మాత్రమే పలు సందర్భాల్లో పదాల మధ్య సంబంధాన్ని స్థాపిస్తాయి.

**ఔపవిభక్తికాలు**

ఇ - టి - ంటి - తి - అనేవి ఔపవిభక్తికాలు. ఇవి విభక్తికి ముందు పదంతో చేరతాయి. ఉదా: చెల్లెలు - చెల్లెలి,

కాలు - కాలి, గూడు - గూటి, ఇల్లు - ఇంటి, చేయి - చేతి మొదలైనవి.

**క్రియలు - రకాలు**

ఇంతకు ముందటి పాఠంలో మీరు భాషాభాగాల గురించి తెలుసుకొన్నారు. వాటిలో క్రియలు 'పనిని' తెల్పేపదాలు. వాక్యాల నిర్మాణంలో క్రియలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ

క్రియల్లో పలు విభాగాలున్నాయి. వాటిలో కొన్నిటిని గూర్చి తెలుసుకుందాం.

క్రియలు మొదటగా రెండు రకాలు. అవి:

● సమాపక క్రియలు : వాక్యాన్ని పూర్తిచేసే క్రియ సమాపకక్రియ.

ఉదా: నవీన్ అన్నం తిన్నాడు. ఈ వాక్యంలోని 'తిన్నాడు' అనే క్రియాపదం ఓ పనిని పూర్తి చేసినట్లు చెప్తోంది. అందుకే ఇది సమాపక క్రియ.

● అసమాపక క్రియ : వాక్యాన్ని పూర్తిచేయని క్రియ అసమాపక క్రియ. ఉదా: నవీన్ అన్నం తిని. ఈ వాక్యంలోని 'తిని' అనే క్రియా పదం పనిని పూర్తిచేయలేదు. ఇంకా ఏదో పని మిగిలి ఉన్నట్లు సూచిస్తోంది. అందువల్ల ఇది అసమాపక క్రియ.

క్రియలు మరో విధంగా రెండు రకాలు. అవి:

● అకర్మక క్రియ : వాక్యంలో కర్మను కోరని క్రియాపదాలు అకర్మక క్రియలు. ఉదా: రాముడు పరుగెత్తాడు. ఈ వాక్యంలోని 'పరుగెత్తాడు' అనే క్రియాపదం ఏ విధమైన కర్మపదాన్ని కోరటం లేదు. అందువల్ల ఇది అకర్మక క్రియ.

● సకర్మక క్రియ - వాక్యంలో కర్మను కోరే క్రియాపదాలు సకర్మక క్రియలు. ఉదా: రాముడు రావణుని కొట్టాడు. ఈ వాక్యంలోని 'కొట్టాడు' అనే క్రియా పదం కర్మపదాన్ని కోరుకొంటోంది. అందువల్ల ఇది సకర్మక క్రియ.

ఇక సమాపక క్రియలు నాల్గు విధాలుగా ఉంటాయి. అవి :

● వర్తమాన కాల క్రియలు - జరుగుతున్న కాలాన్ని తెల్పేవి. ఉదా: చేస్తున్నారు. తింటున్నారు మొదలైనవి.

● భూతకాల క్రియలు : గడచిన, జరిగిపోయిన కాలాన్ని సూచించే క్రియాపదాలు. ఉదా: చేశారు, తిన్నారు మొదలైనవి.

● భవిష్యత్కాల క్రియలు : రాబోయే కాలాన్ని సూచించే క్రియాపదాలు. ఉదా:చేస్తారు, తింటారు మొదలైనవి.

● తద్ధర్మకాల క్రియలు : అన్ని కాలాలందు ఉపయోగపడగల క్రియలు. ఉదా: చేయు(ట), తిను(ట) మొదలైనవి.

ఈ సమాపక క్రియలన్నీ కాలం - లింగం - వచనంలోని భేదాలను బట్టి మారుతాయి.

ఇక అసమాపక క్రియలను కింది విధాలుగా విభజించవచ్చు. అవి

● క్త్వార్థం : భూతకాలాన్ని తెల్పే అసమాపక క్రియ. ఉదా: చేసి, తిని మొదలైనవి.

●వ్యతిరేక క్త్వార్థం: ఇది క్త్వార్థానికి వ్యతిరేక రూపం. ఉదా: చేయక, తినక మొదలైనవి.

●తుమున్నర్థకం : క్రియాపదానికి అన్, కన్ అనే ప్రత్యయాలు చేరగా ఏర్పడే రూపం. ఉదా: తినన్, తినగన్ మొదలైనవి.

ఈ రూపాలు ఆధునిక భాషలో తినడానికి, తింటానికి అని ఉంటాయి.

●శత్రర్థం : వర్తమాన కాలాన్ని తెల్పుతూ తూ, టూ అనే ప్రత్యయాలు చివరగల క్రియారూపాలు. ఉదా: తింటూ, చేస్తూ మొదలైనవి. (వర్తమానకాలంలో కూడా పని పూర్తికాలేదు అని తెలిపే సందర్భం.)

●చేదర్థం : క్రియాపదానికి 'తే, టే' అనే ప్రత్యయాలు చేరగా ఏర్పడిన రూపం. ఉదా: తింటే, చేస్తే మొదలైనవి.

●అనంతర్యార్థకం : క్రియాపదానికి 'తర్వాత' అనేది చేర్చగా ఏర్పడిన రూపం. ఉదా: తిన్న తర్వాత, చేసింతర్వాత మొదలైనవి.

**పై విషయాల ఆధారంగా కింది అంశాలకు మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.**

శత్రర్థక క్రియ ..............................

చేదర్థక క్రియ ..............................

క్త్వార్థం ..............................

అకర్మకక్రియ ..............................

సకర్మకక్రియ ..............................

తృతీయావిభక్తి ప్రత్యయం ..............................

షష్ఠీ విభక్తి ప్రత్యయం ..............................

సప్తమీ విభక్తి ప్రత్యయం ..............................

తుమున్నర్థకక్రియ ..............................

## 6.13 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ఒక్కో ప్రశ్నకు ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సభలో శ్యామప్రసాదు ముఖర్జీ ఏమి చెప్పారు?

2)మానవుడిపై శాస్త్రదృష్టి ప్రభావాన్ని తెల్పండి.

3) రుజువుగాని విశ్వాసాన్ని సత్యంగా భ్రమించరాదు. ఎందుకు.

4) శాస్త్రదృష్టి అనగానేమి? శాస్త్రదృష్టికి విరుద్ధం ఏది?

5) శాస్త్రజ్ఞుని విశ్వాసం ఏమిటి? విశ్వాస నిరూపణకు అతను చేసే ప్రయత్నం ఏమిటి?

6) శాస్త్రజ్ఞుడు విశ్వాసాన్ని ఎప్పుడు సత్యమని నమ్ముతాడు.

**ఆ. కింది ఒక్కో ప్రశ్నకు యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) శాస్త్రదృష్టి ఎలాంటిదో వివరించండి.

2) శాస్త్రవిజ్ఞానం ఎన్నిరకాలు? వాటిని గురించి సంక్షిప్తంగా రాయండి?

3)శాస్త్రీయపద్ధతిని వివరించండి?

4)శాస్త్రదృష్టిని గురించి వివరించండి?

5)శాస్త్రదృష్టి, తాత్వికదృష్టికి గల తేడాలను తెల్పండి?

**ఇ. కింది ఒక్కో ప్రశ్నకు వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1)శాస్త్రజ్ఞుడి దృష్టి ఎలా ఉంటుందో ఉదాహరణలతో వివరించండి.

2)శాస్త్రదృష్టి కలవాడు చేసే అన్వేషణ ఎలాంటిది?

3)శాస్త్రదృష్టిని గురించి కొందరి వాదన ఎలాంటిదో తెల్పండి.

4)సత్యాన్వేషి పాటించే పద్ధతిని గురించి క్లుప్తంగా వివరించండి.

5) నిత్యజీవితంలో శాస్త్రదృష్టి ఆవశ్యకాన్ని వివరించండి.

**ఈ. ఈ కింది పదాలకు అర్థాలను రాయండి.**

| | | | |
|---|---|---|---|
| సర్వోత్తమం | ...................... | ప్రాముఖ్యం | ...................... |
| అక్కర. | ...................... | సంకుచితము | ...................... |
| అధిగమించు | ...................... | కుదుళ్ళు | ...................... |

సామర్థ్యంకల్గి ఉండటం ఒక మంచి విషయమైతే, ఇతరుల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించడం మరో మంచి విషయం.

రుజువు ........................ నిర్దిష్టము ........................

గర్వించుట ........................ ఇచ్ఛ ........................

విరుద్ధం ........................ ఆమోదించుట ........................

సన్నిహితం ........................ కాకతాళీయం ........................

ముముక్షువు ........................ కించిత్తు ........................

**ఉ. కింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి.**

కాకతాళీయం ..................................................................................................

తేలికగా మాట్లాడు ..................................................................................................

**ఊ. కింది వాక్యంలో కింద గీతగీచిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించండి.**

సృష్టిలో ఎన్ని రకాల జీవరాశులున్నాయి. ............................ ........................

అక్కడితో కూడా శాస్త్రజ్ఞుడు ఆగడు. ............................ ........................

**ఋ. కింది పారిభాషిక పదాలను వివరించండి. మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.**

1. నామవాచకం ..................................................................................................
2. సర్వనామం ..................................................................................................
3. విశేషం ..................................................................................................
4. క్రియ ..................................................................................................
5. అవ్యయం ..................................................................................................

**ౠ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.**

1. శాస్త్రదృష్టి ............................ లాగా విశాలమైనది కాదు.
2. శాస్త్రదృష్టి మానవుడి .................................... ఒక మార్గం చూపి దాన్ని ఫలవంతం చేస్తుంది.
3. ప్రకృతిలో జరిగే ప్రతి సంఘటన వెనుక ఒక ............................ఉంటుంది.

ప్రపంచానికి కావల్సింది ఫలితాలు.

4. శాస్త్రదృష్టి కలవాడు విశ్వాసాలను సత్యాలని ఎన్నడూ .............................

5. లౌకికానుభవానికి .............................కారణాలను విశ్వాసమాత్రంగా ఆమోదించడమే శాస్త్రదృష్టికి విరుద్ధం.

**ఎ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. శాస్త్రదృష్టి గలవాడు ............................ కోసం తాటిచెట్టెక్కడు (చొప్పకోసం / పాలకోసం)

2. సత్యాన్వేషి ఇంకొకటి చేయడానికి ............................ ఉంటాడు. (సిద్ధంగా / జంకడు)

3. లౌకికదృష్టినీ, శాస్త్రదృష్టినీ ఖండించడంవల్ల రెంటికీ ............................ జరగవచ్చు. (బాగు / చెడడం)

4. శాస్త్రపరిశోధనకు ............................ ఆధారం (అన్వేషణాదృష్టి / ఆలోచన)

5. శాస్త్రదృష్టికి ............................ఒక మూలాదారం (వివరణ / కుతూహలం)

**ఏ. కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి వాటికి అర్థాలు రాయండి.**

| పదం | నిఘంటుక్రమం | అర్థం |
|---|---|---|
| 1. మలేరియా | 1..................... | ..................... |
| 2. ఋజువు | 2..................... | ..................... |
| 3. ఫలవంతం | 3..................... | ..................... |
| 4. పారలౌకికం | 4..................... | ..................... |
| 5. నికరము | 5..................... | ..................... |

## 6.14 పాఠ్యేతర అంశాలు

**అ. కింది గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

నమ్మకం అనేది ప్రజల్లో తరతరాలుగా నిలిచి ఉన్న ఒక భావన. ఈ నమ్మకాన్నే విశ్వాసం అని కూడా అంటున్నాం. ఉదాహరణకు మనం రోజు ముఖం చూసుకొనే అద్దం కింద పడి పగిలిపోతే ఏదో అమంగళం (అశుభం) జరుగుతుందనే భావం మనలో అనాదిగా ఉంది. పూర్వం ఎప్పుడో, ఎవ్వరికో ఇలాంటి అనుభవమే కల్గడం. ఆ అనుభవమే పది మందికి కూడా కల్గడం ద్వారా అది సామూహిక ముద్రవేసుకొని ఓ నమ్మకం ఏర్పడిందని చెప్పవచ్చు.

నమ్మకం అనేది ఓ మానసిక పరికల్పన, ఐతే ఆచరణ దాని క్రియా రూపం. ఆచరణకు

నమ్మకం వెన్నెముకలాంటిది. దేవుడు ఉన్నాడనే భావన, ఆతడియందు భయభక్తులు నమ్మకానికి పునాదులువేశాయని చెప్తారు. ఈ నమ్మకమే ఆచరణకీ, తద్వారా సంప్రదాయానికి దారితీసింది.

**కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. తరతరాలుగా ప్రజల్లోనిలిచి ఉన్న భావనను ఏమంటారు?

జ. ........................................................................................................

2. విశ్వాసమని దేనిని అంటున్నాం?

జ. ........................................................................................................

3. నమ్మకం అనే పదానికి గల అర్థమేమి.

జ. ........................................................................................................

4. నమ్మకానికి ఆచరణ ఎలాంటిది?

జ. ........................................................................................................

5. నమ్మకం దేనికి దారితీసింది?

జ. ........................................................................................................

**ఆ. కింది పద్యాన్ని చదివి దాని భావాన్ని రాయండి.**

చేయకుండ చేసితినని చెప్పునాత
డధముడు, రవంతజేసి కొండంత జేసి
నాడననువాడు గర్వి, యెంతయో యొనర్చి
సుంత జేసితి ననువాడు సుజను డిలను - *పానుగంటి*

భావం :........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

ఇ. కింది విషయాన్ని చదవండి.

## సుశ్రుతుడు

సుశ్రుతుడు క్రీ.పూ. 600 సంవత్సరాలకు పూర్వమే భారతావనిలో జన్మించిన గొప్ప డాక్టరు ఈనాటికీ మనమందరం గర్వించే సుశ్రుతుని ఇంటి తలుపులు అర్ధరాత్రి ఎవరో కొట్టారు. బయట ఒకటే ఏడ్పులు. ఆతృతగా సుశ్రుతుడు తలుపులు దీశాడు. ఎదురుగా ఒక భయానకదృశ్యం. ఎదురుగా నిలబడ్డ వ్యక్తి ముక్కు తెగిపోయింది. రక్తం కాల్వలై పారుతోంది. వెంటనే సుశ్రుతుడు అతన్ని జాగ్రత్తగా తన ఇంటిలోకి తీసుకుపోయాడు. పక్కనే ఉన్న ఒక గదిలోకి తీసుకెళ్ళి చాప మీద పడుకోబెట్టాడు. ఆ గది అంతా చాలా పరిశుభ్రంగా ఉంది. సుశ్రుతుడు రోగికి తాగడానికి ద్రాక్షరసం ఇచ్చాడు. రోగికి ఏదో మైకం వచ్చినట్లు అయింది. సుశ్రుతుడు మెల్లగా అతని ధౌడ కండనుండి కొంతభాగాన్ని కోసి ముక్కుకేసి కుట్టాడు. ముక్కును శుభ్రమైన పత్తితో కట్టాడు. దానిపై బియ్యపు పిండి, ఎర్రచందనం, గంధం, ఎర్రబార్‌బెరి పండు రసం వేసి కట్టుకట్టాడు. రోగిని బయటికి పంపడానికి ముందు ఆయుర్వేద కషాయం, ఆయుర్వేద ఔషధాలు ఇచ్చి వాడవలసిన విధం చెప్పి తిరిగి కొన్ని వారాల తర్వాత రమ్మన్నాడు. ఆరు వారాల తర్వాత రోగి ముక్కు మామూలుగా మారిపోయింది. 28 వందల సంవత్సరాల కిందట శుశ్రుతుడు చేసిన ఆపరేషన్ ఈ రోజు కూడా డాక్టర్లు చేసే 'ప్లాస్టిక్' సర్జరీలాంటిదంటే ఆశ్చర్యంగా ఉందికదూ! నిజానికి ప్లాస్టిక్ సర్జరీకి సుశ్రుతుడు పితామహుడు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

సుశ్రుతుడు వేదకాలం నాటి విశ్వామిత్రుని వంశానికి చెందినవాడు. వారణాశిలో ధన్వంతరి దగ్గర శుశ్రూషచేసి ఆయుర్వేదాన్ని ఔపోసన పట్టాడు. శస్త్రచికిత్సలోనే కాదు ఇతర ఆయుర్వేద విద్యల్లో గొప్ప ప్రావీణ్యం సాధించి భారతదేశం గర్వించేస్థాయికి భారతీయ వైద్యాన్ని తీసుకెళ్లాడు. ఈనాడు మనం ఘనంగా చెప్పుకొనే 'సిజేరియన్' ఆపరేషన్‌కు నాంది పల్కాడు. మూత్రాశయం, మూత్రనాళాల్లోగల రాళ్లను తీసివేయడంలో ఆయన అందెవేసిన చెయ్యి. విరిగిన ఎముకలు, అతికించడం అతనికి వెన్నతోపెట్టిన విద్య. సర్జరీకి సంబంధించిన 101 పనిముట్లను స్వయంగా ఆయన తయారుచేశాడంటే ఆశ్చర్యంగా ఉంది కదూ! ఆయన ఇచ్చిన ద్రాక్షరసం మనం ఈనాడు వాడే అనెస్థీషియా (మత్తుమందు) లాంటిది. ఇంతటి గొప్ప ధన్వంతరికి మనం వారసులం కావడం మన అదృష్టం కదూ!

**ఇక కింది ప్రశ్నలకు రెండేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. సుశ్రుతుడు ఏ కాలానికి చెందినవాడు? ఎవరి శిష్యుడు?

.............................................................................................................

.............................................................................................................

2. సుశ్రుతుడు చేసిన ఆపరేషన్‌ను ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

3. సుశ్రుతుడు గొప్ప సర్జన్ అని ఎలా చెప్పగలవు.

..............................................................................................................................

..............................................................................................................................

4. సుశ్రుతున్ని ప్లాస్టిక్ సర్జరీకి పితామహుడని అంటారు కారణమేమిటి.

..............................................................................................................................

..............................................................................................................................

**ఈ. మీకు తెలిసిన శాస్త్రవేత్త జీవిత చరిత్రను తెలుపుతూ ఐదు వాక్యాలు రాయండి.**

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

**ఉ. ఈ కింది విషయాన్ని కూడా చదవండి.**

## ఎయిడ్స్

ఎయిడ్స్ అనేది ప్రాణాంతక వ్యాధి. ఎయిడ్స్ అంటే వ్యాధినిరోధక శక్తి లోపాన్ని సంక్రమింపచేసుకున్న పరిస్థితి. ఇది హెచ్.ఐ.వి. అన్న చిన్న వైరస వల్ల వస్తుంది. ఇది కంటికి కనబడనంత చిన్న క్రిమి. ఈ వైరస్ సోకిన కొన్ని ఏళ్ళ తరువాత (అంటే సుమారు 4-12 ఏళ్ళ లోపు) వ్యక్తి ఎయిడ్స్ రోగానికి గురి అయ్యే అవకాశాలుంటాయి. 'ఎయిడ్స్' వ్యాధి కింది కారణాల వల్ల ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సోకుతుంది.

- లైంగిక సంబంధాల ద్వారా

- ఎయిడ్స్ సోకిన వ్యక్తి వాడిన సూదులు, సిరంజిలను తిరిగి వాడటం ద్వారా

  ఎయిడ్స్ సోకిన వ్యక్తుల రక్తాన్ని ఎక్కించడం ద్వారా
- ఎయిడ్స్ వ్యాధిసోకిన తల్లి గర్భం ద్వారా బిడ్డకు

ఒక్కసారి ఎయిడ్స్ సోకిన వ్యక్తికి మందులేదు. అందువల్ల ఎయిడ్స్ రోగ కారణమైన హెచ్.ఐ.వి. వైరస్ మన శరీరంలోనికి ప్రవేశించకుండా నివారించడమే ఎయిడ్స్‌కు మందు.మరి ఈ వైరస్‌ని నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలివి.

- జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధాలు కలిగి ఉండటం.
- లైంగిక సంబంధాల్లో నిరోధ్‌ను ఉపయోగించడం.
- ఒకసారి వాడిన సూదులు, సిరంజిలను మళ్లీ వాడకుండటం.
- ఇతరుల రేజర్లు, టూత్‌బ్రష్‌లను వాడకుండా ఉండటం.
- ఎయిడ్స్ లేదని నిర్ధారణచేసిన రక్తాన్ని మాత్రమే వాడటం.

ఎయిడ్స్ సోకిన వ్యక్తికి మందులు లేవు. కాని అతనికి సరైన బలవర్ధకమైన పోషకాహారాన్ని ఇవ్వడం వల్ల అతని జీవితకాలాన్ని ఇంకొంత పెంచవచ్చు. 'ఎయిడ్స్' - తాకటంవల్ల, లేదా ఒక్కచోట కలిసి ఉండటం వల్ల వచ్చే వ్యాధికాదు. కాబట్టి ఎయిడ్స్‌రోగులను వెలివేయకుండా మన సానుభూతిని, ప్రేమను వారికి అందించడం చాలా అవసరం.

**ఇక కింది ప్రశ్నలకు పదేసి మాటల్లో సమాధానాలు రాయండి.**

1. ఎయిడ్స్ అనగా ఏమి?

..........................................................................................................

2. ఎయిడ్స్ వ్యాధికి కారణమైన క్రిమి ఏది?

..........................................................................................................

3. ఎయిడ్స్ రోగి జీవిత కాలమెంత?

..........................................................................................................

4. ఎయిడ్స్‌కు మందులేదు. నివారణ ఒక్కటే మార్గం. తెల్పండి.

..........................................................................................................

పాఠం - 7

# 7.0 ఎందుకు పారేస్తాను నాన్నా!

- చాసో

## 7.01 భూమిక

తెలుగుభాషలో సాహిత్యం శాఖోపశాఖలై విస్తరించింది. పురాణేతిహాసాలు, కావ్యాలు, ప్రబంధాలు, నవలలు, కథలు, కథానికలు, నాటకాలు ఇలా ఎన్నో రూపాల్లో మనకు సాహిత్యం అందుబాటులో ఉంది. దీనిలో ప్రాచీన, అభ్యుదయ సాహిత్యాలున్నాయి. ఈ రెండింటికీ కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. అయితే అభ్యుదయ సాహిత్యం సామాజిక ప్రగతిశీలంగా ఉండాలనీ, సామాజిక అసమానతలు నశించాలనీ, కళ కళ కోసం కాక ప్రజల కోసం ఉపయోగించబడాలనీ వాదించింది. అంతవరకూ సాహిత్యాన్ని సామాజికంగా ఉన్నతవర్గాల వారు మాత్రమే సాధన చేసే పరిస్థితి ఉండేది. భాషలో కూడా గ్రాంథిక ప్రయోగాలే ఉండేవి. కథానాయకులుగా ఉన్నత వర్గాల వారు మాత్రమే ఉండేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే సాహిత్యం ప్రజలకు దూరంగా ఉండేది. ఈ పరిస్థితిని మార్చడానికి ఉద్దేశించిన రచన ఇది.

## 7.02 రచయిత పరిచయం

ఈ కథా రచయిత చాసోగా ప్రసిద్ధి చెందిన చాగంటి సోమయాజులు (1911-1993). చాసో కళింగాంధ్రకు చెందిన రచయిత. జీవితంలో ఎక్కువ భాగం విజయనగరంలో గడిపాడు. ఇరవయ్యవశతాబ్దిలో ముప్పైల మధ్యలో భారతదేశంలో ప్రారంభమైన అభ్యుదయ సాహిత్యోద్యమాన్ని తెలుగు సాహిత్యంలో కూడా విస్తరింపచేసిన గొప్ప రచయితల్లో చాసో ఒకరు.

చాసో కథలు 39 ఒక సంకలనంగా వచ్చాయి. అందులో ఆయన 1942 నుంచి 1979 వరకూ రాసిన కథలున్నాయి. అవి కాక చాసో కవితలు కూడా పుస్తక రూపంగా వచ్చాయి. ఆయన రాసిన ఈ కథ ఆయన అభ్యుదయభావాలకి మచ్చుతునక.

## 7.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవటం ద్వారా మీరు

• రచయిత అభ్యుదయ అంశాలపట్ల మొగ్గు చూపుతున్నాడని గ్రహిస్తారు.

• మధ్య తరగతి జీవితంలో దేన్ని వదులుకుని దేన్ని ఎంచుకోవాల్సి ఉంటుందో తెలుసుకుంటారు.

---

త్యాగధనుడు చిందించే రక్తం కన్నా, పండితుడి కలంలోని సిరామిన్న.

• సహృదయంతో లోకాన్ని చూస్తారు.
• సాహిత్యంలో సామాన్య మానవుడు కథానాయకుడు కాగలిగాడని గుర్తిస్తారు.

## కొత్త పదాలు

| | | | |
|---|---|---|---|
| నామోషి | ఘోష | ప్రారబ్ధం | సందిగ్ధం |
| సామర్థ్యం | దుఃఖోపశమనం | పునఃనిశ్చయం | వికాసవంతం |

## 7.05 మూలపాఠం-1

చెల్లిని వొళ్లో కూచోపెట్టుకుని కృష్ణుడు వంటింట్లో కబుర్లు చెపుతున్నాడు. వాళ్ళనాన్న పిలిచి చుట్టలు తెమ్మని డబ్బులిచ్చేడు.

కృష్ణుడు వీధిముఖం చూడకుండా, మొగుడు చచ్చిన విధవలా ఇంట్లోదూరి కూచుంటున్నాడు. నాన్న చుట్టలు తెమ్మని పురమాయించినందుకు గింజుకుంటూ-హైస్కూలుదాటి చుట్టల దుకాణానికెళ్లాలి. మేష్టర్లు, తోటివిద్యార్థులు వెనుకముందాడుతూ అక్కడుంటారు. కృష్ణుడికి రోడ్డెక్కటమే నామోషిగా ఉంది. బడిపక్క నుంచి ఎలాగ వెళ్ళడమని గింజుకుంటూ ... యలుదేరేడు.

ఉదయం ఎనిమిది గంటలు కావొస్తున్నది. బడిపెట్టేవేళ. ఘోష-హోరు చివరనుంచే బడిగోల సముద్రపు ఘోషలాగవినబడుతున్నాది. బడిపక్క నుంచి వెళ్ళక తప్పదు; రాక తప్పదు.

బడి కనబడగానే కృష్ణుడికి బెంగపట్టుకుంది. హైస్కూలు పిల్లల గందరగోళంతో కలకల్లాడు తున్నది. వరండాలు, గదులు, చుట్టూరోడ్లు, విద్యార్థులతో, విద్యార్థినులతో చూడ్డ సొంపుగా ఉంది. రోడ్డువారగా కృష్ణుడు తలొంచుకుని పరిగెట్టాడు.

"కృష్ణా!" అని స్కూలు వరండాలోంచి కేకొచ్చింది. కృష్ణుడు తిరిగి చూడక తప్పిందికాదు. నరిశింహం పరిగెట్టుకొచ్చి వాడి భుజంమీద చెయ్యేసి-

"ఏంరా, నువ్వు బళ్ళోకి రావడం లేదు!" అనడిగేడు.

"సోమవారం చేరుతాను" అని కృష్ణుడు చెప్పేడు.

"పుస్తకాలు కొన్నావా?"

"ఇంకా లేదు."

"వేగిరం కొనుక్కో, మళ్ళా అయిపోతాయి. ఎక్సరుసైజు పుస్తకాలు షాపుల్లో కొనకేం. స్టోర్సులో చవగ్గా వున్నాయి. ధరలన్నీ దారుణంగా పెరిగిపోయాయిరా!"

కబుర్లు = బాతాకానీ
పురమాయించు = పని అప్పగించు
నామోషి = చిన్నతనం
రోడ్డువార = రోడ్డువెంట
బెంగ = విచారం
కేక = పిలుపు, అరుపు
వేగిరం = త్వరగా
చవక = ధరతక్కువ

నరశింహం డబుల్ కప్పు చొక్కా, హవానాపేంటూ, జోళ్ళూ తొడుక్కుని నీటుగా ఉన్నాడు. కృష్ణుడుకి ఉన్న బట్టలన్నీ రెండు నిక్కర్లు రెండు చొక్కాలు; ఉన్నాయంటే ఉన్నాయి. ఒక నిక్కరుకి పోస్టాఫీసుంది. ఒక చొక్కా భుజం చిరిగి జారిపోతే, వాళ్ళమ్మ ఎత్తికుట్టింది. చెయ్యి బట్టలాగ లేచిపోయింది. రేవుకో జత. కృష్ణుడు పేంట్లు కుట్టించమని ఎప్పుడూ ఏడవలేదు.పేంట్లుకైతే బట్ట ఎక్కువ పడుతుంది. బట్ట ఎక్కువైతే డబ్బు ఎక్కువవుతుందని వాడికి తెలును. మరి రెండుజతలు కుట్టించ మని బతిమాలుకున్నాడు. కాళ్లావేళ్లాపడ్డాడు. ఏడ్చుకొన్నాడు. ప్రయోజనం లేకపోయింది.

దారుణం = చేయకూడనిది
నీటు = దాబు
పోస్టాఫీసు = (ఈ పాఠంలో వ్యంగ్యార్థంలో) పెద్దరంధ్రం

నరశింహం చంకలో కృష్ణుడికి కొత్త పుస్తకం కనబడ్డది.

"ఏం పుస్తకంరా అదీ?" అనడిగేడు.

"ఇంగ్లీసు పుస్తకం. నేనన్ని పుస్తకాలూ కొనేశాను. భూగోళం పుస్తకమే కొనలేదు. జాగ్రఫీ పుస్తకాలింకా స్టోర్సు వాళ్ళకి రాలేదు. చూడు పుస్తకం" అని ఇచ్చేడు.

కృష్ణుడు పేజీలు తిరగేశాడు. కొత్త పుస్తకంలోంచి ఒక విధమైన పరిమళం పైకి వచ్చింది. కృష్ణుడు పుస్తకంలోకి మొహంపెట్టి వాసన చూశాడు.

"కొత్త పుస్తకం వాసన బాగుంటుందికదరా?" అన్నాడు నరశింహం

"కమ్మగా ఉంటుంది. నాకెంతో యిష్టం" అన్నాడు కృష్ణుడు.

"నీ కింగ్లీసులో ఫస్టుమార్కురాలేదు, కదరా?"

"నాలుగు మార్కుల్లో పోయింది."

"ఎవరి కొచ్చిందిరా?"

"శకుంతల కొట్టేసింది."

"నిజమే! నేన్నమ్మలేదు; దాని కెన్నొచ్చాయి?"

"నా కరవై నాలుగు, దాని కరవై ఎనిమిది."

"ఆడపిల్లని మేష్టరు వేసేనుంటాడు."

"నీ మొహం! అది తెలివైంది."

"తస్సాచెక్కా ! ఆడపిల్లలు చదివేస్తున్నారురా !"

కృష్ణుడు మార్కుల గొడవ తేగానే గొప్పవాడయిపోయాడు. తెలివైనవాడు కాబట్టే నలుగురూ గౌరవిస్తున్నారు. లేకపోతే వాడి కుళ్ళుగుడ్డలని చూసి అంతా దూరంగా ఉండేవాళ్ళే. వాడికి

జాగ్రఫీ = భూగోళశాస్త్రం
పరిమళం = సువాసన
కమ్మగా = తీయగా, సువాసనగా
కుళ్ళు గుడ్డలు = మాసినగుడ్డలు

బడిపక్క నిలబడడం, బడికెళుతున్న నరశింహాన్ని చూడడం చాలా కష్టంగా ఉంది. ఎంచేతంటే కృష్ణుడు బడి కెళ్ళి చదువుకొనే అవకాశాలు తప్పిపోయాయి వాళ్ళ నాన్న ఈ యేడాది కృష్ణుడికి చదువు చెప్పించనని నిశ్చయంగా చెప్పేశాడు.

నిశ్చయంగా = స్పష్టంగా, ఖచ్చితంగా

"ఎక్కడేనా చదువు మాన్పించు లారండి? ఋణమో పణమో చేసి ముక్క చెప్పించకపోతే క్షురా దెందుకేనా పనికొస్తాడా? చదువుకొనే ఈడులో బడి మానిపించి, ఇంట్లో కూచోబెడితే తరవాత గాడిదలు కాయడానికేనా పనికిరాకుండా పోతాడు. ఏదో చూసి బడిలో వెయ్యండి అని వాళ్ళమ్మ శతపోరి చెప్పుకొస్తున్నాది.

శతపోరు = బహువిధాలుగా పోట్లాడు

"బళ్లో వెయ్యగానే సంబరమా? వాడు చదివేది ఫోర్తుఫారమ్ జీతమెక్కువ. నెల నెలా ఎంత కట్టాలో తెలుసా? తూగ్గలనా? ప్రవేశ పెట్టడానికి, పుస్తకాలకే ఔతుంది ? ఏభై రూపాయలు. దస్తాకాగితాలు రూపాయి అర్ధణా పెనసలు అరణాలు ఎక్కణ్ణుంచి తేవడం? మొహాన్ని వాడికి లేందే ; వాడి ప్రారబ్ధం. మన ప్రారబ్ధం. వారంవారం ఎక్కడలేని డబ్బూ బియ్యానికి ముదువు చెల్లించడానికే తలప్రాణం తోక్కొస్తున్నాది. మాటలా?" అని వాళ్ల నాన్న చెప్పుకొస్తున్నాడు.

తల్లి మాటే నెగ్గుతుందో తండ్రిమాటే నెగ్గుతుందో ఇంకా తేలలేదు. కృష్ణుడికి మాత్రం సందిగ్ధంలేదు. వాడు తలిదండ్రులని బాగా ఎరుగును. తల్లి ప్రతీ విషయంలోనూ బడబడ లాడడమేకాని అఖరికి తండ్రి చెప్పినట్టే జరుగుతూ ఉంటుంది. అంచేత చదువుకి స్వస్తి చెప్పడమే ఖాయమని నిర్ధారణ చేసుకొని నామర్దాతో కృష్ణుడు కుళ్ళిపోతున్నాడు.

సంబరం = సంతోషం
దస్తా = రెండు డజన్లు
ప్రారబ్ధం = పూర్వజన్మలో చేసిన కర్మ అదృష్టం
సందిగ్ధం = అనుమానం
ఎరుగు = తెలియు
స్వస్తి చెప్పుట = ముగించుట (ఈ సన్నివేశంలో)
నిర్ధారణ = నిశ్చయం
నామర్దా = తక్కువతనం
ఈర్ష్య = అసూయ
బుర్ర = తల
త్రివర్ణం = మూడురంగులు
చిత్రం = బొమ్మ

కృష్ణుడికి కొత్త ఇంగ్లీసు పుస్తకం పేజీలు తిరగేసినకొద్దీ గుండెల్లో గాభరా పుట్టింది. చదువుతున్న కుర్రాళ్ళమీద ఈర్ష్య, తనకి చదువులేకుండా పోయిందన్న దుఃఖము- రెండూ రెండు లేడిక పాములై అతని బుర్రని కరకర లాడిస్తున్నాయి.

"కృష్ణా, వేగం చేరరా. డివిజన్లు పెట్టేశారు. నేను 'జే' డివిజనులో పడ్డాను. మన బెంచివాళ్లంతా 'జే' డివిజనులోనే పడ్డారు" అన్నాడు నరశింహం.

"అమ్మ బాబో! 'జే' డివిజనుదాకా పిల్లలున్నారా!" అని ఆశ్చర్యపడ్డాడు కృష్ణుడు.

"'జే' తో ఐపోలేదు. 'కే' డివిజను కూడా ఉన్నాది"

ఏ, బి, సి, డి, అని లెక్కబెట్టి- "పదకొండు డివిజన్లే "

అన్నాడు కృష్ణుడు. ఒక్క ఫోర్తుఫారములో సుమారు ఐదు వందలమంది విద్యార్థులున్నారు. కృష్ణుడు అక్కడ నిలబడలేక పుస్తకాన్నిచ్చేసి "నేను చుట్ట కెళ్ళాలి. పోతా" నన్నాడు.

"ఈ బొమ్మా చూశావట్రా?" అని నరశింహ. పాఠాలకి ముందున్న త్రివర్ణ చిత్రం తీసి చూపించేడు.

రైతులు జొన్న చేలు కోస్తున్నారు జొన్న రేకులవి కూడదీసి కట్టుకొన్న పిట్టగూడు గుర్తతోటి జారిపోతున్నాది. చేలమీద రెండుపిట్టలు ముక్కులుపిప్పి ఎగురుతున్నాయి. కోతలవాళ్లు తలలెత్తి పిట్టలని చూస్తు న్నారు. అదీ త్రివర్ణచిత్రం.

## పాఠగత ప్రశ్నలు -1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. కృష్ణుడు వంటింట్లో చేస్తోంది ( )

అ) కబుర్లు చెప్పటం ఆ) భోంచేయడం ఇ) అల్లరిచేయడం ఈ) ఊర్పడం

2. బడికనబడగానే కృష్ణుడిని పట్టుకున్నది ( )

అ) సంతోషం ఆ) బెంగ ఇ) సంబరం ఈ) ఈర్ష్య

3. పరిమళం అంటే ( )

అ) పవిత్రం ఆ) విలాసం ఇ)సువాసన ఈ) భూమి

4. కృష్ణుడి చదువుకోసం తతపొరినవారు ( )

అ) నాన్న ఆ) అమ్మమ్మ ఇ) అన్నయ్య ఈ) అమ్మ

5. త్రివర్ణం అంటే ( )

అ) మూడు రంగులు ఆ) తిరుక్షవరం ఇ)తరుగుపొవుట ఈ)తతంగం

**సమాధానాలు :** 1-అ, 2-అ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 7.06 మూలపాఠం-2

హైస్కూలు మొదటిబెల్లు ఖంగుఖంగు మంటూ దూరంగా ఉన్న పిల్లలందరినీ పిలుస్తున్నాది. రోడ్లు, వరండాలు, గదులూ విద్యార్థులతో, విద్యార్థినులతో , ఉపాధ్యాయులతో కలకలలాడు తున్నాయి.

పుస్తకాలు పట్టుకుని సరస్వతీ దేవిలాగు శకుంతల వొచ్చింది. ఆమె చిన్నపిల్ల. పదకొండేళ్లది. సూదిముక్కు, సూదిగెడ్డం, ఆ రెంటికి పొందికయిన నోరు కలిగి ముద్దొస్తూ ఉంటుంది. తెలివితేటల తళుకుతో దాని కళ్లు చాంచల్యాన్ని పొందుతున్నాయి.

"కృష్ణా! ఇంగ్లీషులో ఫస్టుమార్కు నాది " అని వొస్తూనే ఉడికించింది.

తళుకు = మెరుపు
చాంచల్యం = నిలకడ లేనితనం
ఉడికించింది = కోపం తెప్పించు

"ఒక్క ఇంగ్లీషులోనేకదా! నాకు మూడింట్లో ఫస్టుమార్కు లొచ్చాయి, లెఖ్ఖల్లో నూటికి నూరు!" అన్నాడు కృష్ణుడు,

"ఇంగ్లీషు ముఖ్యమైందండీ" అన్నాది శకుంతల.

"లెఖ్ఖలంతకన్నానండి. అమాటకొస్తే తెలుగు ముఖ్యమండి. తెలుగులో ఫస్టుమార్కెవరిదండి?"

"ఇంగ్లీషే ముఖ్యమండి. ఎవరి నడుగుతావో అడుగు!"

"తెలుగేనండి. బియ్యేవాళ్లక్కూడా ఇంగ్లీషులో మానేసి లెఖ్ఖలూ అవీ తెలుగులోనే చెప్పాలని పేపర్లో పడ్డాదండి."

"నువ్వు మహా పేపరు చదివి ఏడిశావు"

"నే నాంధ్రపత్రిక రోజూ చదువుతాను. మాయింటి దగ్గరవాళ్ళు కొంటుంది."

రెండోబెల్లు ఖంగుఖంగుమని ప్రారంభమైంది.

లజ్జ = సిగ్గు, వినయం
సంభాషించుట = మాట్లాడుట
తాహతు = స్తోమత
మౌనవ్రతం = మాట్లాడని నోము

నరశింహానికి శకుంతల మొహం చూడ్డానికి లజ్జవేసింది. వాడు చదువూ సంధ్యారాని దద్దమ్మ. వాళ్ళతోపాటు సంభాషించడానికి తాహతు లేక తల వాల్చుకుని మౌనవ్రతం పట్టేడు. తన హవావా పంట్లాము ధగధగ లాడుతున్నా, కృష్ణుడి కుళ్ళు నిక్కరు కనబడుతున్నా వాడికి తక్కువతనం పట్టుకుంది. రెండోబెల్లు కాగానే చల్లగా బడిలోకి జారిపోయాడు.

"బెల్లయింది, బళ్ళోకిరా" అన్నాది శకుంతల.

"నేను సోమవారంనుంచి వస్తాను" అన్నాడు

చెపతాను = చెప్పుతాను

"ఫోర్తుఫారమ్‌లో నీవని చెపతాను ఒక్క ఫస్టుమార్కు రానివ్వను."

"ఇహనన్ని ఫస్టుమార్కులూ నీవేలే"

"ఏం?"

"ఏమీ లేదు."

"నువ్వు మాయింటికి రావడం మానేశావేంరా? మా అమ్మా, నాన్నా 'కృష్ణుడు రాలేదేమ్మా అని రోజూ అంటారు."

"ఏమీలేదు."

"నేను బళ్ళోకి పోవాలి బాబూ" అని పరిగెట్టింది.

"శకుంతలా!" అని పిలిచాడు.

"ఏం?" అని అడిగింది.

ఎందుకు పిలిచాడు? ఆమెకు నిజం చెప్పేసి దుఃఖోపశమనం చేసుకుందుకా, ఎందుకు పిలిచాడో వాడికే తెలియలేదు.

"ఏమీలేదు" అన్నాడు.

శకుంతల వెళ్ళిపోయింది. ఇద్దరూ ఒక్క ఈడువాళ్లు. క్లాసుకి వాళ్ళిద్దరు అందరికన్నా తెలివైనవాళ్లు. ఒకరి నోట్సు ఒకరు పుచ్చుకుంటూ స్నేహంగా వాళ్ళు పంతంతో చదివేవాళ్ళు. శకుంతలతో పోటీ కృష్ణుడికి వికాసవంతంగా ఉండేది. శకుంతల దస్తూరీ కృష్ణుడికి జ్ఞాపకమొచ్చింది. ఆమె దస్తూరీ మంచిదికాదు. కొక్కిరి బిక్కిరిగా రాస్తుంది. అతనిది ముత్యాలకోవ.

శకుంతల బడిలోకి పరిగెడుతుంటే కృష్ణుడు స్తంభించిపోయి చూస్తూ నిలబడిపోయాడు. పిల్లలగోలంతా క్రమేణా అణిగిపోయింది. వరండాలన్నీ ఖాళీ అయిపోయాయి. మేష్టర్ల మాటలు ఉండుండి వినబడుతున్నాయి. వేలకొద్దీ విద్యార్థులు బెన్కులమీదవాలి కూచుని పాఠాలు వింటున్నారు. బడిదగ్గరనుంచి కృష్ణుడు కదలలేకపోయాడు. తన చదువుపోయింది కదా అని కుమిలిపోతున్నాడు. స్కూలు వరండాలో కెళ్ళాడు.

"నే నిక్కణ్ణుంచి కదలను" అనుకొని స్తంభానికి జేరబడ్డాడు.

"నే నింటికే వెళ్లను" అని నిశ్చయించుకొన్నాడు.

దుఃఖం = ఏడ్పు
ఉపశమనం = సముదాయింపడం
దస్తూరి = రాత
వికాసవంతం = అభ్యుదయం
పంతం = పోటీభావం
ముత్యాలకోవ = ముత్యాలవరస
స్తంభించిపోవు = మాటలు లేక నిశ్చేష్టులగు
క్రమేణా = క్రమంగా
కుమిలిపోవు = తీవ్రంగా విచారించు

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని ఎంపిక చేసి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. కృష్ణా ఇంగ్లీషులో ఫస్టుమార్కు నాది' అని అన్నవారు ( )

అ) శకుంతల ఆ) రాజ్యలక్ష్మి ఇ) సరస్వతి ఈ)రాధ

2. శకుంతల మొహం చూడటానికి లజ్జపడినవారు ( )

అ) కృష్ణుడు ఆ)నరశింహం ఇ) నరహరి ఈ) రాముడు

3. కృష్ణుడూ, శకుంతలా ( )

అ) ఒక్క ఇంటివారు ఆ) అక్కతమ్ముడు ఇ)ఒక్క ఈడువారు ఈ)అన్న చెల్లెలు

4. ముత్యాలకోవ అంటే ( )

అ) ముత్యాలచిప్ప ఆ)ముత్యాలపోగు ఇ)ముత్తైము ఈ)ముత్యాలవరసవంటి దస్తూరి

5. 'నేనాంధ్ర పత్రిక రోజూ చదువుతాను' అని అన్నవారు ( )

అ) కృష్ణుడు ఆ)శకుంతల ఇ)నరశింహం 4)సరస్వతి

**సమాధానాలు :** 1 ఇ, 2 అ, 3 ఇ, 4-ఈ, 5-అ

## 7.07 మూలపాఠం -3

నాలుగోక్లాసు దగ్గరనుంచి బడిలో తను చదివిన ఐదేళ్ల సంగతులూ ఒక్కొక్కటే జ్ఞప్తికి వొచ్చేయి.

ఐదవక్లాసు చదువుతుండగా ఒక పిల్లవాడు కృష్ణుడు మీద మేష్టరుతో చాడీలు చెప్పేడు. మేష్టరు నమ్మక అబద్ధాలు చెప్పేడని వాణ్ణే చితక తన్నేడు. మూడవఫారంలో తెలుగు మాష్టరు "గాంధారపతి" అంటే అర్థం చెప్పమన్నారు. అంతా నేలచూసి, ఇంటికప్పుచూసి, ధృతరాష్ట్రుడని చెప్పేరు. తనొక్కడే 'గాంధారదేశపు రాజు' అని చెప్పేడు.

రెండవఫారం చదువుతుండగా దసరా తరువాత ఒక క్షురవాడు బడికి రావడం మానేశాడు. వాడి పేరు రోజూపిలిచి మేష్టరు అబ్సెంటువేస్తూ ఉండేవాడు. ఆఖరికి వాడు చదువు మానేశాడని తెలిసింది. ఆవేళ అటెండెన్సు రిజిష్టరులో వాడిపేరు కొట్టేసి మేష్టరు "డిస్కంటిన్యూడ్" అని రాసి ఆ ఇంగ్లీషు మాటకి అర్థం క్లాసులో చెప్పాడు. ఆనాటి నుంచి కృష్ణుడు "డిస్కంటిన్యూ" అన్నమాటకు అర్థం మరచిపోలేదు. ఆ పదం జ్ఞాపకం రాగానే అతనికి దుఃఖం పొర్లుకుంటూ వొచ్చింది.

డిస్కంటిన్యూడ్ = మానివేసిన

"నే నింటికే వెళ్ళను" అని పునఃనిశ్చయించుకొన్నాడు.

"నేను భోజనానికే వెళ్లను" అనుకొన్నాడు.

అతని మొహం గాలికొట్టిన కొత్త ఫుట్‌బాలులాగ దుఃఖంలో పొంగి కందగడ్డ అయిపోయింది. ముక్కు నీటితో బరువెక్కి దిబ్బడేసి పోయింది. ముక్కు ఎగబీల్చుకొంటూ పొంగుకొస్తున్న దుఃఖానికి ఆనకట్టలుకట్టి దిగమింగుతూ స్తంభానికి జేరబడి పోయాడు.

పునః = మళ్ళీ
నిశ్చయించు = నిర్ణయించు
దిగమారేవేం = ఉండిపోయావేం (తిట్టు)
శ్రాద్ధం = చనిపోయినవారిని జ్ఞప్తికి తెచ్చుకొని వారికి చేసే పిండప్రదానం.
రేఖలు = గీతలు

మొదటి పీరీడైపోయింది. కృష్ణుడు కదలలేదు. వాళ్ళ నాన్న బజారుకి బయలుదేరేడు. వరండాలో కొడుకుని చూశాడు.

"ఓరి వెధవా ! చుట్టలు తెమ్మంటే ఇక్కడ దిగమారేవేం' అన్నాడు.

"చూడు?" అన్నాడు కృష్ణుడు.

"ఏమిట్రా చూడ్డం?" అన్నాడు తండ్రి.

"పాపం. కనబడదు"

"ఏమిటిరా నీ శ్రాద్ధం?"

"నా శ్రాద్ధమే"

"ఏమిటిరా?"

"వాళ్లంతా బడికెళ్లారు"

అప్పుడు తండ్రికి కొడుకు మొహంలో విచారరేఖలన్నీ కనబడ్డాయి.

"వెర్రి నాగమ్మా, అదిరా" అన్నాడు. కృష్ణుడికి అనకట్ట తెగ్గొట్టుకొని దుఃఖం కొట్టుకొచ్చింది. వెక్కివెక్కి చుట్టుకుపోతూ ఏడుపు మొదలెట్టేడు. కొడుకు బాధంతా తండ్రికి బోధపడ్డాది. కొడుకు బాధలు తండ్రి పడ్డాడు.

"చదువు మానిపించానని అంత బాధపడుతున్నావా? బడివరండాలో పట్టుకుని దేవుళ్లాడు తున్నావా నాయనా? పద ఇంటికి" అన్నాడు.

"నేన్రాను" అని భూమి బద్దలైపోయినంత గట్టిగా అరిచేడు.

అమ్మ = అను
దీర్ఘంగా = చాలాసేపు

"ఏం చేస్తావురా?"

"గోడకేసి బుర్ర బద్దలుకొట్టుకొంటాను" అని ఇంకా గట్టిగా అరిచేడు. అంతపనీ చేస్తాడేమోనని వెళ్ళి తండ్రి కౌగలించుకొన్నాడు.

"పద నాయనా ఇంటికి" అన్నాడు.

"బడి నాది" అని గట్టిగా కేకేశాడు.

"నీదేనురా బాబూ "

"బడిలోకి తీసెకెళ్ళు మరి"

"తల తాకట్టు పెట్టుకునేనా ఒళ్లో వేస్తాను. ఇంటికి పద."

"ఇవ్వుడే వెయ్యి"

"డబ్బు చూసి వేస్తాను."

"ఇంటికివెళ్ళి లేదంటావు."

"అన్ను రా "

అన్నురా = అనుమరా
పాలుపోవు = తోచు

"ఐతే పుస్తకాలు ముందు కొను?"

"వెర్రి నాయనా! వాటికి మాత్రం డబ్బొద్దూ"

"ఒక్క పుస్తకం కొను."

"ఏ పుస్తకం కొనమన్నావు?"

"ఇంగ్లీషు పుస్తకం కొను.

"కొందాం, పద. ఏడవకునాయినా, నే చచ్చి పోయాను ఏడవకు" అన్నాడు తండ్రి. తండ్రి చెయ్యిని చంకలో పెట్టుకొని గిలగిల కొట్టుకొని ఏడుస్తూ బడిలో స్టోర్సుకి తోవతీశాడు.

తండ్రి దీర్ఘంగా ఆలోచించాడు. చుట్టలు మానేద్దా మనుకొన్నాడు. ఎంత మానుదా మనుకొన్నా మానలేక పోతున్నాడు. చుట్టలు మానేస్తే కృష్ణుడి జీతానికి సరిపోతుంది. ఇంకో విధముగా పాలుపోలేదు.

"ఇందాకా చుట్టలకిచ్చిన డబ్బులున్నాయా పారేశావా? అనడిగేడు కొడుకుని.

"వ....ప్పు.....ప్పారేలేదు. జేబులో ఉన్నాయి... ఎందుకు పారేస్తాను నాన్నా?" అన్నాడు కృష్ణుడు.

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని ఎంపిక చేసి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. తెలుగుమాస్టారు అర్థంచెప్పమని ఇచ్చిన పదం ( )

అ) గాంధారపతి ఆ)గంధర్వపతి ఇ)గంధమాదనం ఈ)గంగాధరుడు

2. గాలికొట్టిన కొత్తఫుట్‌బాల్ లాగ దుఃఖంలో పొంగి కందగడ్డ అయిన ముఖం ( )

అ) నరశింహానిది ఆ) కృష్ణుడిది ఇ) శకుంతలది ఈ) సరస్వతిది

3. 'చుట్టలుతెమ్మంటే ఇక్కడ దిగమూరావే' అన్నవారు ( )

అ) శకుంతల తండ్రి ఆ)మేష్టారు ఇ)కృష్ణుడి తండ్రి ఈ)నరశింహం

4. కృష్ణుడి తండ్రికి తన కొడుకు ముఖంలో కనబడ్డవి ( )

అ) అనురాగరేఖలు ఆ)ఆనందరేఖలు ఇ)రాగరేఖలు ఈ)విచార రేఖలు

5. 'గోడకేసి బుర్రబద్దలుకొట్టుకుంటాను' అన్నవారు ( )

అ) కృష్ణుడు ఆ)మేస్టారు ఇ) కృష్ణుని తండ్రి ఈ)నరశింహం

6. కృష్ణుడు తండ్రిని కొనమన్న పుస్తకం ( )

అ) తెలుగు ఆ)జాగ్రఫీ ఇ)ఇంగ్లీష్ ఈ) చరిత్ర

7. తండ్రిచుట్టలు మానేస్తే కల్గే ప్రయోజనం ( )

అ) శకుంతల బట్టలకు సరిపోతుంది ఆ) ఇంట్లో దినుసులకు సరిపోతుంది

ఇ)తన గుడ్డలకు సరిపోతుంది ఈ)కృష్ణునిబడి జీతానికి సరిపోతుంది

**సమాధానాలు :** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ, 6-ఇ, 7-ఈ.

## 7.08 కీలకభావనలు

- కృష్ణుడు తెలివైన విద్యార్థి. హైస్కూల్లో ఫోర్తు ఫారం చదువుతున్నాడు.
- తండ్రి స్కూలు ఫీజుకట్టలేక కృష్ణుణ్ణి బడి మాన్పించాడు.
- కృష్ణుడితోటివాళ్ళు స్కూలుకు వెళ్తున్నారు.
- కృష్ణుడికన్న చదువులో మరుకు తక్కువైన పిల్లలుకూడా ఆర్థికస్తోమత ఉండుటవల్ల చదువు కొనసాగిస్తున్నారు.
- తనకు చదువుకునే అవకాశం పోతోందని కృష్ణుడు బాధపడ్డాడు.

- కొడుకు బాధను తండ్రి గుర్తించాడు. బడికి పంపాలంటే కావాల్సిన డబ్బుకోసం తను చుట్టలు కాల్చడం మానెయ్యాలనుకున్నాడు.
- చుట్టలు కొనకుండా మిగిలిన డబ్బుతో బడిఫీజు కట్టవచ్చునన్న తండ్రి మనసు తెల్సుకొని కృష్ణుడు ఆనందిస్తాడు.

## 7.09 వ్యాఖ్య - విశేషాంశాలు

### మనోభావ చిత్రణ

రచయిత కథని ప్రథమ పురుషలోచెప్పాడు. ఆ విధంగా చెప్పినప్పటికీ, పాత్రల మనోభావాల్ని మనకు తేటతెల్లం చేసినప్పటికీ కథలో అధిక భాగం కృష్ణుడి మనఃస్థితినే చెప్పుకొచ్చాడు. పదమూడేళ్ళ బాలుడి మనస్తత్వంలోంచి ప్రపంచాన్నీ, ప్రాథమ్యాల్నీ కథకుడు చూసి విశదీకరించిన తీరు మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది. పిల్లవాడి నెపం మీద రచయిత తన మనోభావాల్ని చెప్పకుండా పిల్లవాడి వయసుకూ, సాంఘిక పరిస్థితికీ అనువైన సహజమైన భావాల్నే వ్యక్తం చేయడంతో మనకి కథ నమ్మదగ్గదిగా తోస్తుంది. ఈ విశ్వసనీయత వెనుక అమాయకమైన బాలుడి హృదయావిష్కరణ ఉండటంతో కథ చదవగానే మనకొక నిర్మలానుభూతి కలుగుతుంది.

### కథాశైలి

ఈ కథలో కళింగాంధ్ర వాడుక భాష వాడబడింది. కళింగాంధ్ర అంటే ఉత్తరాంధ్ర జిల్లాలయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ప్రాంతాలు. ఇవి చారిత్రకంగా, సాంస్కృతికంగా ఒరియా, తెలుగు వారసత్వాన్ని ఉమ్మడిగా అందిపుచ్చుకున్నాయి. ఆర్థికంగా వెనుకబడ్డ ఈ ప్రాంతాలనుంచి అటు ఒరియాలోనూ, ఇటు తెలుగులోనూ కూడా ప్రజాహితాన్ని కోరుకునే సాహిత్యం వచ్చింది. తెలుగులో ప్రజా సాహిత్యానికీ, అభ్యుదయ సాహిత్యానికీ ఈ ప్రాంతమే మేలుకొలుపు పాడింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో అత్యున్నత సాహితీవేత్త అయిన గురజాడ అప్పారావు విజయనగరం ఆస్థానంలో పనిచేసేవాడు. తెలుగులో వ్యావహారిక భాషలోనే రచనలు, విద్యార్జన సాగాలని వాదించిన గిడుగు రామ్మూర్తికూడా కళింగాంధ్రకు చెందిన మహనీయుడే. ఆధునిక తెలుగు కథల్లో మొదటి కథ ఇక్కడి ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ రాశారని చెప్తున్నారు. శిల్పరీత్యా పూర్తి పరిణతిపొందిన మొదటి తెలుగు కథ 'దిద్దుబాటు (1910) గురజాడ అప్పారావు రాసిందే. చాసో ఇటువంటి నేపథ్యంలో కథానికా రచన చేపట్టారని మనం గుర్తుపెట్టుకోవాలి. దిద్దుబాటు వచ్చి ముప్పై ఏళ్ళు కాకుండానే చాసో ఈ కథ రాసారు. ఆ విధంగా, ఆయన తెలుగు కథ వికాసానికి కృషిచేసిన తొలి తరం కథకుడని కూడా మనం గుర్తించాలి. చాసో ఈ కథలో వ్యావహారిక భాషను మాత్రమే వాడలేదు.వ్యావహారిక భాష అంటే మనం ఎలా మాట్లాడుతున్నామో ఆ భాష అన్న మాట. కానీ దాన్ని రాయవలసివచ్చినపుడు దానికి కూడా కొన్ని సాధారణ నియమాలు ఏర్పడక

తప్పదు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే ఒక స్థాయికి వచ్చి ఆగిపోవడం వ్యావహారిక భాషకు తప్పనిసరి. ఇందుకు ఉదాహరణ మన వార్తాపత్రికల భాష. కానీ చాసో ఇందులో మాండలిక భాషని కూడా ప్రయోగించాడు. మాండలికమంటే ఒక భౌగోళిక ప్రాంతానికే పరిమితమై వాడబడే భాష. ఇటువంటి భాష తక్కిన ప్రాంతాల వారికి కొత్తగానూ, అస్పష్టంగానూ ఉండే ఇబ్బంది కూడా ఉంది. కానీ చాసో ఇందులో వాక్యనిర్మాణానికి మాండలిక పద్ధతిని అనుసరించి, పదజాలాన్ని వీలయినంతవరకూ వ్యావహారిక పద్ధతిలో వాడారు. ఇందువల్ల కథ చదువుతున్నప్పుడు మనకది కళింగాంధ్ర కథకుడు మన మాటల్లో తన కథ చెప్తున్నట్టుంటుంది. ఇందుకు ఉదాహరణగా ఈ వాక్యాలు చూడండి:

వీధి చివరినుంచే బడిగోల సముద్రపు ఘోషలాగ వినబడుతున్నాది'. ఈ వాక్యంలో వీధి, బడి సామాన్య పదాలు. సముద్రపు ఘోష తత్సమ సమాసం. కానీ 'లాగ వినబడుతున్నాది' అనేది కళింగాంధ్ర క్రియాంతవాక్యం. ఈ విధంగా సంస్కృత, ఆంధ్ర, మాండలిక లక్షణాలు కలిగిన ఈ వాక్యం వినగానే మనకొక ఆహ్లాదం కలుగుతుంది. ఆ విధంగా, రచయిత ఇక్కడ ఏకకాలంలో స్థానికుడుగానూ, స్థానిక పరిమితులకు అతీతుడుగానూ కూడా ఉంటున్నాడు. గొప్ప సాహిత్యాల, గొప్ప రచయితల ముఖ్య లక్షణం ఇది.

**సామాన్య మానవుడు**

అభ్యుదయ సాహిత్య ముఖ్య ప్రయోజనం సాహిత్యం ప్రజల కోసం ఉండాలనడమే కాక సాహిత్య వస్తువుగా సాధారణ మానవుల్నే స్వీకరించడం కూడా. సంప్రదాయ సాహిత్యం కథానాయకుడు ధీరుడూ, ఉదాత్తుడూ, లలితుడూ, ఉత్తముడూ అయిఉండాలన్నది. నిజానికి ఈ విలువలు సాహిత్య శిల్పం ద్వారా నిలబడవలసినవి. కానీ పూర్వకాలపు రచయితలు ఈ విలువలను ప్రతిపాదించడానికి రాజుల్నీ, వీరుల్నీ, సామాజికంగా ఉన్నత వర్గాలకు చెందిన వారినీ సాహిత్య నాయకులుగా తీసుకునే వారు. అందుకు భిన్నంగా ఇందులో చాసో మధ్య తరగతి మనుషుల్ని ముఖ్యంగా పిల్లవాణ్ణి కథానాయకుడిగా తీసుకున్నాడు. కానీ అతని మనస్తత్వాన్ని రచయిత ప్రతిబింబించిన తీరులో మనకి ధీరత్వమూ, లాలిత్యమూ స్పష్టంగా కనిపిస్తాయి. ఉదాహరణకి ఈ సన్నివేశం చూడండి:

'మూడవ ఫారంలో తెలుగు మాష్టరు గాంధారపతి అంటే అర్థం చెప్పమన్నాడు. అంతా నేల చూసి ఇంటికప్పు చూసి ధృతరాష్ట్రుడని చెప్పారు. తనొక్కడే గాంధార దేశపు రాజు అని చెప్పేడు.'

ఇక్కడ ప్రతిపాదితమయిన విలువ ధీరత్వమే కదా. మరొక సన్నివేశం చూడండి!

ఒక్క ఇంగ్లీషులోనే ఏదా! నాకు మూడింట్లో ఫస్టు మార్కులొచ్చాయి, లెఖ్ఖల్లో నూటికి నూరు అన్నాడు కృష్ణుడు.

"ఇంగ్లీషు ముఖ్యమైందండీ అన్నాది శకుంతల. లెఖ్ఖలంతకన్నానండి. ఆ మాటకొస్తే తెనుగు ముఖ్యమండీ. తెలుగులో ఫస్టు మార్కెవరిందండి?" పై వాక్యాల్లో పిల్లలమధ్య స్పర్థాత్మక

సంభాషణలో వాళ్ళకే తెలీకుండా వచ్చిన బహువచన పూర్వక సంబోధనలో ఉన్న ఎగతాళి, ఎత్తిపొడుపుల వల్ల మన హృదయాల్లో వ్యంజితమయ్యేది లాలిత్యభావమే కదా.

అన్నిటికన్నా ముఖ్యంగా గమనించవలసింది. చిట్టచివర తండ్రి 'డబ్బు లున్నాయా, పారేశావా' అని అడిగినప్పుడు కృష్ణుడు 'వ....ప్ప....ప్పారేలేదు. జేబులో ఉన్నాయి.. ఎందుకు పారేస్తాను నాన్నా ' అన్నప్పుడు అ తొట్రుపాటుని చూడండి. అ తొట్రుపాటులో పిల్లవాని మనోసంచలనమంతా మన కళ్ళకి కడుతుంది.

**కథా సందేశం - ఎంపిక**

కథలో ప్రధాన ఇతివృత్తం పిల్లవాడికి చదువు పట్ల అసక్తి, అతని చదువుకొనసాగడానికి ఆర్థిక పరిస్థితి అడ్డుపడటమే అయినప్పటికీ, కథ ఇచ్చే ముఖ్య సందేశం అక్కడ లేదు. అది పిల్లవాడి పఠనాసక్తికీ, తండ్రి వ్యసనానికీ మధ్య గల నలుగులాట నుంచి తండ్రి చివరికి తన వ్యసనాన్ని వదులుకోవడానికీ, పిల్లవాణ్ణి చదివించడానికీ నిశ్చయించుకోవడంలో ఉంది. మధ్య తరగతి జీవితంలో వనరులు పరిమితం. ఒకటి కావాలనుకుంటే మరొకటి వదులుకోక తప్పదు. పిల్లవాడి చదువు ముఖ్యమనుకుంటే తండ్రి చుట్టలు కాల్చడం మానక తప్పదు. అయితే పిల్లవాడి చదువు కన్నా తండ్రికి తన వ్యసనమే ముఖ్యమని కూడా కథకుడు మనల్ని ఒప్పించేలా కథ చెప్పవచ్చు. కానీ అప్పుడది అభ్యుదయ సాహిత్యం అనిపించుకోదు. అభ్యుదయ సాహిత్యంలో జీవితమెప్పుడూ మరింత ఔన్నత్యం వైపు ప్రయాణిస్తున్న సందేశమే ఉంటుంది. తండ్రి చుట్టలు కాల్చడంలో ఉత్పాదక విలువ ఏమీ లేదు. అక్కడ జరిగే ఖర్చు వృథా. పిల్లవాడి చదువు మీద పెట్టే ఖర్చు వృథా కాదు. అది అ పిల్లవాడి జీవితంలో ప్రగతికి దారి తీస్తుంది. ఇటువంటి ఎంపికని ప్రతిపాదించడం అదర్శవాదం అనిపించవచ్చు. కానీ అదర్శవాదం చాలా సందర్భాల్లో అవాస్తవిక పరిష్కారాల్ని చూపిస్తుంది. చాసో ఇందులో అనుసరించిన వాస్తవిక వైఖరి వల్ల ఈ పరిష్కారం మనకి నమ్మదగ్గదిగా, సంభవించదగ్గదిగా అనిపిస్తుంది.

## 7.10 పాఠగత వ్యాకరణాంశాలు

**అ. సంధులు**

విద్యార్థులు - విద్యా + అర్థులు - సవర్ణ దీర్ఘసంధి
వాళ్ళిద్దరే - వాళ్ళు + ఇద్దరే - ఉత్వసంధి

**అ. సమాసాలు**

సముద్రపు ఘోష- సముద్రంయొక్క ఘోష-షష్ఠీతత్పురుషసమాసం

త్రివర్ణములు - మూడైన రంగులు - ద్విగుసమాసం

ఏభై రూపాయలు -ఏబదిసంఖ్యగలరూపాయలు-ద్విగు సమాసం

ముత్యాలకోవ- ముత్యాల వంటి కోవ - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

**ఇ. జాతీయాలు**

బెంగపెట్టుకోవడం - రంధి పడటం
శతపోరి చెప్పుకురావడం - పదే పదే చెప్పడం
తలప్రాణం తోకకి రావడం - చాలా కష్టపడటం
స్వస్తి చెప్పుట - ముగింపు చెప్పుట
గుండెల్లో గాభరా పుట్టుట - గుండెల్లో అలజడికలుగు, భయపడుట
దుఃఖం పొర్లుకుంటూ రావడం - వెక్కివెక్కి ఏడ్వడం
ముఖం కందగడ్డ అయిపోవడం - ముఖం ఎర్రగా ఐపోవడం
వరండా పట్టుకొని దేవుళ్ళాడడం - వద్దుపొమ్మన్నా నిలిచి ఉండటం

**ఈ. జంటపదాలు**

కాళ్లావేళ్లా, ఋణమూ పణమూ, వారంవారం, ఉక్కిరిబిక్కిరి, కలకల, బడబడ, కరకర, ఖంగుఖంగు, ధగధగ, గిలగిల, వెక్కివెక్కి

**ఉ. పర్యాయపదాలు**

(అ) సొంపు = 1.అందం 2.శుభ్రం

(ఆ) స్వస్తి = 1.ముగింపు 2.అభినందన

(ఇ) చాంచల్యం = 1.నిలకడలేకపోవడం 2.ఊరించడం

## 7.11 సామాన్య వ్యాకరణాంశాలు

మన అభిప్రాయాలను, మనసులోని మాటలను ఎదుటివారికి తెల్పడానికి వాక్యం తోడ్పడుతుంది. వాక్యం అర్థాన్ని తెలిపే మాటల కూర్పు. వాక్యంలోని పదాలు తమ సొంత అర్థాన్ని కోల్పోయి ఉమ్మడిగా ఒక అర్థాన్నిస్తాయి.వాక్యానికి మూడు లక్షణాలుంటాయి. అవి

**యోగ్యత :** అంటే పదాలు ఒకదానితో ఒకటి అన్వయంపొందేటపుడు వైరుధ్యం ఉండకపోవడం. ఉదా: నిప్పుతో అర్పుతున్నాడు. నిప్పుకు అర్పేగుణం లేనందున ఈ వాక్యానికి యోగ్యత లేదు.

**ఆకాంక్ష :** అంటే వాక్యం విన్న, చదివిన తర్వాత ప్రశ్నించే అవకాశం ఉండటం. ఉదా: రాముడు గుడికి వెళ్ళాడు. ఈ వాక్యంపై ఎవరు, ఎక్కడికి మొదలుగా ప్రశ్నించే వీలుంది. అందువల్ల ఈ వాక్యానికి ఆకాంక్ష ఉంది.

**ఆసక్తి :** అంటే పదాల మధ్య గల ఎడతెగని సన్నిహితత్వం. వాక్యంలోని పదాలను వెంటవెంటనే పలకడం. ఉదా: రాముడు .................. బడికి ............... వెళ్ళాడు. ఇలా ఆగి ఆగి పలికితే ఏవిధమైన అర్థం వుండదు. రాముడు బడికివెళ్ళాడు. ఇలా ఆగకుండా పలికితే ఆ వాక్యానికి ఆసక్తి ఉంటుంది.

ఇక వాక్యంలో కర్త, కర్మ, క్రియ లుంటాయి.

ఉదా: రాముడు రావణుని చంపాడు.

ఈ వాక్యంలో రాముడు - కర్త - పనిచేసిన వాడు.
రావణుడు - కర్మ - ఫలితం అనుభవించినవాడు.
చంపాడు - క్రియ - చేసిన పని.

కొన్ని సందర్భాల్లో...కర్త, కర్మ, క్రియ లేని వాక్యాలూ ఉంటాయి.

క్రియలేని వాక్యాలు - ఉదా: మీదే ఊరు, రాముడు మంచి బాలుడు.

కర్తలేని వాక్యాలు - ఉదా: నిలబడు, అన్నం తిన్నాను.

కర్మలేని వాక్యాలు - ఉదా: నేను చంపాను. నాకు చలిగా ఉంది

రోజూవారీ వ్యవహారంలో ఇలాంటి వాక్యాలే ఎక్కువగావాడతాం.

ఇక వాక్యంలో కర్త, కర్మ, క్రియ పదాల్లో ఏదో ఒకటి ముందుండవచ్చు.

కర్తపదం మొదటి ఉన్నవాక్యం - ఉదా: రాముడు రావణుని చంపాడు మొ॥

కర్మ పదం మొదట ఉన్న వాక్యం - ఉదా: రావణున్ని రాముడు చంపాడు. మొ॥

క్రియాపదం మొదట ఉన్న వాక్యం - ఉదా: తిను అన్నం మొ॥ (ఈవిధమైన వాక్యాలు గేయరచనల్లో కనబడతాయి)

వాక్య నిర్మాణంలో కొన్ని ముఖ్య నిబంధనలు

కర్త ఏవచనంలో ఉంటే క్రియకూడా అదేవచనంలో ఉంటుంది.

**ఉదా:** పూవు పూసింది (ఏకవచనం) పూలు పూసాయి (బహువచనం)

రాము, శ్యాము అన్నం తిన్నారు.

కర్త ఏ లింగంలో ఉంటే క్రియకూడా అదేలింగంలో ఉంటుంది.

**ఉదా:** రాముడు బడికి వెళ్ళాడు (పులింగం) సీత బడికివెళ్ళింది (స్త్రీలింగం)

కర్త నపుంసకలింగంలో ఉంటే వాటికి సరిపోయే క్రియ ఉండాలి.

ఉదా : నదిపారుతోంది.　　　　కుక్క అరుస్తోంది.

తలుపులు మూసివేసారు. మూసి ఉన్నాయి. మొ॥

క్రియాపదాన్ని ఉపయోగించే రీతిని బట్టివాక్యాలు రెండు విధాలు. అవి

**కర్తర్థక ప్రయోగ వాక్యాలు**

వీటిని యాక్టివ్ వాయిస్ లో ఉన్న వాక్యాలు అంటారు. ఈ వాక్యాల్లో క్రియ కర్తను ఆశ్రయించి ఉంటుంది. ఉదా: రాముడు రావణుని చంపాడు.

ఎవరు చంపాడు అని ప్రశ్నిస్తే - రాముడు అని చెప్తాం. అందుకే ఈ వాక్యం కర్త్రర్థక ప్రయోగంలో ఉంది.

**కర్మణ్యర్థక ప్రయోగ వాక్యాలు**

వీటిని ప్యాసివ్ వాయిస లో ఉన్న వాక్యాలు అంటారు. ఈ వాక్యాల్లో క్రియ కర్మను ఆశ్రయించి ఉంటుంది. ఉదా: రామునిచే రావణుడు చంపబడ్డాడు.

ఎవరిని చంపాడు అంటే రావణున్ని, ఎవరి చేత చంపబడ్డాడు అంటే రామునిచే అని చెప్తాం. పనిచేస్తుంది రాముడు, పనిని అనుభవిస్తోంది రావణుడు. ఈ వాక్యంలోని క్రియకు 'బడు' ప్రత్యయం చేరింది.

ఇలాంటి మరికొన్ని వాక్యాలు చూడండి.

మేక చెట్టును మేసింది.　　　　మేకచేత చెట్టు మేయబడింది.

విద్యార్థి పాఠం చదివాడు.　　　　విద్యార్థిచేత పాఠం చదువబడింది.

లలిత పాట పాడింది.　　　　లలితచేత పాట పాడబడింది.

ఐతే కర్మణ్యర్థక వాక్యాలు మన తెలుగుభాషలో సహజమైనవికావు. ఆంగ్లభాషా సంప్రదాయం వల్ల ఈ విధమైన వాక్యాలు నేడు రాస్తున్నాం.

ఇక మరిన్ని రకాలైన వాక్యాలు చూద్దాం.

**విధ్యర్థక వాక్యం:** పనితప్పకచేయమని చెప్పేవాక్యం. (ఉదా: బెంచీ ఎక్కు)

**ప్రశ్నార్థక వాక్యం :** ప్రశ్నను సూచించే వాక్యం (ఉదా: బెంచీ ఎక్కావా?)

**నిషేధార్థక వాక్యం :** పనిచేయొద్దని చెప్పే వాక్యం (ఉదా: బెంచీ ఎక్కకు)

**నిశ్చయార్థక వాక్యం :** పని జరిగిందని చెప్పే వాక్యం ( ఉదా: బెంచీ ఎక్కాడు)

**వ్యతిరేకార్థక వాక్యం:** పని జరగలేదని చెప్పే వాక్యం (ఉదా: బెంచీ ఎక్కలేదు)

---

పోలిక అంటే నిరూపణకాదు.

**ఆశ్చర్యార్థక వాక్యం :** ఆశ్చర్యాన్ని సూచించే వాక్యం ( ఉదా: బెంచీ ఎక్కాడా!)

**అనుమత్యర్థక వాక్యం:** పనికి అనుమతి ఇస్తూ చెప్పే వాక్యం (ఉదా: బెంచీ ఎక్కొచ్చు)

**సందేహార్థక వాక్యం :** పని జరిగిందో, లేదో తెలియని వాక్యం (ఉదా: బెంచి ఎక్కాడో, లేదో)

**వ్యతిరేక అనుమత్యర్థక వాక్యం :** పనికి అనుమతిలేదు అని చెప్పే వాక్యం (ఉదా: బెంచీ ఎక్కొద్దు)

వాక్యాల్లోని మరికొన్ని రకాలు చూద్దాం.

**సామాన్య వాక్యం :** ఈ వాక్యంలో ఒక కర్త, ఒక కర్మ, ఒక క్రియ ఉంటాయి. ఉదా: రాముడు అన్నం తిన్నాడు.

**సంశ్లిష్టవాక్యం :** ఒక వాక్యం మరో వాక్యంలో ఇమిడిపోతే ఆ వాక్యం సంశ్లిష్టవాక్యం. వీటిలో ముఖ్యవాక్యం, విశేషణ వాక్యాలంటాము.

ఉదా: చంద్రుడు కనబడితే కలువలు వికసిస్తాయి.

ఈ వాక్యంలో చంద్రుడు కనబడ్డాడు, కలువలు వికసించాయి అనే రెండు వాక్యాలు ఒకేవాక్యంగా మారాయి.

**సంయుక్త వాక్యం:** రెండు లేదా అంతకన్న ఎక్కువ వాక్యాలను ఒక సముచ్చయంతో కల్పి ఒకే వాక్యంగా రాస్తే ఆ వాక్యాన్ని సంయుక్త వాక్యం అంటారు. ఉదా: రవి, రమణా కల్పి బజారుకు వెళ్ళి బట్టలు కొన్నారు.

రవి, రమణ బజారుకు వెళ్ళారు.
రవి రమణ బట్టలు కొన్నారు.

**సంబంధబోధక వాక్యం**

వాక్యంలోని కర్తపదాల మధ్య సంబంధాన్ని సూచించే వాక్యమిది.

ఉదా: మొన్న నీవో ఉత్తరం తెచ్చావు. అది అక్క రాసిందే.

(ఆధునిక భాషలో ఇలాంటి వాక్యాలు తక్కువ)

**అనుకరణ వాక్యాలు :** ఒకరు అన్న మాటలనే మరొకరికి చెప్పే పద్ధతి అనుకరణం అంటాం. ఇది రెండు విధాలు.

**ప్రత్యక్ష అనుకరణం :** ఉదా: ఉపాధ్యాయుడు గోపీని 'ఏరా బుద్ధి లేదా' అని కోప్పడ్డాడు. ఈ వాక్యాన్ని అదే విధంగా చెబితే ప్రత్యక్ష అనుకరణం.

పరోక్ష అనుకరణం : ఉదా: ఉపాధ్యాయుడు బుద్ధిలేదా అని గోపీని కోప్పడ్డాడు. ఉపాధ్యాయుడు బుద్ధిలేదా అని గోపీని తిట్టాడు మొ॥నవి. ప్రత్యక్షఅనుకరణం సంభాషణ శైలిరచనల్లో ఎక్కువగా కనబడుతుంది. కథనశైలిరచనల్లో పరోక్ష అనుకరణం ఎక్కువ.

**పై అంశాలు ఆధారంగా కింది వాక్యాలకు ఉదాహరణలు ఇవ్వండి.**

1. సామాన్య వాక్యం

ఉదా:.....................................................................................................

2. సంయుక్త వాక్యం

ఉదా:.....................................................................................................

3. సంశ్లిష్ట వాక్యం

ఉదా:.....................................................................................................

4. ప్రత్యక్ష అనుకరణ వాక్యం

ఉదా:.....................................................................................................

5. కింది వాక్యాన్ని పరోక్ష అనుకరణ వాక్యంగా మార్చండి.

'సోమవారం చేరుతాను' అని కృష్ణుడు చెప్పాడు.

.....................................................................................................

1. ప్రశ్నార్థక వాక్యం

ఉదా:.....................................................................................................

2. ఆశ్చర్యార్థక వాక్యం

ఉదా:.....................................................................................................

3. సందేహార్థక వాక్యం

ఉదా:.....................................................................................................

4. నిశ్చయార్థకవార్యం

ఉదా:.....................................................................................................

## 7.12 అదనపు అంశాలు : లేఖ-3

**లేఖ సంబోధన రాసేటప్పుడు గుర్తించవలసిన అంశాలు మరి కొన్ని చూద్దాం.**

వ్యక్తి పేరుకు ముందు గౌరవ సూచకంగా మగవారికి 'శ్రీ' పెండ్లి అయిన స్త్రీలకు 'శ్రీమతి' పెండ్లికాని స్త్రీలకు 'కుమారి' చేర్చాలి.

సంస్థల పేర్లకు ముందు 'సర్వశ్రీ' అనిరాయాలి. సంస్థలలోని అధికారులకు రాస్తున్నప్పుడు అధికారుల హోదాను ముందు రాయాలి. అప్పుడు, అధికారులకూగాని, సంస్థకూగాని గౌరవ సూచక పదాలు చేర్చక్కర్లేదు. కేవలం సంస్థలకు రాసేప్పుడు 'సర్వశ్రీ' అని చేర్చాలి.

(మరిన్ని వివరాలు తర్వాతి పాఠంలో తెల్సుకుందాం)

**ఇప్పుడు చిరునామా రాసేటప్పుడు పాటించవలసిన విధమేదో చూద్దాం:**

పొడి అక్షరాల తర్వాత చుక్క, ఊరిపేరు కంటే ముందు ఉన్న పంక్తుల చివర కామా, ఇంటినెంబరు తర్వాత కామా. ఇంటినెంబరులో ఉండే చిన్న అడ్డగీతలనూ వాలుగీతలనూ జాగ్రత్తగా రాయాలి. ఉదా: 2-4-6, 3-9-108

ఊరిపేరు తర్వాత కొంచెం చోటువదలి చిన్న అడ్డగీత, మళ్లీ కొంచెం చోటువదలి 'పిన్‌కోడ్' రాయాలి. చివరి పంక్తి తర్వాత చుక్క ఉండాలి.

**పిన్‌కోడ్:** పిన్‌కోడ్ చాలా ముఖ్యమైనది. Postal Index Number Code అనే ఆంగ్ల పదాలకు పిన్‌కోడ్ కుదింపురూపం.Postal Index Number అనే పదాల మొదటి అక్షరాలు చేర్చగా పిన్ అనేమాట ఏర్పడింది. ఉత్తరాలను వేగంగా బట్వాడా చెయ్యటానికి ఇది అవసరం

పిన్‌కోడ్ అనేది ఒక సంఖ్య. ఇది పోస్టాఫీసును సూచిస్తుంది. ప్రతి పోస్టాఫీసుకు ఒకపిన్‌కోడ్ ఉంటుంది. మీరు మీ ఊరి పోస్టాఫీసుకు వెళ్లి మీ పిన్‌కోడ్‌ను తెలుసుకోవచ్చు. మీ చిరునామా రాసినప్పుడు తప్పనిసరిగా పిన్‌కోడ్ వాడాలి. మీ స్నేహితులకు బంధువులకు ఉత్తరాలు రాసేటప్పుడు వారి పిన్‌కోడ్‌ను తెలుపమని రాయండి. పిన్‌కోడ్ వివరాలు ప్రతి పోస్టాఫీసులోనూ దొరుకుతాయి.

పిన్‌కోడ్‌లో ఆరు అంకెలు ఉంటాయి. ఇది రాసేటప్పుడు అంకెలను కలిపిరాయకూడదు. అంకెలు విడివిడిగా రాయాలి. మొదటి మూడు అంకెలకు చివరి మూడు అంకెలకూ మధ్య కొద్దిగా చోటు వదిలి పెట్టాలి

## 7.1౩ పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై పదాల్లో సమాధానాలు రాయండి.**

1. 'ఎందుకు పారేస్తాను నాన్నా ' కథాసారాంశాన్ని రాయండి.

2.ఈ కథానిక ద్వారా ఏ అంశాన్ని రచయిత ప్రధానంగా మనముందుకు తీసుకొస్తున్నాడు?

3.మీ పాఠ్యాంశాన్ని ఆధారంగా తీసుకుని హైస్కూలు వాతావరణాన్ని వర్ణించండి.

4. కృష్ణుడు చురుకైన విద్యార్థి అని చెప్పడానికి రెండు ఉదాహరణలివ్వండి.

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభయ్యేసి పదాల్లో సమాధానాలు రాయండి.**

1. కృష్ణుడు వీథిముఖం చూడటానికి ఎందుకు వెనుకంజవేశాడు?

2. నరశింహం కృష్ణుణ్ణి ఏ విధంగా పలుకరించాడు.

3. కృష్ణుడి చదువు గురించి అతడితల్లి భర్తతో ఏమంది.

4. శకుంతల కృష్ణుడితో ఏమంది

5. కృష్ణుడు శకుంతలకు ఏమని సమాధానం చెప్పాడు.

6. బడిదగ్గర నుండి కృష్ణుడు ఎందుకు కదలలేకపోయాడు.

**ఇ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద పదాల్లో సమాధానాలు రాయండి.**

1. కృష్ణుని తండ్రి ఏ విధంగా సమాధాన పడ్డాడు.

2. కృష్ణుడు బడిమానటానికి గలకారణాలేవి.

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాలు ఆధారంగా పూరించండి.**

1. చదువు ...................... నని అంతగా బాధపడుతున్నానా!

2. తండ్రి ...................... ఆలోచించాడు

3. ముక్కునీటితో ...................... దిబ్బదేసిపోయినది..

4. కొత్త ఇంగ్లీషు పుస్తకం పేజీలు తిరగేసిన కొద్దీగుండెల్లో ...................... పుట్టింది.

5. హైస్కూలు మొదటి బెల్లు ...................... నుంటూ దూరంగా ఉన్న పిల్లల్ని పిలుస్తున్నాది.

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదాలతో పూరించండి.**

1. తస్సాచెక్కా ...................... చదివేస్తున్నారురా! (మగపిల్లలు /ఆడపిల్లలు)

2. కృష్ణుడు పేజీలు ....... ............. (తిరగేశాడు /చదివాడు)

3. బళ్ళో వెయ్యగానే ...................... (సంబరమా /విషాదమా)

4. గోడకేసి ...................... బద్దలుకొట్టుకుంటాను (కుండ /బుర్ర)

5. నేచచ్చి ...................... ఏడవకు (పోవాలా / పోయాను)

**ఊ. కింది జాతీయాలకు సొంత వాక్యాలు రాయండి.**

తలప్రాణం తోకకు రావడం :..............................................................

గుండెల్లో గాభరా పుట్టడం :..............................................................

తల తాకట్టు పెట్టుకోవడం :..............................................................

భూమి బద్దలైపోవడం :..............................................................

స్తంభించిపోయి చూడడం :..............................................................

ఖంగుఖంగుమనడం :..............................................................

**ఋ. కింది పదాల లింగనిర్ధారణ చేయండి**

చెల్లి ......................................

కృష్ణుడు ......................................

బడి ......................................

పుస్తకం ......................................

నరశింహం ......................................

శకుంతల ......................................

**ౠ. కింది పదాలు ఏ వాచకంలో ఉన్నాయో తెల్పండి.**

ఆడపిల్ల ......................................

కృష్ణుడు ..........................................

బెంచి ..........................................

కళ్ళు ..........................................

ఎ. కింది పదాలకు ఇతర వచనం రాయండి

ఒకరు ..........................................

పిల్లడు ..........................................

వరండాలు ..........................................

బడి ..........................................

భోజనాలు ..........................................

గద్ద ..........................................

ఏ. మీ పాఠంలో నుండి కళలకు, ద్రుతప్రకృతికాలకు ఒక్కో ఉదాహరణ ఎత్తి రాయండి.

కళ ..........................................

ద్రుతప్రకృతికం ..........................................

ఐ. కింది వాక్యాల్లో కింద గీత గీచిన అక్షరాలు ఏ విభక్తులో తెల్పండి.

కొడుకు మొహంలో విచారం ..........................................

బడిలోకి తీసుకెళ్ళు ..........................................

పుస్తకాలు కొన్నావా ..........................................

నరశింహం చంకలో కొత్త పుస్తకం ..........................................

కృష్ణుడు బడికి వచ్చాడు ..........................................

శకుంతలతో పొట్లాడాడు..........................................

చదువు కొరకు ఋణంచేయుము ..........................................

నీరసహృదయులు ఎల్లప్పుడూ నీరసాన్నే పంచుతారు.

ఒ) ఔపవిభక్తికాలకు మీ పాఠంనుండి ఒక ఉదాహరణ రాయండి. ఔపవిభక్తికం అంటే ఏమిటో తెల్పండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఓ) క్రియలకు సంబంధించిన కింది పారిభాషిక పదాలకు ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.

- సమాపక క్రియ ..................................
- అసమాపక క్రియ ..................................
- అకర్మక క్రియ ..................................
- సకర్మకక్రియ ..................................
- వర్తమానకాల క్రియ ..................................
- భూతకాల క్రియ ..................................
- భవిష్యత్కాల క్రియ ..................................
- క్త్వార్థం ..................................
- వ్యతిరేకక్త్వార్థం ..................................

- తుమున్నర్థకం ........................................
- శత్రర్థం ........................................
- చేదర్థం ........................................
- అనంతర్యార్థకం ........................................

ఔ) మీ పాఠంలోని ఒక క్రియాపదానికి కింది రూపాలు రాయండి.

- సమాపక క్రియ ........................................
- అసమాపక క్రియ ........................................
- క్త్వార్థం ........................................
- శత్రర్థం ........................................
- చేదర్థం ........................................
- అనంతర్యార్థకం ........................................
- తుమున్నర్థకం ........................................
- భూతకాల క్రియ ........................................

## 7.14 పాఠ్యేతర అంశాలు

**అ. ఈ కింది గద్యాన్ని తప్పులు లేకుండా ప్రకాశపఠనం చేయండి.**

కాలం తిరగబడ్డాది. అడవి మల్లెల పసికొచ్చి గండుతుమ్మెదలు పువ్వుపువ్వుకూ వెళ్తున్నాయి. పాలతీగ కాయలు పేలి గాలినిండా దూదిగుమ్మటాల కింద గింజలెగురుతున్నాయి. టేకుచెట్లని చిగురించి పచ్చబావుటా ఎత్తి మౌనశంఖము పూరించాడు వసంతుడు.

**ఆ. మీ పాఠ్యాంశంలోని ఈ కింది వర్ణనను చూసి అటువంటి వర్ణనను మీ వాడుకభాషలో రాయండి.**

రైతులు జొన్నచేలు కోస్తున్నారు. జొన్నరేకులని కూడదీసి కట్టుకున్న పిట్టగూడు గుడ్లతోటే జారిపోతున్నాది. చేలమీద రెండుపిట్టలు ముక్కులు విప్పి ఎగురుతున్నాయి. కోతలవాళ్ళు తలలెత్తి పిట్టలని చూస్తున్నారు. అదీ త్రివర్ణ చిత్రం.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

పాఠం -8

# 8.0 మహాంధ్రోదయం

- దాశరథి కృష్ణమాచార్య

## 8.01 భూమిక

మనకు స్వాతంత్ర్యం లభించేనాటికే తెలుగుజాతి, తెలుగునేల వేరువేరు ప్రాంతాలుగా విడిపోయి ముక్కలై ఉంది. విడిపోయిన తెలుగుజాతిని, తెలుగునేలను ఒకటిచేసి మహాంధ్రాన్ని నిర్మించాలని ఎందరో కలలుకన్నారు. వారి కలలకు రూపాన్నిస్తూ దాశరథి రాసిన చక్కని కవిత ఇది.

## 8.02 కవి పరిచయం



దాశరథి

దాశరథి (1927-87) పూర్తిపేరు దాశరథి కృష్ణమాచార్యులు. ఈయన ఆధునికులైన తెలుగుకవులలో ప్రసిద్ధుడు. తెలంగాణాలో నిజాంనవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళిన వ్యక్తి. జైలులో ఉంటూనే పలు కవితలు రాసి పోరాటానికి స్ఫూర్తినిచ్చిన అభ్యుదయకవి దాశరథి. ఈయన అనేక రచనలుచేశాడు. వాటిలో 'అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం' ముఖ్యమైనవి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను పొందిన కవి ఈయన. ఆంధ్రవిశ్వవిద్యాలయం దాశరథిని 'కళాప్రపూర్ణ' బిరుదుతో గౌరవించింది. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్థానకవిగా ఉండేవాడు.

ప్రస్తుత కవిత ఆయన రాసిన మహాంధ్రోదయంలోనిది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి ముందుచేసిన రచన.

ఈ పాఠంలో తెలుగు ప్రజలందరూ కలిసి ఒక్కరాష్ట్రంగా ఏర్పడి తెలుగుభాష, తెలుగుజాతి అభ్యుదయం సాధించాలని కవి ప్రబోధించాడు.

## 8.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు...

- నిద్రిస్తున్న జాతిని మేల్కొలిపేందుకు కవిచేసిన ప్రయత్నాన్ని గ్రహిస్తారు.
- తెలుగువారి గొప్పతనాన్ని జ్ఞప్తికి తెచ్చుకొంటారు.
- తెలుగు సంస్కృతిని, ఆ సంస్కృతి చిహ్నాల ప్రత్యేకతను గుర్తిస్తారు.
- తెలుగువారంతా ఏకం కావాలన్న కవి ప్రబోధాన్ని హర్షిస్తారు.
- పద్యాల్లోని భావసౌందర్యాన్ని సొంతమాటల్లో రాస్తారు.

## 8.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| సెమ్మె | అధరబింబం | ద్వారబంధం |
| రువ్వు | ప్రాచి | రాగబంధం |
| బాకు | ధరాధరకూటము | నిగళాలు |
| ఆకాశవీధి | ఉర్వర | వేస్తంభాలు |
| ధరాస్థలి | ప్రాభాతము | సుమాలు |
| కాళరాత్రి | తొల్సారి | కవీశాను |
| రుధిరం | భయదరాత్రులు | ఒడుపులు |
| నిర్ఝరి | నింగి | వృత్తాంతము |
| దిగంగన | కన్నుదూరు | సువర్ణము |
| నవ | శ్రమికులు | మంజీరనాదాలు |
| ప్రభలు | బడబాగ్ని | భూరుహము |
| శమించిన | కృషికుడు సీరము | బంభరగీతి |
| తరుణి | ప్రతిఫలించు | దిగ్భిత్తిక |
| దంతఘట్టన | ఆంధ్రోర్వర | ఆంధ్రోదయం |

## 8.05 మూలపాఠం-1

"చిమ్మచీకటిలో తూర్పు సెమ్మెమీద
దివ్వె యొక్కటి వెలిగించి, రువ్వినావు
వెలుతురుల బాకు నాకాశ వీధిలోని
కెవరవయ్యా? ప్రగాఢ సాహిత్యమూర్తి!" 1

"నీ వెరుగవె? శ్రీరాముడ
నేను మానవుడనె లెమ్ము;
నిద్రాణాంధ్ర ధరాస్థలి
నేడు మేలుకొల్పగలను. 2

వెలుతురుబాకు తాకిడికి
విచ్చిన చిక్కని కాళరాత్రి గుం
డెల జిలుజిల్లునన్ రుధిర
నిర్ఝరి పారె, దిగంగనా ముఖ

సెమ్మె = దీపస్తంభం
దివ్వె = దీపము
బాకు = కత్తి
ఆకాశవీధి = నింగిత్రోవ
ప్రగాఢ = దట్టమైన, అధికమైన
సాహిత్యమూర్తి = దయాస్వరూపుడు
నిద్రాణాంధ్రము = నిద్రించిన
ఆంధ్రము (కర్తవ్యాన్ని మరచిన
తెలుగుజాతి)
ధరాస్థలి = భూప్రదేశం
కాళరాత్రి = చీకటి (నల్లని)రాత్రి
రుధిరము = రక్తం
నిర్ఝరి = కాలువ, వాగు
దిగంగన = దిక్కు అనే స్త్రీ

ప్రభలు = వెలుగులు
శయించు = నిద్రించు
తరుణి = యువతి
దంతఘట్టన = పంటిరాపిడి
తాంబూలరాగము = తాంబూలంవల్ల
కల్గిన ఎరుపు
అధరబింబము = పెదవి అనే
దొండపండు
ప్రాచి = తూర్పు
ధరాధరకూటము = కొండ శిఖరము
ఉర్వర = భూమి
ప్రభా = కాంతి
ఉర్వి = భూమి

• మ్ముల నవకుంకుమ ప్రభలు
మొల్చెను తామర మొగ్గలట్లు, త
ల్పులు తెరువుండు, రండు,
పిలువుండు శయించినవారి నెల్లరన్. 3

తరుణీ సుందర దంత ఘట్టన లసత్
తాంబూలరాగ ప్రభా
స్ఫురణీ యాధరబింబ మట్టులదిగో
సూర్యుండు ప్రాచీ ధరా
ధర కూటమ్ముపయిన్ పదమ్ము లిడి
సౌందర్యమ్ము చేకూర్చె ను
ర్వరకున్; నిద్దురలెండు తెల్గు
జనులారా! సుప్రభాతంబిదే.” 4

## పాఠగత ప్రశ్నలు -1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. కవి సంబోధించినది ( )

అ) సాహిత్యమూర్తిని ఆ)పాఠకుడుని ఇ)రచయితను ఈ) తనను

2. రుధిరం అంటే ( )

అ) ఉదకం ఆ)నెత్తురు ఇ)సెలయేరు ఈ)మేఘం

3. ఉర్వర అనుపదానికి అర్థం ( )

అ)కొండ ఆ)ఇల్లు ఇ)భూమి ఈ)నది

4. నిద్రాణాంధ్రధరాస్థలిని మేలుకొల్పగల్గిన వారు ( )

అ)గురజాడ ఆ)ప్రకాశం పంతులు ఇ)వీరేశలింగం ఈ)పొట్టిశ్రీరాములు

5. యువతి పెదవులు ఎర్రనగుటకు కారణం ( )

అ) లిప్‌స్టిక్ పూయడం ఆ)దెబ్బతగలడం ఇ)తాంబూలం నమలడం ఈ)సహజంగానే ఉండటం

**సమాధానాలు:** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-ఇ.

## 8.06 మూలపాఠం-2

అని యా మానవు దెవ్వడో తెలుగు
పద్యాలందు ప్రాభాత నూ
తన గీతావళి పాడి మేల్కొలుప
నేత్రాల్ విచ్చి తొల్సారి వె
ల్గును దర్శించితి తెల్గుగా, భయద
రాత్రుల్ వోయి ఇన్నాళ్ళ కిం
టిని, ఇల్లాలిని, పిల్లజెల్లలను
గంటిన్ స్వర్గసౌఖ్యమ్ముగా. 5

తెలుగు నింగి దారులలో
వెలుగుపులుగు రెక్క లార్చి
చిమ్మెవైచె తరతరాల
చిక్కని చీకట్ల నెల్ల. 6

ఎన్నాళ్ళకు తెల్లవారె!
ఎన్నాళ్ళకు కన్నుదూరె
వెలుగు, వెలుగు, వెలుగు, వెలుగు!
తెలుగు, తెలుగు, తెలుగు, తెలుగు ! 7

ఏది కాకతి? ఎవరు రుద్రమ?
ఎవరు రాయలు? ఎవడు సింగన?
అన్ని నేనే, అంత నేనే,
వెలుగు నేనే, తెలుగు నేనే! 8

ప్రాభాతము = వేకువ

గీతావళి = పాటల సమూహం

తొల్సారి = మొదటిసారి

దర్శించుట = చూచుట

భయదరాత్రులు = భయంగొల్పిన రాత్రులు

నూతన = కొత్త

ఇల్లాలు = భార్య

పిల్లాజెల్లా = పిల్లలు

నింగి = ఆకాశం

పులుగు = పక్షి

నింగిదారులు = ఆకాశవీధులు

కన్నుదూరు = కన్నుమూయు

## పాఠగతప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ప్రాభాత నూతన గీతాళి పాడిన వారు ( )

అ) గాంధీజీ ఆ)కవి ఇ)శ్రీరాములు ఈ)రవీంద్రుడు

2. భయదరాత్రులు అంటే ( )

అ)భయంగొల్పే రాత్రులు ఆ)ఆహ్లాదంకల్గించే రాత్రులు ఇ)కాళరాత్రులు ఈ)వెన్నెలరాత్రులు

3. తెలుగునింగి దారులలో రెక్కలార్చినవి ( )

అ)తెలుగుపులుగులు ఆ)వెలుగుపులుగులు ఇ)చీకటిపులుగులు ఈ)పులుగులు

4. నింగి అనేపదానికి అర్థం ( )

అ) ఆకాశం ఆ)భూమి ఇ)వర్షం ఈ)నిప్పు

**సమాధానాలు :** 1-అ, 2-అ, 3-అ, 4-అ.

## 8.07 మూలపాఠం-3

శ్రమిక హృదయాంత ర్మహా బడ
బాగ్ని ఉరుకులుపెట్టు దారులు;
కృషిక సీర నిశాత ముఖమున
క్రుమ్మినట్టి పొలాల బారులు 9

తెలుగు ఊరులు
తెలుగు వారలు
ప్రతిఫలించే మహాకావ్యం
నాకు కావలె, నాకు కావలె 10

నాకు కావలె మహాంధ్రోర్వర;
రండి అన్నల్లార! తూరుపు
దారి కెదురుగ ద్వారబంధము;
మనిషి మనిషి మనస్సు దారుల
రాగబంధము, రాగబంధము. 11

*నిశాతముఖము = వాడియైనమొన*
*శ్రమికులు = శ్రమచేయువారు*
*మహాబడబాగ్ని = సముద్రంలోని గొప్పనిప్పు, దీనిని బడబాగ్ని అంటారు*

*కృషికసీరనిశాత ముఖము = కర్షకుల నాగలి వాడిమొన*
*కృషికులు = రైతులు*
*సీరము = నాగలి*

*ప్రతిఫలించుట = ప్రతిబింబించు*
*మహాకావ్యం = గొప్పకావ్యం*
*ఆంధ్రోర్వర = ఆంధ్రభూమి,తెలుగునేల*
*రాగబంధము = ప్రేమముడి*

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. సీరము అనగా ( )

అ)శీర్షము ఆ)సిరా ఇ)నాగలి ఈ)పొలము

2. బడబాగ్ని ఉరుకులు పెట్టిన హృదయాలు ( )

అ)శ్రమిక హృదయాలు ఆ)కవిహృదయాలు ఇ)పాఠకహృదయాలు

ఈ)మానవ హృదయాలు

3. తెలుగు ఊరులు, తెలుగువారలు ప్రతిఫలించాల్సిన కావ్యం. ( )

అ)పద్యకావ్యం ఆ)మహాకావ్యం ఇ)గద్యకావ్యం ఈ)ద్విపదకావ్యం

4. దాశరథి కావాలన్నది ( )

అ)తెలంగాణా ఆ)కోస్తారాయలసీమ ఇ)ఆంధ్రోర్వర ఈ)మహాంధ్రోర్వర

5. రాగబంధం అనే పదానికి అర్థం ( )

అ) ప్రేమముడి ఆ)అరుణబంధం ఇ)ఎర్రనిబంధం ఈ)హృదయబంధం

**సమాధానాలు :** 1-ఇ, 2-ఆ, 3-ఆ, 4-ఈ, 5-అ

## 8.08 మూలపాఠం -4

నేనురా తెలంగాణ నిగళాలు తెగగొట్టి
ఆకాశమంత యెత్తార్చినాను,
నేను రాక్షసి గుండె నీరుగా, పద్యాలు
పాడి మానవుని కాపాడినాను,
నేను వేస్తంభాల నీడలో నొక తెల్గు
తోట నాటి సుమాలు దూసినాను,
నేను పోతన కవీశాను గంటములోని
ఒడుపుల కొన్నింటి బడసినాను,
కోటి తమ్ములకడ రెండుకోట్ల తెల్గు
టన్నలను గూర్చి వృత్తాంత మందజేసి
మూడు కోటుల నొక్కటే ముడి బిగించి
పాడినాను మహాంధ్ర సౌభాగ్య గీతి. 12

నిగళాలు = సంకెళ్ళు
ఆర్చు = అరచు
వేస్తంభాలు = వేయిస్తంభాలు
సుమాలు = పూలు
కవీశుడు, కవీశ్వరుడు = గొప్పకవి
ఒడుపులు = చాతుర్యాలు, నేర్పులు
వృత్తాంతము = సమాచారం

నాలో ఆంధ్రసరస్వతీ పదసువర్ణస్వచ్ఛ మంజీర నా
దాలన్ నింపి కవిత్వ భూరుహ సుమాంతర్ బంభరీ గీతికా
జాలమ్మున్ బలికించి మించి తెలుగుం జండాలు దిగ్భిత్తికా
గ్రాలన్ గ్రాలగ ఇల్లు చేరినది ఆంధ్రశ్రీ మహాలక్ష్మియై. 13

సువర్ణ = బంగారు
మంజీరనాదాలు = కాలి అందెల సవ్వడులు
భూరుహం = చెట్టు
బంభరీగీతి = ఆడుతుమ్మెదపాట
దిగ్భిత్తిక = దిక్కుల గోడ

ఈనాడు మహాంధ్రోదయ
మైనది, కోట్లాది జనము
తెలుగు లక్ష్మి పాదాలకు
వెలుగుల పారాణి నిడిరి. 14

ఆంధ్రోదయము = ఆంధ్రదేశం ఏర్పడటం

## పొరగత ప్రశ్నలు -4

కి౦ది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. నిగళాలు అంటే ( )
అ)సంకెళ్లు ఆ)దళాలు ఇ)పర్వతాలు ఈ)ముచ్చట్లు
2. రాక్షసిగుండె నీరగుటకు దాశరథి పాడినవి ( )
అ)జోలపాటలు ఆ)పద్యాలు ఇ)పాటలు ఈ)కొలుపులు
3. మంజీర నాదాలంటే ( )
అ)తుమ్మెదపాటలు ఆ)మంజీరానది ఇ)కాలి అందెల చప్పుడు ఈ)గాలిచప్పుళ్ళు
4. దాశరథి కవి పట్టుకున్న గంటపు ఒడుపులు ( )
అ)పోతనవి ఆ)దాశరథివి ఇ)నన్నయవి ఈ)ఎర్రనవి
5. మహేంద్రసౌభాగ్య గీతి పాడినవారు ( )
అ)శ్రీశ్రీ ఆ)గురజాడ ఇ)దాశరథి ఈ)నన్నయ

**సమాధానాలు :** 1-అ, 2-ఆ, 4-ఇ, 4-అ, 5-ఇ.

## 8.౦౯ కీలకభావనలు 1 - తాత్పర్యాలు

1 కారుచీకట్లో తూర్పుదిక్కున ఒక దీపం వెలిగించి ఆకాశవీధిలోకి కాంతికత్తిని విసిరివేశావు. ఇంత మంచితనం మూర్తీభవించిన నీవెవరవయ్యా!

2 నేనెవరో నీకు తెలియదా. నేను పొట్టి శ్రీరాముల్ని. నిద్రపోతున్న తెలుగునేలను మేల్కొలుపుతాను.

3 చీకటి రాత్రుల్ని వెలుగుకత్తులు చీల్చాయి. నెత్తుటి వాగులు పారాయి. దిక్కులనే స్త్రీల ముఖాల్లో ఎర్రటి కాంతులు ప్రకాశించాయి. ఈ శుభసమయంలో అందరూ వెలికివచ్చి నిద్రిస్తున్నవారిని లేపండి.

4 తాంబూలం వేసుకోవడంవల్ల ఎర్రనైన యువతి పెదవివలె సూర్యబింబం కొండపై ప్రకాశించింది. అది భూమికి అందాన్ని తెచ్చింది. తెలుగు ప్రజలారా శుభోదయమైంది. మేల్కొనండి.

5 పద్యరూపంలో మేల్కొలుపులు పాడగా కళ్ళు తెరిచిన నాకు అంతా వెలుగే కనిపించింది. చాలా రోజుల తర్వాత ఇంటికిచేరి అందర్నీ కలసి ఆనందం పొందాను.

6 తెలుగు ఆకాశంలో కమ్మిన చీకట్లను ఎగిరిన వెలుగుపక్షి దూరంచేసింది.

7 ఎన్ని రోజులకు తెల్లారింది. ఎన్నాళ్ళకు చూడగల్గాను అంతటా వెలుగు. అంతటా వెలుగే.

8 రుద్రమ, రాయలు, సింగన మొదలగు మహనీయుల వారసుణ్ణి నేను. నేను వెలుగును. నేను తెలుగును.

9 శ్రమించే వారి గుండెల్లో బడబాగ్నులు ఉరుకులు పెట్టాయి. రైతులు తమ నాగళ్ళ కర్రులతో

పొలాలను దున్నారు.

10 తెలుగుగ్రామాలు, తెలుగువాళ్ళు ప్రతిబింబించే గొప్ప తెలుగు కావ్యం నాకు కావాలి.

11. నాకు విశాలాంధ్రకావాలి. మనుషుల మధ్య ప్రేమముడులు బిగించాలి. అందరం వెలుగును అనుభవించాలి.

12 నేను తెలంగాణా సంకెళ్ళను త్రెంచడానికి గొంతెత్తి అరిచాను. పద్యాలుపాడి నిజాం గుండె కరిగించాను. వేయిస్తంభాల గుడి ప్రేరణగా కావ్యరచన ప్రారంభించాను. పోతన కవితా మర్మాలను గ్రహించాను. తెలంగాణంలోని కోటిమంది, ఇతర ప్రాంతాల్లోని రెండుకోట్ల మంది ఏకంకావడానికి సౌభాగ్యగీతం పాడాను.

13 నా హృదయాన్ని తెలుగుభాషా సరస్వతి తన కాలి అందెల మోతతో నింపింది. కవితాపుష్పాల్లో తుమ్మెదలు ఝుంకారంచేశాయి. దిక్కుల చివర తెలుగు జెండాలు ఎగిరాయి. మహాలక్ష్మివలె ఆంధ్రమాత ఇల్లు చేరింది.

14 ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అవతరించింది. తెలుగుతల్లి పాదాలకు తెలుగు వారంతా భక్తితో పారాణి పెట్టారు.

## 8.10 కొన్ని పద్యాలకు ప్రతిపదార్థతాత్పర్యాలు:

మ॥ తరుణీసుందర దంత ఘట్టన లసత్ తాంబూల రాగప్రభా
స్ఫురణీయాధరబింబ మట్టులదిగో సూర్యుండు ప్రాచీధరా
ధరకూటమ్ముపయిన్ పదమ్ము లిడి సౌందర్యమ్ము చేకూర్చెను
ర్వరకున్; నిద్దుర లెండు తెల్గుజనులారా! సుప్రభాతబిదే!

తెల్గుజనులారా = తెలుగు ప్రజలారా
నిద్దురలెండు = నిద్రలేవండి
సుప్రభాతంబు ఇదే = ఇదే సుప్రభాతం. అంటే తెలవారింది. ప్రభాతమైంది
అదిగో = అదిగో అటు చూడండి
సూర్యుండు = సూర్యుడు
తరుణీ = యౌవనలైన స్త్రీల
సుందర = అందమైన
దంతఘట్టన = పండ్లతో నమలబడిన
లసత్ = ప్రకాశంబు
తాంబూల రాగప్రభా = తాంబూలం వల్ల ఎరుపైన కాంతులను
స్ఫురణీయ = తలపించే
అధరబింబము = పెదవులట్లు
ప్రాచీధరాధరకూటము = తూర్పున ఉన్న పర్వతాలు
పయన్ = పైన
పదమ్ములిడి = కాళ్ళు పెట్టి
ఉర్వరకున్ = భూమికి
సౌందర్యమ్ము = అందాన్ని
చేకూర్చెను = సమకూర్చాడు

చ॥ వెలుతురు బాకు తాకిడికి విచ్చిన చిక్కని కాళరాత్రి గుం
డెలు జిలుజిల్లనన్ రుధిర నిర్ఝరిపారె, దిగంగనా ముఖ
మ్ముల నవకుంకుమ ప్రభలు మొల్చెను తామర మొగ్గలట్లు, త
ల్పులు తెరువుండు, రండు, పిలువుండు శయించవారినెల్లరన్

వెలుతురు బాకు - వెలుతురునిచ్చే సూర్యకిరణం
తాకిడికి - తాకినంతనే, సోకినంతనే
చిక్కని కాళరాత్రి - చిమ్మ చీకటి - గాఢమైన రాత్రి
విచ్చిన - విచ్చిపోయిన
గుండెలు జిలు జిల్లనన్ - హృదయాలు జిల్లుజిల్లుమనగా, జలదరించగా
రుధిర నిర్ఝరి - రక్తపు ఏరు, రక్తము (ప్రవాహంగా)
పాఱె - పారింది
నవకుంకుమ ప్రభలు - కొత్తవైన కుంకుమకాంతులు (అరుణరాగాలు)
దిగంగనాముఖమ్ముల - దిక్కులనే స్త్రీల ముఖాలపై
తామరమొగ్గలట్లు - తామర మొగ్గలవలె
మొల్చెను - మొలకెత్తెను
తల్పులు తెరువుండు - తలుపులు తెరవండి
రండు - రండి
శయించిన వారిని + ఎల్లరన్ నిద్రించిన వారినందరినీ
పిలువుండు - పిలవండి

మ॥ అనియా మానవుడెవ్వడో తెలుగు పద్యాలంజ ప్రాభాత మా
తన గీలావళి పాడి మేల్కొలుప నేత్రాల్ విచ్చి తొల్సారి వె
ల్గును దర్శించితి తెల్గుగా, భయద రాత్రుల్‌పోయి ఇన్నాళ్ళ కిం
టిని ఇల్లాలిని, పిల్లజెల్లలను గంటిన్ స్వర్గసౌఖ్యంబుగా

ఇన్నాళ్ళకు - ఇన్ని రోజులకు
అనియా - అని ఆ
మానవుడు + ఎవ్వడో - ఎవరో మానవుడు
తెల్గుపద్యాలంజ - తెలుగు భాష పద్యాలలో
ప్రాభాత - ఉదయం వేళ
నూతన - కొత్త, కొంగ్రొత్త
గీత + అవళి - పాటల వరుసలను (పాటలను)
పాడి - ఆలపించి
మేలు + కొలుప - మేలుకొలుపగా
నేత్రాల్ విచ్చి - కండ్లు తెరచి
తొలి సారి - మొదటిసారి
వెల్గును - వెలుతురు
దర్శించితి - చూచితిని
తెల్గుగా - తెలుగు తనంతో
భయదరాత్రుల్ + పోయి - భయమైన రాత్రులు గడచి, పోయి

ఇంటిని - స్వంత ఇంటిని
ఇల్లాలిని - భార్యను
పిల్లజెల్లలను - పిల్లలందరినీ
కంటిన్ - చూచితిని

శా॥ నాలో ఆంధ్ర సరస్వతీ పద సువర్ణ స్వచ్ఛ మంజీర నా
దాలకనింపి కవిత్వ భూరహ సుమాంతర్‌బంభరీ గీతికా
జాలమ్మున్ బలికించి మించి తెలుగున్ జండాలు దిగ్భత్రికా
గ్రాలన్ గ్రాలగ ఇల్లు చేరినది ఆంధ్రశ్రీ మహాలక్ష్మియై

ఆంధ్రశ్రీ - ఆంధ్రమనెడు లక్ష్మి
మహాలక్ష్మియై -
తెలుగున్ జండాలు - తెలుగు భాషా పతాకాలు, తెలుగు జండాలు
దిగ్భత్రిక + అగ్రాలన్ - దిక్కులను తెరల కొనలను
క్రాలగ -
ఇల్లుచేరినది - ఇల్లు చేరింది
నాలో - నాలోపల
ఆంధ్రసరస్వతీ - తెలుగు సరస్వతి (చదువుల తల్లి)
సువర్ణపద - బంగారు పాదములకున్న
స్వచ్ఛ - మలినం లేని, శుభ్రమైన, ఇంపైన
మంజీరనాదాలను - కాలిఅందెల రవళులను
నింపి - నిందించి
కవిత్వ భూరుహ - కవిత్వమనే చెట్టు (తీగల)
సుమాంతర్ - పూలతో
బంభరీ గీతికా - తుమ్మెదల పాట (ఝుంకారాలతో)
జాలమ్మున్ - సమూహమును
మించి - అధికం చేసి
పలికించి - పలికించినది

## 8.11 పాఠగత వ్యాకరణాంశాలు

### అ) సంధులు

దివ్వెయొక్కటి - దివ్వె + ఒక్కటి -యడాగమసంధి
చిమ్మచీకటి - చీకటి + చీకటి - అమ్రేడితసంధి
మహాంధ్ర - మహా + ఆంధ్ర - సవర్ణదీర్ఘసంధి
ఆంధ్రోదయం - ఆంధ్ర + ఉదయం - గుణసంధి
నిద్రాణాంధ్ర - నిద్రాణ + ఆంధ్ర- సవర్ణదీర్ఘసంధి

కవీశానుడు - కవి + ఈశానుడు - సవర్ణదీర్ఘసంధి

తెల్లుటన్నలు - తెల్లు + అన్నలు - టుగాగమసంధి

**అ) సమాసాలు**

ఆంధ్రధరాస్థలి - ఆంధ్రమనుపేరుగల ధరాస్థలి - సంభావనా పూర్వపదకర్మధారయ సమాసం

వెలుతురుబాకు - వెలుతురు అనే బాకు - అవధారణాపూర్వపద కర్మధారయ సమాసం (రూపకసమాసం)

రుధిరనిర్ఝరి - రుధిరమనే నిర్ఝరి - రూపకసమాసం

నిశాతముఖము - నిశాతమైన ముఖము - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

కోటితమ్ములు - కోటి సంఖ్యగల తమ్ములు - ద్విగు సమాసం

దిగ్భిత్తికలు - దిక్కులనే భిత్తికలు - రూపకసమాసం

**ఇ) ప్రకృతులు - వికృతులు**

లాంగలము - నాగలి

కావ్యం - కబ్బం

స్తంభం - కంబం

కవిత్వం - కైత

పద్యము - పద్దెము

రాత్రి - రేయి

ఆకాశము -ఆకసము

రాక్షసి - రక్కసి

**ఈ) అలంకారాలు**

చిమ్మచీకటిలో తూర్పుసెమ్మెమీద - రూపకాలంకారం

తరుణీ సుందర దంతఘట్టన లసత్ తాంబూలరాగప్రభా - ఉపమాలంకారం

స్ఫురణీయాధరబింబము

తెలుగునింగి దారులలో... రూపకాలంకారం

కవిత్వ భూరుహసుమాంతర బంభరీ - రూపకాలంకారం

**ఉ) జాతీయాలు**

చిమ్మచీకటి - దట్టమైన చీకటి

మేలుకొల్పుట - నిద్రలేపుట

స్వర్గసౌఖ్యాలు - స్వర్గసుఖాలు

ఉరుకులుపెట్టుట - పరుగుట పెట్టుట

తెగగొట్టుట - తెంపుట

ముడి బిగించుట - గట్టిగా ముడివేయుట

## 8.12 సామాన్య వ్యాకరణాంశాలు

మనం మాట్లాడేటప్పుడు ఒక పదానికి మరో పదం కలిపి మాట్లాడతాం. ఇది అప్రయత్నంగా జరుగుతుంది. 'అయనెక్కడున్నారు?' అనే వాక్యంలో అయన ఎక్కడ ఉన్నారు అనే మూడు పదాలున్నాయని గుర్తించగలం. ఉచ్చారణలోని వేగం చేత అమూడు పదాలు కలిసిపోయి 'అయనెక్కడున్నారు' ఎక్కడున్నారు అని రెండేసి పదాలు కలిసి ఉన్నాయి పదాలు విడిగా ఉన్నప్పుడు కంటె కలిసి ఉన్నప్పుడు వర్ణాలలో మార్పు కనిపిస్తోంది. ఇలా రెండుపదాలు కలిసినచోట వర్ణాలలో మార్పుకనిపిస్తే దానిని సంధి అంటారు.

పై వాక్యాన్ని మనం ఎలా మాట్లాడతామో అలాగే రాశాం కదా. దీనినిబట్టి సంధి, ఉచ్చారణలో ఉన్నట్లుగానే రాతలో కూడా ఉంటుందని చెప్పగలం. రాసేటప్పుడు సరైన పద్ధతిలో రాయడానికి లేదా రాతరూపంలో ఉండే గ్రాంధిక భాషను అర్థం చేసుకోడానికి, రాసేభాష అధారంగా సంధిగురించి తెలుసుకుందాం.

వాక్యంలో సంధి తప్పకుండా జరుగుతుందని అనుకోనక్కరలేదు. సంధి జరగకుండా విడివిడి పదాలుగా కూడా వాక్యం ఉంటుంది. ఇది మాట్లాడే వ్యక్తి ఉద్దేశంపై అధారపడి ఉంటుంది. రాసే భాషలో భావంమీద, లేఖన అవసరాల మీద అధారపడి ఉంటుంది, గ్రాంథిక భాషరాత రూపంలోనే ఉంటుంది. దానికి నిర్దిష్టమైన సంధి నియమాలు ఉంటాయి. అవి పాటింపబడకుండా వాక్యాలు సాధారణంగా ఉండవు.

తెలుగులో ఎక్కువ పదాల చివర అచ్చు ఉంటుంది. చివర హల్లు ఉన్నపదాలు తక్కువ ఉంటాయి. అచ్చుతో అంతమైన పదంతో అచ్చుతో మొదలైన పదం కలిసే సంధులు తెలుగులో ఎక్కువగా జరుగుతాయి. ఇటువంటి సంధి జరిగిన సాధనంలో పూర్వపదం చివరి అచ్చులోపించి మిగిలిన హల్లు ఉత్తరపదం మొదటి అచ్చుతో కలుస్తుంది. ఇలా జరగడాన్ని తెలుగువ్యాకరణంలో సంధిఅని అంటారు. సంధి జరిగింది అంటే ఈ విధంగా జరిగిన మార్పుఅని వ్యాకరణంలో గుర్తు పెట్టుకోవాలి. గ్రాంధిక భాషలో పైవిధంగా సంధి జరగకుండా ఉత్తరపదం యకారంతో మొదలవడం, హల్లుతో మొదలైన పదాల్లోను సంధి స్థానంలో మార్పులు ఉండడం వంటివి కనిపిస్తాయి. ఇటువంటివాటిని అయా అంశాలవారిగా తెలుసుకుందాం. ఎక్కువ వివరాలు పై తరగతుల్లో తెలుస్తాయి.

సంధి జరిగిన పదాలలో మొదటిపదాన్ని పూర్వపదం అని, రెండోపదాన్ని ఉత్తరపరదం అని లేదా పరపదం అని వ్యవహరిస్తారు. ఒకటి అదనంగా చేరితే దానిని 'అదేశం' అని, రెండింటిని తొలగించి ఆరెండు స్థానాలకు కలిపి ఒకటి చేరితే దానిని ఏకాదేశం అని వ్యాకరణంలో వాడతారు.

ఇదంతా తెలుగు పదాలకు సంబంధించిన సంధి. సంస్కృతంలోనే సంధి జరిగిన రూపాలను తెలుగులో వాడతాం. అందుచేత సంస్కృ త సంధులను కూడా మనం తెలుసుకోవాలి. 'సంస్కృ త సంధులకు' 'తెలుగు సంధుల'కు ఏ విధమైన సంబంధము ఉండదని, పూర్తిగా వేరైనవి అని గుర్తు పెట్టుకోవాలి.

**తెలుగులో సంధి విధానం**

'దేశమును ప్రేమించు మన్నా
మంచి అన్నది పెంచుమన్నా .........'

అనే గురజాడవారి గేయంలో సంధి జరిగిన కొన్ని తావులను గమనిద్దాం.

ప్రేమించు మన్నా
పెంచు మన్నా
మనుషు లుంటే
దేశ మేగతి......... ఇలా చాలా కనిపిస్తాయి. వీటిని

ప్రేమించుము + అన్నా
పెంచుము + అన్నా
మనుషులు + ఉంటే
దేశము + ఏగతి

అనే విధంగా రెండేసి పదాలు కలిసినవిగా గుర్తుపట్టగలం. ఇక విడిగా ఉన్న పదాలు కలిసిన పద్ధతిని తెలుసుకుందాం.

**ఉదా:** దేశము + ఏగతి
దేశమ్ (ఉ) + ఏగతి
దేశమ్ + ఏగతి
దేశమేగతి

పదాలు విడిగా ఉన్నప్పుడు పూర్వపదం చివర 'ఉ' ఉంది. ఉత్తరపదం మొదట 'ఏ' ఉంది. ఆ రెండు పదాలు కలిసి ఉన్నప్పుడు 'ఉ' లోపించింది అని పైని చూపిన పద్ధతిని బట్టి తెలుసుకోగలం. ఇక్కడ పూర్వపదం చివరి 'ము' లోని ఉకారం పదం మొదట ఉన్న ఏకారంతో కూడుకొని 'మే' గా ఏర్పడింది, అన్ని తెలుగు సంధి స్థానాల్లోను సంధి విధానం ఇలాగే ఉంటుంది. ఇప్పుడు కొన్ని తెలుగుసంధులను తెలుసుకుందాం.

**ఉకారసంధి :** ఈ సంధి రూపాలను గమనించండి.

పెంచుమన్నా : పెంచుము + అన్నా
పెంచుమ్ (ఉ) + అన్నా
పెంచుమ్ + అన్నా
పెంచుమన్నా

మనుషులుంటే : మనుషులు + ఉంటే
మనుషుల్ (ఉ) + ఉంటే
మనుషుల్ + ఉంటే
మనుషులుంటే

పూలెత్తవలెనోయ్: పూలు + ఎత్తవలెనోయ్
పూల్ (ఉ) + ఎత్తవలెనోయ్
పూల్ + ఎత్తవలెనోయ్
పూలెత్తవలెనోయ్

పై ఉదాహరణల్లో పదాలు విడిగా ఉన్నప్పుడు పూర్వపదం చివర 'ఉ' ఉంది. ఉత్తరపదం మొదట ఏదో ఒక అచ్చు ఉంది (అ,ఉ,ఎ). పదాలు కలిసి ఉన్నప్పుడు పూర్వ పదం చివర ఉన్న 'ఉ' లోపించి మిగిలిన హల్లు ఉత్తరపదం మొదట ఉన్న అచ్చుతో కలిసింది. ఇదే అన్నిటిలోను కనిపించే సమానలక్షణం. అందువల్ల ఇక్కడి సంధి రూపాలను అన్నిటిని ఒక సముదాయంగా అని వ్యవహరిస్తారు. దీనిని ఒకసూత్రంగా ఇలా చెప్పుకోవచ్చు. పూర్వ పదం చివర హ్రస్వమైన ఉకారం ఉండి ఉత్తరపదం మొదట ఏ అచ్చు ఉన్నా ఆ ఉకారం లోపించి, మిగిలిన హల్లు తర్వాతి అచ్చుతో కలుస్తుంది. దీనిని ఉకారసంధి అంటారు.

మరొక రకమైన సంధి రూపాలను పరిశీలిద్దాం.

**అకారసంధి** : ఈ సంధి రూపాలను గమనించండి.

**ఉదా:** మొలకెత్తు
మొలక + ఎత్తు
మొలక్ (అ) + ఎత్తు
మొలక్ + ఎత్తు
మొలకెత్తు

**ఉదా:** తప్పకుండగ
తప్పక + ఉండగ
తప్పక్ (అ) + ఉండగ
తప్పక్ + ఉండగ
తప్పకుండగ

పైన ఉన్న సంధి రూపాలలో పదాలు విడిగా ఉన్నప్పుడు పూర్వపదం చివర 'అ' ఉంది. ఉత్తరపదం మొదట ఏదోఒక అచ్చు ఉంది (ఎ,ఉ). పదాలు కలిసి ఉన్నప్పుడు పూర్వ పదం చివర ఉన్న 'అ' లోపించి మిగిలిన హల్లు ఉత్తరపదం మొదట ఉన్న అచ్చుతో కలిసింది.

ఇలా పూర్వపదం చివర 'అ' ఉండి ఉత్తరపదం మొదట ఏదో ఒక అచ్చు ఉన్నప్పుడు సంధి జరగదగిన స్థానంలో మరి రెండు రకాల ప్రత్యేక రూపాలు కనబడతాయి,

**మొదటిది** : 'చూడ కుండెను' (చూడక ఉండెను) వంటి రూపంతో పాటు 'చూడకయుండెను' వంటి మరొకరూపంలో కూడా కొన్ని చోట్ల కనబడుతుంది. దీనిని ఇలా తెలుసుకోవచ్చు

**ఉదా:** చూడకయుండెను
చూడక + ఉండెను
చూడక + య్ + ఉండెను
చూడక + యుండెను - చూడకయుండెను

ఇక్కడ పూర్వపదం చివర 'అ'ఉండి ఉత్తరపదం మొదట అచ్చు ఉంటే, ఆ అకారం లోపించకుండా ఉండి, ఉత్తర పదాది అచ్చుకు ముందు యకారం ఆగమంగా (అదనంగా) కనబడుతోంది. ఇలా రెండు రకాల రూపాలు ఉంటాయి. సోమరితనం గూడులాంటిది

**ఉదా:**అమ్మయిచ్చెను
అమ్మ + ఇచ్చెను
అమ్మ + య్ + ఇచ్చెను

**ఉదా:** దూతయేగెను
దూత + ఏగెను
దూత + య్ + ఏగెను

అమ్మ + యిచ్చెను      దూత + యేగెను

ఇలా కొన్ని రకాలైన సంధి స్థానాల్లో యకారం అగమంగా కనిపించే రూపాలే ఉంటాయి. ఈ సందర్భంగా అమ్మిచ్చెను, దూతేగెను వంటి సంధి జరిగిన రూపాలు గ్రాంథిక భాషలో లేవని గుర్తుపెట్టుకోవాలి.

పై అంశాలను బట్టి పూర్వపదం చివర 'అ' ఉండి, ఉత్తరపదం మొదట ఏదో ఒక అచ్చు ఉన్నప్పుడు సంధి స్థానంలో కనిపించే రూపాలను గురించి ఇలా చెప్పచ్చు.

అ) సంధి జరిగిన రూపాలు : పూర్వ పదం చివరి 'అ' లోపించగా, మిగిలిన హల్లు ఉత్తరపదం మొదటి అచ్చుతో కలిసి సంధి జరుగుతుంది,

ఆ) సంధి జరిగినరూపాలు, యకారాగమరూపాలు : కొన్ని సంధి స్థానాలలో పూర్వాచ్చు లోపించగా ఏర్పడే సంధి జరిగిన రూపంతోపాటు, పూర్వాచ్చులోపించకుండా ఉత్తరపదాది అచ్చుకుముందు యకారం అగమనంగా చేరిన రూపం కూడా ఉంటుంది.

ఇ) యకారాగమ రూపాలు: కొన్ని సంధి స్థానాల్లో ఉత్తరపదాది అచ్చుకుముందు యకారం అగమంగా కనిపించే రూపం ఒక్కటే ఉంటుంది.

ఇక్కడ అన్ని చోట్ల పూర్వపదాంతంలో అకారం ఉన్నప్పుడే సంధి స్థానంలో మూడు రకాల మార్పులు కనిపిస్తున్నాయి. కాబట్టి ఈ మూడింటిని కలిపి అకారసంధికి లక్షణంగా చెప్పుకోవాలి. పూర్వపదాంతంలో అకారం ఉండి ఏర్పడే ఇతర రూపాలు ఇక్కడ యకారం అగమంగా చేరే మొదలైనవాటి పదాలు గురించి పై తరగతుల్లో తెలుస్తుంది.

**ఇకార సంధి** : ఈ కింది ఉదాహరణలను గమనించండి

| | | |
|---|---|---|
| ఏమిటిది | - | ఏమిటి + ఇది |
| దేని కది | - | దేనికి + అది |
| అదేమిటి | - | అది + ఏమిటి |
| ఏలితివప్పుడు | - | ఏలితివి + అప్పుడు |

పైని ఇచ్చిన సంధి రూపాలను బట్టి పూర్వపదం చివర 'ఇ' ఉండి ఉత్తర పదం మొదట ఏ అచ్చు ఉన్నా (ఇ అ ఏ), అ ఇకారం లోపించి సంధి జరుగుతుందని తెలుస్తోంది. ఇలా పూర్వపదం చివర 'ఇ' ఉండి ఉత్తరపదం మొదట ఏదో ఒక అచ్చు ఉన్నప్పుడు సంధి జరగదగిన స్థానంలో మరి రెండు రకాల ప్రత్యేక రూపాలు కనబడతాయి.

| | | |
|---|---|---|
| మొదటిది : | ఏమంటివి | ఏమి + అంటివి |
| | ఏమియంటివి | ఏమి + య్ + అంటివి |
| | వచ్చి రప్పుడు | వచ్చిరి + అప్పుడు |
| | వచ్చిరియప్పుడు | వచ్చిరి + య్ + అప్పుడు |
| రెండవది : | చేసియిచ్చెను | చేసి + య్ + ఇచ్చెను. |

పై ఉదాహరణలను బట్టి పూర్వపదం చివర 'ఇ' ఉండి, ఉత్తరపదం మొదట ఏదో అచ్చు ఉన్నప్పుడు సంధిస్థానంలో కనిపించే రూపాల గురించి ఇలా చెప్పచ్చు.

అ) సంధి జరిగిన రూపాలు : పూర్వపదం చివర 'ఇ' లోపించగా మిగిలిన హల్లు ఉత్తరపదం మొదటి అచ్చుతో కలిసి సంధి జరుగుతుంది.

ఆ) సంధి జరిగిన రూపాలు, యకారాగమరూపాలు: కొన్ని సంధి స్థానాలలో పూర్వాచ్చు లోపించగా సంధిజరిగిన రూపంతోపాటు, పూర్వాచ్చులోపించకుండా ఉత్తర పదాది అచ్చుకు ముందు యకారం అగమంగా చేరిన రూపం కూడా ఉంటుంది.

ఇ) యకారాగమరూపాలు : కొన్ని సంధి స్థానాల్లో ఉత్తర పదాది అచ్చుకు ముందు యకారం ఆగమంగా వచ్చే రూపాలే ఉంటాయి. పూర్వ పదాంతంలో ఇకారం ఉన్నప్పుడే పై విధంగా సంధి స్థానాల్లో మూడు రకాల రూపాలు కనిపిస్తున్నాయి. కాబట్టి ఈ మూడింటిని కలిపి ఇకారసంధికి లక్షణంగా చెప్పుకోవాలి. ఈ లక్షణాలు ఎటువంటి పదాలకు వర్తిస్తాయి మొదలైన విషయాలు పై తరగతుల్లో తెలుస్తాయి. మనకి అసాధ్యమైన దేదీ లేదు.

**ఆమ్రేడిత సంధి** : 'బాబూ బాబూ', 'రాను రాను' అంటూ మనం ఒకే మాటను వెంట వెంటనే రెండుసార్లు పలికితే రెండోసారి పలికినరూపాన్ని ఆమ్రేడితం అంటారు. ఈ కింది రూపాలను గమనించండి.

ఓహోహో ఓహో + ఓహో
ఏగియేగి ఏగి + ఏగి
అయ్యయ్యో అయ్యో + అయ్యో

ఈ పైవి ఆమ్రేడిత రూపాలు గలపదాలు వీటిలో జరిగిన సంధిని ఇలా చెప్పచ్చు. అచ్చుతో మొదలయ్యే పదం ఆమ్రేడితం అయితే పూర్వ పదం చివర ఏ అచ్చు ఉన్నా సాధారణంగా సంధి జరుగుతుంది. 'ఏగి' వంటి కొన్ని పదాలకు సంధి జరగకుండా యకారం ఆగమంగా వచ్చిన రూపాలు ఉన్నాయి.

**గసడదవాదేశసంధి** : గ్రాంథిక భాషలో ఉండే కింది రూపాలను గమనించండి.

వాడు కొట్టె → వాడుగొట్టె
అతడు చనియె → అతడు సనియె
వారు పోరు → వారువోరు

పై ఉదాహరణల్లో ఉత్తరపదాదిలో కకారంతో ఉన్నరూపం ఒక దానికి బదులుగా గకారంతో ఉన్న రూపం మరొకటి ఉన్నాయి. తర్వాత చకారానికి సకారంతోను, పకారానికి వకారంతోను ఉన్న పర్యాయ రూపాలు ఉన్నాయి. ఇలాగే టకారానికి డకారంతోను, పకారానికి వకారంతోను ఉన్న పర్యాయ రూపాలు కనిపిస్తాయి. విడి పదాలుగా ఉన్నప్పుడు కొట్టె, చనియె, పోరు వంటి కచటతపలతో మొదటయ్యే రూపాలే ఉంటాయి కాబట్టి కచటతపలతో ఉన్న రూపాయి మొదటివిగాను, గసడదవలతో ఉన్నరూపాలు సంధి స్థానంలో వచ్చినవిగాను గుర్తించవచ్చు. పై రూపాల ఆధారంగా ఉత్తరపదాదిన కచటతపలకు గసడదవలు ఆదేశంగా వచ్చాయని రచనల్లో రెండు రకాల రూపాలు ఉంటాయని తెలుస్తోంది. సంధి స్థానంలో పూర్వపదాలు ప్రథమ విభక్తిలో ఉన్న రూపాలు. (వీటిగురించి పై తరగతుల్లో తెలుస్తుంది)

పై ఉదాహరణల్లో పూర్వరూపాలు, ఆదేశంగా వచ్చిన రూపాలు రెండూ ఉండగా ఈ కింది

ఉదాహరణల్లో ఆదేశంగా వచ్చిన రూపాలు మాత్రమే ఉంటాయి. గమనించండి.

కూరగాయలు → కూర + కాయ
కాలుసేతులు → కాలు + చేయి
తల్లి దండ్రులు → తల్లి + తండ్రి
ఊరు వల్లెలు → ఊరు + పల్లె

వీటిని విడదీసి చూసినప్పుడు, ఇవి రెండింటి కూడిక అని తెలుసుకోగలం. అందు చేతనే సంధి జరిగిన రూపంలో బహువచనం చేరింది. ఇవి ద్వంద్వ సమాసాలు. (వీటి గురించి ఆశీర్విక కింద తెలుస్తుంది) వీటి సంధి స్థానంలో ఉత్తర పదాదిలో ఉన్న కచతపలకు గసదవలు ఆదేశంగా వచ్చిన రూపాలు కనిపిస్తున్నాయి. ఇలా కాకుండా 'కూర కాయలు' వంటి రూపాలు లేవు. ఇక్కడి సంధి లక్షణాన్ని ఇలా చెప్పుకోవాలి. రెండు పదాలు సంధిగా ఏర్పడినప్పుడు, పూర్వపదాలు ప్రథమావిభక్తి రూపాలయితే ఉత్తర పదాదిన కచటతపలు ఉన్న రూపాలు, వాటికి గసడదవలు ఆదేశంగా వచ్చిన రూపాలు రెండూ ఉంటాయి. రెండు పదాలు ద్వంద్వసమాసంగా ఏర్పడితే ఆదేశంగా వచ్చిన రూపం ఒక్కటే ఉంటుంది. ఇటు వంటి సంధి స్థానంలో కనిపించే ఇతర లక్షణాలగురించి పై తరగతుల్లో తెలుస్తుంది.

**సరళాదేశసంధి** : కింది రూపాలను గమనించండి.

**ఉదా:** పూచెను గలువలు - (పూచెను + కలువలు)
పూచెంగలువలు
పూచెఁగలువలు
పూచెన్గలు వలు (పూచెన్‌గలువలు)

**ఉదా:** తోచెనుజుక్కలు - (తోచెను + చుక్కలు)
తోచెంజుక్కలు
తోచెఁజుక్కలు
తోచెన్జుక్కలు (తోచెన్‌జుక్కలు)

మొదటి ఉదాహరణలోని సంధి స్థానంలో మార్పులు రావడానికి ముందు విడి పదాలుగా ఉన్నప్పుడు పూర్వపదం చివర 'ను' ఉంది, ఉత్తర పదాదిలో 'క' ఉంది. పదాలు కలిసినప్పుడు సంధి స్థానంలో నాలుగురకాల మార్పులు కనబడుతున్నాయి. ఇవి క్రమంగా 'ను' తర్వాత క కారస్థానంలో గకారాదేశంతో ఒకరూపం, 'గ'కారాదేశం తర్వాత 'ను'స్థానంలో నిండు సున్నాతోను అరసున్నతోను, లోని అచ్చులోపించి ఒక్కొక్క రూపం - ఇలా మొత్తం నాలుగు రూపాలు ఉన్నాయి. రెండో ఉదాహరణలో చకారానికి జకారాదేశంతో నాలుగు రూపాలు ఉన్నాయి. ఇలా మార్పుచెందడం పూర్వ పదాంతంలో 'ను' ఉండి ఉత్తర పదాదిలో 'టతప' లు ఉన్నప్పుడు కూడా ఉంది, వీటి స్థానంలో వరుసగా 'డదబ' లు ఆదేశంగా వస్తాయి. 'ను'స్థానంలో సున్నా, అరసున్నా, అచ్చులోపించడం, వంటివి వస్తున్నాయి కాబట్టి దీనికి ద్రుతం అని పేరు. ద్రుతం తర్వాత కచటతపలకు (పరుషాలు) గజడదబలు (సరళాలు) ఆదేశంగా వస్తాయని, అలా వచ్చిన సరళాలముందును, సున్నాగాను, అరసున్నాగాను, దాని అచ్చుకు లోపం జరిగినట్లుగాను మార్పులు పొంది, అటువంటి నాలుగు రూపాలు ఉంటాయని ఇక్కడి సంధికి లక్షణం చెప్పుకోవాలి.

**త్రికసంధి**

అచ్చోటు - అచోటు - (అ + చోటు)
ఇమ్ముని - ఈ ముని - (ఈ + ముని)
ఎక్కన్య - ఏ కన్య (ఏ + కన్య)

పై రూపాలు విడి పదాలుగా ఉన్నప్పుడు అ ఈ ఏ లు పూర్వ పదాలుగా ఉన్నాయని చెప్పగలం. ఈ మూడూ దీర్ఘాచ్చులు. ఈ మూడింటికి 'త్రికం' అని పేరు. పై రూపాలు అధారంగా త్రికంలోని ఏదో ఒకటి పూర్వపదంగా ఉండి ఉత్తర పదాదిలో సంయుక్తం కాని హల్లు ఉన్నట్లయితే సంధి స్థానంలో ఏ మార్పు జరగని రూపంతో పాటు, ఉత్తర పదాది హల్లుకు ద్విత్వము, పూర్వ దీర్ఘానికి హ్రస్వము వచ్చిన మరో రూపం కూడా ఉంటుందని ఇక్కడ లక్షణం చెప్పాలి. ఇక్కడ గమనించవలసింది - దీర్ఘాచ్చు తర్వాతి హల్లు అద్విరుక్తంగా (ద్విత్వంలేకుండా) ఉంటుంది. హల్లు ద్విరుక్తంగా (ద్విత్వంతో) ఉంటే దాని ముందు అచ్చు హ్రస్వంగానే ఉంటుంది, దీర్ఘంగా ఉండదు. ఇది ఇక్కడి నియమం.

**పై అంశాలు ఆధారంగా కింది పదాలను విడదీసి అవి ఏ సంధులో రాయండి**

దేవుళ్ళెందరు ..............................
ప్రేమించు మన్నా ..............................
ఎవ్వరేమనిన ..............................
సొకునందాక ..............................
అడునందాక ..............................
మగతనంబెగయ ..............................
కురిసిందంటే ..............................
రాశామనుకోండి ..............................
నేనట్లా ..............................
అన్నమడుగు ..............................
అవ్వారి ..............................
ఇచ్చోటు ..............................
ఎవ్వారు ..............................
కాలుసేతులు ..............................
ఏమంటివి ..............................

## 8.13 పాఠాంతప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. నిద్రిస్తున్న ధరాస్థలిని మేలుకొల్పిన విధమేది?
2. నిద్రలెమ్మని దాశరథి ఎవరికి చెప్తున్నారు?

3. ప్రభాతగీతాలు పాడగా కల్గిన ఫలితమేమిటి?

4. దాశరథి తనకు ఏం కావాలన్నాడు?

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. నిద్రిస్తున్న వారిని లేపడానికి దాశరథి చేసిన ప్రయత్నమేమిటి?

2. దాశరథి సూర్యోదయాన్ని వర్ణించిన విధానం రాయండి.

3. కింది పద్యభావాన్ని రాయండి.

'నాలో ఆంధ్రసరస్వతీ..... శ్రీమహాలక్ష్మియై'

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**ఇ.కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1. దాశరథి తన రచనలో కనబరచిన ఆంధ్రాభిమానాన్ని వివరించండి.

2. 'నేనురా తెలంగాణా నిగళాలు తెగగొట్టి' అనే పద్యంలో దాశరథి పాడిన మహాంధ్రసౌభాగ్యగీతి ఏమిటి?

**ఈ కింది వ్యాకరణాంశాలను వివరించండి. ఒక్కో ఉదాహరణలివ్వండి.**

1. క్త్వార్థం - ఉదా : ..............................................

2. విధ్యర్థక వాక్యం - ఉదా : ..............................................

3. ఆశ్చర్యార్థక వాక్యం - ఉదా : ..............................................

4. ఔపవిభక్తికాలు - ఉదా : ..............................................

5. పంచమీవిభక్తి ప్రత్యయం - ఉదా : ..............................................

6. అసమాపక క్రియ - ఉదా : ..............................................

7. మహతీవాచకం - ఉదా : ..............................................

8. పరోక్ష అనుకరణ వాక్యం - ఉదా : ..............................................

9. సామాన్య వాక్యం - ఉదా : ..............................................

10. క్రియలేని వాక్యం - ఉదా : ..............................................

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. వెలుతురుబాకు తాకిడికి విచ్చిన ...................... కాళరాత్రి.

2. రండు పిలువుండు ...................... వారి నెల్లరన్.

3. నిద్దురలెండు ...................... జనులారా సుప్రభాతంబిదే!

4. తెలుగునింగి దారులలో ...................... రెక్కలార్చి.

**ఊ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదాలతో పూరించండి.**

1. నాకుకావలె ...................... (నాకు కావలె / నాకు కలదని)

2. పాడినాను ...................... సౌభాగ్యగీతి (విశాలాంధ్ర / మహేంధ్ర)

3. నేనురా తెలగాణ ...................... తెగగొట్టి ఆకాశమంత యెత్తార్చినాను. (నిగళాలు / కంఠాలు)

4. మనిషి మనిషి మనస్సుదారుల ...................... రాగబంధము. (భావబంధము / రాగబంధము)

5. ప్రతిఫలించే ...................... నాకు కావలె, నాకు కావలె. (మహాకావ్యం / మహాత్ములు)

**ఋ) కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి అర్థాలు రాయండి.**

| పదం | నిఘంటు క్రమం | అర్థం |
|---|---|---|
| 1. తొల్సారి | ...................... | ...................... |
| 2. భయభ్రాంతులు | ...................... | ...................... |
| 3. అంధ్రోర్వర | ...................... | ...................... |
| 4. అంధ్రోద్యమం | ...................... | ...................... |
| 5. నింగి | ...................... | ...................... |
| 6. నిర్ఘరి | ...................... | ...................... |
| 7. దిగంగన | ...................... | ...................... |
| 8. ప్రాచి | ...................... | ...................... |
| 9. రువ్వు | ...................... | ...................... |
| 10. బాకు | ...................... | ...................... |

## 8.14 పాఠ్యేతర అంశాలు

**అ. కింది వచనం చదవండి.**

చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు 'గయోపాఖ్యా నము' అనే పౌరాణిక నాటకం రాశారు. అయన రాసిన ఒక పద్యంలో ఒకసారి సూర్యుడికి అర్ఘ్యాన్ని సమర్పించే సమయంలో

కృష్ణుడు పట్టిన దోసిట్లో, ఆకాశమార్గాన వెళ్తున్న గయుడు వేసిన ఉమ్మి (నిష్ఠీవనం) పడింది. దాన్ని నేరంగా భావించి, ఆ నేరం చేసిన గయుణ్ణి వధిస్తానని కృష్ణుడు ప్రతినచేస్తాడు. ఈ విషయం తెలిసి గయుడు అర్జునుణ్ణి శరణుకోరుతాడు. ఈ వృత్తాంతం ఏమీ తెలియని అర్జునుడు గయుడికి అభయాన్నిస్తాడు. దీనివలన కృష్ణార్జునులిద్దరికీ యుద్ధం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది.

ఆ సమయంలో కృష్ణుడు జరిగిన విషయం తెలిపి గయుని తనకు అప్పచెప్పమని అర్జునుడిని కోరతాడు. అర్జునుడు క్షత్రియధర్మమైన శరణాగత రక్షణను తప్పనని అంటాడు. దానికి కృష్ణుడు ధరామండలానికంతటికీ పట్టంకడ్తాననీ, ఇంకా అనేక శుభాలను కలుగజేస్తాననీ అర్జునుణ్ణి ప్రలోభపెడ్తాడు. కానీ అర్జునుడు తన మనస్సు ధర్మవ్యతిరేకంగా నడవడానికిష్టపడదంటూ చెప్పిన సమాధానమీ పద్యం.

మ॥ చనినారార్వురు చక్రవర్తులు మహీచక్రంబు పాలించిధ
ర్మనిరూఢిన్! చనినారు షోడశమహారాజుల్ మహేంద్రాదులై
చనుచో వారలు మూటగట్టుకొని ఐశ్వర్యంబు గొంపోయిరే?
యనఘా! రాజ్యములేల? వైభవములేలా? ధర్మముల్లేనిచోన్

**ఇక కింది ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. చిలకమర్తివారు రచించిన పౌరాణిక నాటకం పేరు రాయండి.

జ॥ ........................................................................................................

2. కృష్ణుడికి గయునితో వైరం కలగడానికి కారణమేమిటి?

జ॥ ........................................................................................................

3. క్షత్రియధర్మమేమిటని అర్జునుడు తెలిపాడు.

జ॥ ........................................................................................................

4. కృష్ణుడు అర్జునుడిని ఏమని ప్రలోభపెడ్తాడు?

జ॥ ........................................................................................................

5. అర్జునుడు కృష్ణునికి ధర్మముయొక్క గొప్పదనమెటువంటిదని తెలియపరిచాడు?

జ॥ ........................................................................................................

ఆ. కింది వచనం చదవండి.

## తొక్కితే బండ - మొక్కితే దేవుడు

ఒక శిల్పకారుడు కొండకున్న బండరాళ్లతో ఓ అందమైన దేవతా విగ్రహాన్ని చెక్కాలని సంకల్పించాడు. తలచిందే తడవుగా ఉలి తీసుకొని గ్రామ సమీపంలోని కొండదగ్గరకు వెళ్ళాడు. అహర్నిశలూ కష్టపడి ఆరునెలల్లో అందమైన దేవతామూర్తిని తయారుచేశాడు. ఆ గ్రామప్రజలు విగ్రహాన్ని చూసి చాలా సంతోషించారు. శిల్పి చాతుర్యాన్ని వేనోళ్ళ పొగిడారు. అంత చక్కటి విగ్రహం ఎండలో, వానలో పడి ఉండడం కన్నా దేవాలయంలో ప్రతిష్ఠించాలని నిర్ణయించారు. వెంటనే ఆ కార్యక్రమాన్ని అమలు పరిచారు. కొండకున్న మరికొన్నిరాళ్లను మెట్లుగా మలిచారు.

మెట్లుగా చెక్కబడిన బండలు ఓరోజు దేవతామూర్తి నిలా అడిగాయి. 'నీవు మేము ఒకే కొండలో చాన్నాళ్ళున్నాం కదా! ఒకే శిల్పిచే చెక్కబడ్డాం. ఒకే దేవాలయంలో ఉంటున్నాం. అయినా మమ్మల్ని తొక్కుతున్నారు. నీకు మొక్కుతున్నారు. ఎందుకీ వ్యత్యాసం?' అని ప్రశ్నించాయి.

అప్పు డా దేవతామూర్తి చిరునవ్వుతో 'ఓ తొక్కబడే బండల్లారా! శిల్పి మిమ్మల్ని కొద్దిపాటి ఉలిదెబ్బలతో ఒకటి, రెండు రోజుల్లో చెక్కాడు. నన్ను ఎన్నో దెబ్బలతో ఆర్నెల్లు చెక్కాడు. అదే తేడా!' అని సమాధానమిచ్చింది.

మనిషి గౌరవింపబడుతున్నాడన్నా, ఉన్నత పదవులు, చదువులు సాధించాడన్నా వాటి వెనుక ఎంతో కృషి, పట్టుదల ఉంటాయి. ఎన్నో ఏళ్ళు కష్టపడ్డేనే గౌరవాన్ని పొందగల్గుతాడు. అందుకే 'కష్టేఫలి' అన్నారు పెద్దలు.

**పైన యిచ్చిన అంశమాధారంగా కింది ప్రశ్నలకు జవాబు రాయండి.**

1. శిల్పకారుడు బండరాళ్ళతో ఏం చెక్కాలనుకున్నాడు?

జ:..........................................................................................

2. విగ్రహాన్ని గ్రామప్రజలేమి చేశారు?

జ:..........................................................................................

3. కొండకున్న మరికొన్ని రాళ్ళేమయ్యాయి.

జ:..........................................................................................

4. బండ రాళ్ళొకనాడు దేవతామూర్తిని ఏమడిగాయి?

జ:. ..........................................................................................

5. శిల్పి దేన్ని, ఎన్ని రోజులు చెక్కాడు?

జ:..........................................................................................

6. మనిషి గౌరవింపబడాలంటే ఏమి చేయాలి?

జ:..........................................................................................

**ఇ. కింది చిత్రాలను చూచి, వాళ్లను గురించి పదేసి వాక్యాలు సేకరించి రాయండి.**



**దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఓర్పులేని మనిషి నూనె లేని దీపం వంటివాడు

ఈ.



పొట్టి శ్రీరాములు

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

పాఠం -9

# 9.0 స్వభాష

*- పానుగంటి లక్ష్మీనరసింహారావు*

## 9.01 భూమిక

తెలుగు సాహిత్యంలో వచన రచనకు ఒక ప్రత్యేకత ఉంది. విలక్షణ శైలితో వచన సాహిత్యానికి ఈ ప్రత్యేకతను తెచ్చినవారు ఎందరో ఉన్నారు. వీరి రచనలన్నిటిలో వ్యాసాలు విశేష ఆదరణకు నోచుకొన్నాయి. సామాజిక, ధార్మిక, చారిత్రక, వర్ణనాత్మక వ్యాసాలు పాఠకులను రంజింపచేస్తాయి. రచనాశైలిసులభమూ, వ్యంగ్యమూ ఐతేమరీ చదివిస్తాయి. సులభమూ వ్యంగ్యమూ ఐన వ్యాసరచనలు చేసిన వారిలో పానుగంటి వారు ఒకరు. వీరి వ్యాసమే ప్రస్తుత పాఠ్యాంశం.

## 9.02 రచయిత పరిచయం

పానుగంటి లక్ష్మీనరసింహారావు కాలం 1865 - 1940. ఈ కాలంలో మన ఆంధ్రదేశంలో వివిధ సాంస్కృతిక, సామాజిక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. సంస్కృతి పునరుద్ధరణకు ఎందరో కృషి చేశారు. ఈ అంశాల ఆధారంగానే పానుగంటి లక్ష్మీనరసింహారావు సాక్షి వ్యాసాలు రాశారు. ఇవి ఆరు సంపుటాలుగా లభిస్తున్నాయి.

ఈయన ఇతర రచనలు రాధాకృష్ణ, కంఠాభరణము, విప్రనారాయణ మొదలగు నాటకాలు. 'అభినవ కాళిదాసు, ఆంధ్ర ఎడిసన్, ఆంధ్ర షేక్స్పియర్' అని వీరి బిరుదులు. పానుగంటి వారికి అశేషకీర్తిని తెచ్చిన రచనలు ఈ సాక్షి వ్యాసాలు.

## 9.03 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| ఎరుంగుట | అమూల్యం | ఉద్భవించు | పరిభాష |
| నిరాఘాటం | మందగించు | పాయుట | సహితం |
| నిరంకుశం | కడతేరు | ఉపజ్ఞ | అసాధ్యం |
| నిరుత్సాహం | అనవరతము | వ్యయప్రయాసలు | అనుక్రమం |
| ఉపసంహారం | అనిష్టత | విశేషజ్ఞులు | నిర్లక్ష్యం |
| ప్రత్యుత్తరం | వ్యసనము | స్తన్యం | కంఠోక్తి |
| తీరం | దాపురించు | అనర్ఘం | శూన్యం |
| నిర్వర్తించు | మన్నన | సౌష్ఠవం | అనర్థము |

## 9.04 అభ్యసన ఫలితాలు

ఈపాఠం చదవడం ద్వారా మీరు

- స్వభాష గొప్పదనాన్ని గ్రహిస్తారు.
- ఇతర భాషలకన్న మాతృభాషకు గలగొప్పదనాన్ని గుర్తిస్తారు.
- ప్రపంచంలోని భాషలన్నింటిలో తెలుగు తేటయైన భాషని తెలుసుకుంటారు.
- తెలుగు నేర్చుకొని తెలుగుభాషపై గౌరవం కల్గి ఉంటారు.

## 9.05 మూలపాఠం-1

నేను సభాభవనమున కేగుసరికి జంఘాలశాస్త్రి దేనిని గూర్చియోకాని ఉపన్యసించుచున్నాడు. అదివరకే మాటలు చెప్పి యుండెనో నే నెరుంగనుకాని, నేను సభాప్రవేశ మొనర్చిన పిమ్మట నిట్లు చెప్పెను.

'మీ కసత్యముగా దోపవచ్చును. నాయనలారా! అసత్యము కాదు. అయన ఆంధ్రుడు. కృష్ణాతీరమున పుట్టినవాడు. ఎం.ఎ., బి.యల్, పరీక్షలలో ఉత్తీర్ణుడైనాడు. న్యాయవాద వృత్తిని నిరాఘాటముగా, నిరంకుశముగా నిర్వర్తించువాడు. అట్టివాని వాహ్వానించి ఆదరించి ఆంధ్రబాలక సంబంధమగు నొక్క సభలో అధ్యక్షుడుగ నుండుడని పాఠశాలా బాలకులు ప్రార్థింపగా నుండెదనని ఒప్పుకొని తుదకు చేసినపని యిది! 'నా కాంధ్రభాష రాదు. నే నాంధ్రమున మాటలాడలేను. మీ యిష్టమగు నెడల నాంగ్లేయ భాషలో మాటలాడుదును' అని అర్థమిచ్చు మాటల నాత డాంగ్లేయ భాషలో పలికెను. ఆ బాలురు తెల్లబోయి కొంతసేపు మాటలాడలేక నిరుత్సాహులై దీర్ఘ నిశ్వాసము లిచ్చి 'మీ యిష్టమెటులో యటులే' యని యనిష్టతతో బలికిరి. అప్పు డా యధ్యక్షుడొక్క పావుగంట కాల మాంగ్లేయ భాషలో దేహ సాధన విషయమును గూర్చి యుపన్యసించి తన ఉపన్యాసమున కుపసంహారమును చెప్పి 'విల్ ఎని జెంటిల్మెన్ కం ఫార్వర్డ్ టు స్పీక్' అని సభవారిని ప్రశ్నించెను. బాలకులు భగ్నోత్సాహులై యుండుట వలన బ్రత్యుత్తర మీయక ఊరకుండిరి. అయ్యో నేను మాటలాడెద నని లేచితిని. 'మనము చూడనే లేదయ్యా! మన జంఘాల శాస్త్రియే' అని వారిలో వా రనుకొనిరి. నన్నుపన్యాస రంగము వద్దకు దీసికొని పోయిరి.

నేనిట్లుపన్యసించితిని.

సభాభవనము = సభజరిగే గృహము
ఏగుట = వెళ్ళుట
ఎరుంగుట = తెలుసుకొనుట
అసత్యము = అబద్ధము
నిరాఘాటంగా = ఆటంకం లేకుండా
నిరంకుశంగా = అదుపులేకుండా
తుదకు = చివరకు
నిరుత్సాహం = ఉత్సాహం లేకపోవుట
ఉపసంహారం = ముగింపు
భగ్నోత్సాహులు = ఉత్సాహం కోల్పోయినవారు
ప్రత్యుత్తరం = జవాబు
తీరము = ఒడ్డు
నిర్వర్తించు = చేయు, నిర్వహించు
ప్రార్థించు = వేడుకొను
అనిష్టత = ఇష్టములేకుండుట
అమూల్యము = వెలలేని
అర్థించు = సమర్థించు

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. జంఘాలశాస్త్రి సభాభవనమున చేస్తుండినది ( )

అ)ఉపన్యాసం చెప్పుట ఆ)ముచ్చట్లు చెప్పుట ఇ)పాటపాడుట ఈ)నృత్యం చేయుట

2. అధ్యక్షుడు మాట్లాడిన భాష ( )

అ)తెలుగుభాష ఆ)ఆంగ్లభాష ఇ)హిందీభాష ఈ)ఉర్దూభాష

3. తన కాంధ్రభాష రాదన్న వారు ( )

అ) జంఘాల శాస్త్రి ఆ)రచయిత ఇ)అధ్యక్షుడు ఈ)శ్రోత

4. ప్రత్యుత్తరం అనే పదానికి అర్థం ( )

అ) ఉపకారం చేయడం ఆ) ఉత్తరం రాయడం ఇ)పత్తి విత్తడం ఈ) సమాధానం చెప్పడం

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ.

## 9.06 మూలపాఠం-2

మాతాపితలు = తల్లిదండ్రులు
ఉద్భవించి = పుట్టి, జన్మించి
పాయు = కోల్పోవు, వేరగు

మందగించుట = వేగముతగ్గుట
చిమిడిపోవుట = చితికిపోవుట
దేహము = శరీరము
అనవరత శ్రవణము = ఎప్పుడూ వింటూ ఉండటం
[illegible] = చివరకంటా చేయు, [illegible]
[illegible] = నైపుణ్యం
అనవరతము = ఎల్లప్పుడు
[illegible] = ఇష్టం లేకపోవుట
అధమాధమము = తక్కువలో తక్కువ

హరహరా! ఎంతమాట వినబడెను. నాయనలారా! మీరు కూడా వింటిరికదా! నే నొక్కడనే వింటినా? అట్లే యగుచో నేదల నదృష్టవంతుడనుకదా! నే నొకడను మాత్రమే యదృష్టవంతుడనా? ఆంధ్రులందరదృష్టవంతులేకదా! ఆంధ్రదేశమున బుట్టి, ఆంధ్రమాతా పితల కుద్భవించి, యాంధ్ర సంప్రదాయములు అభ్యసించి, ఆంధ్రభాషలో పండితులై, యాంధ్రగ్రంథములు రచించి, ఆంధ్రభాషాదేవి కమూల్యాలంకారములుగా నర్పించి, ఆంధ్రదేశోసేవ నాచరించి తమ ఆత్మలు పవిత్రములుగ జేసికొని ప్రాణములను బాసిన ప్రాచీనాంధ్రు లందరు కూడ నదృష్టవంతులు కదా, అయ్యయ్యో! అంత అదృష్టము పట్టునా? పట్టదు. వింటిని. నిజముగా వింటిని. నాది భ్రమకాదు. మీరుకూడ నాతోపాటు వింటిరి. వినక యేమి చెవులు చిల్లులు పడినవా? మతి మందగించినదా! గుండెలు పగిలిపోవ వింటిమి. మనస్సు మండిపోవ వింటిమి. సిగ్గు చిమిడిపోవ వింటిమి. ప్రాణములు పై కెగిరిపోవ వింటిమి. 'నాయనలారా! బ్రతికియుండిన సుఖములు పడయవచ్చు'నని కవి చెప్పినాడే. ఇంకను జీవించి యున్నందుల కిదియా ఫలము? ఇది యా సుఖము? ఇది వరకే దేహములు చాలించుకొని పోయిన వా రదృష్టవంతులు. వా రిట్టి మాటలను వినియుండక పోవుట వలన వారిభాగ్య మింతంతని చెప్పనా? మన అధ్యక్షులవారు ఆంధ్రమున మాటాడనే లేరట. ఆంధ్రమున మాటలాడ లేకపోవుట యేమి? మూగవారు కారే! నంగినంగి మాటలవారుకారే! మెమ్మె పెప్పే యనువారు కారే! నాకు ఆంధ్రము రా దనుమాట ఆంధ్రుడు పలుకదగినది కాదే. బి.ఎల్. పరీక్షలో కడతేరి నల్లకోటు ధరించి, న్యాయమూర్తుల యెదుట కాకిని గ్రద్దను, గ్రద్దను కాకిని చేయజాలిన వాదపటిమ కల్గినవారు ఆంధ్రమున మాటలాడలేకపోవుట యేమి? మ్యావుమ్యావుమనలేని పిల్లి యెచ్చటనైన నుండునా! ఈతరాని కప్ప ఏదేశమునందైన నుండునా! ఆంధ్రదేశమున పుట్టిన పక్షులైన ననవరత శ్రవణమున ఆంధ్రమున మాటలాడుచుండగా, అయ్యయ్యో! మనుజుడే... ఆంధ్రదేశమున పుట్టి పెరిగిన వాడే ..... అధమాధమము మాఱు సంవత్సరముల యీడు వరకు ఆంధ్రమున మాటలాడినవాడే - అట్టి

వాడాంగ్లేయ భాష నభ్యసించిన మాత్రమున నిప్పు డాంధ్రమున మాటలాడ లేకుండునా! ఆశ్చర్యము - అవిశ్వసనీయము, అసత్యము, ఆంధ్రమున నాతనిని మాటలాడకుండజేసినది అశక్తి కాదు. అనిష్టత, అసహ్యత అది శిలాక్షరమైనమాట. వ్యసనము లన్నింటికంటె నాంధ్రమున మాటలాడుట సిగ్గు సిగ్గు - తప్పు - నీచత. అధమత - కులహీనత అను అభిప్రాయము మన అధ్యక్షుల వారికి మన దౌర్భాగ్యమున దాపురించినది. అయ్యయ్యో ఎంతటి దుస్థితి దాపురించినది మన భాషకు? తేనెలొలుకు తెలుగు భాష, దేశభాషలందు తెలుగు లెస్స అనిపించుకున్న భాష, పాశ్చాత్యులచే 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు' అని మన్నన లందిన భాష. జిగిబిగి కలిగి వ్యాసమునకు - ఉపన్యాసమునకు - కవిత్వమునకు, గానమునకు సంపూర్ణార్హత గల భాషయే!

శిలాక్షరమైనమాట = శా...
అవిశ్వసనీయము = నమ్మ...
వ్యసనము = దురలవాటు
నీచత = తక్కువస్థాయి
దౌర్భాగ్యం = దురవస్థ
దాపురించు = దగ్గరికివచ్చు
మన్నన = గౌరవము
సంపూర్ణార్హత = పూర్తిగా ...

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. పానుగంటి వారి దృష్టిలో అదృష్టవంతులు ( )

అ) ప్రాచీనాంధ్రులు ఆ)ఆధునికాంధ్రులు ఇ)శ్రోతలు ఈ) వక్తలు

2. 'బ్రతికి యుండిన సుఖములు బడయవచ్చు'నని చెప్పినది ( )

అ)వక్త, ఆ) కవి ఇ)శ్రోత ఈ)దైవము

3. పానుగంటివారి దృష్టిలో ఆంధ్రుడు పలుకదగని మాట ( )

అ) ఆంగ్లమురాదని ఆ)ఆంధ్రము వచ్చునని ఇ)ఆంధ్రమురాదని ఈ)హిందీ రాదని

4. మ్యావుమ్యావుమనలేనిది ( )

అ) కోతి ఆ)పులి ఇ)ఎలుక ఈ)పిల్లి

5. మనభాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని అన్నవారు ( )

అ) పాశ్చాత్యులు ఆ)ఆంధ్రులు ఇ)భారతీయులు ఈ)మహ్మదీయులు

**జవాబులు :** 1-అ, 2-అ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 9.07 మూలపాఠం-3

పైవారే ఈ భాషను పట్టుదలతో ప్రయత్నమున అభ్యసించుచుండగా మనవారే దానిని అధమాధమముగా చూచుట తగునా? సరే మీరిట్టి భాషను వదలి మిక్కిలి వ్యయప్రయాసల కోర్చి పైభాషను పఠించినారు. ఆంగ్లేయ గ్రంథము లెన్నియో వ్రాయుచున్నారు. ఆంగ్లేయోపన్యాసము లెన్నియో యిచ్చుచున్నారు. మీ కే మాత్ర మాంగ్లభాషా జ్ఞానము చేకూరినది? గ్రంథజ్ఞానశూన్యుడగు జన్మమాత్రాంగ్లేయ ...డి 'ఇంగ్లీషు మీడియం' లోనున్న

గ్రంథ జ్ఞానము - ...
తెలివితేటలు
...
వ్యయప్రయాస...
...

సౌలభ్యముతో సాబాలైన సంపూర్ణమైన భాషోచ్చారణ సౌష్ఠవమైన బట్టువడినదా? ఏల పట్టుబడును? పై భాష ఎన్నటికి పరభాషయే. మీ రేవో ఆంగ్లేయ గ్రంథములు వ్రాయుచున్నారని, ఉపన్యాసము లిచ్చుచున్నారని విశేషజ్ఞులమని యనుకొనుచున్నారు. మిల్టన్ వ్రాతలకంటే మీ వ్రాతలు ఘనములా? తల్లి స్తన్యముతో కూడ నే భాషను మనము త్రావుదుమో యా భాషలోనే మన మెన్నటికైన గరిన ప్రయత్నమొనర్చిన యెడల నుపజ్ఞా సహితమగు నుత్తమ గ్రంథము వ్రాయగలము. కాని పరభాషలో నెన్నడును వ్రాయలేము. వ్రాసినను తద్భాషావేత్తలు మెచ్చుకొనునట్లు మాటాడలేము. పరభాషా పదముల కర్థము తెలిసినంత మాత్రమున పరభాషాపాండిత్యము లభించినదని భ్రమపడకుడు. భాషలో కళను, ప్రాణమును, తత్త్వమును, ఆత్మను కనిపట్ట వలయును. అది మీ కసాధ్యము. స్వభాషను మీరు నేర్చుకొనుట కేమంత శ్రమయున్నది? అక్షరాభ్యాస దినమునుండియె మీరు స్వభాష నభ్యసించుచున్నారని యనుకొనవలదు. మీ తల్లి కడుపులో నున్నప్పుడే నేర్చుకొనుట మొదలు పెట్టినారు. తరతరముల నుండి వంశానుక్రమముగ మీ రక్తములో రక్తమై, మీ మాంసమున మాంసమై మీ తత్త్వములో నైక్యమొందిన ఆంధ్రభాషను, మీ రిప్పుడు క్రొత్తగ నేర్చుకొనుటయేమి? ఉపాధ్యాయులైన నక్కర లేకుండ గ్రంథము లూరక చదువు కొనుచుబోయినయెడల భాషాజ్ఞాన సంపాదన మీ కెంతసేపు? నా కాంధ్రభాష రాదని మనయధ్యక్షుడు కంఠోక్తిగా పలికినారు. మాభాష మాకు రాదను ననర్థవాక్య మాంధ్రుని నోట నుండి వెడలదగదు. ఏ జాతి వానినోటినుండియు నంతే. భాష మీకు రాదేల? అబ్బా! మీ రే ప్రయత్నము చేసినారని? భాష తనంతతాను మీకు వచ్చుననియే యనుకొనుచున్నారా? మీకు భాష రాకపోవుట భాషలోపమా? మీ లోపమా? భాషను కొంచెము దీక్షతో పఠించిన యెడల నది రానివా రుందురా? పఠింపకుండ భాష రావలయునన్న అది అంత పైపైన నున్నదా? భాషయందు మీకు నిర్లక్ష్యత యైనప్పుడు భాషకు మీ యం దభిమాన ముండునా? చదివినను భాషరా దనువా డుండునా? ఎవ్వడో వేలు మడచి యొక్కని పేరెత్తి చెప్పుడు. భాషలో పుట్టి భాష నేర్చుకొని భాష రాక భ్రష్టుడైన ప్రపంచాతీత పురుషుడెవ్వడో. చూతము? ఏ పాటి శ్రమపడకుండ భాషాజ్ఞాన మెట్లు అలవడును?కడుపు నిండుటకు నోటిలో పడిన దానిని నమలవలదా? మ్రింగనైన వలదా! ఆ మాత్రపు శ్రమనైన పడనక్కరలేదా? నీ వే పుస్తకమును చదువ నక్కరలేదు. దినమున కొక్కసారి పావుగంట తెరపి చేసుకొని దినపత్రికను చదువుము.

సౌలభ్యం = సులభం
సాబాలు = సగంభాగం
విశేషజ్ఞులు = అధికంగా తెలిసినవారు
స్తన్యము = చనుపాలు
అనర్థము = తగనిది
పట్టువడుట = అలవడుట
సౌష్ఠవము = పుష్టి
పరభాష = ఇతర భాష
గ్రంథజ్ఞానము = పుస్తకాల తెలివి
శూన్యం = ఏమీ లేకపోవుట
సౌలభ్యం = సులభం
సహితము = కూడినది
అసాధ్యము = చేయలేనిది, సాధించలేనిది
అనుక్రమము = పరంపర, వరుస
అక్కర = అవసరం
కంఠోక్తి = గొంతునిండైన మాట
నిర్లక్ష్యత = ఉదాసీనత
తెరపి = విశ్రాంతి
దీక్ష = ఏకాగ్రత
భ్రష్టుడు = దిగజారినవాడు

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. పైవారు మనభాషను అభ్యసిస్తుంటే మనం చేయకూడనిది? (   )

అ) మన భాషను అధమాధమంగా చూచుట ఆ) మన భాషను కుదించుట

ఇ) మన భాషను మాట్లాడుట ఈ)అధికము చేయుట

2. పై భాష ఎల్లకాలమూ ( )

అ) స్వభాషయే ఆ) పరభాషయే ఇ)మన భాషయే ఈ)మీభాషయే

3. పరభాషలో మనం చేయలేనిది ( )

అ) వినుట ఆ)చూచుట ఇ) రాయుట ఈ)మెచ్చుకొనుట

4. ఉపజ్ఞ అనుమాటకు అర్థం ( )

అ) ప్రతిభ ఆ)ఉపాధి ఇ) అప్పు ఈ)ఉగాది

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-అ.

## 9.08 కీలక భావనలు

- సభాభవనంలో జంఘాలశాస్త్రి ఉపన్యసించుచున్నాడు.
- ఒక న్యాయవాదిని తెలుగు విద్యార్థుల సంఘానికి అధ్యక్షులుగా నుండమన్నారు.
- ఆ న్యాయవాది తెలుగువాడైనను 'నాకు ఆంధ్రభాషరాదు. నేను తెలుగులో మాట్లాడలేనని అన్నాడు'.
- అధ్యక్షుడు ఆంగ్లభాషలో అరగంట మాట్లాడాడు.
- అయన ఉపన్యాసం విన్న విద్యార్థులు భగ్నోత్సాహులయ్యారు.
- ఆంధ్రమాతాపితలకు పుట్టిన వారికి తెలుగురాదనుట మంచిది కాదు.
- బ్రతికి యుండిన సుఖములు బడయవచ్చు.
- అధ్యక్షులుచెప్పిన తెలుగురాదను మాటలు మన ప్రాచీనులు వినలేదు. వారందరూ అదృష్టవంతులు.
- బాగా చదువుకున్నవారు, స్వతహాగా తెలుగువారు తెలుగుమాటలాడలేకపోవుట ఉండదు.
- ఈతరాని కప్పలు ఉండవు.
- పాశ్చాత్యులు తెలుగుభాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని మెచ్చుకున్నారు.
- వ్యాసానికి, ఉపన్యాసానికి, కవిత్వానికి, గానానికి సంపూర్ణార్హత గల్గినది మన తెలుగుభాష.
- ఆంగ్లము చదివినంత మాత్రాన ఆంగ్లభాషాజ్ఞానం అంతా అలవడదు.

- తల్లి చనుబాలతో ఏ భాషను నేరుస్తామో ఆ భాషలోనే ప్రయత్నం చేస్తే గ్రంథాలు రాయగలం.
- స్వభాష తరతరాలుగా రక్తంలో జీర్ణమైంది. మాంసంలో మాంసమైంది.
- భాషరాకపోవుట భాష లోపం కాదు. మన లోపం.
- దీక్షతో చదివితే భాష రానివారుండరు.
- దినపత్రికలు చదివినా భాష బాగావస్తుంది.

## 9.10 పాఠగత వ్యాకరణాంశాలు

**అ. సంధులు**

శిలాక్షరం - శిల + అక్షరం - సవర్ణదీర్ఘసంధి

అధ్యక్షుడు - అధి + అక్షుడు - యణాదేశసంధి

భగ్నోత్సాహులు - భగ్న + ఉత్సాహులు - గుణసంధి

మాటాడు - మాట + అడు - అత్వసంధి

సంపూర్ణార్హత - సంపూర్ణ + అర్హత - సవర్ణదీర్ఘసంధి

భాషోచ్చారణ- భాషా + ఉచ్చారణ - గుణసంధి

వంశానుక్రమం - వంశ + అనుక్రమం - సవర్ణదీర్ఘసంధి

**ఆ. సమాసాలు**

సభాప్రవేశము - సభయందు ప్రవేశము - సప్తమీ తత్పురుష సమాసం

ఆంగ్లభాష - ఆంగ్లమను పేరుగల భాష - సంభావనాపూర్వపదకర్మధారయ సమాసం

భగ్నోత్సాహులు - భగ్నమైన ఉత్సాహం కలవారు - బహువ్రీహి సమాసం

ఆంధ్రదేశం - ఆంధ్రమను పేరుగల దేశం- సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

నల్లకోటు - నల్లదైన కోటు - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

అనర్థవాక్యం - అనర్థమైన వాక్యం - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

అనర్థం : అర్థము కానిది : నఞ్తత్పురుష సమాసం

**ఇ. జాతీయాలు**

తుదకు చేసినపని - చివరగా చేసిన పని

తెల్లపోవుట - నివ్వెరపడుట

చెవులు చిల్లులుపడుట - పెద్ద శబ్దానికి చెవులు దద్దరిల్లుట

మతిమందగించుట - బుద్ధితగ్గుట

గుండెపగులుట - హృదయం ముక్కలగుట

మనసుమండిపోవుట - గుండెమండుట

దాపురించుట - దగ్గరగుట

మన్ననలందుట - గౌరవంపొందుట

**ఈ. ప్రకృతులు వికృతులు**

| | | |
|---|---|---|
| ఘంట | - | గంట |
| పక్షి | - | పక్కి |
| అశ్చర్యము | - | అబ్బురము |
| భాష | - | బాస |

## 9.11 అదనపు అంశాలు - లేఖ IV

ఇంతకు ముందు పాఠాల్లో ఒకవ్యక్తి లేదా ఒకసంస్థ మరొక వ్యక్తినిగాని, సంస్థనుగాని ఉద్దేశించి రాసినదే లేఖలని, లేఖలు - రాసే వారిని బట్టి - మూడు రకాలుగా ఉంటాయని వ్యక్తులు వ్యక్తులకు రాసేవి వ్యక్తిగత లేఖలని, వ్యక్తులు సంస్థలకు రాసేవి అర్జీలు, దరఖాస్తులు మొదలైనవని, సంస్థలు (వ్యక్తులకు గాని, ఇతర సంస్థలకూని ) రాసేవి వ్యాపారలేఖలు, వ్యవహార లేఖలు మొదలైనవి అని చదువుకున్నారు.

వ్యక్తులు ఇతర వ్యక్తులకు రాసే లేఖలు ( వ్యక్తిగత లేఖలు ), వ్యక్తులు సంస్థలకు రాసే లేఖలు (అర్జీలు, దరఖాస్తులు, ఫిర్యాదులు, సెలవు చీటీలు, పత్రికలకు రాసే లేఖలు) ఎట్లా రాయాలో ఈ పాఠంలో తెలుసుకుందాము.

**వ్యక్తిగత లేఖలు**

వ్యక్తులు ఇతర వ్యక్తులకు రాసే లేఖలను వ్యక్తిగత లేఖలు అంటారని తెలుసుకున్నారు. వ్యక్తిగత లేఖలలో సంబోధన ఎట్లా ఉంటుందో తెల్సుకుందాం.

మనం ఎవరికి ఉత్తరం రాస్తున్నామో వారిని ముందు సంబోధించాలి. ఈ సంబోధన వారి వట్ల మనకు గల అభిమానాన్ని, అనుబంధాన్ని, సంబంధాన్ని తెలియజేస్తుంది. ఈ

సంబోధనతోనే లేఖలోని 'విషయభాగం' మొదలౌతుంది.

తల్లిదండ్రులకు, బంధువులకు పెద్దలకు, పిన్నలకు రాసేటప్పుడు 'సంబోధన'లో నాన్నగారూ! మామయ్య గారూ! సుబ్బయ్యగారూ! తమ్ముడూ, రాజా! వంటి సంబోధన పదాలు కాక నాన్నగారికి, మామయ్యగారికి, సుబ్బయ్యగారికి, తమ్ముడికి, రాజుకు అనేపదాలు వాడటం పరిపాటి. ఆ వ్యక్తులతో మనకు గల సంబంధాన్ని బట్టి ఆయా విశేషణాలు వాడటం జరుగుతుంది. ఈ కింది విశేషణాలు చూడండి.

| **విశేషణం** | | **ఇది ఎవరికి వాడాలి? ఇది ఏం సూచిస్తుంది?** |
|---|---|---|
| పూజ్యులైన | : | ఇది పెద్దలకు వాడాలి. ఇది వారి పట్ల మనకు గల గౌరవాన్ని సూచిస్తుంగది. |
| ప్రియమైన | : | ఇది పెద్దలకు వాడవచ్చు. ఇది వారిపట్ల మనకు గల చనువునూ, అభిమానాన్నీ, ప్రేమనూ సూచిస్తుంది. |
| ప్రియమైన (మిత్రుడు) | : | వీటిని స్నేహితులకు వాడతారు. ఇది వారిపట్ల మనకు గల అభిమానాన్నీ, ప్రేమనూ సూచిస్తుంది, |
| చిరంజీవి | : | దీన్ని మనకంటె చాలా చిన్నవారైన మగపిల్లలకి వాడవచ్చు. ఇది వారి పట్ల మనకు గల ఆదరాన్నీ, ప్రేమనూ సూచిస్తుంది. |
| అలాగే... చిరంజీవిని | : | చిన్నవారైన ఆడపిల్లలకి వాడవచ్చు |

పైన చెప్పిన విశేషణాలు ఈ రోజులలో సాధారణంగా అందరూ వాడుతున్నవి. కింద చెప్పబోయేవి వెనకటి తరం సంప్రదాయాన్ని పాటించే వాళ్ళు ఎక్కువగా వాడతారు. సంప్రదాయాన్ని పాటించేవారు వాడే కింది విశేషణాలు కూడా తెలుసుకోవటం మంచిది.

**సంప్రదాయాన్ని పాటించేవారు వాడే విశేషణాలు**

| | | |
|---|---|---|
| బ్రహ్మశ్రీ వేదమూర్తులైన | : | దీన్ని వేదపండితులకు రాస్తున్నప్పుడు ఉపయోగించడం పరిపాటి. ఇది గౌరవాన్ని సూచిస్తుంది. |
| మహారాజశ్రీ | : | పెద్దవారికి వాడవచ్చు. ఇది గౌరవాన్ని సూచిస్తుంది. |
| మహాలక్ష్మీ సమానురాలైన | : | బంధువులలో ముత్తైదువలైన స్త్రీలకు వాడతారు. ఇది గౌరవాన్ని సూచిస్తుంది. |
| గంగాభాగీరథీ సమానురాలైన | : | దీన్ని బంధువులలో భర్త చనిపోయిన స్త్రీలకు వాడతారు. ఇది గౌరవాన్ని సూచిస్తుంది. |

చిరంజీవిని లక్ష్మీసౌభాగ్యవతి : బంధువులలో చిన్నవారైన వివాహిత స్త్రీలకు వాడుతారు. ఆదరాన్ని అభిమానాన్ని సూచిస్తుంది.

ఆయా విశేషణాలు ఎవరెవరికి వాడాలో, అవి ఏయే భావాలను సూచిస్తాయో తెలుసుకున్నారు కదా! ఇప్పుడు సంబోధనతో కూడిన ప్రారంభ వాక్యాలను చూద్దాం. ఈ ప్రారంభవాక్యాలలో పెద్దవారికి నమస్కారాలు, చిన్నవారికి ఆశీస్సులు, నమవయస్కులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలిపి క్షేమసమాచారాన్ని తెలియజేయటం జరుగుతుంది. కింది ఉదాహరణలను గమనించండి.

**తల్లిదండ్రులకు:**

పూజ్యులైన నాన్నగారికి మీ కుమారుడు రామారావు నమస్కరించి రాయునది. ఇక్కడ నేను క్షేమం. అక్కడ మీరందరూ క్షేమం అని భావిస్తున్నాను.

**ఇతర బంధువులకు:**

పూజ్యులైన తాతగారికి, మీ మనవడు గోపీ నమస్కరించి రాయునది. ఇక్కడ నేను క్షేమం అక్కడ మీరు క్షేమం అని భావిస్తాను.

**పరిచయస్థులైన ఇతర పెద్దలకు:**

పూజ్యులైన వావిలకొలను వెంకట సుబ్బయ్యగారికి చింతా నారాయణ నమస్కరించి రాయునది. ఇక్కడఅందరం క్షేమం. అక్కడ మీరందరూ క్షేమం అని భావిస్తున్నాను.

**చనువుగల పెద్దవారికి:**

ప్రియమైన బాబాయిగారికి మోహన్ నమస్కరించి రాయునది. నేనిక్కడ క్షేమం. మీరు కూడా క్షేమం. అని భావిస్తున్నాను.

**తనకన్నా వయస్సులో చిన్నవారికి:**

ప్రియమైన తమ్ముడు రవికి మీ అక్కయ్య పద్మ ఆశీర్వదించి రాయునది. ఇక్కడ మేం క్షేమం. అక్కడ నువ్వు క్షేమం అని భావిస్తున్నాను.

చిరంజీవి వేణుకు మీ బావ విశ్వనాథం ఆశీర్వదించి రాయునది. ఇక్కడ అందరం క్షేమం. అక్కడ నువ్వు క్షేమం అని భావిస్తున్నాను.

**స్నేహితులకు:**

ప్రియమైన స్నేహితురాలు గిరిజకు సుశీల శుభాకాంక్షలు తెలుపుతూ రాయునది. నేను బాగానే ఉన్నాను. నువ్వు ఎట్లా ఉన్నావు?

ప్రియమిత్రుడు వెంకటస్వామికి సుబ్బారావు శుభాకాంక్షలు తెలుపుతూ రాయునది. బాగున్నావా? నేను బాగానే ఉన్నాను.

**ఇంతవరకు వ్యక్తిగత లేఖలలో సంబోధన, ప్రారంభ వాక్యాలు ఎట్లా ఉండాలో తెలుసుకున్నాం. ఇప్పుడు 'సెలవు తీసుకోటం' 'సంతకం' అనేవి ఎట్లా ఉండాలో చూద్దాం.**

పెద్దవారికి రాసే లేఖలలో ప్రధాన విషయం పూర్తి అయిన తర్వాత చివరి పంక్తి కింద 'చిత్తగించవలెను' అని రాసి చుక్క పెట్టాలి. తర్వాతి పంక్తిలో కుడిపక్కన 'ఇట్లు' అని రాసి కామా పెట్టాలి. దానికింద తల్లిదండ్రులకు అయితే 'మీ కుమారుడు' అని, అన్నలకూ అక్కలకూ అయితే 'మీ తమ్ముడు' అని రాసి కామా పెట్టాలి. ఇదే విధంగా ఇతర బంధువులకు రాసేటప్పుడు తగినట్లుగా రాయాలి. బంధువులుకాని పెద్దలకు రాసేటప్పుడు 'ఇట్లు' అనే మాట కింద 'మీ విధేయుడు' అని కాని 'భవదీయుడు' అని కాని రాయవచ్చు. రాసేవారు స్త్రీలైతే 'మీ విధేయురాలు' అనే మాటలు వాడాలి. పైన చెప్పినట్లుగా రాసి తరువాత దానికింద సంతకం పెట్టాలి.

### వ్యక్తులు సంస్థలకు రాసే లేఖలు ఎట్లా రాయాలి?

**వీటిలో** అర్జీలు, దరఖాస్తులు, సెలవు చీటీలు, పత్రికలకు రాసే లేఖలు అనే భేదాలు ఉంటాయి అని 'లేఖ-1' పాఠంలో తెలుసుకున్నారు.

ఈ లేఖలలోని సంబోధనలో కాని, సెలవు తీసుకోవటంలో కాని వ్యక్తిగత లేఖలలో ఉన్నన్ని భేదాలు ఉండవు. వ్యక్తుల మధ్య సంబంధాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. కనుక వ్యక్తిగతలేఖలలో 'ప్రియమైన' 'పూజ్యులైన' 'చిరంజీవి' లేదా 'చిరంజీవిని' మొదలైన విధంగా విశేషణాలు వాడి సంబోధించటం జరుగుతుంది. వ్యక్తులకూ సంస్థలకూ మధ్య ఇన్ని రకాల సంబంధాలు ఉండవు. వ్యక్తిగత లేఖలో వాడే 'కి' అనే విభక్తి ప్రత్యయం కల పదాలు వాడనక్కరలేదు. సూటిగా సంబోధన పదాలు వాడితే చాలు.

సంస్థలకు రాసే లేఖలలో ఆ సంస్థలోని అధికారులను ఉద్దేశించి రాసేటప్పుడు 'అయ్యా!' అనే సంబోధన పదాన్ని వాడాలి. సంస్థనే ఉద్దేశించి రాసేటప్పుడు 'మహాశయులారా!' అనే సంబోధన పదాన్ని వాడాలి. ఈ లేఖలలో 'పూజ్యులైన', 'ప్రియమైన' వంటి విశేషణాలు వాడనక్కరలేదు.క్షేమసమాచారాలు తెలిపే అవసరం కూడా ఉండదు. 'సెలవు తీసుకోవటం' విషయంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు తమ పై అధికారులకు రాసే లేఖలలో 'ఇట్లు' అనే పదం కింద మీ విధేయుడు అని రాయాలి. లేఖ రాసేవారు స్త్రీలు అయితే ' మీ విధేయ' అని రాయాలి. ఇతర అధికారులకు రాసేలేఖలలో 'ఇట్లు' కింద భవదీయుడు అని కాని, రాసేవారు స్త్రీలు అయితే 'భవదీయ' అని రాయాలి.

**ఇప్పుడు లేఖలోని మూడో భాగాన్ని మళ్లీ చదవండి.**

ఆయా లేఖలలో రాసే చిరునామా ఎక్కడెక్కడ రాయాలి, అందుకునే వారి చిరునామా ఎక్కడిక్కడ రాయాలో చెప్పుకున్నాం. లేఖ స్వరూపం మొత్తాన్ని ఒకచోట చెప్పుకున్నాం. ఆ అంశాలను నమూనా లేఖలను సేకరించి పోల్చుకుంటూ చదవండి.

వ్యక్తిగత లేఖలలో రాసేవారి చిరునామా లేఖ పైభాగాన ఎడమ పక్కన రాయాలి. కుడివైపున తేదీ వెయ్యాలి.

బంగారు లక్ష్మణదాసు 11-11-1990
3-2-946, కళ్యాణం వీధి,
బాపట్ల-522 101. మీ స్నేహితురాలు,

పేరు మాత్రం ఎడమపక్క పైభాగాన రాసి, చిరునామా, తేదీ కుడివైపు కూడా రాయవచ్చు.

బంగారు లక్ష్మణదాసు
3-2-946, కళ్యాణంవారి వీధి,
బాపట్ల - 522 101
11-11-1994

పోస్టుకార్డుమీద, రాసినప్పుడు వెనుకపక్క ఎడమవైపున కూడా రాసేవారి చిరునామా రాయాలి.

ఇన్‌లాండ్ లెటరులో రాసినప్పుడు రాసేవారి చిరునామాకు కేటాయించిన చోట రాయాలి. కవరు మీద రాసినప్పుడు కవరుకు ఎడమ పక్క రాసేవారి చిరునామా రాయాలి. వ్యక్తిగత లేఖలలో అందుకునే చిరునామాను. పోస్టుకార్డు, ఇన్‌లాండ్ లెటరు, కవర్లలో అందుకు కేటాయించిన చోట రాస్తే చాలు. లేఖలో పైభాగాన రాయనక్కరలేదు.

వ్యక్తులు సంస్థలకు రాసేలేఖలలో మాత్రం లేఖలోనే ముఖ్యభాగానికి ముందు, అంటే రాసేవారి చిరునామా కింద అందుకునే వారి చిరునామా రాయాలి. తర్వాత కవరు మీద కూడా కుడిపక్కన రాయాలి.

## లేఖలలోని మూడు భాగాలు ఎక్కడెక్కడ రాయాలి?

లేఖలో మూడు భాగాలుంటాయని తెలుసుకున్నాం. అవిః

1. రాసేవారి చిరునామా, తేదీ
2. ముఖ్య విషయభాగం
3. అందుకునే వారి చిరునామా

ఇక వ్యక్తిగత లేఖలను సాధారణంగా పోస్టాఫీసులో దొరికే పోస్టుకార్డుల మీద గాని ఇన్ లాండ్ లెటర్ మీదగాని రాస్తారు. ఒక ఇన్‌లాండు లెటరు చాలకపోతే తెల్లకాగితం మీదరాసి పోస్టాఫీసులోనే దొరికే కవరులో పెట్టి పంపవచ్చు. వ్యక్తులు సంస్థలకు రాసే లేఖలను సాధారణంగా తెల్ల కాగితాల మీద రాసి కవర్లలో పెట్టి పంపుతారు.

రాసేవారి చిరునామా ఎక్కడ రాయాలో తెలుసుకుందాం.

లేఖను రాసే కాయితం లేదా కార్డు ఎడమపక్క రాసేవారి చిరునామా రాయాలి. కుడిపక్క పైభాగాన తేదీ వెయ్యాలి.

పై అంశాల ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ఇక కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. మీ బాబాయిగారికి మీ క్షేమ సమాచారం తెలుపుతూ ఒక లేఖ రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. మీ వీథిలో కొన్ని దీపాలు పెట్టించమని కోరుతూ తెలుపుతూ మీ ఊరు గ్రామం అయితే పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగారికి, పట్టణం అయితే మునిసిపల్ కమీసనర్ గారికి ఒక అర్జీ రాయండి.

..........................................................................................................

..........................................................................................................

3. రెండు రోజులు సెలవు కోరుతూ మీ ఉపాధ్యాయునికి సెలవు చీటీ రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 9.12 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) తెలుగు విద్యార్థుల సభకు అధ్యక్షులుగా ఎవరిని ఆహ్వానించారు?

2) ఆంధ్రులు పలుకదగనిదేది?

3) పరభాషా పాండిత్యం ఎలా అలవడుతుంది?

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) తెలుగు విద్యార్థుల సభలో అధ్యక్షుడు మాట్లాడినదేమిటి?

2) ప్రాచీనాంధ్రులు అదృష్టవంతులెట్లా అయ్యారు?

3) ఆంధ్రుల నోటి నుండి ఏ మాట వెలువడకూడదు?

**ఇ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1) జంఘాలశాస్త్రి సభాభవనములో ఏమి చెప్పాడు?

2) 'అన్నింటికీ సంపూర్ణతగల భాష తెలుగుభాష' - సమర్థిస్తూ రాయండి.

3) భాషాభిమానాన్ని ఎట్లు సంపాదించుకోవాలి?

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. ఆయన ఆంధ్రుడు ...................... బుట్టినవాడు
2. నన్నుపన్యాస ...................... వద్దకు దీసికొనిపోయింది.
3. బ్రతికియుండిన ...................... బడయవచ్చు.
4. మన అధ్యక్షులవారు ...................... మాటాడనేలేరట.

5. అయ్యయ్యో ఎంతటి ...................... దాపురించినది.

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. పాశ్చాత్యులచే ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ...................... లందినభాష. (మన్నన/పొగడ్త)

2. పై భాష ఎన్నటికీ ...................... భాషయే. (స్వ / పర)

3. స్వభాషను మీరు ...................... కేమంత శ్రమయున్నది (నేర్చుకొనుట / రాయుట)

4. నాకాంధ్రభాషరాదని మన అధ్యక్షుడు ...................... బలికినాడు. (ఘంటాపథంగా / కంఠోక్తిగా)

5. మీకు భాష రాకపోవుట భాష......................? (లోపమా/భాగ్యమా)

**ఊ. కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి రాయండి. వాటికి అర్థాలు కూడా రాయండి.**

| పాలు | నిఘంటు క్రమం | అర్థం |
|---|---|---|
| 1. ఎలుంగుట | ...................... | ...................... |
| 2. తీరం | ...................... | ...................... |
| 3. మందగించు | ...................... | ...................... |
| 4. అక్కర | ...................... | ...................... |
| 5. కంఠోక్తి | ...................... | ...................... |
| 6. నిర్వర్తించు | ...................... | ...................... |
| 7. సౌష్ఠవం | ...................... | ...................... |
| 8. ఉపజ్ఞ | ...................... | ...................... |
| 9. స్తన్యం | ...................... | ...................... |
| 10. సహితం | ...................... | ...................... |

**ఋ. కింది పదాల్లోని సంధులను విడదీయండి.**

మీకసత్యము -

ఉండేదని -

మాటలాడు -

ఊరకుండుట -

తెల్లబోయి -

**ఊ. కింది పదాలను కలిపి రాయండి**

ఏను + ఎరుంగను -

వారు + ఇట్టి -

తేనెలు + ఒలుకు -

పట్టు + పడు -

మనము + ఎన్నడు -

**ఎ. కింది పదాలలోని సంధిపేరు తెల్పండి**

రాదనుట -

మీరే -

పేరెత్తుట -

ఉత్తరమీయిక -

కష్టమెట్లు -

**ఏ. కింది వాక్యవిశేషాలకు ఈ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ రాయండి.**

ప్రత్యక్ష అనుకరణ వాక్యం

ఉదా :..........................................................................................................

పరోక్ష అనుకరణ వాక్యం

ఉదా :..........................................................................................................

సామాన్య వాక్యం

ఉదా :..........................................................................................................

సంయుక్త వాక్యం

ఉదా :..........................................................................................................

**ఐ. కింది వ్యాకరణ పారిభాషిక పదాలకు మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.**

క్త్వార్థం - ..........................................................................................

శత్రర్థకం - ..........................................................................................

చేదర్థం - ..........................................................................................

ఆశ్చర్యార్థకం - ..........................................................................................

## 9.13 పాఠ్యేతర అంశాలు

### అ. కింది విషయాన్ని క్లుప్తీకరించండి.

తెలుగు మాటలాడినవాడు విధం చెడినవాడు. తెలివిమాలినవాడు. దిక్కుమాలినవాడు. ఆఁ! ఆఁ! ఆయనకట్టి అభిప్రాయ మున్నది. అట్లే కాకున్న యెడల మాటలాడకపోవుట యేమి? అయ్యయ్యో! తెలుగులో మాట్లాడుట సిగ్గుసిగ్గు! అంత సిగ్గున కిది యేమంత అకార్య కరణము. సభలో తూలి పడిపోవుటయా? అయ్యయ్యో! ఇవ్వు డివి యకార్యములే కావు. ఇవియే ఇప్పుడు తరచుగా నిత్యవిధు లగుచున్నవి. పట్టణములలో నేమి, పల్లెటూళ్ళలో నేమి? వాని వైభవమును తరచుగా వీక్షించుచున్నాము. వీని యన్నింటికంటె తెలుగు మాట్లాడుట ... నీచత. ఆంధ్రమున మాటలాడిన మైలపడిపోదుమేమో! సచేల స్నాన మాచరింపవలయునేమో! అని ఆయనకు భయము కాబోలు. వా వెఱ్ఱియే కాని, భాష పరమ సత్యమైన వానికి ప్రాయశ్చిత్త కాండయందు భక్తియుండునా! అదియు లేదు. ఇదియు లేదు. పుట్టుక నొసగిన మాతృ దేవతను పూజింపనివాని కగ్రజునాజ్ఞయందాదరమా? తండ్రిని తన్నిన తనయుడు మామ గారి మొగమునకు మంగళపు హారతి యిచ్చునా?

విధం = రీతి
అభిప్రాయం = భావన
అకార్యము = చేయకూడనిపని
నిత్యవిధి = రోజూచేసేపని
వైభవము = గొప్పతనం
వీక్షించుట = చూచుట
వెఱ్ఱి = పిచ్చి
సచేలము = కట్టు గుడ్డలతో
పుట్టుక= జన్మమొసగుట, ఇచ్చుట
అగ్రజుడు = అన్న
ఆదరము = గౌరవము
తనయుడు = కొడుకు

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

తెలుగు భాషగొప్పదనాన్ని గూర్చి, ఆ భాషను అభివృద్ధి పరచుకోవడానికి చేయవలసిన పనులను గురించి ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన సంభాషణను ఊహించి రాయండి.

రవి : ........................................................................................................

గోపి : ........................................................................................................

రవి : ........................................................................................................

గోపి : ........................................................................................................

పాఠం -10

# 10. లలితకళలు

*- గొడవర్తి సూర్యనారాయణ*

## 10.1 భూమిక

తెలుగు సంస్కృతిలో కళలకు ప్రత్యేక స్థానం ఉన్నది. మన జీవితంపై కళల ప్రభావం ఎంతైనా ఉంది. మన కళలను గురించి తెలుసుకోవలసిన అవసరం గుర్తించి, లలితకళలు అనే ఈ పాఠం మీకు పరిచయం చేయటం జరుగుతున్నది.

మన సాహిత్యంలో వ్యాస రచన ఒక ప్రక్రియ. సాహిత్యం, కళలు, శాస్త్ర, సామాజిక, చారిత్రక, ఆర్థికాంశాలను వ్యాసాల రూపంలో ప్రదర్శిస్తారు. ఇప్పటి పత్రికలు పలువిధాలైన వ్యాసాలను రోజూ ప్రచురిస్తున్నాయి. వాటిని చదివిన వాళ్ళు అనేక విషయాలు తెలుసుకుంటున్నారు.

ఈ లలితకళలనే వ్యాసం ద్వారా కళలకు సంబంధించిన ఎన్నో సంగతులు సంగతులు మనం తెలుసుకోవచ్చు.

## 10.02 రచయిత పరిచయం

ఈ పాఠం రచయిత గొడవర్తి సూర్యనారాయణ. ఈయన 20వ శతాబ్దం వారు. ఈయన రాజమండ్రి ప్రభుత్వ విద్యాకళాశాలలో చాలా కాలం ఉపన్యాసకులుగా పనిచేసి, ఎందరో ఉపాధ్యాయుల్ని తయారుచేశారు. బోధన, రచన ఈయన అభిమాన విషయాలు. 'అభినవాచార్యకము' అనే వీరి గ్రంథం ఉపాధ్యాయుల ప్రశంసలందుకొన్నది. తెలుగు భాషా బోధన - అభ్యసనం గురించి వీరు ఎంతో కృషి చేశారు. ఈ వ్యాస పాఠం విద్యార్థులకు అందుబాటులో ఉండే తేలికైన శైలిలో ఉంది. విషయాలను పూసగుచ్చినట్లు, ఆకర్షణీయంగా వ్యాసరూపంలో ప్రదర్శించడం ఈ రచయిత ప్రత్యేకత.

లలితకళలు, వాటి ప్రశస్తిని గూర్చి ఈ పాఠంలో వివరించటం జరిగింది.

## 10.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు

- చతుష్షష్టికళలలో లలితకళలు ప్రధానమైనవని. తెలుసుకొంటారు.
- లలితకళలు - వానిలోని రకాలు భేదాలు తెలుసుకుంటారు.
- మన దేవాలయాలలో గల శిల్పకళను, చిత్రకళను అభినందిస్తారు.
- లలితకళాకారులపట్ల అభిమానం, గౌరవం కలిగి ఉంటారు.
- లలితకళల ప్రయోజనాలు గుర్తించి, వాటిపట్ల ఆదరం చూపుతారు.

## 10.04 కొత్త పదాలు

| | | |
|---|---|---|
| ఆచంద్రార్కము | దర్పణము | మృత్తిక |
| కుడ్యము | దారువు | మేళవించు |
| కృతి | నిదర్శనము | రాజప్రాసాదము |
| కేలు | నైపుణ్యము | శ్రోత్రము |
| కొనియాడు | ఫణి | సజీవము |
| కోటిగుణములు | ప్రశస్తము | సేద |
| చతుష్షష్టి | భక్తశిఖామణి | సౌశీల్యము |
| తన్మయత్వము | మాలాకరణము | వృషభము |
| తార్కాణము | మూర్తి | వర్ణము |

## 10.05 మూలపాఠం-1

కళ యనఁగా సౌందర్యము. మనస్సునకు ఆనందమును కలిగించు ధర్మమే సౌందర్యము. సౌందర్యముగల వస్తువుగూడ కళయనఁబడును. భారతీయులు అఱువది నాలుగు కళలను పరిగణించి యున్నారు. వానికి చతుష్షష్టి కళలు అని పేరు. వానిలో వంట, వడ్రంగము, మాలాకరణము, చదరంగము, రంగవల్లులు తీర్చుట మున్నగునవి ఎన్నియో కలవు. ఇవియన్నియు మనస్సునకు అంతో యింతో ఆనందము కలిగించునవియే.

సృష్టిలో నున్న సుందర వస్తువులతో తృప్తిపడక మానవుఁడు తాను నిర్మించుకొను వస్తువులందుఁగూడ సౌందర్యమును ప్రకాశింపఁజేయ యత్నించును. అట్టి వస్తువులు నిత్యకృత్యములకు ఉపయోగపడుటయే కాక ఆనందమును గూడ కలిగించును. వీనిలో నేత, అద్దకము, కమ్మరము, కుమ్మరము, వడ్రంగము మున్నగునవి చేరును. వీనికే చేతిపనులనియుఁ బేరు.

కొన్ని కళలు ప్రత్యేకముగా లలితకళలు అని వ్యవహరింపఁబడుచున్నవి. వీనికి ఉపయోగములు అను ప్రయోజనము ఇంచుమించుగా లేదని చెప్పవచ్చును. మహత్తరమైన ఆనందమును గలిగించుటయే వీని ఏకైక ప్రయోజనము. శిల్పము, చిత్రలేఖనము, నాట్యము, గానము, కవిత్వము-ఈ యైదును లలితకళలు. ఇతర కళలవలనఁ గలుగు ఆనందముకంటె వీనివలనఁ గలుగు ఆనందము కోటిగుణములు గొప్పది. మానవుఁడు సర్వమును మఱచి తన్మయత్వమును పొందునట్లు చేయుశక్తి యీ లలితకళలకుఁ గలదు.

కన్ను, చెవి, నాలుక, ముక్కు, చర్మము అని మానవునకు ఐదు జ్ఞానేంద్రియములు కలవు గదా. వీనిలో నేత్రము, శ్రోత్రము ప్రశస్తములయిన ఇంద్రియములు. నేత్రశ్రోత్రములు లేని మానవునకు ఇతరేంద్రియములు ఉన్నను లేనట్లే. లలితకళలుగా పైన పేర్కొనబడిన శిల్పగానాదులను గ్రహించు ఇంద్రియము లీ రెండే. నేత్రములతో రూపమును జూతుము. శ్రోత్రములతో శబ్దమును విందుము. సుందరమైన రూపము, సుందరమైన శబ్దము చిత్తమునకు ఆనందము గలిగించును.

సౌందర్యము = సుందరము, అందము
చతుష్షష్టి = 64, అరువది నాలుగు

మాలాకరణము = పూలదండలు అల్లుట
రంగవల్లులు = ముగ్గులు
నిత్యకృత్యము = రోజువారీ పని
మహత్తరము = గొప్పనైన

ఏకైక = ఒకే ఒక
కోటి గుణములు = ఎన్నోరెట్లు

తన్మయము = తనను తాను మరచి పరవశమగుట
నేత్రము = కన్ను
శ్రోత్రము = చెవి
ప్రశస్తము = పేరుగలది, ప్రసిద్ధిగలది
గానము = పాట
చిత్తము = మనస్సు

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. కళ అంటే ఏమిటి? ( )

అ) ఆనందం ఆ) అందం ఇ) కల ఈ) ప్రకృతి

2. చదరంగం అనేది ఒక ( )

అ) ఆట ఆ) పాట ఇ) పని ఈ) ముగ్గు

3. లలిత కళలు ( )

అ)2 ఆ) 3 ఇ) 4 ఈ) 5

4. శ్రోత్రము యొక్క ప్రయోజనం ( )

అ) వినడం ఆ) తినడం ఇ) చూడడం ఈ) తాకడం

**జవాబులు : 1-ఆ, 2-అ, 3-ఈ, 4-అ.**

## 10.06 మూలపాఠం -2

శిల, లోహము, దారువు, మృత్తిక మున్నగు పదార్థములతో మూర్తులను, మందిరములను నిర్మించువిద్య శిల్పకళ యనఁబడును. దేవాలయములను, విగ్రహములను, రథములను, రాజప్రాసాదములను నిర్మించుట భారతదేశమునం దతిప్రాచీన కాలమునందే యారంభమయ్యెను.

ప్రాచీనము = పురాతనము
ఆరంభము = మొదలు
శిల = రాయి
దారువు = కొయ్య
మృత్తిక = మట్టి
మూర్తి = ఆకారము, విగ్రహము
మందిరము = ఆలయము

కృష్ణాతీరమందలి అమరావతిలో పెక్కునుందర శిల్పములు లభించినవి. ఇవి శాతవాహనాంధ్రరాజుల నాఁటివి. శిల్పులచేతులలో రాతిబండలు వెన్నముద్దలవలె కరగి కోరినరూపములు ధరించును. అమరావతిలో, హంపిలో, అజంతాగుహలలో ఆంధ్రశిల్పుల ఉలితాకులచే బండరాళ్ళు పూర్ణకుంభములుగా, పద్మశాలలుగా, ధర్మచక్రములుగా రూపుదాల్చినవి. ఎల్లోరా యందలి కైలాస దేవాలయము శిల్పుల ప్రతిభకు గొప్ప నిదర్శనము. ఇందలి విగ్రహములు దేవాలయములు, ప్రాకారములు, ధ్వజస్తంభములు - అన్నియు ఒక్క శిలయందే తొలువఁబడియున్నవి. ఇది యెంత యద్భుత విషయము!

నిదర్శనము = సాక్ష్యము
ప్రాకారము = చుట్టుగోడ
కొనియాడు = మెచ్చుకొను
మహిమ = గొప్పతనం
తార్కాణము = నిదర్శనము

భారతీయ శిల్ప విద్యలో స్తంభనిర్మాణము ప్రత్యేకము కొనియాడఁదగినది. ఒక పెద్ద స్తంభములోఁ గొన్ని చిన్న స్తంభములను జెక్కి వానిచేత సంగీతము పాడించిన శిల్పి మహిమ నేమని వర్ణింపఁగలము? హంపి యందలి విఠలాలయముననను, మధురయందలి మీనాక్షి యాలయము నందును సప్తస్వరములను బలుకు స్తంభములు గలవు. లేపాక్షి దేవాలయమున నేల నంటక చూరునుండి వ్రేలాడు స్తంభములు గలవు. శిల్పి చాతుర్యమునకు ఇంతకంటె నిదర్శనమేమి కావలయును? హనుమకొండ యందలి వేయి

స్తంభములగుడి కాకతీయ చక్రవర్తుల పాలనలో శిల్పకళ పొందిన యున్నతదశకుఁ జక్కని తార్కాణము.

నందీశ్వరుని మూర్తిని శిల్పించుటయందు దాక్షిణాత్య శిల్పులు ప్రదర్శించిన నైపుణ్యము వర్ణనాతీతము. మైసూరు, తంజావూరు, హనుమకొండ, లేపాక్షి దేవాలయము లందలి నంది విగ్రహములు సౌందర్యము నొలుకఁ బోయుచుండును. పిడికెడు కొమ్ములతో, ముద్దులొల్కు మూపురములతో, ముచ్చటైన గంగడోలుతో ఈ నందీశ్వరమూర్తులు సంచారము చాలించి సేదదీర్చుకొనుచున్న సజీవవృషభ రాజములా యని భ్రమకొల్పును. 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్యా' అన్న కీ.శే. బాపిరాజుగారి గీతము జీవకళ యుట్టిపడు లేపాక్షి నందీశ్వరమూర్తిని చెక్కిన ఆంధ్రశిల్పి కీర్తికి పతాక.

*నైపుణ్యము = నేర్పు*
*సేద = అలుపు*
*సజీవ = బ్రతికిన, జీవించియున్న*
*నంది = వృషభము*
*వృషభము = ఎద్దు*
*శిల్పించుట = చెక్కుట*
*దాక్షిణాత్యులు = దక్షిణదేశంవారు*
*సంచారము = తిరుగుట*
*చాలించు = మానుకొను*
*పతాక = జెండా*

## పాఠగత ప్రశ్నలు -2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. కృష్ణాతీరంలో ఉన్న క్షేత్రం ( )
అ) అమరావతి ఆ) మహానంది ఇ) కాశి ఈ) వేములవాడ

2. హంపి ప్రసిద్ధి చెందినది. ( )
అ) చిత్రాలకు ఆ) శిల్పాలకు ఇ) క్రీడలకు ఈ) వంటలకు

3. కైలాస దేవాలయం ఉన్నచోటు ( )
అ) అజంతా ఆ) లేపాక్షి ఇ) ఎల్లోరా ఈ) హంపి

4. కాకతీయుల శిల్పకళకు తార్కాణం ( )
అ) అమరావతి ఆ) హంపి ఇ) వేయిస్తంభములగుడి ఈ) లేపాక్షి

5. 'లేపాక్షి బసవయ్య లేచిరావయ్యా' అన్న కవి ( )
అ) త్యాగయ్య ఆ) క్షేత్రయ్య ఇ) బాపిరాజు ఈ) గొడవర్తి సూర్యనారాయణ

**జవాబులు:** 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఇ, 5-ఇ.

## 10.07 మూలపాఠం-3

ఈ శిల్పములన్నియు పాలరాతితోడనో, నల్లరాతితోడనో చేయఁబడినవి. వానియందు వివిధవర్ణముల సమ్మేళనము కానరాదు. ఏకవర్ణమైన వస్తువుకంటె బహువర్ణమైన వస్తువు మానవుని దృష్టిని అతిశయముగా ఆకర్షించును. నానావర్ణ సమ్మేళనము శిల్పములందు సాధ్యముకాదు. కనుకనే మానవుఁడు చిత్రకళను సృష్టించుకొనెను.

*వర్ణము = రంగు*
*సమ్మేళనము = కలయిక*
*అతిశయము = మిక్కిలి*

భారతీయ చిత్రకళ యనినంతనే ఎల్లరకు గుర్తువచ్చునవి అజంతా చిత్రములు. ఇవి ప్రపంచవిఖ్యాతములు. అజంతా గుహలయందలి కుడ్యచిత్రములు రెండువేల సంవత్సరములనాఁటివి. అయినను నిన్న మొన్న చిత్రింపఁబడినవా యనిపించును. కళాకాంతు లెంత మాత్రము తగ్గకుండ వేలకొలఁది సంవత్సరములు నిల్చియుండుటకు ఆ చిత్రకారులు ఏ రంగులను, ఏ తైలములను, ఏ పాళ్ళలో మేళవించి యుపయోగించిరో!

అజంతా చిత్రకారుల ప్రతిభ యద్భుతమైనది. ఏ చిత్రమును జూచినను ప్రాణముతో తొణికిసలాడుచుండును. ఆ గుహలందలి స్త్రీల చిత్రములు మనవంక చూచుచున్నట్లు, మనతో మాటాడఁబోవుచున్నట్లు భ్రాంతి గొల్పును. ఆ చిత్రములలో 'అలంకరణము' అను సుందరి చిత్రము తలమానికము వంటిది. ఆ సుందరి కంఠమందలి హారము అచ్చముగా బంగరుగుండ్లతో గ్రుచ్చఁబడినదా యనిపించును.

చిత్రములందలి రూపములు కదలినట్లు భ్రాంతి గొల్పునే కాని నిజముగాఁ గదలవు. అవియే కదలి యొయ్యారముతో నడయాడినచో, నాట్యమాడినచో నెంత యానందముగా నుండును! అట్టి యానందము నాశించియే మానవుఁడు నృత్తము, నృత్యము, నాట్యము సృష్టించుకొనెను.

శిల్పము, చిత్రలేఖనము కేవలము నేత్రేంద్రియమును మాత్రమే తృప్తిపఱచును. నృత్తమును గొంతవఱకు అట్టిదే. తాలమృదంగధ్వనులు తప్పక నృత్తమున వినఁదగినవి. ఒక పాటయొక్క అర్థమును దేటపఱుచుచు చేయునృత్తమే నృత్యము. అదియే హృదయమునందలి భావములను గూడ ప్రకటించు వాక్యములతోఁ గూడియున్నచో నాట్యమగును. నృత్తగీతవాద్యముల కలయికతో వాక్యార్థమును అభినయించుటయే నాట్యము. దీనియందు పాట, మాట కలవు. నాట్యము కంటికిని, చెవికిని ఇంపు పుట్టించు కళ, కనకనే ఇది మిక్కిలి ప్రజాదరణ పొందినది.

విఖ్యాతము = కీర్తిగొనుట
తైలము = నూనె
ప్రతిభ = ప్రజ్ఞ
కుడ్యము = గోడ
తలమానికము = తలపై ధరింపదగిన మాణిక్యమువలె గొప్పది
భ్రాంతి = ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు అనిపించుట
తలమానికము = తలలో మాణిక్యము
నృత్తము = నాట్యము, నృత్యము ఇవి నృత్యరీతులు
తాలము = తాళము
మృదంగము = మద్దెలవంటి సంగీతపరికరము
తేటపరుచు = స్పష్టపరుచు
వాక్యార్థము = వాక్యమునందలి అర్థము
అభినయించు = నటించు
ఇంపు = అందము, హాయి

## పారగత ప్రశ్నలు - 3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. కుడ్యచిత్రములు ఉన్న స్థలము ( )

అ) హంపి ఆ) లేపాక్షి ఇ)అజంతా ఈ)రాజమండ్రి

2. తాలము అనుపదానికి అర్థం ( )

అ) ఈతచెట్టు ఆ)తాళము ఇ)తబలా ఈ)చిటికె

3. తేటపరుచు అనే పదానికి అర్థం ( )

అ) తేనెలొలుకు ఆ)భావించు ఇ)స్పష్టపరుచు ఈ)క్లిష్టంచేయు

4. 'అలంకరణము' అనే చిత్రం ఉన్నస్థలం ( )

అ) హంపి ఆ)ఎల్లోరా ఇ)అజంతా ఈ)లేపాక్షి

5. అభినయించు అనే పదానికి అర్థం ( )

అ) మన్నించు ఆ)నమస్కరించు ఇ)నటించు ఈ)పాటపాడు

**జవాబులు** : 1-ఇ, 2-ఆ, 3-ఆ, 4-ఇ, 5-ఇ.

## 10.08 మూలపాఠం -4

గానమహిమ వర్ణింప శక్యముగానిది. గానమునకు వశము గాని ప్రాణిలేదు. 'పశుర్వేత్తి, శిశుర్వేత్తి, వేత్తిగానరసం ఫణి' అని పెద్దలందురు. శ్రీకృష్ణుని మురళీగానము విని బృందావనమందలి గోబృందములు ఆనందపరవశము లయ్యెనఁట. ఏడ్చి గగ్గోలు పెట్టు శిశువు మాతృదేవిపాడిన జోలపాటలు వినుచు మైమఱచి నిద్రపోవుట యెల్లరు నెఱిఁగినదేకదా! నాగస్వరము వినుచుఁ దన్మయమై పడగవిప్పి యాడు కాలసర్పమును జూడనివారెవ్వరు? సంగీతము యొక్క యాకర్షణశక్తియట్టిది. ఱాలను గరగించుశక్తి, మ్రోడులను జివురింపఁజేయుశక్తి, దేవతలను బ్రసన్నులను జేయు శక్తి సంగీతమునకుఁగలదన్నచో దాని ప్రభావ మిట్టిదట్టిదని చెప్పఁబనిలేదు. త్యాగరాజాది భక్తశిఖామణులు తమ మధురగానముచేతనే భగవంతుని మెప్పించి మోక్షమునందిరికదా!

సంగీతము ఆపాతమధురము. ఆలోచించుటకు దానికర్థమేదియు లేదు. అట్టి యర్థము కలది కవిత్వము. కవిత్వము ఆలోచనామృతము అని పెద్దలయభిప్రాయము. త్యాగరాజ కృతులు గానము చేఁబడుచుండఁగా విని మనమెంతయో ఆనందింతుము. కాని ఆ యానంద మంతయు గానము వల్లనే కలిగినదని చెప్పవలను బడదు. గానముచేయఁబడకున్నను ఆనందము గలిగించుశక్తి త్యాగయ్య కృతులలో నున్నది. అదియే కవితాశక్తి.

"నను పాలింప నడచి వచ్చితివో

అనిన కృతిని విన్నప్పుడు గాయకుని సంగీతము అట్లుండఁగా త్యాగయ్య కృతియే మన హృదయములను కదలించివేయును. త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమయ్య ఆంధ్రుల వాగ్గేయకారులలో రత్నములవంటివారు. వారు ఎంతటి గాయకులో అంతటి కవులు! వారి గానము వారితోడనే పోయినది కాని వారి కవిత్వము ఆచంద్రార్కము నిల్చియే యుండును. పాటకచ్చేరి జరుగుచున్నంత సేపు మాత్రమే మనకు గానము వినిపించును. కాని 'నిధి చాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా?' అను త్యాగయ్య వాక్యములు మాత్రము మన హృదయములలో నిరంతరము మ్రోగుచునే యుండును. ఇది కవిత్వముయొక్క శక్తి. కవితా శక్తికి మించిన శక్తి వేఱొకటిలేదు. 'సుకవితా యద్యస్తి రాజ్యేనకిం' అనిన భర్తృహరి వాక్యము

ఫణి = పాము, ఫణముగలది
కాలసర్పము = పాము
మ్రోడుట = ఎండిన చెట్టు
భక్తశిఖామణులు = తలమానికముల వంటి భక్తులు, భక్తులలో శ్రేష్ఠులు, గొప్ప భక్తులు
మధురగానము = తీయనిపాట
ఆపాతము = లోతైనది
కృతి = కావ్యము, పాట
వాగ్గేయకారులు = కృతులు రాసిగానము చేసేవారు
అర్కుడు = సూర్యుడు
ఆచంద్రార్కము = సూర్యచంద్రులున్నంత వఱకు, చిరకాలము
నిధి = డబ్బు, పాతరలో నిలువ జేసినది
నిరంతరము = ఎల్లప్పుడు

ఎంతయు సత్యము. ఈ సత్యమును గుర్తించియే ప్రౌఢదేవరాయలు తన ముత్యాలశాలలో శ్రీనాథకవి సార్వభౌముని దీనారటంకాలతో తీర్థమాడించెను. శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్రకవితా పితామహుని పల్లకిని తన కేలఁబట్టి యెత్తెను.

వాల్మీకి రామాయణము, తులసీదాసుని రామచరితమానసము, కాళిదాసుని శాకుంతలము, కవిత్రయమువారి యాంధ్రమహాభారతము, షేక్స్పియర్ నాటకములు ప్రపంచము ఉన్నంత కాలము నుండఁగలవు. కవులు లేనిచో కావ్యములు లేవు. కావ్యములు లేనిచో మహాపురుషుల కథలు లేవు. మానవ జీవితమునకు దర్పణమువంటిది కవిత్వము. ఒక జాతియొక్క సంస్కృతి, విజ్ఞానము కవుల కావ్యములవల్లఁ దెలియవచ్చినట్లు వేఱొకదానివల్లఁదెలియరావు. భాషకు సౌందర్యము, జాతికి సౌశీల్యము కలిగించువారు మహాకవులు.

కళను ఆరాధించి, యానందించి, తరించుట సర్వమానవులకు ధర్మము. కళాకారులను బోషించి, ప్రోత్సహించి కళాభివృద్ధికిఁ దోడ్పడుట యెల్లరకుఁ గర్తవ్యము.

సుకవిత = మంచి కవిత్వం
యద్యస్తి = ఒకవేళ ఉంటే
రాజ్యేనకిం = రాజ్యమెందుకు
టంకాలు = నాణేలు
పితామహుడు = తాత
కేలు = చేయి
దర్పణము = అద్దము
సౌశీల్యము = సద్గుణము
ఆరాధించు = ప్రేమించు, పూజించు
కర్తవ్యము = చేయాల్సిన విధి

## పాఠగత ప్రశ్నలు-4

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. ఆపాత మధురమైనది ( )

అ) శిల్పము ఆ) కవిత్వము ఇ) గానము ఈ) చిత్రము

2. కింది వారిలో వాగ్గేయకారుడు కాని వారు ( )

అ) త్యాగయ్య ఆ) క్షేత్రయ్య ఇ) అన్నమయ్య ఈ) వేమన

3. 'నను పాలింప నడచి వచ్చితివా!' అనిన వారు ( )

అ) త్యాగయ్య ఆ) క్షేత్రయ్య ఇ) అన్నమయ్య ఈ) రామదాసు

4. ఆంధ్రకవితా పితామహుడు ( )

అ) శ్రీనాథుడు ఆ) తిమ్మన ఇ) పెద్దన ఈ) తిక్కన

5. శ్రీనాథకవిని సత్కరించినది ( )

అ) శ్రీకృష్ణదేవరాయలు ఆ) ప్రౌఢదేవరాయలు ఇ) భర్తృహరి ఈ) రామరాయలు

**జవాబులు** : 1-ఇ, 2-ఈ, 3-అ, 4-ఇ, 5-ఆ

## 10.09 కీలక భావనలు

- అరువది నాలుగు కళల్లో లలితకళలు ముఖ్యమైనవి
- శిల్పకళలకు మనదేవాలయాలు నిలయాలు
- అమరావతి, లేపాక్షి, విఠాలాలయం శిల్పకళలకు పుట్టిళ్లు
- అజంతా, లేపాక్షిల్లోని చిత్రాలలో జీవకళ ఉట్టి పడుతుంది
- సంగీతం ఆపాత మధురం
- త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమయ్య ప్రసిద్ధ వాగ్గేయకారులు
- కావ్యాలు చిరకాలం ఉంటాయి. కవిత్వం జాతిసంస్కృతిని ప్రతిబింబిస్తుంది
- ప్రజలంతా కళాకారులను ప్రోత్సహించాలి

## 10.11 వ్యాఖ్య - విశేషాంశాలు

అరువది నాలుగు కళలలో వంట, వడ్రంగం, దండలల్లడం, ముగ్గులు వేయడం, అద్దకం వంటివి కూడా ఉన్నాయి. నేత, అద్దకం, కుండలు చేయడం మొదలైన వృత్తిపనుల్లో కూడా అందం తేవడానికి కళాకారులు కృషి చేస్తారు. లలితకళలు మనలను తన్మయులను చేస్తాయి. లలితకళల అందాన్ని ఆస్వాదిస్తూ మనలను మనం మరిచిపోవడమే తన్మయత్వం.

**'పశుర్వేత్తి, శిశుర్వేత్తి, వేత్తి గానరసం ఫణిః'**

సంగీతం పశువులను, శిశువులను, పాములను కూడా పరవశింపచేస్తుంది అని దీని అర్థం. పశుర్వేత్తి = పశువు తెలుసుకొంటుంది; శిశుర్వేత్తి = శిశువు తెలుసుకొంటుంది; ఫణి = పాము; గానరసం = పాట మాధుర్యాన్ని; వేత్తి = తెలుసుకొంటుంది.

మాటాడలేని పశువులు, అమాయకులైన శిశువులు, విషంకక్కే క్రూరమైన పాములు సైతం సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. అంటే ఇక మామూలు జనం సంగతి చెప్పవలసిన పనిలేదని భావం.

**'నిధి చాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా?'** - అని త్యాగయ్య తనను తాను ప్రశ్నించుకున్నాడు. నిధి అంటే డబ్బు. చివరికి ఆయన 'నిధికన్నా రాముని సన్నిధే మంచి'దని నిర్ణయించుకున్నాడు. నిధి నశిస్తుంది. కానీ రాముని సన్నిధి ఎప్పటికీ నిలుస్తుంది; ఇహపర సుఖాలను ఇస్తుంది. కనుక ఈ లోకంలో డబ్బుకన్నా రాముని సన్నిధే పెన్నిధి అని ఆయన నిరూపించాడు. ఇప్పుడు ధనసంపాదన వ్యామోహంలో, అత్యాశలో మునిగిన జనం ఎన్నో అధర్మాలు, అకృత్యాలు చేస్తున్నారు. అలాంటి వాళ్లకు ఈ మాటలు అత్యవసరం. మానవ జీవిత పరమార్థాన్ని ఈ వాక్యంలో త్యాగయ్య మనకు బోధిస్తున్నాడు.

**'సుకవితా యద్యస్తి రాజ్యేన కిం?'** - అని భర్తృహరి అన్నాడు. భర్తృహరిని గురించి మీరు సుభాషితపద్యాల్లో తెలుసుకున్నారు. ఈయన సంస్కృత కవి.

సుకవితా = మంచి కవిత్వం; యద్యస్తి = ఎక్కడ ఉంటుందో; రాజ్యేన = రాజ్యంతో; కిం = ఏమి? (ఏం పని); అంటే : మంచి కవిత్వం ఎక్కడ ఉంటుందో అక్కడ రాజ్యంతో ఏంపని? (రాజ్యం ఎందుకు?) అని భావం.

## 10.12 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

1. ఏక + ఏక - ఏకైక - వృద్ధిసంధి
2. తత్ + మయము - తన్మయము - అనునాసిక సంధి
3. గాన + ఆదులు - గానాదులు - సవర్ణదీర్ఘసంధి
4. దేవ + ఆలయము - దేవాలయము - సవర్ణదీర్ఘసంధి
5. వర్ణనా + అతీతము - వర్ణనాతీతము - సవర్ణదీర్ఘసంధి
6. నంది + ఈశ్వరుడు - నందీశ్వరుడు - సవర్ణదీర్ఘసంధి
7. ఆచంద్ర + అర్కము - ఆచంద్రార్కము - సవర్ణదీర్ఘసంధి
8. నిలువన్ + పెట్టు - నిలువఁబెట్టు - సరళాదేశసంధి
9. నేత్ర + ఇంద్రియము - నేత్రేంద్రియము - గుణసంధి
10. వ్యాస + అర్థము - వ్యాసార్థము - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసము - విగ్రహవాక్యములు - సమాసనామము**

1. కోటి గుణములు - కోటియైన గుణములు - ద్విగు సమాసం
2. రాజప్రాసాదములు - రాజులయొక్క ప్రాసాదములు - షష్ఠీతత్పురుష సమాసం
3. కళాకాంతులు - కళయొక్క కాంతులు - షష్ఠీతత్పురుష సమాసం
4. గానమహిమ - గానము యొక్క మహిమ - షష్ఠీతత్పురుష సమాసం
5. మధురగానము - మధురమైన గానము - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
6. ఆలోచనామృతము - ఆలోచన అనెడి అమృతము - రూపక సమాసం
7. వాక్యార్థం - వాక్యం యొక్క అర్థం - షష్ఠీతత్పురుష సమాసం

**ఇ) ప్రకృతులు - వికృతులు**

| | | |
|---|---|---|
| కుడ్యము | - | గోడ |
| మాణిక్యము | - | మానికము |
| వేషము | - | వేసము |
| దృష్టి | - | దిష్టి |

| | | |
|---|---|---|
| వర్ణము | - | వన్నె |
| కవిత్వము | - | కైత |
| గుణము | - | గొనము |
| రాజు | - | తేడు |

**ఈ) అర్థవిశేషాలు**

1. కళ = సుందరమైనది
2. చిత్రము = నానావర్ణములు గలది - గీచిన బొమ్మ
3. మీనాక్షి = మీనుల (చేపలు) వంటి కన్నులు గలది - స్త్రీ
4. మనోహరము = మనసును హరించునది - అందమైనది

**ఉ) జాతీయాలు**

1. వెన్నముద్దలవలె కరగు = మెత్తనగుట
2. సౌందర్యము ఒలకబోయు = అందంగా కనిపించు.
3. ఉట్టిపడు = బాగా కనిపించు, అదే ఏమోననిపించు.
4. కీర్తికిపతాక = కీర్తిని చాటడానికి ఎత్తిన జెండా. కీర్తికి నిదర్శనం, పరువుచాటేది.
5. ఆచంద్రార్కము = చంద్రుడు, సూర్యుడు ఉన్నంతవరకు నిలిచి ఉండు, చిరకాలం.

## 10.13 సామాన్య వ్యాకరణాంశాలు

ముందటి పాఠాల్లో తెలుగుభాషలో సంధి ఏర్పడేవిధం, తెలుగు పదాల మధ్య ఏర్పడే సంధి రూపాలు, సంధిగా ఏర్పడుతున్నప్పుడు పదాల్లో జరిగే మార్పులను గూర్చి తెల్సుకున్నాం. ఇక మన తెలుగుభాషలో తెలుగు పదాలకన్న ఎక్కువ సంస్కృత పదాలు వాడుకలో ఉన్నాయి. ఈ పదాల మధ్య కూడా సంధి ఏర్పడుతుంది. ఇలా ఏర్పడే సంధులను సంస్కృత సంధులు అంటారు. ఈ సంధులు ఏర్పడే విధానాన్ని ఈ పాఠంలో తెల్సుకుందాం.

## సంస్కృత సంధులు

### సవర్ణదీర్ఘసంధి

**కింది సంధి రూపాలను గమనించండి.**

దేశాంతరం - దేశ + అంతరం (అ + అ - ఆ)

దేవాలయం - దేవ + ఆలయం (అ + ఆ - ఆ)

విద్యార్థి - విద్యా + అర్థి (అ + అ - ఆ)
కవీంద్రుడు - కవి + ఇంద్రుడు (ఇ + ఇ - ఈ)
కవీశ్వరుడు - కవి + ఈశ్వరుడు (ఇ + ఈ - ఈ)
మహీశుడు - మహీ + ఈశుడు (ఈ + ఈ - ఈ)
మృదూక్తి - మృదు + ఉక్తి (ఉ + ఉ - ఊ)
పితౄణం - పితృ + ఋణం (ఋ + ఋ - ౠ)

పై రూపాలలో సమాన లక్షణాలు కనిపిస్తున్నాయి. పూర్వపదాంతంలోను ఉత్తర పదాదిలోను అ ఆ లలో ఏది ఉన్నా సంధి జరిగిన రూపంలో ఆ రెండు అచ్చుల స్థానాలకు కలిసి ఉమ్మడిగా వాటి దీర్ఘాచ్చు ఆదేశంగా వచ్చింది. అని ఇలాగే ఇ ఈ, ఉ ఊ, ఋ ౠలకు కూడా జరిగింది. రెండు వర్ణాల స్థానంలో ఒక వర్ణం రావడాన్ని ఏకాదేశం అని వ్యాకరణంలో అంటారు. దీనిని ఇలా చెప్పవచ్చు.

దేశాంతరం - దేశ + అంతరం → దేశ్ + అ + అంతరం → దేశ్ ఆంతరం → దేశాంతరం
విద్యార్థి - విద్యా + అర్థి → విద్య్ + ఆ + అర్థి → విద్య్ ఆర్థి → విద్యార్థి

ఇలాగే మిగిలిన వాటిని కూడా చూపవచ్చు. అవర్ణానికి అఆ లు రెండూ సవర్ణాలు. అంటే అ ఆలు ఒక దానికొకటి సవర్ణం. ఇలాగే ఇ ఉ ఋలకు కూడా. అకారానికి ఇకారం సవర్ణంకాదు; అసవర్ణం. ఇలాగే మిగిలినవాటికి కూడా అని గ్రహించాలి. సవర్ణం అంటే సమానమైన వర్ణం సంస్కృతంలో రెండు సవర్ణాచ్చులు కలిస్తే అవి వాటి దీర్ఘచ్చుగా మారతాయి. దీనిని లేఖన రూపం ఆధారంగా పై విధంగా చెప్తుతారు. అ ఇ ఉ ఋలకు సవర్ణాలయిన అచ్చు పరమైతే ఆ రెండు అచ్చులకు కలిపి వాటి సవర్ణమైన దీర్ఘాచ్చు వస్తుంది. అని దీనికి సూత్రంగా చెప్పుకోవచ్చు. దీనిని సవర్ణదీర్ఘసంధి అంటారు.

**గుణసంధి**

**కింది సంధి రూపాలను గమనించండి.**

దేవేంద్రుడు - దేవ + ఇంద్రుడు (అ + ఇ + ఏ)
సురేశ్వరుడు - సుర + ఈశ్వరుడు (అ + ఈ + ఏ)
గంగోదకం - గంగా + ఉదకం (ఆ + ఉ + ఓ)
సప్తర్షులు - సప్త + ఋషులు (అ + ఋ + అర్)
మహర్షి - మహా + ఋషి (ఆ + ఋ + అర్)

పై ఉదాహరణలో పూర్వపదాంతంలో 'అ'వర్ణం ఉండి ఉత్తర పదాదిలో 'ఇ' ఉన్నట్లయితే ఆ రెండు వర్ణాల ఏకారం ఏకాదేశంగా వచ్చింది.

ఇలాగే 'అ'కు 'ఉ' పరమైతే ఓకారం, 'అ'కు 'ఋ' పరమైతే అర్ ఏకాదేశంగా వచ్చాయి. (ఏ, ఓ అర్‌లకు గుణం అని సంకేతం) దీనిని గుణ సంధి అంటారు. దీనిని ఇలా చూపవచ్చు

దేవ + ఇంద్రుడు → దేవ్ + (అ + ఇ)ంద్రుడు → దేవ్ + ఏంద్రుడు → దేవేంద్రుడు లాగే మిగిలిన వాటిని కూడా చూపవచ్చు.

అ + ఇ కలిస్తే ఏ గాను

అ + ఉ లు కలిస్తే ఓ గాను

అ + ఋ కలిస్తే అర్‌గాను మారతాయి.

దీనిని లేఖన రూపాలు ఆధారంగా పై విధంగా చెప్పవచ్చు. అకారానికి ఇ, ఉ, ఋలు పరమైతే క్రమంగా ఏ, ఓ, అర్‌లు ఏకాదేశంగా వస్తాయి అని ఈ గుణసంధికి సూత్రంగా చెప్పుకోవచ్చు.

**వృద్ధి సంధి**

**కింది రూపాలను గమనించండి.**

| | |
|---|---|
| ఏకైక | - ఏక + ఏక |
| అష్టైశ్వర్యాలు | - అష్ట + ఐశ్వర్యాలు |
| గంగౌఘము | - గంగా + ఓఘము |
| దివ్యౌషధము | - దివ్య + ఔషధము |

పై రూపాలలోని మొదటి వర్గంలో పూర్వపదాంతాలో అఆలు ఉన్నాయి. ఉత్తరపదాదిలో ఏ ఐలు ఉన్నాయి.సంధి జరిగిన రూపంలో ఆరెండు అచ్చుల స్థానాలకు ఐకారం ఏకా దేశం గావచ్చింది. ఇలాగే రెండవ వర్గంలో పూర్వ పదాంతంలో అఆలు ఉన్నాయి. ఉత్తర పదాదిలో ఓఔలు ఉన్నాయి. సంధి జరిగిన రూపంలో ఆరెండు అచ్చుల స్థానాలకు ఔకారం ఏకా దేశంగా వచ్చింది. దీనిని ఇలా చూపవచ్చు

ఏక + ఏక → ఏక్ అ + ఏక → ఏక్ + ఐ + క → ఏకైక

దేశ + ఔన్నత్యము → దేశ్ + అ + ఔన్నత్యము → దేశ్ + ఔన్నత్యము → దేశౌన్నత్యము

సంస్కృతంలో అకారంతో ఏఐలు కలిస్తే ఐకార ధ్వని ఓఔలు కలిస్తే ఔకార ధ్వని వస్తాయి. ఐఔలకు వృద్ధి అని సంకేతం. అకారానికి ఏఐలు పరమైతే ఐకారం, ఓఔలు పరమైతే ఔకారము ఏకా దేశంగా వస్తాయి. దానికి వృద్ధి సంధి అని పేరు

**యణాదేశసంధి**

**కింది రూపాలను గమనించండి.**

| | |
|---|---|
| అత్యధికము | - అతి + అధికము |
| అణ్వస్త్రము | - అణు + అస్త్రము |

పిత్రాజ్ఞ - పితృ + ఆజ్ఞ
జయంత్యుత్సవము - జయంతి + ఉత్సవము
దధ్యోదనము - దధి + ఓదనము
లఘ్వాహారము - లఘు + ఆహారము
పిత్రౌదార్యము - పితృ + ఔదార్యము

పైరూపాలలోని పూర్వ పదాంతంలో 'ఇ, ఉ, ఋ'లు ఉన్నాయి. ఉత్తర పదాది లో వాటి సవర్ణాలు కాని అచ్చులు ఉన్నాయి. సంధి జరిగిన రూపాలలో 'ఇ'స్థానంలో 'య'కారం, 'ఉ'స్థానంలో 'వ'కారం, 'ఋ'స్థానంలో ర వర్ణం ఆదేశంగా వచ్చింది దీనిని ఇలా చూపచ్చు.

అత్యధికము → అతి + అధికము → అత్ ఇ + అధికము → అత్యధికము

అణ్వస్త్రము → అణు + అస్త్రము → అణ్ + ఉ + అస్త్రము → అణ్ + వ్ అస్త్రము → అణ్వస్త్రము

పైరూపాలలోని సంధి స్థానాలలో కనిపించే మార్పులు ఆధారంగా సవర్ణాలు కాని అచ్చులు పరమైనప్పుడు ఇఉఋ లకు వరుసగా యవరలు ఆదేశంగా వస్తాయి అన్న లక్షణం చెప్పవచ్చు. యణాదేశ సంధికి సంబంధించిన ఎక్కువ వివరాలు పైతరగతుల్లో తెలుస్తాయి.

**ఈ అంశాలు ఆధారంగా కింది సంధి కార్యాలను సాధించండి.**

**కింది పదాలలోని సంధిని విడదీయండి. సంధిపేరు రాయండి.**

మహేంద్రోదయము - .................... .................... ....................

నిద్రాణాంధ్రము - .................... .................... ....................

ప్రత్యుత్తరము - .................... .................... ....................

మనోవేగం - .................... .................... ....................

పురుషోత్తముడు - .................... .................... ....................

**కింది పదాలను కలిపి రాయండి. సంధిపేరు రాయండి.**

మనః + మధురం - .................... .................... ....................

అధి + అక్షుడు - .................... .................... ....................

సంపూర్ణ + అర్హత - .................... .................... ....................

గ్రంథములు + ఊరక - .................... .................... ....................

భాషా + ఉచ్చారణ - .................... .................... ....................

**కింది సంధులకు ఒక్క ఉదాహరణ రాయండి. ఉదాహరణను విడదీయండి**

త్రిక సంధి - .................... .................... ....................

గసడదవాదేశసంధి - .................... .................... ....................

వృద్ధి సంధి - .................... .................... ....................

యణాదేశసంధి - .................... .................... ....................

ఉకారసంధి - .................... .................... ....................

## 10.14 పాఠాంతప్రశ్నలు

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. లలితకళలు ( )
అ) 2 ఆ) 3 ఇ) 4 ఈ) 5

2. 'దారువు' అనే పదానికి అర్థం ( )
అ) మట్టి ఆ) లోహం ఇ) కొయ్య ఈ) రంగు

3. వేయిస్తంభాలగుడి ఉన్నచోటు ( )
అ) హంపి ఆ) హనుమకొండ ఇ) అజంతా ఈ) అమరావతి

4. 'ననుపాలింపనడచివచ్చితివో' - అన్నది ( )
అ) త్యాగయ్య ఆ) అన్నమయ్య ఇ) క్షేత్రయ్య ఈ) రామదాసు

5. "ఏకైక' అనే పదంలోని సంధి ( )
అ) గుణసంధి ఆ) వృద్ధిసంధి ఇ) సవర్ణదీర్ఘసంధి ఈ) యణాదేశ సంధి

6. 'శాకుంతలము' అనే కావ్యాన్నిసంస్కృతంలో రచించినది ( )
అ) భర్తృహరి ఆ) కాళిదాసు ఇ) తులసీదాసు ఈ) త్యాగయ్య

కలగన్నామంటే ఓ గొప్ప కార్యానికి పూనుకొన్నట్లే - వాల్టడిస్నీ

7. 'సుకవితాయద్యస్తి రాజ్యేన కిం' అన్న కవి ( )
1) గొడవర్తి సూర్యనారాయణ ఆ) కాళిదాసు ఇ) భర్తృహరి ఈ) షేక్స్పియర్

8. 'వన్నె' అనే పదానికి ప్రకృతి పదం ( )
అ) వర్షం ఆ) వర్ణం ఇ) కుడ్యం ఈ) వాన

9. లలితకళలు అనే ఈ పాఠం రాసినకవి కాలం ( )
అ) 19వ శతాబ్దం ఆ) 20వ శతాబ్దం ఇ) 21వ శతాబ్దం ఈ)17వ శతాబ్దం

10. శ్రీ కృష్ణదేవరాయలు తనచేతులతో ఎత్తిన పల్లకి ( )
అ) ధూర్జటిది ఆ) రామరాజుది ఇ) పెద్దనది ఈ) తిమ్మనది

**ఆ. కింది పదాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి.**

తొణికిసలాడు

..........................................................................................................

కోటిగుణములు

..........................................................................................................

ఆచంద్రతారార్కం

..........................................................................................................

జీవం ఉట్టిపడు

..........................................................................................................

తలమానికం

..........................................................................................................

కీర్తి పతాక

..........................................................................................................

**ఇ) కింది ప్రతిప్రశ్నకు ఇరవై మాటల్లో జవాబులు రాయండి.**

1. లలితకళలంటే ఏవి?
2. శిల్పకళ ప్రత్యేకత ఏమిటి?
3. నంది విగ్రహముల సౌందర్యం ఎటువంటిది?

4. నృత్యంకంటే నాట్యం విశేషమైనదని ఎందుకు అంటారు?

5. 'కవిత్వం ఆలోచనామృతం' అంటే ఏమిటి?

**ఈ) కింది ప్రతి ప్రశ్నకు యాభై మాటల్లో జవాబులు రాయండి.**

1. సంగీతమును గురించి వివరించండి.

2. 'కవిత్వం ఆచంద్రార్కం' ఉంటుంది. దీనికి ఉధాహరణలు ఇవ్వండి.

3. త్యాగరాజు ప్రత్యేకత ఏమిటి?

4. చిత్రకళకు ఆ పేరు ఎందుకు వచ్చింది? చిత్రకళ గొప్పదనం ఏమిటి?

**ఉ) కింది ప్రతి ప్రశ్నకు వంద మాటల్లో జవాబులు రాయండి.**

1. లలితకళల ప్రయోజనాలు ఏవి? వానినెలా సాధించగలం?

2. ఆంధ్రుల శిల్పకళా చాతుర్యాన్ని వర్ణించండి.

**ఊ) కింది వాక్యాలు ఏ విధమైన వాక్యాలో తెల్పండి.**

1. కళ అనగా సౌందర్యం: ........................................................

2. మానవునకు జ్ఞానేంద్రియాలున్నాయి : ........................................................

3. ఈ శిల్పములన్నియు పాలరాతితోడనో, నల్లరాతితోడనో చేయబడినది: ...........................

4. త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమయ్య మన వాగ్గేయకారులలో రత్నములవంటివారు :

...................................................................

**ఋ) కింది క్రియాపదాల లక్షణాలను తెల్పండి.**

1. విని :........................................................

2. నిల్చి ఉండును :........................................................

3. వినుచు :........................................................

4. ఉట్టిపడు :........................................................

**ఎ) వాక్యంలో కిందగీచినవి ఏ విభక్తులో తెల్పండి.**

1. ఉలి తాకుల<u>చే</u> బండరాళ్ళు దేవుళ్ళుగా మారినవి:........................................................

2. శిల<u>యందే</u> తొలువబడినవి:........................................................

3. లేపాక్షి నందీశ్వరమూర్తిని చెక్కిన శిల్పి ప్రతిభ కొనియాడదగినది............................

4. ఏకవర్ణమైన వస్తువుకంటె బహువర్ణవస్తువు :...........................................................

5. రంగులను ఏ పాళ్ళలో మేళవించిరో:........................................................

**ఏ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూర్తిచేయండి.**

1. కళయనగా ..........................................................

2. కొన్నికళలు ప్రత్యేకముగా లలిత కళలు అని ..........................................................

3. నేత్రము, శ్రోత్రము .......................................................... ఇంద్రియములు

4. సుందరమైన శబ్దము .......................................... ఆనందము కల్గించును.

5. ఎల్లోరా యందలి కైలాసదేవాలయము శిల్పుల ......................... గొప్పనిదర్శనము

**ఐ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదాలతో పూరించండి.**

1. భారతీయ శిల్పవిద్యలో స్థంభనిర్మాణము ప్రత్యేకముగా ......................... (చెప్పుకోదగినది/కొనియాడదగినది)

2. అజంతా ......................... ప్రతిభ యద్భుతమైనది (శిల్పుల/చిత్రకారుల)

3. ఒక పాటయొక్క అర్థమును ...................................... చేయునృత్తమే నృత్యము. (తేటపరుచుచు /చెప్పుచు)

4. కవిత్వము ......................... అని పెద్దల అభిప్రాయము (ఆలోచనామృతము/ ఆనందామృతము)

5. సుకవితా ......................... రాజ్యేనకిం (ఏవమితి/యద్యస్తి)

**ఒ. కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటు క్రమం | అర్థాలు |
|---|---|---|
| 1. కుడ్యము | 1................................ | ................................ |
| 2. కృతి | 2................................ | ................................ |
| 3. కేలు | 3................................ | ................................ |
| 4. కొనియాడు | 4.:.............................. | ................................ |

5. తన్మయత్వము 5................................ ................................

6. తార్ధాణము 6................................ ................................

7. భక్తశిఖామణి 7................................ ................................

8. వృషభము 8................................ ................................

9. ఫణి 9................................ ................................

10. వర్ణము 10................................ ................................

## 10.15 పాఠ్యేతర అంశాలు

అ. కింది చిత్రాన్ని చూచి దాన్ని గురించి ఐదు వ్యాకాలు రాయండి.



..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఆ) కింది కళాకారుడిని గురించి ఐదేసి వాక్యాలు రాయండి.



త్యాగయ్య

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

**పాఠం-11**

# 11.0 బాపూజీ

-గుఱ్ఱం జాషువా



## 11.01 భూమిక

1857లో సిపాయీల తిరుగుబాటు విఫలమై భారతదేశం బ్రిటిష్‌వారి పాలన కిందకి రావడం జరిగింది. ఇంగ్లీషువారు తమ పరిపాలన సజావుగా సాగడానికి గాను రవాణా సౌకర్యాలు, వార్తాపత్రికలు, ముద్రణా యంత్రాలు వంటివాటిని నెలకొల్పారు. మెకాలే విద్యాప్రణాళిక అమలు జరిగి భారతీయులు ఆంగ్ల విద్యాభ్యాసం చేసి వారి సంస్కృతి సాహిత్యాలపట్ల ఆకర్షితులయ్యారు. వార్తాపత్రికాపఠనం వల్ల నేల నాలుగుచెరగులా జరిగే విషయాల నాకళించుకుని విజ్ఞానవికాసాలను పొందసాగారు. ఆనాటి విద్యావేత్తలు ప్రపంచంలో అప్పట్లో జరుగుతున్న స్వేచ్ఛాస్వాతంత్ర్య సమరాలతో ప్రభావితులయ్యారు.

ఈ ఫలితంగా భారతజాతిలో పునరుజ్జీవ వికాసాలు, చైతన్యం కలుగసాగాయి. 1875లో కాంగ్రెస్ స్థాపన జరిగింది. తిలక్ 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అన్న మాట దేశమంతా ప్రతిధ్వనులీనింది. దేశవాసుల్లో స్వాతంత్ర్యేచ్ఛ ప్రబలసాగింది. అటువంటి సమయంలో గాంధీజీ దక్షిణాఫ్రికా ఖండంలో తెల్లవారి వర్ణవివక్షనెదిరించి భారతదేశానికి మరలివచ్చారు. కాంగ్రెసు నాయకత్వాన్ని చేబట్టి భారతదేశానికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాల సాధనకు పూనుకున్నారు. తన సహాయ నిరాకరణోద్యమం, విదేశీవస్తు బహిష్కరణ, సత్యాగ్రహోద్యమాలతో శాంతి సమరానికి నాంది పలికారు.

ఈ పాఠంలో యావద్భారతదేశం గాంధీజీ ప్రభావానికి ఎలా లోనైందో బాపూజీ స్వాతంత్ర్య సమరాన్ని సత్యము, అహింసల ద్వారా ఏ విధంగా నడిపారో ఆయన గొప్ప నాయకత్వ లక్షణాలేమిటో కవి వివరించారు.

## 11.02 కవి పరిచయం

ఈ పద్యపాఠాన్ని గుఱ్ఱం జాషువా రాశారు. వీరు ఆధునిక యుగానికి చెందినవారు. గుంటూరు

జిల్లాలోని వినుకొండ గ్రామంలో 1895న జన్మించి 1971లో కీర్తిశేషులయ్యారు.

ఆధునిక యుగకవులలో జాషువా విలక్షణమైన శైలికలిగినవారు. ఆధునిక భావాలను సంప్రదాయ బద్ధమైన శైలిలో వెల్లడించిన కవి జాషువా.



జాషువా

జాషువా ఖండకావ్యాలు, నాటకాలు, స్వీయచరిత్ర, వచన కావ్యాలవంటి విభిన్న ప్రక్రియల్లో రచనలు చేశారు. 'బాపూజీ' ఖండకావ్య ప్రక్రియకు చెందినది. ఈయన రచనలన్నిటిలోనూ సమకాలీన సమాజంలోని అనేక అంశాలు పొందుపరచబడ్డాయి. ఆనాటి సమాజంలోని మంచిచెడులను, సమస్యలను, దురాచారాలను చూచి స్పందించిన హృదయంతో జాషువా రచనలు చేశారు. కనుకనే వీరి రచనలు పాఠకుల మనస్సుపై చెరగని ముద్రను వేశాయి; సంఘసంస్కరణకు తోడ్పడ్డాయి. సామాజిక సమస్యలనెత్తి చూపడమే గాక వాటి పరిష్కారాన్ని కూడా ఈ రచనలు సూచిస్తాయి.

స్వయంవరము, క్రొత్తలోకము, గబ్బిలము, ఫిరదౌసి, ముంతాజ్‌మహల్, కాందిశీకుడు, ముసాఫిరులు, బాపూజీ, నేతాజీ, రాష్ట్రపూజ, నాగార్జునసాగర్, క్రీస్తు చరిత్ర మొదలైన ఖండకావ్యాలు జాషువాకు అఖండమైన ఖ్యాతిని కలిగించాయి. కుశలవోపాఖ్యానము, వంటి వచన కావ్యాలు; రుక్మిణీకల్యాణము, చిదానంద ప్రభాతము, ధ్రువవిజయము, మీరాబాయి, తెరచాటు మొదలైన నాటకాలు కూడా జాషువాకు మంచిపేరు తెచ్చిపెట్టాయి.

జాషువా 'కవికోకిల, కవితా విశారద, నవయుగచక్రవర్తి, మధురశ్రీనాథ' వంటి బిరుదులు, కనకాభిషేకము, గండపెండేరము, గజారోహణము వంటి సత్కారాలను పొందారు. భారతప్రభుత్వం 'పద్మభూషణ్' సత్కారాన్నీ, ఆంధ్రవిశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' పట్టాన్నీ ఇచ్చి సత్కరించాయి.

## 10.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు

- గాంధీజీ భారతజాతి అభిమానాన్ని నిలబెట్టిన వాడుగానూ, సమరసభావనను పెంపొందినవాడుగాను గుర్తిస్తారు.
- శాంతి, సత్యము, అహింస, సత్యాగ్రహం అనే వాటిని ఆయుధాలుగావాడి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన మహనీయునిగా గాంధీజీని గుర్తిస్తారు.
- అహింస ద్వారా ఆంగ్లపాలకులతో పోరాడిన వ్యక్తిగా గాంధీజీని గౌరవిస్తారు.
- వర్ణబేధాలు పాటించక, సీమదొరలకు స్నేహభావాన్ని నేర్పిన స్నేహశీలి గాంధీజీ అని గుర్తిస్తారు.
- గాంధీజీ ప్రేరణతో దేశప్రజలందరూ ఖద్దరు కట్టసాగారనే సత్యాన్ని గుర్తిస్తారు.
- లాలాలజపతిరాయ్, మోతీలాల్ నెహ్రూ, తిలక్, దేశాయ్, పటేల్, మదన్‌మోహన్ మాలవ్యావంటి ప్రముఖ దేశనాయకులందరూ గాంధీజీ అనుచరులయ్యారని గుర్తిస్తారు.

- దేశమాత కష్టాలను కడతేర్చడానికి పుట్టిన ఋషి అని గాంధీని దేశదేశాలు పొగడడంలో ఏ మాత్రం అతిశయోక్తిలేదని గుర్తిస్తారు. గర్వపడతారు.

## 10.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| వర్షము | సహనము | నెమ్మేను | పరిచర్యలు |
| పెచ్చు | వెతలు | ప్రభృతి | ఆశ్వాసించు |
| ప్రత్యంగము | సుంత | జలధి | సామరస్యము |
| ధరాదేవత | పవరము | అంజలి | జనకత |
| జగన్మునివరుడు | నిష్కారణము | తోరపు | గరపి |
| శుష్కించు | వేలము | ఆస్తికుడు | కతన |
| విమల | మేను | వన్నె | అబ్ధి |
| కుందు | సుద్ధు | సుప్రతిష్ఠ | భూపతులు |
| నిమ్నజాతులు | కబళము | పటాలము | దినకరుడు |

## 10.05 మూలపాఠం

*వర్షము = దేశము*
*పెచ్చు = ఎక్కువగా*
*ప్రత్యంగాన = ప్రతి అవయవమున*
*ధరాదేవత = భూదేవి*
*జగత్తు = ప్రపంచం*
*మునివరుడు = మునిశ్రేష్ఠుడు*
*అనుగుదమ్ములు = ప్రియమైన తమ్ముళ్లు*
*పస్తు = ఉపవాసం*
*శుష్కించు = కృశించు, చిక్కిపోవు*
*జాతిమానము = జాతియొక్క అభిమానము*
*విశ్వము = ప్రపంచం*
*సామరస్యము = సమరసభావము*
*కామిత ప్రదాత = కోరిక తీర్చినవాడు*
*విమత = శత్రువులైన*
*భూపతులు = రాజులు*
*కుందు = దుంఖించు*
*దినకరుడు = సూర్యుడు*

సీ॥ భరతవర్షం బీను వజ్రాలధనరాశి
తూకంబునకు పెచ్చుదూగువాడు
మూడుమూర్తుల దయాభూతి ప్రత్యంగాన
తాండవించెడు పవిత్ర స్వరూపి
పదివేల యేండ్ల లోపల ధరాదేవత,
కనియెఱుంగని జగన్ముని వరుండు
అనుగుదమ్ములు కోరుకొను స్వరాజ్యార్థమై
పస్తుండి శుష్కించు పండుముసలి

ఆ॥ గోచిపాత గట్టుకొని జాతిమానంబు
నిలిపినట్టి ఖద్దరు నేతగాడు
విశ్వసామరస్య విజ్ఞాన సంధాత
కామిత ప్రదాత, గాంధి తాత! 1

సీ॥ విమత భూపతుల దోపిడి గుందుజాతిలో
దీపంబు బెట్టిన దినకరుండు
మానవత్వమును భూమండలంబున నెల్ల
చాటిన యాచార్య చక్రవర్తి

సత్యాగ్రహంబను శస్త్రచాలన విద్య
భువికి దెచ్చిన మహాపురుషమౌళి
నిమ్నజాతుల కంటి నీరంబు దుడిచియా
శ్వాసించు నిఱుపేద బాంధవుండు

ఆ॥ పండ్లు నూరుచున్న బహుమతంబులలోన
సహన విద్యనేర్పు సాధకుండు
భార్యబిడ్డలున్న ప్రత్యక్షదైవంబు
కామితప్రదాత, గాంధితాత. 2

శస్త్రచాలనవిద్య = ఆయుధము ప్రయోగించువిద్య
పురుషమౌళి = మానవోత్తముడు
నిమ్నజాతులు = తక్కువ కులస్థులు
నీరంబు = నీరు
ఆశ్వాసించు = ఓదార్చు
నిరుపేద = మిక్కిలిపేద
బాంధవుడు = చుట్టము
పండ్లు నూరుచున్న = ద్వేషించుచున్న
సహనము = ఓర్పు

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. 'బాపూజీ' పద్యపాఠాన్ని రాసినవారు ( )
అ) గురజాడ ఆ)రాయప్రోలు ఇ)జాషువా ఈ)మొల్ల

2. మన కామిత ప్రదాత ( )
అ) తిలక్ ఆ)గాంధీ ఇ)నెహ్రూ ఈ)పటేల్

3. గాంధీజీ నిరుపేదల పాలిటి ( )
అ) పెన్నిధి ఆ)జాతిరత్నం ఇ)శత్రువు ఈ)మిత్రుడు

4. 'శుష్కించు' అనే పదానికి అర్థం ( )
అ) కృశించు ఆ)బలియు ఇ)చెలిమి ఈ)వట్టిపోవు

5. గాంధీజీ శస్త్రచాలన విద్య ( )
అ) అహింస ఆ)సత్యాగ్రహం ఇ)శాంతి ఈ)హింస

**సమాధానాలు :** 1-ఇ, 2-ఆ, 3-ఆ, 4-అ, 5-ఆ.

## 10.06 మూలపాఠం -2

సీ॥ పోరుబందరు పురంబున బుట్టి గుజరాతు
సీమకు గౌరవశ్రీ ఘటించి
ఆబాల్యముగ సూనృతాలాపములు నేర్చి
సన్మార్గమున కాలుసాచినడచి

గౌరవశ్రీ = కీర్తిసంపదను
ఘటించుట = కూర్చుట
ఆబాల్యముగ = చిన్ననాటినుండి
సూనృతాలాపములు = సత్యాన్ని పలుకులు
పురము = పట్టణము
సీమ = భూమి
సన్మార్గము = మంచిత్రోవ, మంచిబాట

మూడులోకంబుల నోడింపజాలు చి
త్రంబైన నవ్వు సాధనము జేసి
మనుజుడైపుట్టి సంపాదింపగాలేని
సహనంబు పదిపుట్లు సంతరించి

తే॥ బలము గలిగిన గంపంత బలగముండి
వెతలపాలైన మాతృభారతిని జూచి
యెంత చింతించెనో సుంత హింసలేని
బవరమును లేపె శ్వేతభూపతులతోడ. 3

క॥ అనుగుం గస్తురిబా గీ
చిన గీటు దొలంగనట్టి చెలువ, మనసులో
మనసై, మెలంగ భారత
జనకత కనువైన గుణము సంపాదించెన్. 4

సీ॥ అతిథికి పరిచర్యలాచరించుటగాక
పాయఖానా శుభ్రపరచినాడు
నిష్కారణముగ, తన్నిన తెల్లదొరగుండె
నలిగిపో జిరునవ్వు నవ్వినాడు
అంతరాత్మకు భిన్నమైన పాపపులేశ
మేని ప్రాణాల బోనీయలేదు
తగవు దప్పినవాడు భగవంతుడేకాని
యురమిచ్చి యెదిరంచకుండలేదు

ఆ॥ తెలుపునలుపు వన్నె కులభేద పరమైన
సీమ పెద్దపులికి చెలిమి గరపి
భరత సుప్రతిష్ఠ బహుదేశములమీద
చల్లినాడు మాట చెల్లి తీర 5

*సహనము = ఓర్పు*
*పదిపుట్లు = అధికము (ఒక కొలమానము)*
*సంతరించు = సేకరించు*
*బలగము = బంధువర్గము*
*వెతలు = బాధలు*
*సుంత = కొంత*
*బవరము = యుద్ధము, కలవరము*
*శ్వేతభూపతులు = తెల్లదొరలు*
*అనుగుం = ప్రియమైన*
*చెలువ = స్త్రీ, భార్య*
*జనకత = తండ్రితనం, పితృత్వం, 'జాతిపిత' కావడానికి గల అర్హత*
*అతిథి = పిలువకుండానే వచ్చినవాడు*
*పరిచర్యలు = సేవలు*
*నిష్కారణము = కారణం లేకుండా*
*లేశము = కొద్ది, స్వల్పము*
*మేను = శరీరము*
*తగవు తప్పుట = న్యాయం తప్పటం*
*ఉరమిచ్చు = ఎదురొడ్డి, రొమ్ముచూపి*
*వన్నె = రంగు*
*చెలిమి = స్నేహం*
*గరపుట = నేర్పుట*
*సుప్రతిష్ఠ = మంచికీర్తి*

## పాఠగతప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. గుజరాతు సీమకు గాంధీజీ ఘటించినది ( )

అ) గౌరవశ్రీ ఆ)పద్మశ్రీ ఇ)శ్రీశ్రీ ఈ)విజయశ్రీ

2. గాంధీజీ పదిపుట్లు సంతరించుకొన్నది. ( )

అ) హింస ఆ)సహనం ఇ)శాంతి ఈ) ఈర్ష్య

3. గాంధీజీ గీచిన గీత దాటని మహిళ. ( )

అ) ఇందిర ఆ)దుర్గాబాయి ఇ)కస్తూర్బా ఈ)సరోజిని

4. తన్నిన తెల్లదొర గుండె నలిగిపోవునట్లు చేసినది ( )

అ) హింసించుట ఆ) అబద్ధమాడుట ఇ)గేలిచేయుట ఈ)చిరునవ్వు నవ్వుట

5. గాంధీజీ సీమపెద్దపులికి గరిపినది. ( )

అ) చెలిమి ఆ)శత్రుత్వం ఇ)సోదరభావం ఈ)శాంతి సందేశం

సమాధానాలు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 10.07 మూలపాఠం-3

సీ॥ సత్యాగ్రహ స్వర్ణశంఖంబు పూరించి
స్వాతంత్ర్య సమర బీజములు నాటి
సీమబట్టలు ధరించెడు పుట్టుభోగికి
చేనేత మగ్గాలు చేతికిచ్చి
దొరల చేజిక్కిన భారత సామ్రాజ్యంబు
నుపవాసముల చేత నూచి యూచి
స్వీయదేశీయ సిపాయి ఖైదీయౌట
గౌరవంబను సుద్దుగట్టిజేసి

ఆ॥ పొదలు మంచు కొండ మొదలు సేతువుదాక
భారతంబువెంట బరుగులెత్తి
జడుపుగిడుపు లేని శాంతి పటాలంబు
సిద్ధపరచె ధర్మబద్ధుడగుచు. 6

స్వర్ణ = బంగారు
పూరించు = ఊదు
సమరము = యుద్ధము
పుట్టుభోగి = పుట్టుకతో భోగియైన వ్యక్తి
సీమబట్టలు - పాశ్చాత్యులు
ఉపయోగించే బట్టలు
దొరలు - ఇంగ్లీషువారు
స్వీయదేశీయ = స్వదేశానికి చెందిన
సుద్దు = మాట, సూక్తి
మంచుకొండ = హిమాలయం
పటాలము = సైన్యము

క॥ ముద్ద తరుగయ్యె పాపము
ఖద్దరుచే సీమనేతగాంధ్రకు, గుండెల్
దద్దరిలె రాచవారికి
ఖద్దరు ముని మ్రింగరాని కబళంబనుచున్. 7

ముద్దతరుగయ్యె = తిండికి లోటయ్యింది
కబళంబు = ముద్ద
ఖద్దరు ముని = గాంధీజీ

నెమ్మేన = శరీరమున
కడగి = సంకల్పంతో, పూనుకొని
ఆస్తికుడు = దేవుడు, భగవంతుని నమ్మేవాడు, దేవుడున్నాడని నమ్మేవాడు
నాస్తికుడు = దేవుడు లేడనేవాడు
అంజలి = దోసిలి
కోలె = మొదలుకొని

సీ॥ ముసలమ్మ మొదలుగా పసిపాపవరకు ఖ
ద్దరు బట్ట నెమ్మేన దాల్చినారు
పాలకుడాదిగా బంట్రౌతు వరకు గాం
ధీటోపి ధరియించి తిరిగినారు
ధనికుండు కోలె, ముద్దకులేని పేదయు
కడగి సన్నని నూలు వడికినారు
ఆస్తికుండును వీరనాస్తికుండును గూడ
బాపూజీ కంజలి బట్టినారు

నామకము = పేరు
ఖండపంచకము = ఐదు ఖండములు (ఆసియా, ఆఫ్రికా, ఐరోపా, ఆస్ట్రేలియా, అమెరికా)
సీమశక్తులు = విదేశీశక్తులు
సీమ = ఇంగ్లండు

ఆ॥ గాంధి నామకంబు గాంధి సందేశంబు
మారుమూలలందు మారు మ్రోగె
ఖండ పంచకమును గౌగిలించినవాని
సీమశక్తులేమి సేయగలవు? 8

## పాఠగత ప్రశ్నలు-3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. దేశస్వాతంత్ర్యానికి గాంధీజివాడిన ఆయుధం ఏది? ( )

అ)కత్తి ఆ)ధనుర్బాణాలు ఇ)గద ఈ)సత్యాగ్రహం

2. గాంధీజీ సిద్ధపరచిన సైన్యం ఏది? ( )

అ) శాంతిపటాలం ఆ)వైమానికదళం ఇ) అశ్వికదళం ఈ)కాల్బలం

3. పుట్టుభోగి చేతికి గాంధీ ఏమిచ్చాడు? ( )

అ) స్వర్ణశంఖం ఆ)పీతాంబరాలు ఇ)చేనేత మగ్గాలు ఈ)తుపాకీ

4. సీమనేతగాండ్రకు ముద్దతరుగగుటకు కారణం. ( )

అ)మిల్లువస్త్రం ఆ)ఖద్దరు ఇ)చేనేత గుడ్డలు ఈ)సిల్కు వస్త్రాలు

5. ఆస్తికులు, నాస్తికులు గాంధీజికి పట్టినది ( )

అ) ధివిటీ ఆ)గొడుగు ఇ)అంజలి ఈ)కాకా

**సమాధానాలు :** 1-ఈ, 2-అ, 3-ఇ, 4-అ, 5-ఇ.

## 10.08 మూలపాఠం-4

క॥ లాలాలజపతిరాయ్, మో
తీలాల్ నెహురూ, తిలక్కు, దేశాయి, పటేల్
మాళవ్య ప్రభృతి ప్రముఖులు
మౌళిం దాలిచిరి గాంధి మహితోద్యమమున్ 9

తే॥ ఉప్పు సత్యాగ్రహంబున కుత్సహించి
కట్టి మోపున జలధికి గదలునాడు
శాంత గంభీర భంగ హస్తములు సాచి
యంజలి ఘటించె బాపూజి కబ్ధిరాజు. 10

తే॥ ప్రొద్దు గ్రుంకని సామ్రాజ్యభూతి గలిగి
సీమరాజుల చిరకాల సింహపీఠి
నొక్కముసలయ్య యుఱ్ఱూతలూచసాగె
ఆత్మశక్త్యున్నతులకు ప్రాయంబులేదు 11

ఉ॥ చెప్పుల కాళ్ల తోడ జని సీమనృపాలుని సౌధసీమలో
గొప్పగ గౌరవింపబడి కూరిచినాడు యశస్సుజాతికిన్
దుప్పటి దుడ్డుగఱ్ఱగల తోరపు వృద్ధుడు గాంధి, యిండియా
తిప్పలు దీర్పబుట్టిన యతిర్షభుడంచు నుతించె దేశముల్ 12

తే॥ పూర్వ పశ్చిమ గోళాలు మోకరించి
యే మహావ్యక్తి కొగి నమస్కృతులు సలిపె
నట్టి బాపూజీ మనమధ్య బుట్టుకతన
సభ్యతాస్ఫూర్తి భరత వర్షమునకమరె 13

ప్రభృతి = మొదలైన
ప్రముఖులు = గొప్పవారు
మౌళి = తల
మహిత = గొప్ప
జలధి = సముద్రము
భంగహస్తములు = కెరటాలనే చేతులు
అంజలి = నమస్కారము
అబ్ధి = సముద్రము

సామ్రాజ్యభూతి = సామ్రాజ్య సంపద
పొద్దుగ్రుంకని సామ్రాజ్యభూతి = రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య లక్ష్మి
ఆత్మశక్తి = మానసిక బలము
ప్రాయము = వయసు
ఉర్రూతలూరించుట = ఉత్సాహపరచుట
సీమనృపాలుడు = ఆంగ్లరాజు
తోరపు = అధికమైన, మిక్కిలినిండైన
యతిర్షభుడు = యతి శ్రేష్ఠుడు
(యతి = యోగి)
నుతించు = పొగడు
మోకరించి = సాగిలపడి
పూర్వ = తూర్పు
ఒగిన్ = వరుసగా
నమస్కృతులు - వందనాలు
కతన - కారణంగా
యశస్సు = కీర్తి
భరతవర్షము = భారతదేశము

## పాఠగత ప్రశ్నలు-4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. బాపూజీ అహింసాయుద్ధాన్ని ఎవరితో చేశాడు? ( )

అ) శ్వేతభూపతులతో ఆ)మహమ్మదీయులతో ఇ)జార్‌చక్రవర్తితో ఈ)చైనీయులుతో

పదాలు లేని అందమైన రచన - చిత్రం.

2. సీమనృపాలుని సౌధంలోకి గాంధీజీ ప్రవేశించినది ( )

అ) బూట్లతో ఆ) చెప్పులతో ఇ) మాటలతో ఈ) ఉటెలతో

3. ఉప్పుసత్యాగ్రహానికి కదిలిన గాంధీజీకి అంజలి పట్టినది ( )

అ) ఆంగ్లేయులు ఆ)ప్రజలు ఇ)ఫ్రెంచివారు ఈ)అబ్ధిరాజు

4. సీమరాజుల చిరకాల సింహపీఠిని ఉఖ్ఖాతలూగించినవారు ( )

అ)రష్యన్లు ఆ)సుభాష్‌చంద్రబోస్ ఇ)డచ్చివారు ఈ)ముసలివాడైన గాంధీ

5. ఆత్మశక్త్యున్నతులకు ఉండకూడనిదిగా గాంధీ నిరూపించినది ( )

అ) ధనము ఆ) దారిద్ర్యము ఇ)ప్రాయము ఈ)అజ్ఞానము

**సమాధానాలు :** 1-అ, 2 - అ, 3 - ఈ, 4 - ఈ, 5 - ఇ.

## 10.09 తాత్పర్యాలు - కీలకభావనలు - విశేషాంశాలు

### ఒకటో పద్యం

గాంధీజీ భారతదేశంలోని వజ్రాలరాశి కంటే అధికంగా తూగేవాడు. నవరత్నాల్లో ఎక్కువ విలువగలిగినది వజ్రం. వజ్రాల రాశికన్నా కూడా ఎంతో విలువైనటువంటి వాడు గాంధీ అని కవి భావం. అణువణువునా తనలో దయాగుణాన్ని నింపుకున్నవాడు. తనజాతి సోదరులు కోరుకుంటున్న (ఆశించిన) స్వరాజ్యంకోసం తాను నిరశన వ్రతం పూని (వస్తులుండి, ఉపవాసముండి) శరీరాన్ని కృశింప చేసుకున్నట్టి పండుముసలి. తాను గోచిపాత కట్టినా (అంగవస్త్రాన్ని మాత్రమే ధరించి) భరతజాతి అభిమానాన్ని నిలబెట్టినవాడు గాంధీజీ. ప్రపంచానికి సమరసభావనను అందించినవాడు. మనకు మనమందరం కోరుకున్న స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు గాంధీజీ.

### రెండో పద్యం

రాజ్యకాంక్షతో దేశాన్ని ఆక్రమించుకున్న ఇతర (విభిన్న) మతస్థుల పరిపాలనలో దోపిడీకి గురై బాధపడుతున్న భరతజాతికి వెలుగును ప్రసాదించిన సూర్యుడు. భూమండలమంతా మానవతావిలువలను చాటిచెప్పిన పురుషోత్తముడు. సత్యాగ్రహమనే గొప్ప ఆయుధాన్ని ప్రయోగించే విద్యను విశ్వానికి బోధించిన ఆచార్యవర్యుడు. దళితజాతులవారి దుఃఖాలను కడదేర్చి వారికి ఓదార్పును కలిగించిన ఉదాత్తుడు. నిరుపేదలకు బంధువు (చుట్టము). పరస్పర ద్వేషభావంతో రగిలిపోతున్న మతాలకు పరమత సహనవిద్యను నేర్పిన బాంధవుడు. గాంధీ భార్యాబిడ్డలున్నట్టి ప్రత్యక్ష దైవం. మన కోర్కెలను నెరవేర్చినవాడు బాపూజీ.

**మూడో పద్యం**

గాంధీజీ పోరుబందరులో పుట్టిన కారణంగా గుజరాత్ రాష్ట్రానికే గౌరవం లభించింది. చిన్ననాటి నుంచీ సత్యాన్నే పలకడం నేర్చుకుని సత్ప్రవర్తనను అలవర్చుకున్నవాడు. మంచి మార్గంలో నడుస్తూ ముల్లోకాలనూ జయింపగలిగినట్టి చిత్రమైన చిఱునగవును సాధన చేసినవాడు. మానవుడు సాధించలేని సహనశీలతను ఎంతో ఎక్కువగా సంపాదించుకున్నవాడు. చేవగలిగిన బలగముండీ కష్టాలపాలైన దేశమాత భారతిని చూసి విచారించి రవ్వంత కూడా హింసలేని యుద్ధాన్ని అంటే అహింసా యుద్ధాన్ని ఆంగ్లపరిపాలకులతో సాగించాడు.

**నాల్గో పద్యం**

ప్రియమైన కస్తూరిబా తాను గీచిన గీతదాటనట్టి భార్యయై తన మనసులో మనసులాగా మెలిగేది కావడం వలన భరతజాతికి తండ్రి (పితృ) స్థానాన్ని పొందగలిగిన అర్హతను సంపాదించుకోగలిగాడు గాంధీజీ.

**ఐదో పద్యం**

గాంధీ అతిథులకు సేవచేయడమే కాక వారుపయోగించిన పాయఖానాను (మరుగుదొడ్డి) స్వయంగా పరిశుభ్రపరిచేవాడు. వర్ణాహంకారంతో నిష్కారణంగా తనను తన్నిన తెల్లదొరల హృదయం నేరభావంతో పశ్చాత్తాపంతో చితికి పోయేటట్టు చిరునవ్వు నవ్వాడు. తన అంతరాత్మ సాక్షికి వ్యతిరేకంగా (భిన్నంగా) ఏ చిన్నపాపాన్నీ కూడ జరుగనిచ్చేవాడు కాదు అధర్మాన్ని చేసినవాడు సాక్షాత్తూ భగవంతుడే అయినాసరే ఎదిరించకుండా ఉండేవాడుకాదు. తెలుపునలుపు అన్న వర్ణభేదం, కలిగిన సీమదొరలకు స్నేహభావాన్ని నేర్పి భారతదేశ ఖ్యాతిని దేశదేశాల్లో వ్యాపింపచేశాడు.

**ఆరోపద్యం**

గాంధీ సత్యాగ్రహమనే సమరశంఖాన్ని పూరించి భారతీయుల హృదయాల్లో స్వాతంత్ర్య సమర బీజాలు (విత్తనాలు) నాటాడు. సీమబట్టలు అంటే విదేశవస్త్రాలు కట్టే భాగ్యవంతులు కూడా స్వయంగా చేనేత బట్టలను నేసి కట్టుకునేటట్లు చేశాడు. బ్రిటిష్ ప్రభుతకు చేజిక్కిన భారత సామ్రాజ్యాన్ని తన నిరాహార దీక్షలతో గడగడ లాడించాడు. స్వదేశీ సిపాయీలు స్వాతంత్ర్యం కోసం జైలు కెళ్లడం గౌరవప్రదమైనదనే మాటను రూఢిపరిచాడు. హిమాలయాల నుండి సేతువు వరకూ (ఆసేతుహిమాచలం) అంటే భారతదేశంలోనున్న ప్రజలందరూ తనవెంట నిర్భయంతో రాగా శాంతి సైన్యాన్ని సంసిద్ధపరచాడు.

**ఏడోపద్యం**

గాంధీజీ నడిపిన ఖద్దరు ధారణోద్యమం వలన సీమనేతగాళ్లకు రాబడి పోయింది. గాంధీవలన తమకు ముప్పుతప్పదనే భయంతో ఆంగ్ల ప్రభుత్వం గుండెలు గుభిల్లుమన్నాయి.

**ఎనిమిదోపద్యం**

గాంధీ ప్రభావంతో ముసలమ్మలు మొదలుకొని పసిపాపల వరకు ఖద్దరే కట్టసాగారు. యజమాని-సేవకుడు అన్న భేదం లేకుండా అందరూ గాంధీటోపీని ధరించారు. ధనిక-పేద అన్న తేడాలెంచక సన్నని నూలును వడికారు. ఆస్తికులూ, నాస్తికులూ కూడా బాపూజీకి నమస్కరించేవారు. మారుమూల పల్లెల్లో కూడా గాంధీపేరు, గాంధీ సందేశము మార్మోగాయి.

**తొమ్మిదోపద్యం**

లాలాలజపతిరాయ్, మోతీలాల్ నెహ్రూ, తిలక్, దేశాయ్, వల్లభాయ్‌పటేల్, మదన్‌మోహన్ మాలవ్యా వంటి ఆనాటి ప్రముఖ దేశనాయకులందరూ గాంధీజీ మహోద్యమాన్ని తలదాల్చి ఆయనకు అనుచరులయ్యారు.

**పదోపద్యం**

బాపూజీ ఉప్పు సత్యాగ్రహాన్ని చేయబూని సముద్రతీరానికి తరలివెళ్ళగా సముద్రుడే తన కెరటాలు అనే చేతులతో ఆహ్వానించి నమస్కరించాడట. అంటే గంభీరుడైన సముద్రుడుకూడా ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాల నడుమలో ఉంచి గాంధీజీ వ్యక్తిత్వానికి వినమ్రుడయ్యాడు.

**పదకొండో పద్యం**

తూర్పు పడమర దేశాలలో బ్రిటిష్‌వారి సామ్రాజ్యం విస్తరించి ఉన్న కారణంగా అది ప్రొద్దుగుంకడం అంటే సూర్యాస్తమయమనేదే లేనటువంటిది. అటువంటి సామ్రాజ్య సంపద కలిగినట్టి బ్రిటిష్‌వారి సింహాసనాన్ని గాంధీజీ ఆత్మశక్తిచేత బాగా కదలిపోయేటట్లు చేశాడు.

**పన్నెండో పద్యం**

నిరాడంబరంగా ఆకు చెప్పుల కాళ్ళతో వెళ్ళినా బ్రిటిష్‌రాణి రాజసౌధంలో గాంధీగారు గొప్ప గౌరవాదరాలను పొందారు. భరతజాతికి కీర్తి ప్రతిష్ఠలను చేకూర్చారు. దేశమాత కష్టాలను కడతేర్చడానికి గాను పుట్టిన ఋషి వంటివాడు గాంధీ అంటూ దేశదేశాలూ పొగిడాయి.

**పదమూడోపద్యం**

సర్వప్రపంచం వినమ్రభావంతో నమస్కరించిన మహావ్యక్తే బాపూజీ. ఆయన జన్మించిన కారణంగా భారతదేశానికి గొప్పగౌరవం కలిగింది.

## 10.10. కొన్ని పద్యాలకు ప్రతిపదార్థాలు

ఉ. చెప్పులకాళ్ళతోడజని సీమ నృపాలుని సౌధసీమలో
గొప్పగ గౌరవింపబడి కూరిచినాడు యశస్సు జాతికిన్
దుప్పటి దుడ్డుకఱ్ఱగల తోరపు వృద్ధుడు గాంధి. యిండియా
తిప్పలు దీర్ప బుట్టిన యతిర్షభుడంచు నుతించె దేశముల్.

దుప్పటి = కండువా

దుడ్డుగఱ్ఱగల = చేతికఱ్ఱను (దొడ్డుచేతికఱ్ఱను) కల్గిన

తోరపు వృద్ధుడు = మిక్కిలి ముసలి

గాంధి = గాంధీజీ

చెప్పులకాళ్ళతోడజని = చెప్పులు వేసుకొన్నకాళ్ళతో వెళ్ళి

సీమనృపాలుని = విదేశీరాజు యొక్క

సౌధసీమలో = భవన ప్రాంతంలో (భవనంలో)

గొప్పగ గౌరవింపబడి = గొప్ప గౌరవాన్ని పొంది

యశస్సు = కీర్తిని

జాతికిన్ = జాతికి (భరతజాతికి)

కూరిచినాడు = సంపాదించాడు, తెచ్చిపెట్టాడు

యిండియా = భారతదేశపు

తిప్పలు = కష్టాలు

తీర్పబుట్టిన = తీర్చుటకై జన్మించిన

యతిర్షభుడు అంటు = యతులలో (మునులలో) శ్రేష్ఠుడనుచు

దేశముల్ = దేశదేశాలు (పలుదేశాలు)

నుతించె = పొగిడినాయి, కీర్తించాయి

## 10.11 పాఠగత వ్యాకరణాంశాలు

### అ. సంధులు

నిలిపిన + అట్టి - నిలిపినట్టి - అత్వసంధి

ఎదిరించక + ఉండలేదు - ఎదిరించకుండలేదు - అత్వసంధి

భరతవర్షంబు + ఈను - భరతవర్షంబీను - ఉత్వసంధి

మనసు + ఐ - మనసై - ఉత్వసంధి

పండ్లునూరుచు + ఉన్న - పండ్లునూరుచున్న - ఉత్వసంధి

చిత్రంబు + ఐన - చిత్రంబైన- ఉత్వసంధి

పాలకుడు + అదిగా - పాలకుడాదిగా- ఉత్వసంధి

పరిచర్యలు + అచరించుటగాక -పరిచర్యలాచరించుటగాక- ఉత్వసంధి

స్వరాజ్య + అర్థమై - స్వరాజ్యార్థమై - సవర్ణదీర్ఘసంధి

సత్య + అగ్రహము - సత్యాగ్రహము - సవర్ణదీర్ఘసంధి

సూనృత + ఆలాపములు - సూనృతాలాపములు- సవర్ణదీర్ఘసంధి

మహిత + ఉద్యమము -మహితోద్యమము - గుణసంధి

ప్రతి + అంగాన - ప్రత్యంగాన - యణాదేశసంధి

ప్రతి + అక్షము - ప్రత్యక్షము - యణాదేశసంధి

శక్తి + ఉన్నతులు - శక్త్యున్నతులు - యణాదేశసంధి

సత్ + మార్గము - సన్మార్గము - అనునాసిక సంధి

జగత్ + ముని - జగన్ముని - అనునాసిక సంధి

దాస్యము + చేయు - దాస్యముసేయు - గసడదవాదేశసంధి

కాలు + చాచి - కాలుసాచి - గసడదవాదేశసంధి

హస్తములు + చాచి - హస్తములుసాచి - గసడదవాదేశసంధి

దీపంబున్ + పెట్టిన - దీపంబుబెట్టిన - సరళాదేశసంధి

అనుగు + తమ్ములు - అనుగు దమ్ములు - సరళాదేశసంధి

సాధనమున్ + చేసి - సాధనముజేసి - సరళాదేశసంధి

చేన్ + చిక్కి - చేజిక్కి - సరళాదేశసంధి

పురంబునన్ + పుట్టి - పురంబున బుట్టి - సరళాదేశసంధి

పాపము + లేశము - పాపపు లేశము - పుంప్వాదేశసంధి

నెఱి + మేను - నెమ్మేను - ప్రాతాదిసంధి

**ఆ. సమాసాలు**

గుజరాతుసీమ - గుజరాతు అనే పేరుగల ప్రదేశం - సంభావనాపూర్వపదకర్మధాయ సమాసం

దక్షిణాఫ్రికా ఖండము - దక్షిణాఫ్రికా అనే పేరు గల ఖండము - సంభావనాపూర్వపద కర్మధారయం

భరతవర్షము - భరతమను పేరు గల వర్షము - సంభావనాపూర్వపదకర్మధారయ సమాసం

సత్యాగ్రహస్వర్ణశంఖం - సత్యాగ్రహమను స్వర్ణ శంఖం - రూపక సమాసం

దయాభూతి - దయయను భూతి - రూపక సమాసం

అనుగుదమ్ములు - అనుగైన (ప్రియమైన) తమ్ములు - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

శ్వేతభూపతులు- శ్వేతవర్ణులైన భూపతులు (రాజులు) - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

తెల్లదొరలు - తెల్లనైన దొరలు - విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం

స్వర్ణశంఖము - స్వర్ణపుదైన శంఖము - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

పసిపాప - పసిదైన పాప - విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం

పదివేల యేండ్లు - పదివేల సంఖ్యగల ఏండ్లు - ద్విగుసమాసం

మూడుమూర్తులు - మూడు సంఖ్యగల మూర్తులు - ద్విగుసమాసం

పదిపుట్లు - పది సంఖ్యగల పుట్లు - ద్విగుసమాసం

మూడులోకములు - మూడు సంఖ్యగల లోకములు - ద్విగుసమాసం

పవిత్రస్వరూపి - పవిత్రమైన స్వరూపం కలవాడు - బహువ్రీహి సమాసం

భార్యాబిడ్డలు - భార్యయు, బిడ్డయు - ద్వంద్వ సమాసం

సతీసుతులు - సతియు, సుతుడును - ద్వంద్వ సమాసం

**ఇ. జాతీయాలు**

| | | |
|---|---|---|
| దీపంపెట్టు | - | వెలుగునిచ్చు, సాయంచేయు |
| పదిపుట్లు | - | విశేషంగా |
| పండ్లునూరు | - | కోపాన్ని ప్రదర్శించు |
| గంపంత బలగం | - | చాలామంది బంధువులు |
| ఉరమిచ్చి ఎదురించు | - | గుండెచూపి ఎదురు నిలుచు |
| గుండెనలిగిపోవుట | - | విచారము కల్గుట |
| బీజము నాటు | - | ప్రారంభించుట |
| మ్రింగరాని కబళము | - | ఇముడ్చుకోలేని విషయం, మింగలేని ముద్ద |
| అంజలిబట్టు | - | ప్రార్థించు |
| మారుమ్రోగు | - | దద్దరిల్లు |
| ఉబ్బుతలూచు | - | ప్రోత్సహించు, ఉరకలుపెట్టు |
| మోకరించు | - | నమస్కరించు |

| | | |
|---|---|---|
| పుట్టుభోగి | - | భోగములనుభవించినవాడు, గొప్ప సంపన్నుడు |
| దారిద్ర్యం తాండవించు | - | ధనంలేకపోవు, బీదతనం కన్పట్టు |
| గుండెలు దద్దరిల్లు | - | భయంకల్గు |
| కంటినీరుతుడిచు | - | ఓదార్చు |
| మనసులో మనసై | - | ఒకటిగా అయి |

**జంటపదాలు :**

ఊచియూచి

జడుపుగిడుపు

**ఈ. వ్యతిరేకార్థబోధక పదాలు**

| | | |
|---|---|---|
| ఆస్తికుడు | x | నాస్తికుడు |
| ధనికుడు | x | నిరుపేద |
| హెచ్చు | x | తగ్గు |
| సహనము | x | అసహనము |
| ప్రత్యక్షము | x | పరోక్షము |
| గౌరవము | x | అగౌరవము |
| సూనృతము | x | అనృతము |
| సన్మార్గము | x | దుర్మార్గము |
| అహింస | x | హింస |
| చెలిమి | x | వైరం |
| ధర్మం | x | అధర్మం |
| స్తుతించు | x | నిందించు |

**ఉ. అలంకారాలు:**

కామిత ప్రదాత - గాంధీతాత - అంత్యానుప్రాసాలంకారం

## 10.12 సామాన్య వ్యాకరణాంశాలు

### సమాసం

మనం పదాలద్వారా భావాలను ప్రకటిస్తాం. కొత్త భావాన్ని చెప్పవలసి వస్తే కొత్త పదాలను సృష్టించుకొని వాడతాం. ఇది మనకు తెలియకుండా జరిగి పోతూ ఉంటుంది. ఇటువంటి ప్రయత్నంలో భాగంగా కొన్నిపదాలను కలిపి ఒక కొత్త పదాన్ని సృష్టించటం కూడా ఉంటుంది.

ఉదాహరణకు పువ్వు అంటే ఏపువ్వైనా కావచ్చు. మల్లె పువ్వు అనగానే ఒక ప్రత్యేకమైన పువ్వు అవుతుంది. మల్లె అంటే పువ్వుల్లో ఒకప్రత్యేకమైన జాతి అని మనకు తెలుసు. బొండు మల్లె అంటే మల్లెల్లో ఒక ఉపజాతి లేదా ఒక విభాగం అని చెపుతాం. ఇలాగే మరో ఉదాహరణ చూద్దాం. పండు అంటే ఏ పండు అయినా కావచ్చు. అరటి పండు అంటే ఒకప్రత్యేకమైన పండు అని మనకు తెలుసు. పండుటాకు అంటే అది వేరు. పండిపోయి రేపోమాపో రాలిపోయే ఆకు అని చెపుతాం. పువ్వు, పండు వంటివాటిని ఒకొక్క పదంగా వాడినట్లే మల్లెపువ్వు, అరటి పండు వంటి వాటిని కూడా ఒకొక్క పదంగా వాడతాం. ఇలా పదాలను సృష్టించుకొని వాడటం భాషలో సహజంగా జరుగుతూ ఉంటుంది. ఇలా కొన్ని పదాలు విడిగా ఉన్నప్పుడు ఒక అర్థం కలిగి ఉండి, అవి ఒకదానితో ఒకటి కలిసి ఒక కొత్త అర్థం ఇస్తూ మరో పదంగా ఏర్పడితే దానిని సమాసం అంటారు.పై ఉదాహరణల్లో మల్లె పువ్వు, బొండుమల్లె, అరటి పండు, పండుటాకు అనేవి సమాసాలు.

**2. కింది వాక్యాలను గమనించండి**

- ఆయనకు గురుభక్తి ఎక్కువ.
- చాలామందికి కీర్తి కాంక్ష ఉంటుంది.
- మాకు దొంగ భయం లేదు.
- మా శారద బాగా పాడుతుంది.
- మనం తెల్లకాగితాల మీద రాస్తాం.
- తల్లిదండ్రులను గౌరవించాలి.
- మీ కరకమలాలతో దీనిని ప్రారంభించండి.

పై వాక్యాలలో కింద గీతలున్న పదాలను వివరంగా చెప్పవలసి వస్తే ఈ విధంగా చెపుతాం.

| | |
|---|---|
| 1. గురుభక్తి | గురువు పట్ల (యందు) భక్తి |
| 2. కీర్తి కాంక్ష | కీర్తి పట్ల (అందు) కాంక్ష |
| 2. దొంగ భయం | దొంగ వలన భయం |
| 4. మా శారద | మాకు సంబంధించిన శారద  మా యొక్క శారద |
| 5. తెల్ల కాగితాలు | తెల్లగా ఉండే కాగితాలు |
| 6. తల్లిదండ్రులను | తల్లిని తండ్రిని |
| 7. కరకమలాలు | కమలాలవంటి కరములు |
| | (కమలం = తామరపువ్వు; కరము = చెయ్యి) |

ఈ వాక్యాలలో కింద గీతలుంచిన భాగాన్ని తొలగించి చూడండి. అప్పుడు ఆ పదాలను కుదించి వాక్యంలో ప్రయోగించినట్లు తెలుస్తుంది. ఇలా వివరణ రూపంగా ఉండే పదాలలో

కొంత భాగాన్ని లోపింప జేయగా ఏర్పడిన పద బంధాన్ని సమాసం అంటారు. అంటే ఎక్కువ మాటల్లో చెప్పే భావాన్ని కొద్ది మాటల్లో ఇమడ్చడమే సమాసం.

పై వాక్యాలలో ఉన్న సమాసాలను ఒకసారి పరిశీలించండి. సాధారణంగా ఇటువంటివి రెండేసి పదాల కూర్పులుగా ఉంటాయి. కావ్య భాషలో రెండేసి పదాలకు పరిమిత మైన సమాసాలతో పాటు రెండింటికి మించిన పదాలతో ఏర్పడిన సమాసాలు కూడా ఉంటాయి.

సమాసంలో ఉండే మొదటి పదాన్ని పూర్వపదం అని తర్వాత పదాన్ని ఉత్తరపదం అని అంటారు. సమాసం అర్థాన్ని తెలియజేసే లేదా వివరించి చెప్పే వాక్యాన్ని విగ్రహ వాక్యం అంటారు.

**సమాసాల్లో భేదాలు**

**అ) తత్పురుష సమాసం**

'దేశసేవ' అంటే దేశం కోసం సేవ అని కదా అర్థం. ఈ సమాసాన్ని వాక్యం లో ప్రయోగిస్తే ఇలా అర్థం చేసుకుంటారు. మనం దేశసేవ చెయ్యాలి' అనే వాక్యంలో మనం చెయ్య వలసింది సేవ, దేశం కాదు, ఇలాగే అవు పాలు శ్రేష్ఠమైనవి అంటే శ్రేష్ఠమైనవి పాలు, అవుకాదు. గుణహీనునికి గౌరవం ఉండదు అంటే గౌరవం ఉండనిది గుణహీనునికి గానీ గుణానికి కాదు. అయనకు నీటి గండం ఉంది. అంటే అయనకు ఉన్నది గండం కాని నీరు కాదు. నల్ల అవు నీళ్ళు తాగుతోంది అంటే నీళ్ళు తాగేది అవుకాని నల్ల కాదు. ఇలా ఈ సమాసాలలో రెండో పదం వలనే వాక్యార్థం నిర్ణయమవుతోంది. ఇలా ఉత్తరపదం అర్థం ప్రధానమైన సమాసాల్లో రెండు భేదాలున్నాయి.

'దేశసేవ' అనే సమాసంలో దేశానికి సేవ అనేది మనం చెయ్యవలసినపని. అవుపాలు అనే సమాసంలో అవు ఇచ్చిన పాలు. గుణహీనుడు అనే సమాసంలో గుణాలు అనేవి కొన్ని లక్షణాలు అవి లేనివాడు హీనుడు. నీటి గండం అనే సమాసంలో నీటితో గండం ఒక వ్యక్తికి ఉంటుంది. ఇలా సమాసంలోని పదాలు వేరు వేరు అధారాలు కలవి అయితే దానిని తత్పురుష సమాసం అంటారు.

| సమాసం | విగ్రహవాక్యం |
|---|---|
| నెల తాల్పు | నెలనుధరించినవాడు (నెల = చంద్రుడు) |
| జడధారి | జడను ధరించినవాడు (ముని) |
| కనకాభిషేకం | కనకంతో అభిషేకం (బంగారు నాణేలతో ) |
| విద్యానిపుణుడు | విద్య చేత నిపుణుడు |
| అవు గడ్డి | అవు కోసం గడ్డి (కోసం కొరకు) |
| ధనాశ | ధనం కోసం అశ |

| | |
|---|---|
| వివేక భ్రష్టుడు | వివేకంనుంచి భ్రష్టమైనవాడు |
| పదవీ చ్యుతుడు | పదవి నుండి చ్యుతమైనవాడు (చ్యుతం జారిపోవడం) |
| మామాట | మాయొక్కమాట (మేము చెప్పేమాట) |
| గ్రామాధికారి | గ్రామానికి అధికారి (సంబంధించిన, యొక్క) |
| కావ్యనాయకుడు | కావ్యమునందలి నాయకుడు (కావ్యంలో నాయకుడు) |
| శిలాక్షరాలు | శిలయందు అక్షరాలు (శిలమీద చెక్కిన అక్షరాలు) |

**అ. కర్మధారయ సమాసం**

తెల్ల అవు అనే సమాసంలో తెలుపు గుణం ఆవుని అంటి పెట్టు కొని ఉంటుంది. వేరుగా ఉండదు. ఇలాగే మంచి నీళ్లు అనే సమాసంలో మంచి అనే లక్షణాన్ని నీటినుండి వేరుగా చూపలేం. ఇలా సమాసంలోని పదాలకు ఆధారం ఒకటే అయితే ఆ సమాసాన్ని కర్మధారయ సమాసం అంటారు. అంటే సమాసంలోని రెండు పదాల భావాలూ ఒకే పదం మీద నిలచి ఉంటాయన్న మాట.

(అ) నల్ల ఆవు అనే సమాసంలో నల్ల అనేపదం ఆవు లక్షణాన్ని తెలుపుతుంది. అంటే ఆవు గురించిన ఒక విశేషాన్ని తెలియజేస్తుంది. కాబట్టి ఆపదాన్ని విశేషణం అంటారు. ఆవు అనే పదం అలక్షణంకలది. అంటే విశేషం కలది, కాబట్టి అపదాన్ని విశేష్యం అంటారు. అలా విశేషణ విశేష్యాలకు అయ్యే సమాసం కర్మధారయ సమాసం.

**కింది సమాసాలను గమనించండి**

**విశేషణపూర్వపదకర్మధారయ సమాసం**

| సమాసం | | విగ్రహవాక్యం |
|---|---|---|
| ఉదా: ప్రియభాషల | → | ప్రియమైన భాషలు |
| కఠోరవాక్యములు | → | కఠోరమైన వాక్యాలు |
| వృద్ధకపోతం | → | వృద్ధ మైనకపోతం |
| తెల్లని పాలు | → | తెల్ల నైనపాలు |

ఈ పై సమాసాల్లో విశేషణం పూర్వపదం గానూ విశేష్యం ఉత్తరపదం గానూ ఉన్నాయి. సాధారణంగా కర్మధారయసమాసాలు ఇలాగే ఉంటాయి. వీటిని విశేషణ పూర్వపద కర్మధారయ సమాసాలంటారు.

**విశేషణోత్తరపదకర్మధార సమాసం**

కొన్ని సమాసాలు 'కపోత వృద్ధం' (వృద్ధమైనకపోతం) వంటి నిర్మాణాన్ని కలగి ఉంటాయి. అంటే విశేష్యం పూర్వపదంగానూ విశేషణం ఉత్తర పదం గానూ ఉంటాయి. ఈ సమాసంలో కపోతం విశేష్యం. వృద్ధం విశేషణం. ఇటు వంటి సమాసాలను విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసాలంటారు.

**విశేషణ ఉభయ పదకర్మధార సమాసం:**

కొన్ని సమాసాల్లో రెండు పదాలు విశేషణాలే ఉంటాయి. ఉదాహరణ: సరసమధురం- (సరసమైనది మధురమైనది) శీతోష్ణం - (శీతల మైనది ఉష్ణమైనది) (శీతం చల్లని; ఉష్ణం వేడి) ఇటువంటి వాటిని విశేషణ ఉభయ పద కర్మధారయ సమాసాలంటారు.

**ఉపమాన పూర్వపదకర్మధారయ సమాసం:**

కొన్ని కర్మధారయ సమాసాల్లో విశేషణం స్థానంలో ఉపమానం ఉంటుంది. ఒక వస్తువును దేనితో పోలుస్తామో దానికి ఉపమానం అని పేరు ఉదా : తేనెపలుకులు (తేనెవంటి పలుకులు) ఇక్కడ పలుకులకు (మాటలు) తేనెతో పోలిక. అందువల్ల తేనె ఉపమానం. ఇలాగే చిగురుకేలు (చిగురువంటి కేలు) లో చిగురు ఉపమానం (కేలు చెయ్యి).

**ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం:**

చరణ కమలాలు (కమలాల వంటి చరణాలు), పాదపద్మాలు (పద్మాల వంటి పాదాలు), ముఖపద్మం (పద్మం వంటి ముఖం) మొదలైన సమాసాల్లో కూడా విశేషణానికి బదులు ఉపమానం ఉంది. పై సమాసాల్లో ఉపమానం పూర్వపదంగా ఉంటే వీటిలో ఉత్తర పదంగా ఉంది. ఉత్తరపదంగా ఉంది కనుక ఇవి ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసాలని అంటారు.

**సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం:**

నిమ్మకాయ, కొబ్బరి చెట్టు, గోదావరినది, నన్నయభట్టు, భారతదేశం, వేమారెడ్డి, సింగమనాయుడు వంటి సమాసాలు చాలా ఉంటాయి. ఇవి కూడా కర్మధారయ సమాసాలే. వీటిలో పూర్వ పదాలను పేర్లుగానూ, ఉత్తరపదాలను జాతివాచకాలుగానూ గుర్తించగలం. పేరు అంటే సంజ్ఞ. సంజ్ఞను సంభావన అంటారు, అందు చేత ఈ సమాసాలను సంభావనా పూర్వపద కర్మధారయ సమాసాలంటారు.

**అవధారణాపూర్వపదకర్మధారయ సమాసం (లేదా) రూపక సమాసం:**

"అయనకు శిష్యసంపద ఎక్కువ" అనే వాక్యంలో 'శిష్యసంపద' అనేది కర్మధారయ సమాసం. ఈ వాక్యానికి అయనకు 'శిష్యులనే సంపద' ఎక్కువ అని అర్థం. ఈ వాక్యంలో శిష్యులకు సంపదకు భేదం లేదు శిష్యుల గురించి ఏం చెపుతున్నామో అది ఉపమేయం. దేనితో పోల్చామో అది ఉపమానం. ఇచ్చట శిష్యులను సంపదతో పోల్చాం. ఇక్కడ శిష్యులు ఉపమేయం. సంపద ఉపమానం. ఇలా ఉపమాన, ఉపమేయాలకు అభేదాన్ని కల్పించి సమాసంగా చెపితే దానిని రూపక సమాసం అంటారు. దీనికి అవధారణా పూర్వపద కర్మధారయ సమాసం అని మరొక పేరు. ఇలాంటివే సంసారసాగరం (సంసారం అనే సాగరం) కోపాగ్ని (కోపం అనే అగ్ని) మొదలైనవి.

**ద్విగుసమాసం:** 'నలువైపులు' వంటి సమాసాలనుమనం వాడుతూ ఉంటాం. నలువైపులు అంటే నాలుగు అయిన వైపులు అని అర్థం. నాలుగు విశేషణం. వైపులు విశేష్యం. కాబట్టి నలువైపులు కర్మధారయసమాసం. ఇలాంటివే నలుదిక్కులు అనే సమాసం.

ముక్కాలు లేదా మూడు కాళ్ళు కూడా కర్మధారయ సమాసమే. ఈ సమాసాల్లో విశేషణంగా

సంఖ్యావాచకం ఉంది. ఇదే ఇటువంటి సమాసాల్లోని ప్రత్యేకత. ఇలా సంఖ్యా వాచకం విశేషణంగా ఉన్న కర్మధారయ సమాసానికి ద్విగు సమాసం అని అంటారు.

ద్వంద్వసమాసం: 'మనం తల్లిదండ్రులను గౌరవించాలి' అనే వాక్యానికి తల్లినీ గౌరవించాలి, తండ్రినీ గౌరవించాలని కదా అర్థం. అంటే ఇద్దరినీ గౌరవించాలి కాబట్టి రెండుపదాల అర్థాలూ ప్రధానమైనవి. దీనిని ద్వంద్వసమాసం అంటారు. ఇటువంటివే అన్నదమ్ములు, అక్కా చెలెళ్ళ, రామలక్ష్మణులు, జననీ జనకులు, వంటి సమాసాలు.

బహువ్రీహి: 'భక్తుని తపస్సుకు మెచ్చి నీలకంఠుడు ప్రత్యక్షమయ్యాడు, అనే వాక్యంలో నీల కంఠుడు (నీలమైన కంఠం కలవాడు) సమాసం. దీనికి శివుడు అని అర్థం. ఇక్కడ ప్రత్యక్షమైనవాడు నీలము కాదు, కంఠము కాదు, శివుడు. అంటే సమాసంలోని పదాలను కాక వేరొక అర్థానికి అన్వయం కలుగుతోంది. ఇలా అన్యపదార్థప్రధానమైన సమాసాలకు బహువ్రీహి సమాసం అని పేరు. ఇటువంటివే మరికొన్ని సమాసాలు: ముక్కంటి (మూడు కన్నులు కలవాడు) శివుడు, పద్మనాభుడు (పద్మము నాభియందు కలవాడు) విష్ణువు, పీతాంబరుడు (పీతవర్ణం అంటే పసుపు పచ్చరంగు వస్త్రం కలవాడు) విష్ణువు.

**పై అంశాల ఆధారంగా కింది సమాసపదాలకు విగ్రహవాక్యాలురాసి అవి ఏ సమాసాలో తెల్పండి.**

మంచి కూర - ..................................

యోగ్యాంబరశ్రేణి - ..................................

సుభూషణము - ..................................

నృపాలపూజితము - ..................................

రాగదుర్గము - ..................................

సతీసుతులు - ..................................

గుజరాతుసీమ - ..................................

జాతిమానము - ..................................

పదిపుట్లు - ..................................

సీమనేతగాడు - ..................................

సన్మార్గము - ..................................

ఖండపంచకము - ..................................

## 10.13 అదనపు అంశాలు - దినచర్య రాయుట

మనం రోజూ నిద్ర లేచింది మొదలు, రాత్రి నిద్రించే వరకు ఎన్నో పనులు చేస్తుంటాం. ఇలా నిత్యం మనం చేసే పనుల్లో కొన్ని అతి ముఖ్యమైనవి. కొన్ని గుర్తుపెట్టుకోవలసినవి ఉంటాయి. ఏరోజు పనిని ఆరోజే మరువక, మళ్లీ తిరిగి గుర్తుకు తెచ్చుకోడానికి వీలుగా - దాన్ని ఒక చోట గుర్తుగా రాసుకోవడం మంచిది. ఇలా ప్రతినిత్యం మనం చేసిన ముఖ్యమైన పనులను, సంఘటనలను, అనుభవాలను, అనుభూతులను - ఏ రోజుకు ఆరోజు ఒక పుస్తకంలో తేదీల వారీగా రాయడాన్ని 'దినచర్య రాయడం' అంటాం. దీన్ని ఇంగ్లీషులో 'డెయిరీ రాయడం' అంటారు.

కొంతమంది గొప్ప వ్యక్తులు దినచర్యను రోజూరాసేవాళ్లు. అది వాళ్లకు అలవాటుగా మారింది. ఎప్పుడైనా ఒక్కసారి గతించిన కాలాన్ని, అప్పటి ఘటనల్ని తిరిగి గుర్తుచేసుకోవాలంటే దినచర్య పుస్తకాన్ని వెనక్కి తిప్పాల్సిందే. కొందరి దినచర్యలు పుస్తకాల రూపంలో అచ్చుయినాయి. అవి వాళ్ల నిజాయితీని, గొప్పదనాన్ని చాటుతున్నాయి. అందువలన దినచర్య రాయడం అనే మంచి అలవాటును అందరూ చేసుకోవాలి. మనం నిత్యం రాత్రి ఆ రోజు మనం చేసిన కొన్ని గుర్తుండవలసిన అంశాల్ని ఓ పుస్తకంలో నమోదుచేద్దాం. ఇది క్రమంగా అలవాటుగా మారుతుంది. గత కాలపు గుర్తుల్ని జ్ఞప్తికి తెచ్చుకోడానికి దినచర్య తోడ్పడుతుంది. అది ఆనందం ఇస్తుంది.

గాంధీజీ, నెహ్రూ రాసిన దినచర్యల్ని చదివి ప్రేరణ పొందండి.

దినచర్య రాయడానికి ముందు ఆ రోజు తేదీ, వారం రాయడం మరవకండి. దినచర్య తేదీ, వారం వారీగా ఉంటుంది.

దినచర్యలో కొన్ని ప్రముఖసంఘటనలు, ఆరోజు జరిగిన అపూర్వాంశాలు కూడా రాయవచ్చు. అవి రాష్ట్ర, దేశ, ప్రపంచస్థాయి సంఘటనలైనా కావచ్చు. లేదా

మీ గ్రామంలో మీరు పాల్గొన్న సభలు, సమావేశాలు, ఇతరులు చేసిన వ్యాఖ్యలు, మీరు చదివిన పుస్తకాలు, నేర్చుకున్న విషయాలు, మీరుచేసిన మంచి / చెడ్డపనులు ఇలా ఏవైనా రాయవచ్చు. దినచర్య రాసే అలవాటు చేసుకోండి.

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దినచర్య అంటే ఏమిటి?

సమాధానం :................................................................................................

2. దినచర్య ఎలా రాయాలి?

సమాధానం :................................................................................................

3. దినచర్య రాయడం వలన ప్రయోజనాలేవి?

సమాధానం :..........................................................................................................

4. నీకు తెలిసిన దినచర్యరాసిన ప్రముఖులను పేర్కొనండి.

సమాధానం :..........................................................................................................

## 10.14 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది పదాలకు సరియైన అర్థాలు గుర్తించండి.**

సేతువు (కారణం / వంతెన) ..................................................

స్వర్ణం (బంగారం / వెండి) ..................................................

పుట్టుభోగి (దరిద్రుడు / భాగ్యవంతుడు) ..................................................

శ్వేతము (తెలుపు / నలుపు) ..................................................

పూర్వదిశ (తూర్పుదిక్కు / పడమటి దిక్కు) ..................................................

యశస్సు (కీర్తి / విద్య) ..................................................

**ఆ. కిందివాటికి సరియైన వ్యతిరేకార్థబోధక పదాలు గుర్తించండి.**

సూనృతము (సత్యం / అనృతం) ..................................................

సహనము (సాహసము, అసహనము) ..................................................

ధనికుడు (నిరుపేద, ధనాధిపతి) ..................................................

ధర్మం (న్యాయం, అధర్మం) ..................................................

**ఇ. కింది పదాలను కలిపి రాయండి.**

చిత్రము + ఐన ..................................................

ప్రతి + అక్షము ..................................................

జగత్ + ముని ..................................................

వెంటన్ + పరుగులెత్తి ..................................................

బాపూజీకి + అంజలి ..............................................

ఆ + ముని ..............................................

ఆ + కడ ..............................................

ఈ + తరి ..............................................

**ఈ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1. జాషువాను గురించి రాయండి.
2. కామిత ప్రధాత గాంధీతాత - అంటూ కవి గాంధీజీ రూపాన్ని వర్ణించిన తీరు రాయండి.
3. జాషువా పొందిన బిరుదులు సత్కారాలను తెలపండి.
4. కస్తూరిబా గుణగణాల్ని తెల్పండి.
5. అంజలి ఘటించే అబ్బిరాజు ఎవరు? ఎవరికి, ఎందుకు అంజలి ఘటించారు?

**ఉ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. ఖద్దరుతో గాంధీజీ కలిగించిన సంచనలాన్ని పేర్కొనండి.
2. గాంధీ మహితోద్యమాన్ని ఎవరెవరు తలదాల్చారు?
3. 'ఆత్మశక్త్యున్నతులకు ప్రాయములేదు' బాపూజీ పాఠాన్ని ఆధారంగా నిరూపించండి.
4. గాంధీ పేరు, సందేశం ఏ విధంగా వ్యాపించింది.
5. బ్రిటన్‌లో గాంధీజీ పొందిన విజయాన్ని దేశదేశాలు పొగడిన విధానాన్ని రాయండి.

**ఊ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి నూరు మాటల్లో సమాధానం రాయండి.**

1. బాపూజీ పాఠనేపథ్యాన్ని వివరించండి.
2. బాపూజీ స్వాతంత్ర్య సమర మేవిధంగా సాగించారో వర్ణించండి.
3. 'భార్యాబిడ్డలున్న ప్రత్యక్షదైవంబు' ఎవరో వివరించండి.
4. గుండెలు దద్దరిల్లెరాచవారికి.... ఎవరి గుండెలు, ఎందుకు దద్దరిల్లినవో విశదీకరించండి.

**ఋ. కింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి.**

1. దీపంపెట్టు

..........................................................................................

2. పండ్లు నూరు

..........................................................................................

3. బీజము నాటు

..........................................................................................

4. దారిద్ర్యం తాండవించు

..........................................................................................

**ౠ. కింది పద్యానికి భాపం రాయండి.**

'అతిథికి పరిచర్యలాచరించుట గాక.............. చల్లినాడు నూట చెల్లితీర.'

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

**ఎ. కింది వ్యాకరణ కార్యాలకు ఉదాహరణలివ్వండి.**

స్వార్థం : ..............................

శత్రర్థం : ..............................

తుమున్నర్థకం :............................

ప్రత్యక్ష వాక్యం :............................

విశేషణం :............................

సమాపకక్రియ :............................

క్రియారహిత వాక్యం :............................

చతుర్థీ విభక్తి ప్రత్యయం :............................

గసడదవాదేశ సంధి :............................

వృద్ధి సంధి :............................

**ఏ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. దయాభూతి ప్రత్యంగాన ............................ పవిత్ర స్వరూపి.
2. విశ్వసామరస్య ............................ సంధాత.
3. శ్వాసించు ............................ బాంధవుండు.
4. అబాల్యముగ ............................ కేర్చి సన్మార్గమున కాలుసాచినడచి.
5. బలముగల్గిన ............................ బలగముంది.

**ఐ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదాలతో పూరించండి.**

1. కస్తూర్బా గీచిన ............................దొలంగనట్టి చెలువ (గీటు / రాటు)
2. సీమపెద్దపులికి ............................ గరిపి. (హితము / చెలిమి)
3. సత్యాగ్రహ ............................ శంఖంబు పూరించి (సమర / శాంతి)
4. ముసలమ్మ మొదలుగా ............................ వరకు ఖద్దరుబట్ట నెమ్మేన దాల్చినారు. (పసిపాప / యువకుల)
5. పూర్వ ............................ గోళాలు మోకరించి. (దక్షిణ / పశ్చిమ)

**ఒ. కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి అర్థాలు రాయండి.**

పదాలు నిఘంటు క్రమం అర్థాలు

1. పటాలము 1.......................... ..........................

2. పరిచర్యలు 2.......................... ..........................

3. ప్రతిష్ఠ 3.......................... ..........................

4. కతన 4.......................... ..........................

5. మంది 5.......................... ..........................

## 10.15 పాఠ్యేతర అంశాలు

అ. కింది పద్యం ఆధునిక కవయిత్రి శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ రచించినది. ఈమె భావకవితాయుగానికి చెందినది. స్త్రీజనాభ్యుదయానికి ఎంతో పాటుపడిన ప్రముఖ సంఘసంస్కర్త. కందుకూరి వీరేశలింగం పంతులుగారిపైన రాసిన పద్యమిది.

తండ్రివోలె వితంతు తరుణుల నీ యింట
బెంచి పెండ్లిండ్లు గావించినావు,
అఖిలాంధ్రదేశాన నంగనాతతికెల్ల
విజ్ఞాన భిక్షను పెట్టినావు,
పండితోత్తముడవై పద్యంబుననె గాక
గద్యతిక్కన పేరు గాంచినావు,
కవుల చరిత్రంబు ఘనముగా విరచించి
మించిన యశము నార్జించినావు,
ఆంధ్రభాష నవ్యవికాస మందునట్లు
ఆంధ్రులందు నవోత్సాహ మతిశయిల్ల
తెలుగులకు ముందుదారిని తెల్పినట్టి
కార్యశూరుండ! పండిత కవి వరుండ!

ప్రశ్న : పై పద్యానికి భావాన్ని రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## ఆ. ఉద్యోగానికి దరఖాస్తు (లేఖ)

### (నమూనా దరఖాస్తు)

హైదరాబాద్
22, జనవరి 2003

ఎస్. రాజేశ్వరరావు
2-3-52, బర్కత్‌పురా,
హైదరాబాద్ - 500 008.

మేనేజర్ గారికి
బి.హెచ్.ఇ.ఎల్.,
హైదరాబాద్.

మహాశయా!

'ఈనాడు' దినపత్రికలో మీరు అకౌంటెంట్ ఉద్యోగం కోసం వేయించిన ప్రకటన చూశాను. దానికి నేను ఒక అభ్యర్థిగా దరఖాస్తు పంపుకుంటున్నాను.

నా విద్యార్హతలు : నేను 2001లో హైదరాబాద్ నిజాం కళాశాల నుండి బి.కాం. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడనయ్యాను. ఇంగ్లీషు టైపు హైయ్యర్, షార్ట్‌హ్యాండు కూడా పాసయ్యాను.

ఇతర అర్హతలు : సికింద్రాబాద్‌లోని ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఒక సంవత్సరం పని చేశాను. నా వయస్సు 25 సంవత్సరాలు. ప్రస్తుతం నేను పనిచేస్తున్న సంస్థ, నా శక్తిసామర్థ్యాలను గురించి ఇచ్చిన ప్రశంసాపత్రాన్ని కూడా నా దరఖాస్తుతో జతపరుస్తున్నాను. స్వయంగా ఈ సంస్థవారిని సంప్రదించి, నా యోగ్యత తెలుసుకోవచ్చునని మనవి చేస్తున్నాను.

నాపై దయయుంచి మీ కంపెనీలో ఉద్యోగావకాశం కల్పించండి. నా విధులను అధికారుల సంతృప్తిమేరకు బాగా నిర్వర్తించగలనని మనవి చేసుకుంటున్నాను.

ఈ దరఖాస్తుతో పాటు నా బి.కాం. డిగ్రీ నకలు ప్రతి ఇతర యోగ్యతా పత్రాల నకళ్ళను జతపరుస్తున్నాను.

ఇట్లు
భవదీయుడు
ఎన్. రాజేశ్వరరావు

పై లేఖ ఆధారంగా మీ జిల్లా కలెక్టరుగారికి మీ విద్యార్హతలను తెలుపుతూ గుమాస్తా/ అకౌంటెంట్ ఉద్యోగానికి దరఖాస్తు రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

పాఠం-12

# 12.0 తాళ్ళపాక తిమ్మక్క

- ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ

## 12.01 భూమిక

తెలుగు సాహిత్యాన్ని పెంచిపోషించిన వారిలో కవులు, కవయిత్రులు ఉన్నారు. మొదటి తెలుగు కవయిత్రిగా గుర్తింపుపొందిన తాళ్ళపాక తిమ్మక్క అన్నమాచార్యుల కాలంలోని కవయిత్రి. ఈమె అన్నమాచార్యుల భార్య. ఈమె కాలం 1424 - 1503 సం॥. ఆమె చేసిన సాహిత్యకృషి ఈ పాఠంలోని విషయం.

## 12.02 కవయిత్రి పరిచయం

ఈ పాఠాన్ని రాసినవారు డా॥ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ. ఈమె సంస్కృతం, తెలుగు, హిందీ భాషల్లో పండితురాలు.

తెలుగులో 'అఖిలభారత కవయిత్రులు', 'ఆంధ్రకవయిత్రులు', 'జాతిపిత' మొదలైన గ్రంథాలు రాశారు. ఈమె రచన సరళంగా ఉంటుంది.

తొలితెలుగు కవయిత్రిగా తాళ్ళపాక తిమ్మక్క రచనా విధానాన్ని పరిచయం చేసే ఈ పాఠం మహిళామతల్లులలో కావ్యరచనా సామర్థ్యం గలవారిని మనకు తెలుపుతుంది.

## 12.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు...

- ప్రథమాంధ్రకవయిత్రి తిమ్మక్క అని గుర్తిస్తారు.
- తిమ్మక్క తాళ్ళపాక వంశములోని అన్నమాచార్యుని పత్ని అని తెలుసుకుంటారు.
- తిమ్మక్క రచనను చేమకూర వేంకటకవి అనుసరించాడని గ్రహిస్తారు.
- తిమ్మక్కరచనా విశేషాలను వివరిస్తారు.
- తిమ్మక్క, వేంకటకవి రచనలను చదువుటయందు ఆసక్తి చూపుతారు.

## 12.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| వాఙ్మయం | భవ్యచరిత | చాటూక్తి | చదువరులు |
| కావ్యకర్త్రి | ధ్రువపరచు | లాలిత్యం | ప్రక్రాంతము |
| మంజుల | నిరూపణ | మాధుర్యం | ఎత్తుగడ |
| నామధేయం | బహుళం | తొలకరి | జాలువారు |

| | | | |
|---|---|---|---|
| ఏవురు | విచార్యము | కపటం | క్రుంకుట |
| సెలయేరు | నిశ్శంక | కాంచు | వాసరములు |
| సౌశీల్యం | ధాతువు | శ్లేష | అనూచానము |
| కుష్టరించు | బవిరి | యుక్తి | ఇమ్మడి |
| పరిచర్యలు | యథాతథము | కోమలి | శోభ, |
| అంత్యము | పచరించు | శయనము | నెతి |
| దరిసి | పరికించు | చెలిమి | కురులు |
| చిత్తజుడు | మేను | వికచాంబుజపత్రము | మక్కువ |

## 12.05 మూలపాఠం-1

వాఙ్మయం = సాహిత్యం
కావ్యకర్త్రి = కావ్యాన్ని రాసిన స్త్రీ
సాధ్వి = పతివ్రత
మంజులము = అందమైనది
నామధేయం = పేరు
భవ్యచరిత = పుణ్యచరిత
పూజ్యురాలు = గౌరవనీయురాలు
ధ్రువపరచు = నిశ్చయమనిచెప్పు
నిరూపణము = సాక్ష్యము
బహుళము = అధికము
నూత్నము = కొత్త
ప్రకాశితము = వెలువడుట
ఎరగు = తెలిసికొను
చాటూక్తి = వాడుకగా చెప్పుకొను ఇంపైన మాట

ఇంతవరకు వాఙ్మయ చరిత్రలు వ్రాసినవారందరును రామాయణ కావ్యకర్త్రియైన మొల్లను ప్రథమాంధ్ర కవయిత్రిగా పేర్కొన్నారు. కాని మొల్లకంటెను మున్ముందు జన్మించి తన మంజుల కవితా గానముతో ప్రజలను కొసరి కొసరి మెప్పించిన యింకొక సాధ్వీమణి కావ్యము బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి పరిశ్రమ ఫలితంగా సరికొత్తగా ప్రపంచపు వెలుగు చూచినది.

ఆ భవ్య చరిత నామధేయం 'తిమ్మక్క'. ఇంటిపేరు తాళ్ళపాకవారు. ఆ నూత్న ప్రకాశిత కావ్యం 'సుభద్రాకల్యాణము'.

తాళ్ళపాక వారి వంశము పండిత కుటుంబము. ఈ పూజ్యురాలు తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్ద భార్య. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు బహుళముగా పరిశ్రమించి అన్నమాచార్యుని గొప్ప సంగీత ప్రబంధకర్తగా లోకమునకు పరిచయము చేసినారు. వీరి వంశమువాడే చిన్నన్న. 'అష్టమహిషీ కల్యాణము'ను రచించి కృష్ణదేవరాయల యాస్థానమందుండెను. ద్విపదకును గేయమునకును వీరియిల్లు పుట్టిల్లు. 'చిన్నన్న ద్విపద కెరగును, పన్నుగ పెదతిరుమలన్న పదమున కెరుగున్' అను చాటూక్తి దీనిని ధ్రువపఱుచుచున్నది.

అన్నమాచార్యుడు 1424 - 1503లోని వాడుగా శ్రీ ప్రభాకరశాస్త్రి నిరూపణము అగుట, శ్రీమతి తిమ్మక్కయు నప్పటిదే.

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. తాళ్ళపాక తిమ్మక్కను మొదటి తెలుగు కవయిత్రిగా పరిచయం చేసినది ( )

అ) వేటూరి ప్రభాకర శాస్త్రి　　ఆ)తిరుపతిశాస్త్రి

ఇ)రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ　　ఈ)మానవల్లి రామకృష్ణకవి

2. తిమ్మక్క ఇంటిపేరు ( )

అ) తాటిపాక ఆ)తాళ్ళపాక ఇ) ఈదులు ఈ)ఆవుల

3. అన్నమాచార్యుని పెద్దభార్య ( )

అ)సీతక్క ఆ)లక్ష్మక్క ఇ)తిమ్మక్క ఈ)రామక్క

4. చిన్నన్నను ఎరుగగల్గినది ( )

అ) ఆటవెలది ఆ)సీసం ఇ)కందం ఈ)ద్విపద

5. నామధేయం అంటే ( )

అ) పేరు ఆ)వస్తువు ఇ)మనిషి ఈ)పశువు

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ

## 12.06 మూలపాఠం-2

తిమ్మక్క రచన మంజరీద్విపద. ఇది గేయవాఙ్మయమునకు మిక్కిలి సన్నిహితమై పాటగా పాడుకొనదగియున్నది. నిజమునకు ద్విపదయంతటి మనోహరచ్ఛందము మఱి యింకొకటి లేదేమో! వివిధములగు జాత్యుపజాతి ఛందోభేదములతో కావ్యమును రచించుటకంటె ఏదియో యొక్క నిర్దిష్ట చ్ఛందముననె రచనమొనర్చిన చదువరుల కేకతానత నించును. కావుననే వాల్మీకి రామాయణమంత పెద్దదగు కావ్యమును ఒకే అనుష్టుప్ ఛందమున సాగించియున్నాడు. అంతేకాక, ప్రసిద్ధి వహించిన కొన్ని సంస్కృత కావ్యములలో ఒక్కొక్క సర్గకు ఒక్కొక్క వృత్తము వాడుట గమనింపదగినది. కాని తెలుగు గ్రంథములు మాత్ర మట్లుకాక, వివిధ వృత్తముల కలపోతగానే ఆది నుండియు అరంభింపబడినవి. దేశియచ్ఛందస్సులలో ద్విపద కావ్యములు మాత్రము ప్రత్యేక విశిష్టములై మాధుర్యమునకును, లాలిత్యమునకును పేరుగాంచిన ఆంధ్రికి వ్యక్తిగత స్వభావ నిరూపణములుగా వాఙ్మయమున నిలిచిపోయినవి. ఇంకను చెప్పవలెననిన, సుకుమార హృదయయగు స్త్రీ హృదయ వ్యక్తికిని నివి చెప్పక చెప్పిన సాక్ష్యనిరూపణములే. ఇందు, జానుతెలుగు జాలువారుచు రచన ఇంపులు గులుకుచున్నది. ఇందు మూడు ఇంద్రగణములును ఒక సూర్యగణమును కలిసి యొక పాదమగును. ప్రాసనియమము మొదట పాటింపబడినది. తరువాత ఏలనో విడువబడినది. ఆసాంతము ప్రాసనియమము పాటింపబడిననే బాగుండుననిపించినది.

వాఙ్మయము = సాహిత్యము
సన్నిహితం = దగ్గరిది
మనోహరం = అందమైన
వివిధములు = పలురకాలు
ఏకతానత = ఏకాగ్రత
నించు = నిండు
చదువరులు = పాఠకులు
మాధుర్యం = తీపిదనం
లాలిత్యం = సుకుమారం
జానుతెనుగు = తేటతెనుగు
జాలువారు = ప్రవహించు
ఆసాంతము = చివరివరకు

"శ్రీరమా వల్లభులు శ్రీకృష్ణు లెలమి
ద్వారకా పట్టణము తమ రేలుచుండ
శ్రీకాంతపతి కృపను జెలగి పాండవులు
ప్రాకటంబుగను ద్రౌపదిని బెండ్లాడి"

వల్లభుడు = ప్రియుడు, భర్త
ఎలమి = ప్రీతి, వికాసము
కృప = దయ

ఇట్లుగా కావ్యము ప్రక్రాంతమైనది. 'ఆశీర్నమస్క్రియా వస్తు నిర్దేశోవాఽపి' అను కావ్య లక్షణమును బట్టి యిది ద్విపద కావ్యమైనను, నెత్తుగడయే వస్తు నిర్దేశముతో జరిగినది. శైలి యెక్కడను ఒడిదుడుకులు లేక చక్కని యొదుగుతో, ఒయ్యారపు నడకలతో, కలస్వనముతో కదలిపోవు చిన్ని సెలయేరువలె మనోహరత నించినది.

ద్రుపదాత్మజ పెండ్లికి, నారదుడు వచ్చి యేవురకు ఒక్కొక్క యేడు ఆమె భార్యగా నుండు సమయ మాదేశించుట, సమయభంగ మొనర్చినవారికి ఒక యేడు భూప్రదక్షిణమును శిక్ష యేర్పరచుట, ఒకప్పుడు బ్రాహ్మణ గోరక్షణార్థమయి తప్పనిసరియయి సవ్యసాచి వ్రతభంగమొనర్చుట..... మొదలుగా గల మామూలు కథయే యిందును ప్రస్తరింపబడి కుస్తరింపబడినది. కాని, యంత్యమున నిందలి కథకును సామాన్య కథకును గొలదిగ భేదమగుపడుచున్నది, 'సుభద్ర కుహనాయతియగు నరునకు అన్నయాజ్ఞపై పరిచర్యలు చేయుచుండును. శ్రీకృష్ణుని చనువు నండ జూచుకొని యర్జునుడామెతో శృంగార భాషణమునకు దిగును. అత డెవరో తెలియక అతని యీ వింత ప్రవర్తనమును గూర్చి సుభద్ర శ్రీకృష్ణున కెఱింగించును. కృష్ణుడును సర్వమును తెలిసినవా డగుట, నవ్వి 'అమ్మా! నేను అతని మందలించెదను, ఎప్పటియట్ల నీవు పొమ్మని మరల పంపును' ఈ మార్పుచే సుభద్ర సౌశీల్యమునకు కవయిత్రి మించుదనము నాపాదించినదనియే చెప్పవచ్చును.

తన్ను దరిసి సిగ్గున తలవంచియున్న చెలియలి నెన్ని విధముల కృష్ణుడు సంబోధించెనో....

"శిరసు వంచుకయున్న చెల్లెలిని జూచి  
దయతోడ నిలిచె నాత్త్రైలోక్యపతియు  
అమ్మ రా ముద్దుల గుమ్మ రావమ్మ  
కొమ్మ రా నవకంపు బొమ్మ రావమ్మ  
ముత్యాల సరమ రా ముద్దరాల రా  
చిత్తజు బాణమా చెలియ రావమ్మ  
చిలుకలకొలికి రా శృంగారకన్య రా  
తొలకరి మెఱుప రా తోయజగంధి  
పండువెన్నెల రావె భాగీర్థి రావె  
మచ్చెకంటీ రావె మాధవళి రావె  
అమృతంపు తెప్పరా అరవిరి మొగ్గ  
బంగారు పెట్టెరా భాగ్యాల భరిణె  
వెలయ ముజ్జగముల వింతయైనట్టి  
శ్రీకలా బిరుదుల చెలియ రావమ్మ"

ఇందలి 'భాగీర్థి' 'మాధవళి' యను పదముల యర్థము విచార్యము. ఇన్ని విధముల సంబోధించియు దనివి సనక కడపటికి శ్రీకలా బిరుదుల చెలియ అనెను. అనగా

- ఒడిదుడుకులు = ఆటుపోట్లు
- ఎత్తుగడ = ప్రారంభం
- శైలి = రచనాపద్ధతి
- కలస్వనము = మధుర ధ్వని
- సెలయేరు = కొండవాగు
- ఏవురు = ఐదుగురు
- గోవులు = ఆవులు
- ద్రుపదాత్మజ = ద్రుపదుని కూతురు
- సౌశీల్యం = మంచినడవడి
- ప్రస్తరింపబడి = విస్తరింపబడి
- కుస్తరింపబడి = సవరింపబడి
- కుహనాయతి = కపట సన్యాసి
- పరిచర్యలు = సేవలు
- అంత్యము = చివర, తుద
- దరిసి = సమీపించి
- కొమ్మ = స్త్రీ (అనే అర్థంలో)
- త్రైలోక్యం = ముల్లోకాలు
- చిత్తజుడు = మన్మథుడు
- నవకంపు బొమ్మ = మిక్కిలి అందగత్తె
- తొలకరి = మొట్టమొదటి వానచినుకు
- మచ్చెకంటి = స్త్రీ (చేపలవంటి అందమైన కనులు కలది)
- అరవిరిమొగ్గ = సగం విరిసిన మొగ్గ
- ముజ్జగములు = మూడులోకాలు
- తోయజగంధి (తోయజ గంధి) = తామర పూలవాసన వంటి వాసనలు గలది, స్త్రీ,
- భాగీర్థి = భాగీరథి, గంగ
- మాధవళి = మా గోవువలె పవిత్రమైన (ధవళ = గోవు మా ఇంటి ఆడపడుచు అను అర్థము కావచ్చు.)
- విచార్యము = విచారింపదగినది
- సంబోధించు = పిలుచు
- తనివి = తృప్తి
- చెలియ = స్నేహితురాలు

'సంపత్కరమైన బిరుదులన్నియు కలదానా!' యని యర్థమేమో - ఎంత ప్రేమయో చూచితిరా! శిరసు వంచుక.... అనుచో కొను ధాతుక్వార్థమునకు 'క' అని వాడుట అప్పటికే యున్నది కాబోలు! ఇట్టివి కొన్ని చూచియె కావచ్చును..... వెంకటకవి గూడ నిశ్శంకముగ 'ఊదుక పోవు శంఖము నహోగళరేఖ' అని వాడియున్నాడు!

సంపత్కరము = శుభాలనిచ్చేది
నిశ్శంక = అనుమానం లేని
గళరేఖ = కంఠరేఖ
ధాతువు = క్రియ

## పాఠగత ప్రశ్నలు - 2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. తిమ్మక్క రచనలోని ఛందము ( )
అ) మంజరీద్విపద ఆ) సీసం ఇ) వృత్తాలు ఈ) ఏదీలేదు
2. రామాయణ కావ్యమందలి ఛందము ( )
అ) వృత్తాలు ఆ)అనుష్టుప్ ఇ)ఉపజాతులు ఈ)జాతులు
3. తెలుగుగ్రంథాల ప్రత్యేకత ( )
అ) ఒకే వృత్తంతో కూడినవి ఆ)వివిధ వృత్తాలతో కూడినవి
ఇ)వృత్తాలు లేనివి ఈ) ఏ ఛందమూ లేనివి
4. పరిచర్యలు అనే పదానికి అర్థం ( )
అ) పరితపించుట ఆ)చర్యలు ఇ)ప్రతిచర్యలు ఈ)సేవలు
5. 'వింత ప్రవర్తన' అనే పదంలోని సమాసం ( )
అ) విశేషణపూర్వపదకర్మధారయం ఆ)ద్వంద్వం ఇ)బహుబ్రీహి ఈ)షష్ఠీతత్పురుషం

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఆ, 4-ఈ, 5-అ

## 10.07 మూలపాఠం-3

ఇందలి ముద్దులు గులుకు రచనా సంవిధానమునకు మోజుపడి చేమకూర వేంకటకవి యీ కవయిత్రి వాడిన కొన్ని పాదములు పాదములే తన విజయ విలాస ప్రబంధమున సంతరించినారు.

"ఎగు భుజమ్ములవాడు మృగరాజు నడుము
నడచి పుచ్చుకొను నెన్నడుము గలవాడు
గర గరనివాడు, చక్కనివాడు, నతడు
గొప్ప కనులవాడు, కోదండగుణ కి
ణాంకంబులౌ బాహు లమరినవాడు
వెన్నున మచ్చుకల విభవంబు వాడు

సంవిధానము = కూర్పు
ప్రబంధము = ప్రకృష్టమైన బంధము (కావ్యం)
సంతరించుట = కూర్చుట
గరగరనివాడు = నిర్మలమైనవాడు
నెన్నడుము = అందమైన నడుము
కోదండము = విల్లు
బాహువులు = చేతులు
విభవంబు = కీర్తి

బవిరి గడ్డమువాడు, పన్నిదంబిడిన
వెన్ను పగడసాల వెస నాడవచ్చు...."

అను నీ తిమ్మక్క పాదములనే వెంకటకవి యథాతథముగా తన ప్రబంధమున నెట్లు పచరించెనో పరికింపుడు:

"ఎగు భుజమ్ములవాడు మృగరాజు మధ్యంబు
    వుడిచి పుచ్చుకొను నెన్నడుము వాడు,
నెఱి వెండ్రుకలవాడు, నీలంపు నికరంపు
    మెఱుగు చామన చాయమేనివాడు,
గొప్ప కన్నులవాడు, కోదండగుణ కిణాం
    కములైన ముంజేతు లమరువాడు,
బవిరి గడ్డమువాడు, పన్నిదంబిడి డాగ
    వచ్చు నందపు వెన్ను మచ్చువాడు,
గరగరనివాడు, నవ్వు మొగంబు వాడు...."

అంతేకాదు - సుభద్ర కపటయతినిగాంచి, 'తీర్థయాత్రాపరుడగు అర్జును డెక్కడ నుండెను? అతనిని మీరెందైన మీ తీర్థయాత్రల గాంచితిరా?' అని యడిగినపుడు, అర్జునుడు ద్వంద్వార్థముగ బల్కిన శ్లేషోక్తికి కూడ నీ సౌభాగ్యవతి యుక్తి చాతుర్యమే మూలకందమైనది.

"అమరగా బలికెను అతివతో నపుడు
కోమలి యిద్దరము గోకర్ణమందు
కూడియే యుంటిమి కొన్నాళ్ళు అచట
భోజనమ్ములు శయనము లొకచోట
చెలియ యుంటిమి మేము చెలికాండ్రవలెను;
అతనికి నాకును నరమరలేదు,
అతనికి నా కైక్య మతివరో వినవె"

"కోమలి యీగతిన్ మదిఁ దగుల్వడఁ బల్కిన నవ్వి నిర్జర
గ్రామణిసూను మీ రెచటఁ గంటిరొ యంటివి కన్న మాత్రమే
యేని చెప్పవచ్చు నొకయించుక భేదము లేక యాయనే
మేమయి యున్నవారము సుమీ వికచాంబుజపత్ర లోచనా!"

"తీర్థములను గ్రుంకి దేవతా సేవలు
చేసికొనుచుఁ బెక్కు వాసరములు
కూడి యెతడు మేము గోకర్ణమునయందు
నుంటి మనిన......"

బవిరి = దట్టమైన
వెసన్ = చక్కగా
పన్నిదంబిడిన వెన్ను పగడసాల వెసనాడవచ్చు = పందెము వేసినచో ఆతని వీపు చక్కగా పాచికలాడుటకు వీలైనంత విశాలమైనది. అనగా విశాలమగు వెన్ను గలవాడని అర్థము.
యథాతథము = ఉన్నదున్నట్లు
నెఱి = అందం
పచరించు = కూర్చు
పరికించు = చూచు
మేను = శరీరం
కోదండము = విల్లు
కపటం = మోసం
కాంచు = చూచు
కపటయతి = మోసగాడైన ముని
ద్వంద్వార్థము = రెండర్థములు
యుక్తి = ఉపాయము
చాతుర్యం = నిపుణత
మూలకందము = ఆధారము
శ్లేష = రెండర్థాలు ఇచ్చేది
యుక్తి = ఉపాయము
కోమలి = స్త్రీ
శయనము = నిద్ర
చెలియ = స్నేహితురాలు
చెలికాడు = స్నేహితుడు
అరమర = అభిప్రాయభేదం, వేరుతనం
అతివ = స్త్రీ
నిర్జరగ్రామణి = దేవతలలో శ్రేష్ఠుడు
వికచాంబుజపత్ర = విచ్చిన తామరరేకు (వంటి)
లోచన = కన్నులుగలది
గ్రుంకుట = మునుగుట
వాసరములు = రోజులు

పద్యపాదములు పాదములు ఎటు లుండెనో, అటులే వాడుకొనుటచే నది కావలయునని చేసిన పనియే యనదగును.

రసోదంచితమగు కవిత్వములు గాంచినపుడు, మనసుపడి వాని ననుసరించుట కవిలోకమున ననూచానముగ వర్తిల్లుచు వచ్చుచున్న పాతయాచారమే. ఇంత కమ్మని కవితామృతము అప్రయత్నలబ్ధముగ నందుచుండ, నా కవయిత్రీమణి కావ్యమునకు ప్రశస్తి హెచ్చింప జేయుటకును, నా కవయిత్రిపై గల తన ఆదర భావమును ప్రస్ఫుట మొనర్చుటకును, తన కావ్యమున కిమ్మడి యగు శోభ కల్గుటకును వేంకటకవి యట్లొనర్చెను గాబోలు!

వేంకటకవి యంతటివానికిని రచనా సౌందర్య సామాగ్రిని బదులిడిన తిమ్మక్క సామర్థ్యమును నైపుణియు ప్రశంసనీయములు. కావ్యము మొత్తము పై నిసర్గ మనోహర ధారా ప్రవాహ సన్నిభమగు శైలి పఠితను లోగొనుట కేమియు శ్రమ తీసికొనదు.

నీలాల వంటి నా నెలత నెఱికురులు
వాలారు కొనగోళ్ళ వడి చిక్కుదీసె
చుబుకంబు పైకెత్తి చూచి యోదార్చి
మక్కువనె యలరించె మగువ నమ్మోము

అను పాదము లెంత మనోహరముగా నున్నవో రసలోకమే ఎఱుంగును. వేంకటకవి యనుకరణమును బట్టి గ్రంథము వేంకటకవి కాలము వరకు అనగా 18వ శతాబ్దము వరకు ప్రకాశమానస్థితిలోనే యున్నదని చెప్పదగును. ఈ నడుమ కాల మెట్లు కనుమఱుగైనదో? ఇప్పటికైన నాంధ్రుల యదృష్ట విశేషమున దొరకినందులకు సంతోషింపవలసి యున్నది. ఈమె మహాకవులు శ్రీనాథ,పోతనాదుల సమకాలీన గౌరవము నందినది.

రసోదంచితము = రసముతో నిండినది
అనూచానము = పాతకాలం నుండి వచ్చు ఆచారము
వర్తిల్లు = అనుసరించు
ఇమ్మడి = రెండింతలు
శోభ = అందము
నిసర్గము = అందము
అప్రయత్న లబ్ధము = ప్రయత్నించకుండానే లభించుట
ప్రశస్తి = కీర్తి, గొప్పదనం

నెఱి = అందమైన
కురులు = వెంట్రుకలు
చుబుకము = గడువ
మక్కువ = ప్రేమ
ప్రశంసనీయము = మెచ్చదగినది
సమకాలీనము = ఏకకాలం, ఒకేకాలం
ప్రస్ఫుటమొనర్చుట = స్పష్టంచేయుట
కనుమఱుగవుట = కనపడకుండా పోవుట

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి వాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. తిమ్మక్క గ్రంథంలోని పాదాలను యథాతథంగా గ్రహించినవారు ( )

అ) వేంకటకవి ఆ)అన్నమయ్య ఇ)మొల్ల ఈ)సుభద్ర

2. కపట యతిని చూచిన వారు ( )

అ) ద్రౌపది ఆ)సుభద్ర ఇ) తిమ్మక్క ఈ)సత్యభామ

3. అర్జునుని శ్లేషోక్తికి మూలకందము ( )

అ) సుభద్ర యుక్తిచాతుర్యం ఆ)ద్రౌపది మాట ఇ)సత్యభామ చాతుర్యం ఈ)అర్జునుని తీర్థయాత్ర

4. వాసరములు అనే పదానికి అర్థం ( )

అ) నెలలు ఆ)రోజులు ఇ)వానరాలు ఈ)కోతులు

5. ప్రశంసనీయము అనగా ( )

అ) మెచ్చదగింది ఆ) చెప్పదగింది ఇ)నొచ్చదగింది ఈ)వండదగింది

**జవాబులు** : 1-అ, 2-అ, 3-అ, 4-అ, 5-అ.

## 12.08 కీలక భావనలు

- మొల్లకన్న ముందే జన్మించిన తాళ్ళపాక తిమ్మక్క సుభద్రాకళ్యాణం అనే కావ్యాన్ని రాసింది.
- తిమ్మక్క ప్రథమాంధ్ర కవయిత్రి అని వేటూరి ప్రభాకరశాస్త్రి నిరూపించారు.
- తిమ్మక్క అన్నమాచార్యుని మొదటి భార్య. అందువల్ల ఆమె క్రీ.శ.1424-1503 కాలానికి చెందిన కవయిత్రి.
- తిమ్మక్క రచన మంజరీద్విపదలో ఉంది.
- తిమ్మక్క రచనలో జానుతెనుగు జాలువారింది.
- సుభద్రాకల్యాణంలోని తిమ్మక్క రచనాశైలి ఒడిదుడుకులేనిది. మనోహరమైనది.
- సుభద్ర, అర్జునుల వివాహము, సుభద్రకు అన్నయైన కృష్ణుని ఉపదేశం ఈ కావ్యంలోని వస్తువు.
- చేమకూర వేంకటకవి తిమ్మక్క రచనలోని కొన్ని పద్యపాదాలను తన విజయవిలాస ప్రబంధంలో చేర్చుకొన్నాడు.
- రసంతో నిండిన కవిత్వాలను చదివినపుడు వాటియందు కవులు ఇష్టపడుట చాలా ప్రాచీనమైన ఆచారం.
- పోతన, శ్రీనాథుడు మొదలైన సమకాలికుల గౌరవం పొందిన కవయిత్రి తిమ్మక్క.

## 12.09 పాఠగత వ్యాకరణాంశాలు

### అ. సంధులు

వాఙ్మయము - వాక్ + మయము - అనునాసికసంధి

ప్రథమాంధ్ర - ప్రథమ + ఆంధ్ర - సవర్ణదీర్ఘసంధి

అన్నమాచార్యుడు - అన్నమ + ఆచార్యుడు - సవర్ణదీర్ఘసంధి

జాత్యుపజాతి - జాతి + ఉపజాతి - యణాదేశసంధి

నవకంపుబొమ్మ - నవకము + బొమ్మ - పుంప్వాదేశసంధి

ద్వంద్వార్థము - ద్వంద్వ + అర్థము - సవర్ణదీర్ఘసంధి

రసోదంచితము - రస + ఉదంచితము - గుణసంధి

ఇమ్మడి - ఈ + మడి - త్రికసంధి

**ఆ. సమాసాలు**

వాఙ్మయచరిత్ర - వాఙ్మయము యొక్క చరిత్ర - షష్ఠీతత్పురుష సమాసం

కవితాగానం - కవిత యొక్క గానం - షష్ఠీతత్పురుష సమాసం

మనోహరచ్ఛందము - మనోహరమైన ఛందము - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

త్రైలోక్యపతి - త్రిలోకాలకు అధిపతి - షష్ఠీ తత్పురుషం

ముజ్జగములు -మూడుసంఖ్యగల జగములు - ద్విగు సమాసం

అనుష్టుప్ఛందము - అనుష్టుప్పు అనుపేరుగల ఛందము - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

**ఇ. జాతీయాలు**

వెలుగుచూచుట - పదిమందికి కనబడుట

ధ్రువపరచుట - సరియని చెప్పుట

ప్రసిద్ధివహించుట - కీర్తివహించుట

ఒడిదుడుకులు - ఆటంకాలు

సంతరించుట - కూర్చుట

మూలకందము - మూలమైనది

యుక్తిచాతుర్యము - ఉపాయం, నైపుణ్యం

మనసుపడుట - ఇష్టపడుట

ప్రస్ఫుటమొనర్చుట -స్పష్టం చేయుట

శ్రమతీసుకొనుట - కష్టపడుట

కనుమరుగగుట - కనబడకుండాపోవుట

**ఈ. ప్రకృతులు - వికృతులు**

| | | |
|---|---|---|
| కావ్యము | - | కబ్బము |
| వంశము | - | వంగడము |

| | | |
|---|---|---|
| అజ్ఞ | - | అన |
| భోజనము | - | బోనము |
| గౌరవము | - | గారవము |
| రాజు | - | తేడు |

**ఉ. వ్యతిరేకార్థబోధక పదాలు**

| | | |
|---|---|---|
| అదృష్టము | x | దురదృష్టము |
| అల్పము | x | అనల్పము |
| సుకుమారము | x | కఠినము |
| అర్థము | x | అనర్థము |

**ఊ. వ్యుత్పత్త్యర్థాలు**

| | | |
|---|---|---|
| నిర్జరులు | - | జర (ముసలితనము) లేనివారు (దేవతలు) |
| ద్రుపదాత్మజ | - | ద్రుపదునికూతురు, ద్రౌపది |

## 12.10 సామాన్య వ్యాకరణాంశాలు

**అలంకారాలు**

అలంకారాలంటే ఆభరణాలు. మనం ఆభరణాలు ధరిస్తే మరింత అందంగా కనిపిస్తాం. ఈ అందం మనకెంతో ఆనందం కల్గిస్తుంది. ఇట్లే కావ్యం (రచన) పాఠకులకు ఆనందం కల్గించాలంటే దానికి కూడా సౌందర్యం ఉండాలి. ఈ సౌందర్యం అలంకారాల వల్ల కల్గుతుంది. ఈ అలంకారాలను గూర్చి ఈ పాఠంలో చదువుకుందాం.

అలంకారాలు సాధారణంగా రెండురకాలు అవి:

**శబ్దాలంకారాలు** - శబ్దప్రయోగం వల్ల మాత్రమే సౌందర్యం కల్గితే అది శబ్దాలంకారం

**అర్థాలంకారాలు** - శబ్దం యొక్క అర్థాన్ని బట్టిసౌందర్యం కల్గితే అది అర్థాలంకారం

ఇక శబ్దాలంకారా లేవో చూద్దాం.

**వృత్త్యనుప్రాస :**

ఒకే హల్లు పలుమార్లు తిరిగి తిరిగి ప్రయోగింపబడితే అది వృత్త్యను ప్రాసాలంకారం అవుతుంది. సంఖ్యానియమంగాని, స్థాన నియమంగాని లేదు.

ఉదా: **'అడిగెదనవి కడువడిజను'**

ఈ పద్యపాదంలో ద-కారం మూడుసార్లు ప్రయోగించబడింది. అందుచేత ఇది వృత్త్యనుప్రాసాలంకారం. (వ్యంజనాలు తిరిగి తిరిగి ప్రయోగింపబడటం అనుప్రాస. కావ్యప్రయోగంలోని అనుప్రాసను వృత్త్యనుప్రాస అంటారు.)

**అంత్యానుప్రాస :**

అనుప్రాస పాదాంతంలో ఉంటే అది అంత్యానుప్రాస అవుతుంది.

ఉదా: **'అనుదిన సంతోషణములు**
**జనిత శ్రమతాపదుఃఖ సంతోషణముల్'**

ఇక్కడ 'షణములు' అనే వ్యంజనాలు పాదాంతంలో తిరిగి వచ్చాయి. కావున ఇది అంత్యానుప్రాసాలంకారం.

**లాటానుప్రాస :**

ఒకేపదం తాత్పర్య (భావ) భేదంతో తిరిగి ప్రయోగింపబడితే అది లాటానుప్రాస.

ఉదా: **'కమలాక్షునర్చించు కరములు కరములు'**

ఇక్కడ 'కరములు' అనే పదం రెండుసార్లు ప్రయోగింపబడింది. రెండింటికీ అర్థంలో భేదంలేదు కాని తాత్పర్యంలో భేదం ఉంది.కమలాక్షు నర్చించే కరములే కరములు అని భావం. రెండవ కరములు అనే పదానికి విశిష్టమైన కరములు అని అర్థం తీసుకోవాలి. కావున ఇది లాటానుప్రాసాలంకారం.

**ఛేకానుప్రాస :**

రెండు హల్లులు అర్థభేదంతో వెంట వెంటనే తిరిగి ప్రయోగింపబడ్డాయి. కాబట్టి ఇది ఛేకానుప్రాసాలంకారం.

ఉదా: **సుందర దరహాసములు**

ఈ పదబంధంలో రెండు హల్లులు (దర దర) అర్థభేదంతో వెంటవెంటనే ఉపయోగించబడ్డాయి. కాబట్టి ఇది ఛేకాను ప్రాసాలంకారం.

**ముక్త పదగ్రస్తము:**

ముక్త పదగ్రస్తమంటే విడిచి పెట్టిన పదాన్ని తిరిగి గ్రహించడం. ఒకసారి ప్రయోగించిన పదాన్ని వెంటనే తిరిగి ప్రయోగిస్తే అది ముక్తపదగ్రస్తాలంకారం అవుతుంది.

ఉదా: **'సుదతీ నూతన మదనా**
**మదనాగ తురంగ పూర్ణ మణిమయసదనా'**

ఇక్కడ 'మదనా' అనే పదం విడిచి పెట్టబడి మళ్ళీ వెంటనే గ్రహించబడింది.

**యమకము:**

అక్షర సముదాయంలోని స్వర వ్యంజనాలు రెండూ అర్థభేదంతో తిరిగి ప్రయోగింపబడితే అది యమకాలంకారం.

**ఉదా: 'సైనిక ని<u>కాయము</u> <u>కాయము</u> మరచి పోరాడుచున్నది'**

ఇక్కడ 'కాయము' అనే పదాలు తిరిగి ప్రయోగింపబడ్డాయి. మొదటి కాయము 'నికాయ' శబ్దంలోనిది. దీనికి 'సముదాయం' అని అర్థం, రెండవ కాయము అనేదానికి శరీరము అని అర్థం. సైనిక సముదాయము ఒళ్ళు మరచి పోరాడుచున్నది అని పై వాక్యానికి అర్థం.

అనుప్రాసాలంకారాలలో హల్లుల సామ్యం ఉంటే చాలు. అచ్చుల సామ్యం అక్కరలేదు. యమకంలో అచ్చులు, హల్లులు రెండింటి సామ్యం కావాలి. లాటానుప్రాసలో ఒకేపదం ఒకే అర్థంలో తాత్పర్యంలో ప్రయోగింపబడుతుంది. యమకంలో ఒకే అక్షరాలు భిన్న అర్థాలలో వస్తాయి.

**కింది వాక్యాల్లోని అలంకారాలేవో తెల్పండి.**

1. కామిత ప్రదాత గాంధీతాత ..........................................................................
2. సాధన చేస్తే సాధ్యంకానిదిలేదు ..........................................................................
3. అనగననగ రాగము ..........................................................................
3. మానవులు, దానవులు ..........................................................................
4. నీ మనసే నీ దైవం - నీప్రజ్ఞే నీ ప్రగతి ..........................................................................
5. శాస్త్రదృష్టి, తాత్వికదృష్టి, సాత్వికదృష్టి, క్రూరదృష్టి ..........................................................................
6. తెలుగు పులుగులు వెలుగు పులుగులు ..........................................................................
7. తెలుగు ఊరులు తెలుగు వాడలు తెలుగు వారలు తెలుగు దారులు ..............................
8. మూగవారు కారే, నంగినంగి మాటలాడువారు కారే, మెమ్మెపెప్పే యనువారు కారే

   ..........................................................................
9. నీచత, అధమత, కులహీనత ..........................................................................

## 12.11 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1) వేటూరి ప్రభాకరశాస్త్రి పరిశ్రమ ఫలితమేమి?
2) సంస్కృత గ్రంథాలలోని ఛందోప్రత్యేకత ఎట్టిది.
3) చేమకూర వేంకటకవి తిమ్మక్కను అనుసరించాడు. ఒక ఉదాహరణ ఇవ్వండి.

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి**

1) తాళ్ళపాక వారి వంశాన్ని గూర్చి మీకు తెలిసినది.

2) తెలుగు గ్రంథాలలోని ఛందోప్రత్యేకతలు ఎటువంటివి?

3) కవిలోకమందలి ఆచారమేమిటి.

**ఇ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1) వెంకటకవి తిమ్మక్కను అనుసరించిన సన్నివేశాలు రెంటిని వివరించండి.

2) సుభద్రాకల్యాణకథా విశేషాలేమిటి.

3) చిన్నన్న ద్విపదకెఱుగును, పన్నుగ పెదతిరుమలన్న పదమునకెఱుగున్' అంటే ఏమిటో వివరించండి.

**ఈ.కింది వాక్యాలకు గల లక్షణం చెప్పండి.**

తాళ్ళపాక వారి వంశము పండిత కుటుంబము ..................................................

ఆసాంతము ప్రాసనియమము పాటింపబడినది ..................................................

కృష్ణుడు నవ్వి 'అమ్మ! నేను అతని మందలించెదను' ..................................................

తాళ్ళపాక తిమ్మక్క శ్రీనాధుడు, పోతనల సమకాలికురాలు ..................................................

**ఉ. కింది క్రియాపదాలకు సూచించిన రూపాలు రాయండి.**

తలవంచుట - చదువుట

క్త్వార్థం ..................................................

శత్రర్థకం ..................................................

తుమున్నర్థకం ..................................................

చేదర్థం ..................................................

అనంతర్యార్థం ..................................................

**ఊ. కింది పారిభాషికపదాలను వివరించండి.**

సంధి ..................................................

సమాసం ..................................................

దిరుక్తటకారం ..................................................

ఆమ్రేడితము ..................................................

పుంప్వాదేశము ..................................................

గసడదవాదేశం ..................................................

**ఋ. కింది వ్యాకరణకార్యాలకు మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.**

నామవాచకం ..........................................................................

విశేషణం ..........................................................................

సమాపకక్రియ ..........................................................................

సప్తమీ విభక్తి ప్రత్యయం ..........................................................................

త్రికసంధి ..........................................................................

గుణములు ..........................................................................

యణాదేశ సంధి ..........................................................................

వృద్ధులు ..........................................................................

**ౠ. కింది సమాసపదాలకు విగ్రహవాక్యాలు రాసి అవి ఏ సమాసాలో తెల్పండి.**

వాఙ్మయచరిత్ర ..........................................................................

ప్రథమాంధ్రము ..........................................................................

భవ్యచరిత ..........................................................................

చాటూక్తి ..........................................................................

మనోహరచ్ఛందము ..........................................................................

ఇంద్రగణము ..........................................................................

విజయవిలాసము ..........................................................................

పాతయాచారము ..........................................................................

సాధ్వీమణి ..........................................................................

**ఎ. కింది పదాల్లోని సంధిని విడదీసి అవి ఏ సంధులో తెల్పండి.**

పాతయాచారము ......................................

కనుమరుగగుట ......................................

శ్లేషోక్తి ......................................

ద్వంద్వార్థము ......................................

నిశ్శంకము ......................................

పుట్టిల్లు ......................................

**ఏ. కింది జాతీయాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

పరిచయంచేయు ......................................

ధ్రువపరచు ......................................

అపాదించుట ....................................

మూలకందము ....................................

బదులిడుట ....................................

ఐ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.

1. తిమ్మక్క రచన .......................... ద్విపద.

2. సుభద్ర సౌశీల్యమునకు కవయిత్రి .......................... నాపాదించిన దనియే చెప్పవచ్చును.

3. ఎగుభుజమ్ములవాడు .......................... మధ్యంబు పుడచిపుచ్చుకొను నెన్నడుము వాడు

4. అర్జునుడు .......................... బల్కిన శ్లేషోక్తికి కూడా నీ సౌభాగ్యవతి యుక్తి చాతుర్యమే మూలకందమైనది

5. నీలాలవంటి నా నెలత .......................... కురులు.

ఒ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.

1. తాళ్ళపాక వారి వంశము .......................... కుటుంబము (పండిత / పామర)

2. శ్రీకృష్ణుని చనువు నండజూసుకొని యర్జునుడామెతో .......................... భాషణమునకు దిగును (హాస్య / శృంగార)

3. వాలారు కొనగోళ్ళవడి .......................... (చిక్కుతీసె / ముడివేసె)

4. ప్రశస్తి అను పదానికి అర్థం.......................... (అపకీర్తి / కీర్తి)

5. వాఙ్మయం అను పదంలోని సంధి .......................... (అకారసంధి / అనునాసిక సంధి)

ఓ) కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి అర్థాలు రాయండి.

| పదాలు | నిఘంటు క్రమం | అర్థాలు |
|---|---|---|
| 1. పరిచర్యలు | 1.......................... | .......................... |
| 2. పచరించు | 2.......................... | .......................... |
| 3. పరులు | 3.......................... | .......................... |
| 4. పరోపకారము | 4.......................... | .......................... |
| 5. పరాభవము | 5.......................... | .......................... |

పాఠం -13

# 13.0 దుర్గాబాయి దేశ్‌ముఖ్

## 13.01 భూమిక

మన సమాజంలో ప్రసిద్ధి పొందిన వ్యక్తులెందరో ఉన్నారు. పురుషులతో బాటు స్త్రీలుకూడా ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో ముందుంటున్నారు. సమాజసేవా రంగంలో పేరుగాంచిన వారిలో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఒకరు. ఆమె మన రాష్ట్రానికి చెందినవారు. స్త్రీల సంక్షేమానికి, విద్యావ్యాప్తికి దుర్గాబాయి చేసిన కృషిని ఈ పాఠంలో తెలుసుకోవచ్చు.

## 13.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు...

- భారతీయ మహిళల్లో ప్రఖ్యాతిపొందిన మహిళలు కొందరిని గుర్తిస్తారు.
- దుర్గాబాయి జీవిత విశేషాలను గ్రహిస్తారు.
- దుర్గాబాయి చేసిన సంఘసేవా వివరాలను తెల్సుకుంటారు.
- మహిళా సాధికారతను సంపాదించుటకు దుర్గాబాయి చేసిన కృషిని వివరిస్తారు.
- కార్యదీక్ష, ధైర్యసాహసాలు, పట్టుదల కలవారు ఏదైనా సాధించవచ్చునని గ్రహిస్తారు.

## 13.03 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అధిరోహించు | అంతరిక్షం | ప్రోద్బలం | మనోహరం |
| అనర్గళం | కార్యదీక్ష | పరమసత్యం | ప్రేక్షకులు |
| అభినివేశం | కల్పవృక్షం | ముదిత | సమర్పించు |
| అభిలాష | జీవనోపాధి | వికలాంగులు | వాగ్ధాటి |
| అభ్యుదయం | నిరక్షరాస్యత | వీణావాదన | తర్జుమా |
| ఆప్తమిత్రుడు | నిర్వహణ | స్వచ్ఛంద | ఆదరణ |
| అంతరిక్షం | నిస్వార్థం | సారథి | జయప్రదం |
| పరిమళించు | పరిశోధన | స్ఫూర్తిరూపి | తిలకించు |
| మెప్పు | ప్రశంస | చాకచక్యం | శిథిలము |
| సమరం | మహిళ | నేప్పరి | స్వస్తిచెప్పు |

## 13.04 మూలపాఠం-1

ఆధునిక సమాజంలో స్త్రీలు శాస్త్రరంగం, రాజకీయరంగం, వైద్యరంగం మొదలైన అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పాల్గొంటున్నారు. శాస్త్రపరిశోధకులుగా, దేశనాయకులుగా, డాక్టర్లుగా, లాయర్లుగా, కలెక్టర్లుగా, పోలీసు ఆఫీసర్లుగా, గుమాస్తా పని మొదలు ప్రధానమంత్రి పదవి వరకు అన్ని పనులను అత్యంత సమర్థతతో నిర్వహిస్తున్నారు. కార్లు, విమానాలు నడుపుతున్నారు. హిమశిఖరాలను అధిరోహిస్తున్నారు. అంతరిక్ష పరిశోధనలలో పాల్గొంటున్నారు. మగవారితో సమానంగా సమాజ సేవలో పాలు పంచు కుంటున్నారు. ఇందిరా గాంధీ, సిరిమావో బండారు నాయకే, మార్గరెట్ థాచర్ వంటివారు రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలనధిరోహించారు. అలాంటి పేరెన్నికగన్న స్త్రీల కోవలోనివారే దుర్గాబాయి దేశ్‌ముఖ్. గాంధీజీ పిలుపందుకుని స్వాతంత్ర్య సమరంలో పాల్గొని మహిళాభ్యుదయానికై జీవితాంతం శ్రమించిన నారీరత్నం దుర్గాబాయి. పురుషులతో సమానంగా స్త్రీలు విద్యావతులైనప్పుడే దేశం బాగుపడుతుందనే పరమ సత్యాన్ని గ్రహించి పదకొండేళ్ల వయస్సులోనే బాలికల పాఠశాల ప్రారంభించిన సాహసవంతురాలు.

ఆధునికము - నూతన, ...
అంతరిక్షం - ఆకాశ...
అధిరోహించు - ఎక్కు
పేరెన్నిక - కీర్తివహించుట
సమరం - యుద్ధం
పరమసత్యం - ఒకే ఒక ము... లౌకిక నిజం
మహిళ : స్త్రీ
అభ్యుదయం : ముందంజ
సరదా : ఆనందం

దుర్గాబాయి 1911వ సంవత్సరం జూలై 15వ తేదీన రాజమండ్రిలో జన్మించారు. ఆమె పుట్టిన సంవత్సరం గోదావరి నది పొంగింది. అందుచేతనే దుర్గాబాయిలో ఆవేశం పొంగుతుంటుందని కొందరు చమత్కారంగా చెప్పుకుంటారు. ఈమె తల్లి కృష్ణవేణమ్మ తండ్రి రామారావు. పుట్టిన వంశం, పెరిగిన వాతావరణం దుర్గాబాయిని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దాయి. రామారావు కాకినాడ సబ్‌కోర్టులో ప్లీడరుగా పనిచేసేవారు. ఆయన చదరంగం బాగా ఆడేవారు. వీణావాదనలో నేర్పరి. కాకినాడ సరస్వతీ గానసభలకు కార్యదర్శిగా ఉండేవారు. నలుగురితో కలిసి సరదాగా తిరిగేవారు. దీనులకు, రోగులకు సేవచేసేవారు. కాకినాడలో ప్లేగు, మశూచి వంటి భయంకరమైన అంటువ్యాధులు వ్యాపించినపుడు మురికిపేటలలో తిరుగుతూ రోగులకు సేవచేశారు. తండ్రికి గల ఈ గుణాలన్నీ దుర్గాబాయికి వచ్చాయి.

వీణావాదన - వీణను వాయించు...

దుర్గాబాయి తాతగారు మనోహరం పంతులు. ఆయన రాజమండ్రిలో పోలీసు సూపరింటెండెంటుగా పనిచేసేవారు. ఆయన వీరేశలింగంగారికి ఆప్తమిత్రుడు. ఉద్యోగ ధర్మంతోపాటు తనకు మంచిదని తోచిన పనిని పట్టుదలతో చేసేవారు. వీరేశలింగం తలపెట్టిన సంఘసంస్కరణలకు, స్త్రీజనోద్ధరణకు మనోహరం పంతులు సహాయసహకారాలందించారు. దుర్గాబాయి సంఘ సంస్కరణాభిలాషను, పట్టుదలను తాతగారి వద్ద నుండి పుణికి పుచ్చుకుంది. ధైర్యసాహసాలను ఆమె తండ్రి నుండి అలవరచుకొంది.

ఆప్తమిత్రుడు - ప్రియ స్నేహితుడు
అభిలాష - కోరిక
పరిమళించు - వాసనలు వెద...
పుణికిపుచ్చుకొను : అలవరచుకొను

పువ్వు పుట్టగానే పరిమళించినట్లు దుర్గాబాయి చిన్నతనం నుండే తెలివైన బాలికగా పేరు తెచ్చుకుంది. ముగ్గులు వెయ్యడంలో నేర్పరితనం, చాకచక్యం కనపరిచేది. 1922లో కాకినాడలో కాంగ్రెస్ కార్యాలయం ఆరంభించారు. ఆ భవనంలో చిన్నారి దుర్గ ముగ్గులు తీర్చిదిద్దింది. కాంగ్రెసు ఒక రథంగా దానిపై జెండా ఎగురుతున్నట్లుగా ముగ్గుపెట్టింది. ఆ

పరిమళించుట - వాసన...
చాకచక్యం - నైపుణ్యం
ఆరంభించుట : మొదలుపెట్టు

విజయసారథి - కృష్ణుడు

రథానికి విజయసారథి గాంధీజీ, జవహర్లాలు అర్జునుడు. ఇంకా ప్రకాశం, మోతీలాలు, చిత్తరంజన్‌దాస్, లాలా లజపతిరాయ్, వెంకటప్పయ్య మొదలైనవారు రథాన్ని లాగుతున్నారని పాటకట్టి పాడింది. పెద్దల మెప్పు సంపాదించింది. ఈ సమయం అమె కేవలం ముగ్గులేకాక సంగీతంలో, వీణావాదనలో అమెకు ప్రవేశ ముండేది. పూలజెడలు వేయడం అమెకు సరదా. కాకినాడలో ఎవరింట్లో పెళ్ళి జరిగినా ఈమెను పిలుచుకొని వెళ్లి అమెచేత పెళ్లికూతురుకు పూలజెడ వేయించేవారట. అనాడు ఓర్పుగా, నేర్పుగా పూలజెడ ల్లల్లిన దుర్గ పెరిగి పెద్దదై తోటి స్త్రీల జీవితాలను చక్కదిద్దగల నేర్పరి అయింది. పదకొండు సంవత్సరాల వయసులోనే భారత రామాయణాలు చదివింది. హిందీ, ఉర్దూ భాషలు నేర్చుకుంది. గాంధీజీ పిలుపందుకుని అంగ్లం చదవరాదని నిశ్చయించుకుని అయిదవ క్లాసుతో చదువుకు స్వస్తిచెప్పింది. 1920లో 11 సంవత్సరాల దుర్గ ఒక బాలికా పాఠశాలను ప్రారంభించింది. చుట్టుపక్కల పిల్లలను కూడదీసుకుని వారికి ముగ్గులు, కోలాటాలు, ఆటపాటలు, హిందీ నేర్పేది. తన తల్లి కృష్ణవేణమ్మను ప్రోత్సహించి, చదివించి హిందీలో భాషాప్రవీణ పట్టాన్ని పొందగలిగేట్టు చేసింది.

మెప్పు - మన్నన
చక్కదిద్దు - బాగుచేయు
నేర్పరి - జాణ

1923వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సభలకు హిందీ చదవడం, మాట్లాడటం వచ్చిన వాలంటీర్లు కావలసి వచ్చింది. ఆ సభకు 600 మంది స్త్రీ వాలంటీర్లను తయారుచేసిన ఘనత దుర్గదే. అప్పటికి అమె వయస్సు కేవలం 14 సంవత్సరాలు. 1923వ సం॥లో కాకినాడలో జాతీయ కాంగ్రెస్ మహాసభలు జరిగిన సందర్భంలో ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటైంది. ప్రవేశానికి టిక్కెట్లు పెట్టారు. ప్రవేశద్వారం దగ్గర టిక్కెట్లు గల ప్రేక్షకులను లోపలకు అనుమతించే బాధ్యత దుర్గాబాయికి అప్పగించబడింది. తెల్లటి దుస్తులు, వెయిస్టు కోటు వేసుకున్న ఒక స్ఫురద్రూపుడు తలవంచుకుని లోపలకు పోబోతుండగా టికెట్టు కొనమని నిలబెట్టింది. వెంకటప్పయ్యగారు పరుగున వెళ్ళి 'ఆయన జవహరులాల్ నెహ్రూ, ఆయననే లోపలకు పోనీయవా!' అని మందలించారు. జవహర్‌లాల్ దుర్గ నిజాయితీని మెచ్చుకుని దేశానికి కావలసింది ఇటువంటివాళ్ళే అని ప్రశంసించారు. రెండణాలు పెట్టి టిక్కెట్టు కొనుక్కుని సభలోకి ప్రవేశించారు. తరువాత దుర్గ జవహరులాల్‌కు ఎంతో సన్నిహితురాలయింది.

ఘనత - గొప్పదనం
ప్రేక్షకులు - చూచువారు
స్ఫురద్రూపుడు - అందమైన ఆకారం కలవాడు
ప్రశంసించుట - మెచ్చుకొనుట, పొగడుట
సన్నిహితము - దగ్గర

గాంధీజీ కోటీ రూపాయల నిధినివసూలు చేయడానికి దేశమంతటా తిరుగుతూ కాకినాడ వచ్చారు. దుర్గాబాయి స్త్రీలకొరకు ప్రత్యేకంగా ఒక సభనేర్పాటు చేసి ఆ సభకు మహాత్ముని అహ్వానించింది. కొంతమంది నాయకులు 'ఐదువేల రూపాయలు ఇస్తేగాని గాంధీగారు ఆ సమావేశంలో ఉపన్యసించరు' అన్ని చెప్పారు. గాంధీ పురాణంచెప్పి, స్త్రీలతో జాతీయగీతాలు పాడించి, దుర్గాదాసువంటి నాటకాలు వేసి తొందరలోనే అయిదువేల రూపాయలు సంపాదించింది. గాంధీజీని అహ్వానిస్తూ దుర్గాబాయి చిన్న ఉపన్యాసం చేసింది. అది విన్న మహాత్ముడు తన ఉపన్యాసాన్ని అనువదించటానికి దుర్గాబాయినే ఎన్నుకున్నాడు. ఆ సభలో అయిదు నిముషాలకు మాత్రమే పరిమితమైన అమె ఉపన్యాసం అనర్గళంగా రెండుగంటలసేపు సాగిపోయింది.

నిధి - కోశము
మహాత్ముడు - గొప్పవాడు
అనర్గళము - ఎడతెరిపి లేకుండా

హరికథలు, బుర్రకథలు, నాటకాలు, గాంధీపురాణం మొదలైనవి చెప్పి సంపాదించిన అయిదువేల రూపాయలను స్త్రీల తరపున దుర్గాబాయి కాంగ్రెసు నిధికి సమర్పించింది. ఎందరో స్త్రీలు తమ ఆభరణాలను ఆనందంగా గాంధీజీకి సమర్పించారు. ఆనాడు స్త్రీలంతా కలిసి ఇచ్చిన రొక్కం లెక్కవేస్తే పాతికవేలకు పైగా తేలిందట. అలా గాంధీజీతో దుర్గాబాయికి పరిచయం ప్రారంభం అయింది. ఆంధ్రదేశపు పర్యటనలో ఆయనకు దుర్గాబాయి అధికారపూర్వక అనువాదకురాలుగా పనిచేసింది. దుర్గాబాయి ఏర్పాటుచేసిన విశిష్టమైన స్త్రీల సభవల్ల, ఆయన ఉపన్యాసాలను తర్జుమా చేసిన వాగ్ధాటివల్ల ఆమె గాంధీగారి ఆదరణకు పాత్రురాలైంది.

ప్రారంభం - మొదలు
పర్యటన - యాత్ర
ఆభరణాలు - నగలు
రొక్కం - ధనం
విశిష్టము - గొప్ప
వాగ్ధాటి - మాటలవేగం
ఆదరణ - ప్రేమ, గౌరవం
తర్జుమా - అనువాదం

## పాఠగత ప్రశ్నలు 1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. సమరం అనువదానికి అర్థం ( )

అ) యుద్ధం ఆ)భయం ఇ)ధైర్యం ఈ) సాహసం

2. పాలువంచుకోవడం అంటే ( )

అ)పాలు తాగడం ఆ) కార్యాన్ని నిర్వహించడం
ఇ)భాగం పంచుకోవడం ఈ) భోజనం చేయడం

3. తీర్చిదిద్దడం అనగా ( )

అ) చక్కగాతయారుచెయ్యడం ఆ)అక్షరాలు దిద్దడం
ఇ)ముగ్గులు వెయ్యడం ఈ)పాటలు పాడడం

4. స్ఫురద్రూపి అనే పదానికి అర్థం ( )

అ)అందమైనవాడు ఆ)కురూపి ఇ) తలపునకుతెచ్చేవాడు ఈ)పెద్దవాడు

5. వాగ్ధాటి అంటే ( )

అ) చక్కగా మాట్లాడగలగటం ఆ)పోట్లాడటం
ఇ)మితంగా మాట్లాడడం ఈ)ఎక్కువగా మాట్లాడడం

6. దుర్గాబాయి తండ్రి కాకినాడ సబ్‌కోర్టులో చేసిన ఉద్యోగం ( )

అ) స్టెనో ఆ)కార్యదర్శి ఇ)పోలీసు సూపర్నెంటు ఈ)తాసీల్దారు

తెలియని విషయాలను తెలుసుకోవడానికి కావల్సింది పాండిత్యం కాదు కుతూహలం

7. దుర్గాబాయి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో అనువాదకురాలిగా పనిచేసింది. ( )

అ) జవహర్‌లాల్ నెహ్రూకు ఆ)గాంధీగారికి
ఇ)కొండా వెంకటప్పయ్య గారికి ఈ)ప్రకాశంగారికి

8. దుర్గాబాయి గాంధీగారికి స్త్రీల తరపున సమర్పించినది ( )

అ) ఐదువేల రూపాయలు ఆ)కోటి రూపాయలు ఇ)ఆభరణాలు ఈ)ఎకరం పొలం

9. దుర్గాబాయి నేర్పుసంపాదించినది. ( )

అ) తబలావాదనలో ఆ)పూలజెడలు అల్లడంలో ఇ)వంట వండుటలో ఈ)నాట్యం చేయడంలో

10. వీరేశలింగంగారి ఆప్తమిత్రుడు. ( )

అ) మనోహరం పంతులు ఆ)దుర్గాబాయి ఇ)రామారావు ఈ)నారాయణరావు

జవాబులు: 1-అ, 2-ఇ, 3-అ, 4-అ, 5-అ, 6-అ, 7-అ, 8-అ, 9-అ, 10-అ.

## 13.05 మూలపాఠం-2

దుర్గాబాయి పన్నెండు సంవత్సరాలు నిండకుండానే అయిదవ క్లాసుతో చదువుకు స్వస్తి చెప్పింది. ఆమె విద్యాభిలాష దృఢమైనది, ప్రగాఢమైనది. పాతికేళ్ళ వయసులో (1933-34లో) ఉన్నత విద్యను అభ్యసించాలని అభిలషించింది. గోపరాజు రామచంద్రరావుగారి ప్రోత్సాహంతో ఒక్క సంవత్సరంలో కాశీ విశ్వవిద్యాలయం నుండి ప్రైవేటుగా చదివి మెట్రికులేషన్ పరీక్ష పాసైంది. అదే విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియట్ పరీక్ష కూడా నెగ్గింది.

ఇంటర్ చదువుతుండగా పండిత మదన్‌మోహన మాలవ్యా ప్రోద్బలం లభించింది. మాలవ్యాలోని ఓర్పు, ఔదార్యం, సేవాపరాయణత అవిడను ప్రభావితురాలిని చేశాయి. ఆయనలోని పరోపకార పారీణత, వ్యక్తిత్వం, కార్యదీక్ష, విరామమెరుగని కృషి ఆమెకు గొప్ప ప్రేరణనిచ్చాయి. ఎప్పటికైనా మహామనీషి మదన మోహన మాలవ్యావలె ప్రజాశ్రేయస్సుకోసం, విజ్ఞానం కోసం ఒక్క భవనమైనా నిర్మించగలనా? అని తలపోసేది. ఆనాటి ఆలోచన నేటి ఆంధ్ర మహిళాసభ కల్పవృక్షంగా ఎదగటానికి ఒక సూచన కావచ్చు.

1939వ సం॥ నాటికి దుర్గాబాయి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ప్రథమశ్రేణిలో ఆనర్సు డిగ్రీ పొందింది. తరువాత మద్రాసులో న్యాయశాస్త్రం చదవడం మొదలు పెట్టింది. ఆ విజ్ఞానపు మెట్టు కూడా అధిరోహించిపట్టా పుచ్చుకుని న్యాయవాది అయింది. కొద్దికాలంలోనే ప్రముఖ న్యాయవాదిగా స్త్రీ పురుషసమాన హక్కుల సాధనకు ఆమె పాటుపడింది.

స్వస్తిచెప్పడం - ముగింపు చెప్పడం
అభిలాష - కోరిక
అభ్యసించు - చదువు
ప్రోద్బలం - బలవంతంచేయడం, ఒత్తిడి తేవడం

ఔదార్యం- ఉదారత, దయ
సేవాపరాయణత - ఇతరులకు సహాయపడుటలో లగ్నమైన మనస్సు
పారీణత - నేర్పరితనం
మహామనీషి - గొప్పవ్యక్తి

'మనఃస్ఫూర్తిగా శక్తివంచన లేకుండా ఒక పని చేయపూనుకుంటే స్త్రీ కొండలనే కదిలించగలదు' అన్నారు గాంధీజీ.

1930వ సంవత్సరంలో గాంధీగారు ఉప్పుసత్యాగ్రహం ప్రారంభించారు. మద్రాసులో ఉప్పుసత్యాగ్రహం జరగటానికి దుర్గాబాయి చేసిన కృషి ప్రశంసార్హం. ఆ ఉద్యమాన్ని ఆమె జయప్రదంగా, అత్యంత సమర్థతతో నిర్వహించింది. ఆమె నాయకత్వంలో ఉద్యమస్థాయి శిఖరాగ్రాన్నంటింది. పోలీసులు పలువిధాల హింసించినా ఆమె చెక్కుచెదరక నిలిచింది. దాదాపు 22 రోజులు ఉద్యమాన్ని నడిపి బ్రిటిషువారిని గడగడలాడించింది. దుర్గాబాయిని పోలీసులు అరెస్టుచేసి రాయవేలూరు జైలులో ఉంచారు.

ఆమె జైలులో ఉండగా ఆటపాటలతోను, విద్యాబోధనతోను, నూలు వడకడంతోను జైలు జీవితానికే కొత్త రూపం ఇచ్చింది. తోటి ఖైదీలలో చైతన్యం, ఉత్సాహం వెల్లివిరిసేలాగా జైలు జీవితాన్ని తీర్చిదిద్దింది. తోటివారిలో దేశభక్తి నూరిపోసింది. జైలు జీవితంలోని విషాదం మనసుకి పట్టించుకోకుండా యుగమొక క్షణంలాగా గడిపే నూతనోత్సాహాన్ని వారిలో నింపేది. వేరస్తుల్లో మానసిక పరిణామం తీసుకురావాలనే మాటను దుర్గాబాయి చేతల్లో చేసిచూపింది.

1932వ సంవత్సరంలో దుర్గాబాయిని మరొకసారి అరెస్టుచేసి మధురై జైలులో ఉంచారు. ఆ జైలులో ఆమెను అధికారులు శారీరకంగా, మానసికంగా మహావేదనకు గురిచేశారు. తోటి ఖైదీస్త్రీల భయంకర మానసిక రుగ్మతలను కళ్ళారా తిలకించిన దుర్గాబాయి వారిని ఆ స్థితినుండి కాపాడింది. వారిపట్ల సానుభూతి ఆమె హృదయాన్ని కదిల్చివేసింది. జైలులో ఆమె ఆరోగ్యం శిథిలమైపోయింది. అందువల్ల ఆమె కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో తన చదువు కొనసాగించింది.

అధిరోహించు - ఎక్కు
మనఃస్ఫూర్తి - హృదయమునకు నిండుగా
ప్రశంసార్హం - పొగడతగింది
శిఖరాగ్రం - కొట్టకొన
వెల్లివిరియు - పొంగిపొరలు
సమర్థత - చాకచక్యం, నైపుణ్యం
జయప్రదం - విజయవంతం
అత్యంతము - మిక్కిలి

విషాదం - బాధ
వెల్లివిరియు - పొంగిపొర్లు
పరిణామం : మార్పు

వేదన - బాధ
రుగ్మత - రోగం, వ్యాధి
తిలకించు - చూచు
శిథిలమగు - చెడిపోవు
కళ్ళారా - కనులనిండా

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. పరోపకార పారీణత అంటే ( )

అ) ఇతరులకు బాగా ఉపకారం చేయడం ఆ) ఇతరులకు చదువు చెప్పాలనుకోవడం

ఇ)ఇతరులకు అపకారం చెయ్యడం ఈ) ఇతరులలో పోట్లాడడం

2. కల్పవృక్షం అనే పదానికి అర్థం ( )

అ) కోరినకోరికలు తీర్చే చెట్టు ఆ)మర్రిచెట్టు ఇ)కల్పించినచెట్టు ఈ)కనిపించనిచెట్టు

3. అధిరోహించడం అనగా ( )

అ) ఎక్కడం ఆ)నిర్వహించడం ఇ)అనుకున్నది చేయడం ఈ)దిగడం

4. రుగ్మత అనగా ( )
అ) ఆరోగ్యం ఆ)రోగం ఇ)సంతోషం ఈ)మంచితనం

5. దేశభక్తి అనే పదబంధం ( )
అ) ద్వంద్వ సమాసం ఆ)ద్విగుసమాసం
ఇ)సప్తమీ తత్పురుషసమాసం ఈ)షష్ఠీతత్పురుష సమాసం

6. ప్రజాశ్రేయస్సు అనే పదబంధం ( )
అ) షష్ఠీతత్పురుష సమాసం ఆ)సప్తమీతత్పురుష సమాసం
ఇ) విశేషణపూర్వపద కర్మధారయ సమాసం ఈ) రూపకసమాసం

7. గడగడలాడించడం అనే పదానికి అర్థం ( )
అ)భయపెట్టడం ఆ)సంతోషపెట్టడం ఇ)చలితో వణకడం ఈ)భయంతో వణకడం

8. విద్యాభిలాష అనే పదంలోని సంధి ( )
అ) సవర్ణదీర్ఘసంధి ఆ)గుణసంధి ఇ)త్రికసంధి ఈ)అకారసంధి

**జవాబులు** : 1-అ, 2-అ, 3-అ, 4-ఆ, 5-ఇ, 6-అ, 7-అ, 8-అ.

## 13.06 మూలపాఠం-3

సాయంకాలం - సాయంత్రం
చేరదీయు - దగ్గరికి తెచ్చు

దుర్గాబాయి తమ్ముడు నారాయణరావుకు మద్రాసులో ఉద్యోగం రావడంతో దుర్గాబాయి కుటుంబం మదరాసు చేరింది. సాయంకాలాలు తమ ఇంటివద్ద ఆడుకునే పిల్లల్ని చేరదీసి దుర్గాబాయి. ఆమె తల్లి కృష్ణవేణమ్మ వారికి ఆటలు, ముగ్గులు నేర్పించడం ప్రారంభించారు. పిల్లల సంఖ్య పెరగడంతో వారిని ఒక సంఘంగా తయారుచేసి దానికి 'లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావనం' అనే పేరు పెట్టారు. పిల్లలతో పాటు పెద్దలుకూడా ఈ సంఘానికి రాసాగారు. దుర్గాబాయి ఈ పెద్దలను అందరినీ కలిపి ఒక స్త్రీల క్లబ్బుగా తయారుచేసింది. అదే క్లబ్బు 1938వ సంవత్సరం నాటికి ఆంధ్రమహిళాసభగా రూపుదిద్దుకుంది.

స్వచ్ఛందం - ప్రతిఫలంకోరని
నిస్వార్థం - తనదంటూ లేనిది, ఆశించని
ఉపాధి - ఉద్యోగం, సంపాదన, జీవిక
సాధికారత - స్వయం అధికారం
విస్తరించు - వ్యాపించు

ఆంధ్రమహిళాసభ స్వచ్ఛంద సేవాసంస్థ. ఈ సభలో విద్యా, నృత్య, గాన, చిత్రలేఖన విభాగం, పారిశ్రామిక విభాగం ఉండేవి. ఈ సభలో విద్యాబోధనతోపాటు నవారు నేయడం, బట్టలు కుట్టడం, చేతిసంచులు అల్లడంవంటి చేతిపనులలో శిక్షణ ఇచ్చేవారు. వేలకొలది స్త్రీలు దూరప్రాంతాలనుండి ఈ సంస్థ నిర్వహించే తరగతులలో శిక్షణ పొందటానికి రాసాగారు. ఈ విధంగా వచ్చే స్త్రీలకు జీవనోపాధిని కలిగించే శిక్షణనిస్తూ వారిని నిస్వార్థ కార్య నిర్వాహకురాండ్రుగా తయారుచేసింది దుర్గాబాయి. ఈ విధంగా మహిళా సాధికారతకు ఆమె ఆనాడే విత్తు నాటింది.

ఇలా దుర్గాబాయి ప్రారంభించిన క్లబ్బు, ఈనాడు ఆంధ్రమహిళా సభగా విస్తరించి ఒక

కల్పవృక్షంగా మారి వేలమంది స్త్రీలకు నీడను ఇస్తోంది. ఆంధ్ర మహిళాసభ విస్తరణలో నిస్వార్థంగా కృషిచేసి శ్రమకోర్చి ఉత్సాహంతో సేవకు అంకితమైన మహిళామణులు ఎందరో ఉన్నారు.

దుర్గాబాయి తలపెట్టిన కార్యక్రమాలకు సభ నిర్వహణకు, భవనాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అవసరమైంది. దుర్గాబాయి దీక్షను, పట్టుదలను మెచ్చుకుని జమీందారులు, శ్రీమంతులు విరివిగా విరాళాలు అందించేవారు. సామాన్య పౌరులు సహితం తమకున్నదానిలో మహిళాసభకు సమర్పించేవారు. మహిళాసభ సభ్యులు ఇంటింటికి తిరిగి చందాలు వసూలుచేసేవారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి వాటికి ప్రవేశరుసుం పెట్టి ధనం సమకూర్చేవారు. దుర్గాబాయికి తోడుగా నిలిచిన మహిళామణులు ఆంధ్ర మహిళాసభలో పలువురు ఉన్నారు. అందులో ప్రతి ఒక్కరి కృషి మహిళాసభను మహోన్నత స్థాయికి తీసుకుపోవడానికి కారణమయింది. వీరు కాక మరెందరో మహానుభావులు సహకరిస్తూనే వున్నారు.

సహితం -కూడా
విరాళం - చందా
పలువురు -చాలా మంది
మహిళ స్త్రీ
సహకరించు సాయపడు
అభ్యుదయం ప్రగతి

దుర్గాబాయి కృషిఫలితంగా ఏర్పడిన ఆంధ్రమహిళాసభ స్త్రీల అభ్యుదయానికి అనేక విధాలుగా కృషిచేస్తోంది. అనాథలైన స్త్రీలకు విద్యను, విజ్ఞానాన్ని ప్రసాదించి, వారు స్వతంత్రంగా జీవించేందుకు తోడ్పడుతోంది. చిన్నపిల్లలకు శిశువిహార్, బాలవాడీలు, స్త్రీలకు వయోజన విద్యాలయాలు ఏర్పాటు చేసింది. స్త్రీలకు, పిల్లలకు వైద్యసదుపాయం కలిగించేందుకు నర్సింగ్‌హోములు నిర్వహిస్తోంది. వీటిలో ఆధునిక వైద్య చికిత్సా సౌకర్యాలు అన్నీ ఉన్నాయి. వికలాంగులైన బాలబాలికలకు వైద్య సదుపాయాలున్నాయి. నర్సులకు శిక్షణనిచ్చే ఏర్పాట్లు ఉన్నాయి. అంగవికలురకు వృత్తి విద్యలలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. హైదరాబాద్‌లో మహిళా కళాశాలలు, పాఠశాలలు, శిక్షణ సంస్థలు, రిసోర్సు సెంటర్లు నిర్వహిస్తోంది.

ఆంధ్రమహిళాసభ మద్రాసునుండి, హైదరాబాద్‌కు, అక్కడి నుండి సమీప గ్రామాలకు విస్తరించి శాఖోపశాఖలై అనే సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

శాఖోపశాఖలు - కొమ్మలు, రెమ్మలు
అనాథలు ఎవరూ లేనివారు

## పాఠగత ప్రశ్నలు-3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. దుర్గాబాయి కుటుంబం మద్రాసుకు చేరిన కారణం ( )

అ) తమ్ముడికి ఉద్యోగం లభించటం ఆ)తనకు ఉద్యోగం లభించటం
ఇ)మద్రాసులో చదువుకోవడానికి ఈ)తల్లి అనారోగ్యంవల్ల

2. 'లిటిల్ లేడీస్ ఆఫ బృందావనం'లో మొదట చేరినవారు ( )

అ) పిల్లలు ఆ)పెద్దలు ఇ)వృద్ధులు ఈ)మహిళలు

3.ఆంధ్రమహిళా సభ ( )

అ)ఒక పాఠశాల ఆ)ఒక స్వచ్ఛంద సంస్థ ఇ)ఒక యంత్రాంగం ఈ)ఒక భవనం

4. మహిళా సభ సభ్యులు ధనాన్ని ప్రోగుచేసిన విధం ( )

అ)తలిదండ్రులనడిగి ఆ)భిక్షమడిగి ఇ)చందాలు వసూలుచేసి ఈ)తామే ధనమిచ్చి

5. శాఖోపశాఖలు అనే పదానికి అర్థం ( )

అ) చెట్లు, చేమలు ఆ) ఏడ్పులు ఇ)శాకము, ఉపశాకము ఈ)కొమ్మలు, రెమ్మలు

జవాబులు : 1-ఆ, 2-అ, 3-ఆ, 4-ఇ, 5-ఈ.

## 13.07 మూలపాఠం-4

దుర్గాబాయి స్త్రీజనాభ్యుదయానికి, దేశప్రగతికి ఎంతగానో కృషిచేశారు. 1946వ సం॥లో నెహ్రూ ఆహ్వానంపై ఢిల్లీవెళ్ళి 1950వ సం॥ వరకు భారత రాజ్యాంగ నిర్మాణసభా సభ్యురాలిగా పనిచేశారు. 1952వ సం॥లో ప్లానింగు కమీషన్ మెంబరుగా అటు తరువాత కేంద్ర సంక్షేమ సంఘానికి అధ్యక్షురాలిగా పదేళ్ల పనిచేసి, సాంఘిక సంక్షేమ పథకాలను భారతదేశమంతటా అమలు జరిపారు. కేంద్ర ప్లానింగు కమీషన్‌లో ఉన్నప్పుడే ఆర్థిక మంత్రి డా॥ చింతామణి దేశ్‌ముఖ్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం పెరిగి వారి వివాహానికి దారితీసింది.

స్త్రీజన అభ్యుదయం - ఆడువారి అభివృద్ధి
భారత రాజ్యాంగ నిర్మాణసభ - భారతదేశపు పరిపాలనా సూత్రములను రచించుటకు ఏర్పడిన సమావేశం

డాక్టర్ దేశ్‌ముఖ్ మహామేధావి, వివేకశాలి. దుర్గాబాయిలోని కార్యదీక్ష, నిజాయితీ, వాక్చాతుర్యం ఆయనను ఆకర్షించాయి. వారిరువురి ఆదర్శాలు, కార్యదీక్ష, క్రమశిక్షణ ఒకే విధమైనవి కావడంవల్ల వారి వివాహం దేశాభ్యుదయానికి తోడ్పడుతుందని నెహ్రూ ఆశీర్వదించారు.

వారి వివాహం 1953వ సంవత్సరంలో నెహ్రూ, సుచిత్రా కృపలానీ, సోదరుడు నారాయణ రావుల సమక్షంలో జరిగింది. వివాహానికి ఇందిరాగాంధీ, నెహ్రూ సోదరీమణులు వచ్చారు.

వివేకము - మంచి చెడులమధ్య భేదాన్ని చూడగలతెలివి.
మేధావి - బుద్ధిశాలి
కార్యదీక్ష - పనిచేసే పట్టుదల
వాక్చాతుర్యం - మాటనేర్పు
నిరక్షరాస్యత -చదువులేకపోవడం
అభ్యుదయం - పురోగతి, ముందంజ

భార్యాభర్తలు ఇద్దరు నిస్స్వార్థంగా ప్రజాసేవకు అంకితమైనవారు. వారి కల్యాణం లోక కల్యాణం అని చెప్పవచ్చు. దేశ్‌ముఖ్‌కు ఉన్న విశాల దృక్పథం చాలా అరుదుగా మానవుల్లో కనిపిస్తుంది. దుర్గాబాయి తన భర్తని గురించి చెబుతూ 'ఆయన నన్ను సామర్థ్యం కల కార్యనిర్వాహకురాలిగా తీర్చిదిద్దారు' అంది.

దుర్గాబాయి 1959వ సం॥ నుండి 1961వ సం॥ వరకు జాతీయ విద్యామండలి అధ్యక్షురాలిగా పనిచేసింది. రెండవ కామన్వెల్తు ఎడ్యుకేషను సమావేశంలో భారతదేశపు ప్రతినిధిగా పాల్గొంది. ప్రపంచ ఆహార సంస్థల సమావేశానికి దేశ్‌ముఖ్ దంపతులు వెళ్ళారు. ఆ సమావేశంలో ఆమె అభివృద్ధి చెందుతున్న దేశాలలో పోషకాహారం, దాని వ్యాప్తి, అందుకు కావలసిన శిక్షణ గురించిన వ్యాసం సమర్పించింది. భారతదేశంలో నిరక్షరాస్యతను

దృక్పథం - వైఖరి

నిర్మూలించడానికి ప్రభుత్వపరంగా చేయవలసిన కృషి హైదరాబాదులోని ఆంధ్రమహిళాసభకు లభించింది. ఈ దంపతుల కృషి ఫలితంగా ఆంధ్రమహిళాసభ హైదరాబాదులో సొంతంగా భవనం నిర్మించింది.

1970వ సం॥లో ఢిల్లీలో సాంఘికాభివృద్ధి సమాఖ్య, పాపులేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపనకు తోడ్పడింది.

1963వ సం॥లో దుర్గాబాయికి ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు పట్టానిచ్చి గౌరవించింది. వయోజన విద్యా సేవకు గుర్తింపుగా ఆమెకు 'నెహ్రూ లిటరసీ' అవార్డు లభించింది. 1975లో ఆమెకు కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదుకూడా ఇచ్చి సత్కరించింది.

దుర్గాబాయి శక్తి సామర్థ్యాలు అనంతం. ఆమెలో ధైర్యసాహసాలు, సేవాపరాయణత మొక్కవోనివి. పదేళ్ళ వయసులో దుర్గకు మాతృభాష తెలుగుతోపాటు హిందీ, ఉర్దూ భాషలలో అభినివేశం కలిగింది. అపారమైన శక్తిసామర్థ్యాలూ, కార్యదీక్ష, ఉత్సాహం, పట్టుదల కలది కాబట్టే పదేళ్ళ వయసులో బాలికలకోసం హిందీ పాఠశాల స్థాపించి కాంగ్రెస్ సభలకు వలంటీర్లను తయారుచేయగలిగింది.

పదేళ్ళ వయసులో దుర్గలాగా పూలజెడలు వేసేవాళ్ళు, పాటలు పాడేవాళ్ళు, పద్యాలు నేర్చేవాళ్ళు, కార్యక్రమాలు నిర్వహించేవాళ్ళు, ధైర్యసాహసాలు కలవాళ్ళు లేరంటే అతిశయోక్తి కాదు.

దుర్గాబాయి పట్టుదలకు మారుపేరు. 'అఖిల భారత నాయకురాలివి... ఇప్పుడు మెట్రిక్ పరీక్షలు కట్టడం చిన్నతనం' అని కొందరు నాయకులు చెప్పినా, పట్టుపట్టి చదువుకుని ఆనర్స్, డిగ్రీ, లా పట్టా పుచ్చుకుంది. తాను నమ్మిన ఆదర్శాలను సాధించడానికి ఎంతటి కష్టాన్నైనా సహించగల ధీరురాలు. ఆవిడ సిద్ధ సంకల్పురాలు.

నవ్యతకు మారుపేరు దుర్గాబాయి. ఆవిడ ఎడారిలో పూలు పూయించగలదు. భీరువును కార్యశూరునిగా మార్చగలదు. అనర్గళ వాక్ప్రవాహం, వాదపటిమ దుర్గాబాయిలో చెప్పుకోదగ్గ గుణాలు. ఆమె ఉపన్యాసం విని సరోజినీ నాయుడు కూడా ప్రభావితురాలైంది. కోర్టులో ఆమె కేసులు వాదిస్తున్నప్పుడు మన లాయర్లు కూడా ఆశ్చర్యచకితులయ్యేవారు. స్త్రీలలో సాంఘిక, ఆర్థిక, నైతిక అభివృద్ధి కలగనిదే సమాజ పురోగతికి అర్థంలేదని నమ్మిన స్త్రీ ఆమె. నిరంతర నిర్విరామ పరిశ్రమ ఆవిడ లక్ష్యం. వేషభాషలు, అలంకారాల పట్ల ఆవిడకు పట్టింపు తక్కువ. ఆవిడ ఎంతటి మహానాయకులతోనైనా నిస్సంకోచంగా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుంది. శ్రీమతి దుర్గాబాయికి సేవాపరాయణత్వం సహజంగా సంక్రమించింది. ఆమె సభలు, సంస్థలు నిర్వహించడానికి ఎక్కడా శిక్షణపొందిన వ్యక్తికాదు. ఆవిడ తాను నమ్మిన ఆదర్శాలకు జీవితం ధారపోసింది. ఉద్యమాలలో ఉన్నతి వహించింది. దుర్గాబాయి ఒక

దంపతులు - భార్యాభర్తలు

ప్రయోజనము - ఉపయోగం

సత్కరించు - గౌరవించు
అనంతం - అంతంలేనివి
సేవాపరాయణత - సేవచేయవలెనను కోరిక
అపారము - అంతులేని
మొక్కవోని - ఎనలేని, లెక్కించలేని, ఎదురులేని, దృఢమైన
అభినివేశం - తెలివితేటలు, ప్రజ్ఞ

సిద్ధసంకల్పురాలు - జన్మతో వచ్చిన ఆలోచనాశక్తిగలది, దేనిని చేయాలనుకుంటే దానిని నెరవేర్చగలిగిన శక్తియుక్తులు కలిగినట్టిది
నవ్యత - కొత్తదనం
అనర్గళ వాక్ప్రవాహం - అడ్డులేని నదివలె సాగిపోవు మాటనేర్పు
భీరువు - పిరికివాడు
వాదపటిమ - వాదించే నైపుణ్యం

సద్గుణాలు - మంచిగుణాలు
పురోగతి - ముందంజ
నిరంతరము - ఎడతెగని
నిర్విరామము - ఎడతెరిపిలేని
నిస్సంకోచం - అనుమానం లేకుండా
నిరంతరం - ఎల్లప్పుడూ
నారీమణి - స్త్రీరత్నం
భావితరాలు - ముందుతరాలు

వ్యక్తికాదు. ఒక వ్యవస్థ. ఒక స్త్రీమూర్తి మాత్రమే కాదు. ప్రేరణ. ప్రోత్సాహాన్ని అందించే మహాశక్తి. దుర్గాబాయి గొప్ప కార్యదీక్షా పరాయణురాలు. విసుగు, విరామం ఎరుగక శ్రమించిన నిస్వార్థ సేవకురాలు. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టి పట్టుదలతో, దీక్షతో విజయం సాధించిన ఆదర్శ మహిళ. మహిళా ప్రపంచంలోనే కాక మహానాయకులలో సైతం ఉన్నత స్థానం అందుకున్న మహావ్యక్తి. నిరంతర కృషి, వివిధ భాషలలో పాండిత్యం, వాక్చతురత, రాజనీతి, సంఘసేవ మొదలైన ఎన్నో సద్గుణాలు ఆమెలో ఉన్నాయి. అవి ఎందరో మహనీయుల ప్రశంసలను అందుకున్నాయి.

దుర్గాబాయి సామాన్య బాలికగా పుట్టి పెరిగి స్వయంకృషితో మహోన్నత స్థానాన్ని పొందిన నారీమణి. ఆమె వ్యక్తిత్వం బాలలక్ష్మ భావితరాల వారికి ఆదర్శప్రాయం.

## పాఠగత ప్రశ్నలు-4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భారత రాజ్యాంగ నిర్మాణ సభాసభ్యురాలిగా పనిచేసిన వనిత ( )

అ) ఇందిరాగాంధీ ఆ) కస్తూర్బా గాంధి ఇ) దుర్గాబాయి ఈ)మదర్ థెరెస్సా

2. దుర్గాబాయి, దేశ్‌ముఖ్‌ల వివాహం దేశాభ్యుదయానికి తోడ్పడుతుందని ఆశీర్వదించినవారు

అ) గాంధీ ఆ)నారాయణరావు ఇ)నెహ్రూ ఈ)నేతాజీ ( )

3. సాక్షరతా భవనం నిర్మించిన స్థలం. ( )

అ)మద్రాసు ఆ)మహబూబ్‌నగర్ ఇ)హైదరాబాద్ ఈ)కర్నూలు

4. దుర్గాబాయికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిరుదు ( )

అ) పద్మభూషణ్ ఆ) పద్మశ్రీ బిరుదు ఇ)గౌరవ డాక్టరేటు ఈ)పద్మవిభూషణ్

5. వాక్చతురత అనే పదానికి అర్థం ( )

అ)మాటకారితనం ఆ)నేర్పరితనం ఇ)నైపుణ్యం ఈ)మంచిప్రవర్తన

**జవాబులు :** 1-ఇ, 2-అ, 3-ఇ, 4-అ, 5-అ.

## 13.08 కీలకభావనలు

- ఆధునిక సమాజంలో స్త్రీలు శాస్త్ర, రాజకీయ, విద్యా, వైద్య రంగాలతోబాటు ఇతర రంగాల్లో కూడా పురుషులతో సమానంగా పాల్గొంటున్నారు.
- ఇందిరాగాంధీ, సిరిమావో భండారునాయకే, మార్గరెట్ థాచర్‌ల కోవకు చెందిన మహిళామూర్తి శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్.

- దుర్గాబాయి రాజమండ్రిలో జన్మించారు. ఆమె తల్లి కృష్ణవేణమ్మ, తండ్రి రామారావు.
- చిన్నపుడే దుర్గాబాయి వ్యాధిగ్రస్తులకు సేవలందించింది.
- కాకినాడ కాంగ్రెస్ కార్యాలయం ముంగిట ముగ్గులువేసి అలంకరించింది.
- సంగీతం, వీణావాదన, పూలజడలు వేయడం ఆమెకు కొట్టినపిండి.
- వెంకటప్పయ్య, జవహర్‌లాల్, గాంధీజీ మొదలగు ప్రముఖులతో దుర్గాబాయికి పరిచయం కల్గింది.
- హరికథలు, బుర్రకథలు మొదలగునవి చెప్పి సంపాదించిన ధనాన్ని దుర్గాబాయి గాంధీజీకి సమర్పించింది.
- గాంధీజీ ఉపన్యాసాలను దుర్గాబాయి అనువదించింది
- విద్యాభిలాష వల్ల పాతికేళ్ళ వయస్సులో కాశీ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ పరీక్ష నెగ్గింది.
- గాంధీజీ ప్రారంభించిన ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్న దుర్గాబాయిని పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు.
- ఆంధ్రమహిళాసభ అనే స్వచ్ఛంద సంస్థను దుర్గాబాయి ప్రారంభించింది.
- ఆంధ్ర మహిళా సభ పక్షాన దుర్గాబాయి వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది.
- దుర్గాబాయి చింతామణిదేశ్‌ముఖ్ అను ఆర్థికవేత్తను పెండ్లాడింది.
- స్త్రీ జనాభ్యుదయానికి, దేశప్రగతికి దుర్గాబాయి నెలకొల్పిన ఆంధ్రమహిళాసభ పలువురికి ఆదర్శప్రాయమైంది.
- రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యురాలుగా, ప్రణాళికాసంఘ సభ్యురాలుగా దుర్గాబాయి పనిచేసింది.
- శ్రీమతి దుర్గాబాయి ఓ వ్యక్తి కాదని, ఒక శక్తియని పలువురి విశ్వాసం.
- నవ్యతకు, పట్టుదలకు, స్వయంకృషికి దుర్గాబాయి మారుపేరు.
- దుర్గాబాయికి నెహ్రూ లిటరసీ పురస్కారం, పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి.

## 13.09 పాఠగత వ్యాకరణాంశాలు

### అ. సంధులు

అత్యంత - అతి + అంత - యణాదేశసంధి

మహిళాభ్యుదయం - మహిళా + అభ్యుదయం - సవర్ణదీర్ఘసంధి

జనోద్ధరణ - జన + ఉద్ధరణ - గుణసంధి

సంస్కరణాభిలాష - సంస్కరణ + అభిలాష - సవర్ణదీర్ఘసంధి

వాగ్ధాటి - వాక్ + ధాటి - జశ్త్వసంధి

విద్యాభిలాష - విద్యా + అభిలాష - సవర్ణదీర్ఘసంధి

శిఖరాగ్రము - శిఖర + అగ్రము - సవర్ణదీర్ఘసంధి

నూతనోత్సాహం - నూతన + ఉత్సాహం - గుణసంధి

జీవనోపాధి - జీవన + ఉపాధి - గుణసంధి

మహోన్నతం - మహా + ఉన్నతం - గుణసంధి

మొక్కవోని - మొక్క + పోని - గసడదవాదేశసంధి

**ఆ. సమాసాలు**

సమాజసేవ - సమాజం యొక్క సేవ - షష్ఠీతత్పురుష సమాసం

ఉన్నత శిఖరాలు - ఉన్నతమైన శిఖరాలు - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

మంచు శిఖరాలు - మంచు ఉన్న శిఖరాలు - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

సహాయ సహకారాలు - సహాయం మరియు సహకారం - ద్వంద్వ సమాసం

ధైర్య సాహసాలు - ధైర్యం మరియు సాహసం - ద్వంద్వ సమాసం

భారతరామాయణాలు - భారతం మరియు రామాయణం - ద్వంద్వ సమాసం

విద్యాభిలాష - విద్య యందు అభిలాష - సప్తమీ తత్పురుష సమాసం

ఆటపాటలు - ఆటలు మరియు పాటలు - ద్వంద్వ సమాసం

మానసిక రుగ్మత - మానసికమైన రుగ్మత - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

దూరప్రాంతాలు - దూరమైన ప్రాంతాలు -విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

స్త్రీజనాభ్యుదయం - స్త్రీజనుల యొక్క అభ్యుదయం - షష్ఠీతత్పురుష సమాసం

శక్తిసామర్థ్యాలు - శక్తి మరియు సామర్థ్యం - ద్వంద్వ సమాసం

**ఇ. జాతీయాలు**

పువ్వు పుట్టగానే పరిమళించు - జన్మించగానే కీర్తిగాంచు

పాలుపంచుకోవడం - భాగస్వామ్యం వహించడం

పుణికిపుచ్చుకోవడం - ఏరి తెచ్చుకోవడం

తీర్చిదిద్దడం - చక్కగా చెక్కడం

స్వస్తిచెప్పడం - ముగింపు చెప్పడం

కొండలనే కదిలించడం - పెద్దవాటినే కదలించడం (కష్టమైన పనుల్ని సాధించడం)

గడగడలాడించడం - భయపెట్టడం

నూరిపొయ్యడం - ఒకరి అభిప్రాయాల్ని ఇతరుల మనస్సుల్లోకి ఎక్కించడం

రూపుదిద్దుకోవడం - రూపాన్ని చెక్కడం

లోకకల్యాణం - ప్రపంచానికి శుభమైనది

కుండబద్దలుకొట్టినట్లు - నిజాన్ని పూర్తిగా ధైర్యంతో చెప్పు

## 13.10 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. దుర్గాబాయి తాతతండ్రులు ఆమె వ్యక్తిత్వంపై చూపిన ప్రభావమెట్టిది?

2. దుర్గాబాయి చేసిన రెండు సాహసకార్యాలను తెల్పండి.

3. దుర్గాబాయి పొందిన బిరుదులేవి?

4. దుర్గాబాయి విద్యాభ్యాసం చేసిన విధానాన్ని తెల్పండి.

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. ఆధునికరంగంలో పేరెన్నికగన్న స్త్రీలను గురించి మీకు తెల్సింది రాయండి.

2. దుర్గాబాయికి ప్రముఖులతో కల్గిన పరిచయాలను తెల్పండి.
3. దుర్గాబాయి జైలు జీవితమెట్టిది?
4. దుర్గాబాయి ఆదర్శవివాహం జరిగిన తీరెట్టిది?

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**
1. ఆంధ్రమహిళా సభ పక్షాన జరిగిన కృషి ఎట్టిది?
2. దుర్గాబాయి వ్యక్తిత్వమెట్టిది?

3. దుర్గాబాయిని అనువాదకురాలిగా మార్చిన సంఘటనను వివరించండి.

4. దుర్గాబాయి ఆదర్శమహిళ అని ఎలా చెప్పగల్గుతారు?

**ఇ. కింది సమాస పదాలకు విగ్రహవాక్యాలు రాయండి. అవి ఏ సమాసాలో తెల్పండి.**

వికలాంగులు ................................ ....................................

పరమసత్యం ................................ ....................................

సుభాషితాలు ................................ ....................................

హితబోధ ................................ ....................................

కొత్తపుస్తకం ................................ ....................................

**ఉ. కింది పదాల్లోని సంధిని విడదీసి అవి ఏ సంధులో రాయండి.**

జీవనోపాధి ................................ ....................................

మనోహరం ................................ ....................................

అభ్యుదయం ................................ ....................................

వాగ్ధాటి ................................ ....................................

అక్షరాభ్యాసం ................................ ....................................

సమైక్యం ................................ ....................................

**ఊ. కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. 'దుర్గాబాయి తాతగారు మనోహరం పంతులు' ఈ వాక్యం ( )

అ) క్రియారహిత వాక్యం ఆ)క్రియావాక్యం ఇ)అసంపూర్ణవాక్యం ఈ)అసంగత వాక్యం

2. 'దుర్గాబాయి ముగ్గులు వేస్తుంది' ఈ వాక్యం ( )

అ) సంయుక్తవాక్యం ఆ)సామాన్యవాక్యం ఇ)సంక్లిష్టవాక్యం ఈ)అసంపూర్ణవాక్యం

3. 'దుర్గాబాయికి వీణావాదనలో, సంగీతంలో ప్రవేశముంది' - ఈ వాక్యం ( )

అ) సామాన్యవాక్యం ఆ)అసంపూర్ణవాక్యం ఇ)సంయుక్తవాక్యం ఈ)సంక్లిష్టవాక్యం

4. గాంధీజీ మరియు జవహర్లాలు ఓసారి సభకువచ్చారు' - ఈ వాక్యం ( )

అ) సామాన్యవాక్యం ఆ)అసంపూర్ణ వాక్యం ఇ)సంక్లిష్టవాక్యం ఈ)సంయుక్తవాక్యం

5. దుర్గాబాయి తన భర్తను గురించి చెప్తూ 'ఆయన నన్ను సామర్థ్యంగల కార్యనిర్వాహకురాలిగా తీర్చిదిద్దారు' అంది - ఈ వాక్యం ( )

అ)ప్రత్యక్ష అనుకరణ వాక్యం ఆ)పరోక్షఅనుకరణ వాక్యం ఇ)అనుకరణ వాక్యం ఈ)అసమాపక వాక్యం.

**ఋ. కింది వాక్యాలు చూడండి. వాటిలో కొన్ని అక్షరాల కింద గీతలున్నాయి. అవి ఏ వ్యాకరణ కార్యాలో తెల్పండి.**

1. దుర్గాబాయి దేశప్రగతికి కృషిచేశారు.

..........................................................................................................

2. దుర్గాబాయికి దేశ్‌ముఖ్‌తో పరిచయం కల్గింది.

..........................................................................................................

3. పలువురి సమక్షంలో దుర్గ వివాహం జరిగింది.

..........................................................................................................

4. ప్రభుత్వం దుర్గాబాయికి పద్మభూషణ్ బిరుదును ఇచ్చింది.

..........................................................................................................

5. మరెందరో మహానుభావులు సభకు వచ్చారు.

..........................................................................................................

6. 'మురికిపేట' అనే సమాసం

..........................................................................................................

7. 'సహాయసహకారాలు' అనే పదానికి విగ్రహవాక్యం

..........................................................................................................

8. 'భాషాప్రవీణ' అనే సమాసం

..........................................................................................................

9. 'వెంకటప్పయ్య' అనే పదాన్ని విడదీసిరాస్తే

..........................................................................................

10. 'ప్రత్యేకము' అనే పదాన్ని విడదీసిరాస్తే

..........................................................................................

11. సంభావనాపూర్వపదకర్మధారయ సమాసానికి ఉదాహరణ

..........................................................................................

12. విశేషణం మొదటిపదంగా ఉన్న సమాసం

..........................................................................................

13. బహువ్రీహి సమాసానికి ఉదాహరణ

..........................................................................................

**ఋ. కింది వాక్యాలు సరిచేసి రాయండి.**

1. ఎందరు మహానుభావులు అందరికీ వందనాలు

..........................................................................................

2. ఆంధ్రమహిళా శాఖోపశాఖలై సభ విస్తరించింది.

..........................................................................................

3. సాధికారతకు నిత్యనూటింది మహిళా దుర్గాబాయి.

..........................................................................................

4. తర్వాత 'లిటిల్ లేడీస్ ఆఫ్ హైదరాబాద్' ఆంధ్రమహిళా సభగా మారింది.

..........................................................................................

5. దుర్గాబాయి నాయకత్వంలో ఉద్యమస్త్రాయి శికరాలను దిగింది.

..........................................................................................

**ఎ. కింది జాతీయాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

కొండలను కదలించుట

..........................................................................................

చేతల్లో చూపుట

................................................................................................................................

ఆదరణకు పాత్రమగుట

................................................................................................................................

నిలబెట్టుట

................................................................................................................................

బాగుపడుట

................................................................................................................................

ధారపోయుట

................................................................................................................................

**ఏ. కింది వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి. దాని ప్రత్యేకత తెల్పండి.**

స్త్రీలు శాస్త్రపరిశోధకులుగా, దేశనాయకులుగా, డాక్టర్లుగా, లాయర్లుగా, కలెక్టర్లుగా, పోలీసు అఫీసర్లుగా, గుమస్తాలుగా పనిచేస్తున్నారు. వారు కార్లు, విమానాలు నడుపుతున్నారు.

అలంకారం ................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

**ఐ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశాల ఆధారంగా పూరించండి.**

1. స్త్రీలు హిమశిఖరాలను ..............................
2. దుర్గాబాయిలో ఆవేశం .............................. కొందరు చమత్కారంగా చెప్పుకుంటారు.
3. దుర్గాబాయి తాతగారు .............................. పంతులు
4. పువ్వుపుట్టగానే ..............................
5. జవహర్‌లాల్ దుర్గ .............................. మెచ్చుకొని దేశానికి కావల్సింది ఇటువంటి వాళ్ళే అని ప్రశంసించారు.

**కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. జైలులో దుర్గాబాయి ఆరోగ్యం ................................ పోయింది. (శిథిలమై / పదిలమై)

2. ఆంధ్రమహిళా సభ ................................ సేవా సంస్థ (స్వచ్ఛంద / నిర్బంధ)

3. నవ్యతకు ................................ దుర్గాబాయి (ఒకపేరు / మారు పేరు)

4. మహాత్ముడు తన ఉపన్యాసాన్ని ................................ దుర్గాబాయినే ఎన్నుకున్నారు. (అనువదించడానికి / రాయటానికి)

5. దుర్గాబాయి. స్త్రీ ................................ దేశప్రగతికి ఎంతగానో కృషిచేసారు. (జనాభ్యుదయానికి / పెరుగుదలకు)

## 13.11 పాఠ్యేతర అంశాలు

**అ. కింది గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

### ఉస్తాద్ బడే గులాం అలీఖాన్

'బడే గులాం అలీఖాన్ 1902 ఏప్రిల్ 2న, లాహోర్‌లో జన్మించారు. హిందూస్తానీ గాత్ర సంగీతంలో గొప్ప పేరు పొందారు. పినతండ్రి ఉస్తాద్ కాలేఖాన్ వద్ద గాత్ర సంగీతం నేర్చుకున్నారు. 1924వ సం॥ లోను, 1939వ సం॥ లోను అఖిల భారత సంగీత మహాసభల్లో పాల్గొనడంతో దేశవ్యాప్తంగా అయన కీర్తి వ్యాపించింది.అలీఖాన్ ప్రతిభకు మెచ్చుకొని అభిమానులు సంగీత సమ్రాట్టుగా అయనను ప్రస్తుతించారు.

1941వ సం॥ లో బొంబాయిలో గానకచేరి చేసినపుడు గులాం అలీఖాన్ గారిని అఖిల భారత ప్రథమశ్రేణి గాయకునిగా ప్రభుత్వం గుర్తించింది. 'పద్మభూషణ్' బిరుదాన్ని ఇచ్చి సత్కరించింది. సంగీత నాటక అకాదమీ సభ్యత్వం కూడా వారికి లభించింది.

అయన నిగర్వి, నిరాడంబరుడు. స్నేహితులతో అయన ఒకసారి ఇలా అన్నారు. 'నా పేరు గులాం అలీఖాన్, అంటే నేను అందరికీ గులాం (సేవకుడు) అన్నమాట'. నిజానికి సంగీత ప్రియులందరూ అయనకు గులాములే. ఆ మహా గాయకుడు 1968 ఏప్రిల్ 23న హైదరాబాదులో కీర్తిశేషులయ్యారు.

**ప్రశ్నలు:**

1. బడే గులాం అలీఖాన్ ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?

................................................................................................

.....................................................................................................................

2. అభిమానులు గులాంగారిని ఎలా ప్రస్తుతించారు?

.....................................................................................................................

.....................................................................................................................

3. భారత ప్రభుత్వం బడేగులాంగారికి ఇచ్చిన బిరుదేమిటి?

.....................................................................................................................

.....................................................................................................................

4. బడే గులాం ఎవరి వద్ద సంగీతం నేర్చుకున్నారు?

.....................................................................................................................

.....................................................................................................................

5. గులాం అంటే ఏమిటి? ఆ పేరు ఆయనకు ఏ విధంగా తగియుంది?

.....................................................................................................................

.....................................................................................................................

పాఠం -14

# 14.0 శివతాండవం

- పుట్టపర్తి నారాయణాచార్యులు

## 14.01 భూమిక

మాత్రా చంధస్సులో నడిచే రచనలు గేయాలు. గేయాలంటే పాటలు. అవి రాగయుక్తంగా ఉంటాయి. ఇటీవలి కాలంలో చాలా మంది కవులు తమ రచనల్ని గేయరూపంలో అందించారు. గేయరూపంలో గల ఈ రచన పాడుకోవడానికి చాలా బాగుంటుంది. కేవలం పాడుకోవడం మాత్రమేకాదు. దీనిలోని సాహిత్యం కూడా రసోదంచితమే. పద్య ఛందస్సులోని గణాలవలె గాకుండా లయాన్వితంగా సాగిపోవడం గేయం యొక్క లక్షణం. ఈ గేయం అంతా కూడా తాళగతులలో నడిచిపోయేటట్లు ఉంటుంది. ఇదే దీనిలోని విశేషం. శివుడు తాండవమాడిన సన్నివేశాన్ని ఈ పాఠంలో గేయరూపంలో చదువుకుందాం.

## 14.02 కవి పరిచయం

ఈ పాఠ రచయిత పుట్టపర్తి నారాయణాచార్యులు. ఆయన 20వ శతాబ్దపు కవి. తల్లి లక్ష్మాంబ సంస్కృత కవయిత్రి. తండ్రి శ్రీనివాసాచార్యులు సుప్రసిద్ధ పండితులు. పుట్టపర్తి జన్మస్థలం అనంతపురం జిల్లాలోని పెనుగొండ. పుట్టపర్తి వారు బహుభాషాకోవిదులు. ఈయన పద్మశ్రీ, గౌరవడాక్టరేట్ బిరుదుతోబాటు 'సరస్వతీ పుత్రుడు'గా ప్రసిద్ధి జెందారు.

ఈయన తన 14వ ఏటనే 'పెనుగొండలక్ష్మి' అనే కావ్యాన్ని రచించారు. తర్వాత చాలా రచనలు చేశారు. వాటిలో ప్రసిద్ధమైనవి 'జనప్రియ రామాయణం, పండరీ భాగవతం, శివతాండవం' మొదలైనవి.

శివుడు విశ్వరూపుడు. కాబట్టే ఆకాశంలోని చంద్రుడు శివుని తలపై ఉన్నాడు. ఇలా ఆయన ఉన్నతుడు కావడంవల్లే భావావేశంతో నృత్యంచేస్తున్నాడు. దీన్నే 'తాండవ'మంటారు. అలాగే శివునిలోని అర్ధభాగమైన 'శివ' అంటే పార్వతీదేవి కూడా లలితంగా శృంగారంగా నాట్యం చేస్తున్నది. దీన్నే 'లాస్యం' అంటారు. అందుకే కవి ఇక్కడ 'శివతాండవమట, శివలాస్యంబట' అని వర్ణించాడు. ఈ గేయాలు పాడడానికి వీలుగా ఉన్నాయి. రాగ, తాళ, శృతి, లయలకు ఒదిగి మనముందు శివుడు నృత్యం చేస్తున్నట్లుగా ఉంటాయి.

## 14.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు....

- పాఠ్యాంశాన్ని శివుని తాండవ నృత్య వర్ణనను వివరిస్తారు.

- శివుని నృత్యాన్ని చూచి దేవతాస్త్రీలు జలదాంగనలైన విధానాన్ని వర్ణిస్తారు.
- పార్వతీదేవి శరీరం చాలా సుకుమారమైదని గ్రహిస్తారు.
- శివతాండవాన్ని చూడడానికి బ్రహ్మదేవుడు దిగి వచ్చాడని తెలుసుకుంటారు.
- ఈ లోకమంతా నటరాజస్వామి వారి నాట్య విన్యాసమే అని గుర్తిస్తారు.
- గేయాలను లయానుగుణంగా గానం చేయడానికి ప్రయత్నిస్తారు.
- శివతాండవాన్ని ప్రస్తుతిస్తారు.
- గేయరచనని హర్షిస్తారు.

## 14.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| అనుకరణము | చెలువ | వేలుపు |
| అలరులు | జలము | వననము |
| అచ్చర | నికరము | విలాసము |
| అంగన | నూపురము | విచలిత్ |
| అహం | నినాదము | సర్వవిభూషలు |
| అర్పితము | నెమ్మి | స్మితములు |
| ఇల | నవ | హైమవతి |
| ఇలాతలము | ప్రాబలుకు | లాస్యం |
| ఉత్కట భృంగము | పులుగు | శివలాస్యము |
| ఊహ | పాద్యము | శ్రుతి |
| ఊహాతీతం | ముమ్మరము | శివతాండవము |
| కుచ్చెళ్ళు | మంజులము | సవదరించు |
| కుసుమము | మృదువు | సంభ్రమము |
| కాయము | మారుతము | సమ్మదము |
| కల | మేఖల | సెలకన్నె |
| కీచకము | బిబ్బోకము | తాండవం |
| కటాక్షము | భారతి | దుసికిళ్లు |
| కోటీరితాబ్జుడు | బాష్పములు | తలము |
| కుంచిత | రవళి | తిర్యక్కు |
| కిసలయము | రమణీయము | దినమణి |
| చతురాననుడు | వసివాడుట | పులుగు |

## 14.05 మూలపాఠం-1



ఏమానందము
భూమీతలమున!
శివతాండవమట!
శివ లాస్యంబట! (1)

తలము - ప్రదేశం
తాండవం - ఉద్ధృతభావాలుగల నృత్యం
లాస్యం - లలితభావములుగల నృత్యం

అలలై, బంగరు
కలలై, పగడపుఁ
బులుఁగులవలె మ
బ్బులు విరిసినయవి
శివతాండవమట!
శివలాస్యంబట! (2)

పులుగులు - పక్షులు
విరియుట : కమ్ముట
(పూయుట)

వచ్చిరొయేమొ! వి
యచ్చర కాంతలు
జలదాంగనలై
విలోకించుటకు
శివలాస్యంబట! (3)

వియత్ - చరకాంతలు - ఆకాశంలో
తిరిగే దేవతాస్త్రీలు
జలం - నీరు
అంగన - స్త్రీ
లోకించు - బాగుగా చూచు

ఏమానందము
భూమీతలమున!
పలికెడునవె ప
క్షులు ప్రాఁబలుకులొ!
కల హైమవతీ
విలసన్నూపుర
నినాదములకు
న్ననుకరణంబులొ! (4)

ప్రాబలుకులు - తొలిపలుకులు,వేదములు
కల - అవ్యక్త మధురమైన
హైమవతీ - పార్వతి
విలసత్ నూపుర నినాదము - అందమైన
కాలి అందె ధ్వని
అనుకరణము - అనుసరించు

కొమ్మల కానం
దోత్సాహమ్ములు
ముమ్మరముగ మన
ములఁ గదలించెనొ!
తలనూచుచు గు
త్తులు గుత్తులుగా
నిలరాల్చును బూ

కొమ్మ - చెట్టుకొమ్మ, స్త్రీ
ముమ్మరము - అధికము
మనము - మనస్సు
ఊచుచు - ఊపుట
ఇల - భూమి

వుల నికరమ్ములు,
రాలెడు ప్రతి సుమ
మేలా నవ్వును!
హైమవతీ కుసు
మాలంకార్యము
లందునఁ దానొక
టౌదు నటంచునొ! (5)

నికరమ్ములు - సమూహములు
సుమము - పూవు
కుసుమము - పూవు

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. శివతాండవం రాసిన కవి ( )
అ) చిలకమర్తి ఆ)పుట్టపర్తి ఇ)గురజాడ ఈ)కందుకూరి
2. పులుగులు అనే పదానికి అర్థం ( )
అ)పులులు ఆ)మబ్బులు ఇ)పక్షులు ఈ)పలుకులు
3. జలదాంగనలై వచ్చినవారు ( )
అ)మునులు ఆ)దేవతలు ఇ)అప్సరసలు ఈ)మానవులు
4. పగడపు పులుగుల వలె విరిసినవి ( )
అ)అలలు ఆ)మబ్బులు ఇ)జలాలు ఈ)పగడాలు
5. ప్రాబలుకులు పలికిన వారెవరు? ( )
అ) పక్షులు ఆ)పూలు ఇ)అచ్చరలు ఈ)హైమవతి

**జవాబులు :** 1-ఆ, 2-ఇ, 3-ఇ, 4-ఆ, 5-అ

## 14.06 మూలపాఠం-2

లలితా మృదు మం
జులమగు కాయము
పూవుల తాకుల
తో వసివాడదొ!
భారతి యట పా
ర్వతికి నలంకా
రముఁ దీర్చెడునది!
రమణీయస్మిత
ములఁ గావించునొ
యలరుల మృదువులు! (6)

మంజులము - కోమలము
కాయము - శరీరము
వసివాడుట - కందిపోవుట
భారతి - సరస్వతి
రమణీయము - అందమైన
స్మితములు - చిరునవ్వులు
అలరులు - పూవులు
మృదువులు - సుకుమారత కలవి, మెత్తనైనది

చతురాననుఁడే
సవదరించునట
శర్వునకు త్రమ
సర్పవిభూషలు!
వీచె విశబ్దిత
కీచకములు మృదు
వీచులుఁగాఁ, ద
ర్పితలోకమ్ములు
మారుతములు, గో
టీరితా బ్జుఁడగు
శివునకు సేవలు
చెల్లించుటకై (7)

*చతురాననుడు - బ్రహ్మ*
*సవదరించు - ధరించు*
*శర్వుడు - శివుడు*
*సర్పము : పాము*
*విభూషలు - ఆభరణాలు*
*కీచకము - గాలికి ధ్వనించెడు వెదురు*
*వీచు - గాలివిసరు*
*తర్పిత - తృప్తిపరుచబడిన*
*మారుతము - గాలి*
*కోటీరితాబ్జుడు - కిరీటముగా వేయబడిన చంద్రుని కలవాడు (చంద్రుడే కిరీటముగా కలవాడు)*

తకఝుం తకఝుం
తకదిరికిట నా
దమ్ములతో లో
కమ్ముల వేలుపు
నెమ్మిగ నిలఁబడి
నృత్యమాడునెడ
లయానుగతిఁ గ
్రమముగా శ్రుతిఁబ
ట్టుటకో! గొంతులు
సవదరించు ను
త్కటభృంగమ్ములు. (8)

*తకఝుం, తకఝుం, తకదిరికిట - మృదంగనాదాలు*
*నాదము - శబ్దము*
*వేలుపు - దేవుడు*
*నెమ్మి - సంతోషము*
*అనుగత : అనుసరణ*
*శ్రుతి - శ్రావ్యమైన స్వరం, వేదం*
*ఉత్కటభృంగమ్ములు - మదించిన తుమ్మెదలు*

ఈ సెలకన్నెల
కెవ్వరు చెప్పిరొ!
యాసర్వేశ్వరు
నభినయమహమును
కుచ్చెరులెల్లెడ
విచ్చలవిడిగా
దుసికిళ్ళాడఁగ
నసమునఁబరుగిడు--
ఓ హో హో హో!
యూహాతీతం
బీ యానందం
బిలాతలంబున! (9)

*సెలకన్నెలు - కొండవాగులనెడు కన్యలు*
*అభినయ మహము - నాట్యము యొక్క గొప్పతనం*
*కుచ్చెరులు - వస్త్రపు అందమైన సెలువు ముడుతలు*
*దుసికిళ్లు - జారుటలు*
*అసము - దర్పము*
*ఊహాతీతము- ఊహించుటకు కానిది*
*తలము - ప్రదేశం*
*ఇలాతలము : భూమి*

కీర్తి ఒక శక్తిమంతమైన వాంఛ

## పాఠగత ప్రశ్నలు-2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. పార్వతిని అలంకరించినది ( )

అ)సరస్వతి ఆ)లక్ష్మి ఇ)హైమవతి ఈ)అప్సర

2. చతురాననుడు ( )

అ)శివుడు ఆ)విష్ణువు ఇ)బ్రహ్మ ఈ)కుమారస్వామి

3. 'కీచకము' అనే పదానికి అర్థం ( )

అ) కీటకము ఆ)దుర్మార్గుడు ఇ)రాక్షసుడు ఈ)వెదురు

4. శ్రుతి సవరించిన ( )

అ) తుమ్మెదలు ఆ)పక్షులు ఇ)వెదుళ్లు ఈ)సెలయేళ్లు

5. శివతాండవము పాఠంలో కుచ్చెళ్లు జారిపోయేట్లు పరుగిడినది ( )

అ) అప్సరస్త్రీలు ఆ)సెలయేళ్లు ఇ)దేవతలు ఈ)మానవులు

**జవాబులు :** 1-అ, 2-ఇ, 3-ఈ, 4-అ, 5-ఆ.

## 14.7 మూలపాఠం-3

సంధ్యావతి! యీ
సంభ్రమ మేమిటె!
నవకుసుంభరా
గవసనమేమిటె!
ఆకుంచిత తి
ర్యక్ప్రసారి ల
జ్జామధుర కటా
క్ష పాత మేమిటి! (10)

*సంధ్యావతి - సంధ్యయనెడు స్త్రీ*
*సంభ్రమము - సంబర, ఆశ్చర్యం*
*నవ - కొత్త*
*కుసుంభరాగ - బంగారువన్నెగల*
*వసనము - వస్త్రం*
*ఆకుంచిత - ముడిచిన, వంకరగా చేసిన*
*తిర్యక్సృ - అడ్డంగా ప్రసరించు*
*లజ్జామధుర - సిగ్గుతో తీయనైన*
*కటాక్షము - క్రీగంటిచూపు*
*పాతము : పడుట*

విలాస వక్రిత
విచలన్మధ్యం
బున హ్రీమతి! నీ
వునువలెనే చిఱు
పలుకని మేఖల
వాలక మేమిటే! (11)

*విలాసము - సొగసుగా*
*విచలత్ మధ్యం - కదులుతున్న నడుము*
*హ్రీమతి - సిగ్గుగలది*
*చిరుపలుకు - చిన్నమెల్లని మాట*
*మేఖల - స్త్రీయొక్క ఎనిమిది పేటల మొలనూలు*
*వాలకము - ముఖం లక్షణం*

కీర్తి - విశ్రాంతి పరస్పర శత్రువులు

ఎవ్వరికోసర
మీబిబ్బోకము!
శివపూజకొ! యో
చెలువా! యీ కథ
లెవ్వరు జెప్పిరె?

బిబ్బోకము - గర్వంతో ఇష్టవస్తువును కూడా తిరస్కరించు విలాసము
చెలువ - అందగత్తె, చెలియ, చెలికత్తె
ఆర్యాప్రాణేశ్వరుడు - పార్వతీనాథుడు (శివుడు)
దినమణి - సూర్యుడు
ఎఱిగించుట - తెల్పుట

ఇలాతలంబే --
ఆడెడునట నా
ర్యాప్రాణేశ్వరుఁ
డో దినమణీ! నిలు
రా! దినమంతయుఁ
బడమటి దేశపు
వారలకీకథ
నెఱిగించుటకై
పరుగెత్తెదవో! (12)

అలమృగములు గ
న్నుల బాష్పమ్ములు
విడిచెదునెందుకు!
విశ్వేశ్వరునకు
నడుగులుగడుగుట
కై పాద్యంబో!!

అల - ఆ సమయంలో
మృగములు - జంతువులు
బాష్పములు - కన్నీళ్ళు
విశ్వేశ్వరుడు - లోకానికి ఈశ్వరుడు
పాద్యము - పాదము కొరకైన జలము

గుసగుసమని యీ
కిసలయములు స
మ్మదపూరముగా
మాటలాడు నెదొ!!
యేమున్నది! లో
కేశ్వరునాట్యమె
ఓ హో హో హో!
ఊహాతీతం
బీయానందం
బిలాతలంబున!! (13)

కిసలయము - చిగురు
సమ్మదపూరము - సంతోషప్రవాహము
లోకేశ్వరుడు - లోకానికి ఈశ్వరుడు
ఊహాతీతము - ఆలోచనకు అందనిది

నిరాశను మించిన చీకటి ప్రపంచంలో మరోటి లేదు.

## పాఠగత ప్రశ్నలు-3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. సంభ్రమము అనగా ( )

అ) ఆశ్చర్యం ఆ)అంబరం ఇ)బంభరం ఈ)భ్రమ

2. ఆర్యా ప్రాణేశ్వరుడాడిన చోటు ( )

అ) నభోతలము ఆ)ఇలాతలము ఇ)పాతాళము ఈ)ఆకాశము

3. దినమణిఅనుపదానికి అర్థం ( )

అ) మన్మథుడు ఆ)చంద్రుడు ఇ)సూర్యుడు ఈ)శంకరుడు

4. పాద్యాన్ని సిద్ధంచేసినది ( )

అ) తనకోసం ఆ)బ్రహ్మకోసం ఇ)విష్ణువుకోసం ఈ)శంకరునికోసం

5. కిసలయములు అనగా ( )

అ)చిగుళ్ళు ఆ)ముగ్గులు ఇ)కోకిలలు ఈ)కెరటములు

**జవాబులు** : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 14.08 తాత్పర్యాలు -1 కీలక భావనలు

1. పరమశివుడు తన అవయవాలను కదలిస్తూ ఆడుతున్నాడు. అంటే నృత్యం చేస్తున్నాడన్న మాట. ఇక ఆయన అర్ధనారీశ్వరుడు కదా. అందుకే ఆయనలోని పురుషదేహం తాండవం చేస్తుంటే, స్త్రీదేహం లాస్యం చేస్తున్నది.

2. అలా శివుడు నాట్యం చేస్తూ ఉంటే, మబ్బులు ఆకాశమంతా వ్యాపించాయి, అవి అలలలాగ తేలిపోతూ, బంగారు కలలలాగ పగడపు పక్షుల లాగ కనిపిస్తున్నాయి.

3. వాటిని చూడటానికి దేవతాస్త్రీలు అంటే అప్సరసస్త్రీలు జలదాంగనలై రావడం విశేషం. ఆ నృత్యంలో శృంగార భావం కూడా కనిపిస్తున్నది.

4. పక్షులు కూడా పలుకుతున్నాయి. అవి ముద్దు ముద్దుగా పలికే తొలిపలుకులా? కాక వేదస్వరాలా? లేక పార్వతీదేవి యొక్క అందమైన కాలి అందెల గలగలలకు అనుకరణాలా? అన్నట్టుగా ఉంది - ఆ స్వరాల తీయదనం.

5. ఇక్కడి కొమ్మలకు ఆనందంతో నిండిన ఉత్సాహం ఎక్కువైనట్టుగా ఉంది - కాబట్టే - అవి కదలి కదలి శ్రేష్ఠమైన పూలను గుత్తులు గుత్తులుగా ఈ భూమిపై రాలుస్తున్నాయి. అలా రాలిన ప్రతి పూవు నవ్వుతున్నది. పార్వతీదేవికి అలంకరించే పూలలో తామూ ఒక్కటౌతున్నందుకు పూల సంతోషమే ఈ నవ్వులు.

6. లలితమైన, అందమైన పార్వతీదేవి శరీరాన్ని ఈ పూలు తాకడం వల్ల ఆమె శరీరం పసివాడిపోతున్నది. అంటే కందిపోతుందన్న మాట. ఇక ఆమె శరీరాన్ని ఇలా ఇంత అందంగా అలంకరిస్తున్నది ఎవ్వరో కాదు, సాక్షాత్తూ ఆ సరస్వతీ దేవేనట. అందుకే ఈ పూలు మృదువుగా అందంగా నవ్వుతున్నాయి.

7. ఈ సంబరాలను చూడటానికి బ్రహ్మదేవుడే దిగివచ్చాడు. ఆయనే ఈ శివునకు ఉత్తమ భూషణాలుగా సర్పాలను సమకూర్చాడు. కదిలే సన్నని వెదురు గడలు చిరునవ్వులతో వీచే గాలులను ప్రసరింపచేస్తున్నాయి. ఆ గాలులు జగాలను తృప్తిపరుస్తున్నాయి. చంద్ర కోటీరుడగు శివునకు సేవలు చేయటానికే - ఈ ప్రయత్నాలన్నీ.

8. ఇలా సకల లోకాలకు దేవుడైన శివుడు - 'తకఝుం తకఝుం... తకదరికిట' అనే దరువులతో నాదాలతో నాట్యం చేస్తుండగా, మదించిన తుమ్మెదలు గొంతులు సవరించుకొంటున్నాయి. లయానుగతిగా 'శ్రుతి బట్టుకు' అంటే సుతి బలుకుతున్నాయి.

9. ఎవరు చెప్పారోగాని ఈ నటరాజస్వామి (శివుడు) నృత్య పటిమను చూడ (విని) సెలయేటి కన్నెలు ఉపద్రవంలాగ పరుగెత్తుకు వచ్చాయి, అలా రావడంలో - వాటి చీరె కుచ్చెళ్లు విచ్చలవిడిగాజారిపోతున్నాయి. అహో! ఊహకందనంత గొప్ప ఆనందంగా ఉంది - ఈ శివతాండవం.

10. ఓ సంధ్యాకాలమా! నీకీ సంతోషం, ఈ సంబరం ఎందుకు? కొత్తగా వికసించిన పూలతో చుట్టబడిన ఆకాశం అనే ఈ వస్త్రం ఎందుకు? ఈ సిగ్గులెందుకు? ఆ చూపులెందుకు? ఇవన్నీ కలగలిపిన ఈ కొత్త క్రీగంటి చూపులెందుకు?

11. ఇక ఆ క్రీగంటి చూపులు ఎలాగున్నాయంటే - ముదువ బర్ల సిగ్గు వాటికి అడ్డంగా ఉన్నా ఆ చూపుల్లో సిగ్గుతో నిండిన తీయదనం కొంత కనిపిస్తున్నది. ఇంకా ఇక్కడ కవి ఏమంటున్నాడంటే?

ఓ సిగ్గు పడుదానా! అందంతో వంకరలు పోయి, కదలాడే నీ నడుమున ఎనిమిది పేటల మొలనూలు పట్టీలున్నాయి చూడు, అవి నీలాగే కొంచెం మౌనం వహిస్తున్నాయి. వీటి అర్థం ఏమిటో?

12. నీ మనస్సులో బలంగా కోరిక ఉన్నా అతి గర్వంచేత ఇష్టవస్తువులపై కూడా అనాదరం చూపుతున్నావు ఎందుకు? శివపూజ కొరకా? అందగత్తెవు గదా! కాని ఈ కథలన్ని ఎవరు చెప్పారు?

సంధ్యాదేవికి ప్రాణేశ్వరుడవైన ఓ సూర్యుడా! ఆర్యుడా! కాస్త ఆగిరా! పడమటి దేశవాసులకు ఈ కథ చెప్పాలని పరుగెత్తుతున్నావు గదూ!

13. ఈ శివుడి ఆనందతాండవంలో జీవిస్తున్న మృగాలు సైతం కన్నీటిని (ఆనందబాష్పాలను) రాలుస్తున్నాయి. ఎందుకంటే, వాటికి స్వామివారి పాదాలను తామే ముందు కడిగి వేయాలని ఆరాటం.

ఒక్క మాటలో ఈ లోకమంతా నటరాజస్వామి వారి నాట్య విన్యాసమే - చిరవకు గుసగుసలు పోతున్నట్లుగా ధ్వనించే ఈ చిగురుటాకుల చప్పుళ్ళు కూడా ఇందుకు సంకేతమే.

ఓహో! ఊహకందని ఆనందం కలిగిస్తుంది కదా! భూలోకాన వెల్లివిరిసిన ఈ శివతాండవం!

## 14.09 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

దుసికిళ్లు + ఆడు - దుసికిళ్ళాడు - ఉత్వసంధి

ప్రాణ + ఈశ్వరుడు - ప్రాణేశ్వరుడు - గుణసంధి

లోక + ఈశ్వరుడు - లోకేశ్వరుడు - గుణసంధి

విచలత్ + మధ్యము - విచలన్మధ్యం - అనునాసికసంధి

లయా + అనుగతి - లయానుగతి - సవర్ణదీర్ఘసంధి

కుసుమ + అలంకారము - కుసుమాలంకారము - సవర్ణదీర్ఘసంధి

జలద + అంగన - జలదాంగన - సవర్ణదీర్ఘసంధి

చతుః + ఆననుడు - చతురాననుడు - విసర్గ

**ఆ) సమాసాలు**

శివతాండవము - శివుని (యొక్క) తాండవము - షష్ఠీతత్పురుష సమాసం

శివలాస్యము - శివుని (యొక్క) లాస్యము - షష్ఠీతత్పురుష సమాసం

లయానుగతి - లయకు అనుగుణమైన గతి - షష్ఠీతత్పురుష సమాసం

ప్రాబలుకులు - పాతవైనపలుకులు, తొలివైన పలుకులు - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

కుసుమాలంకారము - కుసుమములచేత అలంకృతము - తృతీయాతత్పురుష సమాసం

**ఇ) ప్రకృతులు- వికృతులు**

| | | |
|---|---|---|
| శ్రుతి | - | సుతి |
| కన్య | - | కన్నె |
| పక్షి | - | పక్కి |
| అప్సర | - | అచ్చర |

**ఈ) పర్యాయపదాలు**

1. ఇల - భూమి, మహి, వసుధ, వసుంధర
2. పూవు - కుసుమము, విరి, సుమము
3. సూర్యుడు - దినమణి, మిత్రుడు, రవి, దినేశుడు

**ఉ. అలంకారాలు**

1. 'బంగరు పులుగులవలె మబ్బులు విరిసినవి' - ఉపమాలంకారం
2. 'వియచ్చరకాంతలు జలదాంగనలై వచ్చిరొయేమో!' - ఉత్ప్రేక్షాలంకారం
3. సెలకన్నెలు - రూపకాలంకారం

## 14.10 సామాన్య వ్యాకరణాంశాలు

**అర్థాలంకారాలు**

ఇంతకు ముందు పాఠాల్లో మీరు శబ్దాలంకారాలను గూర్చి తెలుసుకున్నారు. ఈ పాఠంలో అర్థాలంకారాలను మార్చి తెలుసుకుందాం.

**ఉపమాలంకారం:** ఒక వస్తువును మరొక వస్తువుతో పోల్చి చెప్పడాన్ని ఉపమాలంకారం అంటారు.

ఉదా 'ఓ కృష్ణా! నీ కీర్తి హంసి వలె ఆకాశగంగయందు మునుగుచున్నది'

ఈ వాక్యంలో కృష్ణుని కీర్తి హంసితో పోల్చబడింది. దేనిగురించి వర్ణిస్తున్నామో, అది ఉపమేయం. దేనితో పోల్చి చెపుతున్నామో అది ఉపమానం. రెండింటిలోనూ ఉన్న సమాన గుణమే సమాన ధర్మం. ఈ సమాన ధర్మాన్ని సూచించే శబ్దం ఉపమావాచకం. పై వాక్యంలో హంసి ఉపమానం, కృష్ణుని కీర్తి ఉపమేయం. ఆకాశగంగలో మునగడం రెండింటియందు గల సమానధర్మం. వలె ఉపమావాచకం.

**ఉత్ప్రేక్షాలంకారం:** ఉపమానంతో ఉన్న ధర్మ సంబంధం చేత ఉపమేయాన్ని ఉపమానంగా భావించడం/ఊహించడం ఉత్ప్రేక్షాలంకారం.

ఉదా: *'చీకటిని చక్రవాకి యొక్క విరహాగ్నినుండి పుట్టిన పొగ అని తలంచెను'* ఇక్కడ చీకటి ఉపమేయం, పొగ ఉపమానం. నల్లగా ఉండడం, కంటికికనిపించకపోవడం అనేవి సమానధర్మాలు.చీకటిని మనోహరమైన భావం కలిగేటట్లుగా చక్రవాకి యొక్క విరహాగ్ని నుండి పుట్టిన పొగఅని ఊహింపబడింది.

**రూపకాలంకారం** : ఉపమానమునకు, ఉపమేయమునకు అభేదం చెపితే ఇది రూపకం. లేక ఉపమేయంలో ఉపమాన ధర్మాన్ని ఆరోపిస్తే అది రూపకాలంకారం. రూపకం అంటే ఆరోపించడం.

ఉదా: 1. 'క్షణములో పురమును దహించిన శివుడే ఇతడు'

2. ఈ ముఖ చంద్రుని చేతనే నేత్రానందము లభించుచుండగా ఇక చంద్రు డేల?

మొదటి ఉదాహరణలో ఉపమానమైన 'శివునికి' ఉపమేయమైన 'ఇతనికి' అభేదం చెప్పబడింది. రెండవ ఉదాహరణలో ఉపమానమైన 'చంద్రుడు' ఉపమేయమైన 'ముఖము' నందు ఆరోపించడం జరిగింది.

**అతిశయోక్త్యలంకారం**: ఉపమేయాన్ని మరుగుపరిచి ఉపమానాన్ని అధికంచేసి వర్ణించి చెప్పడం అతిశయో క్త్యలంకారం.

ఉదా 'ఆ పురమునందలి మేడలు ఆకాశమునంటుచున్నవి'

పై వాక్యంలో మేడలు ఎత్తుగా ఉన్నాయని చెప్పడం ఉపమేయం.

మేడలు అతిశయంగా ఆకాశాన్నంటుతున్నాయని చెప్పబడింది.

**అర్థాంతరన్యాసాలంకారం**: ఒక సామాన్య విషయాన్ని విశేష విషయంచేతకాని, ఒక విశేష విషయాన్ని సామాన్య విషయంచేతకాని సమర్థించి చెప్పినట్లయితే అది అర్థాంతరన్యాసాలంకారం.

ఉదా 'హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు దుష్కర మేమి కలదు?'

ఇక్కడ హనుమంతుడు సముద్రమును దాటుట అనే విశేషము మహాత్ములకు అసాధ్యమైన దేదీ లేదు అనే సామాన్యం చేత సమర్థింపబడింది.సామాన్య విశేషాలనే అర్థాంతరాలకు సమర్థనం ఉండడంచేత ఇది అర్థాంతరన్యాసాలంకారం.

దృష్టాంతం : ఉపమాన ఉపమేయాలకు సంబంధించిన భిన్న ధర్మాలను బింబ ప్రతిబింబ భావంతో వర్ణిస్తే అది దృష్టాంతాలంకారం అవుతుంది.

ఉదా 'రాజా! నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు'

ఉపమేయమైన రాజుకీ , ఉపమానమైన చంద్రుడికీ సామ్యం వర్ణించబడపోయినా రాజు కీర్తికీ, చంద్రుని కాంతికీ, సమానధర్మం కల్పించబడి, కీర్తిమంతుడవు అనేదానికి, కాంతిమంతుడవు అనేది ప్రతిబింబంలా ప్రయోగింపబడింది. కాబట్టి ఇది దృష్టాంతాలంకారం.

**పై అంశాలు ఆధారంగా కింది వాక్యాల్లోని అలంకారాలేవో తెల్పండి**

1. అలలై బంగరు కలలై..............................................
2. తకఝుం తకఝుం తకదిరికిట ..............................................
3. వచ్చిరోమేమె నియచ్చరకాంతలు జలదాంగనలై విలోకించుటకు ..................................
4. కోదండ కణాంకంబులౌ బాహు లమరినవాడు ..............................................
5. అమ్మరా ముద్దుల గుమ్మరావమ్మ కొమ్మరా నవకంపు బొమ్మరావమ్మ ..............................
6. ఎటుభుజమ్ములవాడు, మృగరాజునడుమునడిచివుచ్చుకొను నెన్నడుమువాడు, ..............................................
7. చిమ్మచీకటిలో తూర్పు సెమ్మె మీద..............................................
8. తరుణీ సుందర దంత ఘట్టనలసత్ తాంబూలరాగప్రభా స్ఫురణీయాధరచించము ..............................................
9. ఆంధ్రశ్రీ మహాలక్ష్మి..............................................

## 14.11 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

ఇల..............................................

ఊహాతీతం..............................................

ముమ్మరము..............................................

పులుగులు..............................................

మారుతము..............................................

కిసలయము..............................................

విలాసము..............................................

బాష్పము..............................................

**ఆ. కింది పదాలను విడదీసి సంధిపేరు రాయండి.**

దుసికిళ్ళాడు..........................................................................................

లయానుగతి..........................................................................................

చతురాననుడు..........................................................................................

జలదాంగన..........................................................................................

**ఇ. కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసం పేరు రాయండి**

ప్రాబలుకులు..........................................................................................

లయానుగతి..........................................................................................

కుసుమాలంకారము..........................................................................................

శివలాస్యము..........................................................................................

**ఈ. కిందివాటికి ప్రకృతి - వికృతులు రాయండి.**

కన్య..........................................................................................

పక్షి ..........................................................................................

శ్రుతి ..........................................................................................

**ఉ. కింది ప్రతి ప్రశ్నకు ఐదారు మాటల్లో జవాబులు రాయండి.**

1. తాండవం లాస్యం అనే వాటిని వివరించండి.
2. శివుడి తాండవాన్ని చూడటానికి ఎవరెవరు వచ్చారు.
3. శివతాండవం జరిగేటపుడు పక్షుల పలుకులు ఎలా ఉన్నాయి.
4. శివతాండవం జరిగేవుడు శివుని భూషణాలైన సర్పాలు ఏం చేస్తున్నాయి.
5. శివతాండవం ఎక్కడ జరుగుతున్నది.

**ఊ. కింది ప్రతి ప్రశ్నకు యాభై మాటల్లో జవాబులు రాయండి.**

1. సెలయేటి కన్నెల రాక ఎలా ఉంది.
2. సంధ్యావతి యొక్క సంబరం ఏమిటి.
3. శివతాండవ సమయంలో పక్షులు ఎలా స్పందించాయి.

---

ప్రతీకారం ఓ అమానుషమైన పదం

4. సంధ్యావతి పడమర వైపుకి ఎందుకు పరుగెడుతోంది.

5. శివతాండవం కల్గించిన ఆనందాన్ని వివరించండి.

6. శివతాండవం గేయంలో రాలే ప్రతి పువ్వూ నవ్వింది ఎందుకు.

7. సరస్వతీదేవి పార్వతిని ఏ విధంగా అలంకరించింది.

**ఋ. కింది ప్రతి ప్రశ్నకు నూరు మాటల్లో జవాబులు రాయండి.**

1. శివుని తాండవం ఎలా ఉందో వర్ణించండి.

2. శివతాండవ సమయంలో ప్రకృతి పరవశించిన విధమెట్టిది.

3. శివునికి సేవలు ఎవరు ఎలా చేశారో రాయండి.

**ౠ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.**

1 వచ్చిరాయేమో ............................ కాంతలు.

2. ఏమానందము ........................................................ తలమున

3. గుత్తులు గుత్తులుగా నిల ............................ బూవులనికరమ్ములు.

4. కోటీరితాబ్జుడగు శివునకు ............................ చెల్లించుటకై

**ఎ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. సంధ్యావతి యీ! ............................ మేమిటె (సంభ్రమ /సంతోష)

2. లజ్జామధుర ............................ పాతమేమిటి (ఫాలాక్ష /కటాక్ష)

3. ఊహకతీతంబీయానందం............................ (ఇలాతలంబున/ సభయందున)

4. విశ్వేశ్వరునకు నడుగులు గడుగుటకై ............................(పాద్యంబో /నీరంబో)

5. గుసగుసమని యీ ............................ సమ్మదపూరముగా మాటలాడునెదొ. (బిసతంత్రులు /కిసలయములు)

**ఏ. కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి వాటికి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటు క్రమం | అర్థం |
|---|---|---|
| 1. నినాదము | 1......................... | ............................ |
| 2. నెమ్మి | 2......................... | ............................ |

3. నవ 3........................ ........................

4. నూపురము 4........................ ........................

5. నికరము 5........................ ........................

6. హ్రీమతి 6........................ ........................

7. హైమవతి 7........................ ........................

8. శ్రుతి 8........................ ........................

9. శివతాండవం 9........................ ........................

10. తలము 10........................ ........................

## 14.12 పాఠ్యేతర అంశాలు

**అ. రాజు, రాణీ ఈ పాట పాడుతున్నారని అనుకొని సంభాషణ రూపంలో దీని భావార్థాన్ని రాయండి.**

పల్లవి : వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి

చరణాలు : తేనెవాకలు పారు తెనుగు వాడలకు
అందాలు పొంగేటి ఆంధ్ర భూములకు
పంట రాసులపైన పవళించి లేచి
తేట తటాకాల తీర్థమ్ము లాడి
వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి

**సంభాషణ**

రాజు : ........................................................................

రాణి : ........................................................................

రాజు : ........................................................................

రాణి : ........................................................................

రాజు :..........................................................................................................

రాణి :..........................................................................................................

ఇ. ఈ గేయచరణాలను చదివి భావం వ్రాయండి.

దేశ మనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్త వలెనోయ్
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్

- *గురజాడ*

భావం :..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**ఈ. కింది గళ్ళనుడికట్టు పూరిస్తే పుట్టపర్తి వారి రచనలు తెలుస్తాయి. ప్రయత్నించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| గాం | X | శి | X | పం | జన |
| | షా | | అ | | |
| మ | | తాం | | రి | య |
| | మే | | వీ | | |
| ప్ర | | వం | | గ | మా |
| | దూ | X | X | | |
| నం | | X | X | తం | ణం |

**ఆధారాలు :** అగ్నివీణ, షాజీ, సాక్షాత్కారం, గాంధీ మహాప్రస్థానం, మేఘదూతం, జనప్రియ రామాయణం, పండరిభాగవతం.

**ఉ. పుట్టపర్తి నారాయణాచార్యుల వారికి వచ్చిన ఈ కింది భాషలను అకారాది క్రమంలో రాయండి.**

హిందీ, గ్రీకు, కన్నడ, ఫ్రెంచి, మలయాళం, ఇంగ్లీషు, లాటిన్, మరాఠి, తెలుగు, సంస్కృతం.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

పాఠం - 15

# 15.0 గిరిజనులు - సంస్కృతి

## 15.01 భూమిక

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మనదేశం. భిన్నజాతుల, మతాల, సంస్కృతుల కూడలి మనదేశం. కోట్లాది ప్రజలు మన దేశంలో నివసిస్తున్నారు. వీళ్లల్లో కొంత మంది కొండల్లో కోనల్లో నివసిస్తున్నారు. వీళ్లనే గిరిజనులు అంటారు.

గిరిజనులు అడవి తల్లిని నమ్ముకుని, అక్కడ దొరికే వస్తువులను, పదార్థాలను సేకరించి, వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తారు. వీళ్లకు ప్రత్యేక సంస్కృతి ఉంది. ఒక జీవన విధానం ఉంది. నేటికీ ఈ గిరిజనులు తమతమ ప్రత్యేకతలను నిలుపుకుంటున్నారు. తమ సంస్కృతిని కాపాడుకుంటున్నారు. కాలం మారినా పరిస్థితులు మారినా వీళ్ళు తమ సంస్కృతి సంప్రదాయాలను వదలి పెట్టడం లేదు.

క్రమంగా గిరిజనుల సంస్కృతి కనుమరుగవుతున్నది. వీళ్ల సంస్కృతిని పరిరక్షించవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ విషయాలే ఈ పాఠంలో చదవండి.

## 15.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు...

- ప్రాచీన కవులు తమ రచనలలో వర్ణించిన గిరిజనుల ప్రస్తావనను గుర్తిస్తారు.
- మన రాష్ట్రంలో గిరిజనులు నివసించే ప్రాంతాలను తెలుసుకుంటారు.
- గిరిజనుల సంస్కృతిలోని వేషధారణ, వారి కళలను గురించి తెలుసుకుంటారు.
- గిరిజనుల వృత్తులను, ఆర్థిక స్థితిగతులను తెలుసుకుంటారు.
- గిరిజనుల సమస్యలను, వాటికి గల కారణాలను గ్రహిస్తారు.
- గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజలు చేపట్టే కార్యక్రమాలను గుర్తిస్తారు.
- గిరిజన సంక్షేమం మనందరి బాధ్యత అని గుర్తిస్తారు.

## 15.03 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అరి | ఇతిహాసం | ప్రతిభ | పురస్కారం |
| అక్షరాస్యత | చిరస్మరణీయం | ప్రతిబింబం | పురాణం |
| అధ్యయనం | జీవన ప్రవంతి | ప్రతీక | మౌఖికం |
| అభిరుచి | నిర్మలం | పరిశోధన | వేషధారణ |
| ఆసక్తి | నిరక్షరాస్యత | ప్రసిద్ధి | సమగ్రం |
| ఆవాసాలు | పరోక్షం | ప్రాచుర్యం | సంస్కృతి |

## 15.04 మూలపాఠం-1

### ప్రాచీనత

గిరిజన జాతి అతి ప్రాచీనమైంది. పురాణాల్లో, ఇతిహాసాల్లో ఈ విషయప్రస్తావన ఉంది. సంస్కృత, తెలుగు కావ్యాల్లో కవులు సందర్భానుగుణంగా గిరిజనులను వర్ణించారు. ప్రబంధాల్లో గిరిజనుల ప్రస్తావన విపులంగా కన్పిస్తుంది. మన ఇతిహాస, పురాణాలైన రామాయణంలో గుహుడు, శబరి, భారతంలో ఏకలవ్యుడు మొదలైన వాళ్ల ప్రస్తావన ఉంది. కవుల కావ్యాల్లో ఉపయోగించిన శబర, పుళింద, కిరాత, నిషాద, లుబ్ధ, బోయ, ఎఱుక, చెంచు, భిల్ల, కోయ, వ్యాధ మొదలైన శబ్దాలు గిరిజనులకు పర్యాయపదాలుగా కన్పిస్తాయి. వాల్మీకి, ఏకలవ్యుడు, గుహుడు, శబరి మొదలైన వాళ్ళు గిరిజనులే. కిరాతుడే వాల్మీకియై రామాయణాన్ని సంస్కృతంలో రాశాడు. కవికోకిలయై భారతీయ సంస్కృతికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు సంపాదించి పెట్టాడు. ఏకలవ్యుడు పట్టుదలకు ప్రతీక. ద్రోణునికి పరోక్ష శిష్యుడు. భక్తి శ్రద్ధలతో విలువిద్యను అభ్యసించాడు. గురుభక్తిని ప్రదర్శించి సాటిలేని వీరుడనిపించుకున్నాడు. ఇక గిరిజనుల నిర్మలభక్తికి నిదర్శనం శబరి. ఆమె భక్తి పారవశ్యంలో మునిగి ఎంగిలిపండ్లను పెట్టి శ్రీరాముని అనుగ్రహాన్ని పొందింది.

భారతీయ చరిత్రలో కూడా గిరిజనుల ప్రస్తావన ఉంది. మావళావీరుడైన తానాజి, భిల్లు నాయకుడైన భీమాచాందు గిరిజనులే. వీరు అరివీరభయంకరులు; ధైర్యసాహసాలకు ప్రతీకలు. వీరు చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచారు. వీరి స్వామిభక్తి, రాజభక్తి, దేశభక్తి, అమోఘం. మనదేశానికి స్వాతంత్ర్యం రాకముందే గిరిజనులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఆంగ్లేయ అధికారులను ఎదిరించారు. బీహార్‌లో చౌరీ ఉద్యమం, ముండాతెగల తిరుగుబాటు, అస్సాంలో ఖాసీల తిరుగుబాటు, గుజరాత్‌లో భిల్లుల తిరుగుబాటు గిరిజనుల దేశభక్తికి నిదర్శనాలు. ఆంధ్రప్రాంతంలో గోండులు, కొమరంభీము నాయకత్వాన తిరుగుబాటు చేశారు. అల్లూరి సీతారామరాజు నాయకత్వాన అగ్గిదొర, మల్లుదొరలు బ్రిటిష్ అధికారుల అరాచకాలను ఎదుర్కొన్నారు. తిరుగుబాటు చేసిన సమ్మక్క సారమ్మలు వీరవనితలుగా ప్రసిద్ధికెక్కారు; ప్రజల చేత ఆరాధింపబడుతున్నారు.

గిరి = కొండ
ప్రాచీనం = పురాతనం
ఇతిహాసం = చరిత్ర
ప్రబంధం = ఒక విధమైన గ్రంథం, కావ్యం
ప్రతీక = నిదర్శనం, సాక్ష్యం
పరోక్ష = ఎదురుగా లేని

అనుగ్రహం = దయ

అరులు = శత్రువులు
అమోఘం = ఎనలేనిది
చిరస్మరణీయులు = చాలా కాలం గుర్తుండవలసిన వాళ్లు

అరాచకం = అకృత్యం, చేయకూడనిది

ప్రసిద్ధి = పేరు, కీర్తి
ఆరాధించు = పూజించు

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. రామాయణాన్ని, సంస్కృతంలో రాసింది ( )

అ) కాళిదాసు ఆ) వాల్మీకి ఇ) నన్నయ ఈ) తిక్కన

2. తానాజీకి చెందిన గిరిజన తెగ ( )

అ) కోయ ఆ) గోండు ఇ) మావళా ఈ)కిరాత

3. భిల్లుల నాయకుడు ( )

అ) భీమాచాందు ఆ)రామరాజు ఇ)అగ్గిదొర ఈ)మల్లుదొర

4. కొమరంభీము ఏ గిరిజనజాతికి చెందినవాడు? ( )

అ) ఎరుకల ఆ)గోండు ఇ)భిల్ల ఈ) కొండదొర

5. శ్రీరాముని అనుగ్రహాన్ని పొందిన గిరిజన స్త్రీ ( )

అ) శబరి ఆ)సమ్మక్క ఇ)సారక్క ఈ)హిడింబి

**జవాబులు :** 1-ఆ, 2-ఇ, 3-అ, 4-ఆ, 5-అ

## 15.05 మూలపాఠం-2

*ప్రధాన = ముఖ్యమైన*
*భిన్నము = వేరైన*
*ప్రశంసించు = మెచ్చుకొను*

మనదేశ జనాభాలో ఏడు శాతం జనులు గిరిజనులే. మన రాజ్యాంగం వీళ్లను షెడ్యూల్డు తెగలుగా గుర్తించింది. గిరిజనుల్లో భిల్లు, గోండు, నాగా, ఖోండు, ముండా, మీనా, హోలు, సంతాల్, కోయ, చెంచు, తోడ, గదబ, కురుంబ, కోలం మొదలైనవి ప్రధాన తెగలు. ఒక్కొక్క ప్రధాన తెగలో కొన్ని ఉపతెగలు కూడా ఉంటాయి.

మన రాష్ట్రంలో 33 గిరిజన తెగలున్నాయని అంచనా. గోండు, కోయ, ఖోండు, చెంచు, భిల్లు, ఎరుకల, ఏనాది, సుగాలీ, కొండదొర, సవర, పోరజ, మాలి, కొండరెడ్డి, బగత, గదబ, అంధ, రెడ్డిదొర, వాల్మీకి మొదలైన తెగలవారు మన రాష్ట్రంలో ఉన్నారు.

మనరాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. గోండు, కోయ, సవర, చెంచు మొదలైన తెగలు కొండ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. ఎరుకల ఏనాది, సుగాలీ (లంబాడి), వాల్మీకి మొదలైన తెగలు మైదాన ప్రాంతాల్లో కన్పిస్తాయి. మొత్తం మీద భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లోను గిరిజనులు ఉన్నారు. ఎక్కడ ఉన్నా గిరిజనులు తమ ప్రాచీనతను మరచిపోలేదు.

వీళ్లు భిన్న సంస్కృతి, సంప్రదాయాలను, భాషలను కలిగి ఉన్నారు. గిరిజనులు మాట్లాడే చాలా భాషలకు లిపిలేదు. గిరిజనుల భాషలకు లిపిని కనుగొనే ప్రయత్నం జరిగింది. ఈ విషయంలో గిడుగు రామమూర్తి పంతులుగారిని ప్రశంసించాలి. వీరు సవర భాషకు లిపిని కనుగొన్నారు.

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. మన దేశజనాభాలో గిరిజనుల జనాభా శాతం ( )

అ) 5 ఆ) 6 ఇ)7 ఈ)8

2. మనరాష్ట్రంలోని గిరిజన తెగలు ( )

అ) 13 ఆ)23 ఇ)33 ఈ)43

3. కోయజాతి నివసించే ప్రాంతం ( )

అ) కొండ ఆ)మైదానం ఇ)గ్రామం ఈ)నగరం

4. ఏనాది జాతి నివసించే ప్రాంతం ( )

అ) మైదానం ఆ)కొండ ఇ)పట్టణం ఈ)జనపదం

5. గిడుగురామమూర్తి పంతులుగారు లిపిని కనుగొన్న గిరిజన భాష ( )

అ) కోయ ఆ)సవర ఇ)ఏనాది ఈ)చెంచు

**జవాబులు** : 1-ఇ, 2-ఇ, 3-అ, 4-అ, 5-ఆ.

## 15.06 మూలపాఠం-3

గిరిజనుల వేషధారణలో ఒక ప్రత్యేకత ఉంది. ఇతరుల వేషధారణకంటె గిరిజనుల వేషధారణ భిన్నంగా ఉంటుంది. గిరిజనుల తెగల్లోనే ఒక తెగ వేషధారణ కంటె మరొక తెగవేషధారణ భిన్నంగా ఉంటుంది. వీరిని వేరువేరు తెగలుగా గుర్తించడానికి వేషధారణలోని ఈ భిన్నత్వం కూడా ఒక కారణం. మైదానప్రాంతాల్లోని వారి వేషధారణకంటే కొండప్రాంతాల్లోని వారి వేషధారణ భిన్నంగా ఉంటుంది. కొండ కోనల్లో నివసించే వాళ్లు తమ సంప్రదాయబద్ధమైన దుస్తులను, ఆభరణాలను ధరిస్తారు. తెలుగుకావ్యాల్లోని గిరిజనుల వేషధారణ నేటి గిరిజనుల వేషధారణకు దగ్గరగా ఉంది. తలపై నెమలిపింఛం, పక్షి ఈకలు మొదలైనవి పెట్టుకుంటారు. నుదుట జేగురురంగు బొట్టు, విభూతిని ధరిస్తారు: గురివింద పూసల దండలను, గవ్వల దండలను, పికిలిపువ్వుల దండలను మెడలో ఆభరణాలుగా వేసుకుంటారు; పచ్చబొట్టులు పొడిపించుకుంటారు; తాయెత్తులను కట్టుకుంటారు; ఏనుగు దంతాల గాజులను, కడియాలను ధరిస్తారు.

*ధారణ = ధరించుట*
*ఆభరణాలు = నగలు*
*దంతాలు = పండ్లు*

గిరిజనుల సంస్కృతి ఇతరుల సంస్కృతికంటె భిన్నమైంది. పండుగలు, నమ్మకాలు, ఆచారవ్యవహారాలు, కళలు, వినోదాలు ఆటలు, పాటలు మొదలైనవి గిరిజనుల సంస్కృతికి

ప్రతిబింబాలు. గిరిజనుల పండుగలంటే జాతరలే. కొండపూజ, కొండదేవర పూజ, కాటితేని జాతర మొదలైనవి గిరిజనుల సంస్కృతిలోని ప్రత్యేక ధార్మికాచరణలు. వేటాడిన తర్వాత కొండదేవరకు జంతుబలులను ఇవ్వడం గిరిజనుల ఆచారం. మూఢభక్తి గిరిజనుల ప్రత్యేకత. వారు వేటను వృత్తిగాను, వినోదంగాను భావిస్తారు.

*ధార్మిక + ఆచరణలు = మతసంబంధమైన కార్యక్రమాలు*

గిరిజనుల సంస్కృతిని తరతరాలుగా నిల్పి వికసింపజేసేవి గిరిజనుల కళలు. గిరిజనుల జీవన విధానంలోనే వాళ్ల కళాభిరుచి వెల్లడవుతుంది. పచ్చబొట్టు ధారణం వాళ్ల చిత్రకళాసక్తికి నిదర్శనం. మౌఖిక సాహిత్యం, నృత్యం, సంగీతం గిరిజనుల కళల్లోని ముఖ్యభాగాలు. గేయాలు, కథాగేయాలు, సామెతలు, పొడుపు కథలు, సూక్తులు, పుక్కిటిపురాణాలు గిరిజనుల మౌఖిక సాహిత్యంలో ఉన్నాయి. గిరిజన నృత్యకళకు ఒక ప్రత్యేకత ఉంది. కోయ నృత్యం, చెంచునృత్యం, లంబాడీ నృత్యం, గోండుల గుసాడి నృత్యం, మణిపురి నృత్యం, నాగానృత్యం మొదలైనవి గిరిజనుల ప్రసిద్ధ నృత్యాలు. సంగీత కళలో గాత్రసంగీతానికి, సంగీత పరికరాలకు ప్రాముఖ్యం ఉంది. కొమ్ము, డక్కి, డప్పు, తప్పెట, కిన్నెర, సొరకాయబుర్ర, డోలు, పిల్లనగ్రోవి, నగారా మొదలైనవి గిరిజనుల సంగీతవాద్య విశేషాలు.

*అభిరుచి = ఇష్టం*
*మౌఖికం = నోటిమాట*
*ఆసక్తి = ఇష్టం, కోరిక*



నాగోబా జాతర



గిరిజనుల జాతర

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. గిరిజనులు గురివింద పూసల దండలను ధరించే అవయవ భాగం ( )

అ) నుదురు ఆ) కాలు ఇ) మెడ ఈ) తల

2. గిరిజనుల కడియాలకు ఉపయోగించే దంతాలు ( )

అ) సింహం ఆ) ఏనుగు ఇ) జింక ఈ) పులి

3. గిరిజనుల పండుగలు ( )

అ) ఉత్సవాలు ఆ)జాతర్లు ఇ)వ్రతాలు ఈ)ఊరేగింపులు

4. గిరిజనుల చిత్రకళాసక్తికి నిదర్శనం ( )

అ) పచ్చబొట్టు ఆ)నృత్యం ఇ)కథ ఈ)సామెత

5. గిరిజనుల వాద్యవిశేషం కానిది ( )

అ) తప్పెట ఆ)డోలు ఇ)పిల్లగ్రోవి ఈ)వీణ

జవాబులు :.1-ఇ, 2-అ, 3-ఆ, 4-అ, 5-ఈ

## 15.07 మూలపాఠం-4

గిరిజనుల ప్రధాన వృత్తి వేట. వీరు అడవిలోని జంతువులను వేటాడి జీవిస్తుంటారు. వేటతోపాటు అటవీ వస్తువులను సేకరించి వాటిని సంతల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో నగరాల్లో అమ్ముకొని, వచ్చిన డబ్బుతో కాలం గడుపుతుంటారు. పండ్లు, కాయలు, తేనె, చింతపండు, సారపప్పు, కుంకుడు కాయలు మొదలైనవి సేకరిస్తారు. గునుగుబియ్యం, ఒడిపిల్లు ఆహారంగా ఉపయోగిస్తారు. అడవిలో లభించే వస్తుసేకరణతో పాటు పశుపోషణ, వ్యవసాయం, చేపలు పట్టడం, తోటల పెంపకం వీరి ప్రధాన వృత్తులు. ఆవులను, గేదెలను, మేకలను, గొర్రెలను, పందులను, కోళ్ళను పెంచుతారు.

సేకరణ = జమచేయుట

ప్రధానము = ముఖ్యము

గిరిజనులు చేసే వ్యవసాయాన్ని పోడు వ్యవసాయం అంటారు. ఈ పోడు వ్యవసాయాన్ని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో పిలుస్తారు. పోడు వ్యవసాయ పద్ధతిని గిరిజనులు ప్రాచీన కాలం నుంచి అనుసరిస్తున్నారు. ఈ వ్యవసాయంలో భాగంగా కొండ ప్రాంతంలో ఉన్న చెట్లను, దుబ్బలను కొట్టేసి, అవి ఎండిన తర్వాత తగలబెట్టి బూడిదను నేలపై చల్లుతారు. ఒక రకంగా అదే నేలకు ఎరువులాంటిది. వర్షాలు పడిన తర్వాత విత్తనాలు చల్లి పంటలను పండిస్తారు. ఎరువులను, మందులను ఉపయోగించరు. ఇలా రెండుమూడుసార్లు పంటలను పండిస్తారు. తర్వాత ఆ భూమి పంటలకు పనికి రాదని భావించి ఆ ప్రాంతాన్ని వదలిపెట్టి మరో ప్రాంతానికి వెళ్తారు. తిరిగి అక్కడ భూమిని వ్యవసాయానికి అనుకూలంగా తయారు చేసుకొని పంటలను పండిస్తారు. స్థిర వ్యవసాయం గిరిజనుల జీవనంలో కన్పించదు. ఇప్పటికి గిరిజనులు ఎక్కువ శాతం ఈ పోడు వ్యవసాయాన్నే అనుసరిస్తున్నారు.

గిరిజనులు నిర్మల హృదయులు. కపటంలేని వాళ్లు. మాయామర్మాలు వాళ్లకు తెలియవు. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు అని నమ్మే స్వభావం కలవాళ్లు. తమ కష్టంతో జీవించాలని అనుకుంటారే కాని ఇతరుల సొమ్ముకు ఆశపడరు. అడవి తల్లిని నమ్ముకొని, ఆ తల్లి ఒడిలో హాయిగా జీవించడమే వారికి ఇష్టం. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. కాలం గడచినా ఎన్నో సమస్యలు వాళ్లను వెంటాడుతున్నాయి. పేదరికం,

నిర్మలం = మలినంలేని, కల్మషంలేని

పరిజ్ఞానం = తెలివితేటలు

మూఢాచారాలు, నిరక్షరాస్యత, అనారోగ్యం రవాణా సౌకర్యాల లోపం, సమాచార లోపం, పరిపాలనా పరమైన లోపాలు, అధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం వాళ్లకు అందుబాటులో లేకపోవడం గిరిజనుల సమస్యలకు ప్రధాన కారణాలు. గిరిజనులు పేదవాళ్లు కావడానికి వడ్డీవ్యాపారులు కూడా కారణం. తమ అవసరాలకు అధిక వడ్డీకి అప్పుతీసుకొని, అప్పును తీర్చలేక చివరకు తమ అస్తిపాస్తులను అమ్ముకొని గిరిజనులు పేదవారవుతున్నారు. దళారీల కాంట్రాక్టర్ల దోపిడి కూడా గిరిజనుల కష్టాలకు మరో కారణం.

గిరిజనుల సమస్యలను అధ్యయనం చేసి, ఆ సమస్యలకు మూలకారణాలను కనుగొని, వాటిని తొలగించడానికి ప్రభుత్వం నడుంకట్టింది. గిరిజనుల కష్టాలకు ప్రధాన కారణం అవిద్య. వాళ్లకు విద్యనందించి, అందరినీ అక్షరాస్యులుగా చేయడానికి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో కృషి చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వం గిరిజన ఆవాసాలలో పాఠశాలలు నెలకొల్పి, ఉపాధ్యాయులను నియమించింది. గిరిజనులకై ప్రత్యేక ఆవాస (ఆశ్రమ) పాఠశాలలు (గురుకుల పాఠశాలలు), వసతి గృహాలు సమకూరుస్తున్నది. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉచిత దుస్తులు, పుస్తకాలు, ఆహారంతోబాటు, ప్రతిభాపురస్కారాలను, స్కాలర్‌షిప్పులను కూడా ఇస్తోంది. ఉన్నత, సాంకేతిక విద్యను సైతం ఉచితంగా అందిస్తోంది. విద్యావంతులకు తగిన ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. ఇందుకు రిజర్వేషన్లు అమలు పరుస్తోంది.

గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం వైద్యసేవలను అందిస్తోంది. ఉచిత మందుల పంపిణీ నిర్వహిస్తోంది. గిరిజనుల ఆవాసాల్లో పరిశుభ్రత పాటించడానికి ఆరోగ్య విద్యను వాళ్లకు అందిస్తోంది. గిరిజనులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తోంది. గిరిజనుల కష్టాలకు, కన్నీళ్లకు చరమగీతం పాడడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు పరుస్తోంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)లు కృషిచేస్తున్నాయి. ప్రభుత్వం వీటికి భారీనిధులను సమకూరుస్తోంది. వీటి సాయంతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండాయి.

ఆంధ్రప్రదేశ్ గిరిజనాభివృద్ధి సంస్థ, బహుళార్థసాధక గిరిజనాభివృద్ధి ప్రాజెక్టు, ఆం.ప్ర. గిరిజన కార్పొరేషన్ మొదలైన ఎన్నో సంస్థలు గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తీవ్రంగా కృషిచేస్తున్నాయి.

గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు చేసి, వీళ్లను రక్షించడానికి, గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థను ప్రభుత్వం స్థాపించింది. గిరిజన కళలను, నృత్యాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పుడు ప్రజామాధ్య మాలైన రేడియో, టెలివిజన్, సినిమా, పత్రికలు వీరి కళావికాసాలకు తోడ్పడుతున్నాయి. గిరిజనులను భారతీయ జీవన స్రవంతిలో భాగస్వాములుగా చేయడానికి కృషి జరుగుతోంది.

స్రవంతి = నది, ధార, ప్రవాహం

ప్రభుత్వేతర సేవా సంస్థలు సైతం ఈ దిశగా కృషి చేయడం అహ్వానించదగిన అంశం. గిరిజనులలో చైతన్యానికి నిదర్శనం వాళ్లే ఏర్పాటు చేసుకొన్న గిరిజన సంఘాలు - వాటి

కార్యక్రమాలు. మనందరం కూడా గిరిజనాభివృద్ధికి మనవంతు సాయం అందిద్దాం. మనం, గిరిజనులు అందరం ఈ దేశ పౌరులమే. 'సర్వేజనాః సుఖినో భవంతు' అనే భారతీయ సంస్కృతిని వేనోళ్ల చాటుదాం.

## పాఠగత ప్రశ్నలు-4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. గిరిజనుల హృదయం ఎలాంటిది? ( )

అ) కఠినమైంది ఆ) మృదువైంది ఇ) నిర్మలమైంది ఈ) నిష్ఠూరమైంది

2. గిరిజనులు బీదవాళ్లు కావడానికి కారకులు ( )

అ) ప్రభుత్వం ఆ)వడ్డీవ్యాపారులు ఇ) ఆంగ్లేయులు ఈ) సాధారణ ప్రజలు

3. గిరిజనులు వస్తువులను అమ్మే స్థలం ( )

అ) దుకాణం ఆ) ఇల్లు ఇ) సంత ఈ)బ్యాంకు

4. గిరిజనులను దోపిడీ చేస్తున్నవారు ( )

అ) అధికారుల ఆ)దళారీలు ఇ) పోలీసుల ఈ) నాయకుల

5. గిరిజనులకు ఉద్యోగావకాశాలు పెరుగుటకు కారణం ( )

అ) పరీక్ష ఆ) రిజర్వేషన్లు ఇ) అధికారం ఈ) అనధికారం

**జవాబులు :** 1-ఇ, 2-ఆ, 3-ఇ, 4-ఆ, 5-ఆ.

## 15.08 కీలక భావనలు

- సంస్కృత, తెలుగు కవులు తమ కావ్యాల్లో గిరిజనుల సంస్కృతిని వర్ణించారు.
- వాల్మీకి, ఏకలవ్యుడు, శబరి మొదలగు వాళ్లు గిరిజనులు.
- కొమరంభీము గోండుల తిరుగుబాటు నాయకుడు.
- గిరిజనుల్లో కొన్ని ప్రధాన తెగలు, ఉపతెగలు ఉన్నాయి.
- మన రాష్ట్రంలో కోయ, చెంచు, గోండు, సవర, ఎరుకల, ఏనాది, లంబాడి, వాల్మీకి మొదలైన గిరిజన తెగలు ఉన్నాయి.
- గిరిజనుల సంస్కృతిలో ప్రత్యేకత ఉంది.
- వేషధారణలో భిన్నత్వం ఉంది.

- గిరిజనుల పండుగలు అంటే జాతర్లు.
- నృత్యం, సంగీతం, వాద్యాలు గిరిజనుల కళలోని ప్రత్యేకతలు.
- గిరిజనుల ప్రధాన వృత్తి వేట.
- వేటతోపాటు వ్యవసాయం, పశువుల పెంపకం, అటవీవస్తువుల సేకరణ మొదలైన వృత్తులను వారు చేపట్టారు.
- పేదరికం, అనారోగ్యం, నిరక్షరాస్యత, రవాణా సౌకర్యాల లోపం గిరిజనుల సమస్యలకు కారణాలు.
- గిరిజనుల సమగ్రాభివృద్ధికై అనేక సంస్థలు స్థాపించబడ్డాయి.
- ఐటిడిఎ, గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ, గిరిజన కార్పొరేషన్ మొదలైనవి. గిరిజనాభ్యుదయానికి కృషి చేస్తున్నాయి.
- అందరూ సహకరిస్తేనే గిరిజనాభివృద్ధి సాధ్యమవుతుంది.
- గిరిజన సంక్షేమం అందరి బాధ్యత.

## 15.09 వ్యాఖ్య /విశేషాంశాలు

**సంస్కృతి** - ఒకజాతి సాంఘిక జీవనంలోని వివిధాంశాల సారం. ఒకజాతి తత్వం, మతం, కళారంగాల్లో సాధించిన వికాసం; ఇది నిరంతరం కొనసాగుతూ ఒక తరం నుంచి మరో తరానికి అందుతుంది. ఇది జాతిసొత్తు.

**సంప్రదాయం** - ప్రాచీనకాలం నుండి సంఘంలోని వ్యక్తులు ఆచరించే విధానాలు - పద్ధతులు ముఖ్యంగా మతపరమైన కార్యక్రమాలు, పూజలు, మొదలైనవి. సంఘంలో వ్యాప్తిలో ఉన్న ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ, వేషభాషలు కూడా సంప్రదాయంలో భాగమే. ప్రాచీన సంప్రదాయాలకు, ఇప్పటి మన సంప్రదాయాలకు ఉన్న తేడా మనం గుర్తించవచ్చు. ఇప్పుడు ఇతర జాతుల, మతాల, దేశాల సంప్రదాయాలు మన ప్రాచీన సంప్రదాయాలు కలిసి కొత్త, మిశ్రమ సంప్రదాయం ఆవిర్భవించింది.

## 15.10 పాఠగత వ్యాకరణాంశాలు

### 1. సంధులు

1. సందర్భ + అనుగుణంగా - సందర్భానుగుణంగా - సవర్ణదీర్ఘసంధి
2. ధార్మిక + ఆచరణలు - ధార్మికాచరణలు - సవర్ణదీర్ఘసంధి
3. కళా + అభిరుచి - కళాభిరుచి - సవర్ణదీర్ఘసంధి

4. పౌష్టిక + ఆహారం - పౌష్టికాహారం - సవర్ణదీర్ఘసంధి

5. కనుమరుగు + అవుతున్న - కమమరుగవుతున్న - ఉత్వ సంధి

6. ప్రభుత్వ + ఇతర - ప్రభుత్వేతర - గుణసంధి

7. ఒక్క + ఒక్క - ఒక్కొక్క - అత్వసంధి

8. మూఢ + ఆచారం - మూఢాచారం - సవర్ణదీర్ఘసంధి

**2. సమాసాలు**

1. కీర్తి ప్రతిష్ఠలు - కీర్తి మరియు ప్రతిష్ఠ - ద్వంద్వ సమాసం

2. నిర్మల భక్తి - నిర్మలమైన భక్తి - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

3. సంస్కృతి సంప్రదాయాలు - సంస్కృతి మరియు సంప్రదాయం - ద్వంద్వ సమాసం

4. వేనోళ్లు - వేయి ఐన నోళ్లు - ద్విగుసమాసం

5. మూఢాచారం - మూఢమైన ఆచారం - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

| **3. ప్రకృతులు** | - | **వికృతులు** |
|---|---|---|
| అటవి | - | అడవి |
| రాజు | - | రేడు |
| భక్తి | - | బత్తి |
| అగ్ని | - | అగ్గి |
| వేషము | - | వేసము |

**4. జాతీయాలు**

1. మాయామర్మం తెలియని - అమాయకమైన, కల్మషంలేని, స్వచ్ఛమైన

2. నడుంకట్టు - పూను, గట్టిగా ప్రయత్నించు

3. చరమగీతం పాడు - ముగించు, అరికట్టు

4. వెలుగులు నింపు - అభివృద్ధి, వికాసం అందించు

5. కనుమరుగవుతున్న - కనుపించకుండాపోవుచున్న, అంతరించిపోవుచున్న

6. వేనోళ్లచాటు - ఎక్కువగా పొగడు, కీర్తించు

7. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు - కంటికి కనిపించినదాన్నే నమ్మడం; లోతుగా పరిశీలించకపోవడం: అమాయకత్వం

## 15.11 పాఠాంత ప్రశ్నలు

**1. ప్రతి ప్రశ్నకు ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

అ) గిరిజనులు ప్రాచీనులని చెప్పడానికి లభించే ఆధారాలు ఏవి?

ఆ) ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసిన గిరిజనులు ఎవరు?

**2. ప్రతి ప్రశ్నకు యాభై మాటల్లో సమాధానం రాయండి.**

అ) కొన్ని గిరిజన తెగలను గురించి రాయండి.
ఆ) మన రాష్ట్రంలో గిరిజనులు ఎక్కడెక్కడ ఉన్నారు?
ఇ) గిరిజనుల వృత్తులను గురించి రాయండి.

**3. ప్రతి ప్రశ్నకు నూరు మాటల్లో సమాధానం రాయండి.**

అ) గిరిజనుల వేషధారణ గురించి రాయండి.
ఆ) గిరిజనుల సమస్యలకు గల కారణాలను - పరిష్కారమార్గాలను రాయండి.
ఇ) గిరిజనాభివృద్ధికై జరిగే కృషిని గురించి రాయండి.

**4. కింది జాతీయాలు మీ సొంత వాక్యాల్లో ఉపయోగించండి.**

1. నడుంకట్టు ....................................
2. చరమగీతం పాడు ....................................
3. వేనోళ్ళచాటు ....................................
4. కృషిచేయుట ....................................
5. జీవన ప్రసంతి ....................................

**5. కింది సమాసాలకు విగ్రహ వాక్యాలు రాయండి. అవి ఏ సమాసాలో తెల్పండి.**

గిరిజన సంస్కృతి ....................................

జీవన స్రవంతి ....................................

ఇతిహాస పురాణాలు ....................................

చౌరీ ఉద్యమం ....................................

భిన్న సంస్కృతి ....................................

**6. కింది పదాలలోని సంధిని విడదీయండి. అవి ఏ సంధులో తెల్పండి.**

అక్షరాస్యత - ..................................

ఒక్కొక్క - ..................................

వేటాడు - ..................................

కళాభిరుచి - ..................................

కళాసక్తి - ..................................

**7. కింది అక్షరాలను సరిచేసి అర్థవంతమైన పదాలుగా రాయండి.**

1. సరలువ - ..........................................................

2. అటకులువి - ..........................................................

3. ఎకరులు - ..........................................................

4. శరుబలు - ..........................................................

5. కోదొరయలు - ..........................................................

**8. కింది గళ్లలోని అక్షరాలతో అర్థవంతమైన పదాలను రాయండి.**

**ప్రశ్న**

| | | |
|---|---|---|
| నే | జీ | ధీ |
| పూ | తా | జీ |
| బా | గాం | నా |

**జవాబు**

1) ..........................................................

2) ..........................................................

3) ..........................................................

4) ..........................................................

***ఆధారం :*** *ఈ అక్షరాల్లో దేశభక్తుల పేర్లున్నాయి.*

**9. కింది వాక్యవిశేషాలకు మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ రాయండి.**

సామాన్యవాక్యం ..........................................................

అసంపూర్ణ వాక్యం ..........................................................

సంయుక్తవాక్యం ..........................................................

సంశ్లిష్టవాక్యం ..........................................................

క్రియారహిత వాక్యం ..........................................................

**10. కింది వ్యాకరణ కార్యాలకు మీ పాఠం నుండి ఒక్కో ఉదాహరణ రాయండి.**

క్త్వార్థం ..........................................................

శత్రర్థం ..........................................................

చేదర్థం ..........................................................

అనుమత్యర్థం ..........................................................

భవిష్యత్కాల క్రియ ..........................................................

**11. కింది వాక్యాలు కల్పి ఒకే వాక్యంగా రాయండి.**

పత్రికలు గిరిజనుల వికాసానికి తోడ్పడుతున్నాయి
ప్రభుత్వం గిరిజనుల వికాసానికి తోడ్పడుతోంది.

సమాధానం : ..........................................................................................

గిరిజనుల సమస్యలను అధ్యయనం చేశాయి.
వారి సమస్యల మూలకారణాలను కనుగొన్నారు.

సమాధానం : ..........................................................................................

**12. కింది వాక్యాలను విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.**

ప్రభుత్వం గిరిజనులకు విద్యనందించి వారిని అక్షరాస్యులను చేస్తోంది

సమాధానం : ..........................................................................................

ప్రభుత్వం గిరిజనుల కష్టాలకు, కన్నీళ్ళకు చరమగీతం పాడుతోంది

సమాధానం : ..........................................................................................

పచ్చబొట్టు ధారణ, కొండదేవర పూజ గిరిజనుల సంస్కృతిలో భాగాలు

సమాధానం : ..........................................................................................

**13. కింది వాక్యాల్లోని అలంకారాన్ని గుర్తించండి.**

పూసలదండలు, గవ్వల దండలు

సమాధానం : ..........................................................................................

ముండాతెగల తిరుగుబాటు, ఖాసీల తిరుగుబాటు, భిల్లుల తిరుగుబాటు,గోండుల తిరుగు బాటు గిరిజనుల దేశభక్తికి నిదర్శనాలు.

సమాధానం : ..........................................................................................

గురుభక్తికి, నిర్మలభక్తికి, దేశభక్తికి గిరిజనులు ప్రతికలు

సమాధానం : ..........................................................................................

**14. కింది పదాల అర్థాన్ని గుర్తించండి.**

అనుగ్రహం (దయ / అనుమతి) ..........................................

అరులు (పూలు / శత్రువులు) ..........................................

పరోక్షం (ఎదురుగా ఉన్న / ఎదురుగా లేని) ..........................................

ఆరాధించు (ప్రేమించు / పూజించు) ..........................................

ఆభరణాలు (నగలు / బరువైనవి) ..........................................

**14. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠంలోని సరైన పదాలతో పూరించండి.**

గిరిజనుల వేషధారణలో ఒక ............................ ఉంది.

గిరిజనుల సంస్కృతిని ............................ నిల్పి ఉంచేవి వారి కళలు.

గిరిజనులకు కల్లా ............................, మాయా ............................ తెలియవు.

గిరిజనుల సమస్యలను ............................ చేసి మూలకారణాను కనుగొనాలి.

'సర్వేజనా స్సుఖినోభవంతు' అనే భారతీయ ............................ వేనోళ్ళ చాటుదాం

గిరిజనజాతి అతి ............................

భారతీయచరిత్రలో కూడా గిరిజనుల ............................ ఉంది.

మన దేశ జనాభాలో ............................ శాతం గిరిజనులె

4. గిరిజనుల మాట్లాడే చాలా భాషలకు...................... లేదు.

5. గిరిజనుల వేషధారణలో ఒక ........................... ఉంది.

**15. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. గిరిజనుల సంస్కృతిని ........................... నిల్పి ఏకసంపజేసేవి గిరిజనుల కళలు (తరతరాలుగా / తీరతీరాలుగా)

2. గిరిజనుల ప్రధానవృత్తి ........................... (వ్యవసాయం /వేట)

3. గిరిజనులు చేసే వ్యవసాయాన్ని .....................వ్యవసాయ [illegible] (పోడు [illegible])

4. గిరిజనులు నిర్మల హృదయులు. .......................తెలియని వాళ్ళు (మాయలు/ కపటం)

5. గిరిజనుల ఆరోగ్య ............................ ప్రభుత్వం వైద్యసేవలను అందిస్తోంది. (పరిరక్షణకు / పర్యవేక్షణకు)

**16. కింది పదాలను నిఘంటు క్రమంలో రాసి వాటికి అర్థాలు రాయండి.**

| పదాలు | నిఘంటు క్రమం | అర్థం |
|---|---|---|
| 1. అరులు | 1........................... | ........................... |
| 2. అక్షరాస్యత | 2........................... | ........................... |
| 3. అధ్యయనం | 3........................... | ........................... |
| 4. అభిరుచి | 4........................... | ........................... |
| 5. ఆసక్తి | 5........................... | ........................... |
| 6. ఆవాసాలు | 6........................... | ........................... |

## 15.12 పాఠ్యేతర అంశాలు

**1. కింది పదాలను ఉపయోగించి చిన్న వ్యాసం రాయండి.**

నాథనాథుడు ........... ఉడుమూరు ........... రాజు .......... ఏకైక కుమారుడు .......... తిన్నడు .......... పెరిగిపెద్దయి .......... వేట .......... అడవి .......... వేటాడి .......... అలసి .......... చెట్టుకింద .......... నిద్ర .......... కల .......... శివుడి దర్శనం .......... అడవి .......... వెదకి .......... శివుడు .......... భక్తిశ్రద్ధలు .......... పూజించాడు.

జవాబు : ..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**2. కింది విషయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

జానపద సాహిత్యం ప్రాచీనమైంది. జానపదసాహిత్యం మౌఖిక సాహిత్యమని, మౌఖికేతర సాహిత్యమని రెండు విధాలు. మౌఖిక సాహిత్యంలో గేయాలు, కథాగేయాలు, సామెతలు, పాడుపుకథలు, జానపదకథలు అనే ఉపవిభాగాలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి. తరతరాల మానవుల అనుభవాలకు సామెతలు ప్రతీకలు. సామెతల్లో, పౌరాణిక సామెతలని, సాంఘిక సామెతలని ఇలా ఎన్నో విభాగాలు ఉన్నాయి. సంక్షిప్తత సామెత ప్రధానలక్షణం. విస్తృతమైన భావాన్ని కేవలం ఒక చిన్న వాక్యంలో వెల్లడి చేస్తుంది సామెత.

**ప్రశ్నలు**

1. ప్రాచీనమైన సాహిత్యం ఏది?

జ : ..........................................................................................................

2. జానపద సాహిత్యాన్ని ఎన్ని విధాలుగా విభజింపవచ్చు? అవి ఏవి?

జ : ..........................................................................................................

3. సామెతలు ఏ విభాగంలో చేరుతాయి?

జ : ..........................................................................................................

4. మీకు తెలిసిన ఒకసామెతను రాయండి.

జ : ..........................................................................................................

5. తరతరాల మానవుల అనుభవాలకు ప్రతీకలు ఏవి?

జ : ..........................................................................................................

**3. కథ:**

ఒక కిరాతుడు తమసానదీ తీరంలోని ఒక బోయపల్లెలో నివసించేవాడు. దారిదోపిడీ చేస్తూ భార్యాబిడ్డలను పోషించేవాడు. ఇలా దోపిడీలు చేస్తుండగా ఒకనాడు సప్తర్షులు అతనికి ఎదురుపడ్డారు. కిరాతుడు వాళ్లను అడ్డగించి ధనానికై అనేక విధాలుగా హింసించాడు. కాని వారివద్ద ధనందొరకలేదు. అయినా కిరాతునిపై కరుణించిన సప్తర్షులు కిరాతుని అనుగ్రహించాలని అనుకున్నారు. రామమంత్రాన్ని ఉపదేశించారు. కిరాతుడు ఆ మంత్రాన్ని జపిస్తూ తపస్సులో కూర్చుంటాడు. తపస్సు నుండి మళ్లించడానికి భార్యాబిడ్డలు ప్రయత్నించారు. కానీ లాభంలేకపోయింది. తపోధనుడైన ఆ కిరాతునిచుట్టు వల్మీకం (పుట్ట) పెరిగింది. ఋషులు తిరిగి వస్తూ కిరాతుని వద్దకు వచ్చారు. కిరాతుడు ఋషులను గుర్తించి పుట్టనుండి బయటకు వచ్చి వారిని సేవించాడు. ఋషులు ఆ కిరాతునికి వాల్మీకి అని పేరుపెట్టి తమ దారిన వెళ్లిపోయారు. ఆ వాల్మీకి శ్రీరాముని చరిత్రను రామాయణ కావ్యంగా రచించాడు.

పై అంశాన్ని ఐదు వాక్యాల్లోరాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

పాఠం-16

# 16.0 సీతాస్వయంవరం

- మొల్ల

## 16.01 భూమిక

ప్రసిద్ధమైన రామాయణాన్ని తెలుగులో చాలామంది రాశారు. వారిలో కవయిత్రి మొల్ల రాసిన రామాయణం చాలా ప్రసిద్ధమైంది. ఇతిహాస కవిత్వం చెప్పడంలో స్త్రీలు పురుషులకు ఏ మాత్రం తీసిపోరని ఈ పాఠం వల్ల తెలుసుకోవచ్చు.

## 16.02 కవయిత్రి పరిచయం

మొల్ల క్రీస్తుశకం 16వ శతాబ్దానికి చెందిన కవయిత్రి. ఈమె నెల్లూరు మండలంలోని గోపవరంలో నివసించింది. ఈమె తండ్రి పేరు కేసన. తెలుగులో ఈమె రచించిన రామాయణం 'మొల్లరామాయణం' గా ప్రసిద్ధి పొందింది. ఈ కవయిత్రి శైలి మృదుమధురమైనది, సరళపదాలతో కూడి ఉంటుంది.

ప్రస్తుత 'సీతాస్వయంవరం' పాఠం మొల్లరామాయణంలోని బాలకాండలోనిది. మిథిలా నగరానికి అధిపతి జనకమహారాజు. జనకుడు తనకుమార్తెయైన సీతాదేవికి 'స్వయంవరం' ప్రకటించాడు. విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో స్వయంవరసభకు వచ్చాడు. శివధనుస్సును ఎక్కుపెట్టిన వీరుడికి తన కుమార్తెనిచ్చి వివాహం చేస్తానని జనకుడు ప్రకటించాడు. స్వయంవరానికి వచ్చిన రాజకుమారులెవ్వరూ ఆ ధనుస్సును ఎత్తలేకపోయారు. విశ్వామిత్రుని అనుమతితో శ్రీరాముడు శివధనుస్సు ఎక్కుపెట్టగానే ఆ ధనుస్సు విరిగింది. ఈ సన్నివేశాలను ఈ పాఠ్యాంశంలో తెలుసుకుంటారు.

## 16.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవటంద్వారా మీరు....

- ఇందులోని పద్యాలకు భావార్థాలను వివరించగలుగుతారు.
- స్వయంవరం వృత్తాంతం ద్వారా ఇతిహాసకాలానికి సంబంధించిన వివాహవ్యవస్థను తెలుసుకుంటారు.
- సీతాదేవి స్వయంగా వరుణ్ణి ఎన్నుకున్న విషయాన్ని ప్రశంసిస్తారు.
- పద్యాలను రాగభావయుక్తంగా చదవటంద్వారా, వినడంద్వారా పద్యపఠనాభిరుచిని పెంపొందించుకుంటారు.
- మొల్ల పద్య రచనలోని మాధుర్యాన్ని గ్రహిస్తారు.

## 16.04 కొత్తపదాలు

అలరు
అవనీశతిలకుడు
ఉంకువ
కొంకక
గుణము
తల్లడపడు
దొదవులన్
ధరణీశసూనులు
నృపనందనులు
బల్లిదులు
భూపాలుడు
భూమీశాత్మజులు
భూవిభుడు
వసుమతీశులు
వార్ధి
వీక్షించుట
సంశయము
సత్త్వము
సావధానమతి

## 16.05 మూలపాఠం



*స్వయంవర సభ - శివధర్భంగం*

*భూపాలుడు - రాజు*
*కనుంగొని - చూచి*
*కొంకక - అనుమానించక*
*సావధానమతి - శ్రద్ధతో కూడిన బుద్ధి*
*ఉంకువ - శుల్కం, కట్నం*
*సత్త్వము - సత్తువ, బలం*
*పంకజనేత్ర - కలువలవంటి కన్నులు గలది*

వ. అట్టి సమయంబున జనక భూపాలుండు రాజకుమారులం గనుంగొని యిట్టు
లనియె 1

ఉ. కొంకక సావధానమతిఁ గూర్చి వినుం డిదె, మత్కుమారికై
యుంకువ సేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు, గాన నీ
శంకరు చాప మెక్కిడిన సత్త్వఘనుండగు వాని కిత్తు నీ
పంకజనేత్ర సీత, నరపాలకులార! నిజంబు సెప్పితిన్ 2

ఆ.వె. అనుచుఁ బలుకుచున్న యవనీశతిలకుని
వాక్యములకు నుబ్బి వసుమతీశ
సుతులు దాము దామె మతిలోనఁ జెలఁగుచు,
దగ్గరంగఁ బోయి ధనువుఁ జూచి 3

కం. విల్లా! యిది కొండా! యని
తల్లడపడి, సంశయంబు తలకొని మదిలో,
బల్లిదులగు నృపనందను
లెల్లరు [illegible] భీతిన్ 4

కం. కొందఱు [illegible]
కొందఱు సాహసము చేసి, కోదండముతో
నందందఁ బెనగి పాటిరి
సందుల గొందులను దూరి సత్త్వము లేమిన్. 5

మ. ఇనవంశోద్భవుడైన రాఘవుఁడు, భూమీశాత్మజుల్, వేడ్కతో
డను వీక్షింప, మునీశ్వరుండలరఁ, గోదండంబు చేనంది, చి
వ్వన మోపెట్టి, గుణంబు పట్టి, పటు బాహాశక్తితోఁ దీసినం
దునియెం జాపము భూరిఘోషమున, వార్ధుల్ మ్రోయు చందంబునన్! 6

ఆ. ధనువు దునిసినంత, ధరణీశసూనులు
శిరములెల్ల వంచి సిగ్గుపడిరి;
సీత మేను వంచె; శ్రీరామచంద్రునిఁ
బొగడె నపుడు జనక భూవిభుండు. 7

అవనీశ తిలకుడు - రాజశ్రేష్ఠుడు
వసుమతీశసుతులు - రాజకుమారులు
ధనువు - విల్లు

సంశయం - సందేహం
తల్లడపడు - ఆశ్చర్యపడు
బల్లిదులు - బలవంతులు
దొరవులు - దూరంగా
నృపనందనులు - రాజకుమారులు

కోదండము - ధనుస్సు
సత్త్వము - బలం
పాటుట - పడగొట్టుట

ఇనవంశ + ఉద్భవుడు - సూర్యవంశంలో పుట్టినవాడు
భూమీశ + ఆత్మజులు - రాజకుమారులు
వీక్షించు - చూచు
గుణము - అల్లెత్రాడు
వార్ధి - సముద్రము
తునియుట - విరుగుట
భూరి - పెద్దదైన
ఘోషము - ధ్వని
చందము - వలె

ధరణీశసూనులు - రాజకుమారులు
భూవిభుండు - రాజు

## పాఠగత ప్రశ్నలు

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. జనకుని ప్రకటనను విని ఉబ్బిన వారు ( )

అ) శ్రీరాముడు ఆ)సీత ఇ) విశ్వామిత్రుడు ఈ)రాకుమారులు

2. 'విల్లా! ఇది కొండా!' అని తల్లడపడిన వారు ( )

అ) విశ్వామిత్రుడు ఆ)శ్రీరాముడు ఇ)రాకుమారులు ఈ)జనకుడు

3. కోదండము అనే పదానికి అర్థం ( )

అ) కొండ ఆ)విల్లు ఇ)బాణం ఈ)బలం

4. నృపనందనులు అనే సమాసం ( )

అ) షష్ఠీతత్పురుషం ఆ)ద్వంద్వం ఇ)ద్విగువు ఈ)కర్మధారయం

5. ఇనవంశోద్భవుడు ( )

అ) జనకుడు ఆ)విశ్వామిత్రుడు ఇ)రాముడు ఈ)నృపనందనులు

6. సముద్రములు ఘోషించిన కారణం ( )

అ) శివుని విల్లుచూచి ఆ)శివుని విల్లు విరిగిన శబ్దం విని

ఇ)శ్రీరాముని శక్తిని చూచి ఈ)సీత సంతోషం చూచి

7. సీతాస్వయంవరం అనే పాఠాన్ని రాసినవారు ( )

అ) గోనబుద్ధారెడ్డి ఆ)మొల్ల ఇ)ఎఱ్ఱన ఈ)రంగాజమ్మ

8. ఈ పాఠ్యాంశం రామాయణంలోని ఈ కాండలోనిది ( )

అ) సుందరకాండ ఆ)అయోధ్యకాండ ఇ)యుద్ధకాండ ఈ)బాలకాండ

9. ఈ పాఠంలో అవనీశతిలకుడంటే అర్థం ( )

అ) రాముడు ఆ)జనకుడు ఇ)విశ్వామిత్రుడు ఈ)రాకుమారులు

## 16.06 తాత్పర్యాలు - కీలకభావనలు

1. జనక మహారాజు రాజకుమారులను చూచి ఇలా చెప్పాడు....

2. 'ఓ రాజకుమారులారా! శ్రద్ధగా నా మాటలు వినండి. అనేక ధనరాసులు నా కుమార్తెకు కట్నంగా ఇవ్వాలనుకుంటున్నాను. శివధనుస్సు ఎక్కుపెట్టిన భుజబల సంపన్నుడికి నా కుమార్తెనిచ్చి వివాహం చేస్తాను. ఇది నిజం....'

3. జనక మహారాజు మాటలకు రాజకుమారులు సంతోషించారు. తమలో తాము ఉత్సాహంతో దగ్గరగా వెళ్లి శివధనుస్సును చూశారు.

4. బలవంతులైన రాకుమారులందరూ, ఆ ధనుస్సు చూచి 'ఇది విల్లా లేక కొండా!' అని ఆశ్చర్యపడ్డారు. భయపడుతూ దూరదూరంగా వెళ్లిపోయారు.

5. రాకుమారులు కొందరు దగ్గరకు వచ్చి, భయపడి వెనక్కు వెళ్లారు. మరికొందరు ధైర్యంతో శివధనుస్సును కదపడానికి ప్రయత్నించారు. సాధ్యంకాక సిగ్గుపడి, సందుల్లో గొందుల్లో దూరి తప్పించుకున్నారు.

6. రాజకుమారులందరూ వేడుకతో చూస్తుండగా, విశ్వామిత్రుడు సంతోషిస్తుండగా, సూర్యవంశంలో పుట్టిన శ్రీరాముడు శివధనుస్సును చేతితో పట్టుకొని ఒక్కసారిగా నిలబెట్టాడు.

వింటినారిని గట్టిగా లాగి రెండవ కొనకు కట్టబోతూండగా పెద్ద చప్పుడుతో, సముద్రాలు ఘోషిస్తున్నట్లుగా ఆ విల్లు విరిగింది.

7. శివధనుస్సు విరుగగానే, రాజకుమారులు ఓటమి నంగీకరిస్తూ తలలు వంచుకున్నారు. శ్రీరాముడిపై గౌరవంతో సంతోషంతో, సీతాదేవి మేను వంచింది. జనక మహారాజు శ్రీరాముడిని మెచ్చుకున్నాడు.

## 16.07 కొన్ని పద్యాలకు ప్రతిపదార్థాలు

ఉ. *కొంకక సావధానమతిఁ గూర్చి వినుం డిదె, మత్కుమారికై*
*యుంకువ సేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు, గాన నీ*
*శంకరు చాప మెక్కిడిన సత్త్వఘనుండగు వాని కిత్తు నీ*
*పంకజనేత్ర సీత, నరపాలకులార! నిజంబు సెప్పితిన్*

నరపాలకులారా - రాజులార
సావధానమతిన్ కూర్చి శ్రద్ధతో జాగ్రత్తగా, ఏమరుపాటులేకుండా
వినుండు ఇదె - ఇదే వినండి
మత్ కుమారికై - నా కుమార్తెకై
వివిధ ఉజ్జ్వలమైన - పలురకాలుగా కాంతివంతమైన ప్రశస్తమైన
ధనంబు - ధనము
కానన్ - అందువల్ల
ఈ - ఈయొక్క
శంకరు చాపము - శంకరుని విల్లు
ఎక్కు ఇడిన్ - ఎక్కుపెట్టిన
సత్త్వఘనుండు అగు - బలవంతుడైన
వానికిన్ - వానికి
ఈ పంకజనేత్ర - ఈ తామరలవంటి కన్నులు గల
సీత - సీతను
నిజంబు చెప్పితిన్ - నిజంచెప్పాను,ఇది నిజం.
ఇత్తు - ఇస్తాను.

మ. *ఇనవంశోద్భవుడైన రాఘవుఁడు, భూమీశాత్మజుల్, వేడ్కతో*
*డను వీక్షింప, మునీశ్వరుండలరఁ, గోదండంబు చేనంది, వి*
*వ్వన మోపెట్టి, గుణంబు పట్టి, పటు బాహాశక్తితోఁ దీసినం*
*దునియెం జాపము భూరిఘోషమున, వార్ధుల్ మ్రోయు చందంబునన్!*

ఇనవంశ + ఉద్భవుడు + ఐన - సూర్యవంశంలో జన్మించినవాడైన

రాఘవుడు - రాముడు

భూమీ + ఈశ + ఆత్మజులు - భూమికి రాజులైన వారి కుమారులు, (రాకుమారులు)

వీక్షింప - చూచుచుండగా

మనీశ్వరుండు - మునిశ్రేష్ఠుడైన విశ్వామిత్రుడు

అలరన్ - సంతోషింపగా

కోదండంబు - విల్లును

చేత + అంది - చేతితో పట్టుకొని

[illegible]

మోపు పెట్టి - ఎక్కుపెట్టి

గుణంబుపట్టి - అల్లెత్రాడును పట్టుకొని

పట్టు - బలమైన

బాహాశక్తితోన్ తీసినన్ - భుజాల శక్తితో తీయగా

ఘోరిఘోషమున్ - పెద్దశబ్దంతో

వార్ధుల్ర్మోయు - సముద్రాలు ఉబుకుట

చందంబునన్ - వలె

చాపము - విల్లు

తునియెం - విరిగినది

## 16.08 వ్యాఖ్య - విశేషాంశాలు

బ్రహ్మాండమైన శివధనుస్సును చూడగానే రాజకుమారులకు సందేహం కలిగింది. 'ఇది విల్లా! కొండా!' అని అనుకున్నారు. ఇచట 'విల్లా! కొండా!' అని రాజకుమారులు తలంచారని చెప్పే సందర్భంలో 'సందేహాలంకారం' ఉంది. సముద్రాలు ఘోషించినట్లుగా విల్లు ధ్వనించిందనడంలో అతిశయోక్తితో కూడిన ఉపమాలంకారం ఉంది.

'తేనెసోక నోరు తియ్యన యగునట్లు' మొల్ల తేటతేట మాటలను ప్రయోగించింది. తేటమాటలను వాడినా అక్కడక్కడా తత్సమ శబ్దాలను కూడా వాడింది. 'అవనీశతిలకుడు, వివిధోజ్జ్వల, సత్త్వఘనుడు' లాంటి పదాలు అందుకు ఉదాహరణలు.

శ్రీరాముడు శివధనుస్సును ఎక్కుపెట్టగానే అది విరిగింది. రాజకుమారులు తలలు వంచి సిగ్గుపడ్డారు. 'సీత మేను వంచె' - అని చేసిన వర్ణనవల్ల శ్రీరామునిపై సీతాదేవికి కలిగిన గౌరవం, అందువల్ల ఏర్పడిన వినయం తెలుసుకోవలసిన విషయాలు.

ఈ సన్నివేశాలలోని సహజత్వమే భావసౌందర్యమవుతుంది.

## 16.09 వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

వినుండిదె - వినుండు + ఇదె - ఉకారసంధి

చాపమెక్కిడిన - చాపము + ఎక్కిడిన - ఉకారసంధి

ఉంకువసేయు - ఉంకువ + చేయు - గసడదవాదేశసంధి

వివిధోజ్జ్వల - వివిధ + ఉజ్జ్వల - గుణసంధి

నిజంబుసెప్పి - నిజంబు + చెప్పి - గసడదవాదేశసంధి

వసుమతీశ - వసుమతీ + ఈశ - సవర్ణదీర్ఘసంధి

మునీశ్వరుడు - ముని + ఈశ్వరుడు - సవర్ణదీర్ఘసంధి

భూమీశ - భూమీ + ఈశ - సవర్ణదీర్ఘసంధి

ఇనవంశోద్భవుడు - ఇనవంశ + ఉద్భవుడు - గుణసంధి

భూమీశాత్మజ - భూమీ + ఈశ + ఆత్మజ - సవర్ణదీర్ఘసంధులు

**ఆ) సమాసాలు**

జనక భూపాలుడు - జనకుడు అను పేరుగల భూపాలుడు
- సంభావనాపూర్వపద కర్మధారయసమాసం

భూరిఘోషము - భూరి (గొప్పది) అయిన ఘోషము - విశేషణపూర్వపద కర్మధారయసమాసం

రాజకుమారులు - రాజు యొక్క కుమారులు - షష్ఠీతత్పురుషసమాసం

నృపనందనులు - నృపుని యొక్క నందనులు - షష్ఠీతత్పురుషసమాసం

పంకజనేత్ర - పంకజము వంటి నేత్రములు గలది (సీత) - బహువ్రీహి సమాసం

అవనీశతిలకుడు - అవనీశులలో తిలకుడు (శ్రేష్ఠుడు) జనకుడు - బహువ్రీహి సమాసం

**ఇ) ప్రకృతులు - వికృతులు**

సత్త్వము - సత్తువ
గుణము - గొనము
శక్తి - సత్తు
వంశము - వంగడము

ఈ లోకంలో సంతృప్తిని మించిన సంపద లేదు

**ఈ) పర్యాయపదాలు**

1. కుమారుడు - పుత్రుడు, సుతుడు, నందనుడు, తనూజుడు
2. భూపాలుడు - రాజు, వసుమతీశుడు, నృపుడు
3. శంకరుడు - శివుడు, మహేశ్వరుడు, ఫాలాక్షుడు, భుజంగభూషణుడు
4. వసుమతి - భూమి, ధరణి, పుడమి, ధరిత్రి, ఇల
5. కోదండము - ధనుస్సు, విల్లు, కార్ముకము, చాపము

**ఉ) నానార్థాలు**

గుణము - అల్లెత్రాడు, స్వభావము

చాపము - ధనుస్సు, వృత్తంలోని భాగం

సత్త్వము - బలము, ఒక గుణము

పంకజము - పద్మము, పురుగు

రాజు - చంద్రుడు, పరిపాలకుడు

**ఊ) అలంకారము**

'విల్లా! ఇది కొండా!' - ఇందులో సందేహాలంకారం ఉంది.

**ఋ) వ్యుత్పత్తులు - అర్థాలు**

నరపాలకులు - నరులను పాలించువారు - రాజులు

ఇనవంశోద్భవుడు - ఇనవంశంలో జన్మించిన వాడు - శ్రీరాముడు

భూమీశాత్మజ - భూమీశుని (జనకుని) కుమార్తె - సీత

పంకజము - పంకము (బురద)లో జన్మించినది - కలువ

వార్ధి - వారికి (నీటికి) నెలవైనది - సముద్రము

## 16.10 సామాన్య వ్యాకరణాంశాలు

**ఛందస్సు**

మీరు చదివిన ఈ పాఠం పద్య రూపంలో ఉంది. ఈ పద్య రచనకు సంబంధించిన శాస్త్రాన్ని ఛందశ్శాస్త్రం అంటారు. పద్యాలు తెలుగుజాతి వారసత్వపు సంపదలో ఒక భాగం. అందుచేత వాటిని మనం కంఠస్థం చేస్తూ ఉండాలి. ఈ సంప్రదాయాన్ని రాబోయే తరాలకు అందిస్తూ ఉండాలి. చదవడం వచ్చిన వాళ్ళంతా పద్యాలను పాడుకోవచ్చు. పద్యగానం మనకు ఆనందాన్ని కలిగిస్తుంది.

ఐతే పద్య నిర్మాణం గురించి చెప్పడం అంత తేలికైన పనికాదు. ఐనా ఛందశ్శాస్త్రంలోని కొన్ని అంశాలను తెలుసుకుందాం. వాటి మరిన్ని వివరాలు పై తరగతుల్లో తెలుస్తాయి.

పద్యంలో కొన్ని పాదాలుంటాయి. పాదంలో కొన్ని గణా లుంటాయి. గణంలో గురులఘువు లుంటాయి. గురు లఘువు లంటే అక్షరాలే.

**అ) గురులఘువులు :** అక్షరాలు గురువులు, లఘువులు అని రెండు విధాలు. ఒకమాత్రా కాలంలో ఉచ్చరింపదగినవి లఘువులు. 'మాత్ర' అంటే హ్రస్వాక్షరాన్ని ఉచ్చరించడానికి పట్టే కాలం. రెండు మాత్రల కాలంలో ఉచ్చరింపదగినవి గురువులు. గురువుకు 'U' అని, 'I' లఘువు అని గుర్తులు.

| | | |
|---|---|---|
| హ్రస్వాక్షరాలు లఘువులు | : | అ, క, కృ, మొ |
| దీర్ఘాక్షరాలు గురువులు | : | ఆ, కా, కౄ, మో, |

ఇంకా కిందివి గురువులవుతాయి.

| | | |
|---|---|---|
| నిండు సున్నతో కూడినవి | : | అం, కం, ఆం, కాం |
| విసర్గతో కూడినవి | : | అః, కః |
| ద్విత్వాక్షరాలకు ముందున్నవి | : | అన్న, చెక్క |
| సంయుక్తాక్షరాలకు ముందున్నవి | : | విద్య, పద్మము |
| హల్లుతో కూడినవి | : | అందున్, వనముల్ |

ద్విత్వాక్షరాలకు, సంయుక్తాక్షరాలకు ముందున్న హ్రస్వం గురువవడం, అది ఏకపదంలోకాని, సిద్ధ సమాసంలోకాని ఉన్నప్పుడే. లేకపోతే కాదు. ఉదా: సుక్షత్రియులు (ఏకపదం) ఈ పదంలో సు- గురువు. మంచి క్షత్రియులు (సిద్ధసమాసం కాదు). ఈ పదంలో చి-లఘువు. నిండుసున్నా మొదలైన వాటితో కూడిన అక్షరాలు, సహజంగా దీర్ఘస్వరాలతో కూడి ఉండవచ్చు. అప్పుడవి దీర్ఘస్వరాలనుబట్టే గురువులు. అరసున్నాకు ఛందస్సులో విలువలేదు.

**ఆ) గణములు :** 'గణం' అంటే సముదాయం. కొన్ని అక్షరాలు కలిసి గణం ఏర్పడుతుంది.

**మూడక్షరాల గణాలు :**

| | | | | |
|---|---|---|---|---|
| శ్రీకృష్ణ | UUU | మగణం | - | సర్వ గురువు |
| వారలు | UII | భగణం | - | ఆది గురువు |
| గభీర | IUI | జగణం | - | మధ్య గురువు |
| అధిపా | IIU | సగణం | - | అంత్య గురువు |
| కలవు | III | నగణం | - | సర్వ లఘువు |
| మహాత్మా | IUU | యగణం | - | ఆది లఘువు |
| కోరెదిన్ | UIU | రగణం | - | మధ్య లఘువు |
| ధర్మంబు | UUI | తగణం | - | అంత్య లఘువు |

**2) రెండక్షరాల గణాలు :**

UU - గగ (గా)  IU - లగ (వ)  UI - గల (హ)

II - లల(లా)  I - ల U - గ

**3) సూర్యగణాలు :**

UI - గల (హగణం)

III - నగణం

**4) ఇంద్రగణాలు :**

UII - భగణం

UIU - రగణం

UUI - తగణం

IIIU - నగం (నగణం (+) గురువు)

IIII - నలం ( నగణం (+) లఘువు)

IIUI - సలం (సగణం (+) లఘువు)

**ఇ) యతిప్రాసలు :** తెలుగు పద్యాలకు యతిప్రాసలు సహజమైనవి. పద్యపాదంలోని మొదటి అక్షరానికి 'యతి' అని పేరు.దీనినే వడి. వళి అని కూడా అంటారు. ఈ అక్షరాలకు పాదమధ్యంలోని ఒక అక్షరంతో మైత్రి కలిగి ఉండడాన్ని యతిమైత్రి అంటారు. పాదమధ్యంలో ఎన్నవ అక్షరానికి అనేది పద్యాన్నిబట్టి ఉంటుంది. పాదంలోని రెండవ అక్షరానికిప్రాస అని పేరు. మొదటి పాదంలోని ప్రాసాక్షరం మిగిలిన పాదాల్లో కూడా రెండవ అక్షరంగా వస్తే దానిని ప్రాసమైత్రి అంటారు. యతిప్రాసమైత్రులు ఎలా ఏర్పడుతాయో పై తరగతుల్లో నేర్చుకుంటారు. యతిలో స్వరవ్యంజనాలు రెంటికీ మైత్రి ఉంటుంది. ప్రాసలో వ్యంజన (హల్లు) మైత్రి ఒక్కటే ఉంటుంది. స్వరమైత్రి ఉండదు. పాదమధ్యంలో యతిస్థానం తరవాత ఉన్న అక్షరంతో ద్వితీయాక్షర ప్రాసమైత్రిని పాటిస్తే దానిని ప్రాస యతి అంటారు. ఇది సీసం, ఆటవెలది, తేటగీతి పద్యాలలో వస్తుంది. ఈ పద్యాలలో యతి మైత్రిగాని ప్రాసయతిగాని ఉంటుంది.

**ఈ) పద్యాలు :** ఇవి వృత్తాలు, జాతులు, ఉపజాతులు అని మూడు విధాలు. తెలుగులో ప్రసిద్ధమైన చంపకమాల, ఉత్పలమాల, శార్దూలం, మత్తేభం మొదలైనవి వృత్తాలు. కందము, ద్విపద మొదలైనవి జాతులు.ఆటవెలది, తేటగీతి, సీసము మొదలైనవి ఉపజాతులు. వీటి గురించి తరువాత పాఠంలో తెలుసుకుందాం.

**కింది పదాల్లో గురు లఘువులను గుర్తించి గణాలను సూచించండి.**

అందందు ............................  సంశయం ............................

రాముడు ............................  వీక్షించు ............................

| | | | |
|---|---|---|---|
| వనువు | ............................ | భళిరా | ............................ |
| ఎల్లలు | ............................ | రామారా | ............................ |
| బారతం | ............................ | భాగోతం | ............................ |

## 16.11 పాఠాంత ప్రశ్నలు

అ. కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. 'ఏల్లా! ఇది కొండా' ఈ వాక్యంలోని అలంకారం ( )

అ) అతిశయోక్తి ఆ)ఉపమాలంకారం ఇ)సందేహాలంకారం ఈ)రూపకం

2. వసుమతీశుడు అనే పదంలోని సంధి ( )

అ) గుణసంధి ఆ)సవర్ణదీర్ఘసంధి ఇ)వృద్ధిసంధి ఈ)యణాదేశసంధి

3. భూరిఘోషము అనే పదం ( )

అ) సంభావనాపూర్వపదకర్మధారయ సమాసం ఆ)షష్ఠీతత్పురుష సమాసం

ఇ)విశేషణపూర్వపదకర్మధారయ సమాసం ఈ)ద్వంద్వ సమాసం

4. గుణము అనే పదానికి నానార్థాలు ( )

అ) సత్వగుణం - రజోగుణం ఆ)స్వభావం-అల్లెత్రాడు ఇ)శబ్దగుణం-సర్వగుణం

5. కోదండము అనే పదానికి పర్యాయపదాలు ( )

అ)ధనుస్సు-విల్లు, ఆ)బాణము - శరము ఇ)ఖడ్గము-దండము ఈ)విల్లు - ఇల్లు

**ఆ. కింది వాక్యాల్లోని ఖాళీలను తగిన పదాలతో పూర్తిచేయండి.**

1. జనకభూపాలుండు రాజకుమారులం........................................... యిట్లులనియె (గనుంగొని / బలికించి)

2. బల్లిదులగు నృపనందనులెల్లను .................................. నుండి రెంతయు భీతిన్ (దొదవుల / ఎరుక)

3. పారిరి సందుల గొందులను దూరి ............................................ లేమిన్ (సత్రము / సత్త్వము)

4. ధనువు దునిసినంత ధరణీశసూనులు ............................................ వంచిరి (శిరములెల్ల / చేతులెల్ల)

**ఇ. కింది పదాలను అక్షరక్రమంలో రాసి అర్థాలు తెల్పండి.**

అ)తల్లడపడు ................................................................

ఆ)బల్లిదులు ................................................................

ఇ)కొంకక ..........................................................

ఈ)వీక్షించు ..........................................................

**ఈ. కింది పదాలకు అర్థాలు రాసి వాటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి**

అ)సంశయం ..........................................

ఆ)ఉబ్బు ..........................................

ఇ)గుణము ..........................................

ఈ) ఎల్లలు ..........................................

**ఉ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో జవాబులు రాయండి.**

1. జనకుడు చేసిన ప్రకటన ఏమి?
2. శంకరుని చాపము చూచిన రాకుమారులు ఏం చేశారు?
3. శ్రీరాముడు విల్లెలా ఎక్కుపెట్టాడు?
4. శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టగా ఏం జరిగింది?
5. రాజకుమారులు విల్లును చూసి ఏమనుకున్నారు?

**ఊ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో జవాబులు రాయండి.**

1. కవయిత్రి మొల్ల, ఆమె రచనను గురించి రాయండి.
2. శ్రీరాముడు శివుని విల్లు ఎక్కుపెట్టిన విధం విశదీకరించండి.
3. శివధనుస్సును రాముడు విరిచిన తర్వాత ఏం జరిగిందో వివరించండి.

**ఋ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి నూరు మాటల్లో జవాబులు రాయండి.**

1. సీతాస్వయంవరం ఎలా ఏర్పాటుచేశారు?
2. శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టి సీతను వరించిన విధం వివరించండి.

**ౠ) కింది పద్యాలను పాదభంగం కాకుండా చూచి రాయండి.**

అ) కొంకక సావధాన మతిఁ గూర్చి ..........................................................

..........................................................................................

..........................................................................................

.......................................................................... నిజంబు సెప్పితిన్

ఆ) ఇనవంశోద్భవుడైన ...............................................................................

...............................................................................................

...............................................................................................

........................................................................................ మ్రోయుచందంబునన్.

ఎ) కింది పదాలను కలిపిరాయండి.

వసుమతీ + ఈశులు -...........................................................

భూమీ + ఈశుడు -...........................................................

భూమీశ + ఆత్మజుడు -...........................................................

వివిధ + ఉజ్జ్వలము -...........................................................

ధనువున్ + చూచి -...........................................................

దగ్గరన్ + ఓడిరి -...........................................................

వంశ +ఉద్భవుడు -...........................................................

ఏ) కింది విగ్రహ వాక్యాలను సమాసాలుగా కూర్చండి.

సీతయొక్క స్వయంవరం ...........................................................................

నృపాలుని యొక్క నందనులు......................................................................

మొల్ల అనుపేరుగల రామాయణం....................................................................

భూమిని పాలించువాడు ...........................................................................

మునులలో ఈశ్వరుడు...............................................................................

ఐ) కింది వాక్యాల్లోని అలంకారాలు తెల్పండి.

దునియెంజాపము భూరిఘోషమున.................................................................

వార్ధుల్ మ్రోయు చందంబునన్.......................................................

విల్లా ఇది కొండా ఇది.......................................................

ఒ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.

1. నరపాలకులారా! .............................. సెప్పితిన్

2. దగ్గరంగబోయి .............................. జూచి

3. కొందరు.............................. నోడిరి

4. సందులగొందులను దూరి .............................. లేమిన్

5. దుని యెం జాపము .............................. వార్ధుల్ మ్రోయుచందంబునన్

ఓ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.

1. ధరణీశసుతులు శిరములెల్ల వంచి ............................ (నవ్విరి / సిగ్గుపడిరి)
2. శ్రీరామచంద్రుని ............................ నపుడు జనకభూవిభుండు (బొగిడె / తెగిడె)
3. నృపనందనులెల్లలరు ............................ నుండి రెంతయు భీతిన్ (దొదవుల / దానవుల)
4. కోదండముతో నందంద ............................ పాతిరి (చెలగి / బెనగి)
5. చివ్వన ............................ గుణంబుపట్టి (కాపట్టి / మోపట్టి)

ఔ) కింది పదాలను నిఘంటుక్రమంలో కూర్చి వాటికి అర్థాలు రాయండి.

| పదాలు | నిఘంటు క్రమం అర్థం |
|---|---|
| 1. అలరు | 1..................................................... |
| 2. అవనీశతిలకుడు | 2..................................................... |
| 3. బల్లిదులు | 3..................................................... |
| 4. భూపాలుడు | 4..................................................... |
| 5. భూమీశాత్మజులు | 5..................................................... |

## 16.12 పాఠ్యేతర అంశాలు

అ. కింది చిత్రాల ఆధారంగా పది వాక్యాల్లో కథను రాయండి.

కింది విషయాన్ని చదివి దిగువనున్న ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

**అ) గ్రామదేవతలు**

గ్రామదేవతలు ముఖ్యంగా జానపదుల ఆరాధనాదేవతలు. మాంత్రిక, తాంత్రిక అతీంద్రియ శక్తులేవో ఉన్నాయనీ, అవే సుఖదుఃఖాలకు మూలమనీ నమ్మటమే గ్రామదేవతల పుట్టుకకు కారణం. గ్రామరక్షణ ఒక శక్తిపై లేదా దేవతపై ఆధారపడి ఉందనే విశ్వాసం కూడా ఇందులో ఇమిడి ఉంది.

గ్రామదేవతల్లో స్త్రీ దేవతలకే ప్రాముఖ్యం, ప్రాచుర్యం. ఆదిమ మానవుల్లో స్త్రీలకే వ్యవసాయం చేసే అధికారం ఉండేది. అందువల్లనే గ్రామదేవతల్లో స్త్రీలే ఎక్కువని కొందరంటారు. విలక్షణమై ప్రసిద్ధమైన కొన్ని గ్రామదేవతల పేర్లు పరిశీలించండి.

పోలేరమ్మ, గంగానమ్మ, మైసమ్మ, ఈదెమ్మ, పోచమ్మ, అంకాలమ్మ, ముత్యాలమ్మ, నూకాలమ్మ మొదలైనవి.

గ్రామదేవతలకు సాధారణంగా ఆకారం ఉండదు. ఒక రాయికి నూనె, పసుపురాసి, కుంకమబొట్టు పెట్టి సగం పైకి కనిపించేలా పాతితే 'గ్రామదేవత' వెలిసినట్లే. ఈ గ్రామదేవత రాయి ఊరి మొదట్లోగానీ, మధ్యలోగానీ ఉంటుంది.

**ప్రశ్నలు**

1. గ్రామదేవతలు ఎవరికి ఆరాధనా దేవతలు?

జవాబు : ............................................................................................

2. గ్రామదేవతల పేర్లను నాల్గింటిని రాయండి.

జవాబు : ..................................................................................................

3. గ్రామదేవతల పుట్టుకకు కారణమేమిటి?

జవాబు : ..................................................................................................

4. గ్రామదేవతల్లో స్త్రీ దేవతలకే ప్రాముఖ్యముండటానికి కారణమేమిటి?

జవాబు : ..................................................................................................

**ఇ) ఈ కింది పద్య భావాన్ని క్లుప్తంగా రాయండి.**

"స్వాగత మోస్వయంవర సమాగత రాజకుమారులార! మీ
ఆగమనమ్ముచే హృది ప్రహర్ష పరిప్లుతమయ్యె, ఈధను
ర్యాగమునందు శంకరశరాసన మెక్కిడు నెవ్వ ఢమ్మహా
భాగువరించు నా యనుగుపట్టి సమస్త సభాముఖంబునన్

.....అని జనకుండు మెల్లన నిజాసన మునం దుపవిష్టుడయ్యె'

*- జంధ్యాల పాపయ్య శాస్త్రి 'ఉదయశ్రీ' లోని 'ధనుర్భంగము'నందలి పద్యం*

భావం :..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

పాఠం-17

# 17.0 విజయనగర సామ్రాజ్యం

- సురవరం ప్రతాపరెడ్డి

## 17.01 భూమిక

పూర్వ కాలంలో ఆధ్యాత్మిక సార్వత్రిక విషయాల్లో తలమునకలైన భారతీయులకు 'చరిత్ర' రాసిపెట్టే అలవాటు తక్కువగా ఉంది. ఫలితంగా మన చరిత్ర చాలా వరకు కనుమరుగైంది. పాశ్చాత్యులు రాసిన చరిత్ర గ్రంథాలే మనకాధారంగా ఉండిపోయాయి. ఈ విషయాన్ని ఇటీవల మన కవులు, పండితులు, భాషావాదులు గుర్తించి చరిత్ర రచనకు ప్రాధాన్యమివ్వడం జరిగింది. మన తెలుగులో సాంఘిక చరిత్రలు లేవు. 1949వ సం॥లో మొదటిసారి ఆంధ్రసారస్వత పరిషత్తు అనే సంస్థ 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'ను ప్రచురించింది. ఇందులో చాళుక్యుల కాలంనుంచి విజయనగర రాజుల కాలం వరకు జరిగిన విషయాలు రాయడం జరిగింది.

సాంఘికచరిత్ర అనేది మానవ చరిత్ర. ప్రజల చరిత్ర. అది మన సొంతకథ. ఇది మన ఆంధ్రుల జీవనాన్ని శతాబ్దాలుగా ఎలా ఉండిందో తెలుపుతుంది. ఇది మన తాత ముత్తాతల ఆచార వ్యవహారాలు జీవన విధానం, వారు మనకిచ్చిపోయిన సంస్కృతి, సభ్యత, మంచిచెడ్డలు తెలిపి మన పురోభివృద్ధికి సహాయపడుతుంది.

## 17.02 రచయిత పరిచయం

ఈ గ్రంథకర్త స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి. వీరు ఈ శతాబ్దపు ఆంధ్రవిద్వాంసుల్లో అగ్రశ్రేణికి చెందినవారు. వృత్తిరీత్యా న్యాయవాది. అయినప్పటికీ ప్రవృత్తిచేత భాషావికాసానికి కృషి చేసిన విద్వాంసులు. రచయితగా వాఙ్మయంలోని అనేక ప్రక్రియలను చేపట్టారు. వీరు స్వయంగా కవులు, పరిశోధకులు, వచన రచయితలు. వీరు రాసిన గ్రంథాల్లో ఆంధ్రుల సాంఘిక చరిత్రతో పాటు రామాయణ విశేషాలు, హిందువుల పండుగలు ముఖ్యమైనవి.

ఈ పాఠంలో విజయనగర సామ్రాజ్యంలో ఆంధ్రప్రజల ఆచార వ్యవహారాలు, సైనిక వ్యవస్థ, వర్తక వ్యాపారాలు, సాహిత్యవికాసం మొదలైన అంశాలను వివరించారు. రాజుల చరిత్రతోబాటు, ప్రజల చరిత్రకు కూడా ప్రాధాన్యం ఇవ్వబడింది. ఇదే ఈ వ్యాసం ప్రత్యేకత.

## 17.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు...

- విజయనగర సామ్రాజ్యస్థాపన, పతనాలను గురించి తెలుసుకుంటారు.
- విజయనగరరాజుల సైనిక సంపదను, శక్తియుక్తులను తెలుసుకుంటారు.
- విజయనగర సామ్రాజ్యంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా సాము, కత్తియుద్ధం లాంటివి నేర్చుకునేవారని గ్రహిస్తారు.
- విజయనగర సామ్రాజ్యంలో వర్తకులు దేశీయ, విదేశీయ వ్యాపారాలు చేసే వారని తెలుసుకుంటారు.
- విజయనగర సామ్రాజ్యంలో రాజుల ప్రజల జీవన విధానం జనుల ఆచారవ్యవహారాలు, మొదలగు వాటిని గుర్తిస్తారు.
- శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి కళలు, వినోదవిలాసాలు, పంచాయతీ సభల గురించి తెలుసుకుంటారు.

## 17.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| ఆగంతకులు | బలాఢ్యులు | తడవు |
| సామ్రాజ్యం | వ్యూహం | హేతువు |
| విధ్వంసం | కుస్తీ | వాఙ్మయము |
| ఆక్రమణ | నిరంతరం | వధ్యులు |
| నిరోధించు | ఆలవాలం | నిరోధించు |
| పోరాడు | స్మారకము | నామమాత్రము |
| కొల్లగొట్టుట | ఓషధులు | అవశిష్టము |
| కాల్బలం | ఎగుమతి | దేశాంతరము |
| భావి | పాదరసం | వైభవము |
| సమరము | దిగుమతి | సువ్యక్తము |
| కడతేరు | కైంకర్యం | హృద్యము |
| నౌకరులు | ఐశ్వర్యం | ఇమిడి ఉండు |
| విపులము | భోగలాలసత | మన్నన |
| జెట్టి | సమృద్ధి | ధ్వంసం |

## 17.05 మూలపాఠం-1

పలువురు చరిత్రకారులు విజయనగర సామ్రాజ్య స్థాపనము క్రీ.శ.1336లో నయ్యెనన్నారు. శ్రీకృష్ణదేవరాయలు క్రీ.శ.1570లో చనిపోయెను. క్రీ.శ. 1565లో తళ్ళికోట యుద్ధమందు రామరాజు వధ్యుడై విజయనగర విధ్వంసము దక్కన్ సుల్తానులచే అతి ఘోరముగా జరిగెను. పెనుగొండలో మరల తిరుమలరాయలు నిలద్రొక్కుకొని తురకల యాక్రమణలను నిరోధించి రాజ్యము చేయగలిగెను. కానీ, శ్రీరంగరాయలు చాలా దుర్బలుడగుటచే రాజధాని చంద్రగిరికి మారెను. అచ్చట కొంతకాలము నామమాత్రావశిష్టముగా సాగి తుదకు క్రీ.శ.1620 ప్రాంతములో విజయనగర సామ్రాజ్యము రూపుమాసెను.

విజయనగర సామ్రాజ్యమందాంధ్రులదే పై చేయిగా నుండెడిది. ఆంధ్రదేశము మహా వైభవముతోను, ఐశ్వర్యముతోను నిండియుండెను. ఆంధ్రులుత్సాహవంతులై కళాపోషకులై దేశాంతరములందును ప్రఖ్యాతి గాంచిరి. అది మంచి చెద్దలతో నిండిన ప్రబంధ యుగము. సుందర నిర్మాణములు, చిత్రలేఖనములు, ఇతర శిల్పములు దేశమంతటను సువ్యక్తములయ్యెను. ధనికుల భోగలాలసత ఇదే కాలమందు విజృంభించెను. విద్యానగరము హృద్యనగరమయ్యెను. అందులోనే భావిపతన సూచన లిమిడి యుండెను. జనుల యిండ్లు, వారి యుడుపులు, వారి వేషములు, అలంకరణములు ఆచార వ్యవహారములు, రాజుల యొక్కయు, రాచవారి యొక్కయు జీవన విధానములను గురించి తెలుసుకొందము.

రాజులు పన్నీటితో కలిపిన కస్తూరిని పూసుకొనుచుండిరి. పొడవైన కుచ్చుటోపీలు పెట్టుకొనుచుండిరి. చెవులలో ముత్యాల పెద్ద పోగులను, కంఠమందు ముత్యాల హారమును ధరించి ఎర్రని అంచుగల తెల్లని వస్త్రాలు ధరించిరి. బంగారు పిడిగల కత్తిని చేతబట్టిరి. పరిచారిక తాంబూల కరండమును (పాన్‌దాన్) పట్టుకొని వెంటనుండెడిది. ముందర తలారులు నడిచిరి.

రాచనగళ్ళలో నెమళ్ళను పెంచుచుండిరి. సుఖముగా నిద్రించిన రాచవారు ప్రొద్దెక్కిన తర్వాతనే మేల్కొనెడివారు. తర్వాత గమగమ పరిమళించే పువ్వులతో చేయబడిన 'గంధ రాజము' అనెడి పరిమళ ద్రవ్యముతో అంగమర్దనము చేయించుకొని చాలాసేపు వేడినీళ్ళ స్నానం చేసి తెల్లని ధౌతవస్త్రములను, నానావిధ హారములను ధరిస్తూ వుండిరి. అటు పిమ్మట సన్నటి వరియన్నమును, వేటాడి తెచ్చిన అడవి మృగ, పక్షుల మాంసము వంటను, అపుడు కాచిన వెన్నతో కలిపి ఆరగించెడివారు. కస్తూరి సమ్మిశ్రిత తాంబూలమును వేసుకొని రాత్రులందు మేడలపైకి వెళ్ళి అందు చిన్న చక్రములతో కూడిన లోహపు కుంపట్లలో అగరు చెక్కల ధూపమును ఆఘ్రాణించుతూ అంతఃపుర సుందరులతో ఆనందించుతూ వుండిరి. రాచవారి వేషాలు కూడా సామాన్యుల వేషాలతో భిన్నమైనవై యుండెను.

వారి యిండ్ల మంచాలు చిలుకలతోనూ, హంసలతోను, సన్నని పనితోను కూడినట్టి పట్టెమంచములు, వాటికి దోమతెరలుండెను. వారి యిండ్లవద్ద 'నకీబులు' వేత్రహస్తులు ప్రహరి (పహారా) యిచ్చెడివారు.

వధ్యుడు - వధింపదగినవాడు
విధ్వంసము - నాశనము
నిరోధించు - ఎదిరించి ఆపు
నామమాత్రము - పేరుకు మాత్రమే
అవశిష్టము : మిగులు
దుర్బలుడు - బలహీనుడు
రూపుమాపుకొను - నశించిపోవు, అంతరించు

దేశాంతరము - ఇతర దేశాలు
వైభవము - గొప్పతనము
ఐశ్వర్యము - సంపద
ప్రఖ్యాతి - కీర్తి
సువ్యక్తము - బాగా చెప్పబడినది
హృద్యము - హృదయాన్ని ఆకట్టుకొన్న
ఇమిడి ఉండు - భాగమై ఉండు
లాలసత - తీవ్రమైన కోరిక
భావి - భవిష్యత్తు
ఉడుపులు - గుడ్డలు, కట్టుబట్టలు
నిలద్రొక్కుకొనుట - గట్టిగా నిలబడుట, కష్టాలనుంచి గట్టెక్కుట
నిరోధించుట - అడ్డుకొనుట
రాచవారు : రాజకుటుంబీకులు

ప్రాసాదము - రాజభవనము
ఆఘ్రాణించుట - వాసనచూచుట
తలారులు - జవానులు
రాచనగళ్ళు - రాజుల భవనాలు
అంగమర్దనము - మాలిష్ చేయుట
ధౌతవస్త్రము - తెల్లని గుడ్డ
సమ్మిశ్రిత - కూడుకున్న, కలిపిన
పట్టెమంచాలు - పందిరి మంచాలు
నకీబు - సర్దార్
సమ్మర్దిగ - చాల

ప్రాసాదము - భవనము
వర్ణములు - కులాలు
ప్రధానము - ముఖ్యమైనది

విజయనగర చక్రవర్తి ప్రాసాదము మహాభవనములతో నిండినది. అందు పెద పడసాలలు, మోసాలలుండెడివి. లోపల విశాలతగల బయళ్ళుండెడివి. ఎక్కడబట్టినా నీటి కొలనులుండెడివి.

సాధారణ జనులలో ముఖ్యులు రెడ్లు. సామ్రాజ్యములోని రెడ్లు గ్రామాధికారులుగను, వ్యవసాయకులుగను, సైనికులుగను జీవనము గడిపిరి. జొన్న, సజ్జ, గోధుమ సమృద్ధిగానుండెను. వారికి పశువుల సమృద్ధియూ, గొర్లమందల సమృద్ధియు, వరిమళ్ళును, మందాలపై పడకలను కలవని ఆముక్త మాల్యదలో కృష్ణదేవరాయలు వర్ణించెను.

అన్ని వర్ణముల పురుషులు నడుములలో ఎర్రని పట్టి ఆరేడు మూరల దానిని చుట్టుకొంటూ వుండిరి. దానిని కాసె, కాసెకట్టు, కాసెదట్టి, దట్టి అనిరి. అయితే ఎరుపే ప్రధానము కాదు. కొందరు నల్ల కాసెలు కట్టిరి.

బీదజనుల యిండ్లు పూరికప్పులవై యుండెను. మట్టి మిద్దెల యిండ్లును వారికుండినట్లు ఆముక్తమాల్యదలో సూచితము.

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. విజయనగర సామ్రాజ్య స్థాపన జరిగిన సంవత్సరం ( )

అ)1226 ఆ)1336 ఇ)1436 ఈ)1536

2. విజయనగర సామ్రాజ్యం ఎవరికాలంలో పతనమైంది? ( )

అ) అచ్యుతరాయలు ఆ)శ్రీరంగరాయులు ఇ)శ్రీకృష్ణదేవరాయులు ఈ)నరసరాయులు

3. రాజులు భోగలాలసులు అనడానికి కారణం ( )

అ) పన్నీటిస్నానాలు, రకరకాల అలంకార వస్తువులు ధరించుట, అంతఃపురములో నివసించుట

ఆ) సుఖముగా నిద్రించి, ప్రొద్దెక్కిన తర్వాత మేల్కొనుట

ఇ)పొడవైన కుచ్చుటోపి పెట్టుకొని, బంగారు పిడిగల కత్తిని చేత ధరించుట

ఈ)పై వన్నియు

4. రాజుల ఇండ్ల వద్ద కావలికాసేవారు ( )

అ) నవాబులు ఆ)సర్దారులు ఇ) నకీబులు ఈ)సైనికులు

5. విజయనగర చక్రవర్తుల ప్రాసాదాలు పెద్దవి అని తెల్పుటకు వాడిన పదాలు ( )

అ) పెద్ద పడసాలలు, మోషాలలు, లోపల చిన్న బయళ్ళు,

ఆ)పెద్ద నీటి కొలనులు, పట్టెమంచాలు, ఒంటి మిద్దెలు

ఇ)పూరి కప్పుల యిండ్లు, మట్టి మిద్దెల యిండ్లు

ఈ)మేడలు చిన్న చక్రములతో కూడిన లోహపు కుంపట్లతో అగరు చెక్కల ధూపాలు

6. విజయనగర సామ్రాజ్యంలోని గ్రామాధికారులు ( )

అ) బ్రాహ్మణులు ఆ)క్షత్రియులు ఇ)శూద్రులు ఈ)రెడ్లు

7. విజయనగర సామ్రాజ్యంలో రెడ్ల ప్రధానవృత్తి ( )

అ) వ్యవసాయం ఆ)వ్యాపారం ఇ)కళలు ఈ)కుమ్మరము

8. విజయనగర సామ్రాజ్యంలో సామాన్యప్రజల ఆహారం ( )

అ) వరిబియ్యం, గోధుమలు, రాగులు ఆ)గోధుమలు, రాగులు సజ్జలు

## 17.06 మూలపాఠం-2

మల్లయుద్ధాలు, కుస్తీలు జనులకు ప్రీతి. జనులు సాధారణముగా కంచు పాత్రలలో (కంచాలలో) తినిరి. నేరములకు శిక్షలు చాలా ఘోరంగా నుండెను. చిన్న దొంగతనము చేసిన వారికి ఒక కాలు, ఒక చెయ్యి నరికెడివారు. పెద్ద దొంగతనాలు చేసిన వారికి గొంతు కింద కొంది గ్రుచ్చి వ్రేలాడగట్టి చంపిరి. ఉత్తమ కులస్త్రీలను గాని, కన్యలను గాని వేధించిన వారిని ఉరికొండిపై చంపిరి.

ఉరికొండి - ఉరికొయ్య
ఉడుకునీళ్ళు - వేడినీళ్ళు
కూట సాక్ష్యం - దొంగ సాక్ష్యం
ప్రబలుట - వ్యాపించుట

పరిపాలనకై దేశమును 200 మండలాలుగా విభజించిరి. ప్రతిమండలమొక పాలెగాడు అధీనమందుండెను. వారు నిర్ణయమగు పన్నును చెల్లించుటకు నియమితమైన సైన్యముతో సిద్ధముగా నుండిరి.

పూటకూళ్ళు పెట్టి జీవించు నాచారము కద్దు. నగరాలలో క్షౌరశాలలుండెను. క్షౌరశాలలేగాక తలంటి అంగమర్దనము చేసి ఉడుకునీళ్ళతో నలుగుతో స్నానము చేయించి పైకము తీసుకొను అంగళ్ళు కూడా యుండెను.

నగరాల దుర్లక్షణాలలో లంచాలు, కూటసాక్ష్యాలు ముఖ్యమైనవి. అవి విజయనగరమందు ప్రబలియుండెను. పైకము తీసుకొని కూట సాక్ష్యాలిచ్చువారు, లంచాలు తీసుకొని అన్యాయపు తీర్పు చెప్పు పెద్దలుండిరి.

అంగళ్ళు - దుకాణాలు
కద్దు - నిజం
దుర్లక్షణం - చెడులక్షణం
కూటసాక్ష్యం - అబద్ధపు సాక్ష్యం
ప్రబలు - వ్యాపించు
ప్రారంభం - మొదలు
విపులము - వివరము

ఆనాటి పండుగలే యీనాడును కలవు. అందంతగా భేదము లేదు. ఏరువాక పున్నమ వ్యవసాయకులకు ముఖ్యమైనట్టిది. ఆనాడు భక్ష్యభోజ్యములతో నాగేటికి నైవేద్యమిత్తురు. ఏరు అనగా నాగలి. ఏరువాక సాగించుట అనగా దున్నుట కారంభించుట. ఎద్దులతో ఊరేగి పొలాలకు పోయి దుక్కి ప్రారంభము చేసి వత్తురు.

భక్ష్యభోజ్యము - తిని రకాల వంటకాలు
నైవేద్యం - దేవుని భక్తితో అర్పింపు పెట్టుట

దసరా పండుగ రాయల యాస్థానములోను, సామంతుల యాస్థానములందును మహావైభవముగా జరుగుతూ ఉండెను. ఆంధ్రుల పండుగలలో విదేశీయులకు దసరా, హోలి చాల ముఖ్యమైనవిగా గనబడెను.

పటమట - టపటపమనెడు శబ్దాలు
అంతరించిపోవు : మాసిపోవు, కనబడకపోవు

పీస్ అనుయాత్రికుడు ఈ యుత్సవమును విపులముగా వర్ణించెను. జెట్టీలు కుస్తీలను ప్రదర్శించిరి. రాత్రులందు బాణాసంచాలను కాల్చుతుండిరి. వాటినుంచి పటమట మని బాణాలు అకాశాని కెగిరి పగులు చుండెను. ప్రతిదినము బ్రాహ్మణులు దేవీపూజ చేసిరి. గుర్రాల నలంకరించి ఊరేగించిరి.

**హోలీ** పండుగను రాయల కాలములో వసంతోత్సవమనిరి.

[illegible]

నుండెను. కోడిపందెములు, [illegible]

ప్రీతిపాత్రమని పీస్ వ్రాసెను.

## పాఠగతప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి [illegible] సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. విజయనగర రాజులు పరిపాలనా సౌలభ్యంకొరకు సామ్రాజ్యాన్ని విభజించిన మండలాలు
అ)100 ఆ)200 ఇ)300 ఈ)400 ( )

1. విజయనగర సామ్రాజ్యంలో మండలాధిపతి ( )
అ) పాలెగాడు ఆ)నకీబు ఇ)నవాబు ఈ)కరణం

3. విజయనగర సామ్రాజ్యంలో 'హోటల్'కు గల పేరు ( )
అ)పూటవూళ్ళు ఆ)పూటకూళ్లు ఇ)పూటకూడు ఈ)పూటపుళ్లు

4. ఈ రోజు మనకు సమాజంలో నిత్యం కన్పించే విజయనగర సామ్రాజ్యంలోని చెడ్డ లక్షణం.
అ) డబ్బు తీసుకొని క్షౌరం చేయడం ( )
ఆ) డబ్బు తీసుకొని అన్నం పెట్టడం
ఇ)డబ్బు తీసుకోకుండా కేసులు బనాయించడం
ఈ)డబ్బులు తీసుకొని తప్పుడు సాక్ష్యం యివ్వడం

5. రాయల కాలంలో రంగుల పండుగ ( )
అ) దసరా ఆ)దీపావళి ఇ)ఏరువాక పున్నను ఈ)వసంతోత్సవం

6. ఏరువాక అంటే ( )
అ) దుక్కి ప్రారంభించుట ఆ)విత్తులు విత్తుట ఇ)బాణాసంచా కాల్చుట ఈ)దేవీ పూజ చేయుట

7. ఈ రోజు కానరాకుండా పోయిన విజయనగర సామ్రాజ్యకాలపు ఒక వినోదం( )
అ) గరిడిసాము ఆ)కత్తిసాము ఇ)సిడి ఈ)కోడిపందాలు

జవాబులు : 1-అ, 2-అ, 3-అ, 4-ఈ, 5-ఈ, 6-అ, 7- ఇ.

## 17.08 మూలపాఠం-3

విజయనగర చక్రవర్తుల కాలములో కళాభివృద్ధి పరమావధి పొందెను. చక్రవర్తులు, సామంతులు, మంత్రులు, ధనికులు, భవనములను దేవాలయములను కట్టించుట చేత [illegible]

పరమావధి-చివరిపైమెట్టు
ఊహాగానం - కేవలం - ఆలోచనలు

[illegible] లేకుండిన ఆ కవితలు ఊహాగానములనుచుండెనో ఏమో! ఆనాడు స్త్రీలు కూడా చిత్తరువులు వ్రాసిరి.

నిర్మించుట - కట్టుట
పొగడుట - కొనియాడుట
అపారము - మిక్కిలి
విధ్వంసము - నాశనము
ప్రావీణ్యత - నేర్పు
అత్యంతము - మిక్కిలి

విజయనగర చక్రవర్తులలో కృష్ణదేవరాయలే ఉత్తమ శిల్పములతో కూడిన దేవాలయములను నిర్మింపజేసెను. హజార రామాలయము, విఠలాలయము చాల సుందరమయినవని శిల్పవేత్తలు పొగడినారు. కృష్ణరాయల సభాభవనమును భువన విజయము అనిరి. అతడు నివసించు సౌధమునకు మలయకూటము అని పేరుండెను. భువన విజయమందిరంలో సుందర శిల్పములు నిండుగా నుండెను. ఆ కాలపు సాంఘిక చరిత్ర విజయనగర శిల్పములందు పూర్తిగా ప్రతిబింబితమయ్యెను. ఆ నగర విధ్వంసము వలన మన చరిత్రకు చెప్పరాని అపార నష్టము కలిగినది.

కృష్ణరాయలు సాహిత్యమందేగాక సంగీతమందును మంచి ప్రావీణ్యత కలవాడు. విజయనగర చక్రవర్తుల కాలమందే బహుశ తెనుగులో పాడినను, అరవములో పాడినను దాక్షిణాత్య సంగీతమునకు కర్ణాటక సంగీతమును పేరుగలిగెను. సంగీతము శాస్త్ర ప్రకారము అత్యంతాభివృద్ధి నొందెను. ఒక్కొక్క ఋతువులో ఒక్కొక్క రాగమునకు ప్రాధాన్యముండెను. వసంత కాలమందు హిందోళరాగము పాడిరి. స్త్రీలు సంగీత విద్యలో ప్రత్యేక కృషి చేసిరి. ఆనాటి శిలాశిల్పములతో నృత్యములు, వాద్యములు కోలాటము, కాహళలు మున్నగునవి బహువిధముల నిరూపింపబడినవి.

ఆ కాలమందు కోర్టులు లేకుండెను. ప్రతి గ్రామమందు గ్రామపెద్దలు ప్రతిఫలాపేక్ష లేక తగవులు తీర్పుచేసిరి. విజ్ఞానేశ్వరీయమే ముఖ్యాధారశాస్త్రము. బ్రాహ్మణులే సభాసదులు. వారి తీర్పులపై రాజువద్ద పునర్విమర్శ కావచ్చును. సాధారణంగా వారి తీర్పునకు

తిరుగులేకుండెను. ధనోద్భవ (సివిల్) హింసోద్భవ (క్రిమినల్) అభియోగములను (కేసులను) వారే విచారించిరి. ముఖ్యమైన నేరములను రాజు స్వయముగా విచారించినను 'సభ' వారిని పిలిచి వారి సహాయముతో తీర్పు చెప్పెడివారు.

విజయనగర రాజులు లక్షలకొలది సైన్యమును కలిగియుండిరి. తళ్ళికోట యుద్ధములో రామరాజు ఆరులక్షల సైన్యములతో పోరాడెనని అంచనా వేసి యుండిరి. విజయనగర చక్రవర్తులు సైన్యముపై, గుర్రములపై యొక్కువగా వ్యయము చేసిరి. బహమనీ రాజ్యము అయిదు చీలికలై అహమద్ నగరు, గోలకొండ, బీదర్, బీజాపూర్, బీరారులలో నెలకొని సర్వకాలము లందును ప్రక్క బల్లెమై ప్రమాదహేతువై యుండెను. ఏ మాత్రమవకాశము దొరికినను వారు సామ్రాజ్యమును ధ్వంసము చేయువారు. అందుచేత విజయనగర చక్రవర్తులు సైన్యముపై అత్యంత శ్రద్ధ వహించినవారైరి. మొదట ఈరానీ వారును తర్వాత

రాయచూరు యుద్ధమునకు ఏడు లక్షల మూడు వెల కాల్బలమును, 32,600 గుర్రపుసేనను, 551 ఏనుగులను తీసుకొని పోయెననియు, ఆ సైన్యము వెంట నౌకరులు, వ్యాపారులు మున్నగువారు కొల్లలు కొల్లలుగా పోయిరనియు పీస్ వ్రాసెను. రాయలకన్న చాలా కాలమునకు ముందే రథాలు సైన్యము నుండి తొలగిపోయి యుండెను. రాయల బలమునకు సంఖ్యాబలమే ప్రధానము. కాని సైనికులు ముసల్మానుయోధులకు భయపడెడి వారు. సైనికులు పలువురు వ్యక్తిగతముగా శూరులే, బలాఢ్యులే కాని సైనిక వ్యూహములో వారు పనికి రానివారైరి.

కాల్బలము వారు ప్రాణాలను లెక్కపెట్టేవారు కారు. వారు చెడ్డీ తప్ప మరేమియు కట్టుకొనక శరీరమంతయు నూనెపూసుకొని యుద్ధములో దిగెడివారు. శత్రువులతో పెనగినప్పుడు వారికి చిక్కక జారిపోవుటకై వారీ తంత్రమును పన్నెడివారు. గరుడ, గరుడా అని సైనికులు యుద్ధకేకలు వేసెడివారు.

గుర్రాలను బాగా అలంకరిస్తుండిరి. వాటి తలపై వెండి బంగారు పట్టీలను కట్టిరి. గుర్రపురౌతులు పట్టుబట్టలను దొడుగుతూ వుండిరి. ఏనుగులకు రంగులు వేసి అలంకరించిరి. ప్రతి ఏనుగుపై ముగ్గురు కూర్చొనుటకై అంబారి కట్టిరి. సైన్యావసరములగు వస్తువులను ఎద్దులు, కంచరగాడిదలు, గాడిదలు మోయుచుండెను.

సైన్యములో భటులకు కుస్తీలు, అయుధ ప్రయోగమును, సవారి మున్నగునవి బాగా నేర్పెడివారు. శ్రీకృష్ణదేవరాయలు సాములో సవారీలో ఆరితేరిన జెట్టీలలో మేటిజెట్టి. ప్రతిదినము కుసుమ నూనెను చిన్న గిన్నెడు త్రాగిఅదే నూనెతో అంగమర్దనము చేయించుకొని సాముచేసి, సవారీచేసి, కుస్తీ పట్టెడివాడని పీస్ అను విదేశీ వ్రాసెను.

ధనోద్భవ - ధనము నుండి పుట్టిన
హింసోద్భవ - హింస నుండి పుట్టిన
అభియోగము - నేరము ఆరోపించుట

ప్రమాదం - ఆపద
హేతువు - కారణం
ధ్వంసము - పడగొట్టు
అత్యంత - మిక్కిలి
పక్కలో బల్లెం - పక్కలో ఉండె, అంతఃశత్రువు
వ్యయము - ఖర్చు
కొల్లలు - పలువురు, లెక్కలేనంత మంది
శూరులు - వీరులు
బలాఢ్యులు - బలంకలవారు
వ్యూహము - ఎత్తుగడ
కాల్బలము - సైనికులు
తంత్రము - వ్యూహము
సాము - కుస్తీ, యుద్ధం
జెట్టీ - మల్లుడు
అంగమర్దనము - శరీరమునకు నూనె మొ॥ పూసి, ఒళ్ళు పట్టించుకోవటం
ఆసక్తి - ఇష్టం
ప్రాధాన్యత - ప్రాముఖ్యత, ముఖ్యస్థానము
జెట్టీ, పొంతకారులు - కుస్తీపట్టెడివారు
గడితేరు - ఆరితేరు
స్మారకము - చనిపోయిన వారిగుర్తు

ఆ కాలమందు స్త్రీలు కూడా మంచి జెట్టీలుగా సిద్ధమై కుస్తీలు జేసిరి. క్రీ.వ.1446 నాటి యొక శాసనములో హరియక్క అనునామె తన తండ్రిని కుస్తీలో చంపిన జెట్టీలతో కుస్తీచేసి వారిని చంపి పగదీర్చుకొనెను. జనులకు సాము చేయుటలో ఆసక్తి యుండెను. తుపాకి ప్రయోగము లోనికి వచ్చినను కత్తియుద్ధమున కింకను ప్రాధాన్యముండెను. అందుచేత జనులు కుస్తీలు, కత్తిసాము, కట్టెసాము, సవారి మున్నగునవి నేర్చుకొనిరి. వాడవాడలలో సాము గరిడీలు (తాలీంఖానాలు, అఖాడాలు) ఉండెను. సాముసాలెలలతో భూమిని లోతుగా త్రవ్వి మన్ను తీసివేసి అందిసుక సగమువరకు నింపి పైభాగమును ఎర్రమట్టితో నింపెడివారు. అట్టి రంగమందు సాము నేర్చుటకు కావలసిన గదలు (ముద్గరములు - వీటినే వర్ణవ్యత్యయముతో ఉర్దూలో ముగ్దర్ అందురు) సంగడములు (వీటి నుర్దూలో సింగోతోలా అనిరి. అవి మధ్య ఇరుసు, ఇరుప్రక్కల చిన్నరాతి చక్రములు కలవి) ఉండెడివి. సాములోను, కుస్తీలోను బాగా గడితేరిన వారిని జెట్టీలనియు హుంతకారులనియు పిలిచిరి. నేటికిని సాము గరిడీలలో పై యాచార విధానములే వర్తిస్తున్నవి. వీరుల స్మారకార్థమై వీరగల్లులను స్థాపించిరి. అట్టివి నేటికిని చాలా పల్లెలలో కానవస్తున్నవి.

స్మారకార్థము - జ్ఞాపకము కొరకు

## పాఠగత ప్రశ్నలు-3

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. విజయనగర సామ్రాజ్యంలో ప్రసిద్ధి చెందిన దేవాలయము ( )
అ)హజార రామాలయము ఆ)రామాలయము ఇ)భువన విజయము ఈ)మలయకూట ప్రాసాదము

2. సౌధము అంటే ( )
అ) రాచనగరు ఆ)భవనము ఇ)పాక ఈ)సభాభవనము

3. విధ్వంసము అనే పదానికి అర్థం ( )
అ) నాశనము ఆ)విస్ఫోటము ఇ)భూకంపం ఈ)విజయము

4. హిందోళ రాగము పాడేకాలం ( )
అ)వర్షాకాలం ఆ)వసంతకాలం ఇ)ఎండాకాలం ఈ) శీతాకాలం

5. విజయనగర రాజుల కాలంలోని న్యాయవ్యవస్థలో ముఖ్యులు ( )
అ) వైశ్యులు ఆ)సైనికులు ఇ)బ్రాహ్మణులు ఈ)తలారులు

6. పంచాయితీ సభలోని సభ్యులు ( )
అ) గ్రామపెద్దలు ఆ)గ్రామ భూ కామందులు ఇ)ధనవంతులు ఈ)పాలెగాండ్లు

7. పంచాయతీ తీర్పును పునర్విమర్శ చేసే అధికారం ( )
అ) పాలెగానికి వుంది ఆ)బ్రాహ్మణసభకు ఉంది ఇ)మండలాధిపతికి వుంది ఈ)రాజుగారికి వుంది

8. అభియోగం అంటే అర్థం ( )
అ)నేరం ఆ)కేసు ఇ)అప్పీలు ఈ)తీర్పు

9. విజయనగర రాజులు సైన్యముపై అత్యంత శ్రద్ధ వహించుటకు కారణం( )
అ) బహమనీరాజుల దాడులు ఆ) ఈరానీ రాజుల దాడులు
ఇ) పోర్చుగీసు రాజుల దాడులు ఈ)ఢిల్లీ రాజుల దాడులు

10. పక్కలో బల్లెం అంటే అర్థం ( )
అ) అంతఃశత్రువు ఆ)దూరపు శత్రువు ఇ)అంతఃమిత్రుడు ఈ) దూరపు మిత్రుడు

11.కాల్బలము అనగా ( )
అ)ఒంటెలపై కూర్చొని యుద్ధం చేసేవారు ఆ)గుర్రాలపై స్వారీ చేస్తు యుద్ధం చేసేవారు
ఇ) ఏనుగులపై కూర్చొని యుద్ధం చేసేడివారు ఈ) నేలపైనుండి యుద్ధము చేయువారు

12. సైనికులు యుద్ధములో శరీరానికి నూనె పూసుకోడానికి కారణం ( )
అ) శత్రువులకు కనపడకుండుటకు ఆ) అందానికి
ఇ) శత్రువులకు చిక్కక జారిపోవుటకు ఈ) దెబ్బలు తగులకుండుటకు

13. యుద్ధానికి అవసరమైన వస్తువుల్ని మోయడానికి విజయనగర ప్రభువులు ( )
అ) రథాలను వాడిరి ఆ)గుర్రాలను వాడిరి ఇ)ఎద్దులు, కంచర గాడిదలు వాడిరి
ఈ)ఏనుగులను, గుర్రాలను వాడిరి

14. స్త్రీలుకూడా మంచి జెట్టీలుగా కుస్తీలు చేసిరనుటకు ఉదాహరణ
అ) హరియక్క కథ ఆ)బుక్కక్క కథ ఇ)మంగక్క కథ ఈ)శ్రావక్క కథ

15. తాలింఖానా అనగా ( )
అ)కత్తియుద్ధాలు చేసే స్థలము ఆ) సాము గరిడీలు చేసే స్థలము
ఇ) గుర్రపు స్వారీచేసే స్థలము ఈ)జెట్టీల విశ్రాంతి స్థలము

సమాధానాలు: 1-అ, 2-ఆ, 3-అ, 4-ఆ, 5-ఇ 6-ఆ, 7-ఈ, 8-అ, 9-అ, 10-అ, 11-ఈ, 12-ఇ, 13-ఇ, 14-అ, 15-ఆ.

## 17.09 మూలపాఠం-4

విజయనగర సామ్రాజ్యము తూర్పున కటకము నుండి రామేశ్వరము వరకును, పడమట గోవానుండి కన్యాకుమారి వరకును వ్యాపించి యుండెను. పడమట గోవాలో కాలికట్టు రేవులో ఎక్కువ వ్యాపారము జరిగెను.

'కాలికట్టు వంటి మంచిరేవులు సామ్రాజ్యమందు 300 వరకుండెను' అని అబ్దుర్రజాక్

వ్రాసెను. 'రత్నాలు, ముత్యాలు, ఆభరణాలు, గుర్రాలు, ఏనుగులు, పట్టు, నూలుబట్టలు, సుగంధ ద్రవ్యములు, ఓషధులు, ఇనుము, వెండి, విశేషముగా వ్యాపార వస్తువులై యుండెను. వ్యాపారములో సంపూర్ణ న్యాయము ప్రసాదింపబడుచుండెను. అందుచేత పోర్చుగీసువారును, అరబ్బులును ఎక్కువగా వచ్చిరి' అని బార్బోసా వ్రాసెను.

'విజయనగర సామ్రాజ్యము నుండి బట్టలు, బియ్యము, ఇనుము, చక్కెర, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి యయ్యెను. తమిళ దేశపు రేవగు పులికాటునుండి మలాకా, పెగూ, సుమత్రా దేశాలకు రంగు అంచులు ముద్రలు కల (కలంకారి) వస్త్రముల నెగుమతి చేసిరి. బియ్యము బస్రూరు, బారకూరు, మంగళూరు నుండి మలబారుకు, మాల్దీవులకు, హూర్మజుకు, ఏడెన్‌కు ఎగుమతి యయ్యెను. భట్కల్ నుండి చక్కెర, ఇనుము ఎగుమతి యయ్యెను'

గుర్రాలు, ఏనుగులు, ముత్యాలు, రాగి, ముత్తెపు చిప్పలు, పాదరసము, కుంకుమ, చీనాపట్టు, ముఖ్మల్ సామ్రాజ్యములోనికి దిగుమతి యయ్యెను. ఏనుగులు, సింహళము నుండి, ముఖ్మల్ మక్కా నుండి దిగుమతి యయ్యెను. (మక్కా నుండి వచ్చిన మల్లు అగుటచే కాబోలు దానికి మఖమల్లు అని పేరు వచ్చినోయేమో!) మన వాఙ్మయములో పల్నాటి వీరచరిత్రలోను, ఇతర పద్యకావ్యాలలోను మఖముల్ ముచ్చటకలదు.

దేశమందు బాటల నిర్మాణము చాలా తక్కువ. అందుచేత బండ్లపై వ్యాపారము చేయుట కనుకూలముగా లేకుండెను. వ్యాపారస్థులు ఎద్దులపై, కూలీల కావళ్ళపై, గుర్రపు తట్టువులపై గాడిదలపై కంచర గాడిదలపై సరుకులను తీసుకొనిపోతుండిరి. ఈ విషయమును మన సారస్వతమందు పలుతావులలో తెలిపినదేకాక ఆగంతుక వైదేశికులగు పీస్, బార్బోసా ప్రభృతులు తాము చూచినట్లు తెలిపినారు. బాటలు లేక అడవులెక్కువగా నుండినప్పుడు దొంగలు కూడా ఎక్కువగానే యుండిరి. పరకాలుడను భక్తుడు కైంకర్యమునకై బాటలు కాచి, వ్యాపారుల దోచి, రేవులను కొల్లగొట్టి ధనములాగుటను పరమ యోగివిలాసమందతి విపుల ముగా వర్ణించినారు. దొంగల భయానికి వ్యాపారులు గుంపులుగా పోయిరి. విజయనగరము నుండి భట్కల్‌కు అయిదారువేల యెద్దుల మోతల సరుకులు తీసుకొని పోవుచుండిరి.

విజయనగరమందు సకల వస్తువులు లభించినట్లు ప్రపంచములో మరెందును లభించవు. బియ్యము, గోధుమలు, పప్పుధాన్యాలు, జొన్నలు, చిక్కుళ్ళు ఇతర ధాన్యాలు సమృద్ధిగా నున్నవి. ఇవి చాలా చౌకగా లభించును.

క్రీ.శ.1336లో హరిహరరాయలు పన్ను చెల్లించువారు 1 రూపాయకు 34 సేర్ల ధాన్యమిచ్చు నట్లు నిర్ణయించెను. దీన్ని బట్టి ధాన్యమెంత చౌకగా నుండెనో తెలియగలదు. ధాన్యం, తూకములు, సోల, తూము, ఇరుస, మానికె మొదలగు మానములలో జరుగుతూ వుండెను.

ఈ విధముగా ఆంధ్రదేశ సాంఘికస్థితి ఉండెనని స్థూలముగా చెప్పవచ్చును.

*ఆభరణాలు - నగలు*
*సుగంధ ద్రవ్యము - మంచి వాసనగల పదార్థము*
*ఓషధులు - ఔషధపు మొక్కలు, మందుమొక్కలు*

*వాఙ్మయము - సారస్వతము*
*ముచ్చట - ప్రస్తావన*
*బాట-త్రోవ*
*ఆగంతుక - వచ్చిన (అనుకోకుండా వచ్చిన)*
*వైదేశికులు - ఇతర దేశాలవారు*
*ప్రభృతులు - మొదలగువారు*
*కైంకర్యం - దైవసేవ*
*విపులము - వివరము*

*లభించుట - దొరుకుట*
*సమృద్ధి - తగినంత, చాలినంత*
*చౌక - తక్కువ ధర*

## పోటీగత ప్రశ్నలు-4

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. విజయనగర సామ్రాజ్యానికి పోర్చుగీసువారు, అరబ్బువారు ఎక్కువగా రావడానికి కారణము

అ) న్యాయమైన వ్యాపారానికి తావుండడం ( )

ఆ) అన్యాయమైన వ్యాపారానికి తావుండడం

ఇ)విదేశీవస్తువులకు మంచి గిరాకీ వుండడం

ఈ)స్వదేశీవస్తువులు చౌకగా దొరకడం

2. ఎక్కువగా వ్యాపారం జరిగే ప్రదేశం ( )

అ) కటకము ఆ)రామేశ్వరము ఇ)కన్యాకుమారి ఈ)కాలికట్టు

3. విజయనగర రాజులు తెప్పించిన ముఖ్మల్ గుడ్డను ఎగుమతి చేసిన దేశం( )

అ) సింహళం ఆ)బర్మా ఇ)మక్కా ఈ)పోర్చుగీసు

4. విజయనగర రాజుల కాలంలో ధాన్యం కొలతల పేర్లు ( )

అ)సోల, ఇరుస, తూము, మానికె

ఆ) కెజి, టన్ను, క్వింటాలు

ఇ)పడి, మానికె, అరపావు, పావు

ఈ)సేర్లు, పావు, లీటరు

5. విజయనగర రాజుల కాలంలో వ్యాపారులు బండ్లపై వ్యాపారము చేయుటకు కారణం?

అ) బండ్లు తేలికైన వాహనాలు ( )

ఆ)తక్కువ ఖర్చుతో కూడుకున్నవి

ఇ) రోడ్డు నిర్మాణము చాలా తక్కువ

ఈ) దొంగల బారి నుండి తప్పించుకోడానికి

6. అనునాసిక సంధికి ఉదాహరణ ( )

అ)రామాలయము ఆ)వాఙ్మయము ఇ)దిక్సూచి ఈ)గుణోత్తరుడు

## 17.10 కీలక భావనలు

- విజయనగర సామ్రాజ్య స్థాపన క్రీ.శ.1336లో జరిగింది.
- క్రీ.శ.1570లో శ్రీకృష్ణదేవరాయలు మరణించాడు.
- 1565లో తాళికోట యుద్ధములో రామరాజు చనిపోయాడు.
- తాళికోట యుద్ధం తర్వాత విజయనగర సామ్రాజ్యము పతనమైంది.

- 1620లో విజయనగర సామ్రాజ్యము రూపుమాసింది.
- విజయనగర సామ్రాజ్యము మంచి చెడ్డలతో నిండిన ప్రబంధయుగం.
- విజయనగర ప్రజలు, రాజులు కళాపోషకులై మంచి ఖ్యాతి నార్జించారు.
- రాజులు విలాసవంతమైన జీవితాన్ని గడిపారు.
- విజయనగర చక్రవర్తుల భవనాలు చాలా గమణీయంగా ఉండేవి.
- సామాన్య ప్రజల జీవన విధానం రాజుల జీవన విధానానికి భిన్నంగా ఉండేది.
- విజయనగరప్రజల ముఖ్య ఆహారధాన్యం : జొన్న, సజ్జ, గోధుమ.
- విజయనగరప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయం
- విజయనగరవాసుల వేషధారణ ప్రత్యేకంగా ఉండింది.
- పేదవారు విజయనగరంలో పూరిగుడిసెలలో నివసించేవారు.
- మల్లయుద్ధాలు, కుస్తీలు విజయనగర జనులకు ప్రీతి.
- విజయనగరంలో నేరాలకు కఠిన శిక్షలుండేవి.
- విజయనగర రాజులు పరిపాలనకై రాజ్యాన్ని మండలాలుగా విభజించారు.
- మండలాధిపతిని పాలెగాడు అంటారు. ఇతడు రాజాజ్ఞానుసారం విధులు నిర్వర్తించేవాడు. పన్నులు వసూలు చేసేవాడు.
- విజయనగరంలో పూటకూళ్ళు, క్షౌరశాలలు ఉండేవి.
- విజయనగర రాజుల కాలంలో కూడా లంచాలు, తప్పుడు సాక్ష్యాలు ఉండేవి.
- విజయనగరంలో జనులు పండుగలను ఉత్సాహంగా జరుపుకొనేవారు.
- విజయనగర ప్రజల ముఖ్య పండుగలు దసరా, దీపావళి, హోలీ.
- విజయనగర కాలంనాటి వినోద క్రీడలు కొన్ని ఈరోజు కనుమరుగైపోయాయి.
- కోలాటం, కోడిపందాలు, దున్నపోతుల యుద్ధాలు మొదలైనవి విజయనగర ప్రజలకు వినోదానిచ్చే ఆటలు.
- విజయనగర చక్రవర్తుల కాలంలో కళాభివృద్ధి జరిగింది.
- విజయనగర సామ్రాజ్యంలో రాజులు, ప్రజలు అందరూ కళాపోషకులే! కళాభిమానులే!
- శిల్పం, చిత్రకళ, సంగీతం, కవిత్వం విజయనగరంలోని కళల్లో ముఖ్యమైనవి.
- విజయనగరంలోని స్త్రీలు కూడా కళాపోషకులై యుండిరి.
- విజయనగర రాజులకాలంలో సువ్యవస్థితమైన పంచాయతీవ్యవస్థ వుండేది. అది చక్కటి న్యాయవ్యవస్థ.
- విజయనగర రాజుల సైనికవ్యవస్థలో గుర్రాలు, ఏనుగులు, సైనికులకు ప్రాధాన్యత వుండేది.
- విజయనగర సైనికులు వ్యక్తిగతంగా హుదుతేనాని ముసల్మాను యోధులను భయపడెడివారు.

- విజయనగర కాలంలో స్త్రీలు కూడా యుద్ధ నైపుణ్యంకలిగి వుండేవారు.
- విజయనగర కాలంలో వీరుల స్మారకార్థమై వీరగల్లులను స్థాపించారు.
- విజయనగర సామ్రాజ్యం తూర్పున కటకం నుండి దక్షిణాన రామేశ్వరం వరకు వ్యాపించి యుండేది.
- విజయనగరం మంచి వ్యాపార కేంద్రముగా ప్రసిద్ధిపొందింది.
- విజయనగరంలో అన్ని వస్తువులు చౌకగా లభించేవి.
- విజయనగరం నుండి బట్టలు, బియ్యం, ఇనుము, చక్కెర, సుగుంధద్రవ్యాలు ఎగుమతి కాగా గుర్రాలు, ఏనుగులు, ముత్యాలు, చీనాపట్టు, ముఖ్మల్ లాంటివి దిగుమతి అయ్యేవి.
- విజయనగర సామ్రాజ్యంలో దొంగల భయం ఎక్కువగా ఉండేది.
- అన్ని రంగాలల్లో విజయనగరం అభివృద్ధిని సాధించి స్వర్ణయుగంగా నిలిచింది.

## 17.11 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

వసంతోత్సవము - వసంత + ఉత్సవము - గుణసంధి
అత్యంతాభివృద్ధి - అతి + అంతము - అత్యంతము - యణాదేశసంధి
అత్యంత + అభివృద్ధి - అత్యంతాభివృద్ధి - సవర్ణదీర్ఘసంధి
విజ్ఞానేశ్వరీయము - విజ్ఞాన + ఈశ్వరీయము - గుణసంధి

**ఆ) సమాసాలు**

సుందర నిర్మాణము - సుందరమైన నిర్మాణము - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం
మట్టిమిద్దెలు - మట్టివైన మిద్దెలు - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం
ప్రతిదినము - ప్రతిదియైన దినము - అవ్యయీభావ సమాసం
వసంతోత్సవం - వసంతముయొక్క ఉత్సవం - షష్ఠీతత్పురుష సమాసం

**ఇ) జాతీయాలు**

నిలద్రొక్కుకొనుట - పరిస్థితులను ఎదుర్కొని నిలబడుట
పక్కలో బల్లెము - మిక్కిలి ప్రమాదకారియైన శత్రువు
రూపుమాపుట - అంతరింపజేయుట, నశింపజేయుట, లేకుండా చేయుట

| **ఈ) ప్రకృతులు** | - | **వికృతులు** |
|---|---|---|
| ముత్యము | - | ముత్తెము |
| పూర్ణిమ | - | పున్నమ |

తాంబూలము - తమ్మలము
మృగము - మెకము

## 17.12 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో రాయండి.**

1. విజయనగర రాజుల యొక్క ఇండ్లు ఎలా ఉండేవి.
2. విజయనగర సామ్రాజ్యంలో సామాన్యజనుల జీవనం ఎట్టిది.
3. విజయనగర రాజుల కాలంలో శిక్షలు యెలా వుండేవి.
4. విజయనగర రాజుల పరిపాలనా వ్యవస్థను తెల్పండి.
5. విజయనగర సామ్రాజ్యంలో పురుషులు ధరించే దుస్తులు ఎలాంటివి?
6. పీస్ అను విదేశీయుడు విజయనగరంలో హోలీ పండుగ గురించి రాసిన వివరాలేవి.
7. ఏరువాకపున్నమి పండుగను జరుపుకొన్న విధానం రాయండి.
8. సిడి వినోదాన్ని గురించి తెల్పండి.
9. వినోదాల్లో ఆంధ్రులకు అత్యంత ప్రీతిపాత్రమైన వేవి?
10. కర్ణాటక సంగీతమని దేనిని అంటారు?
11. కళలు అననేమి?అవి ఎన్ని రకాలు? వాటి పేర్లు రాయండి.
12. విజయనగర చక్రవర్తులు సైన్యముపై తగిన శ్రద్ధతీసుకోవడానికి కారణాలేవి?
13. విజయనగర రాజుల సైనిక వ్యవస్థలోని ముఖ్యమైన భాగాలేమిటి?
14. శత్రుసైనికులకు చిక్కకుండా విజయనగర సైనికులు పన్నిన తంత్రమేమిటి?
15. కృష్ణదేవరాయలు సాము గరిడీలలో అరితేరిన జెట్టీ అని ఎందుకంటారు.
16. విజయనగర రాజుల కాలంలో స్త్రీలు కూడా మంచి జెట్టీలే. ఈ కాలంలో స్త్రీలు చేసిన సాహసకార్యానికి ఉదాహరణ రాయండి.
17. విజయనగరంలోని తాలింఖానాలను వర్ణించండి.
18. విజయనగర సామ్రాజ్యం ఎక్కడి నుండి ఎక్కడివరకు వ్యాపించింది.
19. విజయనగర రాజుల కాలంలో ముఖ్యమైన వ్యాపారవస్తువులేవి.
21. విజయనగర రాజులు యేయే వస్తువుల్ని దిగుమతి చేసుకున్నారు.
22. విజయనగరంలో వేటి సహాయంతో సరకుల రవాణా జరిగేది?
23. దొంగల బారినుండి రక్షించుకోవడానికి వర్తకులు పాటించిన తంత్రమేమిటి.

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కొదానికి యాభైమాటల్లో సమాధానం రాయండి.**

1. విజయనగర సామ్రాజ్య స్థాపన, పతనం గురించి రాయండి.
2. విజయనగర రాజుల భోగలాలసతను వివరించండి.
3. విజయనగర రాజుల కాలంలోని రెడ్లను గురించి రాయండి.
4. విజయనగర సామ్రాజ్యంలో బీదవారి స్థితిగతుల గురించి రాయండి.
5. విజయనగర రాజుల కాలంలో ఈనాడు కన్పించే రెండు ఆచారాల గురించి రాయండి.
6. విజయనగరంలో కన్పించిన దుర్లక్షణాలు ఏమిటి?
7. పీస్ అను విదేశీయుడు దసరా పండుగ గురించి చెప్పినదేమి.
8. విజయనగర వాసులు వినోద ప్రియులని ఎలా చెప్పవచ్చు.
9. విజయనగర వాసులు కళాప్రియులని నిరూపించండి.
10. విజయనగరం సంగీత, సాహిత్యాలకు పుట్టినిల్లు. తెల్పండి.
11. విజయనగర సామ్రాజ్యంలో న్యాయవ్యవస్థను గురించి రాయండి.
12. విజయనగర రాజుల సైనిక వ్యవస్థ పటిష్ఠమైదని నిరూపించండి.
13. విజయనగర సామ్రాజ్యంలో సాము గరిడీలు బాగా నేర్పెడివారు. వివరించండి.
14. బార్బోసా అను విదేశీయుడు విజయనగరంలో జరిగిన వ్యాపారాన్ని వివరించిన విధం తెల్పండి.
15. విజయనగర సామ్రాజ్యంలో సరుకుల ఎగుమతి దిగుమతుల గురించి రాయండి.

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కొదానికి వందమాటల్లో సమాధానం రాయండి.**

1. విజయనగర సామ్రాజ్యంలో వ్యాపారం జరిగిన విధానాన్ని తెల్పండి.
2. విజయనగరం కళలకు నిలయం. ఉదాహరణలీయండి.
3. విజయనగర రాజులు ప్రజలకు ఏ విధమైన న్యాయవ్యవస్థను అందించారు.
4. విజయనగర జనుల వినోద విలాసాల గురించి రాయండి.
5. విజయనగర జనులు సంగీత, సాహిత్యాభిమానులు. వివరించండి.
6. విజయనగర రాజుల నుండి నాటికి నేటికి మిగిలిపోయిన మూడు పండుగలు, ఐదు వినోద విలాసాల పేర్లు రాయండి.
7. శ్రీకృష్ణదేవరాయలు కళాపోషకుడు, కళాప్రియుడని నిరూపించండి.
8. విజయనగర రాజుల జీవన విధానమెట్టిది.
9. విజయనగర రాజ్యంలో సామాన్యుల జీవన విధానం గురించి రాయండి.
10. మీ పెద్దవారిని అడిగి పాతకాలంలో గల ధాన్యాల కొలతలైన తూము, సోల, ఐరుస, మానిక గురించి తెలుసుకొని వివరించండి.

*ఇతరులు చేసే ఏ పని నీకు బాధ కలిగిస్తుందో దాన్ని నీవు ఇతరులకు చేయకపోవటమే గొప్ప ధర్మం - భారతం*

**ఈ) ఈ కింది పదాలకు అర్థాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఆగంతకులు | ........................ | విధ్వంసం | ........................ |
| సమరము | ........................ | నిరంతరము | ........................ |
| ఆలవాలం | ........................ | తడవు | ........................ |
| హేతువు | ........................ | సమృద్ధి | ........................ |
| వధ్యుడు | ........................ | నిరోధించు | ........................ |
| అవశిష్టము | ........................ | వైభవము | ........................ |
| హృద్యము | ........................ | మన్నిక | ........................ |
| భోగలాలసత | ........................ | కైంకర్యం | ........................ |

[illegible]

ప్రతిదినము ........................

వసంతోత్సవము ........................

**ఊ) కింది పదాలను విడదీసి సంధిపేరు తెల్పండి.**

[illegible] ........................

అత్యంతాభివృద్ధి ........................

విజ్ఞానేశ్వరీయము ........................

**ఋ) కింది వాక్యాలను కల్పి ఒక్కో వాక్యంగా రాయండి.**

కృష్ణరాయలు సాహిత్యమందు ప్రావీణ్యతగలవాడు.
కృష్ణరాయలు సంగీతమందు ప్రావీణ్యతగలవాడు.

..............................................................................................................

విజయనగర రాజులు సుఖంగా నిద్రించేవారు.
విజయనగర రాజులు పరుపులపై నిద్రించేవారు.

..............................................................................................................

అకాలపు నగర దుర్లక్షణాలలో లంచాలు ఒకటి.
అకాలపు నగర దుర్లక్షణాలలో కూటసాక్ష్యాలు ఒకటి.

..............................................................................................................

సామంతులు దేవాలయములు కట్టించిరి.
రాజులు దేవాలయములు కట్టించిరి.

.............................................................................................................

బ్రాహ్మణులు ధనోద్భవకేసులు విచారించేవారు.
బ్రాహ్మణులు హింసోద్భవ కేసులు విచారించేవారు.

.............................................................................................................

**ఎ) కింది వాక్యాలను విడదీసి రెండేసి వాక్యాలుగా రాయండి.**

సైన్యావసరాలగు వస్తువులను ఏనుగులు, కంచరగాడిదలు మోయుచుండెను.

సైన్యంలో భటులకు కుస్తీ, ఆయుధసవారీ నేర్పెడివారు.

.............................................................................................................

కుస్తీలో బాగా గడితేరినవారిని జెట్టీలని, హుంతకారులని పిలిచేవారు.

.............................................................................................................

విజయనగర రాజ్యంనుండి చక్కెర, సుగంధద్రవ్యాలు ఎగుమతి అయ్యేవి.

**ఏ) కింది వాక్యాల్లో కొన్ని అక్షరాల కింద గీతలున్నాయి. ఆ గీతగీచిన అక్షరాల వ్యాకరణ కార్యాలను తెల్పండి.**

పద్యకావ్యాలలో మఖమల్ ముచ్చటగలదు.........................................................

దేశమందు బాటల నిర్మాణం జరిగింది. .........................................................

సైనికులు ముసల్మాను యోధులకు భయపడి పారిపోయేవారు. ...............................

గుర్రాలను బాగా అలంకరించేవారు.........................................................

వీరగల్లులు పల్లెలలో కానబడును .........................................................

**ఐ) కింది జాతీయాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

రూపుమాయుట

.............................................................................................................

చేతబట్టుట

.............................................................................................................

ఇమిడి ఉండుట

.............................................................................................................

సిద్ధముగా ఉండుట

.............................................................................................................

కృషిచేయుట

[illegible]

రాజు .....................................................

ముత్యము .....................................................

పుస్తకము .....................................................

తాంబూలము .....................................................

మెకము .....................................................

**ఓ) కింది వాక్యాల్లోని దోషాలను సరిచేసి రాయండి.**

పాశ్చాత్యుల వర్ణనలు లేకున్న పాశ్చాత్యచరిత్ర తెలిసేది కాదు.

.............................................................................................................

విజయనగర రాజులు లక్షలకొలది సైన్యము యుద్ధము చేసిరి.

.............................................................................................................

తళ్ళికోట యుద్ధములో రామరాజు పారిపోయెను.

.............................................................................................................

## 17.13 పాఠ్యేతర అంశాలు

**అ) కింది పద్యానికి భావం రాయండి.**

ఎంత చదువు చదివి ఏమి విన్నగాని
హీనుడవగుణంబు మానలేడు
బొగ్గు పాలకడుగ పోవునా మలినంబు
విశ్వదాభిరామ వినురవేమ

భావం :............................................................................................................

..........................................................................................................................

..........

..........................................................................................................................

**ఆ) కింది అంశాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**టంగుటూరి ప్రకాశం**

టంగుటూరి ప్రకాశం ఒంగోలు జిల్లా కనపర్తి గ్రామంలో 1872లో జన్మించారు. రాజ మహేంద్ర వరంలో మెట్రిక్, ఎఫ్. ఎ. పరీక్షల్లో కృతార్థులయ్యారు. మద్రాసులో న్యాయశాస్త్ర విద్యనభ్యసించారు. బారిష్టరు పరీక్షలో కృతార్థులయి, మద్రాసులో న్యాయవాదిగా పనిచేశారు. దాదాబాయి నౌరోజీ, రమేశచంద్ర దత్తు మొదలైన వారితో, లండన్ ఇండియన్ అసోసియేషన్ లో సభ్యులుగా చేరి, దేశవిదేశీయులతో బాగా పరిచయం పెంచుకున్నారు. స్వదేశానికి తిరిగి వచ్చాక ప్రకాశం రాజకీయాల్లో ప్రవేశించారు. 'స్వరాజ్యం' అనే ఆంగ్ల దినపత్రికను స్థాపించారు. బ్రిటిష్‌దొరల చర్యలను నిర్భయంగా ఆ పత్రికలో విమర్శించేవారు. ఒంగోలులోను, రాజమహేంద్రవరంలోనూ నాటక ప్రదర్శనలలో పాల్గొన్నారు. రాజమహేంద్ర వరంలో న్యాయవాదిగా పనిచేస్తూనే, మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

1937వ సం॥లో సి.రాజగోపాలాచారి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నపుడు, ప్రకాశం రెవిన్యూ మంత్రిగా ఉన్నారు. 1945వ సం॥లో ప్రకాశం మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్ని మహోపకారాలు చేసినా, కొన్ని రాజకీయ కారణాల వల్ల, ఏడాది లోపలే ముఖ్యమంత్రి పదవిని పోగొట్టుకున్నారు.

టంగుటూరి ప్రకాశం 1953వ సం॥లో ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, చైతన్యవంతమైన నాయకత్వాన్ని ఇచ్చారు.

ఆంధ్రుల ఆశయమైన విశాలాంధ్రను చూచారు. 1957వ సం॥లో విశాలాంధ్ర రాజధానియైన హైదరాబాద్‌లో పరమపదించారు. దేశసేవకై ఎంతో కృషిచేసిన మహనీయులు ప్రకాశం.

ప్రశ్నలు

1. టంగుటూరి ప్రకాశంగారు ఏ పరీక్షల్లో కృతార్థులయ్యారు.

సమాధానం :..............................................................................................

2. బారిష్టరు పరీక్షలో ఎక్కడ నుంచి కృతార్థత పొందారు.

సమాధానం :..............................................................................................

3.ప్రకాశం మున్సిపల్ ఛైర్మన్‌గా ఎక్కడనుంచి ఎన్నికయ్యారు.

సమాధానం :..............................................................................................

4. ప్రకాశం నెలకొల్పిన ఆంగ్లదినపత్రిక పేరు.

సమాధానం :..............................................................................................

5. ప్రకాశం రెవిన్యూ శాఖామంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఎవరు.

సమాధానం :..............................................................................................

6. ప్రకాశం మద్రాసు రాష్ట్రానికి ఏ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా అయ్యారు.

సమాధానం :..............................................................................................

7. 1953వ సం॥లో ప్రకాశం ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిపదవి నిర్వహించారు.

సమాధానం :..............................................................................................

**ఇ) కింది కథను చదవండి.**

ఒక అడవిలో ఒక సింహం ఉండేది. ఆ సింహం అడవిలోని జంతువులను చంపి జీవించేది. అది ఒక రోజు ఒక అడవిదున్నను చంపి, దాని మాంసాన్ని తింటుండగా ఒక ఎముక దాని నోటిలో చిక్కుకుంది. ఎంత ప్రయత్నించినా బయటకు రాలేదు. ఎముక వల్ల సింహం తిండి తినలేకపోయింది. నొప్పిని కూడా భరించలేకపోయింది.

ఎముకను ఏ విధంగా తీసివేయాలా? అని విచారపడసాగింది. ఇంతలో చెట్టుపైనున్న కాకి కనిపించింది. కాకితో సింహం ఇలా అంది. 'మిత్రమా! నా నోటిలో ఎముక చిక్కుకుంది. నొప్పిని భరించలేకపోతున్నాను. నా నోటిలోని ఎముకను తొలగిస్తే నేను సంపాదించిన ఈ మాంసంలో కొంత భాగాన్ని నీకిస్తాను. నీ ప్రాణానికి ఎటువంటి అపాయమూ లేదు. నాకు

సహాయం చెయ్యి' అని సింహం వేడుకుంది.

సింహం పడుతున్న బాధను చూసి కాకి జాలిపడి సింహం నోటిలోని ఎముకను తొలగించాలని అనుకొంది. కాకి సింహం నోట్లోకి ప్రవేశించి తన ముక్కుతో ఎముకను పట్టి బయటికి లాగింది. ఎముక బయటికి వచ్చింది. నొప్పి తగ్గింది. కాకి సింహంతో 'నీ నోటిలోని ఎముకను తొలగించి నొప్పిని నివారించాను. మన ఒప్పందం ప్రకారం నీవు సంపాదించిన ఈ మాంసంలో నాకు కూడా కొంత వాటా ఇవ్వు' అని అడిగింది.

అప్పుడు సింహం - 'ఓసి పిచ్చిదానా! నీవు నా నోటిలో వున్నప్పుడు నిన్ను మింగకుండ వదిలివేయుటే నేను నీకు చేసిన గొప్ప సహాయం. ఇంకా మాంసం యివ్వాలా? వెళ్ళిపో!' అని గర్జించింది.

కాకి నిశ్చేష్టురాలైంది.

నీతి : కష్టాల్లో వున్నప్పుడు చేసిన సహాయాన్ని మర్చిపోయిన వాళ్ళనే కృతఘ్నులు అంటారు.

**ఇక కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. సింహానికి కలిగిన బాధ ఏమిటి?

సమాధానం :..........................................................................................

2. కాకితో సింహం యేమంది?

సమాధానం :..........................................................................................

3. కాకి సింహం నోటిలోని ఎముకను ఎలా తీసివేసింది?

సమాధానం :..........................................................................................

4. సింహం నోటినుండి ఎముకను తొలగించిన కాకి సింహంతో ఎమంది?

సమాధానం :..........................................................................................

5. తన బాధనుతొలగించిన కాకితో సింహం యేమని చెప్పింది?

సమాధానం :..........................................................................................

6. ఈ కథ ద్వారా మీరు నేర్చుకున్న నీతి యేమిటి?

సమాధానం :..........................................................................................

ఈ) ప్రతి ఊరికి ఒక చారిత్రక గాథ ఉంటుంది. మీ ఊరికి సంబంధించిన చారిత్రక గాథను మీ ఊరిపెద్దల నడిగి తెలుసుకొని 'మా ఊరి చారిత్రక గాథ' పేరుతో పది వాక్యాలు రాయండి.

**మా ఊరి చారిత్రక గాథ**

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

పాఠం - 18

# 18.0 క్రీడలు

## 18.01 భూమిక

సామాజిక జీవితంలోని దైనిక కార్యక్రమాల్లో మానసికోల్లాసానికి సంబంధించిన అనేక కార్యక్రమాలు ఉన్నాయి. తీరిక దొరికినప్పుడు సంగీత, నృత్య, నాటక, క్రీడా కలాపాలలో అవి అభివ్యక్తమవుతాయి. అలాంటి వాటిలో క్రీడలకు ప్రముఖ స్థానం ఉంది. జానపదకళలు, నృత్యాల వలెనే జానపద క్రీడలు కూడా పౌర క్రీడలుగా మారిపోయాయి. క్రీడల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ వ్యాసంలో వీటన్నింటిని గురించి చక్కగా చదువుకోవచ్చు.

## 18.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు

- క్రీడల పరిణామాన్ని గ్రహిస్తారు.
- క్రీడల్లోని రకాలను గుర్తిస్తారు.
- క్రీడల్లో భారత దేశ, రాష్ట్ర స్థానాన్ని గుర్తిస్తారు.
- భారతప్రభుత్వం క్రీడలకు అందించే ప్రోత్సాహకాల్ని తెలుసుకుంటారు.
- క్రీడలవల్ల కలిగే ప్రయోజనాలను గ్రహిస్తారు.

## 18.03 కొత్త పదాలు

పరిణతి చెందుట
ప్రవర్తితమగుట
స్వకీయం
నిస్సంశయము
తొలగిపోవుట
సౌభ్రాతృత్వము
పెనవేసుకొనుట
కొవ
నానుడులు
బైట పడుట
విశేషాంశాలు

## 18.04 మూలపాఠం-1

అవినాభావ సంబంధం - దగ్గరి సంబంధం
వనమృగాలు - అడవి జంతువులు
ఆచరించు - చాయ
ఆత్మరక్షణ - తననుతాను రక్షించుకొనుట
నాణుకవ - కనువి

సంఘజీవితానికి, క్రీడలకు అనాదిగ అవినాభావ సంబంధం వుంది. ఆదిమానవుల నిత్య జీవితంలో క్రీడలు అవశ్యమైనవి. వన్యమృగాల బెడదనుండి బ్రతికి బైట పడటానికి ఆది మానవుడు పరుగిడుట, త్రోయుట, రువ్వుట, దుముకుట విధిగా ఆచరించవలసి వచ్చింది. ఆత్మరక్షణకు ముష్టి, బాహుబలాలను వృద్ధి పరచుకొనవలసి వచ్చింది. ఆహార సంపాదనకు నేత్ర (గురి) విద్యల వంటివి అవసరమైనాయి. ఈ విధంగా పోరాట విద్య, విలువిద్య జీవితానికి

అవసరమైన నాగరకత పెరిగిన కొలది క్రీడలుగ పరిణమించాయి.

మృగాలకు, మానవులకు, శత్రువులకు మాత్రమే ఒకప్పుడు పరిమితమై, వైర భావాన్ని సంతరించుకొన్న బలపరాక్రమాలు కాలచక్రంలో శాఖోపశాఖలుగ పరిణతి చెంది మత, సాంఘిక, రాజకీయ ప్రయోజనాలను సాధించినట్లు మానవ చరిత్ర నిరూపించింది. ఆదికాలంలో శత్రు నిర్మూలనానికి ఉద్దేశితమైన బల ప్రరాక్రమాలు క్రీడా విద్యలుగ పరిణమిల్లి ఆధునిక కాలంలో మైత్రీ నిర్మాణానికి సాధనాలైనవి.

తెలుగు సాహిత్యంలో ప్రముఖంగా వినబడే చిఱుతనగోడు. చిల్లకట్టె, బిల్లంగోడు అని వ్యవహారంలో ఈ ఆటకు అనేక పర్యాయరూపాలు ప్రవర్తిత మవుతున్నాయి. ఒక్కో ప్రాంతంలో ఈ ఆట ఒక్కో పేరుతో వ్యవహరించబడుతోంది. తెలంగాణాలో దీన్ని 'గిల్లిదండ' అని, సర్కారు ప్రాంతంలో 'కర్రాబిళ్ళ' అని కూడా అంటారు. పాశ్చాత్యులకు జాతీయ క్రీడ అయిన క్రికెట్టు ఆటలాగా మనకున్న జాతీయ స్థాయి క్రీడల్లో 'బిల్లంగోడు' ఒకటి.

భారతీయ ప్రాచీన క్రీడలను పేర్కొంటూ తటవర్తి సూర్యనారాయణగారు 'వీటాక్రీడ'ను పేర్కొని ఇది 'చిత్ర గుల్లయను నొక ఆట. దీని వర్ణనము మహాభారతము ఆది పర్వమున గలదని వ్యాఖ్యానించారు. నన్నయ తన భారతం ఆదిపర్వంలో కురుకుమారులు 'కందుక క్రీడ' ఆడినట్లు వర్ణించాడు. 'ద్రోణుడు హస్తినాపురంబునకు వచ్చినప్పుడు బహిరాంగణంబున ధృతరాష్ట్ర పాండునందనులందరు కందుక క్రీడాపరులై వేడుకతో నాడు చున్నంత నక్కాంచన కందుకంబొక్క నూతంబడియె' అని కందుక క్రీడ ఆడినట్లు వర్ణించాడు.

పరిణమించు - మార్పుచెందు
వైరం -పగ, శతృత్వం
శాఖోపశాఖలు - కొమ్మలు, రెమ్మలు
ఆదికాలం - ప్రాచీనకాలం
మైత్రి - స్నేహం
ప్రవర్తితము - చలామణి
పాశ్చాత్యులు - పడమటిదేశాలవారు
కురుకుమారులు - కురు వంశపురాజుల కొడుకులు
బహిరాంగణము - వెలుపలి ప్రదేశము
కందుకము - బంతి
కాంచనము - బంగారం

## పాఠగత ప్రశ్నలు-1

**కింది ప్రశ్నలకు నాలుగేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. ఆది మానవుని నిత్య జీవితంలో క్రీడలు ప్రాధాన్యత సంతరించుకొనుటకు కారణం

అ) వినోదం ఆ)ఉల్లాసం ఇ)ఆత్మ రక్షణ ఈ)శత్రువులను నిర్జించడానికి

2. ఆది మానవునికి ఆహార సంపాదనకు మొదలెట్టిన క్రీడ ( )

అ) నేత్ర విద్య ఆ) ముష్టివిద్య ఇ)బాహుబలవిద్య ఈ)రువ్వుట

3. ఆది కాలంలో బలపరాక్రమాలు దేని కొరకు ఉద్దేశింపబడినవి. ( )

అ)శత్రు నిర్మూలనకు ఆ)జంతు నిర్మూలనకు ఇ)పోరాట పటిమను గుర్తించడానికి ఈ)జీవితావసరాలు తీర్చుకోడానికి

4. ఆధునిక కాలంలో క్రీడల ప్రముఖ ఉద్దేశం ఏమిటి? ( )

అ) నాగరకతను తెల్పుట ఆ) మైత్రీ నిర్మాణం ఇ) బలపరాక్రమాల ప్రదర్శన

ఈ)బహుమతులు గెల్చుకొనుట.

5. తెలుగు సాహిత్యంలో ప్రముఖంగా వినబడే ఆట ( )

అ) దొంగాట ఆ) క్రికెట్ ఇ) చెడుగుడు ఈ) చిల్లకట

6. తటవర్తి సూర్యనారాయణగారు చెప్పిన మహాభారతంలో వర్ణించిన ఆటపేరు ( )

అ)గిల్లిదండ ఆ)బిల్లగోడు ఇ) చిత్రగుల్ల ఈ)కందుకక్రీడ

7. కౌరవ కుమారులు కందుక క్రీడలో వాడిన కందుకపు వన్నె ( )

అ)బంగారు ఆ) వెండి ఇ) ఇత్తడి ఈ) తోలు

**సమాధానాలు :** 1 - అ, 2-అ, 3-అ, 4-ఆ, 5-ఈ, 6-ఇ, 7-అ.

## 18.05 మూలపాఠం-2

నేడు క్రీడలు స్థిర నిబంధనలతో కూడిన వేడుకలుగా మారిపోయాయి. ఈ క్రీడలు పలు రకాలు. ఒక ప్రత్యేక ప్రాంతానికి లేదా ఓ సమాజానికి స్వకీయాలైన క్రీడల్ని జానపద క్రీడలంటారు. జానపద క్రీడలు తరచుగ సమాజం యొక్క ఉపయోగం కొరకు ప్రారంభింపబడి, కాలక్రమంలో విస్తరించి ప్రజాదరణపొంది పౌర క్రీడలుగా పరిణమించాయి. అప్పుడు వాటిని ప్రచారం చేయువారు వినోదం కొరకు తాత్కాలికంగ ఎన్నుకొన్నబద్ధవారు కాక అందులో నిపుణులైనవారౌతారు. బహువ్యాప్తి చెందిన 'క్రీడ కూడా, ఆదిలో జానపద క్రీడగానే ప్రారంభింపబడివుండుననుట నిస్సంశయము. జానపద కళల, వృత్తుల వలెనే జానపద క్రీడలు కూడా పౌర క్రీడలుగ మారిన తరువాత వృత్తి స్వరూపము, వ్యాపార స్వరూపం పొందాయి.

నిబంధన - పరిమితి
స్వకీయము - తనదైన
ప్రజాదరణ - ప్రజల ఆదరణ
బహువ్యాప్తి - చాలా విస్తరించి

బహువ్యాప్తి పొందిన క్రీడల్ని పౌరక్రీడలు లేదా బహువిస్తృత క్రీడలంటారు. ఫుట్‌బాల్, క్రికెట్‌లాంటివి పౌరక్రీడలు.

ప్రాచీనకాలంలో రాజులకు మంత్రులకు వినోద క్రీడగా చదరంగం విశ్వవ్యాప్తమైంది. చదరంగం ప్రారంభంలో భారతదేశంలో జానపద క్రీడగ వెలసి, తర్వాత ప్రష్యాకు, అక్కడనుండి అరబ్బుల ద్వారా స్పెయిన్‌కు, తరువాత మధ్య యుగంలో పశ్చిమ యూరప్‌కు ప్రాకింది. పాచికలాట, చదరంగం, పింగ్‌పాంగ్, బిలియర్డ్స్ వంటివి నీడపట్టు ఆటలు. విలువిద్య, కుస్తీ, మల్లయుద్ధం వంటి పెక్కు క్రీడలు ఆరుబయటి క్రీడలు.

రాణించుట - ప్రతిభచూపుట

పరుగిడుట, దుముకుట, రువ్వుట, వేగంగా నడుచుట ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగానికి చెందినవి. ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీల్లో మొదట యునైటెడ్ స్టేట్స్ దే అగ్రస్థానము. రానురాను ఇప్పుడు యూరప్ దేశాల వారు, ఆఫ్రికావాసులు, ఆసియావాసులు ముఖ్యంగా జపాన్ వారు ఈ ఆటల్లో బాగా రాణించుచున్నారు.

భారతదేశంలో ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడల్లో ప్రపంచప్రమాణాలు అందుకొన్న వారు చాలా కొద్ది మంది మాత్రమే ఉన్నారు. 1960లో రోమ్ (ఇటలీ)లో జరిగిన 17వ ప్రపంచ ఒలింపిక్ పోటీలందు భారత ప్రతినిధి మిల్కాసింగ్ 400 మీటర్ల పరుగు పందెంలో నాల్గోస్థానం సంపాదించాడు. ఆసియా, కామన్‌వెల్త్ క్రీడల్లో ఈయన ద్వితీయ స్థానం పొందాడు. ఈ తరానికి చెందిన పి.టి. ఉష, అశ్విని నాచప్ప.... ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడల్లో గొప్పగా రాణించారు.

స్కూల్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు భారతదేశంలో ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు జరుగుతున్నాయి. రెండేండ్ల కొకమారు జాతీయ క్రీడోత్సవాలు, నాలుగేండ్ల కొకమారు ఆసియా క్రీడోత్సవాలు జరుగుచున్నాయి.

## పారగత ప్రశ్నలు -2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. జానపద క్రీడలంటే ( )

అ) ఒక ప్రదేశానికి పరిమితం కాని క్రీడలు ఆ) ఒక దేశానికి పరిమితమైన క్రీడలు ఇ) ఒక వర్ణానికిగాని దేశానికిగాని సంబంధించినవి కానివి ఈ) ఒక ప్రత్యేక ప్రాంతానికి లేక సమాజానికి సంబంధించినవి.

2. జానపద క్రీడలు పౌరక్రీడలుగ పరిణతి చెందుటకు కారణం ( )

అ) ఒక దేశానికి విస్తరించినపుడు

ఆ) ఒక వర్ణంవారు గౌరవించినపుడు

ఇ) దేశదేశాలకు విస్తరించి ప్రజాదరణ పొందినపుడు

ఈ) తమ స్వరూప, స్వభావాలు కోల్పోయినపుడు

3. పౌర క్రీడలకు ఉదాహరణ ( )

అ)పుట్‌బాల్ ఆ) బిల్లంగోడు ఇ) దొంగాట ఈ) కబడ్డీ

4. ట్రాక్ అండ్ ఫీల్డ్ స్పోర్ట్స్ విభానికి చెందిన ఒక ఆట ( )

అ)పరుగిడుట ఆ)విలువిద్య ఇ)పుట్‌బాల్ ఈ) వాలీబాల్

5. ట్రాక్ అండ్ ఫీల్డ్ స్పోర్ట్స్‌లో భారతీయులందరు గర్వించదగ్గ వ్యక్తి ( )

అ) గోవిందసింగ్ ఆ) గురునానక్ ఇ)మిల్కాసింగ్ ఈ) టెండుల్కార్

6. ఎన్నియేండ్లకొకమారు ఆసియా క్రీడోత్సవాలు జరుగుతాయి. ( )

అ) రెండేండ్ల కొకమారు ఆ) మూడేండ్లకొకమారు ఇ)నాలుగేండ్లకొకమారు ఈ) ఐదేండ్లకొకమారు

సమాధానాలు : 1-ఈ, 2-ఇ, 3-అ, 4-అ, 5-ఇ, 6-ఇ.

## 18.06 మూలపాఠం-3

ఒలింపిక్ క్రీడల చరిత్ర యొక్క పుట్టుక ఇప్పటి యూరప్ ఖండంలోని గ్రీస్ దేశంలో జరిగింది. ఒలింపిక్ పోటీదారులు జూస్ దేవుని విగ్రహం ఎదుట ప్రమాణాలు చేసి ప్రార్థనలు గావించి పోటీలకు వెళ్ళేడి వారని చరిత్ర చెప్తోంది. నాలుగేండ్ల కొకమారు ఈ క్రీడలు జరుగుతున్నాయి. కాలం గడిచిన కొద్ది ఒలింపిక్ క్రీడల్లో కొత్త క్రీడలు చేరుతున్నాయి. కళలు, క్రీడేతర అంశాలు తొలగిపోయాయి. అంతర్జాతీయ సౌభ్రాతృత్వము పెంపొందించుట ఆధునిక ఒలింపిక్ క్రీడల లక్ష్యం. ఈ కారణంగానే ఒకదానికొకటి పెనవేసుకొన్న ఐదు చక్రాలు ఒలింపిక్ చిహ్నంగా గుర్తించబడింది. ఐదు చక్రాలు ఐదు ఖండాలను పెనవేసుకొనుట - అను సౌభ్రాతృత్వ భావనకు ప్రతీకలు.

ఒలింపిక్ పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో వచ్చిన వారికి వరుసగా, స్వర్ణ, రజత, కాంస్య పతకాలను బహూకరిస్తారు. ప్రపంచ ఒలింపిక్ పోటీల్లో పాల్గొనిన ప్రథమాంధ్రుడు దండమూడి రాజగోపాల్. 1948లో భారతదేశానికి మొట్టమొదటి ఒలింపిక్ పతకము సాధించింది ఎన్.జి. ప్రిచార్డ్. ఈతడు 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం పొంది రజత పతకం సాధించాడు. భారతదేశం మొట్టమొదటి స్వర్ణపతకము 1928 సంవత్సరం హాకీలో సాధించింది.

ఆధునిక క్రీడలు అనేకాలు. అంతర్జాతీయ పరిగణన పొందినవి కూడ లెక్కకు మించి ఉన్నాయి. వీటి స్వభావ స్వరూపాల్ని బట్టి పది. పదకొండు రకాలుగ విభజింపవచ్చు.

ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, హాకీ, టెన్నిస్, బాల్‌బాడ్మింటన్ మొదలైనవి బంతిని ఉపయోగించే ఆటల కోవలోకి వస్తాయి.

బల్లపై ఆడు ఆటలను స్థూలంగా టేబుల్ గేమ్సు అని చెప్పవచ్చును. టేబుల్ టెన్నిస్, బిలియార్డ్స్, స్నూకర్, చదరంగం, క్యారమ్సు మొదలైనవి ఈ కోవకు చెందుతాయి.

ప్రత్యేకంగా ఏర్పాటైన సువిశాల ప్రదేశంలో వ్యక్తులు, జట్లు చూపు నైపుణ్యాలకు చెందిన క్రీడలు క్షేత్రక్రీడలు. ట్రాక్ అండ్ ఫీల్డ్ స్పోర్ట్సుకు చెందిన ఆటలు ఈ కోవకు చెందుతాయి.

బలాన్ని ప్రదర్శించే ఆటల్ని బలక్రీడలుగ పేర్కొనవచ్చును. ఇవి ఎక్కువగా వ్యాయామంపై ఆధారపడతాయి. వెయిట్ లిఫ్టింగ్, శరీర సౌష్ఠవం, మల్లయుద్ధం, కుస్తీ, ముష్టియుద్ధం ఈ కోవకు చెందినవి.

లక్ష్యఛేదన ప్రాధాన్యతగల ఆటలు. విలువిద్య, రైఫిల్, షూటింగ్ ఉదాహరణగ పేర్కొనవచ్చును.

ఈత, వాటర్‌పోలో, డైవింగ్ జలక్రీడల తరగతికి చెందినవి.

ప్రమాణం - ప్రతిజ్ఞ
ఒకమారు - ఒకతూరి, ఒకసారి
సౌభ్రాతృత్వము - అన్నదమ్ముల భావన
పెనవేసికొను - అల్లుకొను
ప్రతీక - గుర్తు
స్వర్ణం - బంగారం
రజతం - వెండి
కాంస్యం - ఇత్తడి
ఆధునికం - ఈనాటి
అంతర్జాతీయం - దేశవిదేశాలు
పరిగణన - గుర్తింపు
కోవ - క్రమం, వరస
లక్ష్యం - గురి

మంచుగడ్డపైన, మంచు ప్రదేశాల్లో జరుగు ఆటలు. స్కేటింగ్, స్కయింగ్ మొదలైనవి.

ఈ ఆటలో రేసింగ్, బైసికల్ రేసింగ్ లాంటి క్రీడలు శకట క్రీడలుగా గుర్తింపుపొందాయి.

పోలో, హార్స్‌రేసింగ్ మొదలైనవి అశ్వక్రీడల తరగతి క్రిందకు వస్తాయి.

కబడ్డీ, ఖోఖో, రింగ్‌టెన్నిస్, రాకెట్ గేమ్స్, కత్తియుద్ధం మొదలైనవి తక్కువ స్థలంలో ఆడే ఆటలు.

ఈ ఆటల్ని పురుషుల ఆటలు, స్త్రీల ఆటలు, బాలల ఆటలు అని మూడు తరగతులుగా విభజింపవచ్చును. నాగరకత పెరిగిన కొద్దీ ఈ భేదాలు తొలగిపోతున్నాయి. ఆటల స్వభావ స్వరూపాలను బట్టి వాటిని వివిధాలుగా వర్గీకరించవచ్చు.

మన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆటలకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. పాఠశాల, కళాశాల స్థాయిల్లో విద్యార్థులకు కావలసిన శిక్షణ, వసతుల్ని ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. అంతేగాక వివిధ స్థాయుల్లో ఆటల పోటీలను నిర్వహించి అర్హులైన వార్ని గుర్తించడం కూడా జరుగుతోంది. భారత ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వ్యక్తులకు ప్రతిష్ఠాత్మకమైన 'అర్జున్' అవార్డును ఇచ్చి పురస్కరిస్తోంది. గోపీచంద్ (షటిల్ బ్యాడ్‌మింటన్), కరణం మల్లీశ్వరి (వెయిట్ లిఫ్టింగ్), ముఖేష్ కుమార్ (హాకీ),కోనేరు హంపి (చదరంగం) మన రాష్ట్రానికి చెందిన వారవటం మనకెంతో గర్వకారణం. 2003లో జరిగిన జాతీయ క్రీడల్లో మనరాష్ట్రం జాతీయ స్థాయిలోనే మొదటి శ్రేణిలో నిలిచింది.

క్రీడలు వల్ల అనేక లాభాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి.

- మానసిక, శారీరక వికాసాన్ని కలుగజేస్తాయి.
- వ్యక్తికి పోటీని, స్ఫూర్తిని కలుగజేస్తాయి.
- టీమ్ స్పిరిట్‌ను, కృషితో నాస్తి దుర్భిక్షం అని స్ఫూర్తిని కలుగజేస్తాయి.
- నాయకత్వ లక్షణాల్ని చేకూరిస్తాయి.
- ఐకమత్య భావం పెంపొందిస్తాయి.
- దేశభక్తి భావం పెంపొందిస్తాయి.

ఛేదించుట - కొట్టుట
ప్రాధాన్యత - ప్రముఖము
జలక్రీడ - నీటియందు ఆడేక్రీడ
అశ్వము - గుర్రము
వివిధాలు - పలురకాలు

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ఒలింపిక్ క్రీడల ప్రధాన లక్ష్యం ( )

అ) బలప్రదర్శన ఆ)అంతర్జాతీయ సమానత్వం ఇ) అంతర్జాతీయ మైత్రి
ఈ)అంతర్జాతీయ సహనత

2. ఒలింపిక్ క్రీడల చిహ్నం ( )

అ) నాల్గు చక్రాల గుర్తు ఆ) ఐదు చక్రాల గుర్తు ఇ)నాల్గు చక్రాలు ఒకదానితో ఒకటి పెనవేసుకున్న గుర్తు ఈ) ఐదు చక్రాలు ఒకదానితో ఒకటి పెనవేసుకున్న గుర్తు

3. ఒలింపిక్ క్రీడల్లో పాల్గొన్న ప్రథమాంధ్రుడు ( )

అ) దండమూడి రాజగోపాల్ ఆ)దండమూడి రామగోపాల్ ఇ)దండమూడి గోపాల్ ఈ)దండమూడి రాజు

4. భారతదేశానికి మొట్టమొదట 1928లో స్వర్ణం సాధించిన ఆట ( )

అ) క్రికెట్ ఆ)హాకీ ఇ) కబడ్డీ ఈ)బాడ్మింటన్

5. ఒలింపిక్ పోటీదారులు ప్రార్థించి ప్రమాణము చేసే దేవుడు ( )

అ) క్రీస్తు ఆ)జూస్ ఇ)మేరి ఈ)ఇవాంజలిస్టు

6. ఆధునిక క్రీడల రకాలు ( )

అ) ఐదు ఆ) ఆరు ఇ) పది ఈ) వివిధాలుగా

7. క్షేత్ర క్రీడలకు ఉదాహరణ ( )

అ) వెయిట్ లిఫ్టింగ్ ఆ)బిలియర్డ్స్ ఇ)చదరంగం ఈ)పరుగుతీయుట

8. వాటర్‌పోలో క్రీడ దేనికి ఉదాహరణ ( )

అ) బలక్రీడలకు ఆ)బల్ల ఆటకు ఇ)క్షేత్రక్రీడలకు ఈ)జలక్రీడలకు

9. పోలో క్రీడ దేనికి ఉదాహరణ ( )

అ) బంతి ఆటకు ఆ)స్వల్ప స్థలక్రీడకు ఇ)అశ్వక్రీడకు ఈ)గురి ఆటకు

10. హిమక్రీడలనగా ( )

అ) మంచుగడ్డపైన ఆడే ఆటలు ఆ)జలక్రీడలు ఇ)బలక్రీడలు ఈ)శకటక్రీడలు

శ్రేణి - వరుస
పురస్కరించు - బహుమతి ఇచ్చు
ప్రతిష్ఠ - కీర్తి

**సమాధానాలు :** 1-ఇ, 2-ఈ, 3-అ, 4-ఆ, 5-ఆ, 6-ఈ, 7-ఈ, 8-ఈ, 9-ఇ, 10-అ.

## 18.07 కీలక భావనలు

- సంఘజీవితానికి, క్రీడలకు అనాదిగా సంబంధం ఉంది.
- పోరాట విద్య, విలువిద్య మొదలైన ప్రాచీనవిద్యలు నాగరకతపెరిగిన కొలది క్రీడలుగా పరిణమించాయి. తెలుగు సాహిత్యంలో కూడా క్రీడల ప్రస్తావన ఉంది.

- ప్రాచీన క్రీడల్లో వేట ఒక క్రీడ
- క్రీడలు స్థిరనిబంధనలతో కూడిన వేడుకలు
- క్రీడలు పలురకాలు
- క్రీడల్లో ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడలు, పౌరక్రీడలు ఆరుబయలు క్రీడలు మొదలైనవి ఉన్నాయి.
- జాతీయ స్థాయిలో క్రీడోత్సవాలు రెండేళ్ళకోసారి జరుగుతాయి.
- నాలుగేండ్లకోసారి ఆసియా క్రీడలు, ఒలంపిక్ క్రీడలు జరుపుతారు.
- ఒలింపిక్ పోటీలు ప్రాచీన గ్రీస్ దేశంలో ప్రారంభమయ్యాయి.
- ఆధునిక క్రీడల్లో బంతి ఆటలు, బల్ల ఆటలు, క్షేత్రక్రీడలు, బలక్రీడలు, గురి క్రీడలు, జలక్రీడలు, హిమక్రీడలు, శకటక్రీడలు, అశ్వక్రీడలు, స్వల్ప స్థల క్రీడలు మొదలైనవి ఉన్నాయి.
- రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రోత్సహమిస్తున్నాయి.
- కరణం మల్లేశ్వరి, గోపీచంద్, కోనేరు హంపి మొదలగువారు మన రాష్ట్ర మేటి క్రీడాకారులు.

## 18.08 పాఠగత వ్యాకరణం

**అ) సంధులు**

శాఖోపశాఖలు - శాఖా + ఉపశాఖలు - గుణసంధి

అక్కాంచన - ఆ + కాంచన - త్రికసంధి

ప్రత్యేక - ప్రతి + ఏక - యణాదేశసంధి

ప్రజాదరణ ప్రజా + ఆదరణ - సవర్ణదీర్ఘసంధి

నాలుగేండ్లు - నాలుగు + ఏండ్లు - ఉత్వసంధి

క్రీడోత్సవము - క్రీడా + ఉత్సవము - గుణసంధి

క్రీడేతర -క్రీడ + ఇతర - గుణసంధి

మొట్టమొదట - మొదట+ మొదట - ఆమ్రేడిత సంధి

ప్రథమాంధ్రుడు - ప్రథమ + ఆంధ్రుడు - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

సంఘజీవితం - సంఘం యొక్క జీవితం - షష్ఠీతత్పురుష సమాసం

ఆత్మ రక్షణ - ఆత్మ కొఱకు రక్షణ - తృతీయా తత్పురుష సమాసం

విలువిద్య - విల్లుతోడి విద్య - సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

బలపరాక్రమాలు - బలము, పరాక్రమమును - ద్వంద్వ సమాసం

వన్యమృగాలు - వన్యములైన మృగాలు - విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం

ఆదిపర్వము - ఆదియైన పర్వము - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

**ఇ) జాతీయాలు**

బ్రతికి బయట పడుట - ఆపదను తప్పించుకొనుట

రాణించుట - పదిమందిలో గుర్తింపుపొందుట

పెనవేసుకొనుట - ఒకదానికొకటి అల్లుకుపోవుట

గర్వకారణం - గర్వించదగిన విషయం

| | | |
|---|---|---|
| **ఈ) ప్రకృతులు** | - | **వికృతులు** |
| గర్వం | - | గరువము |
| విద్య | - | విద్దె |
| పథకము | - | పదకము |

**ఉ) వ్యతిరేకార్థ బోధక పదాలు**

| | | |
|---|---|---|
| ప్రాచీన | - | ఆధునిక |
| అవశ్యకము | - | అనావశ్యకము |
| నాగరకత | - | అనాగరకత |
| శత్రువు | - | మిత్రుడు |
| స్థిరము | - | అస్థిరము |
| స్వకీయము | - | పరకీయము |
| ముఖ్యము | - | అముఖ్యము |
| ప్రతిష్ఠ | - | అప్రతిష్ఠ |

## 18.09 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1 ఆది మానవులకాలంలో క్రీడలు ఎందుకు ప్రారంభింపబడ్డాయి.

2 క్రీడలు అందలి రకాలను పేర్కొని జానపద క్రీడలను రెండింటిని పేర్కొనండి.

3 నీడపట్టులాటలు అంటే ఏమిటి? రెండు ఉదాహరణల నివ్వండి.

4 క్రీడల్లో ట్రాఫిక్ అండ్ ఫీల్డ్ స్పోర్ట్స్-అంటే ఏమిటి? రెండు ఉదాహరణల నివ్వండి.

5 ఒలింపిక్ క్రీడలు ఎప్పుడు, ఎక్కడ ప్రారంభింపబడ్డాయి? వాటి ఉద్దేశం ఏమిటి?

6 ఒలింపిక్ చిహ్నము యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

7 ఒలింపిక్ [illegible] ప్రధాన లక్ష్యం ఏమిటి? అవి ఎన్ని సంవత్సరాలకొకసారి జరుగుతాయి.

8 అధునిక క్రీడలు అంటే ఏమిటి?వీటిని స్వరూప, స్వభావాలను బట్టి ఎన్ని రకాలుగా విభజింపవచ్చు.

9 హిమ క్రీడల గురించి రాయండి.

10 క్షేత్ర క్రీడల గురించి రాయండి.

11 క్రీడలలో పాల్గొనే మన రాష్ట్ర ఆటగాళ్ళ పేర్లు కొన్ని రాయండి.

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1 క్రీడల వల్ల కలిగే లాభాల గురించి రాయండి.

2 సంఘ జీవితానికి, క్రీడలకు అవినాభావ సంబంధం వుందని వివరించండి.

3 తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా భారతంలో క్రీడల స్థానాన్ని వివరించండి.

4 క్రీడలు అందలి రకాల గురించి వివరిస్తూ, ఏదేని ఒక క్రీడను గురించి రాయండి.

5 ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడల్లో భారతదేశం సాధించిన విజయాలను పేర్కొనండి.

6 ఆరు బయట క్రీడలు అంటే ఏమిటి? ఉదాహరణల నివ్వండి.

7 పార క్రీడలన్నీ కూడా మొదట జానపదక్రీడలని వివరించండి.

8 ఒలింపిక్ క్రీడల గురించి రాయండి.

9 ఒలింపిక్ చిహ్నము గురించి వివరంగా రాయండి.

10 ఒలింపిక్ పోటీల్లో భారతీయులు సాధించిన ఫలితాలు రాయండి.

11 ఆధునిక క్రీడలు ఎన్ని రకాలు? వాటిని వివరంగా రాయండి.

12 క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేస్తున్న పనులు వివరించండి.

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి పంద మాటల్లో సమాధానం రాయండి.**

- తెలుగు సాహిత్యంలో వర్ణించిన క్రీడా వినోదాల గురించి పేర్కొనండి.

- క్రీడల్లోని రకాలు పేర్కొని, మీకు తెల్సిన రెండు రకాల క్రీడల నియమాలు గురించి రాయండి.

**ఈ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠ్యాంశం ఆధారంగా పూరించండి.**

1. సంఘజీవనానికి, క్రీడలకు అనాదిగా .......................... సంబంధం ఉంది.
2. తెలుగు ..........................ప్రముఖంగా వినబడే ఆట చిరుతనగోడు
3. పాశ్చాత్యులకు .......................... క్రీడ అయిన క్రికెట్టు
4. ఈనాడు క్రీడలు స్థిర .......................... కూడిన వేడుకలుగ మారిపోయాయి.
5. ప్రాచీన కాలంలో రాజులకు మంత్రులకు ..........................గా చదరంగం విశ్వవ్యాప్తమైంది.
6. అంతర్జాతీయ.......................... పెంపొందించుట ఆధునిక ఒలంపిక్ క్రీడల లక్ష్యం.
7. బల్లపై ఆడే ఆటలను స్థూలంగా .......................... గేమ్స్ అంటారు.
8. ప్రభుత్వాలు ఆటలకు .......................... ఇస్తున్నాయి.
9. అంతర్జాతీయస్థాయిలో రాణించిన వ్యక్తులకు .......................... అవార్డును ఇచ్చి పురస్కరిస్తోంది.
10. భారతదేశానికి మొదటి ఒలంపిక్ పతకం సంపాదించింది..........................

**ఉ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. కోనేరు హంపి నైపుణ్యం సాధించిన ఆట...................... (చదరంగం / క్రికెట్టు)
2. ఆహార సంపాదనకు నేత్రవిద్యలు వంటివి .......................... (అవసరంకాదు / అవసరమయ్యాయి)
3. పాశ్చాత్యుల క్రికెట్టు ...................... క్రీడ (విదేశీ / జాతీయ)

4. లక్ష్యఛేదన ప్రాధాన్యతగల ఆట ..........................(బరువులెత్తుట / విలువిద్య)

5. హిమక్రీడలనగా .......................... (మంచుగడ్డపై ఆడుక్రీడలు / జలంలో ఆడుక్రీడలు)

**ఊ) కింది పదాలకు అర్థాలు రాయండి.**

1. సౌభ్రాతృత్వము: ..........................................................................................

2. తొలగిపోవుట: ..........................................................................................

**ఋ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

[illegible] ..........................................................................................

సౌభ్రాతృత్వము : ..........................................................................................

బైటపడుట : ..........................................................................................

నిస్సంశయము : ..........................................................................................

**ౠ) కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసాల పేర్లు తెల్పండి.**

సంఘజీవితం : ..........................................................................................

వన్యమృగాలు : ..........................................................................................

బలపరాక్రమాలు : ..........................................................................................

తెలుగుసాహిత్యం : ..........................................................................................

మానవచరిత్ర : ..........................................................................................

ఆదిపర్వం : ..........................................................................................

పాండునందనులు: ..........................................................................................

వినోద క్రీడ : ..........................................................................................

స్వర్ణపతకము : ..........................................................................................

**ఎ) కింది పదాల్లోని సంధులు విడదీయండి. సంధిపేరు రాయండి.**

శాఖోపశాఖలు: ..........................................................................................

అవసరమైనాయి: ..........................................................................................

బహిరంగణము: ........................................................................

నాలుగేండ్లు: ........................................................................

ప్రథమాంధ్రుడు: ........................................................................

అక్కాంచనము: ........................................................................

నూతంబడియె: ........................................................................

ప్రజాదరణ: ........................................................................

క్రీడోత్సవాలు: ........................................................................

**ఏ) కింది వాక్యాలను విడదీసి రెండేసి వాక్యాలుగా రాయండి.**

- క్రీడలు సమైక్యతను, మైత్రీనిర్మాణానికి సాధనాలు.

సమాధానం : ........................................................................

........................................................................

• ఓ ప్రత్యేక ప్రాంతానికి లేదా ఓ ప్రత్యేక సమాజానికి స్వకీయాలైన క్రీడలు జానపదక్రీడలు

సమాధానం : ........................................................................

........................................................................

• స్కూలుస్థాయి నుండి జాతీయస్థాయి వరకు క్రీడోత్సవాలు జరుగుతున్నాయి.

సమాధానం : ........................................................................

........................................................................

**ఐ) కింది వాక్యాలను కోరిన విధంగా మార్చి రాయండి.**

• జపాను వారు ఆటల్లో బాగా రాణిస్తున్నారు. (ప్రశ్నవాక్యం)

సమాధానం : ........................................................................

• ప్రాచీన క్రీడలు వినోదక్రీడలు ఆడేవారు రాజులు (వాక్యం సరిచేసి రాయండి)

సమాధానం : ........................................................................

• సువిశాల ప్రదేశంలో ఆడే ఆటలు కూడా ఉన్నాయి. (ఆటలు అనే పదాన్ని వాక్యం మొదటచేర్చి తిరిగి వాక్యం-రాయండి)

సమాధానం : ........................................................................

- ఆధునిక క్రీడలు అనేకాలు (క్రియా సహిత వాక్యం)

సమాధానం : ..........................................................................................

- ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడలకు విశాలమైన స్థలం కావాలి (ప్రశ్నావాక్యం)

సమాధానం : ..........................................................................................

**ఒ) కింది రెండేసి వాక్యాలను మార్చి ఒకే వాక్యంగా రాయండి.**

- ప్రాచీన కాలంలో రాజులకు వినోద క్రీడ చదరంగం

  ప్రాచీనకాలంలో మంత్రులకు వినోద క్రీడ చదరంగం

సమాధానం : ..........................................................................................

- జాతీయ క్రీడోత్సవాలు రెండేళ్ళకోమారు జరుగుతాయి.

  ఆసియా క్రీడోత్సవాలు నాలుగేళ్ళకోమారు జరుగుతాయి.

సమాధానం : ..........................................................................................

- ఒలంపిక్ క్రీడాకారులు జూస్ దేవుని ముందు ప్రమాణం చేసేవారు.

  ఒలంపిక్ క్రీడాకారులు జూస్ దేవుని ముందు ప్రార్థన చేసేవారు.

సమాధానం : ..........................................................................................

**ఓ) కింద సూచించిన వ్యాకరణ పారిభాషిక పదాలను వివరించండి.**

- పరోక్ష అనుకరణ వాక్యం

సమాధానం : ..........................................................................................

- విసర్గ

సమాధానం : ..........................................................................................

- ఔపవిభక్తికాలు

సమాధానం : ..........................................................................................

- మహద్వాచకము

సమాధానం : ..........................................................................................

- బహువచనము

సమాధానం : ..........................................................................................

- యణ్ణులు

సమాధానం : ..................................................................................................

**బి) కింది అలంకారాలకు లక్షణం రాసి ఓ ఉదాహరణ ఇవ్వండి.**

- అనుప్రాసాలంకారం

సమాధానం : ..................................................................................................

- రూపకాలంకారం

సమాధానం : ..................................................................................................

..................................................................................................

..................................................................................................

పాఠం - 19

# 19.0 ప్రహ్లాదచరిత్రము

- బమ్మెర పోతన

## 19.01 భూమిక

భారతీయులకు భారతం, భాగవతం, రామాయణం పవిత్రగ్రంథాలు. తెలుగులో పద్యకవిత అక్షర రమ్యంగా నన్నయభట్టు [illegible] పోతన [illegible] చక్కగా [illegible]

## 19.02 కవి పరిచయం

ప్రహ్లాదచరిత్రము పోతన రచించిన 'శ్రీమన్ ఆంధ్ర మహాభాగవతం సప్తమస్కంధం' లోనిది.

పోతన 15వ శతాబ్దానికి చెందినవాడు. ఈయన తల్లి లక్కమాంబ, తండ్రి కేసన. పోతనకు 'సహజకవి' అనే బిరుదు ఉంది. ఈయన రాసిన భాగవతానికున్నంత ప్రచారం తెలుగులో మరే గ్రంథానికీ లేదు. ఈ గ్రంథం పండిత పామర జనులను రంజింపజేస్తుంది. ఈయన ఇతర రచనలు 'భోగినీ దండకము', 'వీరభద్రవిజయము'.

ప్రహ్లాదుడు రాక్షస రాజైన హిరణ్యకశిపుని కుమారుడు. తండ్రి ప్రహ్లాదుని విద్యాభ్యాసాన్ని గూర్చి పడిన తపన, ప్రహ్లాదుడు చదివిన తీరు చక్కగా ఇందులో వివరించబడింది.

## 19.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు...

- హిరణ్యకశిపుడు తన కుమారుడు ప్రహ్లాదుని చదువుపై తీసుకున్న శ్రద్ధను మెచ్చుకుంటారు.
- చదువువల్ల కల్గే లాభాలను గ్రహిస్తారు.
- తాము ఆశించిన విధంగా బిడ్డలు చదువకపోతే తల్లిదండ్రులు పొందే ఆవేదనను గ్రహిస్తారు.
- తమ పిల్లలెలా చదువుతున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలనే సందేశాన్ని గ్రహిస్తారు.
- ప్రహ్లాదుడు తాను నమ్మిన సత్యాన్ని తండ్రికి ఇష్టము లేకపోయినా దాన్నే అనుసరించాడని గ్రహిస్తారు.
- పద్యాలను అర్థయుక్తంగా చదువ గలుగుతారు.
- పద్యాల్లో సౌందర్యాన్ని, భక్తి భావాన్ని ప్రశంసిస్తారు.

## 19.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| జనకులు | ఉత్సంగాగ్రము | వీక్షించుట |
| పోషించుట | జనితశ్రమతాప | సార్థముగ |
| వివేకచతురత | సంశోషణములు | ఉత్కర్షము |
| ఆర్యులు | కర్ణయుగళము | వాంఛ |
| అంధప్రక్రియ | సద్భాషణములు | పఠించుట |
| ఇంచుక | తనయులు | అన్యము |
| కారుణ్యచిత్తులు | కంటకము | పక్షము |
| మనోబంధులు | అన | చోద్యము |
| పగిది | పెక్కుమార్లు | శోధించుట |
| ఆక్షేపించుట | అనర్గళము | భాషించుట |
| మిథ్య | ఆటపట్టు | దక్షులు |

## 19.05 మూలపాఠం-1

జనకుల్ = తండ్రులు
పోషింతురు = పెంచిపెద్దచేస్తారు.
మిత్రత్వంబున = స్నేహపూర్వకంగా
దురిత +ఉన్మేషంబు = పాపముల వికాసం (విజృంభణం)
సౌజన్య రత్నాకరున్ = సముద్రమంతటి సౌజన్యమూర్తిని, మంచితనం కలవానిని
నెగులున్ + పొందింప = బాధపెట్టగా
ఎట్లోర్చెనో = ఏ విధంగా సహించాడో!

శా. పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్ధిసెప్పి దురితోన్మేషంబు వారింతు రే
శత్రుత్వంబుఁ దలంప రెట్టియెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోకపవిత్రుఁ దండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో! 1

అజ్ఞుండు = జ్ఞానహీనుడు
వివేకచతురత = మంచేదో, చెడేదో తెలుసుకునే నేర్పు
ఆర్యులు = పూజ్యులు
అంధప్రక్రియ = గుడ్డివానిపద్ధతిలో

క. చదువనివాఁ డజ్ఞుం డగుఁ
జదివిన సదసద్వివేక చతురత కలుగుం
జదువఁగ వలయును జనులకుఁ
జదివించెద నార్యులొద్దఁ జదువుము తండ్రీ! 2

అస్మత్ప్రతాపక్రియాగంధము = నా శౌర్యపద్ధతియొక్క వాసన
ఇంచుక = కొంచెమైనా
కారుణ్యచిత్తులు = జాలిగల మనసున్నవారు
మనోబంధులు = మనస్సునకు సంబంధించిన చుట్టాలు (ఆత్మీయులు)
నీతికుశలుని = నీతిశాస్త్రపారంగతుని

శా. అంధప్రక్రియ నుండు రాడు పలుకం డస్మత్ప్రతాపక్రియా
గంధం బించుక లేదు మీరు గురువుల్ కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం బాటించి యీ బాలకున్
గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం గాఁ జేసి రక్షింపరే! 3

క. ఏ పగిది వారు సెప్పిన
నా పగిదిం జదువుఁగాని యట్టిట్టని యా
క్షేపింపఁడు తా నన్నియు
రూపించిన మిథ్య లని నిరూఢ మనీషన్. 4

పగిది = విధంగా
అట్టిట్టని = అలా యిలా అని
ఆక్షేపింపడు = అడ్డుచెప్పడు
రూపించిన = ఋజువు చేసిన
మిథ్యలని = అసత్యములని
నిరూఢమనీష = దృఢమైన ప్రతిభలో

శా. ఉత్సాహ ప్రభు మంత్రశక్తి యుత మై యుద్యోగ సంరూఢ సం
వి త్సంపన్నుఁడ వైతివే? చదివితే వేదంబులున్ శాస్త్రముల్?
వత్సా! ర మ్మని చేరఁ జీరి కొడుకున్ వాత్సల్య సంపూర్ణుఁ డై
యుత్సంగాగ్రముఁ జేర్చి దానవవిభుం డుత్కంఠ దీపింపఁగన్. 5

ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము అను ఈ మూటిని శక్తిత్రయమంటారు.
ఉద్యోగ సంరూఢ సంవిత్ సంపన్నుడు = ప్రయత్నమునందు స్పష్టపడిన పాండిత్య గలవాడు
వత్సా! = కొడుకా!
చేరన్చీరి = దగ్గరకుపిలిచి
ఉత్సంగాగ్రము = తొడమీద
దానవవిభుడు = రాక్షసరాజు
ఉత్కంఠ = కుతూహలం

క. అనుదిన సంతోషణములు
జనిత శ్రమ తాప దుఃఖ సంశోషణముల్
తనయుల సంభాషణములు
జనకులకుం గర్ణయుగళ సద్భూషణముల్ 6

అనుదినం = నిత్యం
జనితశ్రమతాప = అలసటవలన పుట్టిన బాధ
సంశోషణములు = తప్పింపజేయునవి
తనయుల = కుమారుల
సంభాషణములు = మాటలు
కర్ణయుగళ = రెండుచెవులకు
సద్భూషణములు = మంచివిలువైన నగలు

## పాఠగత ప్రశ్నలు -1

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. భాగవతంలోని భాగాలు ( )

అ) కాండలు ఆ)పర్వాలు ఇ)స్కంధాలు ఈ)అంకాలు

2. 'చదివితే వేదంబులున్'అన్నది ( . )

అ)ప్రహ్లాదుడు ఆ)హిరణ్యకశిపుడు ఇ)చండామార్కులు ఈ)పోతన

3. తండ్రి చెవులకు విందునిచ్చేని ( )

అ)పుత్రుల మాటలు ఆ)పాటలు ఇ)కోతలు ఈ)సంభాషణములు

4. సదసద్వివేక చతురత కలిగేది ( )

అ) మాటలవలన ఆ)లోకానుభవంవలన ఇ)చదువుల వలన ఈ)అదృష్టంవలన

5. కారుణ్యచిత్తులైనవారు. ( )

అ) గురువులు ఆ)ప్రహ్లాదుడు ఇ)హిరణ్యకశిపుడు ఈ)పోతన

జవాబులు : 1-ఇ, 2-అ, 3-అ, 4-ఇ, 5-అ.

## 19.06 మూలపాఠం -2

తనయుడు = కుమారుడు
దానవభర్త = రాక్షసరాజగు
హిరణ్యకశ్యపుడు
కంటకము = ముల్లు
అనవరతము = ఎల్లప్పుడు
దండనమున = శిక్షించుట వేళ
రాక్షస కులాంతకుడు = రాక్షస వంశాన్ని
నిర్మూలించేవాడు
దాయుట = దగ్గరగుట(స్వాధీనుడవటం)

చ. తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్య చం
దనవనమందుఁ గంటకయుత క్షితిజాతముభంగిఁ బుట్టినాఁ
డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండ దం
డనమునఁ గాని శిక్షలకు డాయఁడు పట్టఁడు కొట్టఁ దుద్ధతిన్. 7

వ. హిరణ్యకశిపునితో అంతట గురువు లిట్లు పలికిరి. 8

పాపని = బాలకుని
ఆన = ఒట్టు
దండింతుము = శిక్షిస్తాము
దనుజకుంజర = రాక్షసులలో
ఏనుగువంటివాడా, రాక్షసశ్రేష్ఠుడా! అని అర్థం

క. నీ పాపనిఁ జదివించెద
నీ పాదము లాన యింక నిపుణతతోడం
గోపింతుము దండింతుము
కోపింపకుమయ్య! దనుజకుంజర వింటే! 9

భార్గవనందనుడు = భార్గవుని కుమారుడు,
రాక్షసగురువైన శుక్రాచార్యుని కొడుకు
పెక్కుమారులు = అనేకపర్యాయాలు
వర్గత్రితయము = ధర్మార్థ కామములను
మూడు
అవర్గళంగా = అడ్డులేకుండా, ధారాళంగా
నరేంద్రా = రాజా

క. భార్గవనందనుఁ డతనికి
మార్గము సెడకుండఁ బెక్కుమారులు నిచ్చల్
వర్గ త్రితయముఁ జెప్పె న
నర్గళ మగు మతివిశేష మమర నరేంద్రా! 10

ఉ. త్రిప్పకు మన్న! మా మతము దీర్ఘములైన త్రివర్గపాఠముల్
దప్పకు మన్న! నేఁడు మన దైత్యవరేణ్యుని మ్రోల నేము మున్
చెప్పినరీతి గాని మఱి సెప్పకు మన్న విరోధి నీతులన్
విప్పకు మన్న! దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థ జాలముల్. 11

త్రివర్గ పాఠముల్ = ధర్మార్థకామములను మూడింటిని గూర్చి బోధ
దైత్యులు = దానవులు
వరేణ్యుడు = శ్రేష్ఠుడు
మ్రోల = ముందు
విరోధి = శత్రువు
కారుణ్యము = దయ

తే. వినయ కారుణ్య బుద్ధివివేక లక్ష
ణాది గుణముల కాట పట్టయిన వాని
శిష్యు బుధలోక సంభావ్యుఁజేరి గురుడు
ముందరికిఁద్రొబ్బి తండ్రికి మొక్కు మనుచు. 12

ఆటపట్టు = నిలయము
బుధలోక = విద్వాంసులు
సంభావ్య = గౌరవింపదగిన
ముందరికి [illegible] = ముందుకు త్రోసి

క. శిక్షించితి మన్యము లగు
పక్షంబులు మాని నీతిపారగు డయ్యెన్
రక్షోవంశాధీశ్వర! వీక్షింపుము
నీ కుమారు విద్యాబలమున్! 13

రక్షోవంశ+అధి+ఈశ్వరా -రాక్షసరాజా
వీక్షింపు = చూడు
అన్యము = ఇతరము
పక్షము = పక్షాన, వైపు
శిక్షించితిమి = విద్యనేర్పినాము
నీతిపారగుడు = న్యాయము సాంతం తెలిసినవాడు
శిక్ష = విద్య

## పాఠగత ప్రశ్నలు -2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. హిరణ్యకశిపుడు ప్రహ్లాదునిపై కోపించిన కారణం ( )

అ) పద్యం చెప్పనందుకు ఆ)మాట్లాడనందుకు

ఇ)విష్ణువుని స్తుతించినందుకు ఈ)తప్పులు చెప్పినందుకు

2. ప్రహ్లాదునికి వర్గత్రితయము చెప్పినది ఎవరు? ( )

అ) గురువులు ఆ)హిరణ్యకశిపుడు ఇ)లీలావతి ఈ)శుక్రుడు

3. దైత్యవరేణ్యుడు ఎవరు? ( )

అ)ప్రహ్లాదుడు ఆ)చండామార్కులు ఇ)హిరణ్యకశిపుడు ఈ)శుక్రాచార్యుడు

4. వివేకలక్షణాది గుణముల కాటపట్టయిన వారు ( )

అ)ప్రహ్లాదుడు ఆ) హిరణ్యకశిపుడు ఇ)చండామార్కులు ఈ)శుక్రుడు

5. ప్రహ్లాదచరిత్రము పాఠంలో శిక్ష అనే పదానికి అర్థం ( )

అ) దండన ఆ)విద్య ఇ)బోధ ఈ)నీతి

**జవాబులు :** 1-ఇ, 2-అ, 3-ఇ, 4-అ, 5-ఆ.

## 19.07 మూలపాఠం -3

*సార్థముగ = అర్థంతో*
*జ్ఞ = తెలిసిన*
*చోద్యము = వింత*
*శోధించుట = పరిశోధించుట, వెదుకుట*
*సంవేద్య అంశములు = నేర్చుకొన్న విషయాలు*
*స + అర్థము = అర్థసహితముగా భాషించుట, మాట్లాడుట*

శా. చోద్యం బయ్యెడు నింతకాల మరిగెన్ శోధించి యే మేమి సం
వేద్యాంశంబులు సెప్పిరో? గురువులే వెంటం బఠింపించిరో?
విద్యాసార మెఱుంగఁ గోరెద భవ ద్విజ్ఞాత శాస్త్రంబులోఁ
బద్యం బొక్కటి చెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా! 14

*దైత్య + అర్భకులు = రాక్షసుల శిశువులు*
*ఉత్కర్షము = పాండిత్యం, గొప్పతనం*
*వాంఛ = కోరిక*
*దక్షులు = ప్రజ్ఞగలవారు*
*భవదీయ +ఉత్కర్ష = నీ శ్రేష్ఠత్వము*
*ప్రియనందనుడు = ఇష్టమైన కుమారుడు*

శా. నిన్నున్ మెచ్చరు నీతిపాఠ మహిమ న్నీ తోడి దైత్యార్భకుల్
గన్నా రన్నియుఁ జెప్ప నేర్తురుగదా! గ్రంథార్థముల్ దక్షు లై
యున్నా! యెన్నడు నీవు నీతిమతి వౌ దంచున్ మహావాంఛతో
నున్నాఁడ న్ననుఁ గన్న తండ్రి! భవదీయోత్కర్షముం జూపవే? 15

వ. అనిన కన్న తండ్రికి ప్రియనందనుడైన ప్రహ్లాదుడిట్లనియె. 16

*ధర్మార్థముఖరశాస్త్రములు = ధర్మము, అర్థము అనెడు పురుషార్థములు ధ్వనించే సూత్రగ్రంథాలు*
*మర్మము = గుట్టు, రహస్యము*

క. చదివించిరి నను గురువులు,
చదివితి ధర్మార్థముఖర శాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు,
చదువులలో మర్మమెల్లఁ జదివితి దండ్రీ! 17

## పాఠాంత ప్రశ్నలు -3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1.పద్యంచెప్పి తాత్పర్యం చెప్పమని ప్రహ్లాదుని కోరినది ( )

అ) హిరణ్యకశిపుడు ఆ)ప్రహ్లాదుడు ఇ)చండామార్కులు ఈ)రాజభటులు

2. దైత్యులు అంటే ( )

అ) దేవతలు ఆ)సురలు ఇ)రాక్షసులు ఈ)గంధర్వులు

3. శోధించుట అంటే ( )

అ)తినుట ఆ)శోషపడుట ఇ)శ్రమించుట ఈ)వెదుకుట

4. 'మహావాంఛ' ఏ సమాసం ( )

అ) కర్మధారయం ఆ)బహువ్రీహి ఇ)ద్వంద్వం ఈ)ద్విగువు

5.వేద్య అంశాలు అనే రెండుపదాలు కల్పిరాస్తే ( )

అ) వేద్యంశాలు ఆ)వేద్యాంశాలు ఇ)వేద్యోంశలు ఈ)వేద్య అంశాలు

సమాధానాలు : 1-అ, 2-ఇ, 3-ఈ, 4-అ, 5-ఆ.

## 19.08 తాత్పర్యాలు - కీలక భావనలు

1. లోకంలో పిల్లలు చదివినా చదవకున్నా తండ్రులు కూడు, గుడ్డ పెట్టి పోషిస్తారు. మంచి మాటలతో స్నేహపూర్వకంగా బుద్ధిచెప్తారు. కాని శత్రుత్వం పెంచుకోరు. బుద్ధిమంతుడు, సౌజన్యమూర్తి, లోకపవిత్రుడుగా ప్రశంసింప బడుతున్న ప్రహ్లాదుణ్ణి తండ్రి ఎందుకలా హింసిస్తున్నాడు?

2. చదువుకోని వాణ్ణి అజ్ఞానుడంటారు. చదవడంవల్ల మంచేదో, చెడేదో తెలుసుకునే వివేచనాగుణం కలుగుతుంది. జనులచే బుద్ధిమంతుడనిపించుకోవడానికి చదవాలి. అందుకని నిన్ను నేను గురువు వద్ద చదివిస్తాను చదువుకో నాయనా! అన్నాడు.

3. అజ్ఞానమనే అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న ఈ బాలుడు ఎవరిదగ్గరకూ రాడు. ఎవరితోనూ పలుకడు. నాకున్న ధైర్యసాహసాలు కొద్దిగా కూడా వీనికి లేవు. మీరు చదువునేర్పే గురువులు. పెద్దలు. మా మీద దయ గలిగిన మీరు గ్రంథాలు చదివించి నీతిమంతునిగా వీణ్ణి తీర్చిదిద్ది రక్షించండని ప్రాధేయపడ్డాడు.

4. గురువు లేవిధంగా చెప్తే విద్యార్థులా విధంగానే చదువుకుంటారు. కాని అది కాదు ఇది అని ఆక్షేపించరు. కన్పించేవన్నీ భ్రమలని దృఢచిత్తంతో ఉన్నాడీ బాలుడు.

5. ఉత్సాహంతో గురుకులాన్నుండి వచ్చిన కుమారుని చూచి 'కొడుకా! ఇటురా, నాతొడ మీద కూర్చో! యువరాజుకు కావలసిన శస్త్రాస్త్రవిద్యలన్నీ నేర్చుకున్నావా? వేదాలు చదువుకున్నావా? అని ప్రేమతో కొడుకును చేరదీసి కుతూహలంతో అడుగసాగాడు.

6. నిత్యం సంతోషాన్ని కలిగించేవి, శ్రమపడడం వలన కలిగే తాపాన్ని, దుఃఖాన్ని, అలసటను పోగొట్టేవి పిల్లల మాటలు. అవే తల్లిదండ్రుల చెవులకు నిజమైన ఆభరణాలు.

7. ఈ బాలకుడు హిరణ్యకశిపునకు శత్రువు. రాక్షస వంశమనే చందనవనంలో ముళ్ళపొదవలె పుట్టాడు. రాక్షస కులాంతకుడైన విష్ణువును నిరంతరము స్తుతిస్తున్నాడు. ఇలాంటి వానిని దండించక తప్పదు. పట్టుకొని కొట్టండి. కఠినంగా శిక్షించండి అప్పుడు కాని లొంగడు అని శాసించాడు.

8. అంతట హిరణ్యకశిపునితో గురువులిట్లు పలికిరి.

9. రాజా! నీ బాలుణ్ణి చక్కగా చదివిస్తాము. మీ పాదాల మీద ప్రమాణంచేసి చెప్తున్నాము. జాగ్రత్తగా దారికితెస్తాము. కోపించి దండిస్తాము. మాపై కోపించకయ్యా! రాక్షసరాజా! (అని బాలుణ్ణి తీసుకొని తిరిగి గురుకులానికి వెళ్ళారు.)

10. భార్గవనందనులు ప్రహ్లాదునికి క్రమము తప్పకుండా, వర్గత్రితయము అనర్గళంగా బోధించారు.

11. ప్రహ్లాదా! నీ విద్యాభ్యాసము పూర్తయింది. మీ తండ్రి సమక్షంలో మేమిన్నాళ్ళుగా ఏమి బోధించామో అదే చెప్పు. మరో విషయాన్ని మాట్లాడకు. మీ తండ్రికి విరోధియైన విష్ణువు పేరెత్తకు మన్నారు.

12. మరల చండామార్కులు ప్రహ్లాదుని గురుకులాన్నుండి తీసుకొని వచ్చారు. విద్యావినయ సంపన్నుడు, కారుణ్యమూర్తి, సుగుణాల కాటపట్టైన బాలుని తండ్రి ముందుకు త్రోసి నమస్కరించమన్నారు.

13. ఓ రాక్షసరాజా! మంచి శిక్షణతో నీ కుమారునికి విద్యాబుద్ధులు నేర్పాము. ఈ బాలుని విద్యాబలాన్ని పరీక్షించమని విన్నవించారు.

14. నాయనా! ప్రహ్లాదా! నిను చూచి ఎంతకాలమైంది? ఏది యిన్నాళ్ళుగా మీ గురువులేమేమి నీచేత చదివించారో నాకు వినాలనుంది. ఏదైనా ఒక పద్యం చదివి, దాని తాత్పర్యాన్ని వివరించి చెప్పవయ్యా! అన్నాడు.

15. నీవు చక్కగా చదువుకోకుంటే నిన్నెవరు మెచ్చుకోరు. నీ తోటివారంతా గ్రంథార్థాలను చక్కగా చదువుతుంటే, నీవెప్పుడలా చదివి నాకు వినిపిస్తావో అని నా మనసువ్విళ్ళూరుతున్నది. త్వరగా నా కోరిక తీర్చవా! నాయనా!

16. తనను కన్న తండ్రియైన హిరణ్యకశిపునితో ప్రియమైన కుమారుడు ఈ విధంగా అన్నాడు.

17. నన్ను గురువులు చదివించారు. ఎన్నో ముఖ్యమైన శాస్త్రాలు చాలా చదివాను. చదువుల లోని రహస్యమంతా చదివాను. (అని ప్రహ్లాదుడు తండ్రితో అన్నాడు)

## 19.09 కొన్ని పద్యాలకు ప్రతిపదార్థాలు

శా. *పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్*
*మిత్రత్వంబున బుద్ధిసెప్పి దురితోన్మేషంబు వారింతు రే*
*శత్రుత్వంబుఁ దలంప రెట్టియెడ నా సౌజన్య రత్నాకరున్*
*బుత్రున్ లోకపవిత్రుఁ దండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో!*

పుత్రుల్ - కుమారులు (కొడుకులు)
నేర్చిన నేర్వకున్న - నేర్చినా, నేర్వకున్నా (చదివినా చదువకున్నా)
జనకుల్ - తండ్రులు

ఎల్లప్పుడున్ - ఎల్లకాలమూ
పోషింతురు - పోషిస్తారు
మైత్రత్వంబున - స్నేహంతో
బుద్ధి చెప్పి - మంచి మాటలు చెప్పి
దురిత ఉన్మేషంబు - పాపాల పెరుగుదలను
వారింతురు - ఆపుతారు, నిరోధిస్తారు
ఏ + ఏవిధమైన
శత్రుత్వంబున్ - శత్రుభావాన్ని
తలంపరు - తలపోయరు
ఎట్టియెడన్ - ఏ విధంగా కూడా
సౌజన్య రత్నాకరున్ - మంచితనంలో సముద్రునివంటివాడైన
పుత్రున్ - కుమారుడిని (ప్రహ్లాదుణ్ణి)
లోకపవిత్రున్ - అన్ని లోకాల్లోనే పవిత్రుడైనవానిని
తండ్రి - జనకుడు (ఆ హిరణ్యకశిపుడు)
నెగులంబొందింపన్ - బాధపెట్టటానికి
ఎట్లు ఓర్చెనో - ఏ విధంగా ఓర్చుకున్నాడో! (తండ్రి ఏ విధంగా మనసు రాయి చేసుకున్నాడో?)

శా. *అంధప్రక్రియ నుండు రాడు పలుకం దస్మత్ప్రతాపక్రియా*
*గంధం బించుక లేదు మీరు గురువుల్ కారుణ్యచిత్తుల్ మనో*
*బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం బాటించి యీ బాలకున్*
*గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం గాఁ జేసి రక్షింపరే!*

యీ బాలకున్ - ఈ బాలుడు (ప్రహ్లాదుడు)
అంధప్రక్రియనుండు - గుడ్డివాని వలె ఉంటాడు (మందమతిలాగా ఉన్నాడు)
రాడు - చేరరాడు
అస్మత్ - నాయొక్క
ప్రతాపక్రియా గంధం - శౌర్యము, వీరత్వం యొక్క వాసన (నా వీరత్వం గురించి వివరాలు)
ఇంచుక - కొంచెమైన
లేదు - లేదు
మీరు - తాము
గురువుల్ - గురువులు, ఉపాధ్యాయులు
కారుణ్యచిత్తుల్ - దయగల హృదయంగలవారు, జాలిగల మనస్సున్నవారు
మనోబంధులు - మనస్సునకే చుట్టాలు (ఆత్మీయులు)
మాన్యులు - గౌరవనీయులు
మాకున్ పెద్దలు - మాకందరికీ పెద్దయైనవారు

మముం బాటించి - మా విజ్ఞప్తిని మన్నించి
గ్రంథంబుల్ చదివించి - (పలు) పుస్తకాలు చదివించి
నీతికుశలుంగాన్ చేసి - నీతివేత్తగా తీర్చిదిద్ది
రక్షింపరే - రక్షించండి.

*శా. ఉత్సాహ ప్రభు మంత్రశక్తి యుత మై యుద్యోగ సంరూఢ సం*
*విత్సంపన్నుఁడ వైతివే? చదివితే వేదంబులున్ శాస్త్రముల్?*
*వత్సా! ర మ్మని చేరఁ జీరి కొడుకున్ వాత్సల్య సంపూర్ణుఁ డై*
*యుత్సంగాగ్రముఁ జేర్చి దానవవిభుం డుత్కంఠ దీపింపఁగన్.* 5

వత్సా - కుమారా!
ఉత్సాహ - ఉత్సాహం
ప్రభు - ప్రభుత్వం
మంత్రము - మంత్రము (ఈ మూడింటిని శక్తిత్రయం అంటారు)
శక్తి - అను శక్తుల
యుతమై - కూడినది
ఉద్యోగ - ప్రయత్నమునందు
సంరూఢ - స్పష్టమైన (స్పష్టపడిన)
సంవిత్ - పాండిత్యము
సంపన్నుడు - సంపాదించినవాడివి
ఐతివే - అయ్యావా? (అంటే సంపాదించావా)
వేదంబులున్ - నాల్గు వేదాలను
శాస్త్రంబులున్ - అరుశాస్త్రాలను
చదివితే - చదివావా?
దానవవిభుండు - రాక్షసరాజు (హిరణ్యకశిపుడు)
ఉత్కంఠ - ఆదుర్దాతో
దీపింపగన్ - ప్రకాశించునట్లుగా, కన్పడునట్లుగా
వాత్సల్య సంపూర్ణుడై - దయ, ప్రేమ నిండినవాడై
రమ్మని చేరఁ - దగ్గరికి రమ్మని (కొడుకు)
చీరి - పిల్చి
ఉత్సంగాగ్రమున్ చేర్చి - తొడమీద కూర్చుండబెట్టి (ప్రేమతో తొడపై కూర్చుండబెట్టుకుని)

చ. *తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్య చం*
*దనవనమందుఁ గంటకయుత క్షితిజాతముభంగిఁ బుట్టినాఁ*
*డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండ దం*
*డనమునఁ గాని శిక్షలకు డాయఁడు పట్టుఁడు కొట్టుఁ డుద్ధతిన్.*

**వీడు - ఈ బాలుడు (ప్రహ్లాదుడు)**
**దానవభర్తకు - రాక్షసరాజుకు (హిరణ్యకశిపుడనైన వాకు)**
**తనయుడు, కాదు - కొడుకు కాదు**
**శాత్రువుడు - శత్రువు**
**దైత్య - రాక్షసులను**
చందనవనమందు - గంధపుతోటలందు
[illegible]
క్షితిజాతము - మొక్కలు
భంగిన్ - వలె
పుట్టినాడు - జన్మించినాడు
అనవరతము - ఎల్లప్పుడు
రాక్షసకుల అంతకు - రాక్షసకులానికి శత్రువైన వానిని
ప్రస్తుతి చేయుచుండు - కీర్తిస్తూ ఉంటాడు
దండనమున గాని - దండించుటవలన మాత్రమే
శిక్షలకు - చదువులకు
డాయడు - దగ్గరకు రాడు (లొంగడు)
పట్టుడు - పట్టుకోండి
ఉద్ధతిన్ - తీవ్రంగా
కొట్టుడు - కొట్టండి

ఉ. *త్రిప్పకు మన్న! మా మతము దీర్ఘములైన త్రివర్గపాఠముల్*
*దప్పకు మన్న! నేఁడు మన దైత్యవరేణ్యుని మ్రోల నేము మున్*
*చెప్పినరీతి గాని మఱి సెప్పకు మన్న విరోధి నీతులన్*
*విప్పకు మన్న! దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థ జాలముల్.*

మా మతము - మా యొక్క మంచిమాటలు, మేము చెప్పిన విధాన్ని
త్రిప్పకుము అన్న - తిప్పివేయకు, తలకిందులు చేయకు
దీర్ఘములైన - పొడవైన
త్రివర్గ పాఠముల్ - ధర్మ, అర్థ, కామములు అను త్రివర్గముల యొక్క పాఠాలను

తప్పకుమన్న - తప్పకయ్యా - దాటిపోకయ్యా
నేడు - ఈనాడు
మన చైత్యవరేణ్యుని - మన రాజుగారి
మొల - ముందు
నేము - మేము
మున్ చెప్పినరీతి - ముందుచెప్పిన విధంగా
కాని మఱి చెప్పకుమన్న - మరోవిధంగా చెప్పకుమయ్యా
విరోధి నీతులన్ - (మీ తండ్రికి) శత్రువైన వాని మంచితవాన్ని
దుష్టమగు - దుష్టమైన
విష్ణుచరిత్ర - విష్ణుచరిత్రకు సంబంధించిన
[illegible] వాళ్ళి
చెప్పుమయ్యా [illegible] యునా

•

శా. *చోద్యం బయ్యెడు నింతకాల మరిగెన్ శోధించి యే మేమి సం*
*వేద్యాంశంబులు సెప్పిరో? గురువులే వెంటం బఠింపించిరో?*
*విద్యాసార మెఱుగఁ గోరెద భవ ద్విజ్ఞాత శాస్త్రంబులోఁ*
*బద్యం బొక్కటి చెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భావింపుమా!*

చోద్యంబు అయ్యెడు - ఆశ్చర్యంగొల్పుతోంది
ఇంతకాలము + అరిగెన్ - ఇంతకాలం గడిచింది
శోధించి - వెదికివెదికి
యేమి + ఏమి - ఏమేమి
సంవేద్య + అంశంబులు - మంచిగా నేర్చుకోదగిన విషయాలు
సెప్పిరో - చెప్పినారో?
గురువులు + ఏ - గురువులు ఏ
వెంటన్ - విధంగా
పఠింపించిరో - చదివించారో
భవత్ - నీకు
విజ్ఞత - తెల్సిన
శాస్త్రంబులోన్ - శాస్త్రములో
విద్యాసారము + ఎఱుంగన్ (నీవు నేర్చిన) విద్యలోని పాఠాల్ని తెలుసుకొన
కోరెద - కోరికయుంది
పద్యంబు ఒక్కటి + ఒక పద్యాన్ని

చెప్పి - చదివి
స + అర్థముగన్ - అర్థముతో కూడా
తాత్పర్యంబు - తాత్పర్యాన్ని
భాషింపుమా - చెప్పుమా

*శా. నిన్నున్ మెచ్చరు నీతిపాఠ మహిమ న్నీ తోడి దైత్యార్భకుల్
గన్నా రన్నియుఁ జెప్ప నేర్తురుగదా! గ్రంథార్థముల్ దక్షు లై
యన్నా! యెన్నడు నీవు నీతిమతి వౌ దంచున్ మహావాంఛతో
నున్నాఁడ న్ననుఁ గన్న తండ్రి! భవదీయోత్కర్షముం జూపవే?*

చెప్పనేర్తురు కదా - చెప్తారు కదా
గ్రంథ + అర్థముల్ - పుస్తకాలలోని విషయాల్ని కూడా
దక్షులై - ప్రజ్ఞగలవారై, దీటైన వారై
నీతిపాఠ మహిమన్ - నీతి పాఠాల గొప్పతనాన్ని
నిన్నున్ మెచ్చరు - నిన్ను మెచ్చుకోరు
అన్నా - కుమారా!
నీవు - నీవు
ఎన్నడు - ఏరోజు
నీతిమతివి + ఔదంచు - నీతులన్ని తెలిసినవాడివి అవుతావోయని, (బుద్ధిమంతుడవు తావోయని)
మహావాంఛతోన్ - పెద్ద ఆశతో
ఉన్నాడన్ - ఉన్నాను
ననున్ - నన్ను
కన్నతండ్రి - కన్ననాయనా! (ప్రేమతో కూడిన పిలుపు)
భవదీయ ఉత్కర్షమున్ - నీయొక్క శ్రేష్ఠత్వము (చదువులలో) ను
చూపవే - చూపరాదా! (చూపుమా)

## 19.10 వ్యాఖ్య - విశేషాంశాలు

చదువుల 'లో'మర్మం అంటే చదువులలో లోతుగా ఉండే మర్మం/రహస్యం అని అర్థం. ప్రహ్లాదుడు చదువులను మథించి, అన్వేషించి వాటిలో దాగి ఉన్న రహస్యాలను, గూఢార్థాలను కూడా గ్రహించాడన్న మాట. ఇదే విద్య యొక్క పరమావధి. ( ఏ చదువు చదివితే మరో చదువు చదవాల్సిన చదువులేదో ఆ చదువు చదివాడు)

లోకము అశాశ్వతం. భగవంతుడు శాశ్వతుడు. ఈ సత్యాన్ని చెప్పేదే చదువుల పరమార్థం. ప్రహ్లాదుడది చదివాడు. లోకంలో తండ్రీకొడుకుల అనుబంధాన్ని చక్కగా పోతన ఈ పాఠంలో వివరించాడు. లోకంలో కూడా తండ్రికి కొడుకుపై గల ప్రేమ, వాత్సల్యాన్ని ప్రహ్లాద చరిత్రము పాఠం ద్వారా మనం గ్రహించవచ్చు. ఏ దేశమందైనా, ఏ కాలమందైనా తలిదండ్రులు పడే శ్రమ పిల్లల అభివృద్ధికే అని తెలియజేశాడు. తండ్రీకొడుకుల పాత్రచిత్రణము, సంభాషణము కళ్ళకు కట్టినట్టు చిత్రించాడు. గురువుల ద్వారా తమ పిల్లవాడెలా చదువుతున్నాడో తెలుసుకోవాలనే తండ్రి తపన తెలియజేశాడు పోతన. తండ్రి వాత్సల్యంతో ఆప్యాయంగా కొడుకును చేరదీసి విద్యావిషయాలనడిగి తెలుసుకునే విధం సహజంగా, చక్కగా ఉంది. తమ పిల్లలెలా చదువుతున్నారో తెలుసుకోవాలనే సందేశం ఈ పాఠం వలన తెలుస్తున్నది.

## 19.11 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

రత్న + ఆకరుడు - రత్నాకరుడు - సవర్ణదీర్ఘసంధి

ఎట్లు + ఓర్చెనో - ఎట్లోర్చెనో - ఉత్వసంధి

ఉత్తుంగ + అగ్రము - ఉత్తుంగాగ్రము - సవర్ణదీర్ఘసంధి

నర + ఇంద్ర - నరేంద్ర - గుణసంధి

స + అర్థము - సార్థము - సవర్ణదీర్ఘసంధి

దైత్య + అర్భకులు - దైత్యార్భకులు - సవర్ణదీర్ఘసంధి

ధర్మ + అర్థ - ధర్మార్థ - సవర్ణదీర్ఘసంధి

దురిత + ఉన్మేషము - దురితోన్మేషము - గుణసంధి

కుల + అంతకుడు - కులాంతకుడు - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

ఉత్తుంగాగ్రము - ఉత్తుంగము యొక్క అగ్రము - షష్ఠీతత్పురుష సమాసం

కర్ణయుగళము - కర్ణముల యొక్క యుగళము - షష్ఠీతత్పురుష సమాసం

మహావాంఛ - గొప్పదైన వాంఛ - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

ప్రియనందనుడు - ప్రియమైన నందనుడు - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

ధర్మార్థంబులు - ధర్మము మరియు అర్థము - ద్వంద్వము

సౌజన్యరత్నాకరుడు - సౌజన్యమనే రత్నాకరుడు - రూపక సమాసం

కారుణ్యచిత్తులు - కరుణతో గూడిన చిత్తముగలవారు - బహువ్రీహి సమాసం

జనితశ్రమతాపములు - జనిత శ్రమవలన తాపములు - పంచమీ తత్పురుష సమాసం

జ్ఞానహీనుడు - జ్ఞానముచేత హీనుడు - తృతీయాతత్పురుష సమాసం

**ఇ) వ్యుత్పత్త్యర్థాలు**

క్షితిజాతము - భూమిలో పుట్టినది - చెట్టు

నందనుడు - తల్లిదండ్రులకు ఆనందం కలిగించువాడు - కుమారుడు

**ఈ) నానార్థాలు**

మిత్రుడు - స్నేహితుడు, సూర్యుడు

పక్షము - రెక్క, 15రోజుల కాలము, వైపు

**ఉ) అలంకారాలు (ఈ కింది పదాలున్న వాక్యాలలో ఆయా అలంకారాలున్నట్లు గ్రహించాలి)**

సౌజన్యరత్నాకరుడు - రూపకాలంకారము

సంతోషణములు - సంశోషణములు - సంభాషణములు -

పద్భూషణములు - అనుప్రాసాలంకారము

దైత్యచందనవనము - రూపకాలంకారము

కంటకయుత క్షితిజాతము భంగి - ఉపమాలంకారం

**ఊ) జాతీయాలు**

ఇట్టిట్టనుట - అటు ఇటు అనుట

బుద్ధిచెప్పుట - మంచి చెప్పుట

నీతులు చెప్పుట - మంచి మాటలు చెప్పుట

**ఋ) ప్రకృతులు - వికృతులు**

రాక్షసుడు - రక్కసుడు

కథ - కత

గుణము - గొనము

కుమారుడు - కొమరుడు

విద్య - విద్దె

పద్యం - పద్దెం

## 19.12 సామాన్య వ్యాకరణాంశాలు /ఛందస్సు

కిందటి పాఠంలో గణాలు,యతిప్రాసల గురించి కొంత తెలుసుకున్నాం. ఈ పాఠంలో ఈ గణాలతో ఏర్పడే పద్యాలను గురించి తెలుసుకుందాం.

**చంపకమాల** : దీనికి ఉండే నాలుగు పాదాల్లోని ప్రతి పాదంలోను న-జ-భ-జ-జ-జ-ర అనే గణాలు వరుసగా ఉంటాయి. మొదటి అక్షరానికి, పదకొండవ అక్షరానికి యతిమైత్రి. ప్రాసమైత్రి ఉంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |
| న | జ | భ | జ | జ | జ | ర |
| మదమ | దగించి | భూపతి | సమాజ | మునెల్ల | నునిన్ను | గొల్వజే |

మొదటి అక్షరానికి, పదకొండవ అక్షరానికి యతిమైత్రి చెల్లింది. ప్రాసాక్షరం - 'ద' వర్ణం.

**ఉత్పలమాల** : దీనికి ప్రతి పాదంలోను భ-ర-న-భ-భ-ర-వ అనే గణాలు వరుసగా ఉంటాయి. మొదటి అక్షరానికి, పదవ అక్షరానికి యతిమైత్రి. ప్రాసమైత్రి ఉంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| UII | UIU | III | UII | UII | UIU | IU |
| భ | ర | న | భ | భ | ర | వ |
| వారయ | పథ్యమే | దియగు | నవ్విధ | మేర్పడ | నిశ్చయిం | పుమా |

మొదటి అక్షరానికి, పదవ అక్షరానికి యతిమైత్రి చెల్లింది. అ - అ. ప్రాసాక్షరం - ర వర్ణం.

**శార్దూలం** : దీనికి ప్రతిపాదంలోను మ-స-జ-స-త-త-గ అనే గణాలు వరసగా ఉంటాయి. మొదటి అక్షరానికి, పదమూడవ అక్షరానికి యతిమైత్రి. ప్రాసమైత్రి ఉంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |
| మ | స | జ | స | త | త | గ |
| కారేరా | జులు రా | జ్యముల్ గ | లుగవే | గర్వోన్న | తింబొంద | రే |

మొదటి అక్షరానికి, పదమూడవ అక్షరానికి 'కా-గ'లకు యతిమైత్రి చెల్లింది. ప్రాసాక్షరం - ర వర్ణం.

**మత్తేభము** : దీనికి ప్రతి పాదంలోను స-భ-ర-న-మ-య-వ అనే గణాలు వరుసగా ఉంటాయి. మొదటి అక్షరానికి, పధ్నాల్గవ అక్షరానికి, యతిమైత్రి, ప్రాసమైత్రి ఉంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| IIU | UII | UIU | III | UUU | IUU | IU |
| స | భ | ర | న | మ | య | వ |
| వ్రతముల్ | దేవగు | రుద్విజ | న్మ బుధ | సేవల్, దా | నధర్మా | దులున్ |

మొదటి అక్షరానికి, 14వ అక్షరానికి వ్ర-వల్ లకు యతిమైత్రి చెల్లింది. ప్రాసాక్షరం-త వర్ణం.

**జాతులు**

కందము : ఇది నాలుగు పాదాల పద్యం. 1వ, 3వ పాదాలకు, 2వ, 4వ పాదాలకు లక్షణం సమానం. మొదటి, రెండు పాదాలకు కలిపి చెప్పిన లక్షణం మిగిలిన రెండు పాదాలకు వర్తిస్తుంది. మొదటి పాదంలో మూడు గణాలు, రెండో పాదంలో ఐదు గణాలు ఉంటాయి. ఈ పద్యంలో గగ(గా), భ, జ, స, నల అనే గణాలలో ఏమైనా వస్తాయి. బేసి గణాలలో అంటే 1, 3, 5, 7 గణాలలో జగణం ఉండకూడదు. ఆరవగణం జగణం కాని, నలంకాని అయి ఉండాలి. ఎనిమిదవ గణం చివర గురువు ఉండాలి రెండవ పాదంలో మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి. ప్రాసమైత్రి ఉంది.

| | | |
|---|---|---|
| భ | జ | భ |
| UII | IUI | UII |
| వచ్చెద | విదర్భ | భూమికి |

| | | | | |
|---|---|---|---|---|
| UII | UII | IIII | IIII | UU |
| భ | భ | నల | నల | గగ |
| జొచ్చెద | భీష్మకు | ని పురము | సురుచిర | లీలన్ |

పై పద్యంలోని మొదటి పాదంలోభ-జ-భ రెండవ పాదంలో భ-భ-నల-నల-గగ అనే గణాలు ఉన్నాయి. బేసి గణాలలో జగణం లేదు. ఆరవ గణం నలం. రెండవ పాదం చివర గురువు ఉంది. రెండవ పాదంలో మొదటి అక్షరానికి (జొ), నాల్గవ గణం మొదటి అక్షరానికి (సు)యతిమైత్రి చెల్లింది. ప్రాసమైత్రి చెల్లిన అక్షరం ద్విత్వ చకారం.

ద్విపద : ఇది రెండుపాదాల పద్యం. ప్రతిపాదంలోను 3 ఇంద్రగణాలు, తరువాత 1 సూర్యగణం ఉంటాయి. పాదంలోని మొదటి అక్షరానికి మూడవ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి. ప్రాసమైత్రి ఉంది. దీనికి ఉదాహరణగా, పద్య లక్షణాన్ని చెప్పే ఈ కింది ద్విపద పద్యం చూడండి.

| | | | |
|---|---|---|---|
| భ | నగ | నగ | న |
| UII | IIIU | IIUI | III |
| ఇంద్ర గ | ణములు మూ | డిన గణం | బొకటి |

| | | | |
|---|---|---|---|
| త | నల | నల | గల |
| UUI | IIII | IIUI | UI |
| చంద్రాస్య! | ద్విపదకు | జనుచెప్ప | రేచ! |

మొదటి పాదంలో భ-నగ-నగ (3 ఇంద్రగణాలు) న గణం (1 సూర్యగణం), రెండవ పాదంలో త-నల-సల (3 ఇంద్రగణాలు) గల (1 సూర్యగణం) ఉన్నాయి. (ఇనగణం - సూర్యగణం)

యతిమైత్రి మొదటిపాదంలో 'ఇ-డి (మూడు + ఇన)'లకు, రెండవ పాదంలో 'చ-జ'లకు చెల్లింది. ప్రాసమైత్రి చెల్లిన అక్షరం - ంద్ర. మూడు ఇంద్రగణాలు ఒక సూర్యగణం కలిసి ద్విపదకు ఒక పాదం అవుతుందని పై పద్యంలో లక్షణం చెప్పబడింది.

**7. మంజరీ ద్విపద :** ఇది ప్రాసమైత్రిలేని ద్విపద. అంటే ద్విపద లక్షణాలన్నీ ఉండి ఒక్క ప్రాసమైత్రి లేకపోతే దానికి మంజరీ ద్విపద అని పేరు. దీనికి శ్రీనాథుని పల్నాటి వీరచరిత్ర ప్రసిద్ధమైన ఉదాహరణ.

పై అంశాల ఆధారంగా కింది పద్య పాదాలకు గణవిభజన చేసి అవి ఏ పద్యపాదాలో తెల్పండి.

అ) *పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతురెల్లప్పుడున్*

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఆ) *చదువని వాడజ్ఞుండగుఁ జదివిన సద సద్వివేక చతురత గలుగుం*

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఇ) *అంధప్రక్రియ నుండు రాదు పలుకం దన్మాత్ర తాపక్రియా*

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 19.13 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1. చండామార్కులు ప్రహ్లాదునెలా చదివిస్తామన్నారు?
2. హిరణ్యకశిపుడు తన కొడుకెలా ఎదగాలని కోరుకున్నాడు?
3. చదువని వాణ్ణి లోకులేమంటారు?
4. హిరణ్యకశిపుని కాలంలో గురుకుల విద్యాభ్యాసమెలా ఉండేది?
5. ప్రహ్లాదచరిత్ర ద్వారా అనాటి గురుశిష్య సంబంధాన్ని వివరించండి.
6. కింది పద్యాన్ని పూరించండి.

   పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్ ..........

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. పోతనను గురించి తెలియజేయండి.
2. ప్రహ్లాదుణ్ణి గురుకులంలో ఏమేమిచదివావని హిరణ్యకశిపుడు ప్రశ్నించిన తీరు తెల్పండి.
3. ప్రహ్లాదుడు తన చదువును గూర్చి తండ్రికెలా వివరించాడు
4. కొడుకును తొడమీద కూర్చోబెట్టుకొని రాక్షసరాజేమన్నాడు
5. ప్రహ్లాదుడు చదువుకొన్నాడో లేదో తెలుసుకొనుటకు తండ్రి ప్రహ్లాదుని ఏమి అడిగాడు.

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానం రాయండి.**

1. హిరణ్యకశిపుడు, ప్రహ్లాదునెలా చదివించాలని గురువులను కోరుకున్నాడు
2. ప్రహ్లాదునికి హిరణ్యకశిపుని మధ్య జరిగిన సంభాషణ తెలపండి.
3. ప్రహ్లాదుని చదువుపట్ల హిరణ్యకశిపుని కుతూహలాన్ని తెల్పండి.
4. ప్రహ్లాదుని శిక్షించమని అతని తండ్రి గురువుల కెందుకాజ్ఞాపించాడు
5. పూర్వకాలంలో విద్యాభ్యాస విధానం ఎలా ఉండిందో ప్రహ్లాదచరిత్ర ద్వారా వివరించండి
6. ఆనాటి విద్యావిధానానికి నేటి విద్యావిధానానికి గల తేడాలను రాయండి.

**ఈ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. పుత్రులనేర్చిన ........................ జనకుల్ పోషింతురు.
2. చదువని వాడజ్ఞుండగు .. .................. సదసద్వివేకచతురత గల్గున్
3. చదివించి ........................ కుశలుంగా జేసి రక్షింపరే.
4. ఉత్తుంగాగ్రముచేర్చి ........... .......... దుత్కంఠదీపింపగన్.
5. జనకులకున్ గర్వయుగళ ........................
6. దండనముగాని ....................డాయడు.
7. కోపింపకుమయ్య ........................ వింటి
8. విప్పకునమన్న విష్ణుచరిత్ర ..... ............... జాలముల్
9. పద్యంబొక్కటిచెప్పి ........................ తాత్పర్యంబు భాషింపుమా!
10. చదివితి......... .............. ముఖరశాస్త్రంబులు

**ఉ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. అనిన కన్నతండ్రికి ప్రియ ...................... ప్రహ్లాదుడిట్లనియె.(నందనుడైన/ జామాతయైన)

2. చదువులలో ...................... మెల్ల చదివితి తండ్రీ (లోప / మర్మ)

**ఊ) కింది పదాలను నిఘంటు క్రమంలో కూర్చి అర్థాలు రాయండి.**

| పదం | నిఘంటు క్రమం | అర్థం |
|---|---|---|
| 1. పోషించుట | 1...................... | ...................... |
| 2. ఉత్సంగాగ్రము | 2...................... | ...................... |
| 3. మనోబంధులు | 3...................... | ...................... |
| 4. పగిది | 4...................... | ...................... |
| 5. అన | 5...................... | ...................... |
| 6. అనర్గళము | 6...................... | ...................... |
| 7. దక్షులు | 7...................... | ...................... |
| 8. వాంఛ | 8...................... | ...................... |

**ఋ) కింది పదాల్లోని సంధిని విడదీసి, సంధిపేరు రాయండి.**

1. నరేంద్రుడు ...................... ...................... ......................

2. ధర్మార్థము ...................... ...................... ......................

3. రత్నాకరుడు ...................... ...................... ......................

4. భవదీయోత్కర్షము ...................... ...................... ......................

**ౠ) కింది వాటికి విగ్రహవాక్యం రాసి, సమాసం పేరు రాయండి.**

1. ఉత్సంగాగ్రము ...................... ...................... ......................

2. విద్యాసారము ...................... ...................... ......................

3. ధర్మార్థంబులు ...................... ...................... ......................

4. సౌజన్యరత్నాకరుడు ...................... ...................... ......................

5. జనితశ్రమతాపములు ................................................ ..........................

6. జ్ఞానహీనుడు .............................. .............................. ..............................

ఎ) కింది పద్యపాదాలకు గురులఘువులు గుర్తించి గణవిభజన చేయ్యండి.

ఉత్సాహప్రభు మంత్రశక్తియుతమై యుద్యోగ సంరాధనం

..............................................................................................................................

..............................................................................................................................

తనయుడుగాడు శాత్రవుడు దానవభర్తకు వీడు దైత్యచం.

..............................................................................................................................

..............................................................................................................................

ఏ) కింది వాక్యాల్లోని అలంకారాలేవో తెల్పండి.

1. సౌజన్య రత్నాకరుడు

..............................................................................................................................

2. సంతోషణములు - సంశోషణములు - సంభాషణములు - సద్భూషణములు

..............................................................................................................................

3. దైత్యచందనవనము

..............................................................................................................................

4.కంటకయుత క్షితిజాతము భంగి

..............................................................................................................................

## 19.14 పాఠ్యేతర అంశాలు

గురుకుల విద్యా విధానం గురించి కింద ఇచ్చిన వ్యాసం చదవండి.

వేదకాలం నుండి మన దేశంలో 'గురుకుల విద్యావ్యవస్థ' కొనసాగుతోంది. రాజుల నుండి సామాన్యుల వరకు తమ బిడ్డల్ని 'గురుకులా'నికి పంపి విద్యను నేర్పి(గరిపే) వారు. బాల్యంలో శ్రీకృష్ణుడు సాందీపుని వద్ద విద్యనేర్చారు. అగర్భదరిద్రుడైన కుచేలుడు కూడా శ్రీకృష్ణుని సహాధ్యాయి. అడవుల్లో ప్రశాంత వాతావరణంలో ఆనాటి గురుకులాలు ఉండేవి. గురుశిష్యులు కలిసి జీవించి అధ్యయనం చేసేవారు. గురుపత్ని శిష్యుల్ని తన బిడ్డలుగా భావించి వారికి తల్లిదండ్రులు దూరమైనారనే భావన రానీకుండా ప్రేమగా చూసుకొనేది. గురుకులాల్లో శిష్యులు కఠోర నియమ నిష్ఠలతో విద్యను నేర్చేవారు. ఆనాటి విద్యపూర్తిగా 'ఆచరణాత్మకంగా' ఉండి విలువలతో కూడినదై ఉండేది.

గురుకుల విద్యా విధానంలోని గొప్పదనాన్ని మన ప్రభుత్వం గుర్తించి విద్యాశాఖలో గురుకుల సొసైటీని, సాంఘిక సంక్షేమ శాఖలో మరొక గురుకుల సొసైటీని నెలకొల్పి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఈ పాఠశాలల్లో ప్రవేశానికి ఏటా ప్రవేశపరీక్షలు నిర్వహించి యోగ్యులైన విద్యార్థులకు ప్రవేశాన్ని కల్పిస్తోంది.

మీ దగ్గరలోగల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడి విద్యావిధానానికి మీరు ప్రహ్లాదచరిత్రలో నేర్చుకున్న ప్రహ్లాదుని విద్యావిధానానికి గల పోలికలను గుర్తించండి.

**ఇక ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. ప్రాచీన కాలంలో గల విద్యావిధానం పేరేమి?

సమాధానం : ..............................................................................................

2. పూర్వకాలంలో తరతమ భేదాలు పాటించక అందరూ తమ పిల్లల్ని ఎక్కడ చదివించేవారు?

సమాధానం : ..............................................................................................

3. వేదకాలం నాటి గురుకుల విద్యావిధానాన్ని వర్ణించండి.

సమాధానం : ..............................................................................................

4. గురుకుల విద్యావిధానంలో గురుపత్ని పాత్ర ఏమిటి?

సమాధానం : ..............................................................................................

5. మన రాష్ట్రంలో గురుకుల విద్యావిధానాన్ని ప్రవేశపెట్టటానికి కారణాలేమిటి?

సమాధానం : ..............................................................................................

6. మన రాష్ట్రంలోని గురుకుల సొసైటీల పాఠశాలల్లో ప్రవేశవిధానం ఏది?

సమాధానం : ..............................................................................................

7. మీరు చూచిన గురుకుల పాఠశాలలో గమనించిన విశేషమేమిటి?

సమాధానం : ..............................................................................................

**అ) కింది పద్యాన్ని చదివి భావాన్ని వివరించండి.**

ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల
భాండశుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధిలేని శివపూజ యేలరా
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం:..............................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

**ఇ) కింది కథ చదవండి.**

ఒక పిల్లవాడు ఒక పాడుబడిన బావిగట్టు మీద కూర్చొని బిగ్గరగా ఏడుస్తున్నాడు. దారిన పోతున్న ఒక దొంగ ఇది గమనించాడు. పిల్లవాని వద్దకు వచ్చి 'ఎందుకు బాబూ ఏడుస్తున్నావు?' అని అడిగాడు. అందుకు పిల్లవాడు ఏడుస్తూనే 'బావిలో బంతి పడింది. బంతిని చూడడంకోసం బావిలో తొంగిచూడగా నా మెడలోని బంగారు గొలుసు జారిపడిపోయింది. ఆ గొలుసు లేకుండా ఇంటికివెళ్ళితే మా అమ్మా నాన్న కొడతారు'అన్నాడు. నిజానికి బావిలోపడింది బాలుడి బంతే, గొలుసుకాదు.

దొంగకు బంగారు గొలుసు కాజేయాలన్న దురాశ కల్గింది. పిల్లవానితో 'నేను బావిలోకి దిగి గొలుసు తెస్తాను. అంతవరకు నా బట్టలు జాగ్రత్తగా చూడు' అని పలికి బావిలోకి దిగాడు. బాలుడి బంతిని బైటికి విసిరాడు. నీటిలో మునిగి బంగారు గొలుసుకోసం తీవ్రంగా గాలించాడు. కాని గొలుసు కనబడలేదు. చివరకు విసిగిపోయి బావిలో నుంచి గట్టు మీదకు వచ్చి చూస్తే పిల్లవాడు లేడు. పిల్లవాడు తన బంతిని తీసుకొని వెళ్లాడు.

**ఇక కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

- బాలుని ఏడుపునకు కారణం ఏమిటి?

సమాధానం : ..............................................................................................

- దొంగకు బాలుడు తన ఏడ్పుకు కారణమేమిటని చెప్పాడు? అలా ఎందుకు చెప్పాడు?

సమాధానం : ..........................................................................................

- దొంగ బాలునితో ఏమన్నాడు?

సమాధానం : ..........................................................................................

- దొంగకు బంగారు గొలుసు దొరకకపోవడానికి కారణమేమిటి?

సమాధానం : ..........................................................................................

- ఈ కథ ద్వారానీవు గ్రహించిన నీతి ఏమిటి?

సమాధానం : ..........................................................................................

- ఈ కథకు ఒక మంచి పేరు రాయండి.

సమాధానం : ..........................................................................................

**ఈ) నీవు సందర్శించిన గురుకుల పాఠశాలను గురించి వివరిస్తూ మీ స్నేహితునికి ఒకలేఖ రాయి.**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

పాఠం : 20

# 20.0 కొంగ - ఎండ్రి

- *పరవస్తు చిన్నయసూరి*

## 20.01 భూమిక

పంచతంత్రము సంస్కృత భాషలో ప్రసిద్ధమైన కథా కావ్యం. తెలుగులోవచ్చిన పంచతంత్రం అనువాదాల్లో చిన్నయసూరి అనువాదం ప్రామాణికమైంది. వీరి గద్య శైలి కథనాత్మకంగా ఉండి పాఠకులను ఆకర్షిస్తుంది. ప్రామాణిక తెలుగు శైలికి వీరి శైలి ఉదాహరణగా నిలుస్తుందని పండితులు భావిస్తారు.

చాలా కాలం క్రితం పాటలీపుత్రాన్ని సుదర్శనుడనే రాజు పరిపాలించాడు. ఆయన కుమారులు విలాసవంతులై, క్రీడాసక్తులై, చదువు లేకుండా మూర్ఖుల్లా సంచరించేవారు. వారిని సరైన మార్గంలో పెట్టే ఉద్దేశంతో తన ఆస్థానంలో ఉండే విద్వాంసులను ఆ పనికి వినియోగించదలచాడు. అప్పుడక్కడ ఉన్న విష్ణుశర్మ ఆ బాధ్యతను చేపట్టి రాజకుమారులకు నీతిశాస్త్రాన్ని నేర్పేందుకు అనువుగా లోకవ్యవహారాన్ని, నడవడికలను జంతువులకు జోడించి పంచతంత్ర కథలు చెప్పాడు. వాటిలోని ఓ కథను మనం ఈ పాఠంలో చదువుకొందాం.

## 20.02 రచయిత పరిచయం

చిన్నయసూరి అసలు పేరు పరవస్తు చిన్నయ. సూరి అనేది ఈయన బిరుదు. క్రీ.శ. 1809లో సూరి జన్మించాడు. క్రీ.శ. 1862లో మరణించాడు. ఈయన తల్లిదండ్రులు శ్రీనివాసాంబ, వేంకట రామానుజాచార్యులు. చిన్నయ సంస్కృతాంధ్ర భాషలలో పండితుడు. బాల వ్యాకరణం, నీతిసంగ్రహం, విభక్తి బోధిని మొదలగునవి సూరి రచనలు.

విష్ణుశర్మ సంస్కృతంలో పంచతంత్రం రచించాడు. దాని ఆధారంగా చిన్నయసూరి మిత్ర లాభం, మిత్రభేదం అనే రెండు భాగాలను 'నీతిచంద్రిక'గా రాశాడు.

ప్రస్తుత పాఠ్యభాగం 'కొంగ - ఎండ్రి' కథ మిత్రభేదంలోది. ఈ కథ టక్కరి మాటలను నమ్మకూడదని, మోసగాళ్ళు మొదట గెలుపు సాధించినా చివరికి ఓడిపోతారని వివరిస్తుంది.

## 20.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు

- పక్షులను, జంతువులను పాత్రలుగా చేసి సామాజిక నీతిని చెప్పిన విధం తెలుసుకొంటారు.

- కొంగమోసం నుంచి ఎండ్రి బయటపడిన విధాన్ని గ్రహిస్తారు.
- ఈ కథ ద్వారా తెలుసుకొన్న నీతిని నిత్య జీవితంలో వినియోగిస్తారు.
- కథల ద్వారా మానవ స్వభావాలు, స్వరూపాలు ఏవిధంగా వ్యక్తం చేయవచ్చో గుర్తిస్తారు.

## 20.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అనయము | క్షణభంగురం | నయనము | మీనము |
| అనవుడు | కాసారం | నాటంగోలె | ముముక్షుత్వం |
| అనశనం | కుళీరము | నిగుడ | మ్రాను |
| అనావిలభావము | కొక్కెర | నిమీలించు | యెలుగు |
| అనుష్ఠానం | కొండకొమ్ము | నిరర్థకము | రాలుపడు |
| అనుష్ఠితం | ఖగము | నిస్సంగులు | రోయు |
| అభిమతం | ఖలుడు | నీఱు | వక్కాణించు |
| ఇచ్చ | ఖేదము | నెగడు | వఱువాత |
| ఉంకించి | చాతురిమము | పంకించు | విలోకించు |
| ఉల్లము | జీవధారణము | పరికించు | వెరవు |
| ఏరికి | డాయు | పురుషార్థము | వెఱగు |
| కపటము | తడవు | పేర్మి | శైవలము |
| కవియు | తెఱగు | పాలయించు | శ్రోత్రపేయము |
| కఱుక్కున | దుష్కరము | బకము | సఖ్యము |
| క్రశిమం | దుసికిలు | మదీయము | సల్లాపము |

## 20.05 మూలపాఠం-1

బదరికావనమందు సారోదంబను కాసారంబు గలదు. అక్కడికొక్క ముసలి కొక్కెర వచ్చి నయనంబులు నిమీలించి యాహారంబు మాని దుష్కరంబయిన తపంబు చేయుదానివలె నొంటికాలితో నిలువంబడియుండెను. ఒక యెండ్రి యా తెఱఁగుజూచి కరము వెఱఁగువడి డాయంబోయి యిట్లనియెం: 'ఓయి, బకోత్తమా! నీ వనయంబు క్రశిమంబు వహించుచున్నవాఁడవు. చేరువఁ బాఱాడు మీనంబులఁ జూడనయిన నొల్లవు. ఈ యునికి యేదియేనొక్క మహార్థం బర్థించివూనిన యనశన వ్రతానుష్ఠానంబుగాఁబోలు. నీ విచిత్ర చరిత్రంబు మదీయ శ్రోత్ర పేయంబు గావింపుము' అనిన విని బకం బల్లన నిట్లనియె:

కర్కటోత్తమా! నీవు మిక్కిలి బుద్ధిమంతుడవు. ఆకారంబు చేతన భావంబు భావింప సమర్థుండవు. నిస్సంగుల మయి మౌనముద్రాధారులమగు మాదృశులకు సహితము నీవచన చాతురిమంబు సల్లాపంబునం దుల్లాసంబు పుట్టించెడు. పుట్టువుఁ దొట్టి వా కడుపుఁ జిచ్చునంబడి మడిసిన జంతువు లిన్నియని యెన్నికకురావు. ఇట్లు మదీయజాతికి

*కాసారం - సరస్సు*
*కొక్కెర - కొంగ*
*నయనం - కన్ను*
*నిమీలించి - మూసుకొని*
*దుష్కరం -కష్టం*
*తెఱగు - విధం*
*కరము - ఎక్కువ*
*వెఱగు - ఆశ్చర్యం*
*బకము - కొంగ*
*అనయం - ఎప్పుడూ*
*క్రశిమం - చిక్కిపోవటం*
*మ్రాను -చెట్టు*
*చేరువ - దగ్గర*
*మీనము - చేప*

స్వాభావికంబయిన భూత హింసాధర్మంబుచే శరీరభరణంబు గావించుచుండుదును. గంగోత్తర తీరమందు మఱ్ఱివృక్షము కొమ్మమీఁద నేను గూర్చుండియుండగా నా క్రొమ్మని క్రింద నొక యోగిపుంగవుండు తన శిష్యులకు నానా ధర్మంబు లుపదేశించువాఁ డిట్లనియె: 'పురుషార్థం బర్థించువారి కవశ్యాచరణీయంబు లగు ధర్మంబులు వినుఁడు. సకల దోషంబులకు మూలంబయిన లోభంబు విసర్జింపవలయును. సర్వభూతముల యందు సదయుం డయి యుండవలెను. అ లోభంబును, భూతదయయు లేనివానికి సర్వధర్మంబు లనుష్ఠితంబు లయ్యు నిరర్థకంబులగు, జీవనంబు క్షణభంగురంబు గావున మోసపోక, పురుషుండు కాలంబు పుచ్చక యుత్తమధర్మంబులనుష్ఠింపవలయును' అని వక్కాణింప విన్నవాఁడను. ఎట్టి సుకృతి విశేషంబుననో నాఁటంగోలె నా మహానుభావుండు వచియించిన ధర్మంబులు మనంబునం బట్టి స్వప్నావస్థయం దయిన మఱుపునకు రావు. 'అదిగో నాఁడు మొదలుకొని పురుషార్థంబునంద బుద్ధి నిలిపితిని. హింసాకర్మంబునకు రోసితిని. జలశైవాలాదులతో జీవధారణంబు చేయుచు ముముక్షుత్వంబుఁ బూని ముని వృత్తి నున్నవాఁడను.' నావుడు విని యచ్చ్వసించు మీనంబులు మోదమానంబులయి 'యాహా! యీ మహామహుండు నీఱు కవిసిన నిప్పువలె నున్నవాఁడు. ఈతండు బక మాత్రుండుగా' దని పరికించి, డాయంబోయి యిట్లనియె: 'ఓ మహానుభావా! నీ కృపావలోకంబు మా పయిం బొలయింపుము. అనావిలభావంబులతో మీ సేవలఁ గోరి వచ్చినవారము.' నావుడు నా బకంబు ప్రసాద భాసురంబగు దరహాసంబు గావించుచు వాని ప్రార్థనంబు కటాక్షంబుల నంగీకరించి నాఁటంగోలె వానితో సఖ్యంబు గావించుచుండె.

అనశనవ్రతం - నిరాహారవ్రతం
అనుష్ఠానం - నడవడి, జపతపాలు
శరీర భరణం - కడుపు నింపుకోవడం
చిచ్చు -అగ్ని, మంట
పుంగవుడు - శ్రేష్ఠుడు
ఆచరణీయము - చేయవలసినది
సల్లాపము - మాటలు, గుసగుసమాటలు, మెల్లని మాటలు, మంచిమాటలు
నిస్సంగులు - మునులు, మమకారము లేనివారు
ముముక్షుత్వము- మోక్షంలో కోరిక కలిగి ఉండుట
లోభము - దురాశ
నిరర్థకంబులు - పనికిరానివి
క్షణభంగురము - అశాశ్వతం
అనుష్ఠించుట - ఆచరించుట
వక్కాణించుట - అనుట, చెప్పుట
సుకృతి -పుణ్యం
స్వప్నం - కల
రోయు - ఏవగించు, అసహ్యించు
శైవలము - నాచు, పాచి
అనావిలము - పవిత్రము

## పాఠాంత ప్రశ్నలు -1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. బదరికావనంలోని కాసారం పేరు ( )

అ) సారోదం ఆ)లక్కవరం ఇ)నిత్యాపము ఈ)కొలను

2. క్రశిమము అంటే ( )

అ) భోజనం చేయుట ఆ)భోజనం చేయకుండుట ఇ)సుష్టుగా తినుట ఈ)నీళ్ళు తాగుట

3. బకముల స్వభావము ( )

అ) అహింస ఆ)శాంతి ఇ)హింస ఈ)సత్యము

4. సకల దోషాలకు మూలమైనది ( )

అ) శాంతము ఆ)సంఘము ఇ)సత్యము ఈ)లోభము

5. బకము పూనిన వృత్తి ( )

అ) మునివృత్తి ఆ)సేవకవృత్తి ఇ)రాజవృత్తి ఈ)భటవృత్తి

సమాధానాలు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 20.06 మూలపాఠం -2

అంత నొక్కనాఁడు వఱువాత నాఖగంబు శాఖశాయ నికంబులయి డాయజనుదెంచిన మీనంబుల దీనవదనంబుతో; బాష్పవారి పూరితలోచనంబయి నిట్టూర్పు నిగుడ విలోకించి తలవంకించి, యుంకించి, 'కాలనియోగంబు మీఱ నేరికి శక్యంబు' నావిని మీనంబు లిట్లనియె: 'ఓ తపోధనా! తడపులంబట్టి నిన్నెఱుంగుదుము. నీవు నిత్యసంతుష్టుండునా నెగడితివి. అట్టి నీకు నేఁ డిట్టి ఖేదంబు రాఁగతం బేమి?' అనవుడు నా టక్కరికొక్కెర యెలుంగు రాలువడ నిట్లనియె: 'కాలము చెల్లినవాఁడను గాఁబట్టి యింక నూరకుండరాదని విచారించి ముముక్షుండనయి పుత్రాదిబంధంబుచే విడిపించుకొని మంటిని. సుఖింపఁ గంటినని యుండఁగా బ్రారబ్ధకర్మ వశంబున మీ తగులం బొక్కటి ప్రాప్తంబయ్యె, మీకొక యాపదవచ్చునన్న నుల్లంబు తల్లడిల్లుచున్నది.' అనుచు జొటజొటఁ గన్నీరు విడుచుచు నిట్లనియె: 'అంతకు ముందు కొందఱు జాలరులు వచ్చి ఈ కొలని జలంబు కొలంది పరికించి యింకఁగొంత నీరింకిన వత్తమని పోయిరి. ఆ మాట వినఁగానే నా గుండెలు బద్దలయ్యెను. అది మొదలుకొని విషణ్ణుండనయి యున్నవాఁడను' నావుడు మీనంబులు విని భయపడి యిట్లనియె: 'ఎట్లయిన మమ్మీ బారి వలనఁ దలఁగు వెరవు పరికింప నీ వొక్కరుండవ వలంతివి.ఖేదంబు పేర్మిని విషాదంబు నొందియున్నాఁడవు. ఇంతియేకాని లెస్స పరికించిన నీకుం దోఁపని యుపాయంబు లేదు. నీవ మాకు శరణంబు' అనిన బకంబు కొంతవడి చింతించి యిట్లనియె: 'ఇచ్చటికిఁ గొంతదవ్వున నిత్యాపంబను కొలను గలదు. అందులకు మిమ్మందఱ నొకనాఁటనె కొంపోవ శక్తుండఁగాను గాని, యోపినంతవట్టు నానాఁటం గొంపోయి విడిచెద' అని చెప్పి ప్రతిదినము వలసి నన్నింటిని ముక్కునం గఱచుకొనిపోయి యొక్క కొండబండమీఁదం బెట్టుకొని భక్షించుచుం గొన్ని దినంబులలో నా కొలను నిర్మీనంబు గావించె. అంతఁ దొలి మిత్రంబయిన యెండ్రి బకముతో నిట్లనియె: 'నా ప్రియమిత్రుడా! ఇక్కడ మీలను జాలరుల వలనఁ రక్షించితివి. అట్లు నన్నును రక్షింపుము' నావుడు బకంబు వల్లెయని యెండ్రిని జంచువుల నిఱికించుకొని మిక్కిలి పొడవున కెగసి తాను మీలఁదిన్న కొండ కొమ్మునకుఁ జక్కఁగా సాగి మింటఁ బోవుచుండెను. ఆ పోకడ చూచి యెండ్రి యిట్లు చింతించెను. 'ఇప్పుడీ బకంబు నన్నుం గొనిపోక యీ కొండ కొమ్మునకుగాని వేఱొండు చోటుకుఁ గాదు. ఈ కొండ శిఖరంబున జలంబు లెక్కడివి. ఈ గుండు మీదగాని, దీని చుట్టుఁబట్టుకొనినగా జలంబులు లేవని యాత్రలవలన విని యున్న వాదను. ఈ బకంబు కపటంబున మీనంబుల బట్టుకొనివచ్చి యీ కొండకొమ్మునఁ బెట్టుకొని తినియెఁ గాఁబోలును. అహా! తెలియక యీ ఖలుని వలుకులు విని మోనపోయితినిగదా!

ముముక్షువు - మోక్షం కోరేవాడు
నావుడు - అనగా
మోదం - ఆనందం
నివురు - బూడిద
కవిసిన - కమ్మిన పరికించి చూచి
కృప- అవలోకనం - దయగలచూపు
దరహాసము -చిరునవ్వు
కటాక్షము - దయ, జాలి
అంగీరింపుట - ఒప్పుకొనుట
నాటంగోలె - ఆనాటినుండి
సఖ్యంబు - స్నేహంబు
మాధ్యుతులు - మాలోటివారు
నిగుడ - మిక్కిలి
చాతురియము - నేర్పు
మఱియు - వప్పు
వఱువాత - వేకువ
ఖగము -పక్షి
శాఖశాయనికంబములు- నిద్రమేల్కొల్పువారలు (సుఖంగా నిద్రించారా అని అడిగేవారు)
డాయ - దగ్గర
బాష్పవారి - కన్నీరు
పూరిత - నిండిన
లోచనము - కన్ను
నిగుడ - లోతుగా, మిక్కిలి
విలోకించి - చూచి
తలవంకించి - తల ఊపి
నియోగము - ప్రభావము
తడవులు - చాలారోజులు
ఖేదం - దుఃఖం
తగులం - స్నేహం
ఉల్లము - మనస్సు
విషణ్ణుడు - దిగులు చెందినవాడు
వలంతి - సమర్థుడు
చంచువు - పక్షుల ముక్కు

మాయికులయందు బుద్ధిమంతుండు మాయావి యయి ప్రవర్తింపవలెగాని ఋజువుగా, బ్రవర్తింపఁగూడదు. కాఁబట్టి యే విధముచేతనేని దీని వంచించి తప్పించుకొను నుపాయంబు కావింతుంగాక' అని వగచి కర్తవ్యంబాలోచించి లెస్సఁగా బుద్ధియందుఁ గుదుర్చుకొని యిట్లనియె. 'ఓయి బకోత్తమా! నీవు నన్నుఁ గడుదవ్వు దుసికిలకుండఁ బట్టుకొని పోఁజాలవు. జారిపడితినా భూమి సంచరించు జంతువులు నన్నుఁ బొలియించి భక్షించును. అవల నీయభిమతంబు సిద్ధింపదు. ఇప్పుడొక యుపాయము చెప్పెద వినుము. నేను నీ కంఠంబు కౌఁగిలించి పట్టుకొని వచ్చెదను. గమ్యస్థానంబునకుఁ బోకమునుపు నా పట్టువిడువను. ఇంత చెప్పనేల? నా రక్షణభారము నీది. చిత్తము వచ్చినట్లు చేయు' మనిన విని యా కొక్కెర సమ్మతించి యెండ్రిచేతఁ గంఠంబు కౌఁగిలింపించుకొని కొండమీఁదికిఁ బోయి కాళ్లూనంబోవు నపుడు కుళీరంబు తన గిట్టలతో దాని కంఠంబు కఱుక్కునఁ ద్రెంచి నేలబడి ప్రాణంబు తప్పించుకొని తన యిచ్చంబోయెను

ఎలుంగు - కంఠధ్వని
జాలరులు - చేపలు పట్టేవాళ్ళు
పరికించి - చూచి
తెరువు - మార్గం, దారి
పెర్మి - అధికం
లెస్స - మంచిది
నిత్యావం - ఎప్పుడూ నీరుండేది (చెరువు పేరు)
దవ్వు - దూరము
నిర్మీనంబు - మీనంబులు లేనిది
దుసికలు - జారిపోవు

వల్లె - సరే
మిన్ను - ఆకాశం
ఖలుడు - దుర్మార్గుడు
వంచింతు - మోసగింతు
అభిమతము - కోర్కె
కుళీరము - ఎండ్రి
ఇచ్ఛ - ఇష్టము
కొమ్ము - జంతువుల శృంగము, పర్వత శిఖరము

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. 'కాలనియోగంబు మీఱనే కిశక్యంబు' అను మాటలన్నది. ( )

అ) కొక్కెర ఆ)ఎండ్రి ఇ)మీనములు ఈ)రచయిత

2. కొలనులో నీరింకిన తర్వాత వత్తమని వెళ్ళిపోయినవారు ( )

అ)మనుషులు ఆ)జాలరులు ఇ)వణిజులు ఈ)శ్రామికులు

3. 'నిత్యావము' అనేది ఒక ( )

అ) ఊరు ఆ)పట్టణము ఇ)నది ఈ)కొలను

4. ఖలుని పలుకులు విని మోసపోయితిననుకొన్నవారు ( )

అ) బకము ఆ)చేపలు ఇ)యెండ్రి ఈ) జాలరులు

5. ఎండ్రి కొరికిన కంఠము ( )

అ)బకానిది ఆ)మీనానిది ఇ)జాలరిది ఈ)ఎండ్రిది

సమాధానాలు : 1-అ, 2-ఆ, 3-ఈ, 4-ఇ, 5-అ.

## 20.07 కీలక భావనలు

- బదరికావనంలో సారోదం అనే కొలను ఉంది.
- ఒకరోజు అక్కడికి ఒక ముసలికొంగ వచ్చింది.
- కళ్ళుమూసుకొని, ఆహారం మాని తపస్సు చేసేదానిలా కొంగ ఒంటికాలిమీద నించొంది.

- ఆ కొంగను చూసిన ఎండ్రి ఆశ్చర్యపడి తపస్సు చేయడానికి కారణం అడిగింది.
- అందుకు, తన వైరాగ్యానికి కారణమైన సంఘటనను కొంగ ఎండ్రికి వివరించింది. గంగానది ఒడ్డున ఉండే ఒక మహాపురుషుడి బోధవల్ల తనలో మార్పు వచ్చిందని తెలిపింది.
- లోభం వదిలి జీవులను భూత దయతో చూసి మంచిపనులు చేస్తే జీవితం సార్థకం అవుతుందని ఆ మహానుభావుడు బోధించాడని కొంగ వివరించింది.
- అందువల్ల హింసామార్గం వదిలి తపస్సు చేసుకొంటున్నాని కొంగ చెప్పింది.
- ఎండ్రితోపాటు కొంగ చెప్పిన మాటలు విన్న చేపలు ఆనందించి తమకు కూడా సేవ చేసుకొనే భాగ్యం కల్పించమని కోరాయి.
- అప్పటి నుంచి కొంత కాలం కొంగ - చేపలు - ఎండ్రి మధ్య స్నేహం కొనసాగింది.
- ఒకరోజు కొంగ చేపలను చూస్తూ విచారం ప్రకటించింది.
- జాలరులు వచ్చి నీళ్ళు తగ్గిన తరువాత చేపలను పట్టుకొందామని అనుకొన్న విషయాన్ని కొంగ ద్వారా చేపలు విన్నాయి.
- జాలరుల ప్రమాదం నుంచి కాపాడమని చేపలు, కొంగను కోరాయి.
- చేపల అభ్యర్థనకు అంగీకరించి దూరంగా ఉండే కొలనుకు వంతుల వారీగా అందరినీ చేరుస్తానని కొంగ హామీ ఇచ్చింది.
- ఆనాటి నుంచీ కొంగ ప్రతిరోజూ కొన్ని చేపలను తీసుకువెళ్ళి కొండమీద ఉంచి తినసాగింది.
- కొంగ కొలనులో ఉన్న చేపలను రక్షించిందని ఎండ్రినమ్మింది.
- తనను కూడా రక్షించమని ఎండ్రి కొంగను కోరింది.
- ఆ ప్రకారం కొంగ, ఎండ్రిని నోట కరుచుకొని ఎగిరి కొండమార్గాన బయలుదేరింది. జరుగుతున్న మోసాన్ని ఎండ్రి గ్రహించింది.
- జారిపడే భయం ఉంది కాబట్టి కంఠాన్ని చుట్టి పట్టుకొంటానని ఎండ్రి, కొంగతో చెప్పింది.
- అందుకు కొంగ అంగీకరించింది.
- చేపలను తిన్నట్లుగా ఎండ్రిని తిందామని కొంగ కొండమీద వాలింది.
- వెంటనే ఎండ్రి తన వాడి డెక్కలతో కొంగ కంఠాన్ని కత్తిరించి తన ప్రాణం దక్కించుకొంది.

## 20.08 వ్యాఖ్య - విశేషాంశాలు

నీతి చంద్రికలోని కథలన్నీ నీతి కథలు. పక్షులను, జంతువులను పాత్రలను చేసి సామాజిక నీతిని చెప్పే కథలు. ప్రతి కథలో ఒక విధిగా నీతి ఉంటుంది. ఈ కథలో మానవనైజం, స్వరూపం, గుణగణాలు బోధపడతాయి. మోసగాళ్ళను మోసంతో జయించాలనే నీతిని చాలా సున్నితంగా ఈ కథలో వివరించడం జరిగింది. ఈ పాఠం ప్రాచీన వచన శైలిలో ఉంది. ఇప్పుడు ఉపయోగంలో ఉన్నది ఆధునిక వచనశైలి. ఈ భాషారూపాలను అభ్యాసకులు జాగ్రత్తగా గమనించాల్సి ఉంటుంది.

ఎండ్రి కొంగతో 'ని అభిమతం సిద్ధింపదు' అనడంలో ఉన్న భావం తెలుసుకోండి. కొంగ అభిమతం ఎండ్రిని తినడం. ఎండ్రి జారిపడితే కొంగకు దొరకదుకదా!

మరో అర్థంలో - కొంగ ఎండ్రిని నీటి కొలనుకు చేర్చాలి. ఎండ్రి జారిపడితే కొంగ దాన్ని కొలనుకు చేర్చలేదుగదా! ఇలా కవి పాత్రల పేర్లు పెట్టడంలోను, వ్యంగ్యంగా భావం చెప్పడంలోను చూపిన నేర్పును గుర్తించండి.

**పురుషార్థములు** : వ్యక్తి సాధించవలసిన వానిని పురుషార్థాలు అంటారు
అవి (1) ధర్మం (2) అర్థం, (3) కామం (కోరిక) (4) మోక్షం

## 20.09 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

బకోత్తముడు - బక + ఉత్తముడు - గుణసంధి

కృపావలోకం - కృపా + అవలోకం - సవర్ణదీర్ఘసంధి

ఇట్లనియె - ఇట్లు + అనియె - ఉకారసంధి

**ఆ) సమాసాలు**

ముసలికొంగ - ముసలిదైన కొంగ - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

కర్కటోత్తమా - కర్కటములలో ఉత్తముడా - షష్ఠీతత్పురుషసమాసం

గంగానది - గంగ అనే పేరు గల నది - సంభావన పూర్వపద కర్మధారయసమాసం

ఆకులలములు - ఆకులు, అలములు - ద్వంద్వ సమాసం

కాలమహిమ - కాలం యొక్క మహిమ - షష్ఠీ తత్పురుషసమాసం

**ఇ) ప్రకృతులు, వికృతులు**

| | | |
|---|---|---|
| ఉగ్రరం | - | ఓగిరం |
| ఆశ్చర్యం | - | అచ్చెరువు |
| సంతోషం | - | సంతసం |
| ఆకాశం | - | ఆకసం |
| కథ | - | కత |

**ఈ) పర్యాయపదాలు**

బకము - కొంగ, కొక్కెర, సారసము

ఎండ్రి - కుళీరము, పీత, ఎండ్రకాయ

మీను - చేప, ఝషము,జలచరము

**ఉ) నానార్థాలు**

కరము - కిరణము, చెయ్యి, పన్ను (సుంకము)

మిత్రుడు - స్నేహితుడు, సూర్యుడు

కొమ్మ - చెట్టుకొమ్మ (శాఖ), స్త్రీ

**ఊ) వ్యుత్పత్త్యర్థాలు**

ఖగము - ఆకాశమున సంచరించునది - పక్షి

## 20.10 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1. కొంగ కొలను ఒడ్డు మీద ఏ విధంగా తపస్సు చేసింది?
2. ఎండ్రి కొంగతో ఏమని సంభాషించింది?
3. యోగిపుంగవుడు శిష్యులకు ఏ ధర్మాలు ఉపదేశించాడు?
4. కొంగను చేపలు ఏమని వేడుకొన్నాయి?
5. జాలరుల నుంచి చేపలకు ఎటువంటి ప్రమాదం ఏర్పడింది?
6. ఎండ్రి జరిగిన మోసాన్ని ఏ విధంగా గ్రహించింది?

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. యోగి పుంగవుడు శిష్యులకు బోధించిన ధర్మాలు వివరించండి.
2. మోసం నుంచి బయటపడటానికి మోసాన్నే మార్గంగా ఎంచుకొన్న ఎండ్రి కొంగతో ఏమన్నది?
3. నదీతీరంలో కొంగ ఎండ్రితో ఏమని చెప్పింది?
4. కొంగ మాటలు విన్న చేపలు ఏమని ప్రార్థించాయి?
5. ఎండ్రి కొంగబారి నుంచి ఏ విధంగా తప్పించుకొంది?
6. కొంగ తనను కాపాడటం లేదని ఎండ్రి ఏ విధంగా గ్రహించింది?

**ఇ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానం రాయండి.**

1. వంచకులను వంచనతో జయించాలనే నీతిని తెలియజెప్పే కథ రాయండి.
2. కొంగ, ఎండ్రి, చేపల మాటలను సంభాషణరూపంలో రాయండి.
3. కొంగ తన సత్ప్రవర్తనకు కారణంగా చెప్పిన కథ మీ సొంత మాటల్లో రాయండి.

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. బదరికావనమందు సారోదంబను .............................. గలదు.
2. సల్లాపమునందుల్లాసము ..............................
3. సకలదోషంబులకు మూలంబైన లోభంబు ..............................
4. జీవనంబు ..............................
5. తపోధనా! .............................. బట్టి నిన్నెఱుంగుదుము.
6. ఇచ్చటికి కొంత .............................. నిత్యాసంబున కొలను గలదు.
7. ఈ కొండ శిఖరంబున .............................. లెక్కడవి.
8. గమ్యస్థానంబునకు బోకమునుపు నా .............................. విడువను.
9. తెలియక ఈ .............................. పలుకులు విని మోసపోయితినిగదా.
10. మహామహుడు నీవులు .............................. నిప్పు వలెనున్నాడు.

*తన తప్పులను అంగీకరించుట ఎల్లప్పుడూ మంచిది*

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. కర్కటోత్తమా! నీవు మిక్కిలి ............................ (బుద్ధిమంతుడవు /బుద్ధిహీనుడవు)

2. సర్వభూతములందు ........................... దైయుండవలయును. (నిర్దయుం/ సదయుం)

3. ఆ పోకడ చూచి యెంఱ్ఱి యిట్లు ............................ (చింతించెను /ఆలోచించెను)

4. గమ్య ............................ పోకమునుపు నాపట్టు విడువను. (మునకు /స్థానమునకు)

5. నా రక్షణ భారము ............................ (నీది /అతనిది)

**ఊ. కింది పదాలను మీ సొంత వాక్యాలలో రాయండి**

అ) కాళ్ళూనుట ........................................................................................

ఆ) మోసపోవు ........................................................................................

ఇ) అభిమతం ........................................................................................

ఈ) శరణువేడు........................................................................................

**ఋ. కింది పదాలను విడదీసి సంధిపేర్లు రాయండి**

అ) బకోత్తముడు ........................................................................................

ఆ) ఇట్లనియె ........................................................................................

ఇ) వ్రతానుష్ఠానము ........................................................................................

ఈ) ఇప్పుడొక ........................................................................................

**ౠ. కింది సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి - సమాసం పేర్లు రాయండి.**

అ) గంగానది ........................................................................................

ఆ) టక్కరికొక్కెర ........................................................................................

ఇ) ఆకులలములు ........................................................................................

ఈ) కాలమహిమ ........................................................................................

**ఎ. కింది పదాలకు రెండేసి పర్యాయపదాలు రాయండి.**

1) మీనము .......................... ..........................

2) బకము .......................... ..........................

**ఏ. కింది పదాలకు రెండేసి నానార్థాలు రాయండి.**

1) కరము .......................... ..........................

2) మిత్రుడు .......................... ..........................

3) కొమ్మ .......................... ..........................

4) కొమ్ము .......................... ..........................

**ఐ. కింది పదాలకు ప్రకృతి పదాలు రాయండి.**

1) ఓగిరము .......................... ..........................

2) కత .......................... ..........................

**ఒ. కింది వాక్యాలను పరోక్ష అనుకరణ వాక్యాలుగా మార్చి రాయండి.**

'నీకు నేడిట్టి ఖేదంబురాగతంబేమి' అని మీనములు ప్రశ్నించెను.

..............................................................................................................................

..............................................................................................................................

'కాలము జెల్లిన వాడను గాబట్టి యింకనూరకుండ రాదని విచారించి ముముక్షుండనైతిని' అని కొక్కెర పలికెను.

..............................................................................................................................

..............................................................................................................................

యెండ్రి బకముతో 'నా ప్రియమిత్రుడా! ఇక్కడ మీలను జాలరుల వలన రక్షించితివి. అట్లే నన్నును రక్షింపుము' అనెను.

..............................................................................................................................

..............................................................................................................................

**ఓ. కింది రెండేసి వాక్యాలను కూర్చి ఒకే వాక్యంగా రాయండి.**

నీ చిత్తము వచ్చినట్లుచేయుము. అనిన కొక్కెర సమ్మతించెను.

.............................................................................................................

కుళీరము బకము కంఠంబు కఱుక్కున త్రెంచెను. నేలబడి ప్రాణంబు తప్పించుకొనెను.

.............................................................................................................

మాయికులయందు బుద్ధిమంతుడు. మాయావియై ప్రవర్తించవలె.

.............................................................................................................

మాయికులయందు బుద్ధిమంతుడు. ఋజువుగా ప్రవర్తింపరాదు.

.............................................................................................................

ఇచ్చటికి కొంత దవ్వున నిత్యాపంబను కొలను గలదు. అందులకు మిమ్మందఱ కొనిపోయెదను.

.............................................................................................................

**ఔ. కింది వాక్యాల్లో కింద గీతగీచిన పదాల వ్యాకరణ కార్యాలను తెల్పండి.**

బదరికావనమందు సారోదంబను కాసారముగలదు.............................................

ఓయీ! బకోత్తమా! నమస్కారం.............................................

కర్కటకోత్తమా! నీవు బుద్ధిమంతుడవు.............................................

సకల దోషములకు లోభము మూలము.............................................

మీ సేవలగోరి వచ్చినవారము............ ...............................

పురుషార్థమునందు బుద్ధినిలిపితిని .............................................

**క. కింది వాటిలోని అలంకారాన్ని గుర్తించండి.**

నిట్టూర్పు నిగుడ ఆలోచించి, తలపంకించి, యుంకించి ఇట్లనియె

.............................................................................................................

టక్కరి కొక్కెర

.............................................................................................................

నీ వచనములు సల్లాపమునందుల్లాసమును పుట్టించెడు

..................................................................................................................................

ఈ ఖలుని పలుకులు విని మోసపోతిని

..................................................................................................................................

బకము దుష్కరంబైన తపంబు చేయుదానివలె వొంటికాలిలో నిలువంబడి ఉండెను.

..................................................................................................................................

**ఖ. కింది పదాలకు అర్థాలను సూచించండి.**

దరహాసము ....................................

ఖగము ....................................

**గ. కింది పదాలలో గురులఘువులు గుర్తించండి**

దుష్కరము. ....................................

శ్రోత్రపేయము ....................................

సల్లాపము ....................................

ముముక్షుత్వం ....................................

నయము ....................................

## 20.11 పాఠ్యేతర అంశాలు

**అ. మీకు తెలిసిన ఒక నీతి కథను పదివాక్యాల్లో రాయండి.**

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

**ఆ. కింది చిత్రాలు చూసి కథ రాయండి.**

........................................................................................................................



ఇ. కింద ఇచ్చిన నమూనా మనియార్డర్ ఫారం నింపండి.




ఈ. కింది విషయం చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

## పింగళి వెంకయ్య

మనజాతీయ పతాకానికి రూపకల్పన చేసిన దేశభక్తుడు పింగళి వెంకయ్య. ఈయన మన ఆంధ్రుడు. ఈయన 1876 సం॥లో జన్మించారు. పింగళి వెంకయ్య ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. అక్కడ కొద్దికాలం బ్రిటిష్ సైన్యంలో పనిచేసి, ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈయన మనదేశం వచ్చి బందరు జాతీయ కళాశాలలో ఉపన్యాసకుడుగా పనిచేశారు. మాతృదేశానికి ఒక జెండా తయారు

చెయ్యడానికి 1907 నుండి ప్రయత్నించసాగారు. వెంకయ్య 1913లో జరిగిన జాతీయ కాంగ్రెసు మహాసభలకు హాజరై, జాతీయ పతాకం గురించి జాతీయ నాయకులతో చర్చించారు.

1916లో 'భారతదేశానికి ఒక జాతీయ పతాకం' అనే పుస్తకాన్ని ఆంగ్లభాషలో రాశారు 1921లో ఆంధ్రప్రాంతాన్ని సందర్శించిన గాంధీజీని కలిసి వెంకయ్య జాతీయ పతాకం గురించి చెప్పారు. గాంధీగారి సూచనల మేరకు ఈయన భారతదేశానికి ఒక త్రివర్ణపతాకాన్ని రూపొందించారు. ఈయన 1963లో అమరుడయినారు.

**ప్రశ్నలు:**

అ) పింగళి వెంకయ్య ఉన్నత విద్య ఎక్కడ నేర్చారు?

సమాధానం :.......................................................................................................

ఆ) ఉపన్యాసకునిగా పింగళి ఎక్కడ పనిచేశారు?

సమాధానం :.......................................................................................................

ఇ) 'భారతదేశానికి ఒక జాతీయ పతాకం' అనే పుస్తకం ఎవరు రాశారు?

సమాధానం :.......................................................................................................

ఈ) గాంధీజీని వెంకయ్య ఎప్పుడు కలిశారు?

సమాధానం :.......................................................................................................

**ఉ. కింద సూచించిన అక్షరాలను ఉపయోగిస్తూ ఏర్పడే పదాలను పట్టిక రూపంలో రాయండి.**

| | | |
|---|---|---|
| అ | ర | గ |
| ద | ధ | ము |
| వ | ఊ | య |

ఉదా : నగరము

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఊ. కింది పట్టిక ఆధారంగా వీలయినన్ని వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| నేను | నిన్న | బడికి | పోతాను |
| మేము | రేపు | నాటకానికి | పోయాడు |
| రవి | రేపు | సినిమాకి | పోయింది |
| సీత | రోజూ | నవల | చదివింది |
| విద్యార్థులు | | | చదువుతారు |
| | | | పోతోంది |
| | | | పోతున్నాను |
| | | | పోయారు |

ఉదా : సీత నిన్న నవల చదివింది.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........

..........

..........

..........

..........

..........

..........

..........

..........

..........

**ఋ. కింది గ్రాంథిక భాషావాక్యాలను ఆధునిక భాషలోకి మార్చి రాయండి**

ఉదాహరణ చూడండి.

ఉదా: ఆ పోకడ చూచి యెండ్రి యిట్లు చింతించె.
ఆ పోకడను చూసి యెండ్రి యిలా చింతించింది.

1) ఇచ్చటికిఁ గొంత దవ్వున నిత్యాపంబను కొలను గలదు.

..........

2) ఆహా! తెలియక యీ ఖలుని పలుకులు విని మోసపోయితిని గదా!

..........

3) ఇప్పుడొక యుపాయము చెప్పెద వినుము.

..........

4) మాయికుల యందు బుద్ధిమంతుడు మాయావి యయి ప్రవర్తింపవలె.

..........

పాఠం - 21

# 21.0 పర్యావరణ పరిరక్షణ

## 21.01 భూమిక

పర్యావరణం, పరిసరాలు అనే మాటలు మనం ప్రతి రోజూ వింటూనే ఉంటాం. పర్యావరణం అనగా మన చుట్టూ ఉన్న మనుషులు, జంతువులు, వృక్షాలు, గాలి, నీరు, కొండలు, గుట్టలు మొదలైనవి. ఈనాడు మానవుని స్వార్థ ప్రయోజనాలకు పర్యావరణం కలుషితమౌతుంది. ప్రకృతిలో సమతుల్యత లోపిస్తోంది. ఇప్పటికే మనం అభివృద్ధి పేరుతో భావితరాలవారి వనరులను కలుషితం చేశాం. పరిపోషిత వికాసాభివృద్ధి అంటే పర్యావరణాన్ని కలుషితం చేయడం కాదు. మన అభివృద్ధితోపాటు పర్యావరణాన్ని పరిరక్షించటం ఎంతేని అవసరం. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను ఈ పాఠంలో చదువవచ్చు.

## 21.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు.

- పర్యావరణ భావనను అర్థం చేసుకుంటారు.
- పర్యావరణ క్షీణత - అందుకు కారణాలను గ్రహిస్తారు.
- పరిపోషిత వికాసాభివృద్ధి అంటే ఏమిటో, దాని ఆవశ్యకం ఏమిటో గుర్తిస్తారు.
- పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలపాత్రను గుర్తిస్తారు.
- పర్యావరణ జాగృతి కొరకు పాటు పడ్తారు.

## 21.03 కొత్త పదాలు

| | | | |
|---|---|---|---|
| చైతన్యం | క్షీణత | గగనకుసుమాలు | నిర్లక్ష్యం |
| సంక్షోభం | ముడిపెట్టుకొనుట | సమాహారం | |

## 21.04 మూలపాఠం-1

కోనలు - కొండలమధ్య దారులు
అభివృద్ధి - ప్రగతి
ప్రవర్తన - నడవడి
బాహ్యబలం - వెలుపలి శక్తి
సమాహారం - కలగలిసిన మొత్తం
క్లుప్తం - చిన్నగా

పర్యావరణం అనగా మన పరిసరాలు. మన చుట్టూ ఆవరించి యున్న గాలి, నీరు, వాతావరణం, చెట్లు, చేమలు, జంతువులు, మనుషులు, కొండలు, కోనలు. అంటే మన చుట్టూ వుండే ప్రకృతి. ప్రాణికోటి జీవితం, ప్రవర్తన మరియు పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేసే అన్ని బాహ్యబలాల సమాహారమే పర్యావరణం అని చెప్పవచ్చు. చాలా క్లుప్తంగా పర్యావరణం అంటే - ప్రకృతి.

- పరిసరాలు
- జీవులు, జీవరాసుల పని విధానం, జీవన సరళి
- జీవరాసుల జీవనశైలిని, సరళిని ప్రభావితంచేసే అంశాలుగా భావించవచ్చు.

శాస్త్రవేత్తలు పర్యావరణాన్ని ప్రాకృతిక, మానవ నిర్మిత పర్యావరణాలుగా విభజిస్తారు.

సరళి - తీరు
ప్రాకృతికం - ప్రకృతి సంబంధం
విభజించుట - ముక్కలు చేయుట, భాగించుట
సముదాయము - గుంపు, సమూహం

ప్రకృతిలో గల జీవ, భౌతిక అంశాలన్నింటినీ కలిపి ప్రాకృతిక పర్యావరణంగా నిర్వచించవచ్చు. ఈ ప్రాకృతిక పర్యావరణాన్ని జీవపర్యావరణం, భౌతిక పర్యావరణం అంటూ కూడా విభజించవచ్చు. జీవ పర్యావరణం జీవులకు సంబంధించినదైతే, భౌతిక పర్యావరణం ప్రకృతిలోని గాలి, నీరు, వాతావరణాలకు చెందినట్టిది.

సమతుల్యత - సమానత్వం
అనర్థం - కీడు, జరుగరానిది
నిర్మితము - కట్టినది

మానవుడు తన అవసరాల కొరకు ఓ కొత్త వాతావరణాన్ని నిర్మించుకున్నాడు. సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక, సాంకేతిక, వినోదాత్మక అంశాలన్నీ మానవ నిర్మితాలే. వీటి సముదాయాన్నే మానవ నిర్మిత పర్యావరణమంటారు.

ప్రాకృతిక, మానవ నిర్మితపర్యావరణాలు పరస్పర సంబంధితాలు. ఇవి ఒకదానికొకటి ప్రేరణ కల్గిస్తాయి. ప్రభావితం చేస్తాయి. ఈ రెంటిమధ్య సమతుల్యత లోపిస్తే అనర్థాలు అనేకం.

నాగరకత పెరిగేకొద్దీ మానవుని అవసరాలు పెరుగుతున్నాయి. మానవుడు ప్రాథమిక అవసరాలైన తిండి, బట్ట, ఇల్లు కొరకు ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకు సహజ వనరులను విచక్షణారహితంగా నాశనం చేస్తుండటం వల్ల ప్రకృతిలోని సమతుల్యత లోపించి, పరిసరాల క్షీణత ప్రారంభమైంది. ప్రకృతిలోని జీవ, భౌతిక సంబంధిత కారకాలు పరస్పరం చర్య నొందుతూ భూమిపై జీవుల మనుగడకు దోహదపడుతున్నాయి. పారిశ్రామిక విప్లవానంతరం జీవావరణంలో అనేక మార్పులు సంభవించాయి. ఇటీవలి కాలంలో ఈ మార్పులు శీఘ్రతర మవటంవల్ల అనేక వృక్ష, జంతు జాతులు, భూమి అంతరించి పోయే ప్రమాదం ఏర్పడింది. మానవుని మనుగడకే ముప్పు ఏర్పడింది. మానవుడు తాను సాధించిన సాంకేతిక ప్రగతికి తానే బలైపోతున్నాడు.

విచక్షణ - మంచి చెడుల మధ్య భేదము తెలిసి ఉండుట
రహితము - లేనిది, శూన్యము
క్షీణత - నాశము
మనుగడ - జీవనము
ముప్పు - ఆపద
ప్రగతి - ముందడుగు, అభివృద్ధి

జన సాంద్రత పెరగడం వల్ల అనేకమైన పర్యావరణ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. వాటిలో ముఖ్యమైనవి - ఆహారం కొరత, స్థలాభావం, నీటి కొరత పారిశుధ్య సమస్యలు. స్వచ్ఛమైనగాలి, నీరు ఈనాడు లభించటం గగనకుసుమమైపోయాయి. ఈ విధంగా మానవజీవన విధానాలవల్ల కలిగే పరిసరాల కాలుష్యాన్ని పరిసరాల క్షీణతగ పేర్కొనవచ్చు.

పర్యావరణంలో ఏర్పడిన ఈ సంక్షోభం ప్రపంచ సమస్యగా మారి మానవుని భవిష్యత్తునే ప్రశ్నిస్తోంది. ఈ సమస్య అందరి సమస్య. అన్ని దేశాల్లోనూ ఈ సమస్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సంక్షోభ నివారణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సాంద్రత - దళసరితనం
ఉత్పన్నము - పుట్టుట
గగనకుసుమము - ఆకాశ పువ్వు
కాలుష్యము - మలినము
సంక్షోభం - కలవికలం
నివారణ - ఆపుట

మృతకళేబరం - చనిపోయిన శరీరం
మలినం - చెడువదార్థం
పరిధి - హద్దు
వ్యర్థం - అనవసరం
మితిమీరుట - ఎల్లలు దాటుట
దుష్ఫలితాలు - చెడు ఫలితాలు

కొంత మేరకు మలిన పదార్థాలను తనలో ఇముడ్చు కునే అద్భుతమైన శక్తి ప్రకృతికి ఉంది. మృతకళేబరాలను మట్టిగా మార్చి తనలో ఇముడ్చుకుంటుంది. ఇనుము రూపంలో గల వివిధ మలినాల్ని పరిశుద్ధపర్చుకో గల్గుతుంది. అయితే ప్రకృతికి గల ఈ శక్తికి కూడా కొంత పరిధి ఉంది. మానవుని విపరీత నాగరకత కారణంగా విడిచే వ్యర్థపదార్థాల పరిమాణం నానాటికి మితిమీరిపోవడం వల్ల ప్రకృతికూడా ఓరిమి కోల్పోతుంది. ఫలితంగా ఈ దుష్ఫలితాలకు మన ముందు తరాల వారికి కూడా బాధలు పడక తప్పదు.

## పర్యావరణ క్షీణతకు కారణాలు:

పర్యావరణ క్షీణతకు కారణాలు అనేకాలు ఉన్నాయి. వాటిలో • అధునిక సాంకేతికాభివృద్ధి • జనాభావిస్ఫోటం • అదుపు తప్పిన సహజ వనరుల వాడకం • అదుపుతప్పిన పారిశ్రామికీకరణం • అటవీ నాశనం • పేదరికం

## పాఠ్యగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. మానవుని ప్రాథమిక అవసరాలు ( )

అ) గాలి, నీరు, ఆహారం ఆ) తిండి, బట్ట, ఇల్లు ఇ)భార్య, పిల్లలు ఈ)తల్లి, తండ్రి

2. వృక్ష, జంతుజాలాలు ఇటీవలికాలంలో అంతరించిపోవుటకు కారణం ( )

అ) పారిశ్రామిక విప్లవం ఆ)సాంకేతిక విప్లవం ఇ)సాంస్కృతిక విప్లవం ఈ)రాజకీయ విప్లవం

3. జనాభా పెరుగుదల వల్ల కల్గే ముఖ్యమైన పర్యావరణ సమస్య ( )

అ) ఆహారసమస్య ఆ)ఇంటి సమస్య ఇ)నీటి సమస్య ఈ)గాలిసమస్య

4. మానవుడు తన్నుతాను బలి ఇచ్చుకొనేది ( )

అ) పర్యావరణానికి ఆ) జగత్తుకు ఇ)తాను సాధించిన సాంకేతిక ప్రగతికి ఈ) తన కర్మానికి

5. మలిన పదార్థాలను ఇముడ్చుకొనే శక్తి కల్గినది. ( )

అ) జగత్తు ఆ)అడవి ఇ)నీరు ఈ)ప్రకృతి

సమాధానాలు : 1-అ, 2-అ, 3-అ, 4-ఇ, 5-ఈ

## 21.05 మూలపాఠం-2

మానవుడు సాధించే పరిపోషిత వికాసాభివృద్ధి. ప్రస్తుత తన అవసరాలను తీర్చేదిగా, తనకు ఉన్నత స్థాయిని కలిగించేదిగా ఉండాలిగాని దాని ద్వారా తన ముందు తరాలవారికి హాని కల్గించేదిగా ఉండరాదు. ప్రస్తుత పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. స్వార్థపరుడైన మానవుడు తన అభివృద్ధి కొరకు భవిష్యత్‌లో కల్గే హాని కారణాల గురించి మర్చిపోయాడు. అర్థిక వనరులు, జీవావరణం, సహజవనరుల నిర్వహణ వంటి అంశాలను తన పరిధికి లోబడి తన భవిష్యత్‌కు తనే ముడిపెట్టుకొని చూస్తున్నాడేగాని, తన ప్రవర్తన తన పరిసరాల్లో కల్గించే ప్రభావాల్ని లెక్కచేయడం లేదు. ఈ స్వార్థచింతన సంకుచిత భావన పర్యావరణంపై ఎంతో ప్రభావాన్ని చూపడమేకాక తను, తనతోటివారి మనుగడనేకాక, ముందుతరాలవారి భవిష్యత్తును ప్రశ్నిస్తోంది.

పరిపోషిత - పోషింపబడిన
ప్రతికూలం - విరుద్ధం
సహజవనరులు -
నాణ్యత - మేలిమి
కలవరపడుచు - ఆందోళనకు గురిచేయు
వైతన్యం - మార్పు (వికాసం)
చింతన - ఆలోచన
భావన - ఆలోచన

ఈ ప్రశ్నలకు సమాధానాలు పర్యావరణ యాజమాన్యపద్ధతులు చెప్తాయి.

సహజంగా పర్యావరణ యాజమాన్యాలలో రెండు పద్ధతులను పాటిస్తారు. వాటిలో ఒకటి రక్షణపద్ధతి. ఈ పద్ధతిలో మానవుడు సహజసిద్ధమైన ప్రక్రియనే అనుసరించాలి. తాను భౌతిక, సహజ పర్యావరణానికి పూర్తిగా అనుకూలంగా నడచుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతికూలంగా సహజ వనరులను వాడుకోవడం చేయరాదు, ప్రకృతిని పరిరక్షించడంలో తన అవసరాలను త్యాగం చేయాలి.

ఇక రెండోదైన సంప్రదాయిక పద్ధతిలో మానవుడు ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా సర్దుకుపోవాలి. అంటే పర్యావరణ సమతుల్యతకు భంగం కల్గకుండా పర్యావరణ నాణ్యతను కాపాడుతూ, తన అభివృద్ధికి సహజవనరులను వాడుకోవాలి. ఇది మంచి పద్ధతి.

## పాఠ్యగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. పర్యావరణ యాజమాన్య పద్ధతుల్లో అత్యంత మంచి పద్ధతి ( )
అ) రక్షణ పద్ధతి ఆ)సాంప్రదాయిక పద్ధతి ఇ)పరిపోషిత పద్ధతి ఈ)పారిశ్రామిక పద్ధతి

2. ప్రకృతిని పరిరక్షించడంలో తన అవసరాలను త్యాగం చేయాలి అని చెప్పే పద్ధతి ( )
అ) సాంప్రదాయిక పద్ధతి ఆ)రక్షణ పద్ధతి ఇ)పరిపోషిత పద్ధతి ఈ)పారిశ్రామిక పద్ధతి

3. సాంప్రదాయిక పద్ధతిలోని ముఖ్యాంశం ( )
అ) పర్యావరణ నాణ్యతను కాపాడుతూ మానవుడు తన అభివృద్ధికి సహజవనరులను వాడుకోవాలి.

అ) పర్యావరణ నాణ్యతను పాటించక తన అభివృద్ధికి సహజ వనరులను వాడుకోవాలి.

ఇ) ఎట్టి పరిస్థితుల్లోనూ సహజ వనరులను అనుకూలంగా వాడుకోకపోవడం

ఈ) ప్రకృతిని పరిరక్షించడంలో తన అవసరాలను త్యాగం చేయాలి.

4. పర్యావరణ యాజమాన్య సహజపద్ధతులు ( )

అ) ఆరు ఆ)మూడు ఇ)రెండు ఈ)పది

5. మానవుడు అనుగుణంగా నడుచుకోవల్సింది ( )

అ) ఆకాశంలో కల్గే మార్పులకు ఆ)వానకు ఇ)చలికి ఈ)ప్రకృతి మార్పులకు

6 భవిష్యత్తును కూడా ప్రశ్నించే మానవ చింతన ( )

అ) నిస్స్వార్థం ఆ) కోపం ఇ)ఆలోచన ఈ)స్వార్థం

సమాధానాలు :1-అ, 2-అ, 3-అ, 4-ఇ, 5-ఈ, 6-ఈ.

## 21.06 మూలపాఠం-3

నేటి పర్యావరణ స్థితి మనందరిని కలవరపరుస్తుంది. దీని నివారణకు మన అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా చాలా అవసరం.

పర్యావరణ పరిరక్షణ దిశగా భారతప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండళ్ళను స్థాపించింది. పర్యావరణ అంశాలను పాఠశాలల్లో పాఠ్యాంశాలుగా చేర్చింది. పరిసరాల విజ్ఞానానికి ప్రాముఖ్యత నిచ్చింది. పర్యావరణ పరిరక్షణకు ఎన్నో చట్టాలను తెచ్చింది. పునరుత్పత్తి చెందే వనరుల వాడుకను ప్రోత్సహిస్తోంది. పర్యావరణ క్లబ్‌లు ఏర్పాటుచేసి వాటిద్వారా పర్యావరణ పరిరక్షణకై ప్రజలలో చైతన్యాన్ని కల్గింపజేస్తోంది.

కలవరము - ఆందోళన
కాలుష్యం - మలినం
నియంత్రణ - అదుపులో ఉంచుట
పునరుత్పత్తి - తిరిగి ఉత్పత్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జన్మభూమి, పచ్చదనం - పరిశుభ్రత వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పర్యావరణ రక్షణపై స్పష్టమైన నిబంధనలు రాజ్యాంగాల్లో ఉండడం అరుదైన అంశం. కాని మన రాజ్యాంగంలో అధికరణం 48-ఎ 'పర్యావరణ రక్షణకు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి. దేశంలో వనాలను వన్యప్రాణులను కాపాడడం రాజ్యవిధి' అని మార్గదర్శక సూత్రాల్లో స్పష్టంగా పేర్కొంది. ప్రభుత్వానికే కాదు, పౌరులకు కూడా పర్యావరణ రక్షణ ప్రధానమైన బాధ్యత అని అధికరణం 51-ఎ (జి) చెప్తున్నది.

నిబంధనలు - చట్టాలు
వనాలు - అడవులు
వన్యప్రాణులు - అడవి జంతువులు

ఈ విధంగా రాజ్యాంగం ప్రాథమిక హక్కులలో, ఆదేశిక సూత్రాలలో పౌరుడి ప్రాథమిక విధులలో పర్యావరణానికి ప్రాధాన్యం నిచ్చింది.

మారుతున్న సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక అవసరాలకు అనుగుణంగా పర్యావరణ

భావనను అందరూ అవగాహన చేసుకోవాల్సి ఉంది. పచ్చదనం - పరిశుభ్రం, నీరు-మీరు, జన్మభూమి, చెట్లు నాటుట వంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి.

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1.మన రాజ్యాంగంలో పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశించబడిన అధికరణం ( )
అ) 48-డి ఆ)49-ఎ ఇ)50-డి ఈ)51-ఎ

2. రాజ్యాంగంలోని 51-ఎ(జి) అధికరణం దేనిని తెల్పుతుంది. ( )
అ) పౌరులకు కూడా పర్యావరణ రక్షణలో బాధ్యత వుంది.
ఆ)ప్రభుత్వానిదే పర్యావరణ పరిరక్షణ బాధ్యత
ఇ) పౌరులు, ప్రభుత్వం ఉమ్మడి బాధ్యత
ఈ) ప్రభుత్వేతర సంస్థలది ముఖ్యపాత్ర

3. ప్రాకృతిక పర్యావరణాన్ని ఎన్ని తెగలుగా విభజింపవచ్చు ( )
అ) రెండు ఆ)మూడు ఇ)నాల్గు ఈ)ఐదు

4. జీవ పర్యావరణం దేనికి సంబంధించినది ( )
అ) భౌతిక అంశాలకు ఆ)బాహ్యబల అంశాలకు ఇ)జీవులకు ఈ)ప్రకృతికి

5. భౌతిక పర్యావరణం అనగా ( )
అ) మానవ నిర్మిత పర్యావరణం
ఆ ) ప్రకృతిలోని గాలి, నీరు, వాతావరణాలకు సంబంధించిన
ఇ) జీవ భౌతిక అంశాలకు సంబంధించినది
ఈ) జీవరాసుల జీవనశైలికి సంబంధించినది.

6. మానవనిర్మిత పర్యావరణానికి ఉదాహరణ ( )
అ)సమపర్యావరణం ఆ)ప్రాకృతిక పర్యావరణం
ఇ)భౌతిక పర్యావరణం ఈ)రాజకీయ పర్యావరణం

7. పర్యావరణాల్లో సమతుల్యత లోపం ( )
అ) అనర్థదాయకం ఆ)ప్రయోజనకరం ఇ)అవశ్యం ఈ)అలా జరుగదు. ( )

**సమాధానాలు:** 1-అ, 2-అ, 3-అ, 4-ఇ, 5-అ, 6-ఈ, 7-అ.

## 21.07 కీలక భావనలు

- పర్యావరణం అనగా మన పరిసరాలు
- పర్యావరణం అంటే ప్రకృతి
- నాగరకత పెరిగేకొలది మానవుల అవసరాలు పెరుగుతున్నాయి.
- జనసంఖ్య పెరగడం పర్యావరణ సమస్యకు ఓ కారణం
- పర్యావరణ సంక్షోభం ప్రపంచం భవిష్యత్తును ప్రశ్నిస్తోంది.
- మలినాలను తనలో ప్రకృతి ఇముడ్చుకుంటుంది.
- నాగరకత ప్రభావంతో మానవుడు విడిచే వ్యర్థ పదార్థాల పరిమాణం పెరుగుతోంది.
- ప్రకృతికి జరిగే నష్టాలవల్లముందు తరాల వారికి కూడా బాధలు తప్పవు.
- పరిపోషిత వికాసాభివృద్ధి అంటే మానవుడు తను సాధించే అభివృద్ధి
- తన తాత్కాలిక అవసరాలకోసం మానవుడు భవిష్యత్తును మారుస్తున్నాడు.
- పర్యావరణాన్ని రక్షణపద్ధతిలో, సంప్రదాయపద్ధతిలో కాపాడుకోవచ్చు.
- పర్యావరణ సమతుల్యతకు ఏ పరిస్థితుల్లోనూ భంగం కలుగనీయరాదు.
- భారతప్రభుత్వం పర్యావరణ రక్షణకు పలుచర్యలు చేపట్టింది.
- మన రాజ్యాంగంలో కూడా పర్యావరణకు సంబంధించిన నిబంధనలున్నాయి.
- ప్రాకృతిక, మానవనిర్మిత పర్యావరణాలను మనం కాపాడుకోవాలి.
- మానవనిర్మిత పర్యావరణంలో ఆర్థిక, సామాజిక, వినోదాత్మక అంశాలు చేరతాయి.
- మానవుడు తన సాంకేతిక ప్రగతితో తనకే ముప్పు తెచ్చుకుంటున్నాడు.
- వివిధ పర్యావరణాల మధ్య పరస్పర సంబంధం ఉండాలి.

## 21.08 వ్యాఖ్య-విశేషాంశాలు

### రాజ్యాంగం - అధికరణాలు

భారత రాజ్యాంగంలోని ఆదేశికసూత్రాలు ఒక ప్రత్యేకత కలవి. ఇవి ప్రవేశికలోని ఉన్నత ఆదర్శాలను సాధించడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు ఇవ్వబడిన మార్గదర్శక సూత్రాలు: ప్రాథమిక విద్య, మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ ఈ సూత్రాల్లో కొన్ని.

## 21.09 పాఠగత వ్యాకరణం

**అ) సంధులు**

సమాహారము - సమ +ఆహారము - సవర్ణదీర్ఘసంధి

జీవావరణము - జీవ +ఆవరణము - సవర్ణదీర్ఘసంధి

పదార్థము - పద + అర్థము - సవర్ణదీర్ఘసంధి

వికాసాభివృద్ధి - వికాస + అభివృద్ధి - సవర్ణదీర్ఘసంధి

పాఠ్యాంశం - పాఠ్య + అంశం - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

ప్రాణికోటి - ప్రాణుల యొక్క కోటి - షష్ఠీ తత్పురుషం

బాహ్యబలము - బాహ్యమువైన బలము - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

సమతుల్యత - సమమైన తుల్యత - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

గగనకుసుమం - గగనమందలి కుసుమం - సప్తమీ తత్పురుష సమాసం

వ్యర్థపదార్థములు - వ్యర్థములైన పదార్థములు - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

**ఇ) జాతీయాలు**

బలియగుట - ఆహుతియగుట

గగనకుసుమము - గగనం అంటే ఆకాశం. శూన్యం. అందులో పుష్పం అంటే ..., లేనిదాన్ని ఆశించడం

మితిమీరుట - హద్దులు దాటుట

సర్దుకుపోవుట - ఒదిగిపోవుట

కలవరపరచుట - ఆదుర్దాకు లోనుచేయుట

**ఈ) వ్యతిరేకార్థబోధక పదాలు**

అవసరం - అనవసరం

జీవులు - నిర్జీవులు

స్వచ్ఛము - కలుషితము, మలినము

ప్రస్తుతము - అప్రస్తుతము

సహజము - అసహజము

ప్రతికూలము - అనుకూలము

## 21.10 పాఠాంత ప్రశ్నలు

**అ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఐదారు మాటల్లో సమాధానాలు రాయండి.**

1. పర్యావరణ భావనను నిర్వచించండి.
2. ప్రాకృతిక పర్యావరణ మనగానేమి?
3. మానవ నిర్మిత పర్యావరణమని దేన్ని అంటారు?
4. పర్యావరణ విపత్తుకు మూడు కారణాలను పేర్కొనండి
5. పర్యావరణ పరిరక్షణకు ప్రకృతిచేసే సహాయాన్ని వివరించండి.
6. పరిపోషిత వికాసాభివృద్ధి అంటే ఏమిటి?
7. పర్యావరణ పరిరక్షణలో పౌరుల పాత్రను వివరించండి.

**ఆ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానాలు రాయండి.**

1. పర్యావరణ భావాన్ని నిర్వచించండి.
2. ప్రాకృతిక పర్యావరణాన్ని సోదాహరణంగా వివరించండి.
3. మానవ నిర్మిత పర్యావరణం అటే ఏమిటో తెల్పండి.
4. పర్యావరణ విపత్తుకు కారణాలు ఏమిటి?
5. పర్యావరణ క్షీణతకు మానవుడే కారకుడు - వివరించండి.
6. పర్యావరణ క్షీణతకు గల ఐదు కారణాలను పేర్కొనండి.
7. పరిపోషిత వికాసాభివృద్ధి అంటే ఏమిటి? దాని ఆవశ్యకతను వివరించండి.
8. పర్యావరణ యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా రాయండి.
9. పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ పాత్రను గురించి వివరించండి.
10. పర్యావరణ పరిరక్షణలో మన రాజ్యాంగంలోని అధికరణాలు ఏమి తెల్పినాయా వివరించండి.

**ఇ. కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానాలు రాయండి.**

1. పర్యావరణ యాజమాన్య పద్ధతుల గురించి వివరించండి.

2. పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ పాత్రను వివరించండి.

3. మన రాజ్యాంగంలో పర్యావరణ రక్షణకు తీసుకొన్న చర్య లేమిటి?

4. పర్యావరణ కలుషితానికి మానవుడే కారకుడు - వివరించండి.

**ఈ. కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. పర్యావరణం అనగా మన ..............................
2. నాగరకత పెరిగేకొద్దీ .............................. అవసరాలు పెరుగుతున్నాయి.
3. జనసాంద్రత పెరగడంవల్ల అనేక .............................. సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి.
4. మానవుడు తాను సాధించిన .............................. ప్రగతికి తానే బలైపోతున్నాడు.
5. పరిపోషిత వికాసాభివృద్ధి అంటే మానవుడు తను సాధించే ..............................
6. పర్యావరణ యాజమాన్యంలో .............................. పద్ధతులను పాటిస్తారు.
7. నేటి పర్యావరణ స్థితి మనందరినీ ..............................
8. భారతప్రభుత్వం కాలుష్య .............................. మండళ్ళను స్థాపించింది.
9. మానవుడు తన అవసరాలకోసం ఓ కొత్త.............................. నిర్మించుకున్నాడు.
10. ప్రాకృతిక, మానవ నిర్మిత పర్యావరణాలు పరస్పర ..............................

**ఉ. కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. జనసాంద్రత .............................. వల్ల అనేక పర్యావరణ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. (పెరగడం / తగ్గడం)

2. మృతకళేబరాలను .............................. మార్చి భూమి తనలో ఇముడ్చుకుంటుంది. (మట్టిగా / నీరుగా)

3. రక్షణ పద్ధతిలో మానవుడు సహజసిద్ధమైన .............................. నే అనుసరించాలి. (ప్రక్రియ / పని)

4. పర్యావరణ రక్షణపై స్పష్టమైన .............................. రాజ్యాంగంలో ఉండటం అరుదైన అంశం (హక్కులు / నిబంధనలు)

**ఊ. కింది పదాలలోని సంధిని విడదీసి అవి ఏ సంధులో తెల్పండి.**

కలుషిత మౌతోంది ..............................

ఉత్పన్నమౌతున్నాయి ..........................................................

పదార్థం ..........................................................

వికాసాభివృద్ధి ..........................................................

ప్రభుత్వేతర ..........................................................

పునరుత్పత్తి ..........................................................

రాజ్యాంగం ..........................................................

**ఋ. కింది సమాసపదాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసం పేరు తెల్పండి.**

ప్రాణికోటి ..........................................................

సహజవనరులు ..........................................................

సమతుల్యత ..........................................................

వ్యర్థ పదార్థాలు ..........................................................

స్వార్థపరుడు ..........................................................

పర్యావరణ క్లబ్బులు ..........................................................

రాజ్యవిధి ..........................................................

ప్రాథమిక హక్కు ..........................................................

ఆదేశసూత్రం ..........................................................

**ౠ. కింది వాక్యాలను కోరిన విధంగా మార్చి రాయండి.**

పర్యావరణం అంటే ప్రకృతి. (ప్రకృతి' అనే పదాన్ని మొదట ఉంచి వాక్యం రాయండి)

..........................................................

నాగరకత పెరిగేకొద్దీ మానవుల అవసరాలు పెరుగుతున్నాయి. (మానవుల అనే పదం వాక్యం మొదటి ఉంచి రాయండి)

..........................................................

పరిపోషిత వికాసాభివృద్ధి అంటే మానవుడు సాధించే అభివృద్ధి ('పరిపోషిత వికాసాభివృద్ధి'

అనే పదాన్ని వాక్యం చివర రాయండి)

..............................................................................................................

ఇది మంచి పద్ధతి. (వ్యతిరేకార్థక వాక్యం)

..............................................................................................................

నేటి పర్యావరణ స్థితి మనందరినీ కలవరపరుస్తున్నది (వ్యతిరేకార్థక వాక్యం)

..............................................................................................................

**ఎ. కింది వ్యాకరణ కార్యాలకు ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.**

విధ్యర్థక వాక్యం ..............................................................................

నిశ్చయార్థక వాక్యం

..............................................................................

ఆశ్చర్యార్థక వాక్యం

..............................................................................

క్రియారహిత వాక్యం

..............................................................................

ఔపవిభక్తికం ..............................................................................

గురువు ..............................................................................

లఘువు ..............................................................................

యతి ..............................................................................

ప్రాస ..............................................................................

**ఏ. కింది జాతీయాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

త్యాగం చేయుట

..............................................................................................................

ఆధారపడుట

..............................................................................................................

ఘుప్పు ఏర్పడుట

..............................................................................................

తానే బలియగుట

..............................................................................................

పొటువడుట

..............................................................................................

**ఐ. కింది పదాలకు సరైన అర్థాలను గుర్తించండి.**

అభివృద్ధి (ప్రగతి /ప్రయోజనం) ..............................................

సంభవించుట (సంస్కరించుట /జరుగుట)..............................................

మృతకళేబరం (చనిపోయిన జీవి శరీరం /బ్రతికినజీవి శరీరం) ..............................

పరిధి (హద్దు /ప్రతిన) ..............................................

హాని (లాభం నష్టం) ..............................................

కలవరపడు (కలలుకను /ఆందోళన చెందు) ..............................................

ప్రతికూలం (ఒద్దు /విరుద్ధం) ..............................................

పాఠం-22

# 22.0 తుల్యభాగజననం

- శ్రీనాథుడు

## 22.01 భూమిక

త్రిపురాసుర సంహారం పంచారామాల ఆవిర్భావానికి కారణమైంది. దీంట్లో సప్తర్షులు గోదావరినదీ జలాన్ని తెచ్చి భీమనాథుడికి అభిషేకించడం, సప్తగోదావరి, తుల్యభాగానదుల జనన క్రమం వివరించడం జరిగింది. దక్షారామ ప్రాంతంలో గోదావరి నదీ ప్రవాహవేగానికి అక్కడ ఉండే దైత్యమునుల ఆశ్రమహోమద్రవ్యాలు, సంభారాలు, ఇతర సామగ్రి కొట్టుకుపోయాయి. అందుకు కోపించిన దైత్యమునులు గోదావరిని ఎండిపోయేట్టుగా శపించారు. ఇందుకు ప్రతిగా దేవమునులు రాక్షసులకు ఆశ్రయంగా ఉండే పుణ్యవాహినిని (తుల్యభాగను) అపూజ్యగా, అస్పృశ్యగా ఉండమని శపించారు. అప్పుడు నదీ దేవతయైన తుల్యభాగుడు రెండు పక్షాల వారికి మధ్యవర్తిగా నిలిచి దేవతలను రాక్షసులను తన ధర్మవాక్కులతో శాంత పరిచాడు. పవిత్ర నదులను శపించడం తగదని శాపాలను ఉపసంహరించమని కోరాడు. అప్పటినుంచి గోదావరికి ఉపనదిగా ఉండే ఆనదికి తుల్యభాగ అనే పేరు వచ్చింది. ఈ విషయాలనే ఈ పాఠంలో చదువవచ్చు.

ప్రస్తుత పాఠ్యభాగం.శ్రీనాథుడు రచించిన భీమేశ్వరపురాణం లోని చతుర్థాశ్వాసం నుంచి తీసుకోవడం జరిగింది. ఈ గ్రంథానికి భీమఖండం అనే పేరు కూడా ఉంది. శ్రీనాథుడు 14వ శతాబ్దంవాడు. తెలుగుసాహిత్యంలో శ్రీనాథుడికి ప్రత్యేకస్థానం ఉంది. సంస్కృతంలో ఉన్న శ్రీహర్షుని నైషధకావ్యాన్ని శృంగారనైషధంగా ఆంధ్రీకరించాడు. శ్రీనాథుడు భీమేశ్వరపురాణం తోపాటు హరవిలాసం, కాశీఖండం అనే కావ్యాలను రచించి కవితాప్రౌఢిని చాటుకొన్నాడు. ఈయన రాసిన పలనాటి వీరచరిత్ర ద్విపదకావ్యాలలో మేటిరసగుళిక.

ప్రౌఢదేవరాయల ఆస్థానంలో ఉన్న గౌడడిండిమభట్టును ఓడించి అతని కంచుఢక్కను పగలగొట్టించి కవిసార్వభౌమ బిరుదాన్ని పొందాడు. కనకాభిషేకం చేయించుకొన్నాడు. ఈయన కవిత్వంలో సంస్కృత పదాలప్రౌఢితో పాటు తెలుగునుడికారం కూడా ఉంటుంది.

## 22.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తర్వాత మీరు

- పద్యాలలోని భావార్థాలను గ్రహిస్తారు.
- శ్రీనాథుడి కవిత్వంతో పరిచయం ఏర్పరుచుకొంటారు.
- ప్రకృతి వర్ణనం- నదీ ప్రవాహ వర్ణనం ఎట్లా ఉంటుందో తెలుసు కోగలుగుతారు.
- మన సంప్రదాయ విశేషాలు తెలుసుకోగలుగుతారు.

## 22.04 కొత్తపదాలు

| | | |
|---|---|---|
| అంతః ప్రవాహము | గరళాక్షరము | పుణ్యవాహిని |
| అధశ్శయనము | చతుష్టయము | బ్రహ్మచర్యము |
| అన్వర్థనామధేయుడు | చెలగు | బుధులు |
| అక్షయఫలము | చొచ్చు | మలగు |
| అరభటి | తటి | మాధ్యస్థ్యము |
| ఇరుతెఱంగులు | తత్త్వజ్ఞులు | మైల |
| ఉచ్చలిత | తనూజ | వడి |
| ఉడువీధి | తోయము | వేఱుచందము |
| ఉత్పాదిల్లు | దక్షవాటి | శీర్ణము |
| ఉద్ధతి | దానవశ్రేణి | సముద్ఘోషించు |
| కలగి | దీటు | సిద్ధభూమి |
| క్రమించు | దైత్యుడు | సింధువు |
| కింపురుషులు | ధరాధరము | సింహనాదము |
| కూర్మి | ధాత్రీస్థలి | స్రవంతి |
| కెలను | ధాతురేణులు | |

అసురులు-రాక్షసులు
స్రవంతి-నది
[illegible] సేయున్న
దైత్యుడు-రాక్షసుడు
పూర్వము-మునుపు
ఇతిహాసం - చరిత్రకు సంబంధించిన రచనా విశేషం
తత్త్వజ్ఞులు - తత్త్వమును తెలిసినవారు
బుధులు-పండితులు

## 22.05 మూల పాఠం -1

తే॥ అసురులకు నాశ్రయంబైన యా స్రవంతి
తుల్యభాగాహ్వయుండు దైత్యుండు దేరఁ
బూర్వమున గౌతమీ గంగఁ బుట్టివచ్చె
నందు రితిహాస తత్త్వజ్ఞులైన బుధులు.

వ॥ తుల్యభాగుడను దైత్యుండు పరమార్థ తత్త్వజ్ఞుండై పక్షపాతంబు లేక సురాసురులకు మాధ్యస్థ్యంబున వివాదంబులు తీర్చుచుండుటకు సమర్థుండగుట నద్దానవుండు తుల్యభాగాహ్వయుం డనం బరంగుట నన్వర్థనామధేయుండు. 2

కం॥ ఆ తుల్యభాగుపేరను
నా తటికినిందుల్యభాగయను నామముప్ర
ఖ్యాతి వడసె నవ్వాహిని
గౌతమ కన్యకకుంగూర్మి కన్యక మొదలన్. 3

సీ॥ ఆ తుల్యభాగ మహామునీంద్రుడు ప్రీతి
ముని దానవశ్రేణి మ్రోల నిలిచి
వరుసతో వాదించి యిరుదెఱంగుల వారి
వారించి కోపంబు వలదు మీకు
శపియింపదగునయ్య సర్వసర్వం సహా
భువన పావనలైన పుణ్యనదులం
గ్రమ్మఱింపుండు శాప గరళాక్షరంబులు
క్రోధంబులేల తపోధనులకు" 4

తే॥ ననుటయును వారలామాట లాదరించి
క్రమ్మఱువరాదు పలు కమోఘమ్ము మాకు
నీవునిప్పుడు చెప్పిన హితవు నూఁది
వేఱు చందాన మేలుగగా వింతు మింక. 5

పరమార్థతత్వజ్ఞుడు-దైవాన్ని గూర్చి తెలిసినవాడు
పక్షపాతం- ఒక్కరిపై అభిమానం లేక
సురాసురులు-దేవతలు, రాక్షసులు
మధ్యస్థము - మధ్యన
దానవుడు - రాక్షసుడు
అన్వర్థము - సార్థకము
నామధేయము-పేరు

తటి-నది
నామము-పేరు
ప్రఖ్యాతి-కీర్తి
వాహిని-నది, ప్రవహించేది
కూర్మి-ప్రియమైన

ప్రీతి-ప్రియము
శ్రేణి-వరుస
మ్రోల-ముంగిట
యిరుదెఱంగులు-రెండువైపుల
వారించి - ఆపి
సర్వసర్వంసహా-మొత్తం భూమిని
భువన క్రమ్మఱింపుడు-మళ్ళించండి
గరళము-విషము
క్రోధము-కోపము
తపోధనులు- తపస్సు ధనముగా గలవారు, మునులు.
క్రమ్మరుట-మళ్ళించు
అమోఘము-గొప్పది, వృథకానిది
హితవు-మంచిమాట
వేఱుచందాన-వేరువిధంగా
మేలు - మంచి

## పాఠగతప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1.తుల్యభాగజననం పాఠం రాసిన వారు ( )

అ)శ్రీనాథుడు ఆ)పోతన ఇ)నన్నయ ఈ)తిక్కన

2. పరమార్థతత్వజ్ఞుడైన దైత్యుడు ( )

అ)మహాభాగుడు ఆ)తుల్యభాగుడు ఇ)హిరణ్యకుడు ఈ)భగవతి

3. అసురులు అంటే ( )

అ)దేవతలు ఆ)సురలు ఇ)రాక్షసులు ఈ)మానవులు

4. వాహిని అనగా ( )

అ) చెరువు ఆ)సముద్రం ఇ)వారధి ఈ)నది

5. మునులను దానవ శ్రేణులను వారించినది ( )

అ)తుల్యభాగుడు ఆ)ముని ఇ)విశ్వామిత్రుడు ఈ)భగీరథుడు

సమాధానాలు : 1-అ, 2-అ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 22.06 మూలపాఠం-2

వ॥ అని రాక్షసులు సప్తముని సింధువునకు నంతః ప్రవాహంబును, మునులు తుల్యభాగకు నుత్తరాయణ దక్షిణాయన పుణ్యకాలంబులను, సూర్యచంద్ర గ్రహణంబులను, ప్రతిభానువారంబునను, దర్శ పౌర్ణమాసీ ప్రభృతి మహా పర్వకాలంబులను, సంక్రమణంబులు ఏకాదశీ మొదలైన విశేష కాలంబులను స్నానదాన జప తపో హోమ శ్రాద్ధ దేవార్చనా విధానంబు లక్షయ ఫలంబు లగునట్లుగాను. పతిసమేతంబుగా నతికి రజస్వలాద్యంతరాయంబు లేక్కధశ్శయన బ్రహ్మచర్యోపవాస నియమంబులతో భానువార చతుష్టయంబు స్నానంబు సిద్ధించిన సంతాన ప్రాప్తియౌనట్లుగాను వరంబు ప్రసాదించిరి. తదనంతరంబ.

సింధువు-నది అంతః-లోపల
భానువారం- ఆదివారం
ప్రభృతి-మొదలగు
పర్వకాలము-పండగరోజు
శ్రాద్ధము-పితృకర్మ
అక్షయము-క్షయముకాని,నశించని
పతి-భర్త
మేతము-కంట
ఆద్యంత-మొదలు, చివర
అంతరాయము-ఆటంకము
అధఃశయనము-నేలపై పరుండుట
చతుష్టయము-నాలుగు, నలుగురు
ప్రాప్తి-లభించుట
ప్రసాదించు- ఇచ్చు
తదనంతరంబు- ఆతర్వాత
కెలనన్-పక్కన
సిద్ధులు-కింపురుషులు, గీర్వాణులు, నాగులు, సాధ్యులు, విద్యాధరులు, కిన్నరులలో శ్రేష్ఠులు మొదలగుదేవతా జాతుల వారు
సముద్భాషించు-పొగడు
దివ్యాప్సరోలలనాబృందములు- దివ్యమైన అప్సరస స్త్రీల సమూహాలు
పటు - బలమైన
ఉత్పాదిల్ల - పుట్టగా
ధాత్రీస్థలి - భూమి

మ॥ కెలనన్ సుందర సిద్ధ కింపురుషులుం గీర్వాణులు న్నాగ సా
ధ్యులు విద్యాధర కిన్నరేంద్రులు సముద్భాషింప దివ్యాప్సరో
లలనా బృందములాడ దానవులు పిల్లంగ్రోళ్ళు పట్టంగ బొ
బ్బలు నార్పుల్ పటు సింహనాదములు నుత్పాదిల్ల ధాత్రీస్థలిన్.

చ॥ మలఁగి మలంగి భీమపతి మందిర మండల సిద్ధ భూమికిం
తొలఁగి దొలంగి యుచ్ఛలిత తోయ తరంగ పటంపదోద్ధతిన్
చెలఁగి జెలంగి యారభటి శీర్షధరాధర ధాతు రేణులం
కలఁగి గలంగి పాఱె వడి గౌతమకన్యక దక్షవాటికిన్

తే॥ దేవదుందుభు లుడువీధి దీటు కొలువ
నమరు లందంద పుష్పవర్షములు గురియ
ముని జనంబులు జయజయ ధ్వనులొనర్ప
దక్షవాటంబు చొచ్చె గౌతమ తనూజ.

ఇవ్విధంబున గోదావరీ పుణ్యవాహినిం గొనివచ్చి సప్తర్షులు పరమ హర్షోత్కర్షంబున. (వెనంగిరి.)

మలఁగి మలంగి-మరలి మరలి
భీమపతి మందిరం-భీమేశ్వరుని మందిరం
ఉచ్ఛలిత-బాగా పైకి ఎగిరే
తోయతరంగాళి-నీటి అలలు
పటుపద - వడిగ
ఉద్ధతి- ఉన్నతస్థానం గర్వంగా
చెలఁగి చెలంగి- విజృంభించి
ఆరభటి-అతిశయంతో
శీర్షధరాధరము - ముఖ్యమైన కొండ
కలఁగి కలంగి- కలిపివేస్తూ కలతపడి
వడిన్ - వేగంగా
గౌతమకన్యక - గౌతమి (గోదావరి)నది
దేవదుందుభులు- దేవతల ఢంకానాదాలు
ఉడువీధి- నక్షత్ర మండలం
దీటుగొలుపు- వ్యాపించు
దక్షవాటంబు-ద్రాక్షారామం
గౌతమతనూజ గౌతముని పుత్రిక అయిన గోదావరి
ఇవ్విధము- ఈ తీరు
పుణ్యవాహిని-పుణ్యనది, పవిత్రనది
పరమ-మిక్కిలి
హర్షోత్కర్షము- ఆనందాతిరేకము
వెనంగిరి- ఒప్పెం

## సొరగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భానువారం అంటె ( )

అ)ఆదివారం ఆ)సూరేడు ఇ)వారం ఈ)భాను అను ఇంటిపేరు గలవాడు

2. మహాపర్వకాలాల్లో ఒకట ( )

అ)వైశాఖం ఆ)పూర్ణిమ ఇ)దశమి ఈ)భాగీరథి

3. దానవులు పట్టుకొన్నవి ( )

అ)బూరలు ఆ)తప్పట్లు ఇ)పిల్లంగోళ్ళు ఈ)శంఖాలు

4. భీమపతి అంటే ( )

అ) భీముడు ఆ)భీమభర్త ఇ)భీరువు ఈ)భీమేశ్వరుడు

5. దక్షవాటికలో కలంగిపారినది ( )

అ)గౌతమ కన్యక ఆ)నీరజకన్యక ఇ)నాగకన్యక ఈ)మనోకన్యక

సమాధానాలు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 22.07 తాత్పర్యాలు - కీలక భావనలు

1. (తుల్యభాగుడనే మహానుభావుడు రాక్షసకులంలో జన్మించాడు. అయన వల్లే ఆ నదికి తుల్యభాగ అనేపేరు వచ్చింది.) తుల్యభాగుడనే రాక్షసుడు తీసుకురావటానికి పూర్వమే గౌతమి పుట్టిందని చరిత్ర తెలిసిన పండితులు అంటారు

2. దేవతలు, రాక్షసులకు మధ్య వచ్చే జగడాలను తొలగించి వారికి సంధి జరిపే రాక్షసుడికి తుల్యభాగుడనే సార్థక మైన పేరు కలిగింది,

3. తుల్యభాగుడనే రాక్షసముని పేరుతోనే అనదికి తుల్యభాగ అనే పేరు వచ్చింది. అనది గౌతమికి కుమార్తెగా జన్మించింది.

4. తుల్యభాగమహర్షి, రాక్షసులకు దేవతలకు ఎదురుగా నిలబడి ఇరుపక్షాలకు సంధి చేసే ప్రయత్నంలో " అయ్యలారా! మీరు కోపించడం న్యాయం కాదు. సర్వభూమిని పవిత్రం చేసే ఈ పుణ్యనదుల్ని శపించడం తగిన పని కాదు. మీమీ శాపాల్ని ఉపసంహరించండి. తాపసులకు కోపం ఎందుకు" అని చెప్పి ఇరువర్గాల వారిని శాంతింపచేశాడు. అప్పుడు దేవదానవులు తుల్యభాగుడి మాటను మన్నించి "అయ్యా మా శాపాలు ఉపసంహరించుకునే వీలు కాదు కాని నీవు చెప్పిన హితవు అధారంగా ప్రవర్తిస్తాము" అని ఆయనతో అన్నారు.

5. (ఆ తరువాత) సప్తర్షులు తీసికొని వచ్చిన సప్తగోదావరము అనే నదికి అంతఃప్రవాహం కలుగుతుందని రాక్షసమహర్షులు చెప్పారు ఇక సప్తర్షులు ఈ విధంగా అన్నారు. ఈ తుల్యభాగానదికి, ఉత్తరాయణ దక్షిణాయనాలు ప్రవేశించే పుణ్యసమయాల్లోను, సూర్య చంద్రగ్రహణ కాలాల్లోను, ప్రతి ఆదివారంనాడునూ, ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి వంటి పవిత్ర సమయాల్లోను, సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశిలోకి ప్రవేశించే అయా సంక్రమణ దినాల వంటి అత్యంత విశేష దినాలలోను, స్నానం, దానం, జపం, తపస్సు, హోమం పితృదేవతలను ఆరాధించటం, దేవతా పూజలు చెయ్యటం వంటివాటిని చేసినట్లయితే అమితమైన ప్రయోజనం సిద్ధించేటట్లుగా వరం ఇచ్చారు. ఇంకా భర్తతో కలిసి భార్యలు అంటు దోషములు మొదలైనవి లేకుండా, నేలపై పడుకొని, బ్రహ్మచర్య నియమంతో నాలుగు ఆదివారాలు స్నానం చేసినట్లయితే సంతానం కలిగేటట్లు వరం ఇచ్చారు, ఆ పిమ్మట

6. సిద్ధులు, కింపురుషులు, దేవతలు, నాగులు, సాధ్యులు, విద్యాధరులు, కిన్నరశ్రేష్ఠులు, (వీరందరూ పలు రకాల దేవజాతుల వారు) అన్ని వైపుల లోను, ఎదురుగా నిలచి పొగడుతూ ఉండగా, దేవతాస్త్రీలు నాట్యంచేస్తూ ఉండగా, దానవులు పిల్లన గ్రోవులు వాయిస్తూ ఉండగా, కేకలు, అరుపులతో, పెద్దగా విజయధ్వనులు చేస్తూ ఉండగా ( తరువాతి పద్యంతో సంబంధం)

7. గౌతమీనది దక్షవాటికలో భీమేశ్వరాలయం ఉన్న ప్రాంతంలోకి అలల విజృంభిస్తుంటే, ఎగసిపడుతూ, పక్కలకి తప్పుకుంటూ, వేగంగా తాకుటవలన కొండరాళ్ళనీ పొడిచేస్తూ, ఆధూళిని తనలో కలుపుకుంటూ ప్రవహించింది.

8. దేవతలు దుందుభి ధ్వనులను ఆకాశమార్గంలో వినిపింపజేస్తూ పుష్పవర్షం కురిపిస్తూ ఉండగా, మునుల జయజయ ధ్వనుల మధ్య గోదావరి దక్షవాటికలో ప్రవేశించింది ఈ ప్రకారంగా సప్తర్షులు పవిత్రగోదావరిని దాక్షారామానికి తీసుకొని వచ్చారు.

## 22.9 కొన్ని పద్యాలకు తాత్పర్యాలు

*మ॥ కెలనన్ ముందర సిద్ధ కింపురుషులుం గీర్వాణులు న్నాగ సా*
*ధ్యులు విద్యాధర కిన్నరేంద్రులు సముద్భూషింప దివ్యాప్సరో*
*లలనా బృందములాడ దానవులు పిల్లంగోళ్ళు వట్టంగ బొ*
*బ్బలు నార్పుల్ పటు సింహనాదములు నుత్పాదిల్ల ధాత్రీస్థలిన్.*

కెలనన్ - పక్కన
ముందర - ముందు
సిద్ధులు - సిద్ధులు
కింపురుషులు - ఒకానొక దేవతా గణము
గీర్వాణులు - ఒకానొక దేవతా గణము
నాగులు - ఒకానొక దేవతా గణము
సాధ్యులు -ఒకానొక దేవతా గణము
కిన్నర + ఇంద్రులు - కిన్నరులలో శ్రేష్ఠులు
సముద్భూషింప - పొగడుచుండ, అలంకరించియుండ
దివ్య + అప్సరస - దివ్యలైన అప్సరసల (శ్రేష్ఠురాండ్రైన అచ్చరలు)
లలనాబృందములు - స్త్రీల సమూహములు
ఆడ - ఆడుచుండగా (నృత్యం చేస్తుండగా)
దానవులు - రాక్షసులు
పిల్లంగోళ్ళు - వేణువులు, పిల్లనగ్రోవులు
ఆ బొబ్బలు, నుర్పుల్ - బొబ్బలు పెట్టుట, అరచుచు
పట్టు - బలమైన
సింహనాదములు - సింహంచేయు గర్జనవంటి ధ్వనులు
ధాత్రీస్థలిన్ - భూమండలంపై
ఉత్పాదిల్ల - పుట్టగా (పుట్టినవి)

*చ॥ మలఁగి మలంగి భీమపతి మందిర మండల సిద్ధ భూమికిం*
*తొలఁగి దొలంగి యుచ్ఛలిత తోయ తరంగ పరంపరోద్ధతిన్*
*చెలఁగి జెలంగి యారభటి శీర్షధరాధర ధాతు రేణులం*
*కలఁగి గలంగి పాఱె వడి గౌతమకన్యక దక్షవాటికిన్*

మలగి మలంగి - మరలమరలి

శ్రీపతి - భీమేశ్వరుని

మందిరమండల సిద్ధభూమికిన్ - ఆలయంచుట్టూ ఉన్న పవిత్రమైన ప్రదేశానికి

తొలగితొలంగి - తొలగితొలగి

ఉచ్ఛలిత - బాగా పైకి కదిలే, ఎగిరిపడే

తోయతరంగ పరంపర - నీటి అలల సమూహం యొక్క

ఉద్ధతిన్ -గర్వంతో (అంటే గర్వంతో ఎగిరిపడేనీటి అలలతో)

చెలగిచెలంగి - విజృంభించి

అరభట - అతిశయంతో

శీర్ణ - ముక్కలైన

ధరాధరము - పర్వతము, కొండ

ధాతురేణులు - మట్టి యందలి ధాతువులు (గైరికాది)

కలగికలంగి - కలుషితమై, కలతపడి

గౌతమకన్యక - గౌతముని పుత్రిక - గోదావరినది

దక్షవాటికన్ - దక్షవాటికోసం (వైపు)

వడిన్ - వేగంగా

పాతె - పారింది, ప్రవహించింది.

## 22.10 వ్యాఖ్య-విశేషాంశాలు

శ్రీనాథుడి కవిత్వంలో సంస్కృతపద ప్రౌఢి, సమాసభూయిష్ఠత అధికంగా కనిపిస్తుంటాయి. తుల్యభాగజనన వివరణలో ఈ విషయం స్పష్టపడుతుంది. ఈ నదిలో పవిత్రస్నానం చేసినప్పుడు వచ్చే ఫలితాలను వివరించడంలోనూ, నదీప్రవాహాన్ని స్వాగతిస్తూ సిద్ధులు, దేవగణాలు నృత్యం చేస్తున్న సందర్భంలోనూ శ్రీనాథుడి వర్ణనా వైచిత్రిని గమనించవచ్చు.

నదీ ప్రవాహగమనాన్ని వివరించేటప్పుడు. ఒకేరకమైన క్రియలను రెండుసార్లు ప్రయోగించడం విశేషం. మలగి, మలంగి మొ॥ క్రియలను ఈ సందర్భంలో అర్ధబిందు, అరసున్న, పూర్ణబిందువు నిండుసున్న తో రెండుసార్లు ప్రయోగించి ప్రవాహవేగాన్ని ధ్వనింపచేశాడు. సూర్యుడు ఒకొక్కరాశిలో ఒక్కో నెల చొప్పున పన్నెండురాసులలో సంవత్సరం పాటు సంచరిస్తాడు. మకరరాశి నుంచి మిథున రాశి దాకా సంచరించే కాలాన్ని ఉత్తరాయణమనీ, కర్కాటకరాశి నుంచి ధనూరాశిదాకా సంచరించేకాలాన్ని దక్షిణాయనమనీ వ్యవహరిస్తారు. కింపురుషులంటే నరుడి ముఖం, గుర్రం దేహం కల్గి ఉండేవారు; కిన్నరులంటే గుర్రం

ముఖం, నరదేహం కల్గి ఉండేవారు.

## 22.11 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

అద్దానవుండు - అ + దానవుండు - త్రికసంధి.

తుల్యభాగాహ్వయుండు - తుల్యభాగ + అహ్వయుండు- సవర్ణదీర్ఘసంధి

సమర్థుండగుటన్ - సమర్థుండు + అగుటన్ -ఉకారసంధి

మునీంద్రుడు - ముని + ఇంద్రుడు - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

సురాసురులు - సురలు అసురులు - ద్వంద్వ సమాసం

ఇరుదెఱగులు - (రెండు ఇరు తెఱగులు మార్గాలు) - ద్విగుసమాసం

దానవశ్రేణి - దానవుల యొక్క శ్రేణి - షష్ఠీతత్పురుష సమాసం

తుల్యభాగానది - తుల్యభాగ అనే పేరుగలనది - సంభావనా పూర్వపదకర్మధారయ సమాసం

| ఇ) ప్రకృతులు | - | వికృతులు |
|---|---|---|
| ఆశ్చర్యం | - | అచ్చెరువు |
| పుణ్యం | - | పున్నెం |
| హృదయం | - | ఎద |
| నీరము | - | నీరు |
| శయ్య | - | సెజ్జ |

## 22.12 సామాన్య వ్యాకరణాంశాలు

కిందటి పాఠంలో ఛందస్సులో భాగంగా గురు, లఘువులు, గణాలు వాటితో ఏర్పడే కొన్ని పద్యరూపాలు తెలుసుకున్నాం. ఈ పాఠంలో మరికొన్ని పద్యాలకు సంబంధించిన నియమాలను తెలుసుకొందాం.

**ఆటవెలది :**

ఇది నాలుగు పాదాలు గల పద్యం. బేసి (1, 3) పాదాలలో 3 సూర్యగణాలు, తరువాత 2 ఇంద్రగణాలు సరి (2, 4) పాదాలలో 5 సూర్యగణాలు ఉంటాయి. ప్రతిపాదంలోను 4వ గణం మొదటి అక్షరం యతిస్థానం. ప్రాసమైత్రి లేదు.యతిమైత్రినిగాని ప్రాసయతినిగాని పాటించవచ్చు. దీనికి ఉదాహరణగా ఇచ్చిన కింది పద్యంలో ఈ పద్యలక్షణాలు కూడా

ఉన్నాయి చూడండి.

| | | | | |
|---|---|---|---|---|
| న | గల | గల | త | భ |
| III | UI | UI | UUI | UII |
| ఇనగ | ఇత్ర | యంబు | నింద్రద్వ | యంబును |
| గల | గల | గల | గల | గల |
| హంస | పంచ | కంబు | నాట | వెలది |

మొదటి పాదంలో 3 సూర్యగణాలుగా న, గల, గల అనే గణాలు.2 ఇంద్రగణాలుగా త, భ గణాలు ఉన్నాయి. రెండవ పాదంలో 5 సూర్య గణాలుగా అయిదు 'గల' గణాలున్నాయి. యతిమైత్రి మొదటిపాదంలో ఇ-ని (ను ఇ) లకు రెండవపాదంలో హ-నా (ను అ)లకు చెల్లింది.

(హంస పంచకము అయిదు సూర్యగణాలు )

**తేటగీతి :**

ఇది నాలుగు పాదాల పద్యం. ప్రతి పాదానికి 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వరుసగా ఉంటాయి. ప్రతి పాదంలోను నాల్గవ గణాద్యక్షరం యతిస్థానం. ప్రాస నియమం లేదు. యతిమైత్రిగాని, ప్రాసయతిగాని పాటించవచ్చు. కింది పద్య పాదం దీనికి ఉదాహరణ. దానిలోనే పద్యలక్షణాన్ని కూడా మనం చూడవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| న | త | భ | గల | న |
| III | UUI | UII | UI | III |
| ఇనుని | పై నిద్ద | రింద్రులు | నిద్ద | రినులు |

పద్యంలో మొదటి సూర్యగణంగా నగణం, తరువాత రెండు ఇంద్రగణాలుగా త, భ గణాలు, తరువాత రెండు సూర్యగణాలుగా గల, న గణాలు ఉన్నాయి. ఇ-ని (ను ఇ ) లకు యతిమైత్రి చెల్లింది.

**సీసము :**

దీనిలో నాలుగు పెద్ద పాదా లుంటాయి. ప్రతి పాదానికి 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వరసగా ఉంటాయి. ఈ పాదాన్ని రెండు చిన్న పాదాలుగా విభజిస్తే చిన్న పాదంలో 4 గణాలుంటాయి. ప్రతి చిన్నపాదంలోను మొదటి అక్షరానికి 3వ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి అంటే పెద్ద పాదంలో 1,3,5,7వ గణాల మొదటి అక్షరాలు యతిస్థానాలు. నాలుగు స్థానాలలోను ఒకే యతిమైత్రినిగాని, 1,3 స్థానాలకు, 5-7 స్థానాలకు విడివిడిగా యతిమైత్రినిగాని పాటించవచ్చు. ప్రాస నియమంలేదు. యతికి బదులు ప్రాసయతి కూర్చవచ్చు. ఈ విధంగా

నాలుగు పాదాలు ఉన్న తరవాత, తోడుగా ఆటవెలదిగాని తేటగీతిగాని ఉంటుంది. ఈ మొత్తం పద్యాన్ని సీస పద్యం అంటారు. తోడుగా ఉన్న గీతపద్యాన్ని ఎత్తుగీతి అని వ్యవహరిస్తారు.

| | | | |
|---|---|---|---|
| నల | భ | నగ | నల |
| IIII | UII | IIIU | IIUI |
| ఎదురైన | చోదన | మద కరిం | ద్రము డిగ్గి |

| | | | |
|---|---|---|---|
| త | నగ | గల | న |
| UUI | IIIU | UI | III |
| కేలూత | యొసగి యె | క్కించు | కొనియె |

ఆరు ఇంద్రగణాలుగా నల, భ, నగ, నల, త, నగ అనే గణాలున్నాయి. తరువాత రెండు సూర్యగణాలుగా గల, న అనే గణాలున్నాయి. 1,3 గణాలకు ఎదు-మద అని ప్రాసయతి చెల్లింది. 5,7 గణాల మొదటి అక్షరాలు కే-క్కి లకు యతిమైత్రి చెల్లింది.

వృత్తాలు, జాతులు, ఉపజాతులకు సంబంధించిన పద్యాలేకాక, కొన్ని గేయాలు కూడా ఛందోబద్ధంగానే ఉంటాయి. ఈ గేయాల్లోని ఛందస్సును మాత్రాఛందస్సు అంటారు. [illegible] ఛందస్సు అక్షరగణాలకు సంబంధించినది. వీటిలో ఒక లయ, తూగు ఉండి ప్రతిపాదంలో నియతమైన అక్షరసంఖ్య (మాత్రల సంఖ్య) ఉంటుంది. కింది ఉదాహరణ చూడండి.

| | | | | |
|---|---|---|---|---|
| UI | UII | UI | UU | |
| పాడి | పంటలు | పొంగి | పొర్లే | 14 మాత్రలు |
| UI | UII | UI | IIU | |
| దారి | లోనుప్రు | పాటు | పడవోయ్ | 14 మాత్రలు |
| UI | IIII | UI | IIU | |
| తిండి | కలిగితె | కండ | గలదోయ్ | 14 మాత్రలు |
| UI | IIUUI | IIU | | |
| కండ | గలవాడేను | మనిషోయ్ | | 14 మాత్రలు |

ఈ గేయపాదాలు 'దేశభక్తి' పాఠంలోవి. దీన్ని గురజాడ [illegible] చదువుకున్నారు. గురజాడ తన ఈ గేయం ద్వారా 'ముత్యాల సరం ' అనే ఒక ఛందస్సును కూర్చారు. దీనిని మాత్రాఛందము అంటారు. ఈ ఛందము ప్రత్యేక గణనియమాలు లేకుండా, పాడటానికి వీలుగా, లయాత్మకంగా ఉంటుంది. పైగేయం ప్రతిపాదంలోనూ పద్నాలుగేసి మాత్రలు ఉన్నాయి. మాత్ర అంటే ఒక లఘువు. ఇక పై గేయపాదాలకు గణవిభజన చూడండి.

| | | |
|---|---|---|
| పాడి పంటలు పొంగి పొర్లే | UIUIIUIUU | - 14 మాత్రలు |
| దారిలోనుప్రు పాటు పడవోయ్ | UIUIIUIIU | - 14 మాత్రలు |

| | | |
|---|---|---|
| తిండి కలిగితె కండ గలదోయ్ | UIIIIUIIU | - 14 మాత్రలు |
| కండ గలవాడేను మనిషోయ్ | UIIUUIIU | - 14 మాత్రలు |

గమనిక: I - ఒక మాత్ర, U - రెండు మాత్రలు

ఈ విధంగా మొత్తం గేయాన్ని గణ విభజన చేసి చూడండి.

**కింది పద్య పాదాలకు గణ విభజన చేసి అవి ఏ పద్యాలో తెల్పండి**

1. నాలో ఆంధ్ర సరస్వతీ పద సువర్ణ స్వచ్ఛ మంజీరనా

..............................................................................................................

..............................................................................................................

2. నాకు కావలె మహేంద్రోర్వర

..............................................................................................................

..............................................................................................................

3. తెలుగు ఊరులు తెలుగు వారలు - మహిమకల్గిన మాన్య చరితులు

..............................................................................................................

..............................................................................................................

4. తరుణీ సుందర గంత మట్టన లసత్ తాంబూల రాగప్రభా

..............................................................................................................

..............................................................................................................

5. నేను రా తెలగాణ నిగళాలు తెగగొట్టి ఆకాశ మంత యెత్తార్చినాను.

..............................................................................................................

..............................................................................................................

## 22.13 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి పదమూటల్లో సమాధానం రాయండి.**

1) తుల్యభాగ జననం' పాఠ్య భాగ సారాంశాన్ని వివరించండి.

2) శ్రీనాథుని కవితాలక్షణాలను మీ పాఠ్యభాగం ఆధారంగా వివరించండి.

3) భూమిక లోని కవిపరిచయం ఆధారంగా శ్రీనాథుడి గురించిరాయండి.

4) తుల్యభాగానది ప్రాశస్త్యాన్ని వివరించండి.

5) గోదావరినది దక్షారామ ప్రాంతంలో ప్రవేశించిన తీరు వివరించండి.

6) గోదావరినది ప్రవాహ వేగాన్ని మీ పాఠ్యభాగం ఆధారంగా వివరించండి.

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1) తుల్యభాగుడు ఏవిధంగా ప్రసిద్ధి పొందాడు?

2) తుల్యభాగుడికి ఆ పేరు ఏవిధంగా వరిపోతుంది ?

3) గౌతమినదికి ఉపనది ఏది ?దానికి ఆపేరు ఎలా వచ్చింది ?

4) తుల్యభాగుడు దేవతలను, రాక్షసులను ఏమని కోరాడు ?

5) తుల్యభాగ లో పవిత్ర స్నానం చేయడం వల్ల కలిగే ఫలితం ఏమిటి ?

6) దేవతలు నదికి ఏవిధంగా స్వాగతం పలికారు?

7) ఇతిహాసాల్లో తుల్యభాగ గురించిన వివరణ ఏమని ఉంది?

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1) తుల్యభాగ ప్రాచీనతను వివరించండి?

2) మునులు తుల్యభాగకు ఎటువంటి వరాలను ప్రసాదించారు?

3) నదీప్రవాహానికి దేవగణాలు ఏవిధంగా స్వాగతం పలికాయి?

4) దక్షారామ ప్రాంతంలో నది ప్రవేశించిన విధానాన్ని వివరించండి.

5) దేవతలకు, రాక్షసులకు మధ్య తుల్యభాగుడు ఏవిధంగా మధ్యవర్తిగా నిలిచాడో వివరించండి.

**ఈ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఒక్కోమాటలో సమాధానం రాయండి.**

1) రాక్షసులకు ఆశ్రయమైన ప్రవాహం ఏది?

సమాధానం :...............................................................................................

2) తుల్యభాగుడు ఎటువంటి వాడు?

సమాధానం :...............................................................................................

3) గౌతమినదికి ప్రధానమైన ఉపనది ఏది?

సమాధానం :...............................................................................................

4) తుల్యభాగకు ఆ పేరు ఎలా వచ్చింది?

సమాధానం :...................................................................................................

5) దేవతలకు, రాక్షసులకు మధ్య నిలిచిందెవరు?

సమాధానం :...................................................................................................

6) పవిత్రమైన నదులను శపించవద్దని ఎవరు చెప్పారు?

సమాధానం :...................................................................................................

7) శాపాన్ని ఉపసంహరించ వలసిందని కోరినప్పుడు రెండు పక్షాల వారు ఏమన్నారు?

సమాధానం :...................................................................................................

8) సప్తఋషులు తుల్యభాగకు ఎటువంటి వరాలను ప్రసాదించారు?

సమాధానం :...................................................................................................

9) సిద్ధులు మొదలైన వారు గౌతమి ప్రవాహాన్ని ఎలా పొగిడారు?

సమాధానం :...................................................................................................

10) గౌతమ కన్యకకు స్వాగతం చెబుతూ ఏ వాద్యాలను మ్రోగించారు.

సమాధానం :...................................................................................................

11) గోదావరి దక్షారామాన్ని ప్రవేశించేటప్పుడు ఏవిధంగా పారింది?

సమాధానం :...................................................................................................

**ఉ) కింది పదాలకు సరైన అర్థాలను గుర్తించండి.** ( )

అ) అసురులు - (రాక్షసులు / దేవతలు) ..............................................

ఆ) మ్రోలన్ - (దూరంగా / దగ్గరగా) ..............................................

ఇ) వాహిని -(నది / గాలి) ..............................................

ఈ) ధాత్రి - (ఆకాశం / భూమి) ..............................................

**ఊ) కిందివి ఏ సమాసాలో గుర్తించండి.**

(అ) గరళాక్షరాలు- సమాసం (బహువ్రీహి / కర్మధారయం)..............................................

ఆ) ఇరుదెఋగులు - సమాసం (ద్విగువు / ద్వంద్వ) ..............................................

(ఇ) లోకేశుడు-సమాసం (సప్తమీతత్పురుషం / షష్ఠీతత్పురుషం) ..............................................

**ఋ) కింది ప్రకృతి పదాలకు వికృతులు, వికృతి పదాలకు ప్రకృతి పదాలను రాయండి.**

పుణ్యం ....................................

ఎద ....................................

నీరము ....... ..............................

పెఱ్ఱ ....................................

**ౠ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) పరమార్థ తత్వజ్ఞుండై ....................................

2) అంత ప్రవాహం ....................................

3) చతుష్టయంబు ....................................

4) దుందుభులు ....................................

**ఎ) కింది వాటిలోని అలంకారాలను గుర్తించండి.**

మలగి-మలంగి, తొలగితొలంగి, చెలగిచెలంగి, కలగి-కలంగి

సమాధానం :....................................................................................................

**ఏ) కింది పద్యపాదంలో గురులఘువులు గుర్తించి గణవిభజన చేయండి.**

కెలనన్ ముందర సిద్ధ కింపురుషులుం గిర్వాణులున్నాగసా

సమాధానం :....................................................................................................

**ఐ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. అసురులకు ............................ ఈ స్రవంతి

2. గౌతమ ............................ గూర్మి కన్యకమొదలున్

3. దేవదుందుభులుడు............................ దీటుగొలువ

4. దక్షవాటంబుజొచ్చె ............................ తనూజ

5. బొబ్బలునార్పుల్ పటు ........................ నుత్పాదిల్లధాత్రీస్థలిన్

**ఒ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. దేవ.......................... లుడు వీధి దీటుగొలుపు (మార్గ / దుందుభు)

2. దానవులు .......................... పట్టంగ (పిల్లంగ్రోళ్ళు / కాహళలు)

## 22.14 పాఠ్యేతర అంశాలు

**అ. కింది పద్యాన్ని భావయుక్తంగా, ఉచ్చారణ దోషాలు లేకుండా బాహ్యపఠనం చేయండి.**

*మ॥ అలవైకుంఠపురంబులో, నగరిలో నా మూలసౌధంబు దా*
*పల మందార వనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలో*
*త్పల వర్యంక రమావినోదియగు నాపన్న ప్రసన్నుండు వి*
*హ్వలనాగేంద్రము పాహి పాహి' యన - గుయ్యాలించి సంరంభియై*

**ఆ. కింది విషయాన్ని చదివి దాని భావాన్ని క్లుప్తంగా రాయండి.**

ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయవివరింపంగా
నపకారికి నుపకారము నెపమెన్నక
సేయువాడు నేర్పరి సుమతీ!

భావం:..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

**ఇ. కింది పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అల్పుడెపుడు పల్కునాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?
విశ్వదాభిరామ! వినురవేమ !

1 అల్పుడు మాట్లాడే తీరు ఎలాంటిది ?

సమాధానం :......................................................................................................

2 సజ్జనుడు ఎలా మాట్లాడు తాడు ?

సమాధానం :......................................................................................................

3 కంచు మ్రోగునట్లు కనకం మ్రోగుతుందా ?

సమాధానం :......................................................................................................

4 ఈ పద్యానికి ఒక శీర్షికను సూచించండి.

సమాధానం :......................................................................................................

**ఈ. కింది గద్యభాగాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.**

నిర్ణీత పద్ధతుల్లోని పదాల వాక్యాల నియమాలనే వ్యాకరణం అంటారు. మాటలనిధిని నిఘంటువు అంటారు. ఇంకోరకంగా చెబితే భాష అంటే నిఘంటు వ్యాకరణాల కలయిక అన్న మాట. వ్యాకరణకారుడు ఈ సూత్రాలను ఏర్పరుచు కొంటాడు. ఈ వ్యాకరణ సూత్రాలు నిర్మించుకోవడం ద్వారా భాషను మాట్లాడే వారు భాషావ్యవహారం చెయ్య గలుగుతున్నారని ఇటీవలి భాషా పరిశోధకులు నమ్ముతున్నారు. వ్యవహర్త భాషా ప్రయోగ దక్షతకు అతడు నిర్మించుకొన్న వ్యాకరణమే మూలాధారం. ఈ వ్యాకరణ స్వరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించలేం. పరోక్షంగా గ్రహించాల్సిందే. అందుకే దీన్ని మనోవ్యాకరణం అందాం.

1) వ్యాకరణ మని దేన్ని అంటారు ?

సమాధానం :......................................................................................................

2) వ్యాకరణ సూత్రాలు ఎట్లా ఏర్పడతాయి ?

సమాధానం :......................................................................................................

3) నిఘంటువు అని దేన్ని అంటారు ?

సమాధానం :......................................................................................................

4) భాషా వ్యవహారం విషయంలో పరిశోధకులు ఏమని విశ్వసిస్తారు ?

సమాధానం :..............................................................................................

5) ప్రయోగదక్షతకు మూల భూతం ఏది ?

సమాధానం :..............................................................................................

6) వ్యాకరణ స్వరూపం ఏవిధంగా గ్రహించవచ్చు ?

సమాధానం ..............................................................................................

7) వ్యాకరణ సూత్రాలు ఏ విధంగా ఉంటాయి ?

సమాధానం :..............................................................................................

8) దేన్ని మనం వ్యాకరణం అంటారు ?

సమాధానం :..............................................................................................

పాఠం - 23

# 23.0 ఎన్నికల భాగోతం

(ఏకాంకిక)

- చిలకమర్తి లక్ష్మీనరసింహం

## 23.1 భూమిక

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఒక భాగం. ఎన్నికలు వస్తున్నాయంటే ఎంతో హడావుడి. ఓటర్లను ఆకర్షించడానికి, మభ్యపెట్టడానికి రాజకీయ నాయకులు ఆడే నాటకాలు చేసే మోసాలు, జిమ్మిక్కులు చాలా ఉంటాయి. ఇవన్నీ తాత్కాలిక ప్రయోజనాన్ని మాత్రమే కల్గిస్తాయి. కాని శాశ్వతమైన ప్రయోజనాలను కల్గించవు. ఈ విషయాలే ఈ పాఠంలో చెప్పబడ్డాయి.

## 23.2 రచయిత పరిచయం

ఈ పాఠాన్ని చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ఏకాంకిక రూపంలో 'ఎన్నికల భాగోతం' పేరిట రాశారు. వీరు తెలుగు సాహిత్య వైతాళికులలో ఒకరు. వీరు వీరేశలింగంగారి సంఘ సంస్కరణోద్యమంతో ప్రభావితులయ్యారు. గయోపాఖ్యాన నాటకం, గణపతి అనే హాస్య నవల చిలకమర్తికి ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. వీరి ప్రహసన రచన ప్రత్యేకత గలది. హాస్యంతో సంఘంలోని చెడులను అధిక్షేపిస్తూ ఏకాంకిక రూపంలో రాసిన రచనలే ప్రహసనాలు. వీరి జననం 26, అక్టోబర్ 1867. వీరి మరణం 17 జూన్ 1946.

ఈ పాఠంలో అభ్యర్థులు ఓట్లకోసం తిరగడం, యమధర్మరాజు కచ్చేరి అనే సన్నివేశాలు ఎన్నికలపై సమాజంలో ఉన్న ఆనాటి అభిప్రాయాలకు అద్దం పడతాయి. ఎన్నికల్లో గెలవాలని రాజకీయాలలో చేరే వ్యక్తులు చేసే వాగ్దానాలు, పన్నే కుయుక్తులు, ఎన్నెన్ని రకాలుగా ఉంటాయో చక్కటి హాస్య రూపంలో పొందుపరచినదే ఈ ఏకాంకిక.

## 23.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా మీరు

• ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు ఓట్లకోసం ఎన్నెన్ని మోసాలు (పాట్లు పడేది)చేసేది తెలుసుకుంటారు

• స్వార్థపరులైన రాజకీయ నాయకుల మాటలు విని మోసపోకూడదని గ్రహిస్తారు.

• చిలకమర్తి వారి ప్రహసన రచన యొక్క ప్రయోజనాన్ని గ్రహిస్తారు.

• సంభాషణల చమత్కారం, జాతీయాలు, సామెతలు అనేవి ప్రహసన రచనకు ప్రత్యేకతలని తెలుసుకుంటారు.

• సంఘ సంస్కరణలకు హాస్యాన్ని ఎలా వినియోగించుకోవచ్చునో గ్రహిస్తారు.

## 23.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అప్రయోజకుడు | గద్యప్రశ్న | చిత్తం | వ్యాజ్యం |
| అప్రశస్తము | గడుసుదనం | చిరాయువు | వారంట్లు |
| అర్జీ | గడుసరి | చిత్రము | పరువు |
| అంతర్యం | ఒడుపులు | జాబితా | స్మారకము |
| అవర్గా | గమ్మత్తులు | చాలించుట | నిషా |
| ఏలినవారు | తటస్థించుట | యథార్థము | సారగూన |
| ఇరుగుపొరుగు | దూతలు | ధర్మసందేహము | వరాహ |
| కచ్చేరి | ధర్మప్రభువు | బహుమానం | నసాళం |
| కబడ్దార్ | దర్బారు | శిక్షించుట | నామినేషను |
| కమామిషు | దురుద్దేశం | పర్యాయము | నిష్క్రమించుట |
| కౌన్సిలు | దుర్మార్గము | ముంజేబు | వర్తించుట |
| కొంపతీయుట | దోషము | పక్షము | సభికులు |
| క్రియ | చమత్కారము | వ్యాఖ్యానము | సధర్ములు |

### ప్రక్రియ - ఏకాంకిక

నాటక ప్రక్రియలో ఒకే అంకంలో కథాంశాన్ని ప్రదర్శించే విధానాన్ని ఏకాంకిక అంటారు. ఇందులో ఒకటి కంటే యెక్కువ రంగాలు ఉండవచ్చును.

## 23.05 మూలపాఠం-1

### మొదటి రంగం

(జంబుకేశ్వరరావుగారు, చిదంబరరావు ప్రవేశించుచున్నారు)

*జంబుకం - నక్క, జంబుకం వంటి మాయోపాయాలు గలవాడు - జంబుకేశ్వర్రావు*
*వోట్లు - ప్రతినిధిని ఎన్నుకోడానికి ప్రజలు ప్రకటించే అభిప్రాయం*
*వోటర్లు : వోటుహక్కు ఉపయోగించుకొనేవారు*
*నదురుగా - నిండుగా, ఆకట్టుకునేటట్లు*
*పర్యాయము : తడవ, సారి*
*టోపీవేయు - మోసగించు*
*ఒడుపు - నేర్పు*
*యెలక్షను - ఎన్నిక*

జంబు : చిదంబరరావుగారూ! మనమిద్దరమే వెళ్లి వోట్లడుగుట బాగుండదు. వోటర్ల కంటికి నదురుగా నుండేటట్టు, బిలబిలలాడుచు పదిమంది వెళ్లవలెను. ఈ వోటర్ల సంగతి మీకు తెలియదు. వీళ్లు మాయ లెరుగని వాళ్లు. మనము వీళ్లకు మాటలు చెప్పి, టోపీవేసి, వోట్లు సంపాదించవలెను. ఈ పర్యాయము నాతో మీరుండి ఒడుపులన్నీ చూచి, ఇంకొకమాటు యెలక్షను కోసము మీరు ప్రయత్నము చేయండి. ఇదిగో ఈ యిల్లు రామచంద్రయ్యగారిది. లోపలకు రండి. (లోపలికి వెళ్లి) రామచంద్రయ్య గారూ!

రామ : అయ్యా! దయచేయండి.

జంబు : మీ పెద్దబ్బాయి యిప్పుడేమి చేస్తున్నాడండీ! పనిపాట లేమైన నున్నవా?

రామ : ఏమీ పని లేదండీ! అధికారుల అనుగ్రహంలేదు.

జంబు : అయ్యయ్యో! నాతో యెందుకు చెప్పలేదండీ? యీ నడుమ మూడు పనులు కాళీ వచ్చినవి. మన వాళ్లెవరూ లేకపోవడం చేత ఆ పనులు పైవాళ్లకిప్పించినాను. ఎంత పొరబాటు చేసినారు! ఇప్పుడైనా మించిపోయినది లేదు. ఒక గుమస్తాపని కాళీ యున్నది. మీ వాడి చేత తక్షణం దరఖాస్తు పంపించండి. వోటు సంగతి జ్ఞాపకముంచుకోండి (వీథిలోనికి వచ్చుదురు).

చిదం : (కొంతదూరము నడిచి) ఏమండీ! గుమస్తా పనులు మునిసిపల్ ఆఫీసులో యేమీ కాళీలేనట్టున్నాయి. వీరి పిల్లవానిని దరఖాస్తు పెట్టమన్నా రెందుకు?

జంబు : కాళీ లేదన్నమాట నే నెఱుగనటయ్యా! ఎలక్షనంటే యేమిటి? ఇలాంటి గమ్మత్తులే. ఈ యెలు మీద ఈయన మనకు తప్పకుండా వోటు వేస్తాడు. ఎలక్షను అయినదాక ఈ యాశ పెడతాను. ఇవి మాయ రోజులు, రండీ! ఇదిగో గంగరాజుగారి యింటి కెడదాము.

గంగ : (ఎదురుగా వచ్చి) దయచేయండి. జంబుకేశ్వరరావుగారూ! ఎలక్షను కోసమే వచ్చారా యేమిటి?

జంబు : మిమ్మల్ని నేను వోటడగడానికి వస్తానా? మిమ్ము కూడా వోటడిగితే యింక నా యెలక్ష నెందుకు? సూర్యుడు పడమట పొడిచినా మీరు నాకు వోటివ్వక మానరని నాకు తెలుసును. ఈ చిత్రం చూచినారండీ! తిరుమలరావుగారు నాకు వ్యతిరేకముగా కౌన్సిలు పనికి దరఖాస్తు పెట్టినారు. ప్రతిచోటికి వెళ్లి మీ వారిని అర్థమైన తిట్లు తిడుతున్నారు. ఎందుకో తెలునునా? మీరందరూ నాకు వోట్లిస్తున్నారని!

గంగ : అన్నీ నే నెరుగుదును. నేను తప్పకుండా తమకే యిస్తాను. అయితే, వారొచ్చినపుడు కూడా 'సరే! మీకే యిస్తాను వెళ్ళండంటాను. కానీ అ మాటలు మీరు నమ్మవద్దు - ఏలాగైనా వోటు మీ కివ్వడం ప్రధానం కాదండీ!' ఎన్నిమాటలైతే యెందుకు?

జంబు : సరే, అలాగే చెప్పవచ్చును. వోటు మాత్రము నా కియ్యండి, మేము వెళుతున్నాము.

గంగ : (సాగనంపి) చిత్తము, నేను సెలవు పుచ్చుకుంటాను. మీ రెవరెన్ని చెప్పినా మరొకలా గనుకోవద్దు (వెళ్లును).

చిదం : తిరుమలరావు వాళ్ళను తిడుతున్నాడాయేమి?

జంబు : తిట్టడం లేదు. తిమ్మడం లేదు. ఈ దాబు దాటితేనేగాని వీళ్లకు నషాళం అంటి, తిరుమలరావుగారి మీద కోపము రాదు! ఈ చమత్కారాలన్నీ జరిగితేనే గాని

అనుగ్రహం - దయ
గుమస్తా - ఆఫీసులో రాతపని చేసేవాడు
తక్షణం - వెంటనే
మునిసిపల్ ఆఫీసు - పట్టణాలను, బస్తీలను పాలించే కార్యాలయం
గమ్మత్తు - విచిత్రం
ఎఱ - ఆశ
ప్రధానం - ముఖ్యం
సెలవు పుచ్చుకుంటాను - వెళ్లివస్తాను
తిట్టడం తిమ్మడం - (సమానార్థకాలు)
తెలుసు - పలుకుబడి
దాబు - గొప్ప
దాటితే - ప్రగల్భాలు పలికితే
నషాళం - మాడు (తల పైభాగం)
చమత్కారం - నేర్పు

యెలక్షను కాదు. రండి. ఈలాగున నాగరాజింటికి వెళ్లుదాము. (గుమ్మములోనికి వెళ్లి) నాగరాజూ!

- ఏలినవారు - రాజావారు (పొగడ్త)
- చిత్తం - ఇష్టం
- మున్సబు : మున్సబు (గ్రామాధికారి)
- పడతాము - ప్రతీకారం చేస్తాము
- కబడ్దార్ - జాగ్రత్త!
- రాచ్చెంగా : రహస్యంగా
- కొంపతీయుట - ప్రమాదం కలిగించుట
- పన్ను - సుంకం
- అర్జీ - విన్నపం

నాగ : (వచ్చి) చిత్తం బాబయ్యా! ఏలినవారు దయచేశా రెందుకండి?

జంబు : నీకు వోటుంది.అది మా కివ్వాలి.

నాగ : చిత్తం, మున్సీబుగోరు యెల్లా వల్కమంటే అలాగు పలుకుతానండి. తమ చిత్తమెట్లాగో అలాగే చేస్తానండి.

జంబు : మా కిస్తానని అవతల వారి కిచ్చావంటే నీపని పడతాము. ఎవరికిచ్చింది, మాకు తెలుస్తుంది. ఈ కవర్లన్నిటిని కలక్టరుగారు విప్పి చూచి, ఎవరు యెవరికి వేశారో తెలియజేయవలసినదని గ్రామ మునసబు దగ్గరకు, చైర్మెను దగ్గరకు పంపుతారు. మొదట రహస్యంగా వేసినా చివరకు తెలియకపోవు. కాబట్టి కబడ్దార్!

నాగ : అయితే యీ కవర్లు మళ్లీ మీ దగ్గర కొస్తాయాండి? అవతలవోరు మొన్నవొచ్చి 'కవరెవ్వరు చూడరు. కలకటేరు కచేర్లో రాచ్చెంగా వుంటా'యని చెప్పారేమండి?

జంబు : చూశావా! యెల్లాంటి అబద్ధాలు చెప్పుతున్నారో? వాళ్లు తమ అవసరం గడుపుకొని నీ కొంప తీయడానికి అట్లాంటి మాటలు చెవుతున్నారు. అయితే నీ యింటికి పన్నెంత?

నాగ : ఆరు రూపాయలేశారండి.

జంబు : అర్జీ పెట్టు. తగ్గిస్తాము. పాపము నీకింత పన్నెక్కువేమిటి?

నాగ : చిత్తము. చిత్తము బాబయ్యా! ఈ యుపకారము చేయించండి.

జంబు : సరే, ఇక నీవు వెళ్లు (అని అతడిని పంపి తాను వెళ్లును).

చిదం : పన్నులు పెంచి యిప్పటికి రెండేండ్లయినది కదా, ఇప్పుడు పన్నులు తగ్గిస్తారా!

జంబు : నీవెక్కడో శుద్ధవైదీకి లాగున్నావు. ఇప్పుడు పన్నులు కొట్టివేయుటకు వీలులేదన్నమాట నాకు తెలియకపోలేదు. వీడికి టోపీ వేయుటకు ఇదే మార్గం. ఎలెక్షను రోజున మనకు వోటువేసేవాడిని, వెయ్యనివాడిని కూడా కౌగిలించుకొని లోపలికి తీసుకువెళ్లవలెను. అందువలన అందరు వీళ్లవాళ్లేయని తక్కిన వోటర్లకు తోచును. ఆ రోజున మనవారు పదిమంది మునిసిపల్ ఆఫీసు మొదట బజారు దాకా మధ్యమధ్య రోడ్డు మీద నిలుచుండి 'జంబుకేశ్వరరావుగారికి అవుతుంది, తిరుమలరావుగారికి వొక్కవోటైనా రావడం లేదు' అని వచ్చేపోయే వాళ్లతో చెప్పుచుండవలెను. అలాగున చెప్పడంవల్ల, మొదట వాళ్లకు వేయదలచుకొని

వచ్చిన వాళ్లు గూడా యీ దొంగవాడుకలు నమ్మి ఒకప్పుడు మనకు వేయగలరు. వోటర్లలో చాలా మంది మంచి ఆలోచన గలవాళ్లు కారు. మాయమాటలు దొంగవాడుకలు నమ్మి బందలో పడిపోదురు. ఇవియేకావు. ఇంకా చాలా సంగతులున్నాయి. అవి యన్నియు క్రమక్రమముగా చెపుతాను. ప్రస్తుతం పోదాముదండి. (ఇద్దరు నిష్క్రమింతురు)

వాడుక - పుకారు, వదంతి

బందలో పడిపోవుట - మోసపడుట

నిష్క్రమించుట - వెళ్లిపోవుటలోనే

వేయుట : మోసం వేయుట

## పాఠగత ప్రశ్నలు -1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. చిదంబరరావుకు ఓట్లడగుటకు జంబుకేశ్వరరావు చెప్పిన చిట్కా ( )

అ) పదిమంది కలిసి వెళ్ళి ఓట్లు అడగాలి ఆ) ఇద్దరే వెళ్ళి ఓట్లు అడగాలి

ఇ) ఒక్కరే వెళ్ళి ఓట్లు అడగాలి ఈ) ఓటరును ఇంటికి పిల్చి అడగాలి

2. జంబుకేశ్వరరావు రామచంద్రయ్య వోటు సంపాదించడానికి చెప్పిన మాయమాట లేమిటి?

అ) మునిసిపల్ ఆఫీసులో కమిషనరు తెలుసని ( )

ఆ) మునిసిపల్ ఆఫీసులో గుమస్తా పని ఖాళీ ఉంది యిప్పిస్తానని

ఇ) మునిసిపల్ ఆఫీసులో చెప్పి ఇంటి పన్ను తగ్గిస్తానని

ఈ) మునిసిపల్ ఆఫీసులో చెప్పి ఇంటిపన్ను కొట్టివేయిస్తానని

3. ఎన్నికల రోజున మనకు వోటు వేసేవాడిని, వెయ్యనివాడిని కూడా లోపలికి తీసుకెళ్ళడానికి జంబుకేశ్వరరావు వాడిన పదం. ( )

అ) చేతుల్లో పట్టుకొని ఆ)వీపుమీద కూర్చోబెట్టుకొని

ఇ)కౌగలించుకొని ఈ)నవ్వుతూ

4. బందలో పడుట అనగా ( )

అ) బురదలో పడిపోవుట ఆ)మోసపోవుట

ఇ)అసహ్యించుకొనుట ఈ)కర్తవ్యాన్ని నిర్వహించుట

5. 'రహస్యం' ఈ పదానికి బదులుగా వాడిన మరోపదం ( )

అ) రాచ్చెం ఆ)రచ్చెం ఇ)రిచ్చెం ఈ)రాచేం

సమాధానాలు: 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఆ, 5-అ

## 23.06 మూలపాఠం-2

**రెండో రంగము**

(మాధవరావుగారు ప్రవేశించుచున్నారు)

మాధ : ఏమండోయ్ కేశవాచార్యులుగారూ! మీవోటు మా తిరుమలరావుగారికి ప్పించవలెను. మా పక్షము న్యాయపక్షమని మీకు తెలుసునుగదా!

కేశవ : చిత్తము. తిరుమలరావుగారు కూడా ఇదివరకు రెండుమారులు వచ్చి సెలవిచ్చినారండీ, మీ పక్షము న్యాయపక్షమన్న మాట యెఱుగుదును. మీరు సదర్ములన్నమాట యెఱుగుదును. కాని నాకిందులో ఒక బాధయున్నది. మీ ప్రతిపక్షులలో కొందరు పెద్దవాళ్ళున్నారు. వాళ్లకు వోట్లివ్వకపోతే, ఈ వీధిలో నిలవడానికి వీలులేదు. నాయింటిమీద రాళ్లు వేస్తారు. మా ఆడవాళ్లను వీధివెంట నడవనివ్వరు. నేను గృహస్థధర్మముగా మీతో ఉన్న యధార్థస్థితి మనవి చేసుకొంటున్నాను. కాబట్టి నన్ను క్షమించి వదిలివేయండి. మీరు యోగ్యులు గనుక మీతో నిజము చెప్పుకుంటే మీరు వదిలివేస్తారని నాకు ధైర్యమున్నది.

మాధ : యీ విషయములో మిమ్ము నేను బాధపెట్టను. (కొంతదూరము వెళ్ళి) ఏమండోయ్ రాజరత్నంగారూ! మీరు మాకు వ్యతిరేకముగా పనిచేస్తున్నారని తెలిసినది.

రాజ : వ్యతిరేకముగా యేం చేస్తున్నానండీ?

మాధ : అవతల పక్షమున మీరు తిరుగుతున్నారట గదా!

రాజ : తిరిగితేనేమండి, నా వోటు మీకే యిస్తాను.

మాధ : మాకు వోటివ్వద్దని అందరితో చెప్పుచున్నారట.

రాజ : చెపితేనేమండి, నా వోటు మీకిస్తాను.

మాధ : వారి నామినేషను మీద కూడా మీరు దస్కతుచేసినారట గాదండి?

రాజ : చేస్తేనేమండి. వోటు మీకియ్యదలచుకొన్నప్పుడు!

మాధ : అన్ని పనులు వారికి చేసి, వోటు మాకిస్తామని చెపితే యేమి నమ్మకము కలుగుతుందండీ?

రాజ : కలగకపోతే నేనేమి చెయ్యనండి? వారి మొగమాటము వల్ల ఆలాగున తిరగవలసివచ్చినది. కావలిస్తే యీవేళ మీతోగూడ తిరుగుతాను.

పక్షము - వైపు, లాగు
రెండు మారులు - రెండుసార్లు
సదర్ములు - కర్తవ్యాన్ని నిర్వహించేవారు
ప్రతిపక్షులు - వ్యతిరేక పక్షంవాళ్ళు
గృహస్థధర్మ - ఇంటి యజమాని కర్తవ్యం
యధార్థస్థితి - నిజమైన పరిస్థితి
మనవి - విజ్ఞప్తి
క్షమించు - మన్నించు
యోగ్యులు - తగినవారు
నామినేషన్ - ప్రతినిధిగా పోటీలో ఉంటానని సమర్పించే పత్రం
దస్కతు - సంతకము

మాధ : ఇద్దరితోను తిరగడం వల్ల యేమీ లాభము లేదు. ఎవరికిని నమ్మక ముండదు. మనిషి యేదో ఒక పక్షమున ఉంటే మరియాదగా నుండునుగాని, ఇటొకకాలు అటొకకాలు పెట్టి, మనసులో ఒక మాట పైకొకమాట కలిగియుండడం కేవలం అప్రశస్తం. కాబట్టి మీ రాలోచించుకొని, మీ యిష్టము వచ్చినట్లు చేయండి (కొంతదూరం వెళ్లి) గంగరాజుగారూ! నేను మీకోసమే వస్తున్నాను. వోటుమాట యేమి చేసినారు.

గంగ : నా వోటు తమకే యని ఇదివరకే మనవి చేయలేదూ! అవతలవారు వచ్చినప్పు డూరికే వారికి తప్పకుండా ఇస్తానని అంటూ వుంటాను. కాని అంతర్యంలో మాటయేమి టనగా, నావోటు మీది.

మాధ : మొన్న జంబుకేశ్వరరావుగారు వచ్చినప్పుడు వారితోనూ యిలాగూనే చెప్పినారట!

గంగ : చెపితే నేమండి? నూరుమాటలు చెపుతాము. అవన్నీ మీకు లెక్కయెందుకు? క్రియసంగతి, కమామిషూ చూచుకోవాలి గానీ!

మాధ : సరే, మీ మాట నమ్ముకుంటాము. రేపుదయము తక్కినవాళ్లను తీసికొని మళ్లీ వస్తాము (వెళ్లును).

ఇటొకాలు, అటొకాలు - రెండు దారుల్లో తిరగటం

అప్రశస్తం - మంచిదికాదు

మనవి - తెలియజేయుట

అంతర్యం - లోపలి విషయం

అప్రశస్తం - మంచిది కాదని

అంతర్యం - లోలోపల, మనసులోపల

క్రియ - పని

కమామిషూ - కథ - చేయవలసినది

## పాఠగత ప్రశ్నలు -2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. మాధవరావు తన వోటు తిరుమల రావుగారికి వెయ్యమని అడిగినపుడు కేశవరావు మాటల్లో విన్పించే తిరుమలరావు వ్యక్తిత్వం ( )

అ)అధర్ముడు ఆ)సధర్ముడు ఇ)దయాశీలుడు ఈ)నిర్దయుడు

2. 'ఎన్నికల భాగోతం'లో రాజరత్నం లాంటి వారు ( )

అ) అవకాశవాదులు ఆ)మితవాదులు ఇ)హితులు ఈ)ద్రోహులు

3. మనసులో ఒక మాట పైకొక మాట కలిగి ఉండడం మంచిది కాదు. మంచిది కాదని తెల్పేపదం ఏది? ( )

అ)అప్రశస్తం ఆ)ప్రశస్తం ఇ)అంతర్యం ఈ)డాబు

4. పంచపాండవులు అనేది ఏ సమాసం? ( )

అ)షష్ఠీతత్పురుషం ఆ)పంచమీతత్పురుషం ఇ)ద్విగుసమాసం ఈ)నఞ్తత్పురుషం

సమాధానాలు : 1- అ, 2-అ, 3-అ, 4-ఇ.

## 23.07 మూలపాఠం-3

### మూడో రంగం

(యమధర్మరాజు కచ్చేరి)

అమ్మతోడు, బాబుతోడు, గాయత్రీసాక్షి, దైవసాక్షి, అన్నంసాక్షి, రామదేవుడిపాదాలు సాక్షి, మీ పాదాలతోడేసరి, అని ఒట్లు పెట్టుకొని, భారత భాగవతరామాయణాలు నెత్తిమీద పెట్టుకొని, ప్రమాణములు చేసి, తాముచేసిన ప్రమాణములు తప్పి, మరి యెుకలాగున వర్తించుచున్నారు. వెనుక ధర్మరాజు 'అశ్వత్థామః హతః కుంజరః' అని ఒక్క అబద్ధమాడినందుకే ఆయనకు యమలోకదర్శనమయినదిగదా! ఇప్పుడు ఈ ఘోరమైన ప్రమాణములు చేసి, తప్పిన ఈ మహానుభావులకు ఏమినరక మేర్పరచినారో తెలియకున్నది. ఒక్కొక్క వోటరు ఇద్దరు దరఖాస్తుదారుల వద్ద ప్రతిదినము చేయుచున్న ప్రమాణములు వ్రాయలేక మా చేతులు పడిపోవుచున్నవి. ఈ ప్రమాణములకు పాటియున్నదా! ఉన్న పక్షమున ఏ నరకములో వీరినివేయవలసియున్నది? కొందరు వోటర్లు ఇదివరకే చచ్చిపోయి బ్రతికి వచ్చియున్నారు.

ప్రమాణం - సత్యం, నిజం, ఒట్టు

వర్తించు - ప్రవర్తించు

'అశ్వత్థామా హతః కుంజరః' - మహాభారతంలో ద్రోణాచార్యుని చేత బాణాలు కింద పడవేయించడానికి 'అశ్వత్థామ చంపబడ్డాడు' అని ధర్మరాజుచేత అనిపించి, 'అశ్వత్థామ అనేది ఏనుగు' అని నెమ్మదిగా అనిపించారు.

మహానుభావులు - గొప్పవారు

చేతులుపడిపోవుట - రాయలేకపోవుట

చచ్చిపోయి బ్రతికి వచ్చుట - చచ్చినవాడి పేరుతో వ్యవహరించడం

గడ్డు ప్రశ్న - చిక్కు ప్రశ్న

దురుద్దేశము - చెడ్డ అభిప్రాయం

దరఖాస్తుదారులు - ప్రతినిధులు

బహుమానము - కానుక

విచారించు - మంచిచెడ్డలు పరిశీలించు

యమ : ఇది గొప్ప గడ్డుప్రశ్నయే. పాతనరకాలేవియు బనికి వచ్చునని నాకు దోచుటలేదు. ఏదైనా క్రొత్తనరక మొకటి ప్రత్యేకముగా వీరి కేర్పరచవలసినదని బ్రహ్మ విష్ణుమహేశ్వరులతో నేను మాటాడెదను. అంతవరకు వీరిని అబద్ధములాడునట్టి వారిని పంపించే నరకములోనికి పంపుచుండవలెను.

చి త : వోట్లు వేయవలసిన విధముగా పెట్టెలలో వేయక, యెత్తుకొని వచ్చినటువంటివారు దొంగతనము చేసిన వారగుదురా లేదా? ఇది ఆస్తికాదు గనుక దొంగతనము కాదని కొంద రనుచున్నారు.

యమ : అది తప్పక దొంగతనమేయగును. అట్టివారు వోట్లదొంగలు. ఆస్తి దొంగిలించుట యొక్కటే దొంగతనము కాదు. దురుద్దేశముతో ఏదియెత్తుకుపోయినను అది దొంగతనమేయగును.

చిత్ర : వోటర్లు వోట్లు వేసినందుకు దరఖాస్తుదారుల వద్ద పుచ్చుకొనునట్టి సొమ్ము బహుమానములక్రిందికి వచ్చునా?

యమ : అవి బహుమానములు కావు, లంచములే. పుచ్చుకొన్న వారిని విచారించినట్లే మనము విచారించవలెను. (ఇద్దరు యమదూతలు చచ్చిపోయిన వోటరు నొకడిని తీసుకొని వచ్చుచున్నారు.)

యమ: ఎవడురా వీడు?

దూత : ఇత డొక పేదవాడండీ

చెప్పేవారు పలువురు, చేసి చూపేవారు నలుగురు

చిత్ర : ఇతడు కూడా ఒక వోటరేనండి

యమ : ఇతడి పాతరికార్డు తీయించండి.

చిత్ర : వెనుకటిదంతా వ్రాసి సిద్ధముగా యుంచినాము. క్రొత్తగా మాత్రము అవర్జా వేయలేదు. చిట్టాలో మాత్రము చేర్చినాము.

యమ : మొన్నటి యెలక్షనులో నీవేమి దుర్మార్గాలు చేసినావయ్యా?

పేద : (గజగజ వణుకుచు) అంతా చెబుతాను మహాప్రభూ! భూలోకములో నా రహస్యము దాగినది కాని యేలినవారి వద్ద దాగదు కదా! నేను నా వోటు దరఖాస్తుదారులిద్దరికి గూడ యిస్తానని వాగ్దానము చేసినాను. నన్ను నమ్మరేమోయను భయముచేత ఇద్దరివద్ద ప్రమాణములు చేసినాను. కాని మనస్సులో న్యాయపక్షము వారికే యివ్వవలయునని తలంచితిని. కాని అంతలో నాకొక చిక్కు తటస్థించినది. అవతలిపక్షమువారు గురయ్య అను దుర్మార్గుని నాపైకి పంపిరి. వాడు తాగివచ్చి 'నీ వోటు నేను చెప్పినట్లు ఇస్తేనే ఇచ్చావు, లేకపోతే నీ బుఱ్ఱ పగులగొట్టివేస్తా'నని అన్నాడు. అందుచేత అన్యాయపక్షమువారికి వోటు వేయవలసివచ్చినది.

యమ : చిత్రగుప్తుడా! ఇతడి సంగతి రేపు విచారణ చేయవచ్చును. ఇతడు కూడా క్రొత్త నరకములో వేయదగినవాడే. (దూతలు వానిని బంపివేయుదురు).

మరియొక వోటరును దూతలు తీసుకొనివచ్చుదురు)

చిత్ర : వీ దెవడురా?

దూత : వీ డొక వోటరండీ.

యమ : చిత్రగుప్తుడా! వీ డీ యెలక్షనులో చేసిన చిత్ర మేమిటోయ్?

చిత్ర : వాడిచేతనే చెప్పిస్తానుండండి. చెప్పవోయి?

వోటరు : నేను ఎలక్షనులో ఒక పక్షమువారి తరపున తిరిగి, వోటు రెండవ పక్షము వారికిచ్చితిని. ఇందులకు కారణమేమనగా, చిట్టచివరి యెలెక్షను సమయమునకు, రెండవ పక్షమువారు నాబాకీదార్ల చేత నామీద వ్యాజ్యము వేయించి, వారంట్లు తెప్పిస్తామని బెదిరించినారు. అందుచేత నే నట్లు చేయవలసివచ్చినది.

యమ : పాపము, వీడు పరువు నష్టమగునన్న భయముచేత చేసినాడు. కాబట్టి వీడికి అంతఘోరమైన శిక్ష విధింపగూడదు.

చిత్ర : ఇదిగో మనదూతలు ఇంకొకనిని తీసికొనివచ్చుచున్నారు. వీడికి యెలెక్షనులో ఒక

పాత రికార్డు - పూర్వ చరిత్రకం
అవర్జా - వివరాల పట్టిక
దుర్మార్గములు - వ్యసనములు
చిఠా - చిత్తు లెక్కల పుస్తకం
వాగ్దానము - మాటఇవ్వుట
సిద్ధము : తయారు
వ్యాజ్యము - దావా
చిక్కు - సమస్య
తటస్థించుట - ఎదురగుట
బుఱ్ఱ - తల
వారంటు - కోర్టు పిలుపులు
పరువు - గౌరవం
గొంతుక ...

పక్షమువారు కడుపునిండా సారాపోయించగా, త్రాగి వొళ్లు తెలియక, తాను వోటు వెయ్యదలచుకొన్నవారికి, వేయలేకపోవడమే కాకుండా, అతి తాగుడు వల్ల, గొంతుకార్చుకొని పోయి, ఆ రాత్రియే చచ్చినాడు.

యమ : వీడిని రేపు విచారించవచ్చునులెండి.

(అందరూ విస్మయించుదురు)

## పాఠగత ప్రశ్నలు -3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ఇద్దరు దరఖాస్తుదారుల వద్ద ప్రమాణం చేసిన ఒక్కొక్క ఓటరుకు యమధర్మరాజా నిర్ణయించిన నరకం ( )
అ)అబద్ధములాడునట్టి వారిని పంపించే నరకానికి
ఆ)పాత నేరస్థులను పంపించే నరకానికి
ఇ)కొత్త నేరస్థులను పంపించే నరకానికి
ఈ) అవకాశవాదులను పంపించే నరకానికి

2. ఓట్ల పెట్టెలు ఎత్తుకొని పోవుట దొంగతనము కాదని వాదించేవారి వాదనకు యమధర్మరాజా ఇచ్చిన తీర్పు ( )

అ) అవును, దొంగతనమే ఆ) దొంగతనము కాదు
ఇ) అది దౌర్జన్యం ఈ) అది నేరంకానేకాదు

3. ఓటర్లు వోట్లు వేసినందుకు దరఖాస్తుదారుల వద్ద పుచ్చుకొనునట్టి సొమ్ము ( )
అ) లంచం కాదు ఆ)లంచం ఇ)బహుమానాలు ఈ)పురస్కారాలు

4. అవర్డా అనగా ( )
అ) ఎక్కాల పుస్తకం ఆ)గణితపుస్తకం ఇ)లెక్కలు రాసేపుస్తకం ఈ)చిత్తుపుస్తకం

5. రామచంద్రయ్య న్యాయపక్షము వారికే ఓటు వేయాలనుకున్నా అవతలి పక్షం వారికి ఓటు వేయుటకు కారణము ( )
అ) అవతలి పక్షంవారి నుండి ఒత్తిడి రావడం
ఆ) అవతలి పక్షంవారి రౌడీ భయపెట్టడం
ఇ) అవతలి పక్షం వారు డబ్బును లంచంగా ఇవ్వడం
ఈ) అవతలి పక్షంవారు టాకీదార్లచేత వ్యాజ్యము వేయించడం

6. వారంటు తెప్పిస్తామని బెదరించడంవల్ల రెండవ పక్షం వారికి ఓటు వేసిన ఓటరుకు యమధర్మరాజు విధించరాదన్న శిక్ష ( )

అ) ఘోరమైన శిక్ష ఆ)సారాగూనలో వానబెట్టుట

ఇ) కొత్త నరకానికి పంపుట ఈ) తేలికపాటి శిక్ష

7. 'ఇది అస్తికాదు కనుక దొంగతనము కాదని కొందరనుచున్నారు' - ఎవరెవ్వారి మాటలు

అ) చిత్రగుప్తుడు ఆ)యమధర్మరాజు ఇ)మాధవరావు ఈ)కేశవాచార్యులు ( )

సమాధానాలు : 1-అ, 2-అ, 3-అ, 4-ఇ, 5-ఈ, 6-అ, 7-అ.

## 23.08 మూలపాఠం-4

### వాల్గోరంగము

(యమధర్మరాజు, చిత్రగుప్తుడు ప్రవేశించుచున్నారు)

యమ : చిత్రగుప్తుడా! భూలోకములో జరుగుచున్న యెలక్షను చిత్రములు ఇంకా వినవలెనని కుతూహలముగానున్నది. మన లోకమునకు వచ్చిన వోటర్లింకా యెవ్వరైనా ఉన్నారా?

చిత్ర : వాళ్లు రాకపోయినా మనలెక్కలను బట్టి చూచి సంకేసించవచ్చును గాని వాళ్లు కూడా చాలా మంది వచ్చినారు. మన దూత లప్పుడే యేడెనమండుగురను తీసుకొని వచ్చినారు. ఎవడురా అక్కడ! ఆ వోటర్ల నొక్కొక్కరిని తీసుకురండి.

దూత : చిత్తము బాబూ ! వీడొక ముసలి వోటరు. ఓరీ! నీ కథ చెప్పరా, వినినవారు వింటారు.

ముసలి వోటరు : వినండి బాబయ్యా! నా పేరు గోపయ్య. నా వాడ [illegible] పాపయ్య అనే మనిషి పేరు వోటరుగా వ్రాయబడియున్నది. ఒక [illegible] వాకు వరహా సొమ్మిచ్చి, అవతల పక్షం తిరిగిపోకుండా రాత్రి నాలుగు జాములు నన్నొక గదిలో పెట్టి, తాళము వేసి, నా పేరు పాపయ్య అనిపించి, నా చేత వోటు వేయించి వారు. పాపయ్య అదివరకే చచ్చిపోయి పదేళ్లయినదట. నీ పేరు గోపయ్య కాదా యని యెవరో యొక రడుగగా నేను బంగారు పడక ధైర్యముతో నేను పాపయ్యనే యని జవాబు చెప్పితిని.

యమ: నీవు నిజముగా పాపయ్యవేరా! నీ మొగమున పాపములు వ్రేలాడుచున్నవి. చిత్రగుప్తుడా! యితని పాపముల మాట తరువాత విచారించెదము. ముందుగా యీ దోషమునకు శిక్షింతుము. ఇనుప రూపాయలు నాలుగు యెర్రగా గాల్చి వీని చేతిలో పెట్టండి.

చిత్ర : మరొకనిని పంపించండి!

వరహా - ఒకనాటి నాణెము

సొమ్ము - ధనము

[illegible]

[illegible]

పేచీ - మత్తు

దూత : వీడు మరియొక వోటరండి, చెప్పవయ్యా నీ సంగతి!

వోటరు : చిత్తము మహాప్రభూ! ఏలినవారిని చూస్తే భయమేస్తూంది. ధర్మప్రభువులు - బహు కుటుంబీకుడినగుటచే కడుపు కక్కూరితి గలిగి చేయరాని పనులు చేసినాను. రక్షించండి!

చిత్ర : రక్షణ కేమిలే, కథకానీ!

వోటరు : మహాప్రభూ! నేను ఎలక్షను వచ్చిన ప్రతి పరియాయము కొంత సొమ్ము సంపాదించే యలవాటు గలిగియున్నాను. ఈ మధ్య జరిగిన యెలక్షనులో ఒక పక్షమువారు వచ్చి అడిగినప్పుడు, అవతలవారు నాలుగు రూపాయలిస్తా మన్నారు. మీరేమిస్తారని యడిగితిని. వా రారురూపాయ లిస్తా మన్నారు. అప్పుడు రెండవ వారి వద్దకు వెళ్లి వారు ఆరు రూపాయలిస్తామన్నారు. మీరేమిస్తారని యడిగితిని. వారు ఎనిమిది రూపాయలిస్తామన్నారు. ఆ సంగతి మొదటివారితో చెప్పగా, వారు పదిరూపాయ లిస్తామనిరి. ఈ ప్రకారం మొదటి వారి దగ్గర పదిరూపాయలు, రెండవ వారిదగ్గర ఎనిమిది రూపాయలు పుచ్చుకొని వోటు వేస్తామని ప్రమాణము చేసి, చివరికి ఇద్దరికి వోటు ఉపయోగం లేకుండా, అడ్డంగా నాలుగు గీతలు గీచి, కాగితమును, పెట్టెలో వేసి వచ్చితిని!

యమ : గడుసుదనమనగా నీదిరా! వీలైతే నీవు మమ్ములనుగూడ టోపీ పెట్టి మోసగించగలవాడివే! వీడి సంగతి ఆలోచించవోయి, చిత్రగుప్తుడా!

చిత్ర : వీడి ఒంటినిండా చింతనిప్పులవలె కాలిన యినుప రూపాయలు పెట్టండి, తీసుకొని పొండి!

దూత: ఇదిగో యీ మహానుభావు డింకొక వోటరండి, వీడి కథ మరీ చిత్రమండి, చెప్పవయ్యా!

వోటరు : మహాప్రభూ! ఎలెక్షనుకు ఇద్దరు దరఖాస్తు దారులలో అపనికి తగినవాడు మా ఇరుగుపొరుగుననే యున్నాడు. మిక్కిలి మంచివాడు. అయినను, నేనింత అప్రయోజకుడనై యుండగా, యీతని కెందుకీపని కావాలి యని యోర్వలేని తనముచేత నష్టము కలుగ చేయదలచి, నా వోటిస్తానని చేతిలో చేయివైచి కూడా రెండవవారికిచ్చినాను. నేను తమ పక్షమే యనుకొని మొదటివారు నాయెదుట కొన్ని రహస్యములు చెప్పుకొనుచువచ్చిరి. ఆ మాటలు విని జాగ్రత్తగా అవి రెండవ పక్షమువారితో చెప్పుచూ వచ్చితిని.

యమ : చాలు చాలు నీచరిత్ర! బాపురే! వీని చెవులలో ఇనుప ముక్కుల కాకులచేత పొడిపించండి.

చిత్రగుప్తుడా! ఈ వేళకు దర్బారు చాలింతము.

(అందరూ నిష్క్రమింతురు)

ధర్మప్రభువు - ధర్మాన్ని రక్షించే రాజు
బహుకుటుంబీకుడు - పెద్ద కుటుంబంకలవాడు
కడుపు కక్కూర్తి - తిండి ఆశ (దురాశ)
ప్రతిపరియాయము - ప్రతిసారి
గడుసుదనము - చాలాకీతనం
గడుసరి - అసాధ్యుడు
చింతనిప్పు - చింతకట్టె కాల్చినప్పటి నిప్పు
ఇరుగుపొరుగు - ఇంటిపక్కలవారు
అప్రయోజకుడు - పనికిమాలినవాడు
ఓర్వలేనితనము - అసూయ

## పాఠగత ప్రశ్నలు-4

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. 'బహుకుటుంబికుడినగుటచే కడుపు కక్కుర్తి కలిగి చేయరాని పనులు చేసినాను..? ఇవి ఎవరి మాటలు. ( )

అ)చిత్రగుప్తుడు ఆ)యమధర్మరాజు ఇ)ఓటరు ఈ)దూత

2. 'చనిపోయిన ఓటరు పేరుమీద దొంగవోటు వేసిన ఓటరుకు యమదర్మరాజు విధించిన శిక్ష. ( )

అ) నీటిలో నానబెట్టుట
ఆ) కాల్చిన ఇనుపరూపాయలు చేతిలో పెట్టుట
ఇ) తలగొరిగించుట
ఈ) ఒంటినిండా ఇనుపరూపాయలతో వాతలు పెట్టుట

3. యమధర్మరాజుచే గడుసరి అనిపించుకున్న ఓటరు ( )

అ) ఇద్దరు అభ్యర్థుల దగ్గర డబ్బు తీసుకొని ఇద్దరికి వోటు వేసిన వాడు
ఆ) ఇద్దరు అభ్యర్థుల దగ్గర డబ్బు తీసుకొని వోటు వేయనివాడు
ఇ) ఇద్దరు అభ్యర్థుల దగ్గర డబ్బు తీసుకొని చెల్లని ఓటు వేసినవాడు
ఈ) ఇద్దరు అభ్యర్థుల దగ్గర డబ్బు తీసుకొని ఇద్దరికీ చెల్లని వోటు వెసినవాడు

4. నఞ్తత్పురుష సమాసానికి ఉదాహరణ ( )

అ) అప్రయోజకుడు ఆ)బహుకుటుంబీకుడు ఇ)ధర్మాత్ముడు ఈ)యమదూతలు

**సమాధానాలు : 1-ఇ, 2-ఆ,. 3-ఈ, 4-అ.**

## 23.09 కీలక భావనలు

• ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ లబ్ధికోసం ఓటర్లకు ఎన్నో మాయమాటలు చెప్తారు.

• ఓటర్లు స్వార్థపరులైన అభ్యర్థుల నుండి జాగ్రత్తగా ఉండాలి. వారి మాయమాటలు విని పలువురు మోసపోతారు.

• యమధర్మరాజు కచేరిలో అన్ని పాపాలకు శిక్షవున్నట్లే ఓట్ల పాపానికి కూడా శిక్ష ఉంటుంది.

• ఓటు పవిత్రమైంది. దాన్ని సద్వినియోగపర్చుకోవాలి. ఆశలకు, కడుపు కక్కుర్తికి లోనై ఓటును దుర్వినియోగపర్చరాదు.

## 23.10 వ్యాఖ్య - విశేషాంశాలు

ఓటర్లను తన నక్కజిత్తుల మాటలతో మోసగిస్తూ కౌన్సిలర్ పదవిని చేపట్టాలనే పాత్ర జంబుకేశ్వరరావు. అతని నైజాన్ని సూచిస్తున్నట్లుగా జంబుకేశ్వరరావు (నక్క) అనే పేరు పెట్టడం రచయితలోని హాస్య వ్యంగ్య రచనా ధోరణిని వెల్లడిస్తుంది. అలాగే నిజాయితీపరులు, ధర్మాన్ని ఆచరించే వారికి - మాధవరావు, తిరుమలరావు, కేశవాచార్యుల వంటి పేర్లు పెట్టడం రచయిత(లోని) ఔన్నత్యాన్ని చాటుతుంది. స్వలాభంకోసం యత్నించే అవకాశవాదులు ఉంటారనే విషయం రచయిత రాజరత్నం పాత్ర ద్వారా చక్కగా చూపారు. 'సాహిత్యం సమాజానికి అద్దం పడుతుంది' అనే మాటకు ఈ రచన నిదర్శనం. నాటి నుంచి నేటి వరకూ ఓటర్లు భయానికి, ప్రలోభానికీ (లంచాలకు మత్తు పానీయాలకూ లొంగిపోయి) తమ పవిత్రమైన ఓటును దుర్వినియోగం చేసుకుంటున్నారు. ఇదే విషయాన్ని చిలకమర్తి వారు వ్యంగ్యహాస్య ధోరణిలో బాగా చిత్రించారు. ఓటు విలువను గుర్తించనంతవరకూ ప్రజలకు జంబుకేశ్వరరావు వంటివారి పీడ వదలదని తేటతెల్లంగావించారు.

ఈ రోజుల్లో ఓట్ల సమయంలో ఏ భయాలు ఉన్నాయో అవే ఆ రోజుల్లోనూ ఉన్నాయి. కేశవాచార్యులు చెప్పిన మాటలే దీనికి తార్కాణం. రాళ్ళేస్తారు, ఆడవారిని అవమానపరుస్తారు అంటాడు కేశవాచార్యులు. కొంత మంది అవకాశవాదులు ఇరు పక్షాలతోనూ తిరుగుతూ ఉభయపక్షాల వారికి తన ఓటు వేస్తామంటారు. ఎలక్షన్ల విషయంలో ఎన్ని సంవత్సరాలు గడిచినా మార్పురాలేదు. నాటికి నేటికి ఎలక్షన్లలో పాల్గొనే అభ్యర్థుల మనస్తత్వంలో పెద్ద తేడా కనిపించదు.

ఈ రంగంలో యమధర్మరాజు కచ్చేరి గురించి వివరించడం జరిగింది. ఎలక్షన్ వ్యవహారాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారు యమలోకం చేర్తారని, యమధర్మరాజు వారిని విచారించి దండనలు విధిస్తాడని చెప్పడం చాలా గొప్ప విషయం. ఎలక్షన్లలో అవినీతి, అక్రమాలకు పాల్పడేవారికి ప్రత్యేకమైన నరకం ఉంటుందని చిలకమర్తి నాటకీయంగా చెప్పడం విశేషం. ఇందులో వారికి వారే సరి! ఈ అంకం చదివిన వారు చిలకమర్తి ప్రహసనంలోని వ్యంగ్యాన్ని హర్షించక మానరు. రాజకీయ నాయకులు, ఓటర్లు తమ తప్పులు తెలుసుకొని సిగ్గుతో తలవంచుకొని తమ తప్పిదాల్ని దిద్దుకుంటారని ఆశిద్దాం!

ఎన్నికల సమయాల్లో రాజకీయ నాదులకు భయపడి ఓటర్లు చేసే మోసాలు, డబ్బులకు, సారాకు, పరువు నిలబెట్టుకోవడానికి ఓటర్లు తమ వోటు హక్కును యెలా దుర్వినియోగం చేస్తారో చిలకమర్తి చక్కగా వివరించారు.

## 23.11 పాఠగత వ్యాకరణాంశాలు

### అ) సంధులు

వోట్లడుగుట - వోట్లు + అడుగుట - ఉకారసంధి

జంబుకేశ్వరుడు - జంబుక + ఈశ్వరుడు - గుణసంధి

ఆ) సమాసాలు

గృహస్థ ధర్మం - గృహస్థుని యొక్క ధర్మం - షష్ఠీతత్పురుష సమాసం

మూడు మాటలు - మూడు సంఖ్య గల మాటలు - ద్విగుసమాసం

యథార్థస్థితి - యథార్థమైన స్థితి - విశేషణపూర్వపదకర్మధారయం

పంచపాండవులు - ఐదు సంఖ్యగల పాండవులు - ద్విగుసమాసం

అప్రశస్తము - ప్రశస్తము కానిది - నఞ్‌తత్పురుషసమాసం

యమదూతలు - యముని యొక్క దూతలు - షష్ఠీతత్పురుష సమాసం

నారద మహాముని - నారదుడను పేరుగల మహాముని - సంభావనా పూర్వపదకర్మధారయ సమాసం

భారతభాగవతరామాయణాలు - భారతం, భాగవతం, రామాయణం - బహుపదద్వంద్వ సమాసం

గడ్డు ప్రశ్న - గడ్డు అయిన ప్రశ్న - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

అప్రయోజకుడు - ప్రయోజకుడు కానివాడు - నఞ్‌తత్పురుషసమాసం

ఇ) ప్రకృతులు - వికృతులు

చిత్రము - చిత్తరువు

ధర్మము - దమ్మము

పర్యాయము - పరియాయము

కథ - కత

## 23.12 పాఠాంత ప్రశ్నలు

అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఐదారు మాటల్లో సమాధానం రాయండి.

1. జంబుకేశ్వరరావు రామచంద్రయ్యకు ఏం చెప్పాడు?

2. ఎలక్షన్ రోజున ఏంచేస్తే ఓట్లు వస్తాయని జంబుకేశ్వరరావు చిదంబరరావుకు చెప్పాడు.

3. మాధవరావు రాజరత్నానికి ఇచ్చిన సలహా ఏమిటి?

4. గంగరాజు జంబుకేశ్వరరావుకు ఇచ్చిన సమాధానం ఏమిటి?

5. యమధర్మరాజుకు ఏర్పడిన గడ్డుప్రశ్న ఏమిటి?

6. ఓటర్లు అభ్యర్థుల నుంచి డబ్బు తీసుకొని ఓటు వేసినవారికి యమధర్మరాజు విధించిన దండన ఏమిటి?

7. ఎలక్షన్‌లో పరువునష్టమగునన్న భయముచేత తప్పుచేసిన ఓటరుకు యమధర్మరాజు విధించిన శిక్ష ఏమిటి?

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. రామచంద్రయ్యను జంబుకేశ్వరరావు మోసగించిన విధం రాయండి

2. నాగరాజును జంబుకేశ్వరావు భయపెట్టిన విధానాన్ని రాయండి.

3. కేశవాచార్యులు తాను తిరుమలరావుకు ఓటు వేయలేకపోవడానికి చెప్పిన కారణాలను రాయండి.

4. 'వారంట్లు తెప్పిస్తామని బెదిరించారు. అందుచేత నేనట్లు చేయవలసివచ్చింది' ఈ మాటలు ఎవరు ఎవరితో చెప్పారు?

5. ఎలక్షన్‌లో గోవయ్యచేసిన తప్పు ఏమిటి?

6. నమ్మినవాణ్ణి ఓర్వలేని తనంతో ఒక ఓటరు మోసగించిన విధం రాయండి.

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానం రాయండి.**

1. బహుకుటుంబీకుడైన ఓటరు ఎలక్షన్‌లో చేసిన మోసము గురించి యమధర్మరాజుతో ఏమిచెప్పాడు.

2. రామచంద్రయ్య తన తప్పిదాన్ని యమధర్మరాజుతో ఏమని వివరించాడు.

3. జంబుకేశ్వరరావు ఎన్నికల కొరకు పాటించిన కుయుక్తులను సంక్షిప్తంగా రాయండి.

4. ఈనాటి సమాజంలో ఎన్నికల సమయంలో మీరుచూచిన మోసాలను గురించి రాయండి.

5. ప్రహసనం అనగానేమి? ఎన్నికల భాగోతంలో వ్యంగ్యహాస్యానికిసంబంధించిన మూడు ఉదాహరణలను రాయండి.

6. న్యాయమూర్తులుగా మిమ్మల్ని ఊహించుకొని ఎలక్షన్‌లో కింది తప్పులు చేసిన వారికి మీరేమి శిక్షవిధిస్తారో రాయండి.

- సారా తాగివోటు వేసేవారికి
- దొంగవోటు వేసేవారికి
- అభ్యర్థుల నుండి ప్రతిఫలం ఆశించేవారికి
- ఓర్వలేనితనంచేత అభ్యర్థిని మోసంచేసేవారికి

7. అ) ఎన్నికల భాగోతం చదివిన తర్వాత మనం గ్రహించవలసిన వీటిని క్లుప్తంగా రాయండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఆ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.

1. మనమిద్దరమే వెళ్ళి .............................. బాగుండదు.
2. ఏమీ పనిలేదండీ! అధికారుల .............................. లేదు.
3. చిత్తం బాబయ్యా! .............................. దయచేశారెందుకండి.
4. చూశారా! యెల్లాంటి .............................. చెప్పుతున్నారో!
5. పన్నులు .............................. యిప్పటికి రెండేళ్ళయినది గదా!
6. యీ విషయంలో మిమ్మునేను ..............................
7. వారి.............................. వలన అలాగున తిరుగవలసివచ్చినది.
8. రేపుదయము తక్కిన ..............................తీసికొని మళ్ళీ వస్తాము.
9. కొందరు వోటర్లు .............................. ఇదివరకే బ్రతికి వచ్చినారు.
10. భూలోకములో నా .............................. దాగినది.

ఇ) కింది వాక్యాల్లోని కుండలిని సరైన పదంతో పూరించండి.

1. ఈ ప్రమాణములకు .............................. యున్నదా. (పాటి /సాటి)
2. అంతర్యంలో నా మాట ఏమిటనగా నా వోటు .............................. (వారికే /మీది)
3. పాత .............................. లేవియు పనికివచ్చునని నాకేమియు తోచుట లేదు. (స్వర్గా /నరకా)
4. ఇవి బహుమానములు కావు ..............................(శిక్షలే /లంచములే)
5. నీ మొగమున.............................. వ్రేలాడుచున్నవి. (పాపములు /పుణ్యములు)

ఈ) కింది పదాలకు సరైన అర్థాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| పక్షం | .............................. | సధర్ములు | .............................. |
| గృహస్థధర్మం | .............................. | అప్రశస్తం | .............................. |

| | | | |
|---|---|---|---|
| అంతర్యం | ........................ | దమ్మతు | ........................ |
| గమ్మత్తులు | ........................ | ముంచీలు | ........................ |
| తటస్థించుట | ........................ | ఇరుగుపొరుగు | ........................ |
| అప్రయోజకుడు | ........................ | కమామీషు | ........................ |
| చేతిలో చెయ్యివేసి | ........................ | దర్బారు | ........................ |
| బండ | ........................ | ఆవర్జా | ........................ |

**ఋ) కింది సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి సమాసాల పేరు రాయండి.**

గృహస్థ ధర్మం - ........................ ........................

నూరుమాటలు - ........................ ........................

యథార్థస్థితి - ........................ ........................

అప్రశస్తము - ........................ ........................

బహుకుటుంబీకుడు - ........................ ........................

పోట్లడుగుట - ........................ ........................

న్యాయపక్షము - ........................ ........................

యథార్థస్థితి - ........................ ........................

ప్రతిదినము - ........................ ........................

ఇనుప ముక్కలు - ........................ ........................

**ౠ) కింది పదాల్లోని సంధులను విడదీసి సంధిపేరు రాయండి.**

మనమిద్దరం - ........................ ........................

ఇప్పుడేమి - ........................ ........................

జ్ఞాపకముంచుకోండి - ........................ ........................

జంబుకేశ్వరుడు - ........................ ........................

కేశవాచార్యులు - ........................ ........................

ఇటొకటి - ........................ ........................

*నిండుకుండ తొణకదు*

పదేళ్ళు - .............................. ..............................

మీరేమి - .............................. ..............................

**ఎ) కింది పదాలకు వ్యతిరేకార్థబోధక పదాలు రాయండి.**

స్వపక్షం - ..............................

ధర్మం - ..............................

ప్రశస్తం - ..............................

సధర్ములు - ..............................

యోగ్యులు - ..............................

దురుద్దేశం - ..............................

పాపము - ..............................

దొంగలు - ..............................

**ఏ. కింది వాక్యాలను కోరినవిధంగా మార్చి రాయండి.**

మనవాళ్ళెవరూ లేరు. అందుచేత ఆ పనులు మరొకరికి ఇప్పించాను. (ఒకేవాక్యంగా రాయండి)

..............................................................................................................................

2. వోటర్ల కంటికి నదురుగా ఉండేట్లు, బిలబిలలాడుతూ వెళ్ళవలెను. (రెండు వాక్యాలుగా రాయండి)

..............................................................................................................................

3. మీ ఓటు తిరుమలరావుకీయవలెను. (తిరుమలరావు అనే పదాన్ని వాక్యం మొదట ఉంచి)

..............................................................................................................................

4. అవతలి పక్షమున మీరు తిరుగుతున్నారు. (ప్రశ్నావాక్యంగా)

..............................................................................................................................

5. నా ఓటు మీకిస్తాను (వ్యతిరేకార్థ వాక్యం)

..............................................................................................................................

6. అన్ని పనులు వారికే చేశారా (విశ్చయార్థకవాక్యం)

..........................................................................................................

7. మీ ఓటు నాకే ఇవ్వాలి (అనుమత్యర్థకవాక్యం)

..........................................................................................................

8. అతడు నాకు ఓటు వేశాడు (సందేహార్థక వాక్యం)

..........................................................................................................

9. నీవు నాకు ఓటు వేయాలి (నిషేధార్థక వాక్యం)

..........................................................................................................

10. ఈ పుస్తకం చదువుతావా (విధ్యర్థకవాక్యం)

..........................................................................................................

**ఐ) కింది పారిభాషిక పదాలను వివరించి ఉదాహరణ ఇవ్వండి.**

ద్వంద్వ సమాసం

..........................................................................................................

..........................................................................................................

విశేషణోత్తరపదకర్మధారయం

..........................................................................................................

..........................................................................................................

గసడదవాదేశ సంధి

..........................................................................................................

..........................................................................................................

పరుషములు

..........................................................................................................

..........................................................................................................

అంతస్థములు

..................................................................................................................................

..................................................................................................................................

నామవాచకం

..................................................................................................................................

..................................................................................................................................

క్త్వార్థం

..................................................................................................................................

..................................................................................................................................

చేదర్థం

..................................................................................................................................

..................................................................................................................................

శత్రర్థం

..................................................................................................................................

..................................................................................................................................

తుమున్నర్థకం

..................................................................................................................................

..................................................................................................................................

త్రికము

..................................................................................................................................

..................................................................................................................................

హల్లు

..................................................................................................................................

..................................................................................................................................

అచ్చు

..............................................................................................................

..............................................................................................................

పరోక్షవాక్యం

..............................................................................................................

..............................................................................................................

సంశ్లిష్టవాక్యం

..............................................................................................................

..............................................................................................................

సంయుక్తవాక్యం

..............................................................................................................

..............................................................................................................

**ఒ) కింది వాక్యాల్లోని పదాల పొందికను సరిచేసి రాయండి.**

వీరి ప్రత్యేకత ప్రహసన గలది రచన.

..............................................................................................................

చాలా ఇంకా. ఉన్నాయి సంగతులు

..............................................................................................................

కదా యిప్పటికి పెంచి పన్నులు రెండేండ్లయినది

..............................................................................................................

నడవడానికే ఈ వీధిలో వీలుకాదు

..............................................................................................................

**ఓ) కింది వాక్యాల్లో కర్త, కర్మ, క్రియలను గుర్తించి రాయండి.**

తిరుమలరావుకు మీ ఓటు ఇవ్వాలి

కర్త..........................................................................................................

కర్మ..........................................................................................................

క్రియ ........................................................................................................

ఈ మహానుభావులు ప్రమాణం చేశారు.

కర్త..........................................................................................................

కర్మ..........................................................................................................

క్రియ ........................................................................................................

**బి) కింది వాక్యాల్లో కింద గీతలుంచిన అంశాల వ్యాకరణకార్యం తెల్పండి.**

భూలోకంలో జరుగుతున్న చిత్రాలేమి.............................................................

ఖంగారు పడవద్దు............................................................

మరొకరిని పంపించండి.............................................................

రాముడు మరియు కృష్ణుడు వచ్చారు.............................................................

అక్కడ రాముడున్నాడు.............................................................

**కి) కింది పదాల ఆధారంగా వీలైనన్ని పదాలు రాయండి.**

విజయనగరము..........................................................................................

..........................................................................................

కలకలము..........................................................................................

..........................................................................................

అవతలవారు..........................................................................................

..........................................................................................

రాజమహేంద్రవరము..........................................................................................

..........................................................................................

పాఠం-24

# 24.0 సౌపర్ణోపాఖ్యానము

- నన్నయభట్టు

## 24.01 భూమిక

కశ్యపుడు ఒక మహాముని. ఈయన భార్యలు వినత, కద్రువ. ఉత్తమ సంతానంకోసం ఆయన యజ్ఞం చేశాడు. వాలఖిల్యులనే ఋషులు కూడా అధికశక్తిగల మరో ఇంద్రుడు జన్మించాలని మరో యజ్ఞంచేశారు. కశ్యపుడి యజ్ఞ ఫలితంగా వినతకు గరుడుడు జన్మించాడు. అతడే పక్షీంద్రుడు. కొన్ని కారణాలవల్ల వినత తన సవతియైన కద్రువకు దాసి కావలిసి వచ్చింది. కద్రువకోరిక మీద అమృతం తెచ్చి తనతల్లి దాస్యాన్ని పోగొట్టాలని గరుడుడు భావించాడు. ఇందుకు అమృతమున్న స్వర్గంపై దండెత్తాడు. ఈ పాఠంలో గరుత్మంతుడి మాతృభక్తి సాహసం, త్యాగదృష్టి వర్ణించబడింది.

## 24.02 కవి పరిచయం

నన్నయ పదకొండో శతాబ్దపు కవి. రాజమహేంద్రవరం రాజధానిగా పాలించిన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి. వ్యాసుడు సంస్కృతంలో రాసిన మహాభారతాన్ని తెలుగుచేసిన ముగ్గురు కవులలో నన్నయ మొదటివాడు.

సంస్కృత భారతంలో పద్దెనిమిది పర్వాలున్నాయి. వీటిలో ఆది, సభాపర్వాలను, అరణ్యపర్వంలో మూడున్నర ఆశ్వాసాలను నన్నయ తెలుగులో రాశాడు. ఈయన ఆదికవి. అక్షరరమ్యత, ప్రసన్నకథా కలితార్థయుక్తి, నానారుచిరార్థ సూక్తినిధిత్వము అన్నవి నన్నయ్య కవిత్వంలోని ప్రధాన లక్షణాలు. అంటే అందమైన శైలి, కమ్మగా కథచెప్పటం, అనేక సూక్తులతో రచన నిండి ఉండటం అని అర్థం.

ఆయన రూపొందించిన అనువాద పద్ధతిని, శైలిని తరువాతి తెలుగు కవులు అనుసరించారు.

ప్రస్తుతపాఠం నన్నయ తెలుగుచేసిన ఆంధ్రమహాభారతం ఆదిపర్వంలోని ద్వితీయాశ్వాసం లోనిది.

## 24.03 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదివిన తరువాత మీరు...

- గరుడుడు స్వర్గలోకంలో కాలిడినంతనే కల్గిన విపరీతాలను గుర్తించి ఒక క్రమంలో రాస్తారు.

- తమ అస్తిమైన అమృతాన్ని రక్షించుకోవడానికి దేవతలు సిద్ధమైన తీరును గుర్తిస్తారు.
- గరుడుని బారిన పడిన దేవతల కష్టాలను ఓ పట్టికగా రాస్తారు.
- బలవంతులు, బలహీనులు అయిన వారి శక్తియుక్తులను పోల్చిచూస్తారు.
- గరుడుడి విజయానికి మెచ్చిన శ్రీమన్నారాయణుడు అతడిని ప్రశంసించిన తీరును గ్రహిస్తారు.
- పద్యాల్లోని భావసౌందర్యాన్ని గ్రహిస్తారు. చదివి ఆనందిస్తారు.

## 24.04 కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అంగత్రాణులు | కల్పాంతము | పర్జము | వారిద ప్రతతులు |
| అంబరము | కోపానలము | పవనుడు | వితత |
| అమరత్వము | గగనము | ప్రకారము | విబుధులు |
| అమేయము | జర | భుజగము | విహ్వతి |
| అనఘుడు | జవము | మొగిన | విక్షిప్త |
| అనలము | నాకము | రక్షాక్షముడు | విహగేంద్రుడు |
| ఉత్పాతము | నిర్జరులు | రజోవృష్టి | శలభము |
| ఉద్ధతము | నిశాతము | రభసము | శస్త్రధరులు |
| ఉరగము | నిరుపమానము | లావు | సురపతి |
| ఉల్క | పతగము | వల్లెయని | హరణము |

## 24.05 మూలపాఠం-1

వినతకుం బుట్టి విహగేంద్రుండైన యాగరుడుం డిప్పు డమృతహరణార్థం బుద్యోగించుచున్నం జేసి స్వర్గలోకంబున మహోత్పాతంబులు పుట్టెనని సురపతికి బృహస్పతి చెప్పిన విని యింద్రుం డమృతరక్షకుల నెల్లరావించి మీర లతిప్రయత్నంబున నమృతంబు రక్షింపుచుండుం డని పంచిన వల్లె యని. (1)

క. వారలు బహుప్రకారా, కారులు వీరులు నిశాత ఖడ్గాదిమహా
దారుణశస్త్రధరులు కృష్ణారుణసితపీతఘనతరాంగ త్రాణుల్. (2)

క. సమకట్టి యొక్క మొగి న, ప్రమాదులై నిలిచి రేయుఁ బవలును రక్షా
క్షము లై యమృతముచుట్టును, నమేయబలు లుండి రంత నతిరభసమునన్ (3)

విహగేంద్రుడు = పక్షీంద్రుడు
హరణము = గ్రహించుట, దొంగిలించుట
ఉత్పాతము = అల్లకల్లోలం (అపశకునం)
సురపతి = ఇంద్రుడు
వల్లెయని = సమ్మతి, ఇష్టము

ప్రకారము = విధం
నిశాత = వాడియైన
శస్త్రధరులు = శస్త్రాస్త్రి (శస్త్రలు మొ) ధరించినవారు
అంగత్రాణులు = కవచాలు కలవారు

మొగి = పూనిక
రక్షాక్షములు = రక్షించుటలో శక్తిగలవారు
అమేయబలులు = అపరిమిత బలంకలవారు
రభసము = వరంభం

వితత = విస్తరించిన
ఉల్క = ఆకాశం నుంచి రాలే
మంటలేని నిప్పు కణాలు
విన్వీథి = ఆకాశవీథి
విక్షిప్త = విదిల్చబడిన
పక్షతి = రెక్కమొదలు నుండి
తాహతి = గాలితాకిడి
శకలాకారములు = ముక్కలైన
ఆకారాలు కలవి
వారిదప్రతతులు = మేఘముల
సమూహము
పతగము = పక్షి

అంత = ఆ సమయంలో

కల్పాంతము = ప్రళయకాలము.
అనలకీల = అగ్నిజ్వాల
క్రోధులు = కోపంగలవారు

ఉద్ధతులు = గర్వించినవారు
విబుధులు = దేవతలు

మ. వితతోల్కాశనిపుంజమొక్కొ యనఁగా విన్వీథి విక్షిప్తవ
క్షతివాఃతాహతిఁ దూలి తూలశకలా కారంబు లై వారిద
ప్రతతుల్ సొల్పడి నల్లడం జెదరఁగాఁ బాఱెన్ మవొవేగుఁ డై
వతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయం బందఁగన్. (4)

వ. అంత (5)

క. కల్పాంతానలకీలా, కల్పాయతపక్షుఁ బక్షిగణవిభు శౌర్యా
కల్పుఁ గని యమృతరక్షు ల, నల్పక్రోధు లయి తాఁకి రార్చి కడంకన్ (6)

క. తడఁబడ నేసియు వైచియుఁ, బొడిచియు వివిధాస్త్రశస్త్రముల నుద్ధతు లై
కడుకొని యుద్ధము సేసిరి, కడిమిమెయిన్ విబుధవరులు గరుడునితోడన్ (7)

## పాఠగత ప్రశ్నలు -1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. గరుడుని తల్లిపేరు ( )
అ)వినత ఆ) కద్రువ ఇ)దితి 4)అదితి

2. సురపతి అంటే ( )
అ)బృహస్పతి ఆ)కశ్యపుడు ఇ)ఇంద్రుడు ఈ)బ్రహ్మ

3. అంగత్రాణం అంటే ( )
అ)కిరీటము ఆ)కవచము ఇ)ధరించుగుడ్డలు ఈ)అణగియుండుట

4. అనలకీల అంటే ( )
అ)వాడిబాణం ఆ)నిప్పురవ్వ ఇ)గాలివీచుట ఈ)అగ్నిజ్వాల

5. అస్త్రం అంటే ( )
అ) శస్త్రం ఆ) మంత్రంతో ప్రయోగించే మారణసాధనం
ఇ)పాటతో ప్రయోగించేది ఈ)అతువుతో ప్రయోగించేది

సమాధానాలు: 1-అ, 2-ఇ, 3-ఆ 4-ఈ 5- ఆ

## 24.06 మూలపాఠం-2

వ. గరుడుండును విజపక్షవిక్షి ప్తరజోవృష్టి నమరవరులు దృష్టిపథంబు గప్పి స్వర్గ లోకంబు విరవలోకంబుగాఁ జేసిన నమరేంద్రుపనుపునం బవనుం డారజోవృష్టి సెదర వీచె నంత.(8)

మాలిని. పరశు కులిశ కుంత ప్రాస బాణాస పోద్య
త్పరిఘ కణప చక్ర ప్రస్ఫురద్వామసేనా
పరివృతుఁ డయి తాఁకెన్ భౌవనుం డన్మహాకిం
కరుఁడు సమరకేళీగర్వితున్ వైనతేయున్. (9)

క. బలవత్ఖగేంద్రకోపా, నలభస్మీభూతుఁ డై క్షణంబున వాఁడున్
బల మతి గ్రాఁగె నుదగ్ర, జ్వాలనజ్వాలావలీథశలభముపోలెన్. (10)

వ. మఱియును, (11)

సీ. పక్షతుండాగ్రనఖక్షతదేహు లై, బోరన నవర క్తధార లొలుక
విహగేంద్రునకు నోడి విహతులై సురవరుల్ సురరాజుమఱువుసొచ్చిరికడంగి
సాధ్యులవాయాప, సాధ్యులైపాఱిరి, పూర్వాభిముఖు లయిగర్వమడఁగి
వసువులు రుద్రులు వసుహీనవిప్రుల క్రియ దక్షిణాశ్రితులయిరి వీఁకఁ

ఆ. పొంది యపరదిక్కుఁ బొందిరాదిత్య లా, శ్వినులును త్తరమున కొనరఁ బావ
రనల వరుణ పవన ధనద యమాసురుల్, వీఁక దఱఁగి కాందిశీకు లైరి. (12)

విక్షిప్త = కదల్చగా
రజోవృష్టి = దుమ్ము వర్షం
పవనుడు = వాయుదేవుడు

పరశువు, కులిశము, కుంతము, బాణము, పరిఘ, కణపము, చక్రము ఇవన్నీ ఆయుధ విశేషాలు
కింకరుడు = సేవకుడు
సమరకేళి = యుద్ధమనే ఆట
పరివృతుడు = చుట్టూ గలవాడు
వైనతేయుడు = వినతకుమారుడు

కోపానలము = కోపమను అగ్ని
భస్మీభూతుడు = బూడిద అయినవాడు
శలభము = మిడత
ఆవలీథము = తినబడినది

తుండాగ్రము = ముక్కు కొన
నఖము = గోరు
నవరక్తం = కొత్తనెత్తురు
విహతులై = దెబ్బతిన్నవారై
వసుహీనవిప్రులు = డబ్బులేని బ్రాహ్మణులు
క్రియ = వలె
వీఁక = ఉత్సాహము
కాందిశీకులు = తమస్థలాలను వదలి వెళ్ళినవారు

### పాఠగత ప్రశ్నలు -2

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. ఇంద్రుని ఆజ్ఞతో ధూళిని చెదరగొట్టినవారు ( )
అ) గరుత్మంతుడు ఆ)పవనుడు ఇ)మేఘుడు ఈ)వరుణుడు

2. గరుత్మంతుని ఎదిరించిన మహాకింకరుడు ( )
అ) భౌవనుడు ఆ)ధావనుడు ఇ)చ్యవనుడు ఈ)అక్షయుడు

3. గరుత్మంతుని పరాక్రమానికి ఓడి అపరదిక్కును పొందినవారు ( )
అ) ఆదిత్యులు ఆ)అశ్వినులు ఇ)వసువులు ఈ)సాధ్యులు

4. గరుత్మంతుని చేత విహతులైన మరవరులు ఎవరి మఱువు చొచ్చారు? (     )

అ)కురురాజు ఆ)మరరాజు ఇ)కశ్యపుడు 4)బృహస్పతి

5. 'శలభము' అంటే (     )

అ) చిలుక ఆ)మిడత ఇ)మృగం ఈ)సింహం

సమాధానాలు : 1- ఆ, 2- అ, 3-అ , 4-ఆ, 5-ఆ.

## 23.07 మూలపాఠం-3

వ. ఇట్లు విగ్రరవరుల నెల్ల నిర్జించి యూర్జితుండై గరుడు మమృతస్థానంబున కరిగి దానిం బరివేష్టించి ఘోరసమీరప్రేరితం బై దుర్వారశిఖాజిహ్వాల నంబరంబు నాస్వాదించు చున్న యనలంబుం గని తత్క్షణంబ సకలనదీజలంబుల నెల్లఁ బుక్కి లించుకొని వచ్చి యయ్యనలంబు నాఱం జల్లి తీక్ష్ణధారం బై దేవనిర్మితంబై పరిభ్రమించు చున్న యంత్రచక్రంబునారాంతరంబున సంక్షిప్తదేహుండై చొచ్చి యచ్చక్రంబుక్రింద. (13)

ఉ. ఘోరవికారసన్నిహిత కోపముఖంబులు దీ ప్తవిద్యుదు
ల్కారుణదారుణాక్షములు వై విజదృష్టివిషాగ్ని నన్యులం
జేరఁగ నీక యేర్పడఁ బ్రసిద్ధముగా నమృతంబుచుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్. (14)

వ. అయ్యురగంబులం దనపక్షరజోవృష్టి నాంధ్యంబులం జేసి వానిశిరంబులు ద్రొక్కి పరాక్రమం బెసంగ నమృతంబు గొని గరుడుండు గగనంబున కెగసిన. (15)

క. కలహమున నిట్లు సురవీ రులఁ బల్వుర, నోర్చి యొక్కరుఁడ యమృతముఁ దె
క్కలికొని యాస్వాదింపక, యలోలుఁడ గువానిఁ జూచి హరియిట్లనియెన్
(16)

క. నీవిజయోత్సాహమునకు, లావునకు జవంబునకు నలౌల్యమునకు స,
ద్భావమునకు మెచ్చి వరం, బీ వచ్చితి వేఁడు మెద్ధి యిష్టము నీకున్. (17)

విగ్రరులు = దొంగలు
వరులు = శ్రేష్ఠులు
ఊర్జితుండు = దృఢమైనవాడు, గట్టితనము కలవాడు
సమీరము = గాలి
దుర్వార = వారింపరాని
అనలము = అగ్ని
పరివేష్టించు = చుట్టియుండు
శిఖాజిహ్వాలు = అగ్ని జ్వాలలనెడు నాలుకలు
ఆస్వాదించు = రుచిచూచు
తీక్ష్ణధార = పదునైనధార
ఆర = ఆకులు
సంక్షిప్త దేహుడు = సూక్ష్మశరీరుడు

వికారము = మార్పు
దారుణ అక్షములు = భయంకరమైన నేత్రములు
రక్షారతి = రక్షించటంలో ఆసక్తి
భుజగములు = పాములు

ఆంధ్యములు = గుడ్డి
గగనము = ఆకాశము

కలహము - జగడము
తెక్కలికొను - దొంగిలించి
అలోలుడు- ఆసక్తిలేనివాడు (వైరాగ్యవంతుడు)

లావు - బలము
జవము - వేగం
అలౌల్యము - ఆసక్తి లేనితనము

వ. అని ప్రసన్నుండై యాన తిచ్చినయాదిదేవుండగు శ్రీమన్నారాయణునకు నమస్కరించి గరుడుం డిట్లనియె. (18)

వర్ణనము : ఉత్తమ లక్షణము
ప్రసన్నుడు - దయ చూపినవాడు

## పాఠగత ప్రశ్నలు -3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. అనలము అంటే ( )

అ) అగ్ని ఆ) అనిలము ఇ)ఉదకము ఈ) ఆకాశం

2. ఉల్క అంటే ( )

అ) మంటలేని నిప్పుకణం ఆ) ఉప్పు ఇ)వర్షము ఈ)భూమి

3. అంధము అంటే ( )

అ) శిరస్సు ఆ)సర్పము ఇ)అమృతము ఈ)గుడ్డిది

4. అలోలుడు అనగా ( )

అ) ఆసక్తిలేనివాడు ఆ)గరుత్మంతుడు ఇ)భయంలనివాడు ఈ)సిగ్గులేనివాడు

5. శ్రీమన్నారాయణుడు ( )

1. ఆదిదేవుడు ఆ)మలిదేవుడు ఇ) బ్రహ్మదేవుడు ఈ)మహాదేవుడు

సమాధానాలు : 1- అ, 2- అ, 3-ఈ, 4-అ, 5-అ.

## 23.08 మూలపాఠం-4

సీ. అమృతాశనంబు సేయకయును దేవ నా, కజరామరత్వంబు నందుటయును
నఖిలలోకంబుల కగ్రణి నైనని, యగ్రంబునందు ని న్నధికభక్తిఁ
గొలుచుచు నునికియుఁ గోరితిఁ గరుణతో, దయసేయు ముద్ధత దైత్యభేది
యనవుడు వానికి నభిమతంబులు ప్రీతుఁ డై యిచ్చి హరి యిట్టులనియె నాకు

ఆ. ననఘ వాహనంబ వైమహాధ్వజమ వై, యుండు మనినఁ బక్షియును బ్రసాద
మనుచు మ్రొక్కి పఱచె నంత నాతని మీఁద, వజ్రమెత్తి వైచె వాసవుండు. (19)

అశనము = తిండి (తినడం)
జరా అమరత్వము = ముసలితనము, మరణము లేకుండుట
ఉనికి = ఉండుట
ఉద్ధతదైత్యభేది = పొగరెక్కిన రాక్షసులను చంపువాడు
అనవుడు = అనగానే
అభిమతంబులు = ఇష్టము, కోరికలు
అనఘుడు = పాపంలేనివాడు
ధ్వజం = పతాకం
వాసవుడు = ఇంద్రుడు

*తన బలిమికన్న స్థానబలం మిన్న*

అంబరము = ఆకాశము
పక్షము = రెక్క
వేదన = కష్టము, బాధ
శకలము = ముక్క
పర్ణము = రెక్క

సురేంద్రుడు = ఇంద్రుడు
ఆశ్చర్యము = ఆశ్చర్యం
మహాత్మ్యంబు = మహిమ

నిరుపమానము = పోలికలేనిది
శౌర్యము = వీరత్వము
అభీష్టము = మిక్కిలి ఇష్టము
జగము = లోకము
విక్రమము = సాహసము

వ. అడియును నంబరంబున నగ్నికణంబులు చెదరం బఱ తెంచి పక్షిరాజుపక్షంబులు దాఁక వచ్చినం జూచి గరుడుండు నగి నీచేయు వేదన నన్నుం దాఁక వోవదునీవు మహామునినంభవంబ వగుటను దేవేంద్రునాయుధంబ వగుటను నిన్ను నవమానింపరాదు. గావున మదీయైక పర్ణశకలచ్ఛేదంబు సేయుము. నాయందు నీశక్తి యింతియు యనిన సకలభూతసంఘం బెల్ల నాతనిపర్ణంబులనుస్థిరత్వంబునకు మెచ్చి సుపర్ణుం డని పొగడిరి. సురేంద్రుండును నవ్విహగేంద్రుమాహాత్మ్యంబునకు మెచ్చి యచ్చెరు వంది యిట్లనియె. (20)

ఆ. నిరుపమానశౌర్య నీతోడఁ జెలిమి సే యంగ నా కభీష్టమైనయదియు
నిట్టివిక్రమంబు నిట్టిసామర్థ్యంబుఁ, గలదె యొరుల కిజ్జగంబునందు. (21)

## పాఠగత ప్రశ్నలు -4

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. సుపర్ణుడు అనగా ( )

అ) మంచివర్ణం కలవాడు ఆ)మంచి ఫలాలు కలవాడు

ఇ) మంచి పర్ణాలు కల్గినవాడు ఈ)మంచి అందం కలవాడు

2. గరుత్మంతునికి వరాన్నిచ్చినవాడు ( )

అ) సురపతి ఆ)బృహస్పతి ఇ)దధీచి ఈ)శ్రీహరి

3. వజ్రాయుధం ఎవరివల్ల లభించింది? ( )

అ) దధీచి ఆ)కశ్యపుడు ఇ)బృహస్పతి ఈ)ఇంద్రుడు

4. అమృతం తాగకుండగానే అజరామరత్వం పొందినవాడు ( )

అ) బృహస్పతి ఆ)ఇంద్రుడు ఇ)కశ్యపుడు ఈ)గరుత్మంతుడు

5. విష్ణువు ధ్వజంపై నిలిచినది ( )

అ) ఇంద్రుడు ఆ)గరుడుడు ఇ)హనుమంతుడు ఈ) సింహం

సమాధానాలు : 1- ఇ, 2- ఈ, 3-అ, 4-ఈ, 5- ఆ.

## 23.09 తాత్పర్యాలు కీలక భావనలు - 1

- గరుడుడు అమృతం తేవడానికి స్వర్గలోకం బయలుదేరాడు. ఆ కారణంవల్ల స్వర్గంలో అలజడులు కల్గాయి.

• అమృత రక్షకులు పలు ఆకారాలు కల్గినవారు. వాడియైన కత్తులు మొదలైన ఆయుధాలు ధరించి వారు వివిధ వర్ణాల కవచాలు ధరించారు.

• అమృత రక్షకులు బలవంతులు. వీరు ఏమరుపాటు లేక అమృతం చుట్టూ కాపలా ఉన్నారు. వీరిపై గరుడుడు దాడిచేశాడు.

• గరుడునికి ప్రళయకాలపు అగ్నిజ్వాలలే ఆభరణాలు. అతని పరాక్రమమే అతనికి అలంకారం. ఈతడిని చూచిన అమృత రక్షకులకు కోపంవచ్చి ఎదిరించారు.

• దేవతావీరులు అస్త్రాలతో, శస్త్రాలతో గరుత్మంతుడితో అనేక విధాలుగా యుద్ధంచేశారు.

• గరుత్మంతుడు రెక్కలల్లార్చుటచేత దుమ్ములేచింది. అది దేవవీరుల చూపులను కప్పింది. దేవేంద్రుని ఆజ్ఞపై వాయుదేవుడు ఆ దుమ్మును చెదరగొట్టాడు.

• గండ్రగొడ్డలి, వజ్రాయుధం, బల్లెం, ఈటె, ధనుస్సు, గుదియ, కణపం, చక్రం వంటి ఆయుధాలతో భౌవనుడు అనే వీరుడు గరుడుని ఎదిరించాడు.

• గరుత్మంతుని కోపాగ్నిబారిన పడ్డ భౌవనుడు మిడతవలె మసైనాడు.

• ఇతర వీరులు గరుత్మంతుని వివిధాలుగా ఎదిరించారు. కాని వారిలో సాధ్యులు ఓడిపోయి తూర్పుదిక్కుకు పారిపోయారు. కొందరు యమలోకంచేరారు. ఆదిత్యులు పడమటి దిక్కుకు పరుగెత్తారు. ఇతరులు ఉత్సాహం నీరుకారి తలోదిక్కూ పరుగెత్తారు.

• దేవవీరులను ఓడించిన గరుత్మంతుడు అమృతం ఉన్న ప్రదేశానికి చేరాడు. నదులందలి నీటిని తెచ్చి అమృతం చుట్టూ మండుతున్న అగ్నిని ఆర్పాడు. చల్లారిన అగ్నిమధ్యలో తిరుగుతున్న చక్రంపైకి సూక్ష్మరూపంలో చేరాడు.

• అమృతం చుట్టూ విషాలు కక్కుతూ ఉన్న రెండు పాముల్ని చూశాడు.

• గరుడుని రెక్కలగాలి ఆ పాములను గుడ్డి చేసింది. ఆ పాముల తలల్ని తన్ని మిక్కిలి పరాక్రమంతో అమృతాన్ని గ్రహించి ఆకాశంలో ఎగిరాడు.

• వీరులను ఎదిరించి అమృతాన్ని గ్రహించినా దాన్ని తాను ఆరగించని గరుత్మంతుణ్ణి శ్రీమహావిష్ణువు చూచి ఇలా అన్నాడు.

• గరుడా! నీ బలం, నీ వేగం, అమృతాన్ని తాగని నీ అనాసక్తి నాకు నచ్చాయి. నీకు గల కోరిక నెరవేరుస్తాను. కోరుకో... అని అన్నాడు.

• కోరిక తీరుస్తానన్న విష్ణువుకు గరుడుడు నమస్కరించి ఇలా అన్నాడు.

• ఓ భగవంతుడా! అమృతం తాగకుండానే నాకు ముసలితనం, మరణంలేని వరాన్ని ప్రసాదించమని గరుడుడు కోరాడు. ఇంతేగాక విష్ణువును నిరంతరం సేవించే అవకాశం కోరుకున్నాడు.

• గరుడుని కోరికను మన్నించిన విష్ణువు అతన్ని తన ధ్వజంపై ఉండమని చెప్పాడు.

గరుడుడు విష్ణువుకు నమస్కరించాడు. ఆ తర్వాత ఆకాశానికెగిరిన గరుడునిపై ఇంద్రుడు తన వజ్రాయుధాన్ని విసిరాడు.

- ఆ వజ్రాయుధం గరుత్మంతుని రెక్కల్ని ఏమీ చేయలేకపోయింది. మహామునివల్ల పుట్టిన నిన్ను అవమానించరాదని తన ఒక్క ఈకను మాత్రము తీసుకొమ్మని గరుడుడు వజ్రాయుధంతో అన్నాడు.

- ఆ సమయంలో పంచభూతాలన్నీ గరుత్మంతుని రెక్కల బలాన్ని చూచి మంచి (బలంకల) రెక్కలు కలవాడని, సువర్ణుడని గరుడుని మెచ్చుకున్నాయి.

## 24.10 కొన్ని పద్యాలకు తాత్పర్యాలు

మ. *వితతోల్కాశనిపుంజమొక్కొ యనఁగా విన్వీథి విక్షిప్త*
*క్షతివాతాహతిఁ దూలి తూలశకలా కారంబు లై వారిద*
*వ్రతతుల్ సాల్పడి నల్గడం జెదరఁగాఁ బాఱెన్ మనోవేగుఁ డై*
*పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయం బందఁగన్.*

వితత + ఉల్కాశనిపుంజము - మంటలేని నిప్పుకణాల సముదాయం (గుంపు)

యనగా - అన్నట్లుగా

విన్వీథి - ఆకాశమార్గం నుండి

విక్షిప్త - విడిల్చబడిన

పక్షతి - రెక్కమొదలు నుండి

వాతాహతిన్ (వెల్వడిన) -గాలి తాకిడివలన

తూలి - తూలిపడి, తుళ్ళిపడి

శకలాకారములు - ముక్కలైన ఆకారాలు కలవియై

వారిదవ్రతతులు - మేఘాల సముదాయం

సాల్పడి - వరుసకట్టి

నల్గడంజెదరగా - నాల్గువైపుల చెదిరిపోవగా

పతగ + ఇంద్రుడు - పక్షులలో ఇంద్రుని వంటివాడు - గరుడుడు

తత్పాలుర్ - దాని పాలకులు (అమృతరక్షకులు)

భయంబందఁగన్ - భయపడునట్లుగా

అమృతాంతికంబునకు - అమృతమున్నచోటికి

మనోవేగుడై - మనోవేగం కలవాడై - అంటే గొప్పవేగంతో

పాఱెన్ - పరుగెత్తెను, పారిపోయెను

ఉ. ఘోరవికారసన్నిహిత కోపముఖంబులు దీ ప్తవిద్యుదు
ల్కారుణదారుణాక్షములు నై నిజదృష్టివిషాగ్ని నన్యులం
జేరఁగ నీక యేర్పుమఁ బ్రసిద్ధముగా నమృతంబుచుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్.

ఘోరవికారము - ఘోరమైన, దారుణమైన అకారం

సన్నిహిత- దగ్గరగానున్న

కోపముఖంబులు - కోపంతో కూడిన ముఖం కలవి

దీప్త - ప్రకాశించే

విద్యుదుల్కారుణ - విద్యుత్తువలె నున్న ఉల్కలవలె ఎర్రరంగుగల

దారుణాక్షములునై - భయంకరమైన నేత్రాలు కలవియై

నిజదృష్టి - తమదైన చూపుల్తో

విష + అగ్ని - విషమును అగ్నిని (మరిపిస్తూ)

అన్యులను - ఇతరులను

జేరగనీక - దగ్గరకురానీక

ప్రసిద్ధముగా - గొప్పగా

అమృతంబుచుట్టు - అమృతంచుట్టూరా

రక్షారతినున్న - రక్షించాలనే ఆసక్తితో నున్న

ఉగ్రభుజగంబులు - ఉగ్రమైన (భయంగొల్పే) పాములు

రెంటిని - రెండింటిని

చెచ్చెరన్ - వెంటనే

కాంచి - చూచి (చూచెను)

## 24.11 పాఠగత వ్యాకరణాంశాలు

### అ) సంధులు

అయ్యురగము - అ + ఉరగము - యడాగమసంధి - త్రికసంధి

విహగేంద్రుడు - విహగ + ఇంద్రుడు - గుణసంధి

హరణార్థంబు - హరణ + అర్థంబు - సవర్ణదీర్ఘసంధి

వితతోల్క - వితత + ఉల్క - గుణసంధి

శకలాకారము - శకల + ఆకారము - సవర్ణదీర్ఘసంధి

పతగేంద్రుడు - పతగ + ఇంద్రుడు - గుణసంధి

అమృతాంతికము - అమృత + అంతికము - సవర్ణదీర్ఘసంధి

కోపానలము - కోప + అనలము - సవర్ణదీర్ఘసంధి

ఆయురగము - ఆ + ఉరగము - యడాగమం

విజయోత్సాహము - విజయ + ఉత్సాహము - గుణసంధి

శ్రీమన్నారాయణుడు - శ్రీమత్ + నారాయణుడు - అనునాసికసంధి

అమృతాశనము - అమృత + అశనము - సవర్ణదీర్ఘసంధి

మదీయైక - మదీయ + ఏక - వృద్ధిసంధి

**ఆ) సమాసాలు**

స్వర్గలోకము - స్వర్గమను పేరుగల లోకము - సంభావనపూర్వపద కర్మధారయ సమాసం

నిశాతఖడ్గము - నిశాతమైన ఖడ్గము - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

అమేయబలులు - అమేయమైన బలంకలవాడు - బహుప్రీహి సమాసం

వారిదప్రతుతులు - వారిదముల యొక్క ప్రతతులు - షష్ఠీతత్పురుష సమాసం

శకలాకారము - శకలము యొక్క ఆకారము - షష్ఠీతత్పురుష సమాసం

అమృతాంతికము - అమృతం యొక్క అంతికము - షష్ఠీతత్పురుష సమాసం

కోపానలము - కోపమను అగ్ని - రూపక సమాసం

నఖక్షతదేహులు - గోటి దెబ్బతిన్న దేహం కలవారు - బహుప్రీహి సమాసం

జ్వలనజ్వాల - జ్వలనము యొక్క జ్వాల - షష్ఠీతత్పురుష సమాసం

అనలవరుణపవనధనదయమాసురుల్ - అనలుడు, వరుణుడు, పవనుడు, ధనదుడు, యముడు మరియు అసురులు -బహుపదద్వంద్వ సమాసం

సమీరప్రేరితము - సమీరముచే ప్రేరితము - తృతీయాతత్పురుష సమాసం

అలౌల్యము - లౌల్యము-కానిది - నఞ్‌తత్పురుష సమాసం

దారుణాక్షములు - దారుణమైన అక్షములు కలవి (సర్పాలు) - బహుప్రీహి సమాసం

| | | |
|---|---|---|
| **ఇ) ప్రకృతులు** | - | **వికృతులు** |
| పక్షి | - | పక్కి |
| ఆకాశము | - | ఆకసము |
| భక్తి | - | బత్తి |
| అగ్ని | - | అగ్గి |
| శక్తి | - | సత్తు |
| ఆశ్చర్యము | - | అచ్చెరువు |

**ఈ) నానార్థాలు:**

| | | |
|---|---|---|
| పక్షము | - | రెక్క, పదిహేను రోజులు, వైపు |
| ఇంద్రుడు | - | దేవతల రాజు, శ్రేష్ఠుడు (సమాసంలో ఉత్తర పదమైనప్పుడు) |
| వీథి | - | మార్గము, ఒకానొక నాటక విశేషము |
| పాఱుట | - | ప్రవహించుట, పరుగెత్తిపోవుట |
| వసువు | - | వసురాజు, బంగారము |
| ఉత్తరము | - | ఉత్తరపు దిక్కు, జాబు, సమాధానము |
| శిఖ | - | కొప్పు, అగ్నిజ్వాల |
| హరి | - | విష్ణువు, కోతి, గుర్రము |
| పర్ణము | - | ఆకు, రెక్క |

**ఉ) పర్యాయపదాలు**

గరుడుడు - ఖగపతి - ఖగరాజు - సౌపర్ణుడు - వినతానందనుడు - విహగేంద్రుడు, ఖగేంద్రుడు - పక్షీంద్రుడు - పతగేంద్రుడు - గరుత్మంతుడు.

స్వర్గలోకము - నాకలోకము, అమరలోకము, సురలోకము, దేవలోకము

పక్షి - ఖగము, పులుగు, పక్కి, విహంగము

అనలము - అగ్ని, శిఖ

పథము - దారి, మార్గము

అమరేంద్రుడు - సురేంద్రుడు, సురరాజు, అమరాధిపుడు, శచీంద్రుడు, వాసవుడు, దేవేంద్రుడు

నిర్జరులు - దేవతలు, సురలు

**ఊ) వ్యుత్పత్త్యర్థాలు**

విహగేంద్రుడు - విహగములలో శ్రేష్ఠుడు - గరుడుడు.

ఖగేంద్రుడు - ఆకాశంలో సంచరించువారిలో శ్రేష్ఠుడు - గరుడుడు

ఖగము - ఆకాశంలో సంచరించేది - పక్షి

అమరులు - మరణంలేనివారు - దేవతలు

అమృతము - మరణింపనీయనిది. దేవతల ఆహారము.

అమరేంద్రుడు - అమరులకు ఇంద్రుడు -రాజు - ఇంద్రుడు దేవేంద్రుడు

నిర్జరులు - జర (ముసలితనం) లేనివారు - దేవతలు

ఉరగము - ఉరము (రొమ్ము) తో నడిచేది - పాము

దైత్యులు - దితి కుమారులు - రాక్షసులు

సుపర్ణుడు - మంచి (బలమైన) పర్ణములు (రెక్కలు) కలవాడు - గరుడుడు

అనఘుడు - అఘము (పాపం) చేయనివాడు - పుణ్యపురుషుడు

ధనదుడు - ధనాన్ని ఇచ్చువాడు - కుబేరుడు

వైనతేయుడు - వినతా పుత్రుడు - గరుత్మంతుడు

## 23.12 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1. నన్నయ కవితా లక్షణాలు ఏవి
2. గరుడుడు స్వర్గలోకంలో కాలిడగానే కల్గిన విపరీతాలేవి
3. అమృత రక్షణకు ఇంద్రుడు ఎలా సిద్ధమయ్యాడు
4. గరుడుడు దేవతలకు కల్గించిన నష్టాలేవి
5. విష్ణువు గరుడుని ఎలా మెచ్చుకున్నాడు

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. అమృతరక్షకులు గరుడినితో యుద్ధంచేసిన విధానాన్ని రాయండి.

2. గరుడుడు అమృతం వద్దకు వెళ్ళిన విధానాన్ని వివరించండి.

3. భౌవనుడికి గరుత్మంతుడికి జరిగిన యుద్ధాన్ని వర్ణించండి.

4. గరుత్మంతుడు వజ్రాయుధాన్ని గౌరవించిన విధమేది?

5. గరుత్మంతుని అలౌల్యాన్ని వివరించండి.

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానం రాయండి.**

1. పాఠం ఆధారంగా గరుత్మంతుడి గొప్పతనాన్ని రాయండి.

2.గరుత్మంతుడు సుపర్ణుడైన విధానాన్ని తెల్పండి.

**ఈ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. వారలు ......................... ప్రకారాకారులు

2. కల్పాంతానల ......................... కల్పాయతపక్షు

3. జ్వలనజ్వాల ......................... శలభమపోలెన్

4. వీకదటిగి ......................... లయిరి.

5. ఇట్లు నిర్జరవరులనెల్ల ......................... యుూర్జితుండై

**ఉ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలోని సరైన పదంతో పూరించండి.**

1. నిర్జరులు అనగా ......................... (రాక్షసులు/ దేవతలు)

2. విహగేంద్రుడు అను పదంలోని సంధి ......................... (సవర్ణదీర్ఘసంధి/ గుణసంధి)

3. మహోత్పాతములు బుట్టినని ......................... బృహస్పతిచెప్పిన (సురవతికి/ అసురపతికి)

4. నాకము అనుపదానికి వ్యతిరేకార్థక పదం ......................... (నరకం/ స్వర్గం)

5. కడిమిమెయిన్ ......................... వరులు గరుడుని తోడన్ (విబుధ /బుధ)

**ఊ) కిందివాటిలో సరైన సంధులు గుర్తించండి**

విహగేంద్రుడు - ఎ)సవర్ణదీర్ఘసంధి బి) గుణ సంధి సి) వృద్ధిసంధి ( )

శకలాకారము ఎ) యణాదేశసంధి బి) వృద్ధిసంధి సి) సవర్ణదీర్ఘసంధి ( )

అయ్యురగము ఎ)యణాదేశసంధి బి) త్రికసంధి సి) గుణసంధి ( )

**ఋ) కింది వాటిలో సరైన సమాసాలు గుర్తించండి.**

1) అమేయబలము (

ఎ)తత్పురుష సమాసం బి) కర్మధారయ సమాసం సి) బహుబ్రీహి సమాసం

2) నఖక్షతదేహులు ( )

ఎ)కర్మధారయ సమాసం బి) బహుబ్రీహి సమాసం సి) తత్పురుష సమాసం

3) జ్వలనజ్వాల ( )

ఎ)తత్పురుష సమాసం బి)బహుబ్రీహి సమాసం సి) కర్మధారయ సమాసం

**ౠ) కింది వాక్యాల్లోని అలంకారాన్ని వివరించండి.**

1. కల్పాంత నలకీలాకల్పాయిత పక్షు

..........................................................................................

2. వితతోల్కా శనిపుంజ మొక్కొ యనగా విన్వీథి విక్షిప్త పక్షతి 'వాతాహతిదూలి

..........................................................................................

**ఎ) కింది పద్యపాదాలకు గణవిభజన చేసి అది ఏ పద్యపాదమే తెల్పండి.**

1. తడబడనేసియు వైచియు బొడిచియు వివిధాస్త్రశస్త్రములనుర్ధతులై
సమాధానం :..........................................................................

2. ఘోర వికారసన్నిహిత కోప ముఖంబులు - దీప్తవిద్యుదు
సమాధానం :..........................................................................

3. అమృతాశనంబుసేయక యునుదేవనా, కజరామరత్వంబునందుటయును

సమాధానం :..........................................................................

## 24.13 పాఠ్యేతర అంశాలు

అ. మీరు బాగా ఆడగలిగిన ఏదైనా ఓ ఆటను గూర్చిన మీ అనుభవాలు తెలుపుతూ మీ మిత్రుల్లో ఒకరికి లేఖ రాయండి.

ఆ. విద్యాభ్యాసం తరువాత మీరు చేయదలచుకొన్న ఉద్యోగం గూర్చి మీ అభిప్రాయాలను యాభై మాటల్లో చిన్న వ్యాసంగా రాయండి.

పాఠం - 25

# 25.0 సమాచార సాంకేతిక విజ్ఞానం

## 25.01 భూమిక

సమాచార సాంకేతిక విజ్ఞానంలో ఈనాడు విప్లవం వచ్చింది. ఇది దేశరాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలపై ఎంతో ప్రభావాన్ని చూపుతోంది. కంప్యూటర్ యుగంలో మన ప్రజలు తమ పాత్ర జాగ్రత్తగా నిర్వహించాలి అంటే వారు సమాచార సాంకేతిక రంగాల్లో అహరహం పాలు పంచుకోవాలి, ఆధునిక ప్రపంచ సమాజంలో సముచితమైన సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి సాధించడానికి ఇది ఎంతో అవసరం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొన్నదే ఈ పాఠం.

## 25.02 అభ్యసన ఫలితాలు

ఈ పాఠం చదవడం ద్వారా విద్యార్థులు

- సమాచార సాంకేతిక విప్లవం గురిచి తెలుసుకుంటారు.
- సమాచార వినిమయంలో కంప్యూటర్ల ప్రధాన పాత్రగురించి తెలుసుకుంటారు.
- Net, E-biz, E-mail సేవల గురించి తెలుసుకొని, ప్రశంసిస్తారు.
- సమాచార వినియోగ శక్తి సామర్థ్యాలను బట్టే ఒక దేశంలోని ప్రజల ప్రగతిని, ఆర్థిక స్థాయిని అంచనా వేస్తారని గుర్తిస్తారు.
- భారతీయ భాషల్ని కంప్యూటర్‌లో పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి భారతప్రభుత్వం చూపే చొరవ కల్గించిన సౌకర్యాల గురించి తెల్సుకుంటారు.

## 25.03 కొత్తపదాలు

| | |
|---|---|
| వికసించుట | అభివర్ధించుట |
| నిదర్శనము | అంతస్సూత్రము |
| అవరోధం | సముచితము |
| దీటుగ | నిక్కచ్చి |

## 25.04 మూలపాఠం-1

### సమాచార సాంకేతిక రంగం

మానవుడి సుదీర్ఘచరిత్రలో విజ్ఞానాన్ని పరస్పరం అందజేసుకోవడంలో శబ్దరూపంలో గల భాష వేల సంవత్సరాలపాటు ప్రధాన పాత్ర వహించింది. శబ్దరూపంలో వున్న జ్ఞానం అక్షరాల రూపంలోకి, లిపులలోకి మారడం మన నాగరకతా లక్షణం. భారతదేశంలో 2500 సంవత్సరాలకు ముందే ఈ మార్పు జరిగినట్లు ఊహిస్తున్నారు. అతివేగంగా విస్తరిస్తున్న సమాచార సాంకేతిక విప్లవం కంటికి అక్షర రూపంలో కనిపించే వ్యవహారానికి సంబంధించింది. మానవుని చరిత్రలో విజ్ఞానం వికసించే దశలో శాస్త్రసాంకేతిక విప్లవాలలో తాను కనిపెట్టిన జ్ఞానాన్ని ఇతరులతో పంచుకునేందుకు వీలు కల్పించే సాధనాలను రూపొందించడానికి చాలా ప్రాముఖ్యత ఉంది. వీటిని సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే సాంకేతిక సాధనాలుగా అభివర్ణించవచ్చు.

*పరస్పరం - ఒండొరులు*
*విస్తరించు - వ్యాప్తిచెందు*
*వికసించుట - ఎదుగుట,పూయుట*
*అభివర్ణించుట- వివరించుట, వర్ణించిచెప్పుట*
*శరవేగం - బాణంతో సమానమైనవేగం*
*ప్రగతి - అభివృద్ధి*
*నిదర్శనం - చిహ్నం, గుర్తు*
*ఆరంభం - మొదలు*

సమాచారం జ్ఞానానికి ముడిపదార్థం వంటిది. జ్ఞానపిపాసియైన మానవుడు శరవేగంతో సమాచార ప్రక్రియను దేశప్రగతి సూచికగా మలిచాడు. సమాచార సాంకేతిక రంగం గొప్ప మ్యాజిక్ రంగం. ఇది మానవుల తార్కిక ఆలోచనకు, చింతనకు నైపుణ్యాలకూ సంబంధించిన గొప్ప రంగం. అభివృద్ధికి సంబంధించి, సాంకేతికంగా ఎదిగిన దేశ భౌతిక నిర్మాణం మరియు పెరుగుదలకు నిదర్శనంగా ఈ రంగం మారిందంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

*సౌకర్యాలు - వసపాయాలు*

### కంప్యూటర్ - యంత్రము



ఎలక్ట్రానిక్ యంత్రమయిన కంప్యూటర్‌కు మన సహజ భాషలో చెప్తే అర్థంకాదు. దానికి అర్థమయ్యే యంత్రభాషలో చెప్పాలి లేదా మనం మన భాషలో పంపించిన సూచనలను అది యంత్ర భాషలోకి మార్చుకొని చెయ్యాల్సిన పని పూర్తి చేసి తిరిగి మనకర్థమయ్యే భాషలో ఆ ఫలితాన్ని అందించే సౌకర్యాలు అందులో ఉండాలి.

ఇంగ్లీషు భాషకి అనువైన విధంగా కంప్యూటర్‌ని రూపొందించారు. ఇంగ్లీషు అక్షరాలనే కంప్యూటర్ అర్థంచేసుకొనే విధంగా కూర్చి ప్రోగ్రాములు రాయడం చాలా కాలం ముందే ఆరంభమయింది. మన దేశంలో చాలా కాలంగా ప్రోగ్రాములు, సాఫ్ట్‌వేర్‌లు ఇంగ్లీషులోనే ఉన్నాయి. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది.

*ఆరంభం - మొదలు*

### సమాచార సాంకేతిక విజ్ఞానంలోని ముఖ్యమైన అంశాలు

సమాచార సాంకేతిక రంగంలో అతి ముఖ్యమైన అంశాలు ఆరు. అవి సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, పెరిఫెరల్స్, ట్రైనింగ్, నిర్వహణ మరియు నెట్‌వర్కింగ్. ప్రపంచమంతటా ఈ ఆరు అంశాలపై ఎక్కువ శ్రద్ధను చూపుతున్నారు. ప్రతి పనిలోను సాఫ్ట్‌వేర్ వినియోగం

సర్వసాధారణమైంది. సాఫ్ట్‌వేర్ వినియోగంలేని రంగం అంటూ ఇప్పుడు లేనేలేదు. ముఖ్యంగా వాణిజ్యం, రవాణా టెలీకమ్యూనికేషన్స్, విద్య, మిలిటరీ వంటి రంగాలను ఇది ముందుండి నడుపుతోంది.

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. భారతీయ భాషలకు లిపి రూపం --------- సంవత్సరాలకి ముందే కలిగింది

అ) 2000 ఆ)2500 ఇ)1980 ఈ)1900 ( )

2. శాస్త్ర సాంకేతిక విప్లవంలో జ్ఞానాన్ని ఇతరులకు పంచుకునే సాధనాల్ని ------------ అంటారు

అ) వేదాలు ఆ)వేదాంగాలు ఇ)సాంకేతిక సాధనాలు ఈ) జ్ఞానసాధనాలు ( )

3. ప్రస్తుత సమాజంలో దేశప్రగతికి సూచిక ( )

అ) పారిశ్రామిక విప్లవం ఆ)సమాచార ప్రక్రియ

ఇ) ఆర్థిక విప్లవం ఈ)సాంస్కృతిక విప్లవం

4. కంప్యూటర్ భాష................. ( )

అ) సహజభాష ఆ)యంత్రభాష ఇ)మృగభాష ఈ)కావ్య భాష

5. జ్ఞానానికి ముడిపదార్థం ( )

అ) అజ్ఞానం ఆ)ప్రజ్ఞ ఇ)సమాచారం ఈ)విజ్ఞానం

సమాధానాలు : 1-అ, 2-ఇ, 3-అ, 4-ఆ, 5-ఇ.

## 25.05 మూలపాఠం -2

### కంప్యూటర్‌లో భారతీయభాషల వినియోగం

2000 సంవత్సరాల నాటి బ్రాహ్మీలిపి భారతదేశంలోని భిన్న భాషల లిపులకు ఆధారమయింది. దేశంలోని అన్ని దిక్కులలోను, భిన్న భాషలు మాట్లాడే ప్రజలు తమతమ భాషలకు అవసరమైన అక్షర స్వరూపాలను బ్రాహ్మీలిపి ఆధారంగానే కూర్చుకున్నారు. అందువల్ల అక్షరాల సంఖ్య కొంచెం ఎక్కువగా ఉన్నా తక్కువగా ఉన్నా మొత్తం మీద

బ్రాహ్మీలిపి ఏ వరుసలో సాగిందో అదే వరుసలో లిపులు పెంపొందిన వివిధ భారతీయ భాషల అక్షరాలకట్టు ఉంటుంది. అచ్చులు (అ, ఆ, ఇ, ఈ........ లు), హల్లులు (క-వర్గ, చ-వర్గ, ట-వర్గ, త-వర్గ, య, ర, ల, వ, శ, ష, స, హ లు) అదే వరుసలో ఉంటాయి. ఇది ఒక రకంగా భారతీయ భాషలన్నిటిలో అంతస్సూత్రంగా ఉంది.

అంతస్సూత్రం - లోపలదాగి ఉన్నదారం
అవరోధం - ఆటంకం
సముచితము - తగినది
దీటుగ -
నిరంతరం- ఎడతెగని

కంప్యూటర్ యుగంలో భారతీయులు వారి పాత్రను సమర్థంగా నిర్వహించుటకు భాష ఒక అవరోధమైంది. భారతీయ భాషల్ని కంప్యూటర్‌లో పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి వీలైన సౌకర్యాలు అభివృద్ధి పరచుకోవల్సివుంది. అప్పుడే సమాచార సాంకేతిక రంగంలో మన భారతీయులు సంపూర్ణంగా పాలుపంచుకోగల్గుతారు. ఆధునిక ప్రపంచంలో సముచితమైన సాంస్కృతిక అభివృద్ధి సాధించగల్గుతారు.



ప్రపంచంలో ఇంగ్లీషు కాకుండా ఇతర భాషలు మాట్లాడేవారు ముఖ్యంగా చైనా, జపాన్, కొరియా, రష్యా, యూరప్ దేశాలు ఇప్పటికే చాలావరకు ఇంగ్లీషుకు దీటుగా తమ భాషా సౌకర్యాలను కంప్యూటర్ పరంగా అభివృద్ధి పరుచుకున్నాయి. ఇది ఆయా దేశాల శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితమే.

భారత ప్రభుత్వ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన పనిచేసే సి-డాక్ సంస్థ మనదేశంలో ఇందుకు కృషి ప్రారంభించింది. సూపర్ కంప్యూటర్లను అభివృద్ధి పరచడంలో దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు, గౌరవం తెచ్చిన ఈ సంస్థ, ఈ రంగంలో కూడా తగినంత కృషి చేసింది. ఫలితంగా విండోస్-95, 98, 2000 వెర్షన్లలో పనిచేసే ఐ-లిప్ సాఫ్ట్‌వేర్‌లు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. తెలుగు సాఫ్ట్‌వేర్‌ను సి-డాక్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రహించింది. వివిధ స్థాయిలలో దీన్ని ఉపయోగించుకొనే సౌకర్యం ఈ సంస్థ కల్గించింది. దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్.కామ్ అనే వెబ్‌సైట్‌లో ఉంచింది. ఎవరైనా దీనిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవచ్చు.

## పాఠగత ప్రశ్నలు-2

**కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.**

1. మనదేశంలోని భిన్నభిన్న భాషలు మాట్లాడే వారు తమ భాషలకు అవసరమైన అక్షర స్వరూపాలను ----------- లిపి ఆధారంగా కూర్చుకున్నారు.

అ) వేదలిపి ఆ)బ్రాహ్మీలిపి ఇ)తెలుగు లిపి ఈ)హిందీలిపి

2. భారతీయ భాషల్నికట్టే అంతస్సూత్రం

అ) అచ్చులు - హల్లుల వరుస ఆ) సంధులు - సమాసాలు

ఇ) విభక్తులు - ప్రత్యయాలు ఈ)యతి - ప్రాసలు

3. భారత ప్రభుత్వం భారతీయ భాషలన్నింటినీ కంప్యూటర్ భాషలోకి మార్చుకునే సౌకర్యం కల్గించిన సాఫ్ట్‌వేర్ పేరు.

అ) ఐ-లీప్ ఆ)ఐ-విండోస్ 95 ఇ)ఐ-విండోస్ 98 ఈ)ఐ-విండోస్ 2000

4. భారతీయ భాషల్ని కంప్యూటర్ భాషలోకి పరివర్తన చేసిన సంస్థ

అ) యూ.డాక్ ఆ) ఐ-డాక్ ఇ) ఈ-డాక్ ఈ) సి.డాక్

**సమాధానాలు: 1- ఆ; 2 - అ; 3 - అ; 4- ఈ**

## 25.06 మూలపాఠం-3

### సమాచార సాంకేతిక రంగం - ప్రయోజనాలు

ప్రపంచ వ్యాప్తంగా జరిగే జ్ఞానవిస్ఫోటం, సాంకేతిక విప్లవ వినియోగం ప్రస్తుతం దేశాభివృద్ధి సూచికగ మారిపోయింది. దీన్నే ఒకవేళ సమగ్ర ప్రగతికి సంబంధించిన గొప్ప వ్యూహంగా అభివర్ణించవచ్చు. ఎందుకంటే జ్ఞానం, సమాచార ప్రక్రియ అనేవి అభివృద్ధి పురోగతి అనే బండికి రెండు చక్రాల్లాంటివి. ఎంత సులభంగా, తొందరగా సమాచారాన్ని పొందగల్గుతే అంత వేగంగా వివిధ స్థాయిల్లో నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇది కాలానుగుణంగా ఎంతో అవసరం. లభ్యమయ్యే సమాచార నిక్కచ్చితనంపై నిర్ణయాలు ఆధారపడి ఉంటాయి. అంతేగాక ఎంత వేగంగా నిక్కచ్చియైన సమాచారం అందగల్గితే పరిపాలనలో పారదర్శకత, జవాబుదారి తనం పెంపొందుతుంది. ఖర్చులో పొదుపు మార్పిడులలో వేగం పుంజుకుంటుంది. సమాచార విప్లవం రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యావైజ్ఞానిక, సాంకేతిక రంగాలను ప్రభావితం చేసింది. ఈ విప్లవం దేశం, సమాజం, వ్యక్తియొక్క ప్రగతికి, సంస్కృతికీ సూచిక అయింది.

*నిక్కచ్చి - నిజం, సత్యం, ఖచ్చితం*
*ప్రఖ్యాతి - కీర్తి*
*వినియోగించు - ఉపయోగించు*
*విస్ఫోటనం - పగుళ్ళు*
*అభివర్ణించు - వివరించిచెప్పు*
*పురోగతి - ప్రగతి, ముందునడక*
*నిక్కచ్చి - నిజం, సత్యం, ఖచ్చితం*
*పారదర్శకము - కంటికి కనిపించేతనం*
*లభ్యమగుట - దొరకుట*
*డేటా - సమాచారం*

ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశాలు ఊహకు మించిన వేగంతో జ్ఞానాన్ని సృష్టించడం, కంప్యూటర్ మాధ్యమంగా ఇంటర్‌నెట్ ద్వారా దానిని వినియోగించుకోవడంలో ముందున్నాయి. ఈ క్రమంలోనే సమాచార వినియోగ శక్తి సామర్థ్యాలను బట్టే ఆయా దేశంలోని ప్రజల ఆర్థిక స్థాయిని అంచనా వేసే పరిస్థితి ఏర్పడింది.

### సమాచార సాంకేతిక సేవలు



ఇంటర్‌నెట్ : దీన్నే నెట్ అంటారు. ఇది మానవుడి జ్ఞాననేత్రం. ఇందులో మనకు కావలసిన 'డేటా' చిన్నచిన్న ప్యాకేజీల రూపంలో లభ్యమవుతుంది. దీన్ని ఎవరైనా 'టాప్' చేసుకోవచ్చు. ఇతరులతో దీన్ని పంచుకోవచ్చు. మాటలు, డేటా, ఇమేజెస్ కూడా ఇప్పుడు నెట్ ద్వారా ప్రసారమౌతున్నాయి. టెలిఫోన్, ఫ్యాక్స్, టీవీ లాంటి సాధనాలను నెట్‌తో అనుసంధించి వాడుకోవచ్చు. 2003 చివరకు కంప్యూటర్ల అవసరం లేకుండా నెట్‌ను ఉపయోగించుకోవచ్చు.

**ఇ-బిజినెస్**

ఎదుగుతున్న డిజిటల్ ఎకానమి యొక్క అతిముఖ్యమైన రూపమే ఇ-కామర్స్ లేక ఇ-బిజినెస్. తేలిగ్గా దీన్ని ఇ-బిజ్ అంటారు. ఇది ఇంటర్‌నెట్ ద్వారా పనిచేస్తుంది. దీనిద్వారా అనేక సేవలు సులభంగా పొందవచ్చు. టెలిఫోన్ బిల్లులు, ఆస్తిపన్నులు, ఆదాయపు పన్నుల చెల్లింపులతోపాటు ఇతరత్రా అనేక సేవలు ఇ-సేవ కేంద్రాల ద్వారా తక్షణం పొందవచ్చు. దీనివల్ల ఎంతో సమయం ఆదా అవుతుంది.

ఇ-బిజ్ అనేది అభివృద్ధికి సూచిక. ఇ-బిజ్‌లో నాల్గు రకాలు ఉన్నాయి. అవి.

- వాణిజ్యం నుంచి వాణిజ్యానికి ($B_2$ B)
- వాణిజ్యం నుంచి వినియోగదారునికి ($B_2$ C)
- వినియోగదారుని నుంచి వినియోగదారునికి ($C_2$ C)
- వినియోగదారుని నుంచి వాణిజ్యానికి ($C_2$ B)

ఈ అన్ని రకాల సేవలు ప్రస్తుతం ఇ-సేవా కేంద్రాల్లో లభిస్తున్నాయి.

*ఇమేజెస్ - ప్రతిబింబాలు*
*అనుసంధించు - జతచేయు*
*ఎకానమీ - ఆర్థిక రంగం*
*తక్షణం - వెంటనే*
*ఆదా - మిగులు*
*విదేశం - ఇతర దేశం*
*సౌకర్యం - వసుపాయం*
*సౌకర్యార్థం - సౌకర్యం కొరకు*

**ఇ-మెయిల్**

ఓ కాలంలో దేశ విదేశాలకు వార్తలు, సమాచారం పంపడానికి చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈనాడు ఇ-మెయిల్ ద్వారా తక్కువ ఖర్చుతో క్షణాల్లో వార్తలు, సమాచారం, ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా పంపవచ్చు. అక్కడి సమాచారాన్ని పొందవచ్చు. ఇందులో వినియోగదారునికి 'పాస్‌వర్డ్' ఉంటుంది. కాబట్టి పంపే వార్తలు, వచ్చే వార్తలు రహస్యంగా ఉండి వినియోగదారుడు మాత్రమే చూసుకునే సౌకర్యం కూడా ఉంది.

**కాల్‌సెంటర్స్**

చాలా కంపెనీలు ప్రస్తుతం వినియోగదార్ల సౌకర్యార్థం కాల్ సెంటర్‌ల అవశ్యకతను గుర్తించాయి. కాల్ సెంటర్‌లు కంపెనీ ఏజంట్లుగా గాక వినియోగదార్ల మేనేజ్‌మెంట్ సెంటర్స్‌గ మారిపోయాయి. వీటిద్వారా కంపెనీలు వినియోగదారుల మధ్య సంబంధాలు ఎంతో మెరుగుపడుతున్నాయి.

## పాఠగత ప్రశ్నలు-3

కింది ప్రశ్నలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి.

1. సమాచార సాంకేతిక రంగంలో లభ్యమయ్యే డేటాయొక్క --------- మీద నిర్ణయాలు ఆధారపడి ఉంటాయి. (   )

అ) అభివృద్ధి ఆ)నిక్కచ్చితనం ఇ)వ్యూహం ఈ)ప్రక్రియ

2. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం --------- ఉపయోగం ద్వారా పెంపొందుతుంది. ( )

అ) సమాచారప్రక్రియ వినియోగం ఆ)నాయకుల నిస్వార్థత

ఇ) ప్రజల నిస్వార్థత ఈ)అభివృద్ధి

3. అభివృద్ధిచెందిన దేశాలు ---------- ను ఎక్కువగా వినియోగించుకొంటున్నాయి.( )

అ) ఇ-మెయిల్ ఆ) ఇంటర్‌నెట్ ఇ)ఇ-బిజ్ ఈ)కాల్‌సెంటర్స్

సమాధానాలు : 1-ఆ, 2-అ, 3-ఆ.

## 25.07 కీలకభావనలు

- మానవ చరిత్రలో భాష ప్రధానపాత్ర పోషిస్తోంది.
- శబ్దరూపంలో ఉన్న జ్ఞానం లిపులలోకి మారడం మన నాగరకతా లక్షణం.
- వేగంగా విస్తరిస్తున్న సమాచార సాంకేతిక విప్లవం జ్ఞానాన్ని ఇతరులతో సులభంగా పంచుకొనే వీలుకల్పించింది.
- జ్ఞానానికి సమాచారం ముడిపదార్థం వంటిది.
- సమాచార రంగం ఈనాడు గొప్ప మ్యాజిక్ రంగం.
- ఎలక్ట్రానిక్ సాధనమైన కంప్యూటర్‌కు మన సహజభాష తెలియదు. దానికి ప్రత్యేక యంత్రభాష ఉంది.
- ఇంగ్లీషు భాషకు అనువుగా కంప్యూటర్ ప్రోగ్రాములున్నాయి.
- సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, పెరిపెరల్స్, ట్రైనింగ్, నిర్వహణ, నెట్‌వర్కింగ్ అనే అరంశాలు సమాచార సాంకేతిక రంగంలో అతిముఖ్యమైనవి.
- బ్రాహ్మీలిపి మన దేశభాషలకు ఆధారం.
- బ్రాహ్మీలిపి భారతీయ భాషలన్నిటిలో అంతస్సూత్రంగా ఉంది.
- కంప్యూటర్ రంగం వశమైతే ప్రపంచంలో భారతీయులు విశేష అభివృద్ధి సాధించగల్గుతారు.
- పలు ప్రపంచదేశాలు తమ భాషలకు అనుగుణంగా కంప్యూటర్ వ్యవస్థలను సమకూర్చుకున్నాయి. ఇది ఆయా దేశాల శాస్త్రవేత్తల కృషిఫలితం.
- భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే సి.డాక్ సంస్థ కంప్యూటర్ రంగంలో విశేష కృషి ప్రారంభించింది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సి.డాక్ సంస్థ కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించు కొంటోంది.

- జ్ఞానవిస్ఫోటనం, సాంకేతిక వినియోగం దేశాల అభివృద్ధికి సూచికలుగా గుర్తింపు పొందాయి.
- ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలు విశేషంగా జ్ఞానాన్ని సృష్టిస్తున్నాయి.
- సమాచార సేవల్లో ఇంటర్‌నెట్, ఇ-బిజినెస్, ఇ-మెయిల్, కాల్‌సెంటర్ మొదలైనవి ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

## 25.08 పాఠగత వ్యాకరణాంశాలు

**అ) సంధులు**

మనకర్థమగు - మనకు + అర్థమగు - ఉత్వసంధి

ముందుండి - ముందు + ఉండి - ఉత్వసంధి

ఆధారమైంది - ఆధారము + ఐంది - ఉత్వసంధి

కాలానుగుణంగా - కాల + అనుగుణంగా - సవర్ణదీర్ఘసంధి

సౌకర్యార్థం - సౌకర్య + అర్థం - సవర్ణదీర్ఘసంధి

**ఆ) సమాసాలు**

నాగరకతాలక్షణం - నాగరకత యొక్క లక్షణం - షష్ఠీతత్పురుష సమాసం

భారతదేశం - భారతదేశమను పేరుగల దేశం - సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

ముడిపదార్థం - ముడిదైన పదార్థం - విశేషణపూర్వపదకర్మధారయ సమాసం

సాంకేతిక సాధనం - సాంకేతికమైన సాధనం - విశేషపూర్వపద కర్మధారయ సమాసం

సమాచారప్రక్రియ - సమాచారమను ప్రక్రియ - సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

తార్కిక ఆలోచన - తార్కికమైన ఆలోచన - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం

యంత్రభాష - యంత్రము యొక్క భాష - షష్ఠీ తత్పురుష సమాసం

బ్రాహ్మీలిపి - బ్రాహ్మీ అను పేరుగల లిపి- సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

శాస్త్రవేత్తలు - శాస్త్రమునందు వేత్తలు - సప్తమీ తత్పురుష సమాసం

పేరుప్రఖ్యాతులు - పేరు మరియు ప్రఖ్యాతి - ద్వంద్వసమాసం

శక్తిసామర్థ్యాలు - శక్తి మరియు సామర్థ్యం - ద్వంద్వ సమాసం

**ఇ) జాతీయాలు**

అందజేయు - అందించు

రూపొందించుట - ఆకృతినిచ్చుట

ఆశ్చర్యపడుట - అబ్బుర పడుట

కొనసాగుట - గడచుట

ముందుండుట - ముందుగా ఉండుట

వేగం పుంజుకొనుట - శీఘ్రతరమగుట

లభ్యమగుట - దొరకుట

మెరుగుపడుట - బాగవుట, ఎదుగుట

**ఈ) ప్రకృతులు - వికృతులు**

ఆశ్చర్యము - అబ్బురము

దృష్టి - దిష్టి

## 25.09 పాఠాంత ప్రశ్నలు

**అ) కింది వాక్యాల్లోని ఖాళీలను మీ పాఠం ఆధారంగా పూరించండి.**

1. సమాచారం ........................ ముడిపదార్థం వంటిది

2. ఎలక్ట్రానిక్ యంత్రమైన కంప్యూటర్‌కు మన ........................ చేస్తే అర్థంకాదు.

3. సమాచార ........................ రంగంలో అతిముఖ్యమైన అంశాలు ఆరు.

4. ఇంటర్నెట్ మానవుడి ........................

5. ఎదుగుతున్న ........................ ఎకానమీ అతిముఖ్య రూపమే ఇ.కామర్స్

**ఆ) కింది వాక్యాల్లోని ఖాళీలను కుండలిలో ఇచ్చిన పదాల్లోని సరైన పదంతో పూరించండి.**

1. ఇంగ్లీషు భాషకి అనువైన విధంగా ........................ ను రూపొందించారు. (కంప్యూటర్ / రేడియో)

2. కాల్ సెంటర్లు కంపెనీ ఏజెంట్లుగా కాక ........................ మేనేజ్‌మెంటు సెంటర్లుగా మారిపోయాయి. (వినియోగదారుల /అమ్మకందారుల)

3. ఇ-బిజ్ అనేది ........................ సూచిక (వెనుకంజకు /అభివృద్ధికి)

4. ఇ-బిజ్ ........................ ద్వారా పనిచేస్తుంది. (టెలిగ్రాఫ్ /ఇంటర్‌నెట్)

5. సమాచార సాంకేతిక రంగంలో అతి ........................ అంశాలు ఆరు (అనవసరమైన / ముఖ్యమైన)

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఇరవై మాటల్లో సమాధానం రాయండి.**

1. కంప్యూటర్ యంత్రం గురించి రాయండి.

2. ప్రోగ్రామ్ అనగా నేమి?

3. సమాచార-సాంకేతిక రంగంలోని ముఖ్యమైన అంశాలపేర్లు రాయండి.

4. భారతప్రభుత్వ అధ్వర్యంలో పనిచేసే సి-డాక్ సంస్థను గురించి రాయండి.

**ఈ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో సమాధానం రాయండి.**

1. కంప్యూటర్ యంత్రం పనిచేసే విధానాన్ని వివరించండి.

2. కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్ ఉపయోగం గురించి రాయండి.

3. కంప్యూటర్‌లో భారతీయ భాషలపై జరిగిన పరిశోధన గురించి రాయండి.

4. మన భారతీయ భాషల్ని కంప్యూటర్ భాషలోకి మార్చడానికి చేసిన ప్రయత్నాలు వివరించండి.

5. సమాచార-సాంకేతిక రంగాల ప్రయోజనాల్ని తెల్పండి.

**ఉ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో సమాధానం రాయండి.**

1. సమాచార-సాంకేతిక విప్లవం ప్రగతికి సూచిక - వివరించండి.

2. భారతప్రభుత్వం సమాచార-సాంకేతిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలేవి.

**ఊ) కింది పదాల్లోని సంధిని విడదీసి రాయండి**

| | | | |
|---|---|---|---|
| రూపొందించు | - | .................................. | .................................. |
| ఆరంభమగు | - | .................................. | .................................. |
| అంతస్సూత్రం | - | .................................. | .................................. |
| నిరంతరము | - | .................................. | .................................. |

దేశాభివృద్ధి - ................................ ................................

సౌకర్యార్థం - ................................ ................................

**ఋ) కింది సమాసపదాలకు విగ్రహవాక్యాలు రాయండి**

ప్రజాప్రగతి - ................................ ................................

సుదీర్ఘచరిత్ర - ................................ ................................

ముడిపదార్థం - ................................ ................................

భిన్నభాషలు - ................................ ................................

బ్రాహ్మిలిపి - ................................ ................................

నిరంతరకృషి - ................................ ................................

సమాచారవిప్లవం - ................................ ................................

విద్యావైజ్ఞానిక సాంస్కృతిక రంగాలు - ................................ ................................

**ౠ) ఈ కింది పదాలకు అర్థాలు రాయండి.**

నిక్కచ్చి - ................................ ................................

నిదర్శనం - ................................ ................................

**ఎ) కింది వాక్యాల్లో కర్త, కర్మ, క్రియలను గుర్తించండి.**

1. జ్ఞానం ముడి పదార్థం వంటిది

క్రియ - ................................ ................................

కర్త - ................................ ................................

కర్మ - ................................ ................................

2. కంప్యూటర్ ఇంగ్లీషు భాషకు అనువుగా ఉంది

క్రియ - ................................ ................................

కర్త - ................................ ................................

కర్మ - ................................ ................................

3. బ్రాహ్మిలిపి అన్ని భాషలకు ఆధారమైంది

క్రియ - ................................ ................................

కర్త - ................................ ................................

కర్మ ................................ ................................

**ఏ) కింది వాక్యాల్లో కింద గీత గీచిన పదాల వ్యాకరణ వాక్యాలు తెల్పండి.**

1. సాంకేతిక రంగంలో ముఖ్యమైన అంశాలు ఆరు

సమాధానం ..............................................................................................

2. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది

సమాధానం ..............................................................................................

3. దీన్నే నెట్ అంటారు

సమాధానం ..............................................................................................

ఐ) కింది వాక్యాల్లో కింద గీతగీచిన పదాలను వాక్యాల మొదట ఉంచి వాక్యం తిరిగి రాయండి.

1. సాంకేతికరంగం ప్రగతికి సూచిక ఐంది.

సమాధానం ..............................................................................................

2. ఊహకు మించిన వేషంతో జ్ఞానం విస్తరిస్తోంది

సమాధానం ..............................................................................................

3. ఈనాడు తక్కువ ఖర్చుతో వార్తలు పంపవచ్చు

సమాధానం ..............................................................................................

**ఒ) కింది వాక్యాల్లో కింద గీతగీచిన క్రియా పదాల వ్యాకరణ కార్యం తెల్పండి.**

1. ఇబ్బందులు పడాల్సి వచ్చేది

సమాధానం ..............................................................................................

2. రాముడు వరంగల్ వచ్చి వెళ్ళాడు

సమాధానం ..............................................................................................

3. అన్ని రకాల సేవలు ఇ.సేవా కేంద్రాల్లో లభిస్తున్నాయి

సమాధానం ..............................................................................................

**ఓ) కింది వాక్యాలను ఒకే వాక్యంగా రాయండి**

1. జ్ఞానం శబ్ద రూపంలో ఉంది. దాన్ని లిపి రూపంలో మార్చుకోవాలి.

సమాధానం ..............................................................................................

2. సమాచార విజ్ఞానం వేగంగా విస్తరిస్తోంది. ఇది ప్రగతికి నిదర్శనం.

సమాధానం. ..........................................................................................

**ఔ) కింది వాక్యాలను చిన్న వాక్యాలుగా విడదీసిరాయండి.**

1. వాణిజ్యం, రవాణా, టెలికమ్యూనికేషన్సు మొదలగు రంగాల్లో సాంకేతిక విజ్ఞానం ముందుంద.

సమాధానం 1. ..........................................................................................

2. ..........................................................................................

3. ..........................................................................................

2. 2000 సం॥రాల నాటి బ్రాహ్మీలిపి భారతదేశంలోని భిన్న భాషల లిపులకు అధారమయింది.

సమాధానం 1. ..........................................................................................

2. ..........................................................................................

3. ..........................................................................................

**క) కింది ప్రకృతులకు వికృతులను, వికృతులకు ప్రకృతులను రాయండి.**

1. అక్షరం : ..........................................................

2. అబ్బురం: ..........................................................

3. భాష : ..........................................................

4. దిక్కు : ..........................................................

5. దిష్టి : ..........................................................

**ఖ) కింది జాతీయాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. అధారపడుట : ..........................................................................................

..........................................................................................

2. పుంజుకొనుట : ..........................................................................................

..........................................................................................

3. లభ్యమగుట : ..........................................................................................

..........................................................................................

4. మెరుగుపడుట : ..............................................................................................

..............................................................................................

5. ప్రభావితం చేయుట ..............................................................................................

..............................................................................................

**గ) కింది పదాలను అకారాది క్రమంలో రాయండి.**

సుదీర్ఘచరిత్ర - మానవుడు - పరస్పరం - జ్ఞానం - భారతదేశం - లక్షణం - నాగరకత - రూపం - శబ్దం - భాష - వేలు - సంవత్సరం - విజ్ఞానం - అందజేయు - ముందు - ఊహించుట - అతి - ఇతరులు - చింతన - మ్యూజిక్ రంగం - యంత్రం - కంప్యూటర్ - ఎక్కువ - రూపొందించు

.................................... .................................... ....................................

.................................... .................................... ....................................

.................................... .................................... ....................................

.................................... .................................... ....................................

.................................... .................................... ....................................

**ఘ) కింది పదాలను వివరించండి. ఇందుకు మీ దగ్గరలోని కంప్యూటర్ కేంద్రాన్ని దర్శించి వివరాలు తెలుసుకోండి.**

1. సాఫ్ట్‌వేర్ ..............................................................................................

..............................................................................................

..............................................................................................

2. పెరిఫెరల్స్..............................................................................................

..............................................................................................

..............................................................................................

3. హార్డ్‌వేర్ ..............................................................................................

..............................................................................................

..............................................................................................

*కొండను త్రవ్వి ఎలుకను పట్టుట మంచిది కాదు*

**జ) కింది వాటి గురించి ఐదేసి వాక్యాలు రాయండి.**

| ఇ. రేడియో | అ. టెలివిజన్ |
|---|---|
| ........................................................ | ........................................................ |
| ........................................................ | ........................................................ |
| ........................................................ | ........................................................ |
| ........................................................ | ........................................................ |
| ........................................................ | ........................................................ |

**చ) కింది పదాల్లోని అక్షరాలు చెల్లాచెదరయ్యాయి. వాటిని సరిచేసి అర్థవంతమైన పదాలు రాయండి.**

1. ప్రపింశంచు : ..........................................................
2. పివంప్ల : ..........................................................
3. భ్వాపవం : ..........................................................
4. భుప్రత్వం : ..........................................................
5. ఒర్యాణిక : ..........................................................

**ఛ) కింది వాక్యాల్లో పదాలు చెల్లాచెదరయ్యాయి. వాటిని సరిచేసి అర్థవంతమైన వాక్యాలు రాయండి.**

1. శబ్ద జ్ఞానం రూపం అక్షరాల మారింది లోని లోకి

సమాధానం ..........................................................................................................

2. భాష నాగరికతా మన లిపులలోకి లక్షణం మారడం

సమాధానం ..........................................................................................................

3. సహజభాషలో కంప్యూటరుకు అర్థం చెప్తే కాదు.

సమాధానం ..........................................................................................................

**జ) కింది పదాల నుండి వీలైనన్ని అర్థవంతమైన పదాలను రాయండి**

1. సమాచార సాంకేతిక రంగం:

సమాధానాలు ........................................ ........................................

........................................ ........................................

2. రాజమహేంద్రవరము:

సమాధానాలు ........................................ ........................................

........................................ ........................................

# ంెడాఊడేఫ గయత్

యణ్థ రేదంెడ్

# ంకత్రీరఊ యర్డ్రఆఊ

(ెఆడేడ - ంణాయర్ద్ర యంగ్లంజ ంకత్రీరఊ)

డడర

ర్ణజఊంగేరద డేద్యెయడ్ శ్రీ

యఊెదాఊంగ

రైఊయంగ్ ంగాఊద ాడ
యూటరాణాఢు తంగ్రాఊ
రెగంరడ - ఆగాణాపాఊఊ ర్దతఫఢు

యఊెదాఊంగ గాఢు
యారయాణఊర్ఘ్లజె.ఎ శ్రీ
యఊెటఆఊంగ తంగ్రాఊ
దాబారదీర్డ్ .టి.రెఅ.ఇ.డి.డెయ

ర్దరీత్రూజ - ర్ఘంగ ఆయజరఊ ఆత్రూరగ్ యతజ

# ముందుమాట

కేంద్రప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సార్వత్రిక పాఠశాలల సం సెకండరీస్థాయి విద్యార్థులకోసం రూపొందిస్తున్న భాషా విషయప్రణాళికల్లో భాగంగా వాచకాలు, ఉపవాచకాలు రూపొందాయి. ఈ క్రమంలోనే తెలుగు భాష సెకండరీస్థాయి కోర్సుకు కూడా ఒక ఉపవాచకం సిద్ధం చేయాల నిర్ణయం ఆధారంగా నియతవిద్యాసంస్థల్లో పదోతరగతి విద్యార్థులకు ఉద్దేశించిన ఉపవాచకమైన 'బారిష్ట పార్వతీశం - పార్వతీశం ఇంగ్లండు ప్రయాణం' అనే చిట్టి నవల సార్వత్రిక పాఠశాలల విద్యార్థులకు తగినది నిర్ణయించుట జరిగింది.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ వారి అనుమతి సంఖ్యతో వారు ముద్రించిన ఉపవాచకాన్ని యథాతథంగా స్వీకరించి పాఠగత ప్రశ్నలు, పాఠాంత ప్రశ్నలు విశేషాంశాలు మొదలైన వా ప్రస్తుత ఉపవాచకాన్ని కూర్చటం జరిగింది. ఈ ఉపవాచకం హాస్యప్రధాన రచనయైనందున విద్యార్థులు మరింత ఆసక్తితో చదువుతారని భావించడమైంది. ఇందులోని అంశాలు కూడా వివిధ సందర్భాల్లో అంద తెలుసుకోవల్సిన కనీస సంప్రదాయాలను, అలవాట్లను సూచిస్తాయి.

ఈ వాచకాన్ని విద్యార్థులు ఆసక్తితో చదివి ఆశించిన అభ్యసన ఫలితాలను సాధిస్తారనే విశ్వాసంతో ...

**- సంపాదక మండలి**

సెకండరీ కోర్సు

తెలుగు ఉపవాచకం

# బారిష్టరు పార్వతీశం

(పార్వతీశం ఇంగ్లండు ప్రయాణం)

రచయిత:

శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి

# బారిష్టరు పార్వతీశం

## (పార్వతీశం ఇంగ్లండు ప్రయాణం)

### భూమిక

వాచకాన్ని చిన్నచిన్న అంశాలుగా విభజించుకొని, వివరంగా విశేషాలు తెల్సుకొని, విశేషజ్ఞాన సంపాదన కోసం చదువుతాం. ఉపవాచకాన్ని వినోదాత్మక విజ్ఞానంకోసం చదువుతాం. ఉపవాచక అధ్యయనంలో ప్రతి చిన్న అంశానికి వివరణ ఈయనక్కరలేదు. మొత్తం మీద విషయం అర్థమైతే చాలు. ఈ ఉపవాచకం నవల కనుక దీనిలో సన్నివేశాలను గుర్తించాలి. ఆ సన్నివేశాలను ప్రత్యక్ష, పరోక్ష అనుభవాలతో పోల్చుకోవాలి. ఈ విధమైన ఉపవాచక పఠనం మనస్సుకు ఆహ్లాదం కల్గిస్తుంది. బుద్ధిని వికసింపచేస్తుంది. పలుపుస్తకాలు చదవాలనే కోరికను ఇనుమడింపజేస్తుంది.

### రచయిత పరిచయం

'బారిష్టరు పార్వతీశం' హాస్యరస ప్రధానమైన నవల. మొక్కపాటి నరసింహశాస్త్రి (1892-1973) ఈ నవలను రాశారు. వీరు పలు కథలు, నవలలు, నాటికలు, వ్యాసాలు రాశారు. ఏకోదరులు అనే నవల, ప్రతిబింబాలు అనే కథాసంపుటి, మొక్కుబడి అనే ఏకాంకికల సంపుటి, బారిష్టరుగారి బాతాఖానీ అనే వ్యాససంపుటి వీరి రచనల్లో కొన్ని. కొంతకాలంపాటు వీరు శశి, కళ అనే పత్రికలను కూడా నిర్వహించారు.

### రచన నేపథ్యం

1918సం॥లో నరసింహశాస్త్రి తలిదండ్రులకు చెప్పకుండా ఇంగ్లండు వెళ్లారు. తాను తన స్వగ్రామం నుండి ప్రయాణానికి సిద్ధమైన తీరును, ప్రయాణంలోని అనుభవాలను, ఇంగ్లండులో తన చదువుతీరును మూడు భాగాలుగా రాసారు. ఈ మూడు భాగాల్లో మొదటిది 'పార్వతీశం ఇంగ్లాండు ప్రయాణం'. హాస్యరస సన్నివేశాలతో ప్రయాణ వివరాలను చిత్రించిన ఈ నవలలోని సన్నివేశాలు, సంఘటనలు చదువరులను కడుపుబ్బ నవ్విస్తాయి. తెలుగు నవలాసాహిత్యంలో ప్రసిద్ధిచెందిన ఈ హాస్యనవల పలువురి మన్ననలు పొందింది.

### అభ్యసన ఫలితాలు

ఈ ఉపవాచకం చదివిన తర్వాత మీరు...

- ఇరవైయవ శతాబ్దం ప్రారంభంలోని తెలుగువారి ఆచారవ్యవహారాలను గ్రహిస్తారు.
- వ్యక్తుల వేషభాషలు, చేష్టలు, ప్రవర్తనలు ఏవిధమైన హాస్యాన్ని కల్గిస్తాయో గ్రహిస్తారు.
- దూరప్రయాణం చేసేవారు చేసుకోవాల్సిన ఏర్పాట్లను పట్టికగా రాస్తారు. వాటిని పార్వతీశం చేసుకొన్న ఏర్పాట్లతో పోల్చిచూస్తారు.
- రైళ్ళలో, స్టీమర్లలో ప్రయాణించేపుడు పాటించవలసిన కనీస మర్యాదలను అలవరచుకుంటారు.
- ఆధునిక నాగరికతకు, సంప్రదాయక నాగరికతలకు మధ్యగల భేదాలను తెలుసుకొంటారు.

ఈ లక్ష్యాలతో ఇక బారిష్టరు పార్వతీశాన్ని చదవండి.

# 1

నర్సాపురం దగ్గిర మొగలితుర్రు మా కాపురస్థలం. మా ఇంటిపేరు వేమూరువారు. నా పేరు పార్వతీశం. నేను టెయిలర్ హైస్కూలులో అయిదో ఫారము దాకా చదువుకున్నాను. ఒకటి రెండేళ్ళు ఆ క్లాసులోనే కారణాంతరాల చేత గడపవలసి వచ్చింది. ఆ పిమ్మట ఇక్కడ పాఠశాలలో విద్య ఏమీ బాగుంది కాదనీ, ఉపాధ్యాయులకు తాము చెప్పే సంగతులేమిటో అవగాహన కావడము లేదని నా అభిప్రాయము - అందుచేత వృథాగా ధనవ్యయము కాలవ్యయమూ కాలయాపనా ఎందుకని నేను చదువు మానివేసి మా పెద్దలు సంపాదించిన ఆస్తి కొంత ఉన్నది గనుక సుఖంగా నిర్వ్యాపారంగా, ఇంటిదగ్గిర కూర్చొని, దేశ కాలవైపరీత్యాలను గురించి ఆలోచిస్తూ ఉండేవాడిని.

ఇలా ఉండగా ఒక రోజున మా స్నేహితుడొకడు వచ్చి మాటల మధ్య ఇంగ్లండు వెళ్ళి చదువుకోమని హితోపదేశము చేశాడు. అతడు వెళ్ళిపోయిన తరువాత ఇంగ్లాండు ప్రయాణమును గురించి చాలా సేపు ఆలోచించి అందులో మంచిచెడ్డలూ, కష్టసుఖాలూ, నాలో నేను తర్కించుకొని అన్ని విధముల చేతనూ దేశాటనము శ్రేయస్కారమనీ, పైగా మన అధికారుల దేశము వెళ్ళి, వాళ్ల ఆచార వ్యవహారాలు చూచి, గుట్టూమట్టూ తెలుసుకుంటే స్వరాజ్య సంపాదనకు వీలుగా ఉంటుందనీ ఆలోచించి అక్కడకు వెళ్ళి బారిష్టరు చదువుదామని నిశ్చయము చేసుకున్నాను.

మా తండ్రి వ్యవసాయదారుడు; ఏమీ చదువుకున్నవాడు కాదు; వట్టి అనాగరికుడు. అందుచేత ఇటువంటి విషయము ఆయనతో చెపితే దీని సారస్యము గ్రహించలేడని ఆయనతో చెప్పకుండా ఒక స్నేహితుని దగ్గర కొంత సొమ్ము బదులు పుచ్చుకొని నర్సాపురము వెళ్లి నాల్గు రోజులలో వస్తానని ఇంటి దగ్గర చెప్పి బయలుదేరాను.

ఇంగ్లాండు ప్రయాణమని చిన్నప్పుడు పుస్తకములో చదివిన పాఠము వల్లా, తరువాత చదివిన భూగోళశాస్త్రము వల్లా, ఆ దేశానికి వెళ్లే మార్గము నాకు తెలుసును. కాని అక్కడకు తీసుకొని వెళ్ళవలసిన సాధన సామగ్రియేమిటో, అక్కడ ఎలా నడుచుకోవాలో, తెలుసుకుందామంటే చెప్పడానికి ఎరిగివున్న వాళ్ళు ఎవ్వరూ లేకపోయినారు. నరసాపురములో ఉన్న దొరల నెవరినైనా అడుగుదామూ అంటే నా అజ్ఞానాన్ని చూచి వాళ్లు నవ్వుతారేమోనని వాళ్ళ నడగడము మానివేసి నా సహజ సూక్ష్మబుద్ధి ఉపయోగించి నాకు తోచిన వస్తువులు కొన్ని ఇక్కడ నుండి తీసుకువెళ్ళితే ఇంకా కావలసినవి త్రోవలోనో, అక్కడకు వెళ్ళిన తరువాతనో కొనుక్కోవచ్చుననుకున్నాను. అందుకని అనవసరంగా విశేషంగా డబ్బు ఇక్కడ ఖర్చు పెట్టకూడదనుకొని, సూక్ష్మములో తేల్చవలెనని కావలసినవి ఏమిటా అని జాగ్రత్తగా ఆలోచించాను.

కాపురస్థలం = నివాసస్థలం
అవగాహన = లోతుగా అర్థం చేసుకొనుట
కాలయాపన = కాలం గడుపుట
వృథా = వ్యర్థం
వ్యయం = ఖర్చు
వైపరీత్యం = విపరీతభావం
నిర్వ్యాపారం = పనిపాట లేకుండుట

హితోపదేశం = మంచి సలహా
తర్కించు = మంచిచెడ్డలు ఆలోచించు
శ్రేయస్కారం = మంచిది
గుట్టూ మట్టూ = రహస్యం
నిశ్చయం = నిర్ణయం
బారిష్టరు = వకీలు, లాయరు
సారస్యము సరసత, రుచి

మార్గము = త్రోవ
సాధనసామాగ్రి = సామాన్లు
అజ్ఞానము తెలియనితనం
దొరలు = ఆంగ్లేయులు
సూక్ష్మము = తక్కువలో తక్కువ, నిశితము

ఆరంభించు = మొదలుపెట్టు
దంతధావనం = పండ్లు తోమడం
కాసిని = కొంచెం
చాదు = [illegible]
అంగవస్త్రాలు : తువ్వాలు

ఎంతోసేపు ఆలోచించినా సరిగా ఏమీతోచలేదు. ఏదో ఒక చివరనుంచి ఆరంభిస్తే కావలసినవన్నీ తేలుతవి కదా అనుకున్నాను. అందుకని నిద్ర లేవడముతోనే కావలసిన సామాన్లు జాబితా వ్రాసుకున్నాను. దంతధావనానికి పది కచ్చికలు నలిపిన పొడుమూ, నాలుక గీసుకోవడానికి కాసిని తాటాకు ముక్కలూ, ఇత్తడి చెంబూ. దంతధావనమైన తరువాత స్నానము కదా అనుకున్నాను. అందుకవసరమైనవి ఒళ్ళు తుడుచుకోవడానికి రెండు అంగవస్త్రాలు; స్నానానంతరము తలకు రాసుకోడానికి సీసాలోపోసిన కొంచెము కొబ్బరినూనె తల దువ్వుకోడానికి దేశవాళీ దువ్వెన్న, బొట్టు పెట్టుకోడానికి కొబ్బరి చిప్పలో కొంచెము చాదు, ముఖము చూచుకోవడానికి పావలా పెట్టి చిన్న అద్దము. తరువాత ఆలోచించవలసినది దుస్తుల విషయం కదా! అందుకు నాకవసరమని తోచినవి నాలుగు ట్విల్‌షర్ట్లు; రెండు టైలూ; రెండు మేజోళ్ళ జతలూ (నూలువి); మూడున్నర పెట్టి బూట్సు జోడు.

అక్కడ సూట్సు అవసరము గనుకనూ, చలిదేశము గనుకనూ, పదిహేను రూపాయలు ఖర్చుపెట్టినా, గుడ్డ కొంచెం బాగుండడము చేత కుట్టువాడు తన అవసరానికి కొంత మిగుల్చుకోవడంవల్ల నాకు చాలీచాలకుండా తయారైన స్లాకులు సూట్లు రెండు- ఇంగ్లండు వెళ్ళితే మట్టుకు మన వేషము పూర్తిగా ఎందుకు మారవలెనని సాధ్యమైనంతవరకూ స్వదేశ పద్ధతి అవలంబింతామని తలగుడ్డగా ఉపయోగించడానికి ఎనిమిది గజములు ఎర్రని జపాను సిల్కు, ఇంకా ధరించవలసిన దుస్తులయిన తరువాత ఆలోచించవలసినది భోజనం కదా అనుకున్నాను. అందుకవసరమైనది ముందు మంచినీళ్ళు తాగడానికి మరచెంబు. అక్కడికి వెళ్ళిన తరువాత వాళ్ళచేత అంటు తినకుండా మనమే స్వయంపాకం చేసుకుంటే బాగుంటుంది కదా అనుకున్నాను.

అవలంబించుట = అనుసరించుట
తలగుడ్డ = రుమాలు
స్వయంపాకం = స్వంతంగా వండుకోవడం

అక్కడ కూడ అన్నమెలాగా దొరకదుకదా! రొట్టెలు కాల్చుకు తినవలసిందే గనుక కొంత గోధుమపిండీ, కొంచెంనెయ్యి, రొట్టెలో నంచుకోవడానికి కొంచెం ఆవకాయ, రొట్టెలు కాల్చుకోడానికి చిన్న అట్లపెనము, స్టవ్, స్టవ్‌లో పోసుకోవడానికి కిరసనాయిలు, చిన్న సీసాలో స్పిరిటూ- భోజన సామగ్రి. అయిన తరువాత పడకకు కావలసిన సామాన్లను గురించి ఆలోచించాను. వెళ్ళేది చలిదేశం కదా! కింద పడుకోడానికి కష్టముగా ఉంటుందని నర్సారావుపేట మడత మంచము, దానిమీద పక్కకి నేను మామూలుగా ఉపయోగించుకొనే బొంత- ఇంట్లో కుట్టినది. కప్పుకోడానికి నారింజపండు రంగు శాలువ.

ఇవిగాక యింకా ఏమి అవసరముంటవని ఆలోచించగా మామూలుగా పగలు కూర్చోడానికి తుంగచాప తీసుకువెళ్ళితే బాగుంటుందని తోచింది. ఇంక ఎంతోసేపు ఆలోచించినా తీసుకొనివెళ్ళవలసినవేవీ కనపడలేదు. ఇదంతా చూసి కొందరికి చాదస్తముగా కనపడవచ్చు. కాని వెళ్ళేది దూరదేశము. ఏ చిన్న వస్తువు మరచిపోయినా అక్కడ యిబ్బంది పడవలసి వస్తుందని మొట్టమొదటనుంచి ఎక్కువ జాగ్రత్త కలవాడిని కనుక చాలా గూరాలోచన చేసి ఇవన్నీ తీసుకొనివెళ్ళాను. ఇక ఈ వస్తువులన్నీ పెట్టుకోవడానికి ఎక్కడయినా కూలివాడు దొరికినా దొరకకపోయినా, నేను తీసుకువెళ్ళడానికి తేలికగా ఉంటుందని చిన్న

చాదస్తము = తెలియనితనం,
పాతకాలం అలవాటు

పీవారేకు పెట్టిచేయించి బంతిపూవు రంగు వేయించాను. ఈ సామాగ్రి అంతా జాగ్రత్తగా పెట్టిలో సవరించుకొని, శుభదినము నిశ్చయించుకొని. వర్జ్యము లేకుండా కూడా చూచుకొని, శకునము మంచిదయ్యేవరకూ వాకిట్లో కూర్చుని బండి ఎక్కి పడవల రేవుకు వెళ్ళాను.

శుభదినం = మంచిదినం

మొగలితుర్రు, నర్సాపురము, ఇంకా చుట్టుపట్ల గ్రామములు రెండు మూడు తప్ప ఎప్పుడూ ఎక్కడికీ వెళ్ళినవాడిని కాను. ఇంతకాలము నర్సాపురములో ఉన్నా ఎప్పుడూ పడవలైనా ఎక్కవలసిన అవసరము లేకపోయింది. ఇవ్వాళ పడవలో కూర్చుని వెళ్ళుతూ ఉంటే మహాసరదాగా వుంది. స్టీమరు మీద వెళ్ళడమన్నా యింతే కదా అనుకున్నాను. రాత్రి దారిలో మినపరొట్టె, సాతాళించిన సెనగలూ కొనుక్కుతింటూ ఇంగ్లండులో మినపరొట్టె ఉంటుందా, ఉండదా అని ఆలోచిస్తూ ఇంగ్లండు నుంచి తిరిగి వచ్చిన తరువాత ఏ విధంగా దేశోపకారము చేద్దామా అనుకుంటూ నిద్రపోయినాను. తెల్లవారేసరికి పడవ నిడదవోలు చేరింది.

సరదా = ఆనందం
తాళింపు = పోపువేయు
దేశోపకారము = దేశానికి ఉపకారం

మెళకువ రావడముతోటే నేను తలపెట్టిన మహత్కార్యము జ్ఞప్తికి తెచ్చుకొని దీర్ఘ నిశ్వాసము విడిచి పడవ దిగి త్వరగా స్టేషనుకు వెళ్ళి అక్కడ నిలబడ్డ ఒక పెద్దమనిషిని సంబోధించి టిక్కెట్టు ఇవ్వండి త్వరగా అన్నాను.

మెళకువ = నిద్రలేచుట
మహత్కార్యం = గొప్పపని
దీర్ఘనిశ్వాసం = పొడవైన ఊపిరి
సంబోధించు = పిలుచు
ఆరంభించు = మొదలుపెట్టు
గుట్టు = రహస్యం

'ఏమిటా హడావిడి! ఎక్కడికి? ఏ రైలుకు?' అని ఆరంభించాడు అయన.

నేనెక్కడికి వెళ్ళితే ఎందుకాయనకు? నా వ్యవహారమంతా అయనతోటి చెబితేగుట్టు బయటపడుతుందని...

'సరే అదంతా యెందుకులెండి ఇప్పుడు - టిక్కెట్టు త్వరగా ఇప్పించండి' అన్నాను.

నన్ను ఎగాదిగా చూసి 'టిక్కెట్టు ఇచ్చే అయన ఇంకా రాలేదు కాస్సేపు ఉండ'మన్నాడు.

కొంచెం సేపైన తర్వాత అయన వచ్చినట్లు తెలుసుకొని వెళ్ళి టిక్కెట్టు ఇమ్మన్నాను. ఆయన కూడా 'ఎక్కడికి' అన్నాడు.

'చెపుతాలెండి, టిక్కెట్టు ఇవ్వండి'.

'ఏమయ్యా ఈ అళవు! యా వూరు పోతావయ్యా?'

అళవు = గొడవ, అరుపు

దగ్గిర ఉన్నవాళ్ళందరూ నవ్వడము మొదలుపెట్టారు.

'ఇది ఎక్కడయ్యా! పల్లె నాటుపురము మాదిరి ఉండావే! నీవు పూడ్చేదీ చెప్పకపోతే టిక్కెట్లు ఎష్టదా ఇచ్చేదయ్యా! పో అయ్యా బుద్ధి లేదువలె ఉంది. వాండ్లంతా కాచుకున్నారు' అని కేకలు వేశారు.

నాటుపురము = పల్లెటూరు
మాదిరి = వలె
పూడ్చు = వెళ్ళు
ఎష్టరా - ఎట్లు

దగ్గిర ఉన్నవాళ్ళంతా నన్ను మందలించారు.

దూరాలోచన = ముందు ఆలోచన
నిమ్మళంగా = మెల్లగా

'ఈ రైలు చాలా దూరము వెడుతుందండి. చాలా చోట్ల ఆగుతుంది. అందుచేత ఏ వూరు మీరు వెళ్లాలో చెబితే ఆ వూరుకే టిక్కెట్టు ఇస్తారు' అని ఒక పెద్దమనిషి నిమ్మళంగా హితోపదేశము చేశాడు.

అయన చెప్పిన మాటలు నాకు సబబుగానే ఉన్నట్లు తోచింది. అందుచేత టిక్కెట్టు యిచ్చే ఆయనతోటి 'చెన్నపట్టనము వెళ్లాలి' అని చెప్పాను.

సబబు = సరిగా

అనేసరికి కండ్లెర్రజేసి 'ఎన్ని అయ్యా ఇది. ఈ పొద్దు ఎక్కడ వచ్చావయ్యా, వట్టి జంతువల్లె వుండావు! పోయ్యా! జల్ది పో అయ్యా' వాళ్ళంతా కాసుకొన్నారు. పొమ్మంటే ఏందయ్యా అట్లా మూతి పెట్టి చూస్తావు? పట్నం బండి సాయంకాలం వరకూ రాదయ్యా. అప్పుడుదాకా యెక్కడనైనా పండుకొని తూంగు అయ్యా' అన్నాడు.

పొద్దు = పూట, సమయం
జల్ది = త్వరగా
తూంగు = ఊగు

నా దగ్గరి వాళ్లంతా నన్నవతలకి తోసేశారు. పోని కొంచెము సమ్మర్దము తగ్గిన తరువాత మళ్ళీ వద్దామని వెళ్లాను. రైలు కాబోలు గంట కొట్టారు. అప్పుడు మళ్ళీ 'పట్నం బండి ఎప్పుడు వస్తుందండీ' అన్నాను.

సమ్మర్దము = గుంపు

'సాయంకాలం' అన్నాడు అయన.

'అలాగా, సాయంత్రం దాకా వుండాలా! నాకు తొందర పని వుందే!'

ప్రశంస = ప్రస్తావన (పొగడ్త)

అప్పుడు నా మొఖము కేసి చూసి 'ఓ! తిరిగి వస్తివా! తొందర పని ఉంటే నడచిపో' అని కిటికీ తలుపు వేసుకుని చక్కా పోయినాడు మాష్టరు. నా మీద కోపము చేత ఇలా అంటున్నాడేమో, ఈసారి నెమ్మదిగా అడిగి నిజం తెలుసుకొందామని ముందుకెళ్ళి ఎదురుగా నిలబడి మాట్లాడుదామని నోరు తెరిచేసరికి, అయనే 'వస్తివా! పట్నం బండి ఎప్పుడు వచ్చేది తెలుసుకొనే దానికి వస్తివా! ఒకసారి చెపితే నీకు బుద్ధిలేదూ!' అని ఆరంభించాడు. అసలే అరవవాళ్ళంటే నాకు కోపం. అందులో ఆయన ముఖం స్ఫోటకం మచ్చలతోటి, నల్లగా మరీ అసహ్యంగా వున్నది. నేనూరికే తెలియని విషయము నెమ్మదిగా అడుగుతూ ఉంటే ఆయన అంత మర్యాద తెలియకుండా మాట్లాడుతాడేమని నాకు కోపం వచ్చింది. 'నేను ఇంగ్లండు వెడుతున్నాను. జాగ్రత్త!' అని చెపుదామనుకొన్నాను. కాని అయనను ఇంతకంటే ఏడిపిస్తే బాగుండదని తోచింది.

నెమ్మది = మెల్లన
మర్యాద = గౌరవం
తిరగటిరాయి = విసురురాయి

అందుకని 'అబ్బే నేను రైలు సంగతి అడగడానికి రాలేదండి మిమ్మల్ని చూస్తే ఏమి జ్ఞాపకము వస్తుందో చెప్పడానికి' వచ్చానండి అన్నాను.

'ఏం జ్ఞాపకము వస్తున్నది!'

'మీ మొహము చూస్తే ఉలి ఆడిన తిరగటిరాయీ, మీ తలకాయ చూస్తే నున్నవు పిడతా జ్ఞాపకము వస్తున్న'వన్నాను.

అక్కడ వున్న నౌకరులు ఏకంగా పక్కున నవ్వారు ఆయనకు ఉడుకుమోతుతనము వచ్చి నన్ను కొట్టటానికి వచ్చాడు. నేను పారిపోయాను.

ఉడుకుమోతుతనము = ఆవేశం

అక్కడ నుంచి తిన్నగా దగ్గిర వున్న హోటలుకు వెళ్లి భోజనము చేసి కాసేపు పడుకున్నాను. లేచి ఒకసారి బజారు చూసివద్దామని వెళ్ళాను. అక్కడ అటుయిటూ తిరుగుతూ ఉండగా అవసరమైన వస్తువులు రెండు మరిచిపోయినట్లు జ్ఞాపకము వచ్చింది. అవేమిటంటె గదికి తాళము వేసుకోవడానికి చిన్న యిత్తడి తాళమూ. స్నానానంతరము బట్టలు అరవేసుకోవడానికి కొబ్బరిపీచు చేంతాడు, బట్టలు తగిలించుకోవడానికి నాలుగు పెద్దమేకులూ. ఈ మూడు వస్తువులూ కొనుక్కొని మళ్ళీ బసకు చేరుకుని సాయంకాలము కాగానే పెందలాడే భోజనము చేసి స్టేషనుకు వచ్చాను. టిక్కెట్ల వేళ అయింది.

స్నానాంతరము = స్నానం తరువాత

బస = నివాసస్థలం

పెందలాడే = పొద్దుగుంకక ముందే

నేను చెన్నపట్నానికి టిక్కెట్లు పుచ్చుకున్నాను. ఇవతలకు వచ్చేటప్పటికి ఒక రైలు వచ్చింది. అక్కడ నౌకరు వుంటే అతన్ని ఈ రైలు ఎక్కవచ్చునా అన్నాను.

'మీ రేవూరు వెడతారు?' అన్నాడు వాడు.

'నీ కెందుకా ప్రశంస! 'అని చక్కా పోయాను.

ప్రశంస = ప్రస్తావన (పొగడ్త)

అక్కడొక పెద్దమనిషి ఉంటే, ఆయన్ని అడిగాను. ఈ రైలు ఎక్కవచ్చునా? అని. ఆయనా అదే ప్రశ్న వేశాడు, మీరే వూరికి వెళ్లుతారని. నాకు ఒళ్ళుమండి మాట్లాడకుండా తిన్నగా స్టేషను మాష్టరుగారి దగ్గరకు వెళ్ళి ఆయన్ని అడిగాను. ఆయనకూడా 'ఎక్కడికి వెళ్ళా'లన్నారు. టిక్కెట్టు ఇవ్వడానికంటే వూరు పేరు చెప్పితే కాని ఇవ్వడానికి వీలులేదంటే చెప్పాను. టిక్కెట్టు కొన్న తరువాత కూడా వీళ్ళకి పరీక్షలన్నీ ఎందుకూ? వీళ్ళ రోగం కుదురుద్దామని 'రాజమహేంద్రవరానికి' అన్నాను. అయితే 'ఎక్కవచ్చు'నన్నాడు. ఎక్కాను. రైలు కదలబోతూ ఉన్నది. స్టేషను మాష్టరు అక్కడే వున్నాడు, రైలు కదిలింది.

శాస్తి = శిక్ష

ఆపళంగ = వెనువెంటనే

అయన్ని పిలిచి ' ఏమండోయ్, మీకు తగిన శాస్తి చేశాలెండి. నేను రాజమహేంద్రవరము వెళ్ళడము లేదు. చెన్నపట్నం వెడుతున్నాను' అని నవ్వుతూ చెప్పాను.

ఆయన ఆ పళంగ ఈలవేసి రైలు ఆపి నన్ను దిగమన్నాడు. నేను దిగనన్నాను.

'త్వరగా దిగవయ్యా ఆలస్యమవుతున్నది'

'నేనెందుకు దిగాలి?'

'ఈరైలు చెన్నపట్నం వెళ్లదు. వేరే వస్తుంది. వట్టి ఫూల్‌లాగా ఉన్నావు. దిగు'

ఫూల్ = మూర్ఖుడు

ఫూల్ గీల్ అని మాటలు మిగలకండి. నేను దిగను' అంటే రైలులో వాళ్లంతా నవ్వడము మొదలుపెట్టారు. ఇంతలోకే గార్డు వచ్చాడు. నన్ను బలవంతంగా దించాడు. రైలు వెళ్లిపోయింది. నా కళ్ళవెంబడి నీళ్ళు వచ్చినవి. స్టేషను మాష్టరు కొంచెం జాలివేసి పట్నం

బండి యింకొక పావుగంటలో వస్తుందని ధైర్యము చెప్పాడు.

కొంచెం యించుమించులో ఆయన చెప్పినట్టుగానే రైలు వచ్చింది. ఆగీ ఆగడముతో ఎదురుగుండా ఉన్నపెట్టెలోకి నా సామాను నెత్తిన పెట్టుకుని ఎక్కబోయాను. ఒక మెట్టు ఎక్కి రెండవ మెట్టు మీద కాలు వెయ్యిబోతూ ఉంటే వెనక నుంచి ఎవరో తోశారు. ఆ అదురుకు నా నెత్తి మీద ఉన్న సామాను, నా వెనుక ఉన్నవాడి నెత్తి మీద పడి, అక్కడైనా ఆగకుండా కింద ఎవళ్ల కాళ్లమీదో ధభీమని పడ్డది. నేను సామానుకోసము వెనక్కి తిరిగి చూశాను. ఆ ఫలంగా చెయ్యిజారి నా వెనుకవాడి మీద నేనూ, నా వెనుకవాడు, నా సహితంగా వాడి వెనుక వాళ్ల మీద విరుచుకుపడ్డాము. మేము కిందపడ్డామని జాలిపడడానికి బదులు, మమ్మల్ని తిట్టడము మొదలు పెట్టారు. కొందరు మా మీద నుంచి నడిచిపోయి రైలెక్కారు. నేను లేచి నిమ్మళంగా సామాను సర్దుకుని ఎక్కడెక్కడ దెబ్బలు తగిలినవో సావకాశంగా రైలు ఎక్కిన తరువాత చూసుకోవచ్చునని ముందు రైలెక్కాను.

అదురు = తాకిడి, భయం
నా సహితం = నాతోబాటు
నిమ్మళంగా = సావకాశంగా

రైలెక్కి సామాను పైనపెట్టుకొంటున్నాను. హఠాత్తుగా రైలు కదిలింది. నా వెనుక బల్లమీద కూర్చున్న ఆడమనిషి ఒళ్లో పడ్డాను. ఆవిడ నాలుగు ఆశీర్వచనములు తోటి ముందుకు గెంటింది. నా ఎదుటబల్ల మీద సుఖంగా చుట్ట కాల్చుకుంటూ, అరమోడ్పుకన్నులతో ఆనందపరవశుడై ఉన్న కాపు మీద పడ్డాను. ఆ చుట్ట నా బుగ్గకు తగిలి చురుక్కుమన్నది. నేను మొఱ్ఱో అన్నాను. ఆనంద సమాధిలో నుంచి కొంచెము మెలకువ తెచ్చుకుని, అతను ఆనందము ఇంత బరువెక్కిందేమో అని చూశాడు కాబోలు, కెవ్వుమని కేకవేసి ఏ పామో మీదపడితే తోసివేసినట్టు నన్ను తోసివేశాడు. ఎదుట ఉన్న చంటిపిల్లపైన పడబోయి ఆ పిల్ల నలిగిపోతుందేమోన్న భయముతో ఎలాగో తప్పించుకుని తల్లి మీద పడ్డాను. మళ్ళీ ఆవిడా తోసెయ్యపోతుంటే గట్టిగా ఆవిడ మెడ పట్టుకొన్నాను. రైలులో వాళ్ళంతా కడుపు చెక్కలయ్యేటట్టు నవ్వడము ఆరంభించారు.

ఆశీర్వచనములు = దీవెనలు
(ఈ సన్నివేశంలో మాత్రం తిట్లు)
అరమోడ్పు = సగం మూసిన
ఆనంద పరవశం = సంతోషంతో
పొంగిపోవడం

ఇంకా నేను నిలబడి ఉంటే ఎవళ్ళని కౌగిలించుకొంటానో అని భయపడి నాకు కూర్చోడానికి కొంచెము స్థలము ఇచ్చారు. పైబల్లమీద పెట్టె పెట్టి దాని మీద మడత మంచమూ, చాపా పెట్టి ఇవన్నీ కలిపి పైన గొలుసు కనపడితే, దానికి పీటికీ, సాయంత్రం కొన్న చేంతాడు వేసి, లాగి బిగించి కట్టాను. ఇంక సామాన్లకి ఫరవాలేదు గదా అని సుఖంగా కూర్చున్నాను.

ఇంతట్లోకే ఎందుకోరైలు ఆగింది. అంతా తొంగిచూశారు. ఇంకొక క్షణానికి గార్డులు ఇద్దరూ మా పెట్టెలోకి వచ్చి గొలుసు ఎవరు లాగారన్నారు. ఎవ్వరూ మాట్లాడలేదు. పైకిచూశారు. నా సామానుకేసి చూపించి 'ఈ సామానెవరిది' అన్నారు. మళ్ళీ ఏమి పుట్టి మునిగిందో అని హడలిపోతూ, 'నాదేను' అన్నాను.

పుట్టిమునుగు = కొంప మునుగు
(పుట్టి = నీటిలో తేలియాడే దొన్నె)

'ఎందుకలా గొలుసుకు కట్టావు?'

'సామాను రైలు కుదుపుకు కింద పడిపోకుండాను. జాగ్రత్తగా ఉంటుందని అలా కట్టా'.

పెట్టెలో వాళ్ళంతా ఊరకే నవ్వడమారంభించారు. గార్డు యాభై రూపాయలు జరిమానా ఇవ్వమన్నాడు. 'నాదగ్గిరేమీ లేదు, ఇచ్చుకోలేను క్షమించమని' ప్రాధేయపడ్డాను. ఆఖరుకు ఎలాగైతేనేమి నా సామానునీ, గొలుసునీ విప్పివేయమని వాళ్ళు చక్కాపోయినారు.

ప్రాధేయపడు = బతిమాలాడు

వాళ్ళు వెళ్ళిన తరువాత నా అపరాధమేమిటని పక్కన ఉన్న వాళ్ళనడిగి తెలుసుకున్నాను. అక్కడ గొలుసుకాస్త లాగితే రైలు అలా ఆగుతుందా అనుకున్నాను. యింక కాస్సేపటికి రైలు మళ్ళీ ఆగింది. నా పెట్టెలో కొందరు దిగారు. మరి కొందరెక్కారు. కాస్సేపు ఉండి మళ్ళీ బండి బయలుదేరింది నా పక్కన ఒక వితంతువు సుమారు నలభై సంవత్సరముల మనిషి నావైపు వీపు పెట్టి, కాళ్ళు బల్లమీదికి చాచుకొని కూర్చుంది. కొంత సేపటికి కునికిపాట్లు పడడము మొదలు పెట్టింది. మనదేశ దారిద్ర్యము, ప్రజల అజ్ఞానము, వితంతువుల దుర్భర అవస్థ ఇత్యాది విషయాలను గురించి ఆలోచిస్తూ, ఈ దేశము ఎప్పుడూ ఏ రీతిన బాగుపడుతుందా అనుకుంటూ - అయినా మంచికాలము సమీపిస్తున్నది, నేను మూడు నాలుగు సంవత్సరములలో స్వదేశానికి తిరిగి వచ్చి ఆ కష్టాలను తొలగిస్తాననుకొంటూ నేనూ నిద్రపోయినాను. రకరకాల కలలు వచ్చినవి. కొంత సేపటికి మెలకువ వచ్చింది.

అవరాసం = ఒళ్ళు
వితంతువు = భర్త చనిపోయిన స్త్రీ
దుర్భరం = భరించలేని

నేను లఘుశంకకు వెళ్ళవలసి వచ్చింది. ఎక్కడికి వెళ్ళడానికి, ఏమి చెయ్యడానికి తోచింది కాదు. ఒక్కమాటు రైలు ఆగితే బాగుండును. దిగి వెళ్లిరావచ్చు ననుకొన్నాను.

లఘుశంక = మూత్రవిసర్జన

గొలుసులాగుదామా అనుకొని, ఏభైరూపాయలు జరిమానా మాట జ్ఞాపకం వచ్చి తిన్నగా కిటికీ దగ్గరికి వెళ్ళి రైలు ఒక్కమాటు ఆపమని గార్డుగారిని కేకవేశాను. నా కేక ఎవళ్ళకీ వినపడలేదు. కడుపు ఉబ్బుకు వస్తోంది. ఏమీ తోచిందికాదు.

అక్కడ కూర్చున్న పెద్దమనిషి నొకాయనను పలకరించి, నా అవస్థ చెప్పి 'ఇలా కేక వేశాను ఎవళ్లూ పలకలేదు, ఎలాగు' అని అడిగాను. ఆయన నవ్వి 'అబ్బాయి, పిచ్చి వెర్రివాడివలె వున్నావు. మనకు కావలసివచ్చిన చోటల్లా రైలాపరు ఇక్కడే గది ఉంది. ఒకటికి వెళ్ళవలసి వచ్చినా, రెంటికి వెళ్ళవలసి వచ్చినా ఆ గదిలోనికి వెళ్లవచ్చునని' చెప్పి గది చూపించాడు.

వెళ్ళి వచ్చి కూర్చుని కాస్సేపు కునికిపాట్లు పడే సరికి తెల్లవారింది. చక్కగా రైలు ప్రతి స్టేషనులోనూ ఆగడమూ, ఎక్కే జనానికి దిగే జనానికి తగిన సౌకర్యము, రైలులో కూర్చున్న వాళ్ళు మళ్ళీ దిగనక్కరలేకుండా అందులోనే పాయకానా, ప్రతి స్టేషనులోనూ జనానికి అత్యవసరమైన పదార్థాలన్నీ అమ్మ రావడమూ, అన్ని ఏర్పాట్లూ బహుబాగున్నవనుకున్నాను. అందుకనే ఇంగ్లీషువాళ్ళు అంత గొప్పవాళ్ళయినారనిపించింది.

ఇలా ఉండగా ఉదయము తొమ్మిది గంటలయ్యే సరికి 'బేసిన్ ట్రిప్టి' అనే స్టేషను వచ్చింది. నేను స్టేషనులో దిగే జనాన్ని చూస్తూ నిలబడ్డాను. ఒకాయన నల్లదొర నాదగ్గరికి

వచ్చి టిక్కెట్టు ఇమ్మన్నాడు. ఇచ్చాను. చూచి మాట్లాడకుండా జేబులో వేసుకున్నాడు. ఇదేమిటిరా టిక్కట్టు తీసుకుపోతున్నాడు. ఏమన్నా గట్టిగా అడగడానికైనా - నల్లగా ఉన్నా దొర కూడాను! నా సంగతి ఏమికాను! ఎలాగని హడలిపోయి వాడి వెంబడిబడ్డాను. నా టిక్కట్టు నాకిమ్మని ప్రాధేయపడాను. వాడు నన్ను కోపముతో పొమ్మన్నాడు. వాడు పొమ్మన్నంత మాత్రాన ఎంత అభిమానముగా ఉన్నా ఎలా పోను. టిక్కట్టు వాడి చేతిలో చిక్కుపడి పోయింది. అందుకని అభిమానము చంపుకొని వాడిని వెంబడించాను. అఖరుకు రైలు కదిలే వేళయింది. ఇంకొక నలుగురైదుగురు నల్లదొరలు చేరారు. దయచేసి నా టిక్కెట్టు ఇప్పించండి' అన్నాను.

హడలిపోవు = భయపడు

ప్రాధేయపడు = వేడుకొను

అభిమానము = ప్రేమ

"Get away man, you seem to be a fool" అన్నాడు.

'అయ్యా నా టిక్కెట్టు యిప్పించి మీరెన్ని తిట్టినా పడతాను. నా టిక్కెట్టు యివ్వరు. పైగా తిడతారేమండీ' అన్నాను ఒళ్ళుమండి. రైలు కూసింది. "Get in man. You have no bloody fear. Nobody will ask you" అని నన్ను రైలులోకి తోశాడు.

రైలు కదిలింది. ఏమి చెయ్యడానికి గత్యంతరము తోచలేదు. స్టేషనులో ఆ దొరలంతా కడుపు పట్టుకొని నవ్వుకుంటున్నారు. నేను దిగుదామని ప్రయత్నం చేశాను. నావక్క నున్నాయన నన్ను ఆపి, ఏమిటి సంగతి అని అడిగాడు.

గత్యంతరం = మరోదారి

అయనతోటి చెప్పాను, ఇలా టిక్కెట్టు తీసుకుపోయి ఇవ్వలేదని. అప్పుడాయన నవ్వి, వచ్చే స్టేషనే చెన్నపట్నము, అక్కడే అంతా దిగిపోవడం. అందుకని అక్కడ కంగారుగా వుంటుందని. టిక్కట్లన్నీ ఇక్కడే వసూలు చేస్తారు. నీకే భయము లేదని అభయమిచ్చాడు. సరే ఎటుపోయి ఎటువచ్చినా, అందరి దగ్గిరా కూడా టిక్కెట్లు పుచ్చుకున్నారని చెప్పారు గనుక వారికి లేనిభయము నాకెందుకని ధైర్యము తెచ్చుకుని కూర్చున్నాను. ఇంతలోనే చెన్నపట్నము చేరాము.

చెన్నపట్నము = చెన్నై నగరం
అభయం = హామీ.

## పాఠగత ప్రశ్నలు-1

కింది ప్రశ్నలకు నాలుగేసి సమాధానాలున్నాయి. సరియైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. పార్వతీశం దృష్టిలో దేశాటనము చేయుట ( )

అ) శ్రేయస్కారమైనది ఆ)ఖర్చుతోకూడినది ఇ)అలసట కల్గించేది ఈ)హానికరమైనది

2. పార్వతీశం తన ఒన్న సీనారేకు పెట్టెకు వేయించిన రంగు ( )

అ)నలుపురంగు ఆ)మల్లెపూవు రంగు ఇ)బంతిపూవు రంగు ఈ)మందారపూవురంగు

3. పార్వతీశానికి నర్సాపురం రైల్వేస్టేషన్‌లో పెద్దమనిషి హితోపదేశం చేసినవిధం ( )

అ)హాస్యంగా ఆ)నిమ్మళంగా ఇ)భయంగా ఈ)త్వరగా

4. స్టేషను మాస్టరు మొహాన్ని పార్వతీశం పోల్చిన విధం ( )
అ) ఉలి ఆడని తిరగలిరాయితో ఆ)నల్లని బండరాయితో
ఇ)ఉలి ఆడిన తిరగలిరాయితో ఈ)రోకలితో

5. పార్వతీశాన్ని చూసి రైలులోని వాళ్ళునవ్విన తీరు ( )
అ)కాళ్ళుచేతులు కదుపుతూ ఆ)మాడుపగిలేట్లు
ఇ)ముఖం ముడుచుకుపోయేట్లు ఈ)కడుపు చెక్కలయ్యేట్లు

**జవాబులు :** 1-అ, 2-అ, 3-అ, 4-ఇ, 5-ఈ.

## 2

రైలు ఆగీ ఆగడముతో వందమంది కూలీలు సామాను ఏమన్నా ఉంధా అంటూ రైలులోకి వచ్చిపడ్డారు. పెట్టె నెత్తిన బెట్టుకొని నేనూ దిగాను. నా చుట్టూ ఇరవైమంది కూలీలు చేరి, నేను తీసుకువస్తానంటే నేను తీసుకువస్తానని నా నెత్తిమీదివి లాక్కుని వాళ్ళలో వాళ్ళు దెబ్బలాడుకుని, ఆఖరుకు ఒకడా సామాను పుచ్చుకొని పరుగెత్తాడు. సామాను తీసుకొని పారిపోతాడేమోనని గబగబా పరుగెత్తి వాడినందుకున్నాను. ఆగమంటే ఆగడు. యెంత ఇవ్వాలంటే మాట్లాడడు. తిన్నగా బండ్ల దగ్గరికి తీసుకువెళ్ళి దింపాడు.

ఒక పాతిక మంది బండ్లవాళ్ళు నాచుట్టూ మూగారు. 'ఎక్కడ పోవాలె సామీ! రండిమీ, నేనుదా జల్దీగా కొంచుపోతా'నంటూ రెక్కపట్టుకులాగేవాళ్ళు, సామాను లాక్కుపోయేవాళ్ళూను. ఎక్కడికి వెళ్ళడానికీ తోచదు. నేనెవళ్ళను ఎరుగను. పోనీ ఏ హోటలుకైనా వెడదామూ అంటే హోటలు పేరుగాని, వీధి పేరుగాని తెలియదు. ముందు వీళ్ళ గోల వదిలితే నయమని, 'నేనెక్కడికీ వెళ్లను, నాకు బండి అక్కరలేదని' నా పెట్టె మీద కూర్చున్నాను. అయినా కానీ నాకెలాగూ బండి కావాలని వాళ్ళూహించినట్లున్నారు. వాళ్ళు మట్టుకు నన్ను విడిచిపోలేదు. 'ఎందుకు సామీ అంత కోపము చేస్తావు. మీ యిష్టము వచ్చిన బండిదా చేసుకొని పొండిమీ. ఈ ఎండలో ఎష్టదా పోతావు, మేము భద్రముగా కొంచుపోతాము సామీ, అని అక్కడే నిలబడ్డారు. సామాను మోసుకువచ్చినవాడు కూలి ఇమ్మని తొందరపెట్టేడు.

జల్దీగా = త్వరగా
కొంచుపోతా = తీసుకొని వెళ్తా
గోల = అల్లరి
నయము = మంచిది
సామీ = స్వామీ
ఎష్టదా = ఏవిధంగా
భద్రము = క్షేమం

'ఏమి యివ్వాలి?'

'ఏమి సామీ, మీరు నన్నడుగుతారే, మీకు తెలియదా?'

'నాకు తెలియదన్నాను'

'ఏమి సామీ తమాషా చేస్తారు ఇచ్చేయండి పోవాలి.'

అర్ధణా అణా యిస్తే బాగుండదని రెండు అణాలు తీసి పుచ్చుకోమన్నాను. నాకేసి ఒకమాటు, డబ్బులకేసి ఒక మాటు చూచి వాడు...

ముష్టివాడు = బిచ్చగాడు

'ఏమి సామీ, ఏమది, నేను ముష్టివాడనుకొంటివ ఏమీ? బిచ్చము వేసినట్లు రెండు అణాద తీసుకోమంటువే?' అన్నాడు.

నిర్ఘాంతపోయి = ఆశ్చర్యపడి

నేను నిర్ఘాంతపోయి 'పోనీ అని ఎక్కువ యిస్తే ముష్టి అంటాడేమిటీ? ఈ ఊళ్ళో ముష్టి వాళ్ళకి అంతా బేడాలూ పావలాలూ యిస్తారా ఏమిటి చెపుమా' అనుకుని.

'మరి అయితే ఎంత యిమ్మంటావు?' అన్నాను.

'ఒక రూపాయ'

దర్జా = షోకు

నా గుండె బద్దలైంది; సరే తీసుకుపొమ్మని ఇంకో రెండు అణాలు తీసి చేతిలో పెట్టాను, వాడది నా మీదికి గిరవాటు వేసి రూపాయకు ఒక దమ్మిడీ తక్కువైనా పుచ్చుకోనన్నాడు. పుచ్చుకోకపోతే మానివెయ్యమన్నాను. అంత దర్జాకు పోయినవాడు పుచ్చుకోకుండా పోతాడేమో ననుకున్నాను. పోలేదు. నన్ను తిట్టటము అరంభించాడు. చుట్టూ నిలబడ్డ బండివాళ్ళు తీర్పు తీర్చడము మొదలుపెట్టారు. సరే వీడితో పేచి ఎందుకని యింకొక పావలా కూడా యిచ్చాను. ముందు అది కూడా పుచ్చుకోనని నన్ను, నా మొహాన్నీ, నా ముక్కునూ, నా మూతినీ, నా ధర్మగుణాన్నీ, తక్కిన ఆంధ్రులనీ, ఆంధ్రదేశాన్నీ కలిపి ఏకంగా తిట్టి ఆ అర్ధరూపాయి తీసుకొని చక్కా పోయినాడు.

ఒక దరిద్రము వదిలింది కదా అని సంతోషించాను. ఇంక వూళ్ళోకి వెళ్ళడము సంగతి ఎలాగా అనుకున్నాను. బండ్లవాళ్ళు ఇంకా కొంతమంది చుట్టూ నిలబడ్డారు. 'ఈ ఊళ్ళో బస చేయడానికి వీలుగా ఏదైనా హోటలైనా, సత్రమైనా ఉందా' అన్నాను వాళ్ళతో

కిట్టనే = దగ్గర్లోనే

'ఉంది సామీ, కిట్టనే రామసామి మొదలి సత్రము ఉంది సామి'

'అక్కడ గదులూ అవీ ఉంటవా, స్నానానికి దానికి వీలుగా ఉంటుందా?'

'అంత ఉండును సామీ, నిండా సౌక్యముగా ఉండును సామీ.'

సౌక్యము = సుఖం

'మరి భోజనం సంగతి ఏలాగు?'

'దుడ్డు తీసుకుని అక్కడే వేస్తురు'

దుడ్డు = ధనం, రూపాయలు

భోజనం సంగతి అడిగితే దుడ్డు తీసుకుని వేస్తానంటాడేమిటా? అనుకొని, 'అది కాదు భోజన హోటలు కూడా సత్రానికి దగ్గరలో వుందా?' అన్నాను.

'అదిదా సామి చెప్పితిని. సత్రములోదా అన్నము కూడా వేస్తురు. దుడ్డు మాత్రమే తీసుకొందురు.'

అని అభినయరూపంగా వ్యాఖ్యానము చేసి నాబోటి అజ్ఞానులకు అర్థమయ్యేటట్టు చెప్పాడు. అయితే బండికేమి యివ్వాలన్నాను.

అభినయం = నటించు

'మూడు రూపాయ'

'ఇక్కడికెంత దూరము ఉంటుంది?'

'రెండు మైలు సుమారు ఉండును.'

'అయితే రెండు మైళ్లకి మూడు రూపాయలెవరిస్తారు? నేనివ్వను'

'మీ దయసామీ, మా మామూలు మేము చెప్పాము. నీవేమి ఇస్తావో చెప్పు'

'ఒక్క రూపాయి ఇస్తా'

'ఏమి సామీ, అట్లా చెపుతారు. ఇది నాటుపురమనుకొంటివా, నాటుబండి అనుకొంటివా. సారూ సామీ, అది కుదరెబండి. గుఱ్ఱము సూస్తివా నిండు జానాపోను.'

నాటుపురం = పల్లెటూరు
కుదరెబండి = గుర్రబ్బండి

ఇంకా మనకు బోలెడు పని ఉంది, పోనీ త్వరగా పోదామని ఇంకో అర్ధరూపాయి ఎక్కువిస్తానన్నాను.

'ఏమి సామీ, ఒక్కపెట్టి రైలులో నుంచి ఇక్కడ పెట్టేందుకే అర్ధరూపాయి యిస్తివే? రెండు మైలుదా పోవాలె. నేనూ గుఱ్ఱమూ బతకాలె. ఎట్లా సామీ! ఊ. మీతో బేరమెందుకు సామీ, మీకు తెలియదా, రెండు రూపాయి ఇచ్చెయ్యండి, ఎక్కండి'.

నేను ఇవ్వనందామనుకొంటూ ఉంటేనే పెట్టి బండిలోపెట్టి నన్నెక్కమన్నాడు. వాడు చెప్పింది సబబుగానే ఉందని ఆలోచించి, మాట్లాడకుండా బండి ఎక్కాను. ఎక్కగానే తక్కిన బండ్ల వాళ్లంతా రూపాయిన్నరకే బండ్లు కడతామన్నారు. వీడు మోసము చేశాడు. పోనీ దిగుదామా అనుకొంటూ ఉంటే వాళ్లందరినీ తిడుతూ వాళ్లనెప్పుడూ నమ్మవద్దని నాకు హితోపదేశము చేస్తూ నా బండివాడు గబగబ బండి తోలాడు. తోవ పొడుక్కీ కష్టము చాలదని ఆ రోజున ఉదయమునుంచీ బేరములేకపోవడాన్నుంచి, తక్కినవాళ్ళు కట్టివేస్తారేమోనని అదుర్దా కొద్దీ కట్టాననీ కష్టమాలోచించి ఇమ్మనీ ప్రాధేయపడుతూ, పది నిమిషాల్లో సత్రము దగ్గర దింపాడు.

అదుర్దా = బాధతోకూడిన తొందర
ప్రాధేయపడు = బతిమిలాడు

అప్పుడే రెండు మైళ్ళు వచ్చామా అనుకుంటూ, అయినా పట్నవాసములో దూరము అట్టే తెలియదని సమాధానము చెప్పుకొని, గుఱ్ఱము బహుత్వరలో వచ్చిందని సంతోషించి బండి వాడికి రెండుంబేడ ఇచ్చి వేశాను. ఇంకో బేడ యిమ్మని చాలా సేపు బతిమాలి, కోపపడి, తిట్టి చక్కాపోయినాడు.

బహుత్వర = చాలాతొందర

సత్రములో జనము కిటకిటలాడుతున్నారు. ఇంత మంది పొరుగూరు ఒకేమిక్కడి

కెందుకు వచ్చారా అనుకున్నాను. లోపలికి వెళ్లాను. గూడకట్టు కట్టుకుని అది మోకాలుపైకి మణిచి, జుట్టు కొప్పెట్టుకుని, నెత్తిమీద నుంచి చమురు, మొహము మీదికి కారుతూ, నల్లగా లావుగా శిలావిగ్రహములాగా ఒక మనిషి కనపడ్డాడు. కాళ్ళు ఎడముగా పెట్టుకుని నిలబడి నాకేసి ఎగాదిగా చూసి 'ఎన్నా వేణుం' అన్నాడు.

ఎన్నావేణుం (తమిళం) = ఏం కావాలి

'మీరన్నదేమిటో నాకు తెలియదు, కాని నాకొకగది కావాలి ముందు.

'ఓ అష్టనా! నీవు ఎవరు? మీది యా వూరు? ఎన్ని దినాలుండబోతావు? ఎక్కడ పోతావు? ఈ వూరెందు కొచ్చావు?' అని ఆరంభించాడు.

అష్టనా = అలానా

'మేము బ్రాహ్మణులము. ఇక తక్కిన సంగతంతా మీకెందుకూ? గది వుంటే ఇవ్వండి. మీకు తెలియకపోతే ఎవరిని అడగాలో చెప్పండి'.

'నిండా గట్టివాడుగా వున్నావే! ఎన్ని దినములుండేది చెప్పకపోతే ఎష్టగా గది యిస్తును? మూడు దినాలు కంటే వుండేదానికి లేదు'.

'నేను మూడు రోజులు కూడా ఉండను. మళ్ళీ ఈ రోజు సాయంత్రమో రేపో వెళ్లిపోతాను.'

అయితే సరే. ఈ గదిలో ఉండవచ్చు' అని ఒక గది చూపించాడు.

నేనా గదిలో ప్రవేశించి సామానక్కడ భద్రపరచుకొని బయటికి వచ్చి స్నానం చేసి పట్టుబట్ట కట్టుకొని మొహాన్ని బొట్టుపెట్టుకొని చెంబు తీసుకొని భోజనాల సావిడిలోకి వచ్చాను. అక్కడంతా చొక్కాలతోటీ, కోట్లతోటీ భోజనాలు చేస్తున్నారు. కొందరు వడ్డించేవాళ్లు కూడా బనియన్ తొడుక్కుని వడ్డిస్తున్నారు. ఈ అనాచారమంతా చూసి అక్కడ భోజనము చెయ్యబుద్ధి అయింది కాదు. అయినా గత్యంతరము లేక ఖాళీగా ఉన్న విస్తరి దగ్గరికి వెళ్ళి కూర్చున్నాను. భోజనము చేస్తున్నవాళ్ళూ, వడ్డించే వాళ్ళు కూడా నన్ను చూసి లోపల నవ్వుకోడము మొదలు పెట్టారు. వాళ్ళతోటి మనకెందుకని యథావిధిగా పరిషించి భోజనానికి కూర్చున్నాను.

అనాచారం = ఆచారం కానిది
గత్యంతరము = వేరేదారి, వేరే ఉపాయం
యథావిధి = ఎప్పటివలె
పరిషించు = చేతితో నీళ్ళు అన్నంపై చల్లు

ఇంకా వడ్డన అవుతుండగానే నా పంక్తిని కూర్చున్న అరవవాళ్లు కూరముక్కలు వట్టి నోటినే తినివెయ్యడము మొదలుపెట్టారు. వడ్డనఅయ్యీ అవడముతోటే గబాగబా నెయ్యి, మనిషికి రెండు గరిటెల చొప్పున ఒకాయన వడ్డించుకు వెళ్ళాడు. నా పక్కని కూర్చున్న అరవవాళ్ళు కొంత మంది చెయ్యిపట్టి ఆ నెయ్యి దాహము పుచ్చుకున్నారు. ఏమిటా ఇలా పుచ్చుకుంటున్నారనుకొన్నాను. కొందరు ఒక ముద్దలో వేసుకొని ఆ వట్టి నెయ్యి అన్నమూ తిన్నారు! నేనూ వేయించుకొన్నాను. నెయ్యి పాడువాసన. ఈ నెయ్యే తాగుతున్నారు మొగము వాచినట్లు; అప్పుడు కాచిన ఇంటి నెయ్యి లభ్యమయితే వీళ్ళు చెంబులతోటి మంచినీళ్ళవలె దాహము పుచ్చుకుంటారు కాబోలుననుకున్నాను.

దాహం = దప్పిక
లభ్యం = దొరుకు
శుభ్రము = స్వచ్ఛము

నేతి వడ్డన అవుతుండగానే ఇంకొకాయన పులుసు తీసుకువచ్చాడు. ప్రతివాళ్ళూ, ఒక

పప్పు కలపుకోడము లేదు. కూర కలుపుకోడము లేదు. పచ్చడీ కలుపుకోడము లేదు; ఏమీ లేదు. ముందుగా పులుసు పోసుకున్నారు. అందులో పప్పు కలుపుకున్నారు. నెయ్యి లేకుండా వట్టి అన్నము తింటూ అందులోనే కూరా, పచ్చడీ నంజుకున్నారు. ఏమిటీ అడివి తిండి? పాపము, వీళ్ళు తిండి తినడము కూడా ఎరగరే అని జాలిపడ్డాను. నేను శుభ్రముగా పప్పు కలుపుకున్నాను; పులుసు వడ్డనేసరికి అంతా తెల్లబోయి నాకేసి చూశారు. కాకులకు కోకిలరూపు చాలా అందవికారముగానూ, కంఠము కఠోరముగానూ ఉంటుండట. అలాగే ఈ అరవాళ్ళ కళ్ళకి నేను వట్టి అనాగరికుడుగా కనబడ్డాను. ఆశ్చర్యమేమిటి? పిచ్చివాడికి ప్రపంచమంతా పిచ్చిగ కనపడుతుంది.

*కఠోరము = కఠినము*
*అనాగరికుడు = నాగరికత తెలియనివాడు*

తరువాత నేను కూర కలుపుకున్నాను. కలుపుకుని నెయ్యి తీసుకురమ్మన్నాను. ఏ కుళ్ళు నెయ్యి అయినా వేసుకోవడము తప్పుతుంది గనకనా! తీనుకువచ్చి 'అది ఎక్స్‌ట్రా సార్!' అన్నాడు.

'ఈ నెయ్యి'

'ఎక్స్ట్రా, ఏమిటీ నీ పిండాకూడు!'

'ఇప్పుడు మళ్ళీ వేసుకుంటిరే ఒక స్పూన్, అది ఒక కాలణా అవును సార్?'

'అయితే ఏమంటావు?'

'వేసేదా సార్?'

'నెయ్యి మరి వెయ్యడానికి కాకపోతే నీ సౌందర్యాతిశయము చూసి ఆనందించడానికి పిలిచాననుకున్నావా? 'నేనన్నది వాడికి పూర్తిగా అర్థము కాలేదు. పాపము కొంచెము నవ్వుకుని, 'ఏమి సార్, అష్టా గేలిచేస్తారు?' అన్నాడు.

*సౌందర్యాతిశయం = మిక్కిలి అందం*
*అష్టా = ఆవిధంగా*

తన్నేదో స్తోత్రము చేశాననుకున్నాడు కాబోలు పాపము, వెనుకటికి ఒక డిప్టీ కలక్టరుగారు ఒక అమాయకపు కరణాన్ని ఏదో సందర్భంలో, నువ్వు వట్టి బుద్ధిహీనుడులాగా ఉన్నావే అన్నారట. ఆ కరణము తన్నేదో మెచ్చుకుంటున్నారనుకుని 'నిత్తం మహాప్రభో', ఏలినవారి కటాక్షము! తమ బోటి పెద్దలందరిచేతా అలాగే అనిపించుకుంటున్నా' అన్నాడట. అలాగ్గా ఉంది ఈ వడ్డనవాడి సంగతి.

*స్తోత్రము = స్తుతి*
*కటాక్షము = దయ*

తక్కినవాళ్ళంతా పులుసూ అన్నమూ తినగానే చారు వడ్డించుకున్నారు. నాకు ఊరికే నవ్వు వచ్చింది వాళ్ళ తిండి వరస చూసి. పులుసో చారో, ఏదో ఒకటి కాని, రెండూ ఏమిటి వీళ్ళ తలకాయనుకొన్నాను. సరే! వీ శ్లైలా తింటే నాకెందుకని త్వరగా రెండు మెతుకులు నోట్లో వేసుకుని లేచి వచ్చాను. అక్కడ వరసంతా చూస్తే భోజనం చేసినట్లే లేదు నాకు అంతా అనాచారమే. అన్నము చేత్తోటే నేయి, మజ్జిగలు ముట్టుకోడము. ఆ చేత్తోటే మంచినీళ్ళు ఇవ్వడము. చేతులు కడుక్కునే చోటంతా మెతుకులమయము, అంతా అనాచారముగా

ఉంటారు; వీళ్ళ కవహ్యాము ఎలా లేదా అనుకున్నాను.

*విశ్రమించు = విశ్రాంతి తీసుకొను*

భోజనము చేసి వాగదికి వచ్చి కాస్సేపు విశ్రమించి చొక్కాతొడుక్కొని ఊళ్ళోకి బయలుదేరాను. నాకు జుట్టుముడీ, గిరజాలూ ఉండేవి. తీసివేయించి దొరటోపి ఒకటి కొనుక్కొని తరువాత రైలు సంగతి కనుక్కొని వద్దామని ఉద్దేశం.

వీధిలోకి రాగానే నడిరోడ్డు మీద ఇంజన్ లేకుండా రైళ్ళు పరుగెడుతున్నవి. పొద్దున బండివాడిని అవేమిటని అడిగితే ట్రాంకార్లు అని చెప్పాడు. వాట్లకు స్టేషనులూ అవీ అక్కరలేదట. ఎక్కడ పడితే అక్కడ ఆగడమేను. ఈ ఏర్పాటు చాలా బాగుందనుకున్నాను.

అక్కడొక పెద్ద మనిషిని పిలిచి 'మంచి షాపు లెక్కడుంటా'యన్నాను. మౌంటురోడ్డులో వుంటాయన్నాడు. 'అయితే అక్కడికి వెళ్ళడమెలాగ' అన్నాను. 'అక్కడ ట్రాము యెక్కితే నేరుగా వూడ్చు'నన్నాడు. ఇలా మాట్లాడుతుండగానే ట్రాము కారొకటి వచ్చింది. దానిమీద రాయపురమని వ్రాసి వుంది. అక్కడ ఆగకుండా అది వెళ్లిపోతున్నది. అయ్యో పోతున్నదే అని అదుర్దాకొద్దీ నాతో మాట్లాడుతున్నాయన మాట పూర్తిగా వినిపించుకోకుండానే, 'ఆపండి, ఆపండి' అని కేకలు వేస్తూ పరుగెత్తాను. బండి కొంతదూరాన ఆగింది. సరే నా కేక వినపడి ఆపారుగదా, ఎక్కేదాకా ఆగుతుందనుకుని పరుగు కొంచెము తగ్గించాను. బండి మళ్ళీ బయలుదేరింది. 'ఆపండోయ్' అని మళ్ళీ కేకలు వేస్తూ పరుగెత్తాను. ఓ మాటు ఆగినట్టే ఆగడము, మళ్ళీ పరుగెత్తడము. ఈలాగ సుమారు మైలు పరుగెత్తి ఆఖరుకు ఎలాగైతేనేమి అందుకున్నాను. ఎక్కి ఒక్క క్షణము అయాసము తీర్చుకునే లోపలనే ఏ రంగో కూడా తెలియని అలుకుగుడ్డలాంటి కోటూ, యిజారూ, తొడుక్కొని జుట్టు ముడిమీద టోపీ పెట్టుకుని, మళ్ళో తోలునంచి ఒకటి తగిలించుకుని 'టికాయట్ సర టికాయట్ సార్, యెక్కడ పోవాలా' అని ఒకడు వచ్చాడు. ఒక పావలా అతని చేతిలో పెట్టి మౌంట్ రోడ్డన్నాను. ఏందయ్యా, యిందుకా యింతదూరము పోడివస్తివి ? నిండా గట్టివాడు యెందుకయ్యా. దిగు దిగు జల్ది బండి వస్తుంది. అందులో పోవాలయ్యా అన్నాడు. అంటుండగానే యెదురుగా ట్రాముకారు యింకొకటి వచ్చింది. అది తప్పిపోకుండా అందుకుందాము; యిప్పటికే చాలా అలస్యమైందని బండి అప్తే త్వరగా పోవడము లేదు కదా అనీ టిక్కెట్టు యిచ్చే అతను ఆగమంటున్నా వినక పిందకురికాను. వురకడములో మొహము బద్దలయ్యేటట్టు ముందుకి పడ్డాను. ట్రాముకారు ఆపి వాళ్ళువచ్చి లేవదీసి అంత తొందరపడి దిగినందుకు నాలుగు చీవాట్లు వేసి వాళ్ళదారిన వాళ్ళు చక్కా పోయినారు. వీధిలోకి వచ్చేటప్పుడు, ఆ పొద్దుటి ఆ నల్లటి అరవాయన యెదురుగుండావచ్చాడు. అందుకనే యిలాటి అవస్థలు వచ్చినాయి అనుకున్నాను.

*పోడివచ్చు = పరుగెత్తి వచ్చు*

*అవస్థ = కష్టం*

ఇవ్వాళ మరి ట్రాముకారు ఎక్కకూడదనుకొని నిమ్మళంగా బండి ఏదైనా చేసుకువెళితే సావకాశంగా అన్నీ చూస్తూ వెళ్ళవచ్చుననుకుని ఒంటెద్దుబండి ఒకటి కుదుర్చుకుని బయలు దేరాను.

చెన్నపట్నము మొత్తము మీద చాలా పెద్ద ఊరూ, అందమైన ఊరూను. ఆ రోడ్ల వైశాల్యము, షాపుల సౌందర్యము, అంతా చూసి చాలా సంతోషించాను. ఓహో ఎంత పట్టణమనుకున్నాను, ఇంగ్లండులో ఇంత గొప్ప పట్టణాలుంటాయా? లండనింతకంటే పెద్దదా? చిన్నదా? అని ఆలోచించాను. అయినా పెద్దదెలా అవుతుంది ? ఇంగ్లండంతా చిన్న ద్వీపము కదా, ఇంగ్లండంతా కలిసి చెన్నపట్నమంత ఉంటుందేమో అని ఇలా తర్కించుకుంటూ నిమ్మళంగా బండిలో వూగిసలాడుతూ వెడుతుండగా ఒకచోట 'పేరిజియన్ హేర్ కటింగ్ సెలూన్' అని కనపడ్డది. పుట్టు వెంట్రుకలు తీయించుకోవలసిన అవసరం వుంది కదా అనుకుని బండి ఆపమని దిగాను. దిగి గుమ్మము దగ్గిర నిలుచుని లోపలికి తొంగిచూశాను. కాళ్ళు ముందుకు సాగలేదు. గుండెలు గలగలా కొట్టుకోడమారంభించినయి. ఇదివరకెప్పుడూ, నేను భోజనానంతరము చేయించుకోలేదు. నేటికది సంప్రాప్తమయింది. పైగా ఈ బట్టలతోటి చేయించుకోడము, స్నానమైనా చేయకుండా అన్నీ ముట్టుకోడము. ఇదంతా, మనసుకు చాలా కష్టముగా తోచింది. ఏమి చెయ్యను. తప్పుతుందా, ఇదంతా ఊరికే తుంటరితనము కోసము కాదుకదా, దేశోపకారము కోసము కదా యింత తలపెట్టింది. ఇటువంటి కష్టములెన్ని లేకుండా కార్యసాధన అవుతుందా అని మనసుకు సమాధానము చెప్పుకున్నాను.

లోపలికి తొంగిచూస్తే నాకు బహు ఆశ్చర్యము వేసింది. గదంతా పరిశుభ్రముగా అద్దములాగా ఉంది. పైన ఎలక్ట్రిక్ దీపాలు, గోడలోకమర్చిన తెల్లని పెద్ద పింగాణీ గిన్నెలూ, వాట్లలో చిన్న కుళాయిలు, వాట్ల పైన నిలువుటద్దాలు, వాట్లముందు నుంచి పరుపులు కుర్చీలూ వున్నాయి. గుమ్మము దగ్గిర ఒకాయన కుర్చీవేసుకుని మేజామీద ఏదో వ్రాసుకుంటూ కూర్చున్నాడు. ఒక పెద్ద బీరువా నిండా ఏవో సీసాలు చిన్న అట్ట పెట్టెలూ, రకరకాలు కనబడ్డాయి. వీధి గుమ్మానికెదురుగుండా గోడకొక చక్కని రంగుల అద్దకపు గుడ్డతెర కట్టివుంది ఒక గోడని బట్టలు తగిలించుకునే వంకెలున్నవి. నాకిదంతా చూసేసరికి సెలూన్ కాదా అనే సందేహము తోచింది. పొరపాటున ఏదైనా ఆఫీసులోకి రాలేదు కదా అనుకున్నాను. లేకపోతే ఇది ఏదో పెద్ద ముందులషాపై వుండవచ్చు. అయితే పైన బల్ల అలా కట్టడానికి కారణమేమిటి చెప్మా అనుకొని ఒకవేళ మేడమీద ఉందేమో అసలు సెలూన్ అనుకుని మళ్ళీ వాకిట్లో వున్న బల్లకేసి చూశాను. చూస్తే మేడమీదేమీ కనిపించలేదు. ఆ బల్ల దీనికి సంబంధించినట్లే తోచింది. ఇది క్షౌరశాల అవునా కాదా అని అక్కడ కూర్చున్న మనిషిని అడిగి తెలుసుకుందామని అనుకుంటూ వుంటే నా అవస్థ గ్రహించి గాబోలును అతనే నన్ను పలకరించాడు.

వాకింగ్లీషు రాదనుకున్నాడు కాబోలు. అరవాన్ని మాట్లాడాడు. నాకరవము రాదన్నాను. 'ఓ రాదా; తెలుగువాడా మీరు. రండి ఏం కావాలా? షేవ్ కావాల్నా? ఎందుకిక్కడనే నిలు. స్తారు? లోనరండిమీ అన్నాడు.

సౌందర్యం = అందం
గుమ్మము = దర్వాజా
భోజనానంతరం = భోజనం తర్వాత
సంప్రాప్తం = లభించు

బీరువా = అలమారా
గుడ్డతెర = పరదా
పొరపాటు = తప్పు
సందేహం = అనుమానం

అవస్థ = ఇబ్బంది
పలుకరించు = మాట్లాడు

దాని తోటి అది క్షౌరశాలే అని నిశ్చయపరుచుకుని ఆశ్చర్యపోతూ నా కాళ్ళుమట్టి అంటుకుని నేలమురికి అవుతుందేమోనని భయపడుతూ లోపలికి వెళ్ళి నిలబడ్డాను. 'కూర్చోండి' అని ఒక అద్దం ఎదురున్న కుర్చీకేసి చూపించాడు. హడలిపోతూ దాని మీద కూర్చున్నాను.

అధీనము = స్వాధీనము

ఇంతలోకే గోడనున్న తెరవెనకాల నుంచి శుభ్రమైన బట్ట కట్టుకొని కోటు తొడుక్కున్న మనిషి ఒకడు వచ్చాడు. వచ్చి ఒక సబ్బు తీసుకుని ఒక కుంచె తీసుకుని నన్ను కుర్చీ వెనక్కు జార్లపడమని నా మెడకొక తెల్లని ఇస్త్రీ గుడ్డ కట్టి, ఆ కుంచెతోటి సబ్బు నా గడ్డానికి రాయడము మొదలుపెట్టాడు. ఇలా యెందుకు రాస్తాడా అని ఆశ్చర్యపోతూ, అయినా ఏం జరుగుతుందో చూద్దాము, అడగడ మెందుకని లోపల ఒక దణ్ణము పెట్టుకుని వాడి అధీనములో విడిచిపెట్టాను.

చిత్తము = ఇష్టము

దళసరి = మందం

వాడి చిత్తము వచ్చినట్లు సబ్బు నురగ నా ముఖాన్ని అరచేతి దళసరిని పామి, కత్తి తీసుకువచ్చి రాతిమీద నూరకుండానే క్షౌరము చేయడమారంభించాడు. కత్తి నూరకుండా చేస్తావేమి తెగుతుందా అని అడుగుదామనుకుని తెగకపోతే అప్పుడు అడగవచ్చునని ఊరుకున్నాను. అదేమి కత్తోగాని నూరకపోయినా బహు చక్కగా తెగింది. పని చేయించుకున్నట్లే లేదు. సాఫుగా వెళ్ళిపోయింది. అది సబ్బు విశేషమో కత్తి విశేషమో తెలియలేదు.

పక్షము = పదిహేను రోజులకాలం

మా వూళ్ళో ఎప్పుడు పనిచేయించుకొన్నా మా మంగలి పననకాయ చెక్కినట్లు చెక్కేవాడు. ఇటు తిప్పి, అటు తిప్పి నాకు మెడనరము పట్టించకుండాను, నా రక్తము వాడు కళ్ళు చూడకుండానూ, వాడెప్పుడూ విడిచిపెట్టేవాడు కాదు. మళ్ళీ పక్షము దాకా జ్ఞాపకముండేటట్లు చేసేవాడు. అలాంటిది క్షౌరమంత సుఖంగా, ఆ గదికి తగినట్లుంది.

లోపలనుండి పొంగివస్తున్న దుఃఖాన్ని అపుకొని వేడి కన్నీటి బిందువులివతల పడకుండా, కళ్ళు మూసుకుని జుట్టు తీసివెయ్యమన్నాను. చిన్నప్పటి నుంచి ఎంతో జాగ్రత్తగా పోషించిన బారెడు జుట్టూ వాడు గబగబా రెండు కత్తిరింపుల్లో కత్తిరించి వేశాడు. అద్దములో నా ముఖము నాకే కొత్తగా వుంది. కడివెడు దుఃఖమూ దిగమింగి చేష్టలుడిగి అద్దములో చూసుకుంటూ వుంటే, 'షాంపూ జేసేదా సార్' అన్నాడు. అదేమిటో నాకు తెలియలేదు. కాని ఇంతవరకూ వచ్చిన తరువాత ఇక ఏమి చేస్తే ఏమని గుండె రాయి చేసుకుని మొండి బ్రతుకు గనక 'కా' నిమ్మన్నాను.

అరఖు = రసం

నిర్ఘాంతపోవు = ఆశ్చర్యపడు

వాదన = సంభాషణ, వాదులాట

వా మెడచుట్టూ పెద్ద బురఖా కట్టి నా తల పింగాణి గిన్నెలోకి వంచి కుళాయి తిప్పాడు. తల మీదుగా నీళ్ళు పడ్డాయి. తరువాత నెత్తిమీద ఏదో అరఖుపోసి తలరుద్దాడు. ఆ పైన మళ్ళీ తలంతా శుభ్రంగా కడిగి తుడిచి వేసి కొంచెము సువాసన నూనెరాసి తలదువ్వాడు. అమ్మయ్య అనుకుని లేచాను. మొదట నన్నాహ్వానించిన మనిషి ఒక రసీదు నాచేతికిచ్చి మూడు రూపాయలిమ్మన్నాడు. నిర్ఘాంతపోయి బారెడు జుట్టు పుచ్చుకొని పైగా పావలా కాదు, అర్ధాకాదు, మూడు రూపాయలిమ్మంటాడేమిటా అనుకొని ఇక వాడితో వాదనలోకి దిగితే

లాభముండదు, మొదటనే నిర్ణయము చేసుకోవలసిందనుకొని కుక్కిన పేనులాగ మాట్లాడకుండా, మూడు రూపాయలూ వాడి చేతిలో పెట్టి బిక్కమొగము వేసుకొని ఇవతలకు వచ్చాను.

బిక్కమొగము = దీనముఖం

బండిదగ్గరకు వచ్చేటప్పటికి బండివాడు ఆలస్యముచేశానని కోపపడడము మొదలుపెట్టాడు. వాడికేదో ఇంకొక అణో బేడో ఎక్కువిచ్చుకుంటానని చెప్పుకుని మళ్ళీ బండెక్కి 'వైటెవే లెయిడ్'లో అనే పెద్ద షాపు కనబడితే టోపీ కొనుక్కోవచ్చు గదా అని అక్కడ దిగాను. ఆ షాపు పై నుంచి చూసేటప్పటికి నాకు బ్రహ్మానందమైపోయింది. ఆ షాపులో దొరకేసామానుల్నీ ఎంతో ముద్దుగా, అందముగా, అమర్చినట్లు ముందు పెద్ద గాజుతలుపు గోడలా పెట్టేశారు. రోడ్లో పోయేవాళ్లంతా అక్కడ నిలబడి వాళ్ళకే వస్తువు కావాలో చూసుకోవచ్చు. ఏమీ కొనదలుచుకోకపోయినా, ఊరకే గంటల తరబడి నిలబడి వాటికేసి చూడబుద్ధవుతుంది. నాగరికత అంటె దొరలదే కాని మనకేమి ఉంది?

బ్రహ్మానందం = గొప్ప ఆనందం

ఇలా అనుకుంటూ గుమ్మంలో అడుగుపెట్టాను. లోపల కేవలము ఇంద్రభవనమే! ఆ సౌందర్యము వర్ణించటానికి నాబోటి వాడికి శక్యము గాదు. ఎక్కడ చూచినా దొరలూ దొరసానులూ. అమ్మేవాళ్ళు జాతివాళ్ళే, కొనుక్కునేవాళ్ళూ జాతివాళ్ళే. నడవడానికి నేలమీద తివాసులు పరచి ఉన్నాయి. షాపూ పొడూక్కీ సన్నని మేజా ఒకటి ఉంది. అమ్మేవాళ్ళు, అమ్మే సరుకులూ అన్నీ దాని వెనకాల, కొనేవాళ్ళంతా దాని అవతల. చెప్పవద్దూ, ఆ షాపూ ఆ సరుకులు ఆ దొరసానులనీ చూస్తే భయం వేసింది. ఊరకే వెర్రిమొహము వేసుకుని, గుడ్లు ఒప్పచెప్పి, నోరు తెరచుకుని నాలుగుమూలలూ చూస్తూ నిలబడ్డాను. కొంతసేపటికి ఒక ముసలి దొర నా దగ్గరకు వచ్చి 'మీరేమన్నా కొనడానికి వచ్చారా' అన్నాడు. 'అవును ఒక టోపీ కావా'లన్నాను. టోపీలు మేడమీద ఉంటాయి. మీకేం భయములేదన్నాడు.

సౌందర్యము = అందం

శక్యము = సాధ్యం

తివాసులు = ఉన్నిజంపు ఖానాలు

తిన్నగా మేడమీదకి వెళ్ళాను. ఆ అంతస్థంతా ఎక్కడ చూచినా టోపీలే, అనేకరకాలు. ఒకచోట అమ్మేవాడు మొగవాడు. ఇంకొకచోట అమ్మే మనిషి ఆడమనిషి. మొగవాడి దగ్గరికి వెళ్ళి టోపీ ఒకటి కావాలన్నాను 'ఎలాంటి' దన్నాడు. ఎలాంటిదని చెప్పను? చెన్నపట్నంలో అందరికీ సరిపడ్డన్నీ టోపీలున్నాయి. అందులో నాకు ఫలానిది కావాలని చెప్పడానికి తోచ లేదు, చూడగా చూడగా ఆ ఆడమనిషి అమ్మే టోపీలు కొంచెము పెద్దవిగాను, అందముగాను ఉన్నట్లు కనబడ్డాయి. ఆ దొరతో చెప్పాను అక్కడి టోపీ కావాలని, తిన్నగా నన్నా దొరసాని దగ్గరికి తీసుకువెళ్లి, 'ఈయనకు టోపీ కావాలట చూడమన్నాడు' 'ఏ సైజు' అన్నది. ఏంచెప్పడానికి తోచిందికాదు. టోపీకి సైజేమిటనుకున్నాను. నాకే అన్నాను.

వాళ్ళిద్దరూ నవ్వుకున్నారు. నాకు సిగ్గేసింది. 'ఎలాంటి' దన్నదా దొరసాని ఖర్జూరపాకులతో అల్లిన పెద్ద టోపీ ఒకటి చూపించి, అది కావాలన్నాను. అది తీసి నా నెత్తిన ఒకసారి పెట్టి చూసి ఇది సరిపోయింది పుచ్చుకోండని ఆ టోపీ ఒక కాగితపు సంచిలో పెట్టి యిచ్చింది. దాని ఖరీదు ఇచ్చేసి టోపీ పుచ్చుకొని మాట్లాడకుండా తల వంచుకుని చక్కా వచ్చాను. నా వెనకాల ఆ దొరా, దొరసాని ఒకటే నవ్వుకోడము.

కిందికి వచ్చి, మనం స్టీమరుమీద ఉండాలి కదా, గడియారము లేకపోతే టైమెలా తెలుస్తుందని రెండున్నర పెట్టి శుభ్రమైన 'టెంపసు' వాచీ ఒకటి కొన్నాను. స్టీమరు మీద నుంచి మళ్ళీ ఎన్నాళ్ళకు దిగుతామో, పనిచేయించుకోకుండా గెడ్డము పెంచుకుంటే బాగుండదని స్టీమరు మీద మంగలివాళ్లుండరని తోచి, రూపాయి పావలాకి బుల్లి సేఫ్టీరేజరొకటి కొనుక్కొని బయటపడ్డాను.

మూడు గంటలయ్యింది. ఆకలిగా ఉంది. బండివాడికి డబ్బులిచ్చి పంపివేశాను. ఈసారి మట్టుకు వాడాట్టే పేచీ పెట్టలేదు. సమీపంలో ఉన్న కాఫీ హోటలులోకి వెళ్ళాను. నేను చాలా కాలము పట్నవాసములో వున్నా ఎప్పుడూ కాఫీ హోటలుకి వెళ్లలేదు. ఇదే మొదటిసారి. కుర్చీలు, బల్లలు ఉన్నాయి. చాలా మంది ఫలహారాలు చేస్తున్నారు. ఒకాయన యజమాని కాబోలు, గుమ్మం దగ్గిర కుర్చీ వేసుకుని కూర్చొని డబ్బు వసూలు చేస్తున్నాడు. ఫలహారాలు చాలా రకాలున్నాయి. నేనూ వెళ్ళి ఫలహారాల బల్లకి దగ్గరగా వున్న కుర్చీమీద కూర్చున్నాను. నల్లని తుండులాంటి కుర్రవాడు నా దగ్గిరికి వచ్చి ఏమి కావాలన్నాడు, ఏమడగడానికి నాకేమీ తోచలేదు. గుక్క తిప్పుకోకుండా, ఏవో యిరవై వస్తువులు ఏకరువు పెట్టాడు. ఒకటీ నాకు సరిగా వినబడలేదు. ఆ బల్లకేసి చూపించి నాకు కావలసిన వస్తువులేవో తెప్పించుకుని తిన్నాను. కాఫీ తెమ్మన్నాను. రెండు ఇత్తడి గిన్నెలు తెచ్చి కాఫీ అందులో చల్లారబోయడము మొదలుపెట్టాడు. ఆ పద్ధతి నాకు బహుతమాషాగా ఉంది. ఓ గిన్నెలోంచి ఓ గిన్నెలోకి నిలువు ఎత్తునా ఎత్తిపోయడము మొదలుపెట్టాడు. ఆ వేడివేడి కాఫీ అంతా వాడి కాలిమీదో, నా నెత్తిమీదో పడుతుందని హడలిపోతూ కూచున్నాను. మొత్తము మీద అటువంటి ప్రమాదమేమీ లేకుండా వేడి తుంపురులు మట్టుకు వెదజల్లి, నా కాఫీ నాకు ఒప్పచెప్పాడు.

ఏకరువు = ఏకబిగి, ఒకేమారు

ప్రమాదము = ఆపద

కాఫీ పుచ్చుకుని ఎంతయిందన్నాను. 'చెపుతా లెండి అక్కడ కూచున్నాయనకు ఇవ్వండన్నాడు' సరేనని ముందుకు వచ్చాను. నా వెనకాలే వచ్చి 'అంజేకాలణా' అని ఊరంతా వినబడేటట్టు పెద్ద పొలికేక వేశాడు. నేనులిక్కిపడి వెనిక్కి తిరిగి "ఏమిటి గాడిద గుడ్డులాగా ఝడిపిస్తావు' అన్నాను. వాడికర్థముగాక మాట్లాడకుండా చక్కాపోయాడు. తెలుగు తెలిసిన వాళ్ళొకరో యిద్దరో నవ్వారు. యజమాని నన్ను పిలిచి డబ్బులు పుచ్చుకుని పంపివేశాడు.

పొలికేక = పెద్ద అరుపు

ఝడిపించు = భయకంపితులచేయు

నేను గుర్రపుబండి చేసుకొని తిన్నగా నా బసలోకి వచ్చి రైలు సంగతి అడిగాను. ఎక్కడికంటే, 'ఇలా ఇంగ్లండు వెళుతున్నాను. కొలంబో దాకా వెళ్ళే రైలెప్పుడుం'దన్నాను. సాయంత్ర మారుగంటలకని చెప్పి ఫలాని స్టేషనుకు వెళ్ళమన్నాడు. నాచేతిలో వున్న కాగితపు సంచి చూసి అదేమిటి అన్నాడు. టోపీ అన్నాను. చూపించమంటే చూపించాను. చూచి అక్కడ నుంచి ఒకటే నవ్వు. వీడికేం మతిగితి పోయిందా అనుకుని ఎందుకల్లా నవ్వుతావు అన్నాను. "ఏమయ్యా పైత్యకారివలె ఉన్నావు. అది ఆడవాళ్ళు పెట్టుకునే టోపీ అయ్యా' అన్నాడు. అనేటప్పటికి నిర్ఘాంతపోయి ఒకమాటు టోపీకేసి, ఒకమాటు ఆయన కేసి చూసి అక్కడ షాపులో వాళ్ళిందుకే కాబోలు నవ్వారనుకున్నాను. సరే ఏమైనా కానీ, ఈ అరవ్వాడి ఎదుట

బస = నివాస స్థలం

మతి = బుద్ధి

లోకువ కాకూడదనిపించింది. 'అయితే ఏమంటా'వన్నాను. 'నీకెందుకయ్యా, ఈ ఆడవాళ్ళటోపీ' అన్నాడు. 'ఓయి వెర్రినాయనా, కొలంబోలో నే ఎరిగున్న వాళ్ళున్నారు. వాళ్ళకి బహుమతి చేయడానికి తీసుకువెడుతున్నా'నని చెప్పాను. కాని నా మాటలు అతను మట్టుకు సమ్మినట్లు కనపడలేదు.

లోకువ = తక్కువ

టోపీ తీసుకుని నా గదిలోకి వెళ్ళి సర్దుకుని రైలుకి వెళ్ళాను. సాయంకాల మయిదున్నరయ్యేసరికి బీచి స్టేషను దగ్గరకు వచ్చాను. రైలు బయలుదేరడానికి అట్టే టయిము లేదన్నారు. నేను కొలంబో వెళ్ళాలి, ఎలా అన్నాను. 'మీరు సెకండు క్లాసులో వెళ్ళితే ఏకంగా టిక్కట్టు ఇస్తాను. శ్రమ లేకుండా వెళ్ళవచ్చును, మూడో క్లాసులో వెడితే చాలా యిబ్బంది పడవలసి వస్తుంద'న్నాడాయన. ఇంగ్లండు వెడుతున్నవాళ్ళము సెకండు క్లాసు టిక్కట్టు కొనడానికి ఆలోచనేమిటని, 'సరే అయితే సెకండు క్లాసు టిక్కెట్టే యిప్పించం'డన్నాను. టిక్కటిచ్చి 'మీరు రేపు సాయంకాలానికి 'ట్యూటికోరిన్' వెళ్తారు. అక్కడ దిగి స్టీమ రెక్కినట్లయితే మరునాడుదయానికే కొలంబో చేరగలరని' చెప్పాడు. 'అయితే ఒకరాత్రి స్టీమరులో ఉండాలా, రైలు తిన్నగా కొలంబోదాకా వెళ్ళదా' అన్నాను. నా ముఖంకేసి చూసి అదివరదాకా నాతోటి మాట్లాడుతున్న గౌరవ స్వరము మార్చి 'అబ్బే వెళ్ళడము లేదండి. ఈ మధ్య పూర్వము రాములవారి వారధి బాగుండేటప్పుడు వెళ్లేదిట. కాని దరిమిలా అది సికస్తువడి సముద్రము మామూలుగా అడ్డుగా ఉండడము వల్ల ఇప్పుడు వెళ్ళడము మానేసింది. అది బాగుచేయడానికి మళ్ళీ ఆంజనేయులుగారికి కబురు చేద్దామనుకుంటే వారి అడ్రసు సరిగా తెలియలేదు. అసలు తిన్నగా కొలంబో దాకా రైలు వెళ్ళవలెననే మా ఉద్దేశము కూడా' అన్నాడు.

మరునాడు = తరువాతి రోజు

సికస్తువడి = బిట్టువడి, విడిపోయి

మారు మాటలేకుండా నా టిక్కెట్టు తీసుకుని రైలు దగ్గరికి వెళ్ళాను. గార్డు స్వయంగా వచ్చి సెకండుక్లాసు పెట్టెలో ఎక్కించాడు. మీకు సౌఖ్యంగా ఉంటుందనీ, ఎవ్వళ్ళూ అట్టేమంది ఎక్కరు, మీరు సుఖంగా పడుకోవచ్చుననీ, చెప్పి వెళ్ళబోతున్నాడు. 'అట్టేమందేమిటి అసలే ఎవ్వళ్ళూ ఇందులో ఎక్కగూడదు. అడ్డమయినవాళ్ళూ ఎక్కడము మొదలుపెడితే నాకు మహా అసహ్యంగా ఉంటుంది. ప్రతి వాళ్ళతోటీ కలిసి తిరగడము నాకిష్టము లేదు. ఈ రోజులలో ఎంతసేపూ దూరంగా వుంటే గౌరవము. కాని అంతటివారు కూడా మనతో తిరుగుతున్నారు. ఆ గౌరవము మనకేనన్నమాట ఆలోచించరు. అటువంటి మర్యాదా, అదీ, లేదు. గనుకనే మా వాళ్ళు అంత నీచస్థితిలో ఉండటము. ఆ గౌరవమూ అదీ మీ దొరలకే చెల్లింది. మీ మట్టుకు మీరు చూడండి. నా మర్యాదా, గౌరవమూ అదీ ఆలోచించి ఇంత ఇదిగా మాట్లాడారా? స్టేషను మాష్టరు చూడండి. నేటివ్ కనుక ఏమీ ఆలోచించకుండా చాలా తెలివి తక్కువగా మాట్లాడాడు. నాకు చాలా కోపం వచ్చింది. తగిన సమాధానము చెప్పి పరాభవిద్దామనుకున్నాను. కాని ఎందుకనవసరంగా నని ఊరుకున్నాను. బురదలో రాయి వేస్తే మన మీదికే చిందుతుందని మా మామ్మ చెప్పిన సామెత జ్ఞాపకము వచ్చింది. ముసలివాళ్ళు విద్యాహీనులని మనము తోసివేస్తాము. కాని వాళ్ళకున్నంత ప్రపంచజ్ఞానము

నీచస్థితి = హీనస్థితి

పరాభవం = అవమానం

విద్యాహీనులు = చదువులేనివారు

మరొకళ్ళకు లేదు. వాళ్ళ పాండిత్యమంతా మాటల్లోనూ, సామెతల్లోనూ యిమిడి వుంది' అని ఇంకా ఏమన్నా మాట్లాడాలనుకుంటే 'మళ్ళీ దర్శనము చేస్తానండి' అని ఆయన వెళ్ళబోతున్నాడు, ధనమూల మిదం జగత్తని మాతాత చెపుతుండేవాడు; డబ్బు దగ్గిర ఏ పనిబడితే ఆ పని చెయ్యగల సామర్థ్యముందని చాలామంది వల్ల విన్నాను. చిన్న క్లాసు మాస్టర్లకి లక్ష్మీ ప్రసన్నము చేస్తే పై క్లాసులోకి సులువుగా ప్రమోషన్ కావచ్చునన్న సంగతి నా అనుభవములోదే. పోలీసువాళ్ళు కొంతమంది దొంగలకు ధనాపేక్ష చేత సహాయులవుతారని ప్రతీతి. కొంత మంది అన్యాయ వర్తనులైన మేజిస్ట్రేటులు, ముద్దాయిల దగ్గిర లంచము పుచ్చుకుని కేసులు కొట్టి వెయ్యడము మామూలని వినికిడి. రిజిస్ట్రారాఫీసులో పది రూపాయల నోటు జూపిస్తే నిముషములో పని అయి యివతల పడతాము. అనవసర ప్రశ్నలేమీ లేకుండా పి.డబ్లియు. వారికి వాళ్ళ మామూళ్ళు వాళ్ళకు యిచ్చేస్తే కాలవకు ఎన్ని గండ్లు కొట్టుకున్నా వారికి కనబడవు.

ప్రసన్నము = ప్రత్యక్షము

ధనాపేక్ష = డబ్బుయందు కోరిక

ప్రతీతి = పేరు, కీర్తి

అన్యాయవర్తనులు = అన్యాయంగా తిరిగేవారు

ఇదంతా గ్రహించి ఏదో గార్డు పేదవాడు, కుటుంబీకుడు, మనబోటి వాళ్ళొక రూపాయి ఇవ్వకపోతే వారి కెవళ్ళిస్తారు గనుక. జీతం రాళ్ళతోటి సంసారం జరగడమెల్లాగా. ఇంతకీ మనకేదో సదుపాయం కూడా చేశాడని కొంచెము ముందువెనుకలూ, కష్టసుఖాలూ ఆలోచించే వాణ్ణి గనుక, పోతున్న గార్డుని పిలిచి, ఒక రూపాయి యిచ్చాను.

తీరా చెయ్యిజారిన తరువాత వాడేమనుకుంటాడో కదా, వాడి స్వభావము తెలియకుండా యిచ్చాను. మనకేమీ తంటా వస్తుందోను. పోనీ ఇచ్చినవాళ్ళము ఇంకొక రెండు రూపాయలన్నా ఇవ్వకుండా ఒక్కరూపాయే యిచ్చాము. అధిక్యత వల్ల దోషము లోపిస్తుందేమోనని పరిపరివిధాల మనసు పశ్చాత్తాపపడడము మొదలు పెట్టింది. ఆ గార్డు నాకేసి ఒకసారి చూసి, రూపాయి కేసి చూసి మాట్లాడకుండా జేబులో వేసుకుని నవ్వుకుంటూ చక్కాపోయినాడు.

తంటా = ఇబ్బంది

అధిక్యత = ఎక్కువ తనం

దోషము = తప్పు

పరిపరివిధాలు = వల.. ..లు

పశ్చాత్తాపం = విచారం

ప్రపంచమింతే కదా అనుకున్నాను. వీడేమన్నా అనుకుంటాడేమోనని నేను పరితపిస్తుంటే, చడీ చప్పుడూ లేకుండా, రూపాయి జేబులో వేసుకు చక్కాపోయినాడు. ఔరా! డబ్బెంత పని చేస్తుందనుకున్నాను. నరే వెధవ రూపాయి పోతే పోయిందికాని మనకు సుఖంగా వుందనుకున్నాను.

పరితపించు = విచారించు

## పాఠగత ప్రశ్నలు-2

కింది ప్రశ్నలకు నాలుగేసి సమాధానాలున్నాయి. సరియైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. 'ఏమి సామీ నేను ముష్టివాడనుకొంటివ ఏమి' అని పార్వతీశంతో అన్నది ( )

అ)రైలు స్టేషన్ కూలి ఆ)బండివాడు ఇ)సత్రములోని ఆసామి ఈ)హోటలు సర్వరు

2. పార్వతీశం సత్రంలో ప్రవేశించినపుడు జనం ఉన్న తీరు ( )

అ)చిటపటలాడుతూ ఆ)కిటకిటలాడుతూ ఇ)నవ్వుతూ నవ్విస్తూ ఈ)దిగాలుగా

3. మద్రాసులో మంచి షాపులుండే స్థలం ( )

అ)నుంగంబాగం ఆ) అడయారు ఇ)మాంబళం ఈ)మౌంటురోడ్డు

4. పార్వతీశం కుక్కినపేనులా మారినది ( )

అ)రైల్లో ఆ)కాఫీహోటల్లో ఇ)క్షౌరశాలలో ఈ)సత్రంలో

5. 'ధనమూల మిదంజగత్త'ని పార్వతీశం విన్నది. ( )

అ)తాత నుండి ఆ)తండ్రి నుండి ఇ)తల్లి నుండి ఈ)అమ్మమ్మ నుండి

**జవాబులు** : 1-అ, 2-అ, 3-ఈ, 4-ఇ, 5-అ.

## 3

రైలు బయలుదేరింది. ఇంకో పదినిమిషాలకు 'ఎగ్మూరు' స్టేషనులో ఆగింది. అక్కడ బంట్రోతు నడిగితే, ఇదంతా చెన్నపట్నమేనన్నాడు. ఎంత గొప్ప పట్నమని ఆశ్చర్యపోతూ, ఊరు మధ్య నుంచి కూడా రైలు వేశారు. ప్రజలకేమీ ప్రమాదముండదు గదా అనుకున్నాను.

ఇంతట్లోకే నా పెట్టెలోకి నలుగురు వేరేవాళ్ళు రాబోయారు. 'చిలకల్లా వస్తున్నారా నాయనా, అవతలికి దయచెయ్యండన్నాను'. వాళ్ళు నా మాట వినిపించుకోలేదు. మాట్లాడకుండా తలుపు తీస్తున్నారు. 'అబ్బాయి మీకు తెలియదు, ఇది సెకండు క్లాసు. ఇందులో ఎక్కితే జుల్మానా వేస్తారు. అవతలికి వెళ్ళి యింకో పెట్టిలో ఎక్కండ'న్నాను. అందులో ఒకడు నా ముఖంకేసి చూసి 'నువ్వు ఇక్కడున్నావే, ఫోర్తుక్లాసు పెట్టిలో ఎక్కవలసిన మనిషివలె వున్నావు దయచేయమని' వచ్చీరాని తెలుగులో అన్నాడు. వాళ్ళ సాహసము చూస్తే నాకాశ్చర్యము వేసింది. 'చిత్తము, పెంకితనానికి సౌందర్యానికీ మీది పుట్టిల్లు. ఇంక కబుర్లకేమి లోటు గనుక. అధికప్రసంగము చెయ్యకు. దయచెయ్య'న్నాను. నేను అన్నదంతా వాళ్ళకు బాగా అర్థము కాలేదని తోస్తుంది. అందుచేత వాళ్ళు నా మాట వినిపించుకోనట్టు నటించారు.

'సరిదా అయ్యా, నీవు జాస్తివాయాడకయ్యా మాకు తెల్సును' అన్నాడొకడు. ఇంతట్లోకే గార్డు అలా వెడుతున్నాడు. వీళ్ళ నవతలకి గెంటివెయ్యమని చెబుదామని కేకవేశాను. వాడు నా మాట వినిపించుకోకుండా చక్కాపోయాడు.

ఇంతట్లోకే వీళ్ళకు తోడు ఇంకో ఆయన చేరాడు. ఆ వచ్చినాయన తోటి వీళ్ళీ సంగతంతా చెప్పారు. నాకింగ్లీషు రాదనుకున్నారు. కాబోలు వాళ్ళు, 'వట్టి పల్లెటూరి దద్దమ్మలా ఉన్నాడు. గార్డుకి ఒక రూపాయో, రెండో చేతిలో పెట్టినట్టున్నాడు. ఇంకా పాపము పెట్టెంతా తనదే ననుకుంటున్నాడు' అని వాళ్ళలో వాళ్ళు అనుకున్నారు. నేను గార్డుకి రూపాయి యిచ్చినట్టు వీళ్ళకెలా తెలిసిందా అనుకుని, 'అనవసరంగా అట్టే మాట్లాడకండి. చెన్నపట్నమంత ఊరు

*బంట్రోతు = అటెండరు*

*జుల్మానా = జరిమానా*

*సాహసం = ధైర్యం*

*లోటు = తక్కువ*

*అధికప్రసంగం = అనవసరపు మాటలు*

*జాస్తి = ఎక్కువ*

*వాయ + ఆడు = మాట్లాడు*

*సరిదా = మంచిది*

వైఖరి = తీరు

మేలు = మంచి

అభ్యంతరం = ఆటంకం

పేచీ = జగడం

తక్షణం = వెంటనే

యుక్తి = ఉపాయం

సందిగ్ధం = సందేహం

వెనుకంజవేయు = వెనకకు అడుగువేయు

కాకపోయినా నేనూ నర్సాపురంలో చదువుకున్నాను. నేను గార్డుకేమీ యివ్వలేదు. మీ వైఖరి చూస్తే తెలియక పొరపాటున సెకెండు క్లాసులోకి వస్తున్నారేమోననుకొని మీ మేలుకోరి చెప్పాను. మీరూ ఈ టిక్కెట్లే కొనుక్కున్నట్లయితే ఇందులోకే రావచ్చు. నా అభ్యంతరమేమీ లేదు' అన్నాను. దర్జాగా గార్డు రూపాయి పుచ్చుకుని మోసము చేశాడు గదా అనుకున్నాను. పైగా అనవసరంగా వీళ్లతోటి పేచీ కూడా ఎందుకనుకున్నాను. పేచీ పెట్టినా ఏమీ లాభించేటట్టు కనిపించలేదు. నేను అనవసరంగా దెబ్బలాడే స్వభావము కలవాణ్ణికాను. అందులో లాభించేదేమీ లేదని తెలుసుకున్న తరువాత అసలే పేచీలోకి దిగను. ఒకవేళ పొరపాటున దిగినా, తక్షణము గౌరవముగా ఇంగ్లీషు వాళ్ళు యుద్ధంలో తమ పని మరోలాగవు తుందనుకొన్నపుడు మర్యాదగా, యుక్తిగా వెనక్కు తగ్గుతారని మా మేష్టారు చెప్పినట్లు నేనూ అటువంటి సందిగ్ధ సమయంలో వెనుకంజ వేస్తాను.

కాని రూపాయి అనవసరంగా గార్డుకిచ్చినందులకు మాత్రము చాలా విచారంగా వుంది. ఏమి అంటే పైకి మరోలాగు కనబడ్డా నేను బహుజాగ్రత్త మనిషిని. అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టడం నా కిష్టము లేదు. అలా అని సమయము వచ్చినప్పుడు వెనక్కి తీసేవాణ్ణి కాను. కాని మంచో చెడో కొంచెము దూరాలోచన కలవాణ్ణి గనుక ఒక్కటే పద్ధతి పెట్టుకున్నాను. ఒకటి వేసి పది లాగాలనే పద్ధతిలో వాణ్ణి. అందుకనే వాడేమనుకున్నా, నేను వట్టి వెర్రివాణ్ణి అనుకున్నా గార్డు కొక రూపాయి ఇచ్చాను.

సౌఖ్యం = సుఖం

రూపాయి పోయినా, దూరపు ప్రయాణము గనుక ఇరుకులేకుండా సౌఖ్యంగా నలుగు రెక్కే పెట్టెలో నేను ఒక్కణ్ణే కూర్చోవచ్చుగదా అనుకున్నాను. కాని నా జన్మలో ఈ ఒక్కసారి మట్టుకు మోసపడ్డాను. అది వరకెప్పుడూ ఇంత దొంగని చూడలేదు.

నిష్కారణం = కారణం లేక

దేహి = ఇమ్మని వేడుకొనుట

దుర్మార్గము = చెడ్డతనం, చెడుత్రోవ

అబ్బ = తండ్రి

ఇప్పుడు పెట్టెలో ఇంకొకరెక్కారనే విచారము లేదు, నాకు పట్టుకున్న దేమిటంటే, నిష్కారణంగా వాడు నన్నెందుకు ద్రోహము చెయ్యాలని. కావాలంటే దేహి అని చెయ్యి జాస్తే లేదంటానా? నేనే మంత కష్టసుఖాలెరుగనివాడినా? కాదే? మానవ స్వభావములో ఎంత దుర్మార్గముంది. అందులోనూ వాడు దొరకూడాను. అంత మోసగాళ్ళు గనుకనే వాళ్ళింతటి రాజ్యము సంపాదించగలిగారు. లేకపోతే వాళ్ళ అబ్బతరమా? తాతతరమా? అందుకనే గొప్పగొప్ప వాళ్ళంతా వీళ్ళను దేశములో నుంచి వెళ్ళగొట్టాలని చూస్తూవున్నారు.

పోనీ మనబోటి వాళ్ళే వాళ్లు కూడాను. నా పెట్టెలో ఎక్కినందువల్ల నాకు నష్టమేమీ లేదు, గార్డుకిచ్చిన రూపాయి తప్ప. అయినా ఎక్కిన వాళ్ళు ఏ తెలుగువాళ్ళో అయితే కాస్త మాటామంతీ ఆడడానికి, కష్టమూ సుఖమూ చెప్పుకోడానికి వీలుగా ఉండేది.

ఇంతట్లోకే రైలు బయలుదేరడానికి గార్డు ఈలవేశాడు. ఈ వచ్చిన నలుగురైదుగురి లోనూ, ఆఖరున వచ్చినాయన ఒక్కడే లోపలికి వచ్చాడు. తక్కిన వాళ్ళంతా ఊరికే ఈయన్ని సాగనంపటానికి వచ్చినట్టు తొస్తుంది. ఒక్కడే అయినప్పుడూ ఆయనలో ఆయన

మాట్లాడుకోలేదు గదా. మాట్లాడితే నాతో మాట్లాడాలి. లేకపోతే మాట్లాడకుండా ఊరుకోవాలి. అందుచేత ఏలాగైనా ఫరవాలేదనుకున్నాను.

రైలు బయలుదేరింది. చాలా దూరము వరకూ చిన్నచిన్న స్టేషనులు దగ్గిర దగ్గిరలో చాలా ఉన్నాయి. అక్కడక్కడా రైలు ఆగలేదు. రైలాగనప్పుడు మధ్యనిన్ని స్టేషనులు ఎందుకు కట్టారా అనుకొన్నాను. పెట్టెలో కూర్చున్నాయన నడుగుదామనుకుని, ఇదివరకే పల్లెటూరు దద్దమ్మన్నాడు, ఈ ప్రశ్నవేస్తే యింకా ఏమంటాడో అనుకుని ఊరుకున్నాను. కాని చెన్నపట్నము పొలిమేరెక్కడో మట్టుకు చెప్పండని కోరాను.

పొలిమేర = సరిహద్దు

ఈ చిన్నచిన్న స్టేషనులన్నీ చెన్నపట్నంలో చేరినవే అని చెప్పాడు. ఇంగ్లండు కంటే కూడా చెన్నపట్నమే తప్పకుండా పెద్దదనుకున్నాను. ఈ ఊళ్ళో బంధువులూ, స్నేహితులూ ఒకళ్ళనొకళ్ళు చూసుకోవాలంటే పొరుగూరు ప్రయాణములాగే ఉంటుంది కదా అనిపించింది. ఊరికొక చివర ఉద్యోగస్తులు, రెండో చివర ఆఫీసు ఉంటే, అక్కడికి వెళ్ళడమోలాగా అనుకున్నాను. పోనీ అన్ని స్టేషన్లు ఉన్నాయి కదా అని రైలు ఆగదు. ట్రాము కార్లయినా ఊరంతా ఉన్నట్టు కనిపించదు. ఇంక వీళ్ళు ఏ ఎద్దుబండో, జట్కాబండో ఎక్కితే, ఆఫీసుకు వెళ్లడ మెప్పుడు, అక్కడ పనిచెయ్యడమెప్పుడు, మళ్ళీ ఇంటికి రావడమెప్పుడు? రాకపోకలకే వీళ్ల జీతములోనూ, జీవితములోనూ సగము సరిపోతుందే, ఏలాగా అనుకున్నాను. పోనీ పనిపాటల సంగతి అలా ఉండగా ఇందులో పెద్ద ఉద్యోగస్తులూ, చిన్న ఉద్యోగస్తులు కూడా ఉంటారాయను. నెలకు ఏ పదిహేను రూపాయలో సంపాదించుకునే గుమాస్తా బతకడమెలాగు? ఇంతదూరము వాడు రోజూ రెండుసార్లు నడుస్తాడా, బండెక్కుతాడా? బండెక్కేటట్టయితే వాడు నెలరోజులూ కష్టపడి చెమటోడ్చి సంపాదించింది ఒక్కరోజు బండికే సరిపోతుందే! పొద్దున నా దగ్గిర బండివాడు మైలుకి రూపాయి చొప్పున గూబలు పడేసి పుచ్చుకొన్నాడే? ఇంక వీళ్ళు తెచ్చింది కాస్తా బండికే పెడితే పెళ్ళాలకి, పిల్లలకి ఏమి మిగులుతుంది అనుకున్నాను. వాళ్ళు తినడము పులుసూ, చారూ మెతుకులూ అయినా దానికి కూడా కొంత కావాలికదా. ఎంత సేపాలోచించినా నాకేమీ ఉపాయము తోచలేదు. నేనైతే సూక్ష్మబుద్ధి కలవాణ్ణే కాని యీ సమస్య మాత్రము విడగొట్టలేకపోయినాను.

పొరుగూరు = పక్క ఊరు

ఏమీ తోచక నాతోటి ప్రయాణము చేస్తున్న పెద్దమనిషెవరో ఒకసారి చూద్దామనుకుని అవతలకు చూస్తున్న వాణ్ణి లోపలికి తిరిగి చూశాను. అయన నాకేసి అదివరకే నిదానంగా చూస్తున్నాడు. మా యిద్దరికండ్లు కలుసుకున్నాయి. మీదే వూరండి అని అడిగాడు అయన. నర్సాపురమన్నాను. మా వూరు నర్సాపురము కాకపోయినా మొగలితుర్రు అని చెపితే అయనకు తెలియకపోతుంది. మళ్ళా అదెక్కడని అడగడము, నేను చెప్పడము ఇదంతా యెందుకని నర్సాపుర మంటే చులాగ్గా తెలుస్తుందని యిలా చెప్పాను. మీరెందాకా వెళ్ళుతున్నారన్నాడు. ఏదో సామాన్యంగా తరుచు వెడుతూనే ఉంటాననే భావము కలిగేటట్టు, ఇక్కడికే కొలంబో దాకా వెడుతూ ఉన్నాను అన్నాను. అలాగా అని నాకేసి నిదానంగా చూసి 'కొంపతీసి ఇంగ్లండు

నిదానంగా = నింపాదిగా

చులాగ్గా = సులభంగా

వెళ్ళడము లేదుగదా? వాలకం చూస్తే అలా కనిపించదు కాని అంత కంటే కొలంబో వెళ్ళవలసిన పనేమి కనుపించదు' అన్నాడు. అలాగా అండి, నా వాలకము ఎందుచేత అలా కనిపించడము లేదు? అందులో తమరేమి లోటు కనిపెట్టారన్నాను. అబ్బాయి! మీ తెలుగుదేశంలో చిన్న కథ ఉంది. ఒక శాస్త్రుర్లుగారు ఊరికి వెడుతున్నారట. ఆయన్ని చూసి ఒక తుంటరి కుర్రాడు 'ఏమండోయ్ తిమ్మన్నగారూ, ఎందాకా దయచేస్తున్నారు' అన్నాడట. 'నాయనా, నీ వెవరో జ్ఞాపకము రాకుండా ఉంది. నన్నెక్క డెరుగుదువు? నా పేరెవరు చెప్పారు అని అడిగాడటాయన. అడుగుతే వాడు నవ్వుతూ 'అయ్యా నేనిదివరకెప్పుడూ తమ దర్శనము చెయ్యలేదు, అయినా తమ ముఖము చూస్తే తమ పేరు తిమ్మన్నగారే అయి ఉంటుందని ఊహించాను. నా ఊహ నిజమయిం'దని చక్కా పోయాడట. అలాగ్గా నువ్వు వేరే అడగాలా నాయనా'.

'సరే దానికేమిలెండి. అసలేమి కనిపెట్టారేమిటి?' అన్నాను. 'చెప్పనా, నిజము చెపితే నువ్వు ఏమన్నా అనుకుంటావేమో' నన్నాడు. ఫరవాలేదు చెప్పండి అన్నాను. నీ పెట్టె చూస్తే పల్లెటూరనీ, ఎప్పుడూ దూరపు ప్రయాణము చేసి ఎరుగవనీ తెలుస్తున్నది. నేను పెట్టెలోకి వస్తుంటే రావద్దనడము చూసి నీవు ఎప్పుడూ రైలు ప్రయాణము చెయ్యలేదనీ, ఒకవేళ చేసినా, ఎప్పుడూ సెకండు క్లాసులో ఎక్కలేదనీ, ఎప్పుడూ పెద్ద మనుష్యులతో సంచరించలేదనీ తెలిసింది. అందుచేత ఇంత పల్లెటూరు వాడవు నిజంగా ఇంగ్లండు వెళ్ళుతున్నావేమో అనుకున్నాను. లేకపోతే నువ్వు కొలంబో వెళ్ళడానికి తగిన కారణమేమీ కనిపించదు. ఆపైన నాటుకోడిపెట్ట తలలా వున్న నీ తలకాయ చూస్తే నీకు క్రాఫింగ్ అలవాటు లేదనీ, జుట్టు వుండేదనీ, అది ఇవ్వాళే తీసివేయించావనీ తెలుస్తూంది, కొలంబో దాకావే ప్రయాణమైనట్లయితే జుట్టు తీసివేయించవలసిన అవసరము లేదు. అందుచేత ఇంకా పైకి వెడుతున్నావని రూఢి చేశాను. ఇంట్లో కూడా చెప్పకుండా వెళ్ళుతున్నావని నా అనుమానము. లేకపోతే బొంబాయి వెళ్ళకుండా కొలంబో ఎందుకు వెళ్ళుతావు? ఏమంటావు, నే చెప్పింది నిజమా అబద్ధమా? వున్నమాట చెప్పు, మీ వాళ్ళతో చెప్పనులే' అన్నాడు. ఆయన మాట లొక్కొక్కటే వింటూంటే నాపై ప్రాణాలు పైన ఎగిరి పోయినాయి. ప్రపంచములో ఇంతమందిని చూశాను. కాని ఇలాటి వాడిని మట్టుకెప్పుడూ చూడలేదు. ఈయన అరవవాడైనా అఖండుడులా ఉన్నాడు. తెలుగు కూడా బాగానే మాట్లాడాడు. ఒకవేళ తెలుగుదేశములో ఉన్నాడేమో కొంతకాలము! ఏమైతే నేమి అఖండమైన తెలివితేటలు. మన గుట్టంతా తెరచిన పుస్తకములో చదివినట్టు నిమిషములో కనిపెట్టేశాడు. ఈయనవల్ల ఏమీ ప్రమాదము రాదు కదా అనుకుని, అయినా ఈయనెవరో, ఈయన సంగతులేమిటో, సందర్భమేమిటో, అడిగి తెలసుకుందాము, ఎలాగైనా ఈయనతోటి కొంత స్నేహముగా ఉంటేనే నయమనుకున్నాను. లేకపోతే ఇంటికి కోపంచేత ఉత్తరము వ్రాస్తే చిక్కు. ఎందుకయినా కొంచెము జాగ్రత్తగా ఉండటమే మంచిదని 'చిత్తం తమ రూహించినది చాలా భాగము వాస్తవమే. నేను ఇంగ్లండు వెడుతున్నాను. తమ దేవూరు? తెలుగు కూడా బాగా మాట్లాడుతున్నారు. తెలుగుదేశములో ఎప్పుడైనా ఉన్నారా ఏమిటి' అన్నాను. అనేటప్పటికి

వాలకం = ముఖం

లోటు = వెలితి

సంచరించు = తిరుగు

రూఢి = నిశ్చయం,ప్రసిద్ధి

అఖండుడు = ఎదురులేనివాడు

ప్రమాదము = ఆపద

నయము = మంచిది

వాస్తవం = నిజం

అయన కొంచెము నవ్వి 'అబ్బాయీ! మాది తిరుచునాపల్లి. నేను చిన్నప్పటినుంచీ తెలుగుదేశములోనే ఉండేవాడిని. మా తండ్రి స్టేషను మాష్టరు పనిచేసి చాలాకాలం రాజమహేంద్రవరము, నిడదవోలు, ఏలూరు మొదలైన ఊళ్ళల్లో ఉండేవారు. నేను ఇంగ్లండులో చదువుకున్నాను. ఇంజనీరు పరీక్ష అయి నేనూ చాలాకాలము మీ ధవళేశ్వరములోనూ, పెట్టిపేటలోనూ, బెజవాడలోనూ ఉన్నాను. అందుచేత నాకు తెలుగు బాగా అలవాటు' అన్నాడు.

దానితోటి నాకాళ్ళు చల్లబడ్డాయి. అదివరదాకా తొందరగా కొట్టుకుంటూ ఉన్న గుండె ఒక్క క్షణ మాగిపోయింది. ఇంక మా యింటి పేరూ, మా నాన్న పేరూ అడిగి తెలుసుకొని ఇంటికి ఉత్తరం వ్రాస్తాడు నాకొంప మునిగిందనుకున్నాను.

మరొకళ్ళయితే గుడ్లు మిటకరించేవాళ్ళే. నేనింకా కొంచెము ధైర్యము గలవాణ్ణే గనుక ఆగిపోయిన గుండెను ఆడించి మళ్ళీ అయన తోటి సంభాషణ ఆరంభించాను. 'చిత్తము అలాగా అండి. ఇంగ్లండు దయచేశారా అండి. అక్కడ మనవాళ్ళెవరైనా ఉంటారా అండి. బసా అది దొరికిందా? భోజనము అది సదుపాయంగా ఉంటుందా అండి' అన్నాను. 'ఆ, ఉన్నారు. ఏదో కొద్దిమంది మనవాళ్ళు ఉన్నారు. మొత్తము మీద సౌఖ్యంగానే ఉంటుంది' అని, 'అబ్బాయి, నీకక్కడ స్నేహితులెవరైనా ఉన్నారా? అక్కడికేమేమి కావాలో అన్నీ కొనుక్కున్నావా? అక్కడెలా నడుచుకోవాలో, ఆ దేశాచారాలేమిటో ఏమన్నా తెలుసుకున్నావా?' అని అడిగాడు. అనేటప్పటికి పోనీ పెద్ద మనిషి గదా అని కొంచెము గౌరవముగా మాట్లాడితే నన్ను చిన్న కుర్రాడి కింద కట్టివేసి, మాట్లాడితే అబ్బాయి అనుకుంటూ ఏమిటో దర్జాకు పోతాడేమిటి? ఈయన ఎక్కువేమిటి, నా తక్కువేమిటి? ఈయనింగ్లండు ఇదివరకు వెళ్ళాడు. నేనిప్పుడు వెడుతున్నాను. అంతే తేడా. ఈ మాత్రము దానికి నన్నింత అగౌరవపరచవలసిన అవసరం లేదు. కాబట్టి ఈయనతో సంభాషణ ఇంక కట్టిపెడితే బాగుంటుందని అయన అడిగిన దానికంతా 'ఆ' అని, 'ఊ' అని ఏకాక్షరముతోటి సమాధానము చెప్పి, అయనింకా ఏమిటో అడుగుతూంటే వినిపించుకోకుండా కండ్లు మూసుకుని నిద్దరపోతున్న వాడివలె వెనక్కి జార్లపడి కూర్చున్నాను.

దానితోటి అయనకు కొంచెము కష్టము తోచింది కాబోలు, ఒక్కక్షణ మూరుకున్నాడు. కాని పాపము ఎంత సేపూరుకో గలడు? ఆడేనోరు తిరిగే కాలూ ఒక్కమాటు ఊరుకోవంటారు పెద్దలు. ఆ మాట నిజమే. అయనొక నిమిష మూరుకుని 'అబ్బాయి, పాపము చాలా నిద్దుర వస్తున్నట్టున్నది. పడుకో నాయనా' అన్నాడు. ఏమిటి మీ అభిప్రాయము నేనేమన్న చంటిపిల్లవాడిననుకున్నారా? అని అడుగుదామనుకొని అయనతో అకారణంగా ఘర్షణ ఎందుకని సమాధానము చెప్పకుండా నా బొంత దీసి పక్క వేసుకున్నాను. అది చూసి అయన ఊరికే లోలోపల నవ్వుకోవడము మొదలుపెట్టాడు. ఎవ్వళ్ళు నవ్వితే లెక్కేమిటి మనకు? నవ్వినవాళ్ళమూతే వంకర పోతుందనుకొని, పోనీ మనకు మడత మంచం కూడా ఉందని చూపించడానికి అది కూడా పైకి తీద్దామా అనుకుని, అయినా కొద్దిగా ఇరుకుగా

మిటకరించు = తెలవేయు

సదుపాయం = సౌకర్యం

తేడా = భేదం

అకారణంగా = కారణం లేకుండా

ఘర్షణ = తగాదా, గొడవ

ఉంటుందేమోనని ఆ ప్రయత్నము మానేసి నా పక్కమీద కూచున్నాను. 'నాయనా, ఈ బొంత నీతో కూడా అడంగుకు తీసుకువెళ్ళుతావా?' అన్నాడు. 'ఆ తీసుకువెళుతాను. తీసుకు వెళ్లడానికి కాకపోతే మరి మధ్య దారిలో పారవెయ్యడానికి తెచ్చుకున్నానా? ఇందులో తమరంత ఆశ్చర్యపోవడాని కేమీ కనుపించదు' అన్నాను. ఆయన నాకేసి సూటిగా చూసి 'ఎక్కడయినా పొరపాటున మరచిపోతావేమో సుమా? ఎక్కడా మరిచిపోకు. ఆ దేశములో ఏ జమీందారైనా ఇది చూడడము తటస్థించి బహుమతి చేయమంటే ప్రాణము పోయినా, ఎవళ్ళకీ యివ్వకు. ఇటువంటివి వాళ్ళకుండవు. అందుచేత చాలామంది అడుగుతారు. జాగ్రత్త సుమా. ప్రాణప్రదముగా కాపాడుకో, పోగొట్టుకోకు. నీకిష్టమయితే మళ్ళీ యింటికి వచ్చేటప్పుడు బ్రిటిషు మ్యూజియుముకు బహుమతి చెయ్యవచ్చు'నని నాకు సలహా యిచ్చి మళ్ళీ నవ్వడమారంభించాడు. 'చిత్తము, ఈ విషయములో తమ హితోపదేశమనవసరమ'ని ఆయన్ని మూద్చాను.

తటస్థించు = ఎదురుపడు
బహుమతి = కానుక
ప్రాణప్రదం = ప్రాణంకంటె ఎక్కువ

ఆయన అలాగే గుడ్లు మిటకరించి నాకేసి చూస్తూ తనలో తను నవ్వుకుంటూ కూర్చున్నాడు. నా దారిని నేను పడుకుని సుఖంగా నిద్రపోయినాను. కాని లోపల మట్టుకు బెదురుగానే ఉంది. ఆ మడత మంచమో, పైనున్న మరచెంబో పట్టుకుపోతాడేమోనని. అయినా భయపడుతున్నట్లు కనిపించగూడదనుకొని నిద్దురపోతూ, మధ్యమధ్య మెలుకువ తెచ్చుకుంటూ సామానుకేసి చూసుకుంటూ పడుకున్నాను. ఒకసారి లేచి చూసేటప్పటికి ఆయనెక్కడ దిగాడోగాని పెట్టెలో లేడు. సామానంతా జాగ్రత్తగానే ఉంది. శని విరగడయింది కదా అనుకున్నాను. మళ్లీ ఎవళ్ళూ ఆ పెట్టెలో కెక్కలేదు.

బెదురు = భయం
విరగడగు = విరిగిపోవు, వెళ్ళిపోవు

నేను లేచే సరికి బాగా తెల్లవారింది. దంతధావన ప్రయత్నము చేశాను. నీళ్ళసంగతెలాగా అనుకున్నాను. నేను కూచున్న గదిలో ఒక మూల 'లావెటరీ' అని తలుపు మీద వ్రాసి ఉంది. అదేమిటో చూద్దాము. అందులో ఏమైనా నీళ్ళుంటాయేమోనని తలుపు తీసుకుని లోపలికి వెళ్లాను. గది బహుశుభ్రంగానే ఉంది. గోడకి చిన్న కుళాయి ఉంది ఆ నీళ్ళు కింద పడకుండా దాని కింద ఒక చిన్న చక్కని కంచుబూర్లుమూకుడు ఉంది. ఏర్పాటంతా చాలా బాగా ఉంది. ఇంగ్లాండు నుంచి వచ్చిన తరువాత మా యింట్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని నిశ్చయించాను. కుళాయి దగ్గరికి వెళ్ళి తిప్పబోయాను. ఎంతసేపు తిప్పినా తిరగలేదు. ఏలాగా ఆలోచిస్తూ మరొకమాటు గట్టిగా తిప్పవలెనని ప్రయత్నము చేశాను. కాలుజారి ముందుకు కుళాయి మీదపడ్డాను. అదివరదాకా ఎంత తంటా పడ్డా తిరగని కుళాయి దానిమీద చేయి జారిపడడము తోటే జయ్యని నీళ్ళు వచ్చి నా వంటినిండా పడ్డాయి. మళ్ళీ నేను లేవడముతోటే ఆగిపోయాయి. ఏమిటి మాయ అని ఆలోచించి చూస్తే ఆ మీట లోపలికి నొక్కితే నీళ్ళు వస్తాయికదా అని తెలుసుకున్నాను. దంతధావనాది కాలకృత్యాలు తీర్చుకుని స్టేషనులోకి అమ్మవచ్చిన నాలుగిడ్లీ ముక్కలు తిని కాసిని కాఫీ నీళ్ళు తాగి రైలు రోడ్డు ప్రక్కనున్న దేశమంతా చూస్తూ కూర్చున్నాను.

అరవదేశము కూడా చాలా చక్కని దేశమే. ఇంత చక్కగా ఉంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఎక్కడ చూసినా మంచి మంచి తోటలూ, పంటభూములూ, గొప్ప గొప్ప దేవాలయాలు, అంతా మన దెల్టాలాగ ఉంది.

మధ్యాహ్నము ఒక స్టేషనులో గార్డు వచ్చి భోజనము కావాలా అని అడిగాడు. నా భోజనము సంగతి వీడికెందుకు వీడేమన్నా పెడతాడా ఏమన్నానా? పెచిత మటుకు మనము తింటాము గనుకనా, అని అక్కర్లేదు అన్నాను. అయితే మరేమి చేస్తారు?అన్నాడు. సరే ఏదో చేస్తాలే అన్నాను. వాడు నా ముఖం కేసి చూసి పెదవి విరిచి కనుబొమ్మలు భుజాలూ, ఎగరేసి చక్కాపోయినాడు. భోజనము సంగతి ఏమీ చేయుటానికి తోచక మళ్లీ ఏదో కాస్త చిరితిండి కొనుక్కుతినికాస్సేపు పడుకుని నిద్రపోయినాను. పొగయంత్రము సుమారైదు గంటలయ్యేసరికి 'ట్యూటికొరన్' చేరాను. *చిరు తిండి = టిఫిన్*

## పాఠగత ప్రశ్నలు -3

కింది వాక్యాలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. ఎగ్మూరు స్టేషనులో రైలెక్కినవారు పార్వతీశానికి రాదనుకున్న భాష ( )

అ)ఇంగ్లీషు ఆ)ఫ్రెంచి ఇ)తమిళం ఈ)డచ్చి

2. రైల్లోని పెద్దమనిషి ప్రశ్నలకు పార్వతీశం సమాదానాలు చెప్పిన విధం ( )

అ)ప్రశ్నరూపంలో ఆ) ఆ, ఊ అంటూ ఇ)ఏమీ తెలియనట్లు ఈ)పెద్దగా అరుస్తూ

3. పార్వతీశం ప్రాణప్రదంగా కాపాడుకోవాలని పెద్దమనిషి చెప్పిన వస్తువు ( )

అ)దొరసానిటోపీ ఆ)తలపాగా ఇ)బొంత ఈ)మరచెంబు

4. పార్వతీశం గుట్టును పెద్దమనిషి కనిపెట్టిన తీరు ( )

అ)అందని పూలవలె ఆ)నవ్విన మొహంవలె ఇ)మూసిన గుప్పిటవలె ఈ)తెరచిన పుస్తకంవలె

5. పార్వతీశం తాను ఏ విధమైన ఆలోచన కలవాడని చెప్పాడు ( )

అ)దూరాలోచన ఆ)దురాలోచన ఇ)సదాలోచన ఈ) క్షుద్రాలోచన

జవాబులు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ

## 4

ప్లాటు ఫారముమీద పోర్టర్లు తూత్తుకుడై అని కేకలు వేస్తున్నారు. కొలంబో పోయేవాళ్ళంతా ఇక్కడ దిగండి అని కొందరు కేకలు వేశారు. సెకండు క్లాసులో నుంచి దిగేసరికి దర్జాగా ఉండాలని కొత్తసూటు తొడుక్కుని ఎర్రసిల్కు తలగుడ్డ చుట్టుకొని చెన్నపట్నములో కొన్న దొరసాని టోపీ మటుకు రైలులో విడిచిపెట్టి తక్కిన సామాను తీసుకుని పెట్టెలో నుంచి దిగాను. కూలివాడొకడు వచ్చి సామాను తీసుకుంటానన్నాడు. సరేనని నేను వాడితో బేరమాడి ముందుకు సాగాను. గేటు దగ్గరికి వెళ్లడం తోటి టిక్కెట్టు కలెక్టరు చూసి, అలా దయచేయండిని దారి చూపించాడు. అలా వెళ్ళేటప్పటికి అక్కడొక పెద్దమనిషి కూర్చుని సామాను చూపించమన్నాడు. కూలివాడి నెత్తిమీద వుంది. కనబడడం లేదా అన్నాను. అలా కాదు పెట్టి తీసి చూపించాలన్నాడు. ఎందుకన్నాను. మీరు కొలంబో యెందుకు వెళుతున్నారన్నాడు. నా గుండె బద్దలయింది.

ధైర్యం = సాహసం
స్థయిర్యం = పట్టుదల
రూలు = నియమం

ఇంటి దగ్గిర చెప్పకుండా వచ్చిన సంగతి వీడికెలా తెలిసిందా అనుకున్నాను. అయినా కొంత ధైర్యస్థయిర్యములు కలవాడిని గనుక వెర్రిమొహము వేయకుండా ఎందుకయితే నీ కెందుకన్నాను. సరే 'పోనీలేండి నాకక్కరలేదు. కాని సామానుమట్టుకు చూడకతప్పదన్నాడు. యెందుచేత అన్నాను.

ఇక్కడ రూలది అన్నాడు.

'ఏమిటా రూలు?'

'పన్ను విధించవలసిన వస్తువులేమైనా దొంగతనంగా తీసుకువెడుతున్నారేమో చూడాలి.'

ఈమాట వినగానే నా గుండెల్లో బరువు తగ్గింది. కొంచెం నవ్వు వచ్చింది. సరే అయితే చూసుకోమందామనుకున్నాను. ఇంతలోకే నా సామాను మోసుకువస్తున్న కూలివాడు నన్ను వెనక్కు పిలిచి ఆ పెద్దమనిషి చేతిలో ఒక అర్ధరూపాయి పెడితే ఈ రూల్సు అన్నీ మరిచిపోతాడు. లేకపోతే మనకు స్టీమరు తప్పిపోతుంది అన్నాడు. స్టీమరు తప్పిపోవడము ఎంత మాత్రము నా అభిప్రాయము కాదు. కాని వాళ్ళ దౌర్జన్యము చూస్తే నాకు కొంత నవ్వొచ్చింది. అతని కర్ధరూపాయి చేతిలో వేసేసరికి చేటంతముఖము చేసుకొని అదివరదాకా కూర్చున్నవాడు లేచి నిలుచుని సలాము చేసిథ్యాంక్ యూ సర్' అని పెట్టె ముట్టుకుని 'ఇందులో పట్టిబట్టలేనా సార్! అయితే పోవచ్చును సార్' అని నన్ను విడిచిపెట్టాడు. బ్రతుకు జీవుడా అనుకుని తిన్నగా స్టీమరు దగ్గరికి నడిచాను. ఇంతలోకే వెనక నుంచి ఒక రైలు బంట్రోతు పరుగెత్తుకొని వచ్చి నేను రైలులో విడిచిపెట్టిన ఆ దొరసాని టోపీ తీసుకువచ్చి నాకు అప్పజెప్పాడు. విధిలేక అది తీసుకున్నాను. వాడు పోకుండా అక్కడే నిలబడ్డాడు. చేతులు నలుపుకుంటూ, సరే టోపీ నాదేలే వెళ్ళమన్నాను. ఏమన్నా ఇమ్మని కూచున్నాడు. నాకు స్టీమరుకు వేళ అవుతున్నది. సరేనని ఒక పావలా ఇచ్చుకుని టోపీ ఖరీదుకది వద్దీ అనుకుని ముందరికి సాగాను.

దౌర్జన్యము = [illegible]

అ సముద్రమూ, అ గట్టూ అక్కడి దీపాలూ, అ హడావిడి అంతా చూస్తే నాకు చాలా సంతోషము వేసింది. కాని స్టీమరదేనని చెప్పేటప్పటికి మటుకు ఎక్కబుద్ధయిందికాదు. బొత్తిగా చిన్నదిగా ఉంది. మామూలు రాదారీ పడవంతంగా లేదు. స్టీమరయితే మట్టుకు అంత చిన్న దాంట్లో సముద్రం మీద వెళ్ళడము ప్రమాదము కాదా అనుకున్నాను. దీని మీదనే వెళ్ళవలసి ఉంటే, ఇంతకంటే మళ్ళీ ఇంటికి వెళ్ళడము నయమనుకున్నాను. ఇలా ఆలోచిస్తూ నిలుచుండగానే కూలివాడు సామాను లోపల పెట్టేసి నన్నెక్కమని తొందరపెట్టాడు. ఇదేనా ఏమిటి కొలంబో వెళ్ళే స్టీమరు అన్నాను. కాదండి, పెద్ద స్టీమరు అయిదారు మైళ్ళు దూరాన లోపల ఉంది. ఇది దాని దగ్గిరకు తీసుకువెడుతుంది. ఎక్కండి త్వరగా అన్నాడు. అయితే ఫరవాలేదనుకొని ఎక్కాను. ఎక్కి అక్కడొకబల్ల మీద కూచున్నాను. కూచున్న కాసేపటికది బయలుదేరింది. మొత్తము జనము నా తోటి ప్రయాణీకులు పాతిక మందికంటే వుండరు.

గట్టు = ఒడ్డు
రాదారి = రహదారి
నయము = మంచిది

బయలుదేరిన ఒక్క అయిదు నిమిషముల వరకూ చాలాసరదాగా ఉంది. నీటితుంపరలు మీద పడుతూ, నేల అంతకంతకూ దూరమైపోతూ, ఒడ్డునున్న దీపాలు దూరమైనకొద్ది మిణుకు మిణుకు మంటూ, అన్ని వైపులూ చీకట్లు కమ్ముకువస్తూ, పైన నీలాకాశము, దానికి వ్రేలాడగట్టిన పాదరసపు బుడ్లలాగా అనేక చోట్ల నక్షత్రాలూ, క్రింద ఎటు చూసినా అగాధమైన సముద్రమూ, ఆ కెరటముల మీద లేస్తూ దిగుతూ ఉయ్యాల ఊగుతున్నట్టు అంతా మాబాగా. ఉంది.నాకే కవిత్వము రాకపోవడము మంచిదయింది. ఇప్పుడున్న కవులకి తోడు నా బోటివాడు ఇంకొకడు బయలుదేరితే భరించలేకపోయేవాళ్ళు ఆంధ్రులు.

నీలాకాశము = నీలంరంగు గల ఆకాశం
అగాధము = లోతు
కెరటము = అల
భరించుట = ఓర్చుకొనుట

కొంచెము సేపటికి పగలస్తమానమూ భోజనము లేని కారణాన్నో ఎందుచేతనో కాని వుపద్రవమైన తలనొప్పి ఆరంభించింది. కాస్త ఎక్కడయినా ఒరుగుదామా అంటే ఎక్కడా ఖాళీ లేదు. అలాగే తలపట్టుకు కూర్చుండగా వికారము కూడా ఆరంభమైంది ఏమిరా దేవుడా ఎలాగు, కొంపతీసి జ్వరము వచ్చి పడిపోనుగదా! ఇంతదూరము వచ్చి మళ్ళీ వెనక్కు వెళ్లవలసి రాదుకదా! అన్నిటిమాటా అలా వుంచి మళ్ళీ ఇంటికి వెళితే సలుగురిలోనూ హాస్యాస్పదముగా ఉంటుందే అని ఏమీ తోచక కండ్లు మూసుకుని కూచున్నాను.

ఉపద్రవము = తీవ్రమైన ఆపద
హాస్యాస్పదము = నవ్వులాట

ఈ అవస్థలో ఇలా వుండగా ఇంకో ఆలోచన తోచింది. దాని తోటి మరీ హడలిపోయాను. ఆ ఆలోచన మొట్టమొదటనే తోస్తే ఎవళ్ళేమన్నా సరే, నవ్వినా సరే, తిట్టినా సరే, మాట్లాకుండా తిరుగుర్రైలులో ఇంటికి జేరుకునేవాణ్ణి. ఇప్పుడేమి చేయను! వెనక్కు తగ్గటానికి వీలుకనబడదు. ముందుకు సాగితే బతికే ఎత్తు కనిపించదు. ముందుకు వెడితే నుయ్యి. వెనక్కి వెడితే గొయ్యి లాగుంది నా బ్రతుకు. ఏమీతోచదు. ఇంకొకళ్ళ సలహా అడగడానికి మనసొప్పదు. ఒక్కసారి ఇంటి సంగతి జ్ఞాపకము వచ్చింది. ఆహా! ఎంత తెలివితక్కువపని జరిగిందనుకున్నాను. నా కింగ్లండు వెళ్ళమని సలహా యిచ్చిన వాణ్ణి నోటి నిండా తిట్టాను. ఒక్కడినే కొడుకునని నా మీద ఎంతో ఆశపెట్టుకున్న నా తల్లిదండ్రులెంత విచారిస్తారో కదా అనుకున్నాను. ఏమనుకుంటే ఏమిలాభము?

ఇంతకూ అసలు సంగతేమిటంటే ఈ చిన్న స్టీమరులో నుంచి పెద్ద స్టీమరెక్కడ మెలాగా అని సందేహం కలిగింది. కొంతసేవు ఏమీ తోచలేదు. హటాత్తుగా మా ఊళ్ళో ఒకళ్ళు చెప్పుకుంటున్న సంగతి జ్ఞాపకము వచ్చింది. చిన్న స్టీమరులో నుంచి పెద్ద స్టీమరెక్కే ఉపాయము చెప్పుకుంటున్నారెవ్వరు. అది నేను వినడము సంభవించినది. పెద్ద స్టీమరు మీద నుంచి చిన్నగాని దగ్గరకొక తాడు నిచ్చెన దింపుతారట. చిన్నస్టీమరెప్పుడూ కెరటాల వల్ల పైకొక మాటు లేవడమూ, ఒక మాటు దిగడమూ ఉంటుంది. కనుక ఆ నిచ్చెన ఎప్పుడూ అందుబాటులో ఉండదట అందుకని ప్రయాణీకులు సమయము కనిపెట్టి కెరటమువల్ల పైకి లేచినప్పుడు ఎగిరి ఆ నిచ్చెన అందుకుని ఎక్కి పైకి వెళ్ళవచ్చునట. అట్లా చేతకాని వాళ్ళను నడుముకొక తాడుగట్టి పెద్దస్టీమరు మీద నుంచి కొక్కెమున్న గొలుసొకటి దింపి, ఆ కొక్కానికి తాడు తగిలించి పైకి లాగుతారట. ఈ మనిషి నడ్డిని ఉన్న తాడు తెగిపోయినా, ముడి ఊడిపోయినా మనిషి కిందనున్న స్టీమరులోనే బహుశా పడవచ్చుననీ, తప్పితే సముద్రములో తప్ప మరి యెక్కడా పడదని, ఒకవేళ సముద్రములో పడ్డా కాని ప్రాణభయమేమీ లేకుండా వలవేసి మనిషిని మళ్ళీ త్వరలోనే పట్టుకుంటారని చెప్పుకోగా విన్నాను ఆఖరు మాటలవల్ల, విన్నప్పుడు కొంచెము ధైర్యముకలిగినా, తీరా తరుణము వచ్చినప్పుడాలోచిస్తే అంత ధైర్యంగా లేదు. ఏమంటే ఒకవేళ స్టీమరులో పడితే తలకాయబద్దలు కావచ్చును. లేదా మరొక విధమైన దెబ్బలేమయినా తగలవచ్చును. అలా కాక సముద్రములో పడితే పైవాళ్ళు వల వెతికి తీసుకువచ్చేలోపల కెరటాలు మనను అవతలికి కొట్టి వెయ్యవచ్చు. పడినచోటనే ఉంటామని నమ్మకమేమిటి? ఉంటే మటుకు అంతదాకా ప్రాణము నిలుస్తుందో నిలవదో? ఒకవేళ నిలిస్తే ఈ లోపల ఏ పెద్ద చేపైనా వచ్చి మన్ని ఫలహారము చేస్తే గతేమిటి? ఈ మోస్తరుగా వరివరివిధాల ఆలోచన పోయింది. చిన్నప్పుడు ఈత నేర్చుకోక పోయినందుకిప్పుడు విచారించాను. పోనీ మాట్లాడకుండా దీని మీదనే తిరిగి వెనక్కు వెళ్లిపోదామా అనుకున్నాను గాని అంత తొందర ఎందుకు ఒక్కక్షణము ఓపిక పడితే అంతా తెలుస్తుంది కదా. అప్పుడే వీలయితే అలా చేయవచ్చును కదా అనుకున్నాను. ఇంక ఎప్పుడు స్టీమరు చేరుతామా అని ప్రాణాలు వుగ్గపట్టుకొని గుండెరాయి చేసుకుని ఒక్కమాటు ఇంటిదగ్గిరున్న వాళ్ళను తలుచుకుని పొంగివస్తున్న దుఃఖాన్ని అపుకొని శ్రీరామస్మరణ చేసుకుంటూ కూచున్నాను.

నడ్డి = నడుము
తరుణం = సమయం
వరివరి విధాలు = పలు విధాలు
వుగ్గపట్టు = శ్వాసబిగించు

స్టీమరు బహుతొందరగా సముద్రాన్ని చీల్చుకుని పరుగెడుతూ ఉంది. కాని ఇంజనుల ధ్వని, హోరుమని సముద్రమూ, పక్కనున్న వాళ్ల మాటల సందడితోటి నా తలనొప్పి మరింత అధికమైనది. కళ్ళు తెరిస్తే ప్రపంచమంతా గిర్రున బొంగరములా తిరిగిపోతున్నది.

స్మరణ = జపం

ఇంతలోకే అదుగో స్టీమరంటే, అదుగో స్టీమరన్నారు. దాని మీద దీపాలు తప్ప ఇంకేమీ కనబడలేదు. ఈ చిన్న స్టీమరు కొంచెము నెమ్మదిగా వెళితే బాగుండును. లేకపోతే చీకటిచాటున దాన్ని కొట్టుకుంటుందేమోనని భయపడ్డాను. నేననుకున్నట్టుగానే కొంచెము జోరు తగ్గించారు. నెమ్మదిగా దాని దగ్గిరకి చేరాము. మా దానికంటే అది చాలా పెద్దదిగా,

కొండలాగ ఎదురుగుండా ఉన్నది. మా స్టీమరు బహునెమ్మదిగా హడలిపోతున్నట్లు దగ్గిరికి చేరి పెద్ద స్టీమరు పరాసరినే నిలబడ్డది. పైకి చూస్తే తాడి ఎత్తున నల్లగా గోడ పెట్టినట్లు పెద్ద స్టీమరు కనపడుతున్నది.

తలనొప్పితోటైతేనేమి, వికారముతోటైతేనేమి, భయముతోటైతేనేమి, నా ఒళ్ళు కంపరమెత్తిపోతున్నది. అది వరకు ఏమూలైనా కొంచెం ధైర్యముంటే అది కాస్తా యిప్పుడు భగ్నమైంది. ఇంక ఎవళ్లు ఏమన్నా, ఎన్ని అన్నా, ఎంత నవ్వినా ఇంటికి వెళ్ళడమే మంచిదనుకున్నాను. నవ్వే వాళ్ళకేం నవ్వుతారు. పోయేది నా ప్రాణముకాని వాళ్ళది కాదు గదా. ప్రాణము పోతే నవ్వే వాళ్ళెవరూ ప్రాణమివ్వరుకదా. ఈ వచ్చింది, చూసింది చాలు. ఈ మాత్రమేనా ఇల్లు కదలడము ఈ వంకవల్ల కలిగింది. చెన్నపట్నంలో ఇంకో వారము రోజులుండి సరదాగా అన్నీ చూసిపోదామని నిశ్చయము చేసుకున్నాను.

కంపరము = వణుకు
భగ్నము = విరిగి పోవుట, ఆటంకము
ఈ వంక = ఈ కారణం

ఇంతలోకే ఆ స్టీమరు వాళ్లూ, ఈ స్టీమరు వాళ్లూ, మాట్లాడుకోవడము, ఏదో కేకలు వేసుకోడమయిన తరువాత పైనించి ఒక నిచ్చెన దింపారు. నిచ్చెన తిన్నగా మా స్టీమరులోకంటా ఉంది. నిచ్చెనకు పైన ఒక పెద్ద దీపముంది. నిచ్చెనకూడా ఏదో ఒక మోస్తరు తాడు నిచ్చెన కాకుండా చక్కగా విశాలమైన మెట్లు, పక్కల పట్టుకోడానికి కర్రకమ్ములు అవీ వుండి మామూలు మెట్లలాగా వున్నాయి. మా స్టీమరు కూడా నేను భయపడ్డట్టు కెరటాల మీద ఆకాశమండలాని కెగురుతూ పాతాళానికి దిగుతూండకుండా, కొంచెమించుమించుగా కదలకుండానే వున్నది. ఇదంతా చూస్తే నేనిదివరకు విన్నదంతా అబద్ధమని తేలింది. ఇప్పుడు ప్రాణభయమేమీ లేదని ధైర్యము కలిగింది. మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్ళవలసిన అవసరము లేదుకదా అనుకున్నాను. దానితోటి కొంత ధైర్యము తెచ్చుకుని తలనొప్పి ఇంకా బాధిస్తున్నా అందరితోపాటు నేనూ లేచాను. పైకెక్కడానికి లేచి నా సామాను దగ్గిరకు వెళ్ళి తీసుకుపోబోయాను. అక్కడొకతనుండి నేను వెళ్ళవచ్చునని, సామాను వెనుకనుంచి వస్తుందని చెప్పాడు. సామానంతలా విడిచిపెట్టి వెళ్ళితే ఏమి కొంప మునుగుతుందో అని భయపడ్డాను. మళ్ళీ వాణ్ణి ఒకమాటు సామాను జాగ్రత్తగా వస్తుందా అంటే వస్తుంది అని ధైర్యము చెప్పాడు. తక్కిన వాళ్ళంతా కూడా వాళ్ల సామానులు విడిచిపెట్టి వెళ్ళుతున్నారు. అందుచేత ఫరవాలేదు కదా అనుకుని అంతసేపటి నుంచి చేతులలో వున్న దొంసాని టోపీ నెత్తుకు పుచ్చుకుని తక్కిన వాళ్ళతోటి పాటు నేనూ నిమ్మళంగా పైకెక్కాను. ఆఖరు మెట్టెక్కి లోపలికి తొంగిచూసేటప్పటికి నాకు చాలా ఆశ్చర్యం వేసింది.

నిమ్మళంగా = తాపీగా

మామూలుగా రాదారి పడవల కంటే బాగా పెద్దదిగా వుండి రెండు మూడు పెద్దపెద్ద హాలులు అందులో బల్లలు ఉంటాయి కాబోలు అనుకున్నాను. తీరా చూస్తే ఇదొక పెద్ద మహారాజభవనములా ఉన్నది. లోపలంతా చక్కని దీపాలు, నేల మీద తివాసులూ, గొప్పగొప్ప సోఫాలూ, కుర్చీలు, బల్లలూ సమస్తమూ ఉన్నాయి.

భవనము = సౌధం
సమస్తము = అన్నీ

ఇంకా మంచాలూ, పరుపులూ వేసి పడుకోడానికి వేరే గదులు, స్నానాల గదులు,

పాయఖానాలు, వంటయిళ్ళు, భోజనాల సావిళ్ళు అన్నీ వేరువేరుగా వుండేటట్లు వున్నాయి అనుకున్నాను.

అయినా మళ్ళీ ఎంత పెద్ద స్టీమరైతేమట్టుకు ఇవన్నీ ఎలా వుంటాయి? ఈ ఒక్క గదీమట్టుకు పైకి రాగానే దర్జాగా కనబడడానికి, ఇలా కుర్చీలూ, బల్లలూ వేసి వుంటారనుకున్నాను.

నేనక్కడ నిలుచుని ఊరికే ఇలా ఆశ్చర్యపోతూ ఉంటే ఒక పెద్దమనిషి వచ్చి నన్ను పలకరించాడు. నేనెక్కడికి వెడుతున్నానో అడిగి తెలుసుకుని తను నేటాలు వెళుతున్నానని చాలాసార్లిదివరకు వెళ్ళాననీ దేశాటనము చాలా మంచిదని ఇంకా ఏమేమిటో మాట్లాడాడు. నాకు తలనొప్పివల్ల అతను చెప్పేవన్నీ నా తలకెక్కలేదు. ఆ పైన రోజన్తమానమూ తిండిలేకపోవడమువల్ల కడుపులో దహించుకుపోతున్నది. రొట్టెలు కాల్చుకోడానికి ఓపికలేదు. పోనీ ఎలాగో శ్రమపడుదామా అంటే వీలుకనబడదు. ఏమీ తోచడము లేదు. వచ్చేటప్పుడు ఇంకా కాసిని ఇడ్లీలూ, అరటిపండ్లయినా తెచ్చుకొన్నాను కాను అనుకున్నాను. ఏమంటే ఏమి లాభము, ముందు దారేమీ కనబడదు. ఆ నేటాలు వాడు వాడిదారి నేదో వాడు వాగుతున్నాడు. కాసేపు చేతనైతే నోరుమూసుకుని కూచోమందామనుకున్నాను.

మా స్టీమరు కూతకూసి బయలుదేరింది. ఇంతలోకే గంట ఒకటి వినపడ్డది. ఆ గంట ఏమిటా అనుకున్నాను. నా పక్కనున్న నేటాలు సోదరుడు భోజనానికి వెళుదాము రమ్మన్నాడు. నాకా మాటలు నమ్మబుద్ధికాలేదు. ఏమిటి, ఎక్కడిది అని రెట్టించి అడిగాను. భోజనాల హాలులోకి వెళ్ళి భోంచేద్దామన్నాడు. వాడి మాటలు వింటే నాకు చస్తున్నవాడి నోట్లో అమృతము పోసినట్లున్నది. పోతున్న ప్రాణము వెనక్కు వచ్చింది. దేవుడింకా మన పక్షాన్ని వున్నాడనుకొన్నాను. స్టీమరు మీద మనకు భోజనము ఎవరు పెడతారు. ఎందుకు పెడతారు. ఏమి పెడతారన్న సంగతేమీ అలోచించలేదు. ఏమిటో ఆహారమంటూ కొంత, లోపలపడి ప్రాణమంటూ కొంత నిలిస్తే తక్కిన సంగతులు ఆలోచించవచ్చు ననుకున్నాను.

రెట్టించి = పదేపదే

తిన్నగా నా స్నేహితుణ్ణి అనుసరించి నడిచాను. ఇప్పుడు చూసిన గదే అనుకుంటే అంతకంటే తమాషాగా ఉంది ఈ గది. గదికి మధ్య పెద్ద పొడుగాటి బల్లవుంది. దానిపైన తెల్లనిగుడ్డ పరిచారు. దానిమీద చక్కని పింగాణీ పళ్ళాలూ, గాజు గ్లాసులూ, కత్తులూ, చంచాలూ ఇంకా ఏవేమిటో ఎన్నో ఉన్నాయి. చిన్న గాజుగిన్నెల్లో వెన్న వున్నది. బల్లపక్కను కుర్చీలు అమర్చి వున్నాయి. మేము ప్రవేశించేటప్పటికప్పుడే కొంత మంది వచ్చి కుర్చీల మీద కూచున్నారు. మేమూ వెళ్ళి చెరి ఒక కుర్చీ అలంకరించాము.

కూచుని నా స్నేహితుణ్ణి ఈ కత్తులూ, కఠార్లూ ఎందుకు భోజనము చేసే చోట అని అడిగాను. సిగ్గు విడిచి అడిగి తెలుసుకోకపోతే మాటదక్కేటట్లు కనబడలేదు. ఇంకో నిమిషానికి వడ్డన అవడము, భోజనానికి కూచోవడము సంభవిస్తుంది. ఇంకప్పుడు వెర్రిమొహము వేస్తే బాగుండదు. అందుకని ముందే తెలుసుకుని వుంటే మంచిదని యుక్తిగా నేను వట్టి అజ్ఞానుణ్ణి

యుక్తి = ఉపాయం

అని అతను అనుకోకుండా గడసుతనంగా అడిగాను. అడుగుకే పాపము ఆ పెద్దమనిషి చెప్పాడు వాటి వుపయోగము.

ఇంక వడ్డన అరంభించబోతున్నారు. కత్తులూ వుపయోగించడము మనకు చేతవుతుందో కాదో చూదామనుకుని ఒక చేత్తోటి కత్తిపుచ్చుకొని చివర పండ్లున్నచెంచా రెండో చేత్తో గుప్పిటలో గట్టి పట్టుకుని గునపము భూమిలోకి దింపినట్టు ఎత్తి రొట్టె మీద గుచ్చబోయాను. అలా కాదు జాగ్రత్త కంచము బద్దలవుతుందని నా స్నేహితుడు నిమ్మళంగా చెపుతూనే వున్నాడు. ఆ మాట నేను వినిపించుకోలేదు.

నిమ్మళము = నెమ్మది

ఇంతటిలోకే వచ్చే ప్రమాదమేమిటి, ఈ మాత్రము చేతకాకుండా వుంటుంది గనుకనా, ఇదొక పెద్ద బ్రహ్మవిద్యా ఏమిటని రొట్టె మీదికి నా శక్తి కొద్ది పండ్లున్నచంచా గభీమని దింపాను. కూర్చున్న వాళ్లంతా ఊపిరి బిగబట్టుకుని ఏమి జరుగుతుందా అని చూస్తున్నారు. దింపేసరికి తలనొప్పిగా వుండడం చేతనో ఏమోకాని గురి తప్పి రొట్టె చివర తగిలి దానిమీద నుంచి జారిపోయి కంచం అంచుకు తగిలి దానిమీద నుంచి కూడా జారిపోయి బల్లకు గుచ్చుకుంది.

ఆ అదురికి రొట్టెముక్క జానెడు ఎత్తున ఎగిరి బలికి తీసుకువెళ్ళిన మేకపిల్ల ఏలయితే తప్పించుకు పారిపోయినట్లు నా పక్కనున్న నాలుగు కంచాల మీద నుంచీ దాటి అయిదో కంచం ప్రక్కన దాక్కున్నది. నా కంచము కూడా నాబోటివాళ్ళు అనేక మందిని చూసివుండాలే. అయినా కంగారుపడి వచ్చి నా వొళ్ళో పడ్డది. ఇంతవరకూ ప్రమాదమేమీ కలగలేదని సంతోషించాను. కంచము కిందపడితే రెండు చెక్కలయ్యేది. దాని ఖరీదు ఏ అణో, బేడో అయినా వాళ్ళు వచ్చి రెండురూపాయలో, మూడురూపాయలో తెమ్మంటే వచ్చినట్లు ఇచ్చుకోవలసిందే గదా. అలాంటిదేమీ లేకుండా తప్పిపోయింది ఇవ్వాళ లేచినవేళ మంచిదే ననుకున్నాను.

అదురు = భయంతో కదిలేది

నా పక్కనున్న వాళ్ళంతా నవ్వడం మొదలు పెట్టారు. ఎందుకు వస్తుంది నవ్వు. అలా అస్తమానమూ అయినదానికీ కానిదానికిని? 'ప్రమాదో ధీమతా మపి' అన్నారు. ఎవళ్ళకైనా వస్తుంది పొరబాటు, ఏమిటి దానికి?

అస్తమానం = ఉదయం నుంచి సాయంత్రం దాకా
ప్రమాదో ధీమతామపి = తెలివి, ధైర్యం కలవారికి కూడా ప్రమాదాలు కలుగుతాయి

ఒళ్ళో పళ్ళెము తీసి మళ్ళీ బల్లమీద పెట్టాను. అసలు దహించుకుపోతున్న ఆకలికితోడు వాళ్ళు నవ్వడముతోటే నాకు కోపము వచ్చింది. ఇప్పుడూరుకుంటే ఇంక పరాభవముగా వుంటుందనుకుని మళ్ళీ యింకో రొట్టెముక్క చేత్తో తీసుకుని దేవుడిచ్చిన చేతులుండగా ఈ వెధవ కత్తులూ అవీ ఎందుకూ, మన యిష్టము వచ్చినట్టు తింటే వాళ్ళేం కొడతారా, తిడతారా అని నా స్వతంత్రము తెలియపరచడానికి ఆ రొట్టెముక్క వెన్నలో అద్దుకుని కొరుక్కు తినడం మొదలుపెట్టాను. నా పక్కనున్న అతను వద్దని సలహా యిస్తూనే వున్నాడు. కాని నేను లక్ష్యపెట్టలేదు. అదివరదాకా నవ్వుతున్న తక్కిన వాళ్ళంతాను, వాళ్ళకేదో నేను మహాపకారము చేసినట్లుగా నాకేసి కోపముగా చూడడు మొదలుపెట్టారు. చూస్తే నాకేమీ భయమా? నేనంతకంటే కోపంగా వాళ్ళకేసి చూసి నా పని నేను కానిచ్చాను.

పొరపాటు = తప్పు
దహించుట = కాలుట
పరాభవము = అవమానము
లక్ష్యపెట్టు = లెక్కచేయుట

డోకు = వాంతి
శక్యము = సాధ్యం

రెండు ముక్కలు నోట్లో పెట్టుకున్నాను. అవింకా పూర్తిగా గొంతుకు దిగాయోలేదో మూడోసారి నోట్లో పెట్టుకుందామని చెయ్యెత్తాను. కడుపులో చెయ్యిపెట్టి కలిపినట్టు కలవరము బయలుదేరి పెద్ద తాడిలావున్న డోకు వచ్చింది. చటాలున చేతిలో రొట్టెముక్క కంచంలో పారవేసి నోటికి చెయ్యి అడ్డుపెట్టుకొని లేచాను. ఎక్కడికి వెళ్ళడానికీ, ఏమి చేయడానికి తోచలేదు. అంతకంతకు లోపలినుంచి ఊరికే పెల్లగిలి వస్తున్నది, ఆపడానికి శక్యము కావడము లేదు. ముందు గదిలో నుంచి అవతలికి పోదామని గుమ్మముకేసి రెండడుగులు వేశాను. లోపలి నుంచి వస్తున్న ప్రవాహము నా చేతినవతలికి తోసి కొంత బయటపడ్డది. మళ్ళీచెయ్యి అడ్డుపెట్టుకున్నాను. ఒక నౌకరు నా అవస్థచూసి చటుక్కున దగ్గరికి వచ్చి నా రెక్కపట్టుకొని ఒక గదిలోకి లాక్కుపోయినాడు.

అక్కడ రైలులో మొహము కడుక్కోడానికి ఉన్నట్టుగానే ఏర్పాటున్నది. పూర్తిగా వాంతి అయింది. గడిచిన దినమంతా తిండిలేకపోయినా అంత పదార్థమెక్కడనుంచి వచ్చిందో కాని వారము దినములు తిన్నంత వెళ్ళిపోయింది. నోరూ చెయ్యీ శుభ్రముగా కడిగివేసుకున్నాను. కడుపులో పేగులన్నీ నొప్పులుగా ఉన్నాయి. తల బద్దలవుతున్నది. కండ్లు తిరుగుతున్నాయి. కండ్లు తెరిస్తే ప్రపంచమంతా గిర్రున తిరిగిపోతున్నట్టున్నది. కాళ్ళు తేలిపోతున్నాయి. కింద పడిపోతానేమోనని భయము వేసింది.

దృష్టిదోషము = కనుచూపు తప్పు దృష్టి

నన్ను తీసుకువచ్చిన నౌకరు అక్కడనే ఉన్నాడు. మళ్ళీ నన్ను చెయ్యిపట్టుకుని తిన్నగా గదిలోకి తీసుకువెళ్ళాడు. గది చాలా చిన్నది. కాని అందులో ఒక చిన్న మంచమున్నది, దాని మీద శుభ్రమైన పరుపు వేసి పక్కవేసి ఉంది దానిమీద పడుకోమన్నాడు. ఈ పరుపు పాపము ఎవరిదోను? ఎలాగో తంటాలుపడి హాలులో కుర్చీలో కూర్చుంటాను. లేకపోతే ఎక్కడైనా స్థలము చూపిస్తే నా మంచము వేసుకు పడుకుంటాను అని చెబుదామనుకున్నాను. కాని నోటివెంట మాటరాలేదు. గదిలో వస్తువులేమీ కానవడడములేదు. మాట్లాడకుండా ఆగివున్న వాడికిమల్లే మంచముమీద పడ్డాను. కాలిజోడైనా విప్పుకోలేదు. ఇదంతా భోజనము దగ్గిర కూర్చున్నవాళ్ళ దృష్టిదోషము వల్లనేమోననుకున్నాను. కాస్త దిగతుడిచిపోసే వాళ్ళయినా లేరుకదా అని విచారించాను. ఈ తలనొప్పి అదీ చూస్తే పెద్దజ్వరము ఏమైనా వస్తుందేమోననుకున్నాను. ఇలా అనుకుంటూండగానే కళ్ళు కూరుకువచ్చినాయి. ఇంక నా ఒళ్లు నాకు తెలియదు.

కులాసా = క్షేమం
దివ్యంగా = క్షేమంగా

కొంతసేపటికి రాత్రి నౌకరు వచ్చి లేపితే మెళకువ వచ్చింది.కండ్లు తెరచి చూసేసరికి తెల్లవారింది. కొలంబో చేరాము. లేవండి, దిగాలన్నాడు. లేచాను. తలనొప్పి తగ్గింది. తేలికగా ఉంది. జ్వరము గిరము ఏమీ రాలేదు. చలాగ్గానే తేలాను అనుకున్నాను. కులాసాగా వుందా అని బంట్రోతు అడిగాడు. దివ్యంగా వుందన్నాను. లేచి తలగుడ్డ సవరించుకుని, నా సామానెక్కడ వుంది అన్నాను. 'కిందకి వెళ్ళిపోయింది మీకంటే ముందేను. మీరుకూడా దయచేయం'డన్నాడు.

రాత్రి చూసుకోలేదు. సామాను జాగ్రత్తగా వుందో లేదో? పైనుండగా చూస్తే ఏమన్నా లోటువస్తే అడిగిపోతానని కాబోలు అప్పుడే దింపేశాడని భయమువేసింది. లేచి నుంచుని చూసేటప్పటికి నేను చెన్నపట్నములో కొన్న దొరసాని టోపీ ఒక బల్లమీద పెట్టి వుంది. రాత్రి బంట్రోతు తీసుకువచ్చి పెట్టివుంటాడనుకొన్నాను. దానికేసి చూడకుండా మాట్లాడకుండా పైకి వచ్చాను.

## పాఠగత ప్రశ్నలు -4

కింది వాక్యాలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. తూత్తుకుడి స్టేషనులో పార్వతీశానికి పరుగెత్తుతూ వచ్చిన రైలు బంట్రోతు అందించిన వస్తువు ( )

అ)దొరటోపీ ఆ)బొంత ఇ)దొరసానిటోపీ ఈ)తలపాగా

2. ట్యుటికోరన్‌లో స్టీమరు ఎక్కినతర్వాత పార్వతీశానికి జ్ఞాపకం వచ్చిన సంగతి ( )
అ)రైలులో పరిచయమైన వ్యక్తి సంగతి ఆ) మద్రాసులోని సత్రం సంగతి
ఇ)తండ్రి సంగతి ఈ)ఇంటి సంగతి

3. భోజనాల హాలులోకి వెళ్ళి భోంచేద్దాం అన్న మాటలు విన్న పార్వతీశానికి ( )

అ)చస్తున్న వాడినోట్లో అమృతం పోసినట్లైంది ఆ)ఏడుస్తున్న వాడికి తాయిలం లభించినట్లైంది
ఇ)నవ్వు వచ్చింది ఈ)దుఃఖంవచ్చింది

4. ఎవరైనా చేస్తారు పొరపాటని పార్వతీశం ప్రస్తావించిన సూక్తి ( )

అ) అలస్యం అమృతం విషమని ఆ)ప్రమాదో ధీమతా మపి అని ఇ)కలసి ఉంటే కలదుసుఖమని ఈ)చేయిజారితే నోరుజారుతుందని

5. కొలంబో వెళ్ళేస్టీమరులో ఆహార పదార్థాలను నోటిలో పెట్టుకొన్న పార్వతీశానికి ( )

అ) కడుపులో చేయిపెట్టి కలచినట్లైంది ఆ)చాలా రుచిగా కనిపించాయి ఇ)కొంచెం కారంగా, ఉప్పగా అనిపించాయి ఈ)అసహ్యం వేసింది

**జవాబులు** : 1-ఇ, 2-ఈ, 3-అ, 4-ఇ, 5-అ.

## 5

సుమారేడు గంటలైంది. అప్పుడే దిగవలసిన వాళ్ళంతా దిగారు. నేనే ఆఖరు. నేను నిమ్మళంగా దిగాను. కిందంతా మహా హడావిడిగా ఉంది. ఇటు వెళ్ళేవాళ్ళు అటు వెళ్ళేవాళ్ళు, స్టీమరు మీద నుంచి దిగినవాళ్ళకోసము వచ్చినవాళ్ళు, ఊరికే వేడుక చూడ్డానికి వచ్చినవాళ్ళు, కూలీవాళ్ళు, ఒకళ్ళేమిటి సముద్రము ఒడ్డంతా కిటకిటలాడుతున్నది. పోర్టురునిండా స్టీమర్లు చాలా ఉన్నాయి. ఈ హడావుడి అంతా చూస్తూ నిమ్మళంగా సామాను దగ్గరికి వెళ్ళాను. సామానంతా జాగ్రత్తగానే ఉంది. పాపము పెట్టెకూడా ఏమీ నలిగిపోకుండానే దింపారు వాళ్ల ధర్మాన్ని.

పోర్టురు = ఓడరేవు

ఒక కూలీవాడిని కేకవేసి సామాను వాడి నెత్తిమీద పెట్టి బండ్ల దగ్గిరికి వస్తున్నాను. వెనుకనుంచి ఎవరో పిలుస్తున్నట్టు వినబడ్డది. నన్ను కాదనుకున్నాను మొదట. ఇక్కడ నన్ను పిలిచేవారెవరుంటారని ముందుకు నడిచాను. మళ్ళీ కేక వినబడేసరికి ఆగి వెనక్కి చూశాను. రాత్రి స్టీమరులో బంట్రోతు ఆ దిక్కుమాలిన దొరసాని టోపీ తీసుకుని పరుగెత్తుకుని వస్తున్నాడు. అది నాకు వదిలే ఉపాయము కనబడలేదు. మొదటనే రైలులో నుంచి ఎక్కడైనా పారేస్తే తీరిపోయేది. ఇంత బాధ లేకపోయేది. పోనీ వృథాగా పారేయడమెందుకు రైలులో విడిచిపెడితే ఎవళ్ళయినా తీసుకుంటారని ఆలోచిస్తే అదేమీ సాగిందికాదు. ఇప్పుడు ఎక్కడికి వెళ్ళితే అక్కడికి కూడా తరుముకు వస్తున్నది. ప్రపంచములో ఇంత న్యాయబుద్ధి ఉందని ఇది వరకెప్పుడూ అనుకోలేదు. ఏ వస్తువైనా ఎక్కడైనా మరచిపోతే మళ్ళీ ఇకది దొరకడం దుర్లభమని చాలా మంది చెప్పారు. ఆ అభిప్రాయం సరికాదని ఇప్పుడే తెలిసింది. ఏదైనా ఎవళ్ళకైనా అనుభవం లోనికివస్తేనేగాని తెలియదు. ఇక ముందెప్పుడైనా ప్రపంచములో అన్యాయమూ, దొంగతనం ఉందని చెబితే నేను నమ్మను. ఇక ఈ టోపీ ఎక్కడ మరచిపోయినా నన్ను కూడా వెంబడించేటట్టున్నది. అందుకని మాట్లాడకుండా ఈసారి మట్టుకా టోపీ తీసుకుని ఎవళ్ళూ చూడకుండా ఏ అర్ధరాత్రివేళో నడి సముద్రంలో గిరాటు వేస్తాను. లేకపోతే మళ్ళీ సముద్రములోనైనా పగలు పారేస్తే ఏ దౌర్భాగ్యుడో చూసి అది వలవేసి తీసి మళ్ళీ తీసుకొచ్చి ఇస్తాడేమోనని భయం వేస్తుంది. ఆ టోపీ చూస్తే మట్టుకు నాకు మహా చెడ్డ అసహ్యం! బోలెడంత ఖరీదు దాని మొహాన్ని తగలేయడమేకాకుండా పైగా అది పారేసి పోతూంటే వెనకనుంచి తీసుకొచ్చిన ప్రతివాడికీ ఏదో బహుమతి చేసి, నా కమిత ప్రియమైన వస్తువేదో పోకుండా తీసుకువచ్చినట్టు సంతోషము కనపరచాలి. ఇంతమట్టుకి సహించడమే చాలా కష్టము. ఈ మాటుకింక తప్పదు గనుక మళ్ళీ ఆ తెచ్చినవాడి ముఖాన ఒక పావలా తగలేసి ఆ దరిద్రపు టోపీ తీసుకుని బండి దగ్గరకెళ్ళాను

తరుముకువచ్చు = పరుగు పెడుతూ వెంటపడు
దుర్లభం = సాధ్యంకానిది
అమిత = మిక్కిలి
ప్రియము = ఇష్టము

చెన్నపట్నములో వచ్చిన చిక్కే యిక్కడాను. అక్కడ కలిగిన సందేహమే యిక్కడాను. ఎక్కడ బస చేయడమా అని. ఇక్కడి దరిద్రులకు తెలుగురాదు. చెన్నపట్నములో కొంత అనుభవమైంది గనుక కొంచెం ఇంగ్లీషు వచ్చినట్టు ముఖముకల ఒకాయన్ని పిలిచి అడగ్గా,

సందేహము = అనుమానము
బస = నివాసం

ఇక్క శ కూడా దగ్గిరలో ఒక సత్రము వున్నదనీ, ఆ సత్రములోనే దుద్దు తీసుకుని భోజనము వేస్తురనీ తెలుసుకొని నా రథాన్ని అక్కడికి తోలమని సారథితో చెప్పాను. గదులూ, అవీ విశాలంగా వున్నాయి. స్నానానికి దానికి సౌకర్యముగా వుంది. జనసమ్మర్ద మాట్టే లేదు. బాగుందని సంతోషించి ఒక గది తీసుకొని సామానందులో పెట్టించేసి బండికి సెలవిచ్చాను. చెన్నపట్నంలో వాడికిమల్లే వీడు అట్టే దెబ్బలాడలేదు. కొంచము మర్యాదస్తుడులాగానే వున్నాడు.

సారథి రథం = నడిపేవాడు

ఇక సావకాశంగా పెట్టెతీసి పండ్లపాడి వగైరా తీసుకొని దంతధావనాదికము కానిచ్చి స్నానముచేసి కొంతసేపు కూర్చునేసరికి పదిగంటలైంది. భోజనము చేశాను. చెన్నపట్నములోనే నవ్వినవాళ్ళు ఇక్కడింకా నవ్వుతారని పట్టుబట్ట కట్టుకోవడం మానేశాను భోజనము చేసినంతసేపూ మనసుకు చాలా కష్టముగానే వుంది. ఇకముందు సంగతేమిటో, ఏమి చేయాలో తోచలేదు. లండనుకి ఏ స్టీమరు వెడుతుందో, ఎప్పుడు వెడుతుందో ఎక్కడ టిక్కట్లు ఇస్తారో ఏమీ తెలియదు. ఎవళ్ళ నడగడానికి ఇక్కడ ఎవళ్ళనూ యెరగనుగదా. ఒకవేళ నిన్నరాత్రి స్టీమరే తిన్నగా లండనుదాకా వెళ్ళేదేమో అడిగి తెలుసుకోనన్నా తెలుసుకున్నాను కాను. ఇక్కడ కూర్చుని ఆలోచిస్తే ఏమి లాభమని నా సూటువేసుకొని, తలగుడ్డ చుట్టుకుని వీధిలోకి బయలుదేరాను. ఒక దారీ తెన్నూ తెలియదు. ఎవళ్ళనైనా అడగడానికి వాళ్ళ భాష తెలియదు. ఏమైనా సరేనని దైవముమీద భారంవేసి ముక్కుకు సూటిగా బయలుదేరాను.

తెన్ను = దారి

కొంతదూరం వెళ్ళేసరికి పెద్దమనిషి సూటువేసుకుని చక్కగా క్షౌరము చేసుకున్న తలకాయమీద టోపీ పెట్టుకుని, మూడు గీతలో, నాలుగు గీతలో కనపడేటట్టు గంధము పెట్టుకుని ఎదురుగుండా వస్తున్నాడు. బహుశా ఈయనకింగ్లీషు వచ్చివుంటుంది అనుకున్నాను. అయన్ని ఆపి మీకింగ్లీషు వచ్చునా అని అడిగాను. వచ్చునన్నాడు. అయితే మీదేవూరన్నాను. కుంభకోణము అన్నాడు. కుంభకోణమనేటప్పటికి నుట్టుకు కొంచెము భయము వేసింది. మనమడిగిన దానికి సరిగ్గా జవాబు చెపుతాడో చెప్పడో అని. అయినా కుంభకోణము వాళ్ళంతా మోసము చేస్తారు గనుకనా, మన్ని మోసము చేస్తే మట్టుకి తనకేమి వస్తుందని 'అయ్యా! మీరొక్క సహాయము చేసి పెట్టాలన్నాను. నేనడిగిన వ టకా పెద్దమనిషి అపార్థము చేసుకుని అనుమానముతో నాకేసి చూసి 'నేనేమి చేయగలను వట్టి బీదవాడిని' అని వెళ్ళిపోబోతున్నాడు. అయన్ని మళ్ళీ ఆపి నాకాయనవల్ల ధనసహాయమేమీ అక్కరలేదని అభయమిచ్చి 'ఒక విషయము మిమ్మల్ని అడిగి తెలుసుకోవాలని ఉంది నాకు' అన్నాను 'ఏమిటి' అన్నాడు. నే చెప్పబోయే విషయము మాత్రమే ఎవళ్ళ దగ్గిరా మట్టుకు చెప్పవద్దన్నాను. సరేనన్నాడు. 'నేను లండన్ వెళ్ళాలని బయలుదేరాను. ఇంటిదగ్గర మా వాళ్ళకు తెలియదు. అక్కడికి వెళ్ళే స్టీమరెప్పుడు బయలుదేరుతుందో, టిక్కెట్లు ఎక్కడిస్తారో ఈ సంగతేమన్నా తమకు తెలిస్తే, చెపితే సంతోషిస్తాను. ఇంటిదగ్గరే ఈ సంగతి తెలిస్తే వెళ్ళనివ్వరని భయపడి వచ్చేశాను. ఇక్కడెవళ్లనూ ఎరుగను నేను. అందుకని మీకేమన్నా తెలిస్తే దయచేసి చెప్పండి' అన్నాను 'ఓ ఇంతేగదా దాని కభ్యంతరమేమున్నది ఇలా ఫలాని చోటికి వెళితే 'టామస్ కుక్ అండ్

అపార్థము = తప్పు అర్థం

అభయము = హామీ

అభ్యంతరము = ఆటంకం

పవ్' అని బల్లకట్టి ఉన్న పెద్ద కంపెనీ ఒకటి కనబడుతుంది. తిన్నగా అందులోకి వెళితే టిక్కట్టు, మీకు కావలసిన యావద్విషయాలూ తెలుస్తాయి' అని చెప్పాడు.

యావద్విషయాలు = అన్ని విషయాలు, మొత్తం సమాచారం

'సరే బాగుంది. ఈ మాత్రం తెలిస్తే ఇంక లండన్ వెళ్ళామన్నమాటేను' అని అన్నాగా కంపెనీ దగ్గరికి వెళ్ళాను. ఆ కంపెనీ చూసేసరికి లోపలికి వెళ్ళడానికి భయము వేసింది. ఇంత దేశము తిరిగినా, అంతమేడ మట్టుకు ఎక్కడా కనబడలేదు. అది గాకుండా తీరా లోపలికి వెళితే స్టీమరు ఉందంటారో లేదంటారో? ఇంకో వారంరోజులదాకా రాదంటారా? లేకపోతే అసలిక్కడి నుంచి వెళ్ళడము మానేశాయి అంటారేమో? ఇక్కడి నుంచి స్టీమర్లు వెళ్ళడము లేదూ అంటే చచ్చినట్టు ఇంటికి వెళ్ళవలసిందే. ఇంకో వారము పదిరోజులు ఆలస్యమవుతుంది అంచేత ఈ లోపున మావాళ్ళు నా సంగతెలాగో తెలుసుకొని ఇక్కడికి వచ్చి పట్టుకుంటారేమో? అంతేకాకుండా ఎవళ్ళనీ కనుక్కోకుండా ఉజ్జాయింపు నేదో కొద్దిగా తీసుకువచ్చాను డబ్బు. ఇక్కడ తీరా చాలదంటే ఏమికాను నా గతి? ఇక్కడ మనకప్పు ఇచ్చేవాళ్ళెవరుంటారు? అని ఇన్ని విధాలుగా మనసుపోయి లోపలికి వెళ్ళడానికి కొంచెము సంకోచించాను.

ఉజ్జాయింపు = అంచనా

సంకోచించు = వెనుకా ముందు ఆలోచించు

ఏమైతే మట్టుకు ఇంతదూరము వచ్చిన తరువాత ఇక్కడ సంకోచిస్తూ నిలబడితే లాభమేముందని ఏమైతే అవుతుందని లోపల దణ్ణము పెట్టుకుని కంపెనీలోకి వెళ్ళాను. అక్కడొక బంట్రోతు కనబడి 'ఎక్కడికి' అన్నాడు. 'లోపలి' కన్నాను.

'ఎందుకు' అన్నాడు.

'ఊరికినే' అన్నాను.

'అయితే వెనక్కు తిరగండి' అన్నాడు.

'వెనక్కి ఎందు'కన్నాను.

'ముందు పనిలేనప్పుడు వెనక్కే' నన్నాడు. 'నాకు ముందు పని ఉంది' అన్నాను.

'ఏం పని' అన్నాడు.

'ఏమైతే మట్టుకు నీతోటి చెప్పాలా' అన్నాను.

'ఆఁ చెప్పా'లన్నాడు.

'ఎందు'కన్నాను.

అనేటప్పటికి వాడికి కోపము వచ్చి ఒకమాటు కండ్లెర్రజేసి నాకేసి చూసి 'నిన్ను లోపలికి వెళ్ళనివ్వడా'నికన్నాడు. నీ వెళ్ళనిచ్చేదేమిటన్నాను.

'నే వెళ్ళనివ్వక్కర లేకపోతే వెళ్ళలేదేమి' అన్నాడు.

'వెడతా' నన్నాను.

'వెళ్ళు చూద్దాము' అన్నాడు.

'నా యిష్టమైనప్పుడు వెళ్ళుతాను. నీ అజ్ఞ ఏమిటి నాకు?' అన్నాను. ఒక నిముషము వాడు మాట్లాడక ఊరుకున్నాడు. నేనూ ఏదో ఆలోచిస్తున్నట్లు గోడలకేసి, మేడ మెట్లకేసి జేబుల్లో చేతులు పెట్టుకు చూస్తూ నిలబడ్డాను. కాని లోపల మట్టుకు భయముగానే ఉంది. తీరా సాహసించి ముందుకు అడుగులేస్తే వాడు రెక్కట్టుకుని వెనక్కు లాక్కువెడతాడేమో. ఇంగ్లండు వెడుతున్నప్పుడటువంటి పరాభవము జరగడము బాగుండదు. సరే, అయినా ఏంచేస్తాడో చూద్దామని ఒక అడుగు ముందుకు వేశాను.

ఆజ్ఞ = అనతి
సాహసం = ధైర్యం
పరాభవము = అవమానం

వెనక నుంచి తుపాకి పేల్చినట్లు 'అగు' అన్నాడు. వెనక్కి తిరిగి చూసి 'ఏం! అలా ఉలిక్కిపడ్డావ' న్నాను. ఇంక వాడు కోపము పట్టలేకపోయినాడు. తిన్నగా నా దగ్గరికి వచ్చి నా భుజముమీద చెయ్యివేసి 'ఇంక నీ పెంకె వేషాలన్నీ కట్టిపెట్టి మర్యాదగా బయటికి వెళ్ళ'మన్నాగు. వాడు భుజమ్మీద చెయ్యి వేసేసరికి నాకూ కోపము వచ్చింది. భుజమ్మీద చేయి తీసివేసి 'నీవు బంట్రోతువన్న సంగతి మరచిపోయినట్లున్నావు. ఇందాక నుంచీ పోనీయని మర్యాదగా ఊరుకున్నాను. నీబోటి వాళ్ళను లక్షమందిని చూశాను. ఇంక అట్టే నీవు పెంకితనం చేశావంటే నీమీద రిపోర్టు చేయవలసి వస్తుంది. తీరా ఉద్యోగము పోతే అప్పుడు విచారిస్తే ఏమీ లాభముండదు. కాబట్టి జాగ్రత్త'ని ముందుకు నడవబోయాను. వాడింక ఏమీ సమాధానము చెప్పకుండా నా చెయ్యి పట్టుకుని తిన్నగా వీధిలోకి తీసుకువెళ్ళి దిగబెట్టి 'దిక్కున్నచోట చెప్పుకో'మన్నాడు. ఆలోచిస్తే దిక్కేమీ ఉన్నట్టు కనుపించలేదు. తీరా ఈ బంట్రోతుతో దెబ్బలాట పెట్టుకుంటే అసలు వ్యవహారము చెడుతుందేమోనని భయము వేసింది. ఇక్కడ వీడితో స్నేహము చేసుకుంటేగాని లాభము లేదని తోచింది. అందుకని మళ్ళీ వాడి దగ్గరికి వెళ్లి నెమ్మదిగా అర్ధరూపాయి చేతిలో పెట్టి 'నేను లండన్ వెళ్ళవలసిన మాట నిజమేను టిక్కట్టుకోసమని వచ్చాను. లేకపోతే ఇక్కడ నాకేమి పని గనుక కావలిస్తే చూడు ఇదిగో సొమ్ము' అని జేబులో వున్న డబ్బుతీసి వాడికి చూపించాను. వాడు అప్పుడు నామాట నమ్మి జరిగిన పొరపాటుకు క్షమించమని లోపలికి దారి చూపించాడు. తిన్నగా లోపలికి వెళ్ళాను. ఆ గదిలో గోడలనిండా పెద్ద పెద్ద స్టీమర్ల ఫోటో గ్రాఫులూ, మ్యాపులూ ఉన్నాయి. అక్కడొక దొరగారు కూర్చున్నారు. ఆయన దగ్గరికి వెళ్ళి 'అయ్యా! నేను లండను వెళ్ళాలండీ, స్టీమరెప్పుడు వెళుతుంది. వెళ్ళడానికి ఎన్నాళ్ళు పడుతుంది. టిక్కట్టెంత అవుతుంది' అని అడిగాను. ఆయన నన్ను ఎగాదిగా చూసి 'నిజంగా లండన్ వెళతావా' అన్నాడు. వెళతాను అన్నాను. ఎందుకు అన్నాడు. చదువుకోడానికన్నాను. 'ఏం చదువుతావూ?' అని అడిగినాడు. ఈ పరీక్ష వీడికెందు కనిపించింది. అయినా దొర, ఆ పైన టిక్కెట్టు కూడా యిచ్చేవాడాయెను. వీడితోటి దెబ్బలాట ఎందుకని 'బారిష్టరు' అన్నాను. 'మీ వాళ్ళు వెళ్లడానికొప్పుకున్నారా' అన్నాడు. కొంచెము సందేహించి 'ఆఁ' అన్నాను. 'లేకపోతే అసలు

క్షమించుట = మన్నించుట
తిన్నగా = నేరుగా

మీ వాళ్ళతోటి చెప్పలేదా ఏమి'టన్నాడు. నేను కొంచెము భయపడుతూ, వీడికేమన్నా తెలిసిందా ఏమిటి మన సంగతి అనుకుంటూ ఏమీ చెప్పడానికి తోచక ఆలోచిస్తూ నిలబడ్డాను.

'కొంపతీసి నిజంగానే చెప్పకుండా వచ్చావా ఏమిటి? నాతోటి చెప్పవచ్చు. నీకేం భయములేదులే. ఇంట్లో చెప్పకుండా వెళ్ళేవాళ్ళు చాలా మంది వుంటారు' అన్నాడు.

ఆ మాట అనేటప్పటికి కొంచెం ధైర్యము తెచ్చుకొని 'అవును, చెపితే మావాళ్ళు వెళ్ళనివ్వరని చెప్పకుండానే వచ్చాను' అన్నాను.

చిక్కు = ఇబ్బంది

'అయితే కోపము వచ్చి మీవాళ్ళు డబ్బు పంపించరేమో ఆ సంగతి ఆలోచించావా?' అన్నాడు. 'ఫరవాలేదు పంపిస్తారు' అన్నాను.

'పంపించకపోతే చాలా చిక్కుపడవలసి వస్తుంది సుమా! ముందే ఆలోచించుకో'

'అంతా ఆలోచించుకున్నాలెండి. తప్పకుండా పంపిస్తారనే ధైర్యం ఉంది కనుకనే బయలుదేరి వచ్చాను. ఇవ్వాళ బయలుదేరే స్టీమరేదైనా ఉందా'

చౌక = ధరతక్కువ

ఒక వారం దినములవరకూ లండన్‌కంటా వెళ్ళే స్టీమర్లేవీ లేవు. కాని రేవు ఒక ఫ్రెంచి స్టీమరు మార్సెల్సు వరకూ వెళుతుంది. అక్కడ నుంచి రైలుమీద వెళ్ళవచ్చును. అలా అయితే మీకు చౌకగానూ ఉంటుంది. త్వరగానూ వెళ్ళవచ్చును. అలా వెళ్ళడానికి మీకేమైనా అభ్యంతరము ఉందా?'

'నాకెంత మాత్రమభ్యంతరములేదు. ఫ్రెంచి స్టీమరుకే టిక్కెట్టు ఇప్పించండి.

'ఏ క్లాసు వెళతావు?

'థర్డుక్లాసు సౌఖ్యంగా వుంటుందా అండి?'

'ఒక మోస్తరుగా ఉంటుంది. ఫరవాలేదు వెళ్ళవచ్చును.'

'అయితే థర్డుక్లాసు టిక్కెట్టు ఒకటి యిప్పించండి.'

అభయం = హామీ, భయం లేకపోవుట

సరేనని టిక్కెట్టు ఇచ్చి 'మార్సెల్సులో కూడా మా కంపెనీ వుంది అక్కడే కాకుండా ప్రతి పట్టణములో ఉంటుంది. ఎక్కడేవిధమైన సహాయము కావలసి వచ్చినప్పటికిన్ని మా కంపెనీకి వెళ్ళినట్టయితే వాళ్ళు చేతనయిన సహాయము చేస్తారు. నీవేం భయపడనక్కర్లేదు' అని అభయమిచ్చాడు.

సరి ఇంక మనోం ఫరవాలేదు కదా అనుకున్నాను. 'నీ దగ్గర డబ్బు చాలా ఉన్నట్లయితే మా చేతికి ఇవ్వాల్సింది, నీ దగ్గర వుంటే పోవచ్చును. నీవు దిగగానే మార్సెల్సులో మా కంపెనీవాళ్ళు నీ సొమ్ము నీకిచ్చివేస్తారు. నీవు యింకాయింటికి సొమ్మో అదీ పంపమని మీ వాళ్ళకు వ్రాసేటట్లయితే మా కంపెనీ అడ్రెసు మీ వాళ్ళకు తెలియపర్చవలసింది. నీకు

సొమ్ము వచ్చినా వుత్తరాలు వచ్చినా మేము జాగ్రత్తగా వప్పజెప్పుతాము' అన్నాడు. 'సరే, సరే ఈ ఏర్పాటు చాలా బాగుందని' నా దగ్గరున్న సొమ్మంతా ఆయనకిచ్చాను. ఒక ఏభై రూపాయలు మటుకు నా దగ్గిర అట్టేపెట్టుకోమని మిగతా సొమ్ముకొక చెక్కూ, ఈ ఏభైరూపాయలూ నా చేతికి ఇచ్చి మార్సెల్సులో వాళ్ళ కంపెనీ విలాసము ఉన్న అచ్చుచీటీ కూడా ఒకటిచ్చాడు. రేపు మధ్యాహ్నము మూడు గంటలకిక్కడకి వచ్చినట్లయితే స్టీమరు దగ్గరికి పంపిస్తామన్నాడు. ఆయన దగ్గిర సెలవుతీసుకొని 'ఆహా! యెంత గొప్ప కంపెనీ, ప్రతి పట్టణములోనూ ఉందంటున్నాడు. నాబోటిగాండ్లకిలా బోలెడంత సహాయము చేస్తున్నారు. వీళ్ళకు దీనివల్ల ఏమైనా లాభముంటుందా? లేకపోతే ఊరికినే చేస్తున్నారా?' అని ఆలోచిస్తూ వీధి గుమ్మము దగ్గరికి వచ్చాను. ఇందాకటి బంట్రోతు లేచి నిలుచుని 'టిక్కెట్టు తీసుకున్నారా అండి' అన్నాడు. తీసుకున్నానని చెప్పగానే నాకు సలాం చేశాడు. వాడి పొగరుబోతుతనము కొంత అణగింది గదా అని సంతోషించాను.

సొమ్ము = డబ్బు
విలాసము = చిరునామా
సలాం = నమస్కారం
పొగరుబోతుతనము = గర్వం

అక్కడ నుంచి బజారువైపుకి దారి అడిగి తెలుసుకొని బయలుదేరి వెళ్లాను. ఈ పట్టణము బజారుకూడా చాలా బాగానే ఉంది. చెన్నపట్టణంలో కంపెనీలాంటి కంపెనీ ఒకటి కనబడితే ఇది వరకు కొన్నది అక్కరకు రాలేదు కనుకను, మళ్ళీ టోపీ ఒకటి కొనుక్కున్నాను. తరువాత సత్రమువద్దకు వచ్చేసరికి ఇంకో సంగతి జ్ఞాపకము వచ్చింది. దీపమొకట వసరముగదా అని. స్టీమరులో దీపము లేకపోతే? ఒకవేళ వున్నప్పటికిన్నీ వాళ్ళు తెల్లవార్లూ ఉంచుతారో వుంచరో చీకట్లో పడుకోడానికి నాకు భయము. నిన్నరాత్రి స్టీమరులో దీపాలు ఎక్కేటప్పటికున్నాయి గాని నాకు తలనొప్పి, వికారముతో వళ్ళు తెలియకుండా పడుకుని తెల్లవారేదాకా మెలకువ రాకపోవడంవల్ల రాత్రి తెల్లవారులూ వున్నవో లేవో జ్ఞాపకము లేదు. తీరా స్టీమరులో లేకపోతే అప్పుడు దొరకదుగదా! యింతకూ మనకో దీపము ఎప్పటికైనా, అడంగుకు వెళ్ళిన తరువాతనైన కావలసిందేగదా అందుకని ఒక స్టాండూ, రెండు డజనులు కొవ్వొత్తులూ కొనుక్కుంటే కాలక్షేపమవుతుందిగదా అని అవి కొన్నాను. తరువాత ఇంకో సందేహము తోచింది. స్టీమరులో పాలూ, మజ్జిగలూ ఏమైనా దొరుకుతాయా, దొరకవా అని. ఒకవేళ ఏదీ దొరక్కపోతే ఎలాగనుకుని ఇక్కడొక షాపు మీద పాలడబ్బాలు దొరుకుతవని వ్రాసివుంటే చూసి, ఇది కాస్త దగ్గిరుంటే నయము కదా అనుకుని రెండు డబ్బాలు కొనుక్కుని నిమ్మళంగా సత్రము చేరుకున్నాను.

కాలక్షేపం = సమయాన్ని గడుపుట

రాత్రి భోజనము చేసి సావకాశంగా ఇంటికి ఉత్తరం వ్రాద్దామనుకుని పెట్టె తీసేసరికి కాగితముగాని, కలముగానీ ఏమీ కనపడలేదు. సరే ఇదొకటి బజారువెళ్ళి కొనుక్కోవాలిగదా అనుకుని ఆ రాత్రి సుఖంగా పడుకున్నాను. మర్నాడు ప్రొద్దున్నే బజారుకు వెళ్ళి వుత్తరములు వ్రాసుకోడానికి కాగితాలూ, కవరులూ, ఒక ఫౌంటెన్ పెన్నూ, అందులోకి సిరా, ఒక పెన్సిలు, జమా ఖర్చు వ్రాసుకోడానికి ఒక చిన్న ఎక్సర్‌సైజు బుక్కూ, కొనుక్కుని ఇంటికి వచ్చాను.

సావకాశం = తీరిక

వచ్చి ముందు ఉత్తరము వ్రాసి పోష్టులో వేస్తే తీరిపోతుందని, ఉత్తరం వ్రాయడ మారంభించాను.

కొలంబో

క్షేమము

శ్రీ వేదమూర్తులైన

బ్రహ్మశ్రీ వేమూరి రామచంద్రయ్య నాన్నగార్కి,

విన్నపము = [illegible]
ఉభయ [illegible] = [illegible]
[illegible] విషయముల [illegible]

తమ కుమారుడు పార్వతీశం అనేక నమస్కారములు చేసి చేయంగల విన్నపములు. ఉభయ కుశలోపరి. పై చిరునామా చూసి ఈ కొలంబో ఏమిటిష? ఎక్కడుంది? ఎక్కడున్నా, నేనిక్కడికి వెళ్ళడానికి కారణమేమై వుంటుందని ఆశ్చర్యపడవచ్చును. ఇది సింహళద్వీపానికి ముఖ్యపట్టణము. అనగా పూర్వము మనము రావణాసురిడి లంక అనుకునేవాళ్ళమే, అదే సింహళ ద్వీపము. రాక్షస కులమంతా రావణ యుద్ధములో అంతరించింది. కనుక ప్రస్తుతమిక్కడ రాక్షస భయమేమీ లేదు.

నేనింతకాలము నుంచి మనదేశ దుస్థితి చూస్తుంటే నాకు చాలా విచారంగా వుంది. చూస్తూసహించి ఊరుకోలేకపోయినాను. ఈ దేశస్థితి తొలగించడము ఎలాగా అని చాలా దూరము ఆలోచించాను. నాకు తోచిందేమిటంటే ఒక్కసారి మన అధికారుల దేశము వెళ్ళి వాళ్ళ గుట్టూమట్టూ కొంతవరకు తెలుసుకువస్తే చాలా లాభిస్తుందనీ, అందుకని అక్కడికి ఒకసారి వెళ్లి రావలెనని బయలుదేరాను. వెళ్ళేవాళ్లము ఎలాగూ వెళ్ళుతున్నాము కదా! ఇదంతా ఒకటి రెండు పూటల్లో అయ్యేపనికాదాయెను. కొంతకాలము అనగా ఒక యేడాదో రెండేండ్లో ఉండక తప్పదు. అందుకని ఈ లోపున బారిష్టరు పరీక్ష చదివి ప్యాసు అయితే మళ్లీ స్వదేశానికి వచ్చిన తరువాత ఒకడికింద తలవంచుకొని పనిచెయ్యనక్కరలేకుండా స్వతంత్ర ముగా జీవనం చేయవచ్చునని ఊహించి అక్కడ బారిష్టరు చదవ నిశ్చయించుకున్నాను. ఇక్కడ అయ్యే ఖర్చు విషయము ఎంత కావలసింది అక్కడికి వెళ్ళిన తరువాత వుత్తరము వ్రాస్తాను.

ప్రస్తుతము ఖర్చుకోసం అయిదువందల రూపాయలు ఇక్కడ నర్సాపురము నాటకము కంపెనీలో రాజువేషము వేసే గజవల్లి నారాయణగారి ద్వారా రూ.1.14లు వడ్డీ చొప్పున బదులు పుచ్చుకున్నాను. ఆయన నాయందుండే స్నేహము చేతను ఇంత తక్కువ వడ్డీకి ఇప్పించాననీ, సొమ్ముమటుకు త్వరగా పంపించమనీ చెప్పారు. కాబట్టి ఆ 500 రూపాయలూ వారికి వెంటనే ఇచ్చివేసి మరో అయిదువందలు ఫ్రాన్సు దేశములో వుండే మార్సెల్సు అనే గ్రామానికి టామస్‌కుక్ అండ్ సన్ వారు చూసుకుని నాకిచ్చేటట్లుగా టెల్లిగ్రాపు మనియార్డరు ద్వారా తక్షణము పంపించగోరెదను. మీరలా చేయనియెడల పరదేశములో చాలా యిబ్బంది పడవలసి వస్తుంది.

తక్షణము = వెంటనే
పరదేశము = ఇతర దేశము

ఇదంతా తెలివితక్కువని ఇంత డబ్బు ఖర్చు అవుతున్నదనీ మీరనుకోవచ్చును. కాని నేను చాలా దూరాలోచన చేసే వెళుతున్నాను. బారిష్టరీ ప్యాసు అయి వచ్చినట్లయితే కావలసినంత డబ్బు సంపాదించగలను. మీరు నన్ను ఇంటికి రప్పించుటకు ఏ విధమైన ప్రయత్నమూ చేయవద్దు. నేను తలపెట్టిన కార్యము సఫలమయ్యేటంత వరకూ ఇంటికి

కార్యము = పని

రాను. ఈ రోజుననే స్టీమరు ఎక్కుతున్నాను. మీరు వృథా ప్రయాస పడవద్దు.

వృథా = వట్టినే
ప్రయాస = కష్టము, ఇబ్బంది

మీతోటి చెప్పకుండా మీ సెలవు లేకుండా ఇలా వెళ్ళిపోయినందుకు నాకు చాలా విచారంగా ఉంది. ఇదివరకెప్పుడూ మీరు చెప్పిన మాటకు నేను వ్యతిరేకముగా నడుచుకోలేదని మీకే తెలుసును. కానీ యీ విషయములో మట్టుకు తెలిస్తే వెళ్ళనివ్వరని యిల్లా చేయవలసి వచ్చింది. ముందు ముందు చాలా డబ్బు సంపాదించడమే కాకుండా దేశానికి కూడా చాలా ఉపకారము చేయగలనని నమ్మకము ఉండడముచేత ఇంత సాహసమైన పని చేస్తున్నాను. దీనివల్ల మీరెంత కష్టపడేది నాకు తెలుసును. అయినప్పటికీ యిలా చేయక తప్పిందికాదు. పరదేశములో ఎంతెంత కష్టపడతానో అనీ, సముద్రముమీద ఏమి అపాయము వుంటుందో అనీ, మ॥స॥ మా అమ్మను బెంగపెట్టుకోవద్దని చెప్పగోరెదను. మీ కందరికీ యింత కష్టము కలుగచేసినందుకు నన్ను క్షమించవలెను.

వ్యతిరేకము = విరుద్ధం
బెంగ = విచా[illegible]

మార్సెల్సులో దిగగానే వుత్తరము వ్రాస్తాను. మ॥స॥ మా అమ్మకు నమస్కారాలని చెప్పవలెను.

చిత్తగించవలెను.

**విధేయుడు**
**వే. పార్వతీశం**

పరా: సొమ్ము మట్టుకు తక్షణము టెల్లిగ్రాపు మనియార్డరు ద్వారా పంపించవలెను.

ఈ ఉత్తరము వ్రాయడానికి చాలా కష్టము వేసింది. మా అమ్మమాట తలచుకునేసరికి కండ్ల వెంబడి నీళ్ళు వచ్చినాయి. చెయ్యి వణకడము మొదలుపెట్టింది. కలము ముందుకు సాగింది కాదు. ఎలాగైతేనేమి ఉత్తరము పూర్తిచేసి కవరులో పెట్టి పై చిరునామా వ్రాసి పోస్టాఫీసుకు వెళ్ళి పోస్టులో వేసి వచ్చాను. ఇంటికి వచ్చి స్నానము చేసి భోజనానికి లేచాను. అన్నము ఏమీ సయించింది కాదు. ఎలాగో రెండు మెతుకులు నోట్లో వేసుకొని లేచివచ్చి సామాను సర్దుకుని కాసేపు పడుకుని రెండు గంటలకు బయలుదేరి సామాను సహితంగా కుక్ వారి కంపెనీకి వెళ్లాను.

అక్కడ నుంచి వారు నాతోటికూడా ఒక బంట్రోతునిచ్చి సముద్రపు ఒడ్డుకు పంపించారు. మా స్టీమరు సముద్రములో కొంచెము దూరములో ఉంది. మొన్న ఎక్కిన స్టీమరుకంటే కూడా చాల గొప్పదిగా కనపడ్డది. నాతోటి ఉన్న బంట్రోతు ఒక చిన్న నావదగ్గరికి తీసుకువెళ్ళి అందులో నన్నెక్కమని తనుకూడా యెక్కాడు. దాంట్లో అదివరకే చాలా మంది దొరలూ, దొరసానులూ ఉన్నారు. ఇలాటివే యింకా రెండు మూడు నావలు పూటుగా జనాన్ని ఎక్కించుకొని మా స్టీమరుకేసే వెళుతున్నాయి. ఈ జనమంతా మా స్టీమరులో ఎక్కే వాళ్ళేనని చెప్పాడు నాతో ఉన్నమనిషి.

పూటుగా = నిండుగా

నిమ్మళంగా స్టీమరు దగ్గరికి చేరాము. మొన్నటికిమల్లేనే నిచ్చెన కిందికి దింపారు.

ఒక్కొక్కళ్ళమే పైకి ఎక్కాము. ఒక్క పెద్ద మేడమీద నిలుచుని కిందికి చూస్తున్నట్లుగా వుంది, దానిమీద నిలుచుని చూస్తుంటే. నాతో ఉన్న మనిషి నా సామాను తీసుకువెళ్ళి లోపలెక్కడో పెట్టేశాడు. మేమంతా చాలా మందిమి అక్కడ నిలబడి సముద్రముకేసి, తక్కిన స్టీమర్లకేసీ, దరిని ఉన్న మేడలకేసి చూస్తున్నాము. ఇంతలోకే గంట వినపడ్డది. కిందకు దిగేవాళ్ళంతా దిగిపొమ్మని కేకవేశారు. పైకి వచ్చిన చాలా మంది మళ్ళీ ఆ చిన్న నావల్లోకి దిగి పైనున్న వాళ్ళకేసి చూస్తూ చేతులూగిస్తూ వెళుతున్నారు. వాళ్లంతా తమ వాళ్ళని సాగనంపడానికి వచ్చారు గదా అనుకున్నాను. మా వూరునుంచి ఎప్పుడైనా ఎక్కడికైనా వెడుతూ ఉంటే మా అమ్మా నాన్నా వద్దంటున్నా ఎంతో దూరము వచ్చి వెళ్ళేవాళ్ళు. ఇప్పుడల్లా ఎవళ్ళూ లేరు గదా అనుకున్నాను. దిక్కులేకుండా నిరాధారినై పక్షివలె నూతన ప్రపంచములోకి వెళుతున్నాను గదా అనుకున్నాను. నా ఉత్తరము చూసుకుని యింటిదగ్గర మా అమ్మా నాన్నా ఎంత విచారిస్తారో కదా అనుకున్నాను. ఇదంతా తలచుకునేటప్పటికి పట్టరాని దుఃఖము వచ్చింది.

దరి = ఒడ్డు
నిరాధారం = ఆధారం లేకుండా

పట్టరాని = ఆపుకోలేని
దుఃఖము = ఏడుపు

మా స్టీమరు బయలుదేరింది. చిన్న నావల్లో వాళ్ళు ఇంకా స్టీమరులో వాళ్ళకి మనుష్యుల ఆనవాలు తెలియకపోయినా జేబు రుమాళ్ళు విసురుతున్నారు. మళ్ళీ ఎన్నాళ్ళకో గదా ఈ దేశము రావడమనుకున్నాను. వచ్చేదాకా మట్టుకు నమ్మకమేమిటి? పరదేశములోనే కడతేరుతానేమోనని భయం వేసింది. భూమి కనవడీ కనపడకుండా ఉంది. తల్లీ దణ్ణంచమని ఒక్క దండము పెట్టాను. పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక బావురుమని చంటిపిల్లవాడిలాగా రాగాలెడుతూ అక్కడే నిలబడ్డాను.

ఆనవాలు = గుర్తు
కడతేరుట = మరణించుట

## పాఠగత ప్రశ్నలు -5

కింది వాక్యాలకు నాల్గేసి సమాధానాలున్నాయి. వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. తాను వదిలినా పార్వతీశాన్ని వదలని వస్తువు ( )
అ)దొరసానిటోపీ ఆ)మరచెంబు ఇ)నేతిముంత ఈ)చాప

2. దారితెన్నూ తెలియని స్థితిలో పార్వతీశం భారంవేసింది? ( )
అ) మనుషులపై ఆ)దైవంపై ఇ)స్నేహితులపై ఈ)తలిదండ్రులపై

3. పార్వతీశం మాటల్లో బంట్రోతు ప్రవర్తన ఉండవల్సిన తీరు ( )
అ)గేలిచేస్తున్నట్లు ఆ)హాస్యస్ఫోరకంగా ఇ)అణిగిమణిగి ఈ)మర్యాదగా

4. పార్వతీశం ఇంగ్లండు వెళ్ళడానికి ఏర్పాట్లు చేసిన కంపెనీ ( )
అ)కొలంబస్ కంపెనీ ఆ)టామస్‌కుక్ కంపెనీ ఇ)స్టీమరుకంపెనీ ఈ)రైలుకంపెనీ

5. ఏ దిక్కులేకుండా నిరాధారినై పక్షివలె నూతన ప్రపంచంలోకి వెళ్తున్నానని అనుకున్నది ( )
అ)పార్వతీశం ఆ)కంపెనీ యజమాని ఇ)స్టీమరు డ్రైవరు ఈ)పార్వతీశం తండ్రి

**జవాబులు :** 1-అ,. 2-ఆ, 3-ఇ, 4-ఆ, 5-అ.

## 6

అలా ఎంతసేపున్నానో నాకు తెలియదు. ఒక మనిషి వచ్చి నా భుజముమీద చెయ్యి వేశాడు. నిద్రలోనుంచి లేచినట్లు ఉలిక్కిపడి వెనక్కు తిరిగి చూశాను. ఒకపక్క ఒక దొర ఏమిటి చిన్నతనమన్నట్టుగా నాకేసి చూస్తున్నాడు. ఇంకోవైపున ఒకదొరా, దొరసానీ నా దుఃఖము గ్రహించినట్టుగా నాకేసి జాలిగా చూశారు. నా భుజముమీద చెయ్యివేసిన అతను తనతోటి కూడా రమ్మని సంజ్ఞ చేశాడు. ఎందుకో తెలియకుండా కండ్లు తుడుచుకొని అతని వెంబడే వెళ్ళాను. రెండంతస్తులు మెట్లు దింపి అడుగున ఒక హాలులో నుంచి ఒక చిన్న గదిలోకి తీసుకువెళ్ళి నా సామానుకేసి చూపించాడు. ఇది నేనుండవలసిన గది కాబోలు ననుకున్నాను. గది చాలా చిన్నది అందులో ఒక పక్కను ఒక దానిమీద రెండు మూడు పొడుగాటి బల్లలున్నాయి. వాట్లపైన పరుపులు పరిచివున్నాయి. ఒక పక్క గోడకి చిన్న పింగాణి బూర్లెమూకుడూ అందులోకి కుళాయి వున్నవి. పక్కనే ఒక సబ్బుపెట్టె వున్నది. ఇంకో పక్క రెండు తువ్వాళ్ళు ఉన్నాయి. నా తలాపు దిక్కునున్న గోడకి గుండ్రని రంధ్రమూ, దానికో గాజు తలుపూ ఉన్నవి. అదే మా గది కిటికీ. అందులో నుంచి సముద్రము చక్కగా కనపడుతుండేది. పై బల్లల మీదకెక్కడానికొక చిన్న నిచ్చెన వున్నది. నేను గదిలోకి వచ్చేసరికే పై రెండు బల్లలమీదా ఇద్దరు చైనాకుర్రవాళ్ళు కూచుని తమ సామాను సవరించుకుంటున్నారు. నేనూ నా పెట్టీ అదీ మంచము కిందికి తోసివేసి సముద్రముకేసి చూస్తూ కూర్చున్నాను.

సంజ్ఞ = సైగ (గుర్తు)

చీకటి పడ్డది. గదిలో మొన్నటి స్టీమరులో మల్లేనే ఎలక్ట్రికదీపాలు వెలిగించారు. నాకు తొడుక్కున్న సూటు బిగువుగా వుండడము మూలాన్ని విప్పేస్తే బాగుంటుందని తోచింది. నిమ్మళంగా విడిచి ఇంటి దగ్గర నుంచి తెచ్చిన మల్లుపంచె పెట్టెలోనుంచి తీసి కట్టుకుని షర్టుతోటే కూచున్నాను. పై కుర్రాళ్ళిద్దరూ తెల్లబోయి నాకేసి చూస్తున్నారు. వాళ్ళు చూస్తే నాకేం?

ఇంక రాత్రి భోజనము సంగతేమిటా అనుకున్నాను. భోజనము స్టీమరు వాళ్ళు పెడతారో, ఎలాంటి భోజనము పెడతారో, ఎంత పుచ్చుకుంటారో కంపెనీ వాళ్ళను అడగడము మరిచిపోయాను. మొన్న రాత్రి స్టీమరు వాళ్ళు నా దగ్గరేమీ డబ్బు పుచ్చుకోలేదు. నన్ను వాళ్ళడగడమే మరిచిపోయారో, లేకపోతే పాపము ఏమీ తినలేదనే విడిచిపెట్టారో. ఏ సంగతీ దిగిరావడం హడావుడిలో అడగడము మరచిపోయాను. ఇంతకూ ఇంటి దగ్గరనుంచి తెచ్చుకొన్న గోధుమపిండి. మరపొయ్యీ వగైరా వున్నాయికదా రొట్టెలు చేసుకుందాము అని పెట్టెతీసి సామాను ఒక్కొక్కటే బయటపెడుతున్నాను. ఇంతటిలోకే ఒక గంట వినబడ్డది. పైనున్న కుర్రవాళ్ళిద్దరూ కిందకి దిగి నన్ను కూడా రమ్మన్నారు. రమ్మన్నారేమోనని వాళ్ళ సంజ్ఞలవల్ల నేను గ్రహించాను.

వాళ్ళు మాట్లాడిన భాషేమిటో నాకర్థము కాలేదు. ఎక్కడికో చూద్దామని వాళ్ళతోటి వెళ్ళాను. మా గది ముందున్న హాలులో బల్లమీద తెల్లని గుడ్డ పరచి మామూలు పింగాణీ

స్వహస్తం = తనచేయి, స్వంతచేయి
పాకము = వంట

పళ్ళాలు, కత్తులూ, కఠారులూ అన్నీ అమర్చి వున్నది. అది చూచేసరికి కొంత ధైర్యము వచ్చింది. సరే మనకు స్వహస్తపాకము తప్పిపోయింది కదా అనుకుని పైకి తీసిన సామాగ్రి పెట్టెలో పెట్టి నేనూ పంక్తి భోజనానికి తయారయ్యాను.

మొత్తము ముప్ఫై నలభై మంది దొరలున్నారు. పది పదిహేనుగురు దొరసానులున్నారు. అంతా కులాసాగా మాట్లాడుకోవడము అరంభించారు. వాళ్ళు ఏ భాష మాట్లాడుతున్నది నాకు తెలియలేదు. ఫ్రెంచిస్టీమరన్నారు గనుక ఫ్రెంచేమో అనుకున్నాను. అంతా నన్నూ నా వేషమూ చూసి లోపలేమనుకున్నారో కాని వాళ్ళ భాషలో నన్నేదో అడిగారు. నేను ఇంగ్లీషున సమాధానము చెప్పాను. వాళ్ళ భాష నాకు తెలియదని వాళ్ళంతా వెర్రిమొగాలు వేసుకుని నాకేసి చూసారు. పోనీ తెలుగున చెపుదామా అనుకున్నాను. అయినా వీళ్ళ మొహము ఇంగ్లీషే తెలియని వాళ్ళకు తెలుగేమి తెలుస్తుందనుకున్నాను. ఇక లాభము లేదనుకొని వాళ్ళ ధోరణ్ణి వాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు. నాకు మట్టుకు కొంచెము భయము వేసింది. స్టీమరులో ఇంగ్లీషు వచ్చినవాళ్ళు లేనట్టున్నారు. మనతోటి మాట్లాడే వాళ్ళయినా ఎవళ్ళూ ఉండరు కాబోలు, కాలము ఎలా గడుస్తుందా అనుకున్నాను.

ధోరణ్ణి (ధోరణి) = పద్ధతి
కాబోలు = కావచ్చు

ఇంకో క్షణానికల్లా వడ్డన అరంభమైనది. ఈ వడ్డన పద్ధతి తమాషాగానే ఉంది. ఒక మనిషి ప్రతివాళ్ళ దగ్గరికి తీసుకురావడము, ఎవళ్ళకు కావలసినంత వాళ్ళు తీసుకొని వాళ్ళ కంచాల్లో పెట్టుకోవడం.

తెచ్చిన పదార్థము దాని అకారమువల్లా, వాసనవల్లా బ్రాహ్మణులు ముట్టుకోతగ్గది కాదనుకున్నాను. మనదేశములో మాంసం తినేవాళ్ళయినా కూరల్లే వండుకుని అన్నములో వేసుకుని తింటారనుకున్నాను. వీళ్ళు అన్నము లేకుండా వట్టి మాంసమే తింటున్నారు. అ గిన్నెతీసుకుని నా దగ్గరకు వచ్చాడు. నాకక్కరలేదన్నాను. వాడాశ్చర్యపోయి నాకేసి చూశాడు. నా కర్థము కాలేదు. ఏమిటా దిక్కుమాలిన భాష. స్వచ్ఛమైన ఇంగ్లీషులో మాట్లాడరాదా అన్నాను. వాడికి చెపితేనేమి గోడకు చెపితేనేమి నేనన్నది వాడికి తెలిసి ఏడిస్తేగా!

ఇంక మన కర్మము అర్ధరాత్రివేళ రొట్టెలు కాల్చుకోవలసిందే కాబోలు అనుకున్నాను. లేచి వెళ్ళబోతూ వుంటే వాడు కూచోమని సంజ్ఞచేసి వెళ్ళి యింకో దొరని తీసుకువచ్చాడు. అ వచ్చినాయన ఏదో భాషలోనే మాట్లాడడము మొదలుపెట్టాడు. నాకు కోపము వచ్చింది. మొదటివాడివంక చూచి 'యీ అఘోరానికి వాడ్ని కూడా తీసుకువచ్చావెందుకు? నీవఘోరించావు కదా' అన్నాను తెలుగున. అవును, వాడికర్థము కానప్పుడు ఏ భాషైతేనేమి? తెలుగైతేనేమి? కొత్తగా వచ్చిన వాడికి ఒక ముక్కో ముక్కన్నరో ఇంగ్లీషు వచ్చునని తోస్తున్నది. సంజ్ఞలవల్ల నైతేనేమి, వాడికీ నాకూ అర్థము కాని ఇంగ్లీషు భాషవల్ల నైతేనేమి, భోజనము చెయ్యవా? అని ప్రశ్నించాడు చెయ్యను అన్నాను. ఏం అన్నాడు. నేను మాంసము తినను అన్నాను. అనేటప్పటికి నా అవస్థ వాడు గ్రహించుకుని కూర్చోమని సంజ్ఞచేసి వడ్డన మనిషిని తీసుకువెళ్ళి చక్కగా కల్లురొట్టెలు రెండూ మరికాస్త వెన్న, కాసిని వుడకేసిన బంగాళా దుంపలు

అఘోరం = పెద్ద తప్పిదం

పంపించాడు. కడుపునిండడానికేవైతేనేమి?అవే తిన్నాను. అది పూర్తిఅయ్యేటప్పటికి అందరికీ కూడా సగ్గుబియ్యము క్షీరాన్నము తీసుకువచ్చారు. సరే యిది బాగుందనుకుని, నాకిష్టము కూడానేమో, మరికాస్త పుచ్చుకున్నాను. రోజు యిలా వుంటే చాలనుకున్నాను. నలుగురితోటి పాటూ లేచి నా గదిలోకి వచ్చాను.

క్షీరాన్నము = పరమాన్నము

స్టీమరువాళ్ళే పరుపులూ అవీ వేసి వుంచడము మూలాన్ని నా మంచమూ బొంతా తీయవలసిన అవసరము లేకపోయింది. ఆ పరుపు మీదనే పడుకుని చీకట్లో ఈ మహాసముద్రములో స్టీమరుకు దారి ఎలా తెలుస్తుందా అని ఆలోచిస్తూ నిద్రపోయాను. తెల్లవారుజామున మెలుకువ వచ్చింది. లఘుశంకకు వెళ్ళవలసిన అనుమానంగా వున్నది. ఎక్కడికి వెళ్ళడానికి తోచలేదు. ఎవళ్ళను అడుగుదామన్నా ఎవళ్ళూ కనపడరు. నా గదిలో కుర్రాళ్ళను లేపి అడుగుదామా అంటే నా భాష వాళ్ళకు తెలియదు. ఏం చెయ్యడానికి తోచలేదు. అలాగే బలవంతాన బిగబట్టుకుని ఎప్పుడు తెల్లవారుతుందా అని కనిపెట్టుకు కూర్చున్నాను. నిద్రపోదామంటే నిద్రపట్టదు. నిమిషమొక యుగముగా వుంది.

ఎలాగైతేనేమి తెల్లవారింది. లేచి హాలులోకి వచ్చాను. అక్కడున్న ఒకరి దగ్గిరికి వెళ్ళి దొడ్డి ఎక్కడుంది అని ఇంగ్లీషున అడిగాను. వాడికర్థము కాలేదు నాభాష. వాడి భాషలో ఎలా చెప్పాలో నాకు తెలియదు. ఇలా నలుగురైదుగురిని అడిగి చూశాను. ఎవళ్ళూ నన్ను గ్రహించుకోలేకపోయారు. నా బాధ చెప్పశక్యముగాకుండా ఉంది. ఇంకో క్షణముంటే పొట్ట బద్దలవుతుందేమోనని భయము వేసింది. పోనీ సంజ్ఞ చేద్దామా అంటే ఎలాగు సంజ్ఞ చేయడము! సంజ్ఞ చేయడానికిమట్టుకు వాళ్ళకు ఏం సంజ్ఞచేస్తే తెలుస్తుందో? అక్కడికీ మనదేశాచారాన్ని బట్టి ఒకవేలు చూపించాను. ఎవళ్ళకూ తెలియలేదు. రెండువేళ్ళూ చూపించాను. దానికీ సమాధానము రాలేదు. వాళ్ళ దేశములో మూడు వేళ్ళు చూపిస్తారేమోననుకుని మూడువేళ్ళు చూపించాను. అదీ అర్థము చేసుకోలేరు. ఒళ్ళనుండి ఐదువేళ్ళూ చూపించాను. అదీ లాభించలేదు. ఆఖరున ఏమి సంజ్ఞ చేశానో ఎలా వాళ్లకు తెలియపరిచానో నా అవస్థ నాకే తెలియదు. పర్యవసానము మాత్రము ఒకడు తీసుకువెళ్ళి దొడ్డి చూపించాడు. పక్కగది తలుపుతీసి అది స్నానాలగదని కూడా చెప్పాడు నేను అడక్కుండాను. స్నానము మాటదేవుడెరుగునని ముందు తొందరగా దొడ్లోకి పరుగెత్తి బాధ తీర్చుకుని మళ్ళీ నా గదిలోకి వచ్చి దంతధావనము చేసుకుని స్నానాలగదిలోకి వెళ్ళి స్నానము చేశాను.

పర్యవసానము = తుద, చివర

స్నానము చేసి వచ్చేసరికి భోజనాలకి అన్నీ సిద్ధముగా అమర్చిపెట్టారు అందరికీ కోడిగుడ్లూ, చేపలూ వడ్డించారు. నాకు మాత్రమేదో జావా, రొట్టె, వెన్నా యిచ్చారు.

ప్రతిరోజూ ఇదే పద్ధతి. పొద్దున్నే లేవడము, కాలకృత్యములు తీర్చుకోవడము, కాస్సేపు అటూ యిటూ తిరగటమూ, మధ్యాహ్నము భోజనము, కాస్సేపు నిద్రపోవడం, టీ పుచ్చుకోవడము, ఎప్పుడు సాయంత్రమవుతుందా అని కనిపెట్టుకుకూర్చోవడము. భోజనము

అన్నహితవు = అన్నం రుచి

చేయడము, పడుకోవడము - ఇదీ కార్యక్రమము. నాల్గు దినాలు ఇలా గడిచినవి. ఓడ అస్తమానము ఊగిసలాడటము వల్లనో, భోజనము తిన్నగా లేకపోవడము వల్లనో నాకెప్పుడూ వికారముగానూ, తల నొప్పిగానూ ఉండేది. అన్నహితవు బొత్తిగా తప్పిపోయింది. అన్నహిత వంటే రొట్టె హితవని అర్థం. కొలంబోలో బయలుదేరిన తరువాత ఇంక అన్నము కళ్ళబడలేదు.

అహర్నిశలు = పగలు, రాత్రి

స్మృతి = జ్ఞప్తి

ఇలా నాలుగురోజులు గడిచినవి. అయిదోరోజు ఉదయం అహర్నిశాదులూ పరుగెడుతున్న స్టీమరాగిపోయింది. ఎందుచేతనా అని కిటికీలో నుంచి తొంగి చూసేసరికి ఊరు కనిపించింది. నాకు భోజనము సప్లయి చేస్తున్న మనిషి వచ్చి స్టీమరు సాయంత్రము దాకా అగుతుందనీ ఊళ్ళోకి వెళ్ళి చూసి రావచ్చుననీ చెప్పాడు. వాడు చెప్పడమంటే చెప్పాడు కానీ తీరా ఊళ్ళోకి వెళ్ళిన తరువాత హఠాత్తుగా స్టీమరు బయలుదేరి వెళ్ళిపోతేనో? అయినా ఈ నాలుగు రోజుల నుండి నీటిమీద ప్రయాణము చేసిన మీదట భూమికనబడగానే ఏధో ప్రాణము లేచివచ్చినట్లుంది. నా గదిలోవున్న చైనా కుర్రవాళ్ళిద్దరూ దుస్తులు వేసుకుంటూ నన్ను కూడా రమ్మని సైగ చేశారు. నాకూ వెళ్ళవలెనని సరదా పుట్టింది. నేనూ సూటువేసుకుని కొలంబోలో కొన్న టోపీ పెట్టుకొని దొరగారిలాగా బయలుదేరాను. ఊరంతా ఎక్కడుందో తెలియదుగానీ సముద్రపుటొడ్డునే ఒక పెద్ద షాపూ, ఒక హోటలూ వున్నవి. దూరాన్ని నల్లని శరీరమూ, ముద్ద పెదవులూ, గొరైబొచ్చులాగా పొట్టిగా ఉంగరాలు తిరిగిన బిరుసు వెంట్రుకలు కలిగి మొలచుట్టూ పొడుగాటి ఆకులు కట్టుకొని చేతుల్లో బల్లాలు పుచ్చుకు తిరుగుతున్న ఒకళ్ళిద్దరు మనుష్యులు కనబడ్డారు. వాళ్ళను చూసి పూర్వము చదివిన భూగోళశాస్త్రము స్మృతికి దెచ్చుకుని ఇది ఆఫ్రికాదేశమై ఉంటుందని ఊహించాను. కాస్సేపు అక్కడే అటూ ఇటూ తిరిగి అక్కడున్న హోటలులో భోజనము చేసి మధ్యాహ్నము మూడు గంటలయ్యేసరికి మళ్ళీ స్టీమరు మీదకి వచ్చాను. సాయంత్రము అరుగంటలకు స్టీమరు బయలుదేరింది.

నోటపట్టలేకపోవుట = నోటితో పలుకలేకపోవుట

కల్లు = సారాయి

అపరిమితం = మిక్కిలి

నా పేరు స్టీమరుమీద నున్న వాళ్ళెవ్వళ్ళూ నోట పట్టలేకపోయారు. నేను కొలంబోలో ఎక్కాను గనుక నన్ను కొలంబోగారు అని పిలవడము మొదలుపెట్టారు. నాతోటి మాట్లాడే వాళ్ళెవరూ లేకపోవడమువల్లా, మామూలుగా వాళ్ళు తినే తిండి తినక పోవడమువల్లా, వాళ్ళు తాగే కల్లు నేను తాగకపోవడమువల్లా, నాకు లోపలెలాగో వుండేది. తక్కిన వాళ్ళందరికీ కూడా నా అవస్థ చూసి జాలివేసిందని తోస్తుంది. ఎవళ్ళో ఒకళ్ళు అస్తమానము నా దగ్గిర కూర్చోవడము, నాతోటి ఏదో మాట్లాడవలెనని ప్రయత్నించడము మొదలుపెట్టారు. ఈసారి బయలుదేరిన తరువాత నాకు వికారము తొలనొప్పి ఎక్కువ అయిండి. భోజనము దగ్గిరకు వెళ్లడానికి కూడా ఓపికలేకపోయింది. నా గదిలోకే ఏ పాలో, జావో తీసుకువచ్చి ఇస్తుండేవారు. ఒకరోజు మరీ వికారంగా ఉండి రాత్రి యేమీ నిద్రపట్టలేదు. తలబద్దలేస్తోంది. ఇంటి సంగతి జ్ఞాపకం వచ్చింది. కాస్త శొంఠికొమ్మయినా లేకపోయిందిగదా అనుకున్నాను. ఉంటే మట్టుకు మనకు గంధం తీసి యిచ్చేవారెవరు? కళ్ళంబడి నీళ్ళు వచ్చినవి. కళ్ళు తుడుచుకుని యెదురుగుండా చూచేటప్పటికి చెన్నపట్నంలో కొన్న దొరసాని టోపి గోడకు తగిలించి ఉంది. అపరిమితమైన కోపం వచ్చింది. దాన్ని అవతల పారేస్తే తలనొప్పేమన్నా

తగ్గుతుందేమోననుకున్నాను. అంత బాధతోనూ లేచి ఆ టోపీతీసి వుండకింద నలిపి కిటికీలోనుంచి అవతల పారేశాను.

వచ్చి పడుకున్న తర్వాత కొంచెం కలతనిద్ర పట్టింది. తెల్లవారింది. తలనొప్పి యేమీ తగ్గలేదు. కొంచెం వులకరం తగిలినట్టుకూడా ఉంది. కిందటి రేవులో నుంచి స్టీమరు బయలుదేరిన మూడోరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు దొర వచ్చి అందరినీ డాక్టరు పరీక్ష చేయవలసి వుంటుందనీ డ్రస్సు వేసుకుని సిద్ధంగా వుండమనీ చెప్పి వెళ్ళాడు. మధ్యాహ్నం మూడు గంటలకి ఘంటకొట్టారు. మా గదిలో కుర్రవాళ్ళు నన్ను రమ్మని సంజ్ఞచేశారు. కదలడానికైనా ఓపిక లేకపోయినప్పటికీ నెమ్మదిగా హాలులోకి వచ్చాను. అందర్నీ వరసగా నిలబడమన్నారు. ఒక డాక్టరు వచ్చి ఒక్కొక్కరినే పేర్లుపిలిచి కొంచెం పరీక్షచేసి పొమ్మనడం మొదలుపెట్టాడు. కొంతసేపయిన తరువాత మిస్టరు కొలంబో అని పిలిచాడు. నా పేరు వీళ్ళకు తెలియక డాక్టరుతోటి కూడా ఈ పేరే చెప్పారనుకొని స్కూల్లో అటెండెన్సు పిలిచేటప్పుడు చెప్పే అలవాటు చొప్పున చటుక్కున ప్రజంటుసార్ అన్నాను. అంతా పక్కున నవ్వారు. డాక్టరు నిన్ను కాదన్నాడు. ఇంకొక యనభై సంవత్సరముల ముసలిదొర ముందరికి వచ్చాడు. ఆయన పేరు కాబోలు కొలంబో అనుకున్నాను.

డాక్టరు వెళ్ళిపోయిన తరువాత నాకు భోజనము పెట్టే దొరను పిలిచి 'యేమిటీ గోలంతా అని అడిగాను. వాడు స్టీమరు 'సూయజు' దగ్గరికి వచ్చిందనీ, ఇక్కడ వైద్యుడలా పరీక్షచేయడము మామూలనీ, జబ్బుగా వున్న వాళ్ళందరినీ ఇక్కడ దింపేస్తారనీ చెప్పాడు. 'సూయజు' అంటే 'సూయజు కెనాలే' నా అని అడిగినాను. 'ఇంకో పావుగంటకు, సూయజు కెనాల్లో ప్రవేశిస్తాము. కావలిస్తే పైకివెళ్ళి చూడవచ్చును' అని చెప్పాడు. నా గదిలో కుర్రవాడ్ని సహాయం తీసుకుని నెమ్మదిగా పైకెక్కాను. కొలంబోలో బయలుదేరిన తరువాత మొదటిసారి ఇదే టాపుమీదికి రావటము. చల్లని సముద్రపు గాలి తగిలేటప్పటికి ప్రాణం లేచి వచ్చినట్లుంది! దీపాలు పెట్టేవరకూ అక్కడే సూయజు కెనాలు చూస్తూ కూచున్నాను. చిన్నప్పుడు సూయజు కెనాలంటే ఏమిటో అనుకునేవాణ్ణి. ఇదీ మామూలు పడవల కాలవగానే ఉంది. ఎటొచ్చీ కొంచెము వెడల్పూ లోతూ యెక్కువ. ఒడ్డున మనవేపుకుమల్లేనే ఈతచెట్లూ అవీ వున్నాయి. అందులో కొన్ని ఖర్జూరపు చెట్లని చెప్పారు. ఒంటెలు చాలా కనబడ్డాయి. చూడ్డానికి అంతా చాలా చక్కగా వుంది. దీపాలు పెట్టగానే మళ్ళీ నా గదిలోకి వచ్చి పడుకున్నాను. తెల్లవారేటప్పటికి 'పోర్టుసెయిద్' వచ్చామన్నారు.

వైద్యుడు = డాక్టరు

మా గదిలో కుర్రాళ్ళు డ్రస్సు వేసుకుంటూ వున్నారు. నన్ను కూడా వూళ్ళోకి వెళదాం రమ్మని సంజ్ఞ చేశారు. సరే ఇక్కడ కూర్చుని చేసేదేమిటి, ఏదో ఓపిక చేసుకుని కాసేపు తిరిగి వద్దామని నేనూ డ్రస్సు వేసుకుని బయలుదేరాను.

ఆ వూరు బాగా పెద్దదే. చక్కని షాపులూ అవీ చాలా వున్నాయి. కాని అక్కడ సంగతులు చూస్తే దుర్మార్గము ఎక్కువ వున్నట్టు తోచింది. అక్కడా ట్రాము కార్లున్నాయి.

దుర్మార్గము = చెడ్డతనం

కాని విశేషము ఏమిటంటే వాటంతట అవి నడవలేవు. గుర్రాలు లాగుతాయి.అది నాకు వింతగా కనపడ్డది. బజార్లంబడి తిరుగుతుండగా ఒకచోట టామస్‌కుక్ వాళ్ళ కంపెనీ కనబడ్డది. అది చూసేటప్పటికి స్నేహితుణ్ణి చూసినట్లుగా వుంది. దర్జాగా లోపలికి వెళ్ళాను. అక్కడ గుమాస్తా నన్ను చూసి ఏం కావాలన్నాడు. ఏమీ అక్కరలేదన్నాను.

'మరి అయితే ఎందుకు వచ్చావు?'

'నేను మీ పేసెంజరును'

'ఏమయితే?'

'ఏమీ లేదు ఇక్కడ మీ కంపెనీ ఎలా వుంటుందో చూసి వెళదామని వచ్చాన'న్నాను. వాడు మాట్లాడలేదు. నేనొక నూటిటూ అటూ చూసి మళ్ళీ వీధిలోకి వచ్చాను. దగ్గిరలోనే పోస్టాఫీసు కనబడ్డది. అందులోకి వెళ్ళి ఒక కార్డుకొని నేను క్షేమంగా వున్నానని ఇంటికి ఒక ఉత్తరం రాసి పోస్టులో వేసి బయటకు వచ్చాను. అక్కడ ఒక షాపులో వున్నితోటి తయారుచేసి రెండు జానల వెడల్పుగల చక్కని మెడపట్టీలు లాంటివి కనపడ్డాయి. వెళ్ళేది చలిదేశంకదా? ఇది ఒకటి కొనుక్కుంటే చెవులకు చుట్టుకున్నా మెడకి చుట్టుకున్నా వెచ్చగా వుంటుంది, చూడ్డానికి కూడా చాలా చక్కగా వున్నాయి అని ఒకటి కొన్నాను. అక్కడ ఒక కాఫీహోటలు కనబడితే వెళ్ళి కాస్త ఫలహారముచేసి నిమ్మళముగా మళ్ళీ స్టీమరు చేరుకున్నాను. సాయంత్రం ఏడుగంటలకి స్టీమరు బయలుదేరింది. ఆ రాత్రి అంతా కులాసాగానే వుంది. కాని పొద్దుటినుంచీ ఆరంభించింది నా అవస్థ. అది వికారముగాదు. అవి వాంతులుగావు, లోపలినుంచి డోకు వస్తూన్నట్టుండడమే గాని పైకి ఏమీ రాకపోవడము. కొలంబోలో బయలుదేరిన తరువాత ఇంతబాధ యెప్పుడూ పడలేదు. ఇన్నాళ్ళనుంచీ కులాసాగా తిరుగులోన్న నా గదిలో కుర్రాళ్ళు కూడా పడకలేశారు. నేను మూసిన కన్ను తెరవలేదు. తిండిలేదు. సరికదా పచ్చి మంచినీళ్ళైనా ఎరగను. అలా ఎన్నాళ్ళు పడుకున్నానో తెలియదు. కాస్త గాలి అయినా రాకుండా గది కిటికీ తలుపులు మేకులు వేసి బిగించారు. ఏమిటి అలా చేస్తున్నారంటే తుఫానుగా వుంది. కిటికీ తలుపులు తీసి వుంటే నీళ్ళు లోపలికి వస్తాయన్నారు.

ఆరంభించు = మొదలగు

ఇలా సుమారు వారం రోజులు రాత్రింబగళ్ళు కూడా తెలియకుండా బాధపడ్డాను. ఏమీ తోచక గడియారము చూస్తూ వుంటే కొంత కాలక్షేపం అవుతుందని గడియారము తలక్రింద పెట్టుకుని అస్తమానమూ చూచుకుంటూ వుండేవాడిని. మొదటిరోజులలో బాగానే వుండేది. మంచి గడియారమేనని సంతోషించాను. కాని పోనుపోను పగలంతా బాగా వుండి రాత్రి దానికేమి వచ్చేదో కాని తెల్లవారేసరికి రోజూ పావుగంట తక్కువ తిరిగేది. ఇలా వాతం కమ్ముకు రావడానికి తగ్గ కారణం ఏమీ కనిపించదు, పోనీ ఒక రోజైతే అనుకోవచ్చును. అనుదినమూ ఇలా వెనుకంజ వెయ్యడము నాకు ఒళ్ళు మండుకొచ్చింది. అయినా రెండున్నరా దూట బిళ్ళలు లాంటివి తీసుకుని ఇలాటి గడియారము నాకిచ్చాడేమో అనుకున్నాను. దొరలు కూడా వీలైనప్పుడు మోసం చెయ్యడానికి వెనుదియ్యరని తెలిసింది. ఈ వెధవ గడియారం కూడా తీసుకువెళ్ళడ మెందుకనుకున్నాను. చూసి చూసి పారెయ్యడానికి ప్రాణం ఒప్పలేదు. సరే

అనుదినము = ప్రతిరోజు

దూటబిళ్ళలు = గట్టినాణేలు

ఏదో పోనీ అరగంట యించుమించుగా తిరుగుతోంది కదా, అసలు లేని బావకంటే గుడ్డిబావైనా మేలనుకుని పారవేయడము మానేసి పెట్టిలో పెట్టాను.

తరువాత ఒకనాడు తెల్లవారేసరికి ఈ సముద్రపు హడావుడి తగ్గింది. దొర చీకటితోటే వచ్చి నన్నులేపి యివ్వాళే దిగిపోవడము, బెంగెట్టుకోకు. ఇంకో గంటకో రెండుగంటలకో దరిచేరుతాము. భూమి కనబడుతోంది. లేచి కాస్త ఫలహారము చేసి పైకి వెళ్ళి చూడమని యెంతో ఆదరంగా చెప్పాడు. ఈ నాలుగైదురోజులూ తిండిలేకపోవడము మూలాన్ని చిక్కి శల్యమైపోయాను. ఒంట్లో చాలా నీరసంగా వుంది. లేస్తే కాళ్ళు దడదడలాడుతున్నాయి. అలాగే లేచి దంతధావనము చేసుకొని చొక్కా తొడుగుకుంటూ వుంటే, ఆ దొర నా గదిలోకి ఫలహారము పంపించాడు. కాస్తంత తిని నిమ్మళంగా పైకెక్కాను. సుమారు యెనిమిది గంటలవుతుంది. ఆకాశం నిర్మలముగా వుంది. సముద్రము ఎంతో చక్కగా వుంది. సూర్యుడప్పుడే ఉదయించినట్టున్నాడు. తరుణ కిరణములప్పుడే తరంగముల మీద నాట్యము చేస్తూ రత్నప్రభను కల్పించాయి. దూరాన్ని తెరదీసినట్లు మంచు విడిపోతూ, ఒడ్డున వున్న పర్వతములు మొదలైనవి కొంచెము కొంచెము కనిపిస్తున్నాయి. అన్నిటికంటే స్పష్టముగా ఒక పర్వతము మీది దేవాలయ శిఖరము మీద సువర్ణవిగ్రహము ఒకటి సూర్యకాంతిలో దేదీప్యమానముగా కనపడ్డది. అంతకంతకు దరిజేరుతున్నాము. అక్కడ హార్బరులో ఎన్ని వందల స్టీమర్లున్నాయో లెక్కలేదు. ప్రపంచములో ఉండే స్టీమర్లు అన్నీ ఒక్కసారి ఇక్కడకు వచ్చాయేమో అనుకున్నారు. ఇదంతా చూస్తే లోపల ఒక విధమైన భయము కలిగింది. నా మనస్సు మనస్సులో లేదు. ఏదో ఆలోచిస్తూ ముందు మన గతి ఏమవుతుందా అని తెలుసుకోడానికి ప్రయత్నిస్తూ అలా నిలబడ్డాను. సుమారు పదకొండు గంటలు అయ్యేసరికి మార్సెల్సు చేరాము.

*ఆదరం = ప్రేమ*
*శల్యం = ఎముక*
*నిర్మలము = మలినం లేకుండా*
*తరుణ = లేత*
*రత్నప్రభ = రత్నాలకాంతి*
*సువర్ణ విగ్రహం = బంగారు విగ్రహం*
*దేదీప్యమానం = గొప్పగా వెలుగు, ప్రకాశించు*

## పాఠగత ప్రశ్నలు -6

కింది వాక్యాల కింద నాలుగేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. మార్సెల్సు వెళ్ళే స్టీమరులోని దొర, దొరసాని పార్వతీశాన్ని చూసిన తీరు ( )

అ) జాలిగా ఆ)కోపంగా ఇ)ఎగతాళిగా ఈ)శాంతంగా

2. కొలంబో నుండి బయలుదేరిన తర్వాత పార్వతీశం చూడని ఆహారపదార్థం ( )

అ) రొట్టె ఆ)అన్నం ఇ)కోడిగుడ్డు ఈ)చేపలు

3. స్టీమరుపైకి వెళ్ళి పార్వతీశం చూసినది ( )

అ)నీలాకాశము ఆ)అరేబియా సముద్రం ఇ)సూయెజుకెనాల్ ఈ)మధ్యధరాసముద్రం

4. హార్వసెడ్ ఊళ్ళో పార్వతీశం కొన్న వస్తువు ( )

అ)దొరసాని టోపీ ఆ)మప్లర్ ఇ)మరచెంబు ఈ)మెడపట్టీ

5.మార్సెల్సు దగ్గరి పర్వతంపైగల దేవాలయ శిఖరంమీద పార్వతీశానికి కనబడ్డ విగ్రహం ( )

అ) సువర్ణవిగ్రహం ఆ)రజతవిగ్రహం ఇ)కాంస్యవిగ్రహం ఈ) శిలావిగ్రహం

జవాబులు : 1-అ, 2-ఆ, 3-ఇ, 4-ఈ, 5-అ.

## 7

ప్లాటుఫారము మీదికి రైలు వచ్చినట్లుగా, మార్సేల్సులో స్టీమరు సముద్రంలోకి కట్టిన ప్లాటుఫారము దగ్గరికి చేరింది. ప్లాటుఫారమునిండా జనాలు కిటకిటలాడుతున్నారు. స్టీమరు మీద ఉన్నవాళ్ళు కింద ఉన్న వాళ్ళకి, కింద వున్నవాళ్ళు స్టీమరు మీది వాళ్ళకి చేతులూపడము, జేబురుమాళ్ళు విసరడము, ముద్దులు గిరవాటు వేయడము చూచి వీళ్ళ తాలూకు బంధువులంతా వీళ్ళని చూడడానికి వచ్చారుగదా అనుకున్నాను. స్నేహితులుగాని బంధువులుగాని లేనివాణ్ణి నేనొక్కణ్ణే. నర్సాపురమునుంచి నేనెప్పుడింటికి వచ్చినా ముందు ఉత్తరము రాస్తే మా అమ్మ ఎంత పనివున్నా వీధిలో నిలుచుని నా రాకకు ఎదురుచూస్తూ వుండేది. మా నాన్న ఏదో పని ఉన్నట్టుగా వూరు బయటకు నా కెదురుగుండా వచ్చేవాడు. ఇవ్వాళ్ళ ఇక్కడెవళ్ళూ లేకపోయేటప్పటికి ఎంతో దుఃఖము వచ్చింది. కొత్త ప్రపంచంలోనికి వెళుతున్నాను కదా! అనుభవము లేనివాణ్ణి, కుర్రవాణ్ణి వెనుక ఆసరా ఎవళ్ళూ లేకుండా ఈ దేశములో ఎలా నిగ్రహించుకోగలనా అని భయం వేసింది. ఒక్కొక్కళ్ళే దిగి కిందనున్న వాళ్ళను కౌగిలించుకుని ఆనంద బాష్పములు కారుస్తూవుంటే నాకూ కళ్ళవెంబడి నీళ్ళువచ్చి అట్టే చూస్తూ నిలబడ్డాను. నేనొక్కణ్ణి తప్ప తక్కిన వాళ్లంతా దిగారు. ఆఖరు మనిషి వెళ్ళిపోతుండగానే ఒక దొర నా దగ్గరికి వచ్చి ఇంగ్లీషున పలకరించాడు. ప్రాణము లేచి వచ్చింది. దొరైనా కొంచెము మాట్లాడనైనా మాట్లాడవచ్చునుగదా అనుకున్నాను.

నిగ్రహించు = నెగ్గుకొని వచ్చు, ఎదిరించి నిలుచు

'కొలంబో నుంచి వస్తున్నారా?' అన్నాడు దొర.

'అవును'

'మీ సామానెక్కడుంది?

'కింద'

'ఇక్కడ మీరు ఎరిగున్నవాళ్ళు ఎవరైనా ఉన్నారా?'

'లేరు - మీరెవరు?'

'నేను, టామస్‌కుక్ కంపెనీ మనిషిని. మీకేమైనా సహాయము కావలిస్తే చేస్తాను. మీ రెక్కడ బస చేయదలచుకున్నారు?'

'నాకేం తెలియదు. నాకీ దేశము కొత్త. మీరు రాకపోయినట్టయితే ఏం చేసేవాణ్ణో తెలియదు. శ్రమ అనుకోక దయచేసి నన్నేదయినా హోటలుకు తీసుకువెళ్ళితే చాలా సంతోషిస్తాను' అన్నాను.

ఒక నిమిషము నన్ను ఎగాదిగా చూసి 'పెద్ద హోటలుకి తీసుకువెళ్ళనా?' అన్నాడు.

ఇంగ్లండు వెళుతున్నవాళ్ళము పెద్ద హోటలకు వెళ్ళకుండా చిన్న హోటలుకు వెళ్ళడమేమి కర్మమనుకుని పెద్ద హోటలుకే తీసుకువెళ్ళమన్నాను. అతను మళ్ళీ ఒకసారి నావంక చూసి పెద్ద హోటలులో చాలా ఎక్కువవుతుంది అన్నాడు సంకోచిస్తూ. పైకి ఇలా కనబడ్డా నేను చాలా డబ్బుగలవాణ్ణి అని వాడు అనుకోడానికి, చిరునవ్వుతో మరేమీ ఫరవాలేదు, భయపడకండి, తీసుకువెళ్ళండి అన్నాను.

ఆనందభాష్పములు = సంతోషంతో కన్నీరు

సరే మీ సామానెక్కడుందో చెపితే పైకి తెప్పిస్తాను' అన్నాడు దొర. ఫలానాచోట ఉందని చెప్పగానే సామాను పైకి తెప్పించి, దయచేయండి వెడదాము అన్నాడు. దర్జాగా స్టీమరు దిగి బయటికి వచ్చి బండెక్కి తిన్నగా హోటలుకు వచ్చాము. హోటలు అంటే చెన్నపట్నంలోనూ, కొలంబోలోనూ ఉన్నట్లుగానో అంతకంటే కొంచెం బాగానే ఉంటుంది కాబోలు అనుకున్నాను. ఇది పైకి చూస్తేనే చాలా పెద్ద మేడలాగా కనపడ్డది. ఇంత గొప్ప మేడ ఇదివరకెప్పుడూ చూడలేదు. బండి ఆగగానే తమాషా వేషము వేసుకున్న మనిషి ఒకడు వచ్చి బండి తలుపు తీశాడు. నన్ను చూడడముతోనే కొంచెము తలపైకెత్తి ఇంకొక వక్కకి చూడడము మొదలుపెట్టాడు. మళ్ళీ ఒకమాటు నావైపు చూసి నాతోటి ఉన్న దొరకేసి ఇలాంటివాడిని ఎందుకు తెచ్చావు అన్నట్లుగా చూశాడు. ఆ చూపుతోటి నేను సగము కుంగిపోయాను. మేమిద్దరమూ దిగగానే నా సామానుకేసి చూసి ఇంక అక్కడ నుంచోకుండా హోటలు గుమ్మము దగ్గిరకు నడిచాడు. వాడి వెనకాలే మేమూ నడిచాము. లోపలప్రవేశించగానే అడుగు ముందుకు సాగిందికాదు. కేవలము ఇంద్రభవనములాగానే ఉంది. ఎరక్కపోయి పెద్ద హోటలుకి తీసుకువెళ్ళమన్నాను. ఎంత డబ్బు అవుతుందో కదా అనుకున్నాను. ఇప్పుడు వెర్రిమొహము వేస్తే ఏమి లాభమనుకుని నా జీవితమంతా యిటువంటి హోటలులోనే గడిపినట్టుగా దర్జాగా నడవడము మొదలుపెట్టాను. నాతోటి వచ్చిన దొర అక్కడున్న గుమాస్తాతోటి ఏదో చెప్పాడు. ఆ గుమస్తా ఒక పెద్ద చిఠ్ఠా తీసి అందులో నన్ను సంతకము చెయ్యమన్నాడు. ఆ దొర నన్నొక బంట్రోతుకు ఒప్పజెప్పి, వాడు నా గదికి తీసుకువెడతాడని చెప్పి, నన్ను భోంచేసిన తరువాత వాళ్ళ ఆఫీసుకు రమ్మని చక్కాపోయినాడు.

దర్జా = హందా
తిన్నగా = నేరుగా
సంకోచం = అనుమానం, సందేహం
చిఠ్ఠా = వివరాల పుస్తకం

బంట్రోతు నా సామాను తీసుకువెళ్ళి అక్కడొక చిన్నగదిలో పెట్టాడు. ఆ గదిముందు ఇనుప కటకటాల తలుపులు ముడవడానికి వీలుగా వుండేవి వున్నాయి. గది బొత్తిగా చిన్నదిగా ఉన్నది. అందులో ఒక చిన్న బల్ల వున్నది. ఇంత చిన్న గదిలో వుండడమెలాగు అనుకున్నాను. మంచము వేసుకోవడానికి స్థలము లేదు సరికదా, బల్లమీద పడుకుందామనుకున్నా పొడుగు సరిపోయేటట్టు లేదు. గదిలో మట్టుకు దీపము వెలిగించారు. గాలి రావడానికి ఎక్కడా కిటికీ

అయినా కనపడదు. ఇంతపెద్ద హోటలులో ఇంత చిన్న గదులేమిటా అనుకున్నాను. అన్నీ ఇలాగే వుంటే తక్కిన వాళ్ళంతా ఎలా వుంటారా అనిపించింది. ఒకవేళ నన్నుచూచి లోకువకట్టి ఇంకొకళ్ళకి పనికిరాని గది నాకు ఇచ్చారేమోననుకున్నాను. నా తక్కువ మట్టుకేమిటి? ఈ గదిలోకి వెళ్లకూడదనుకున్నాను. సామాను అందులో పెట్టి బంట్రోతు రమ్మన్నాడు. నేను రాను అన్నాను. రమ్మని ఊరికే సంజ్ఞ చేయటము మొదలుపెట్టాడు. వాడి బాష నాకేమీ తెలియడములేదు. ఏమయినాసరే నేను రాను అని గట్టిగా చెప్పాను. వాడికేమీ అర్థము కాక వెర్రిమొహము వేసుకుని నాకేసి చూశాడు. దీని సంగతేమిటో కనుక్కుందామని గుమస్తాను పిలిచాను. గుమస్తా కూడా లోపలికి వెళ్ళమన్నాడు. ఈ గది అయితే నాకక్కరలేదు. ఇంకొక హోటలుకు వెళతాను అన్నాను. వచ్చీరాని ఇంగ్లీషులో నన్ను లోపలకు దయచేయమన్నాడు. ఆ హోటలులోకి వచ్చిన వాళ్ళు ఎవళ్ళో దొరలూ, దొరసానులూ నన్ను చూసి నవ్వడం మొదలుపెట్టారు. నాకాగది అక్కరలేదు. నా సామాను ఇవతల పడవేయమని మళ్ళీ చెప్పాను గుమస్తాతో. ఇంక వాదించి లాభము లేదనుకున్నాడు కాబోలు, నన్ను చేయిపట్టుకుని బలవంతంగా గదిలోకి తీసుకువెళ్ళి తలుపువేశాడు. వేసీ వేయడంతో గదికి గదీ హఠాత్తుగా అంతరిక్ష మార్గములోకి ఎగిరిపోయింది. నేను హడలిపోయి కెవ్వుమన్నాను.

లోకువ = తక్కువ

అంతరిక్షమార్గం = ఆకాశవీధి

హడలిపోవు = భయపడు

ఇంతట్లోకే గది ఆగింది. బంట్రోతు తలుపుతీసి బయటికి నడవమన్నాడు. ఇదేమీ నా కర్థం కాలేదు. ఇంకా ఏమి వింతలు జరుగుతాయో అనుకుని ఆశ్చర్యపోతూ ఇవతలకు వచ్చాను. బంట్రోతు సామాను తీసుకుని తనతోటి రమ్మని తిన్నగా ఒక గదిలోకి ప్రవేశపెట్టాడు. అప్పటికి ప్రాణము కుదుటపడ్డది. ఇందాకటిది మేడ శ్రమపడకుండా ఎక్కడానికి ఉపాయము గదా అని తెలుసుకున్నాను. నన్నుచూసి వాళ్ళంతా ఎంత నవ్వుకున్నారో గదా అని సిగ్గుపడ్డాను.

ఈ గదికూడా హోటలుకు తగినట్టుంది. విశాలమైన పెద్ద మంచమూ, దానిపైన రెండు పరుపులూ, పైన బాగా రెండు అరచేతుల దళసరిగల పట్టుబొంతా, ఒక పక్కను సోఫా, రెండు కుర్చీలూ, ఒక మేజా, దానిపైన పెద్ద అద్దమూ, యింకో మేజాపైన ఒక పెద్ద పింగాణి బూర్లెమూకుడూ, నీళ్ళ సహితంగా రెండు కూజాలూ, సబ్బూ, మల్లెపూవులాగ ఇస్త్రీచేసిన రెండు తువ్వాళ్ళూ, ఇంక ఆ గోడలూ, అందమూ వర్ణించడానికి శక్యముకాదు. నేను కండ్లు అప్పగించి గదికేసి చూస్తుంటే బంట్రోతు నా సామానక్కడ పెట్టి వాడి దారిన వాడు చక్కాపోయాడు. నేనొక్క నిమిషము సోఫామీద కూచుని విశ్రాంతి తీసుకుని సౌఖ్యమన్నా, అనుభవమన్నా దొరలదే కాని మనకేముందనుకున్నాను. మనదేశమెప్పుడిటువంటి స్థితికి వస్తుందో అనుకున్నాను. తలుపుదగ్గరే గోడని బొత్తాము నొక్కండి అని ఇంగ్లీషున వ్రాసి వుంది. ఎందుకలా వ్రాశాడని ఆలోచించి, వచ్చినవాళ్ళంతా నొక్కాలేమోననుకుని నొక్కాను. ఒక నిమిషానికల్లా ఒక బంట్రోతు పరుగెత్తుకుని వచ్చి ఫ్రెంచిలో ఏదో అన్నాడు. నాకు ఊరికే అకలి దహించుకుపోతున్నది. వీడు వచ్చి ఆ భాష మాట్లాడటముతోటే నాకు ఒళ్ళు భగ్గున మండి, నీవు మర్యాదగా ఇంగ్లీషు మాట్లాడితే మాట్లాడు. లేకపోతే కిక్కురుమనకుండా అవతలికి నడవమన్నాను. వాడికింగ్లీషు కొద్దిగా తెలుసునని తోస్తుంది. మీరెందుకు గంట కొట్టారు

సౌఖ్యము = సుఖము

అన్నాడు. నేను గంట కొట్టలేదు. చిత్తం, గంటకొట్టినట్లు వినబడితే వచ్చానండీ! తమకేమైనా కావాలా? అన్నాడు. అఁ అన్నట్టు భోజనము చెయ్యాలి భోజనాల సావడి ఎక్కడ అన్నాను. అప్పుడే ఏదో జ్ఞాపకం వచ్చినట్లుగా వాడు నాకేసి ఒకసారి చూసి మీరు మీ గదిలో భోజనము చేస్తారా? అందరితోటి హాలులో భోజనము చేస్తారా? అన్నాడు. అందరితోపాటూ హాలులో భోజనము చేయకుండా నా గదిలో ఎందుకు భోంచెయ్యాలి? అక్కడికే తీసుకువెళ్ళు అన్నాను. చిత్తం, దయచెయ్యండి అని హాలులోకి తీసుకువెళ్ళి ఒకమూల కూచోబెట్టాడు. ఒకదానికంటే మరి ఒకటి మరీ వింతగా వుంది. ఇదివరకు అన్ని ఊళ్ళలోనూ చూసిన అన్నిటికంటే ఈ హాలు ఎక్కువ అందముగా వుంది. ఇక్కడ బల్లలూ, వాట్లపైన మల్లెపువ్వులాంటి గుడ్డలూ, వాట్లపైన రంగురంగుల పువ్వులతోటి వున్న రకరకాల కూజాలూ, తెల్లని ఆ పళ్లాలూ చూస్తే కన్ను చెదరిపోతుంది. ఏమి ఈ సౌందర్యము, ఐశ్వర్యము అని ఆశ్చర్యపోతూ గుడ్లు ఒప్పచెప్పి చూస్తూ కూచున్నాను. హాలునిండా అనేక మంది దొరలూ, దొరసానులూ భోజనానికి కూర్చున్నారు. వాళ్ళ వేషాలు చూస్తేనే చాలా గొప్పవాళ్ళని తెలుస్తున్నది. నాబోటి వాండ్లను కూడాను. నాకేసి ఒక్కసారి కన్నెత్తి చూసి తలవంచుకుని వాళ్ళ ధోరణిన వాళ్ళున్నారు. ఎరక్కపోయి వచ్చాము గదా యిక్కడికి అనుకున్నాను. బంట్రోతు ఒకడు వచ్చి మాంసం కూర ఉన్న కంచమొకటి నా దగ్గరపెట్టాడు. నేనది తినని సూచించాను. ఏం కావాలన్నాడు, నేను శాకాహారిని అని చెప్పాను. అంటే ఆ కంచను తీసుకెళ్ళి ఒక చేపను తీసుకువచ్చి పెట్టాడు. అదీ పనికిరాదంటే, రెండు కోడిగుడ్లు తీసుకువచ్చి పెట్టాడు. ఆశ్చర్యపోతూ ఇవీ సయించవని చెప్పాను. ఏదో కొత్తరకము జంతువును చూసినట్లుగా నాకేసి చూసి, నాలుగు ఉడకవేసిన బంగాళా దుంపలూ, చిక్కుడు గింజలూ మొదలైనవి కేవలము శాకాహారము తీసుకువచ్చి అమిత నిర్లక్ష్యముగా పెట్టాడు. బంట్రోతుకు కూడా లోకువయిపోయినాను గదా అని విచారించాను. భోజనమయింది. ఇంక ఒక్కసారి కుక్ వారి కంపెనీకి వెళ్ళి ఇంటి దగ్గరి నుంచి డబ్బేమైనా వచ్చిందేమో కనుక్కుందామని బయలుదేరాను. మేడ దిగడానికి ప్రొద్దుటి గది కోసము కేకవేద్దామనుకుని, ఎలా పిలవడమో తోచక మామూలుగా మెట్లుదిగి కిందికి వచ్చాను.

నిర్లక్ష్యము = పట్టించుకోకపోవడం

లోకువవడం = తక్కువ కావడం

నన్ను చూసిన వాళ్ళంతా నవ్వడము, ఏమిటా ఇలా నవ్వుతారనుకుని నా బట్టలకేసి చూసుకుని ఈ ఏడు రూపాయలన్నర సూటే కారణమై ఉంటుంది గదా అనుకుని తక్షణము క్రొత్త డ్రస్సు ఏదైనా కొనుక్కుందామని నిశ్చయము చేసుకుని వీధిలోకి వచ్చాను. వీధిలోకి వచ్చేటప్పటికి చలి గజగజలాడించేసింది. ఫ్లానలు సూటు అయినా చలి ఆపలేకపోయింది. ఇంత చలిగా వుందికదా అనుకుని మళ్ళీ నా గదిలోకి వచ్చి 'పోర్టుసెడ్'లో కొన్న మెడపట్టి తీసి చెవులకి, మెడకీ చుట్టుకుని దానిపైన దొరటోపీ పెట్టుకుని మళ్ళీ వీధిలోకి వచ్చాను. ఇదివరకు ఎవళ్ళయినా నన్ను చూస్తే కొంచెం చాటుగా నవ్వుకుంటూండేవాళ్లు. ఇప్పుడు ప్రతివాళ్ళూ నా మొహం చూడడం ఫక్కున నవ్వడము చక్కాపోవడమున్నూ, వెడుతూంటే వెనకాలే పాతిక ముప్పైమంది కుర్రవాళ్లు ఈలలు వేస్తూ నవ్వుతూ వెంబడించారు.

తక్షణం = వెంటనే, ఆ క్షణమే

నిశ్చయం = నిర్ణయం

నా అదృష్టమువల్ల కుక్‌వారి కంపెనీ హోటలుకు చాలా సమీపములోనే వుంది. లోపలికి వెళ్ళగానే అక్కడి గుమస్తాలు విరగబడి నవ్వడము మొదలుపెట్టారు. నాకు ఉడుకుమోత్తనము వచ్చి కళ్ళమ్మట నీళ్ళు వచ్చాయి. ఎందుకలా నవ్వుతున్నారంతాను నన్ను చూసి? నాలో ఏమి లోపమో దయచేసి చెపుతే సవరించుకుంటానని దైన్యంగా వేడాను. వాళ్ళూ నన్ను చూసి జాలిపడ్డారు. నా అవస్థ తెలుసుకుని నేనెంతో ఆప్యాయంగా కొనుక్కుని చలిబాధ భరించలేక ధరించిన మెడపట్టీ ఆడవాళ్ళేకాని మొగవాళ్ళు వేసుకోవడం వాళ్ళ దేశాచారము కాదనీ, కొత్తగా ఉండడం మూలాన్ని నవ్వు వచ్చిందనీ అందుకు క్షమించమని పొద్దున్న నన్ను హోటల్లో దిగబెట్టిన గుమస్తా అన్నాడు.

సమీపము = దగ్గర
ఉడుకుమోత్తనము = కోపం
దైన్యం = దీనం
ఆప్యాయత = ఇష్టం

ఇందుకా బాబూ ఇంత గోలా అనుకుని ఇంకా అల్లరికాకుండా ఇప్పుడైనా వాడి ధర్మమా అని చెప్పాడు గదా అని సంతోషించి, నా కృతజ్ఞత తెలియపరచడానికి నా మెడపట్టి తీసుకువెళ్ళి వాళ్ళవాళ్లెవళ్ళకైనా ఇచ్చుకోమని బహుమతి చేసాను. 'నాకు టెలిగ్రామేమన్నా వచ్చిందా' అంటే 'లేదన్నా'డు. సరే పోనీ రేపు వస్తుందనుకున్నాను. చలి చాలా బాధిస్తూంది అన్నాను. 'ఓవరుకోటు కొనలేదా' అన్నాడు గుమస్తా. 'లేదన్నాను'. అయితే ఒకటి కొనుక్కోకపోతే చలికి సహించలేరు అన్నాడు. దయచేసి ఏదైనా బట్టల దుకాణము దగ్గరికి తీసుకువెళ్లమని కోరాను. పాపం మంచివాడూ, కష్టసుఖాలు తెలిసినవాడూ, పిల్లలు కలవాడూ (అనగా పిల్లలు వున్నట్టు వాడు చెప్పలేకపోయినా ఉండి వుండాలనుకున్నాను) గనుక తక్షణం నాతోటి వచ్చాడు.

ఇద్దరం ఒక పెద్ద షాపులోకి వెళ్ళాము. చాలా దర్జాగా వుంది షాపు. చెన్నపట్నం షాపుకిమల్లేనే వుంది; అంతకంటే ఇంకా పెద్దదన్నమాట. దానికి నేలమీద చాలా చక్కని తివాసి ఉంది. చూసి చూసి దానిమీద నడవకుండా పక్కని నడుస్తే బాగుంటుందనివట్టి నేలమీద అడుగుపెట్టాను. అదేమీ నేలో కాని అడుగుపెట్టి పెట్టటంలో జర్రున జారింది పడకుండా గాలిని పట్టుకోవాలని ప్రయత్నంచేసి చేతికి దొరకకపోవడము మూలాన్ని వెల్లికితలా పడ్డాను. పడడముతోటే అక్కడున్న గుమాస్తాలూ, బంట్రోతులూ, యావన్మందీ ఒక్కసారి ఫక్కున నవ్వారు. నా పక్కనున్న దొర నన్ను లేవదీసి దెబ్బ ఏమీ తగలలేదుకదా అని అడిగి తివాసిమీద నడుస్తే పడకుండా ఉంటావని సలహా చెప్పాడు. అది వరదాకా నవ్వుతున్న వాళ్ళంతా నేను లేచి వాళ్ళకేసి చూడడముతోనే నవ్వడము మానివేసి ఏమీ ఎరగనట్టు నాకేసి చూస్తూ నిలబడ్డారు.

మల్లే = వలెనే
తివాసి = నేలపైవేయు కంబళి
యావన్మంది = అందరు

నాతోటి వచ్చిన దొర నాకొక కొత్తసూటు, దుంగలాంటి ఓవరుకోటూ కొనిపెట్టాడు. అవి అక్కడే తొడుక్కున్నాను. ఇంటి దగ్గర్నుంచి తెచ్చుకున్న సూటుకి దీనికి ఎంత తేడా ఉంది! ఇదివరకు నేను తొడుక్కున సూటు చూసి నవ్వారంటే నవ్వరూ! చలి బాధ కూడా చాల తగ్గింది. బట్టలయితే బాగానే వున్నాయి. కాని ఖరీదు చూస్తే మట్టుకు ఇంత చూచిన వాణ్ణి నాకే ఆశ్చర్యమయింది.

అక్కడనుంచి నేనూ, కుక్ వారి గుమస్తా ఊరు చూద్దామని బయలుదేరాము. ఆ పట్టణ

సౌందర్యమూ మేము చూసిన వింతలూ వర్ణించాలంటే భారతమంత గ్రంథమవుతుంది. నేను దేశాంతరములందు చూసిన వింతలన్నీవేరే ఒక పుస్తకముగా వ్రాయదలుచుకొన్నాను. పైగా స్వీయచరిత్రలో వర్ణనాంశములు విశేషంగా వుండకూడదనుకొని అవేమీ ఇందులో వ్రాయడంలేదు.

సౌందర్యం = అందం
గ్రంథం = పుస్తకం

కాని ఒక సంగతి మట్టుకు ఇక్కడ రాయబుద్ధవుతోంది. మేము చూచిన వాట్లల్లోకల్లా గమ్మత్తుది అద్దాలమేడ ఒకటి. అందులో అన్నీ పెద్ద నిలువుటద్దాలు. అద్దాలంటే మామూలువయితే గమ్మత్తు ఏముంది? అద్దాల తమాషా ఏమిటంటే, ఒకద్దములో మనిషి మామూలుగా కనబడతాడు. ఒకదానిలో అసలుకంటే వాలుగు రెట్లు ఎక్కువ లావుగా కనబడతాడు. ఒక దాంట్లో సన్నగా చిక్కిశల్యమైనట్లుంటాడు. ఒక దాంట్లో కంట్లో పాపలో కనపడ్డట్టె బుల్లి బొమ్మలా కనపడతాడు. ఇంకోదాంట్లో చూస్తే ఒక ఫర్లాంగు పొడుగున్నట్లు ఉంటాడు. ఇలా ఎన్నో రకాలు...

గమ్మత్తు = విచిత్రం, తమాషా
శల్యము = ఎముక

మాతోటి కూడా ఇంకో లావాటి దొరా ఒక సన్నని దొరసానీ అతని భార్య అని తోస్తుంది, చూడ్డానికి వచ్చారు. ఆదొర ఆ అద్దాల్లోమరీ గమ్మత్తుగా ఉన్నాడు. ఆ దొరసాని ఒకటే నవ్వడం. వాళ్ళని చూస్తే నాకూ నవ్వు వచ్చింది. మేమిద్దరమూ నవ్వుతుంటే దొరకి ఉడుకుమోత్తనము వచ్చింది. అది కనిపెట్టి నేను చల్లగా అవతలికి నడిచాను.

అక్కడినుంచి నిమ్మళంగా హోటలుకి చేరుకున్నాము. నాతో ఉన్న దొర ఉదయాన్నే దర్శనం చేస్తానని గుడ్‌నైట్ చెప్పి చక్కాపోయాడు. నేను నా గదికి వెళ్ళాను. కాని ఆ దొర మర్యాద చూస్తే మట్టుకు నాకు మహా ఆశ్చర్యంగా ఉంది. మనదేశము వస్తే వాళ్ళు ఎంతటి వాళ్ళనూ లక్ష్యపెట్టరు. ఇక్కడవాళ్ళంతా నన్నొక చిన్న జమిందారుని చూసినట్టే చూస్తున్నారు. దొరలచేత పని చేయించుకుంటూ వాళ్ళదగ్గర నుంచి సలాములందుకుంటోంటే మహా సంతోషంగా ఉంది.

సలాము = నమస్కారం

మధ్యాహ్నాము అనుభవమయింది గనుక ఈపూట భోజనం నా గదికే తెప్పించుకు తిన్నాను.

ఇంక పడుకోడానికి చొక్కాలు విప్పి మామూలు మల్లుపంచ కట్టుకుని పడుకుంటే చలి ఆగేటట్టు లేదు. అందుకని సూటూ ఓవరుకోటూ తియ్యకుండా జోడు మట్టుకు విడిచేసి మంచము దగ్గరికి వచ్చాను. ఆ పరుపుపైన ఉన్న పట్టుబొంత చూస్తే దానిమీద పడుకోబుద్ధి అయిందికాదు. బొంత ముద్దొస్తోంది. సరికొత్తదిగా కనబడుతోంది. అది నలిగిపోతుందంటే ఎంత మాత్రమూ మనసొప్పలేదు. నా బొంతతీసి కిందో సోఫామీదో వేసుకుని పడుకుందామా అనుకున్నాను. మళ్ళీ ఇంత డబ్బూ ఇస్తూ కిందపడుకోవడము ఖర్మమేమని మంచముమీదున్న బొంత తీసి కుర్చీ మీద మడచిపెట్టిసి శాలువ కప్పుకొని, మరునాడైనా డబ్బు వస్తుందా రాదా! రాకపోతే మన గతేమి కానని ఆలోచిస్తూ నిద్రపోయాను.

పొద్దున్నే ఒక బంట్రోతు వచ్చి లేపాడు, వాడు నన్నుచూసి ఏదో అని చక్కాపోయాడు.

ఇంకొక క్షణానికింకొకడు వచ్చాడు. వాడూ లోపలికి తొంగిచూసి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు. ఇలా ఆ హోటల్లో ఉన్న నౌకర్లంతా ఒక్కొక్కళ్ళే వచ్చి గదిలోకి తొంగిచూడడమూ, నవ్వుకుంటూ పరుగెత్తడమూను. ఇదంతా చూస్తే నాకు నొళ్ళు మండుకొచ్చింది. తిన్నగా వెళ్ళి గుమస్తాతో చెప్పి అతన్ని పైకి తీసుకువచ్చాను. మేము వచ్చేటప్పటికి నలుగురైదుగురు బంట్రోతులింకా అక్కడ నుంచుని విరగబడి నవ్వుతున్నారు. మమ్మల్ని చూడడముతోనే వాళ్ళు నవ్వు ఆపేశారు. గుమస్తా వాళ్ళని మందలించి నాకు క్షమాపణ చెప్పి తనూ నవ్వుకుంటూ పోయాడు. ఈ నవ్వుకంతా కారణం నా శాలువేమోననుకున్నాను.

అవశిష్టాలన్నీ తీర్చుకుని ఫలహారం చేస్తుండగా కుక్‌వారి కంపెనీ నుంచి మనిషి వచ్చి నాకు డబ్బు వచ్చిందని చెప్పాడు. ఆ మాట వినడముతోనే ఎక్కడలేని సంతోషమూ వచ్చింది. వెళ్ళి ఆ సొమ్ము తీసుకుని హోటలుకు వచ్చి ఆ పూటే రైలుందని తెలుసుకుని త్వరగా సామాను సర్దుకుని కిందకి వచ్చాను. గుమస్తా బిల్లు ఇచ్చాడు. ఆ బిల్లు మొత్తమెంతో ఇప్పుడు చెప్పదల్చుకోలేదు. కాని అది వింటే మట్టుకు ఎంత జమీందారుకైనా ఒక్కసారి గుండె కొట్టుకోవడం మానేస్తుందని నా నమ్మకము.

అవశిష్టాలు = మిగిలినవి, (కాలకృత్యాలు)

సొమ్ము చెల్లిస్తోంటే ఇద్దరు నౌకర్లు అక్కడ వచ్చి నిలబడ్డారు. వెళ్ళి పోతున్నాము కదా వాళ్ళకేమైనా బహుమతి చేస్తే దర్జాగా వుంటుందని ఆలోచించి వాళ్ళందరికి తలొక అణా ఇచ్చాను. ఇచ్చినందుకు సంతోషించవచ్చునా? ఆ అణాకాసుని యిటు తిప్పి అటు తిప్పి వాసన చూసి గుమస్తా దగ్గర ఒక లెన్సు అడిగివుచ్చుకుని దాని తోటి పరీక్షచేసి మూతి విరుచుకుని అక్కడ పారేసి చక్కాపోయారు. వాళ్ళ పొగరుమోత్తనము చూస్తే ముట్టుకు నాకు చాలా కోపము వచ్చింది. డబ్బంటే తేరగా వస్తుందనుకున్నారు కాబోలు? వాళ్ళకింతకంటే మహా యెక్కువిచ్చేదెవడు? తీసుకోకేం చేస్తారని నా దారిని నేను రైలుకి వెళ్ళిపోయాను.

లెన్సు = భూతద్దం
తేరగా = సులభంగా

అందోళన = గాభరా, అదుర్దా
అదురు = భయం

కుక్ వారి మనిషి 'ఫోక్స్టను' కొక టిక్కట్టుకొని ఇచ్చి, 'పారీసు'లో రైలు మార్చుకోమనీ మళ్ళీ 'బొలోను'లో దిగి స్టీమరెక్కితే 'ఫోక్స్టను' అనే ఊరు చేరుతాననీ చెప్పాడు. రైలు సామాన్యంగా మనదేశపు రైలుకుమల్లేనే ఉంది. ఎటొచ్చీ పెట్టెలింకా కొంచెము విశాలంగా వున్నాయి. మూడవ తరగతి పెట్టెలకు కూడా పరుపులున్నాయి.

తెల్లవారేసరికి 'పారిసు' చేరాము. అక్కడ దిగి దంతధావనాదికములు కానిచ్చి కొత్తరైలు దగ్గరికి వెళ్ళాను. జనం కిటకిటలాడుతూ వున్నారు. రెండు పెట్టెలు మట్టుకు ఖాళీగా ఉన్నాయి. అవీ మూడవ తరగతివే కదా అని వెళ్ళి కూచున్నాను. ఇంకో నిమిషాని కొక దొరసాని వచ్చి నన్ను చూసి ఒక బంట్రోతును కేకేసి నన్ను దింపమని చెప్పిందని తోస్తుంది. బంట్రోతు నన్ను దిగమన్నాడు. ఫ్రెంచిలో అనేక విధాల ఏమేమిటో చెప్పాడు. ఏమయినాసరే ఇందులోంచి దిగనన్నాను. వాడు వెళ్ళి గార్డును తీసుకువచ్చాడు. వాడు చెప్పినా దిగనన్నాను. కిటికీ తలుపుకేసి చూపించాడు. దానిమీద డెస్ డేమ్స్ (Des Dames) అని రాసి వుంది. అదేమిటో నా కర్థం కాలేదు. బాగానే వుంది, సంతోషించానన్నాను. దిగమన్నాడు. ఎందుచేతనన్నాను, వాడికేమి

తోచక, స్టేషను మాస్టరును తీసుకువచ్చాడు. అది ఆడవాళ్ళ పెట్టె గనుక దిగమని ప్రార్థించి ఖాళీగా వున్న ఇంకో పెట్టెలో కూచోబెట్టాడు.

మధ్యాహ్నం బోలెన్ చేరాను. దిగి స్టీమరెక్కాను. ఆ స్టీమరు చాలా చిన్నది. సముద్రమూ మహా హడావిడిగా వుంది. అందుకని ప్రతి వాళ్ళకూ వికారము, వాంతులూ. అన్నాళ్ళూ ఆ స్టీమరు ప్రయాణం చేసినా ఇంత బాధ ఎప్పుడూ పడలేదు. అందరూ తలోమూలా ప్రాణంపోతున్నట్టు పడుకున్నారు. ఈ అవస్థ ఎప్పుడు వదులుతుందా అనుకొన్నాను. మొత్తం మీద రెండుగంటలకంటే ఎక్కువ పట్టలేదు. కాని ఆ కాస్తసేపూ యుగంలాగ వుంది.

'ఫోక్స్టన్'లో దిగేటప్పటికి సుమారు అయిదు గంటలవుతుంది. ఇంగ్లండులో అడుగుపెట్టానన్నమాట జ్ఞాపకం పెట్టుకుని మొదట కుడికాలే పెట్టాను.

మనసులో ఒక విధమైన ఆందోళన బయలుదేరింది. గుండెల్లో అదురుపుట్టింది. ఇంతవరకూ మొండితనంగా కొట్టుకొచ్చాను. ఇక ముందేమో అని ఆలోచన పోయింది. అన్నిటికీ ఈశ్వరుడే ఉన్నాడని ఒక్క దణ్ణం పెట్టుకున్నాను.

ఆందోళన = గాభరా, అదుర్దా

## పాఠగత ప్రశ్నలు - 7

కింది వాక్యాలు చదవండి. వాటి కింద నాలుగేసి సమాధానాలున్నాయి. వాటిలో సరైన సమాధానాన్ని ఎంపికచేసి దాని సంఖ్యను కుండలిలో రాయండి.

1. మార్సెల్సులో స్టీమరు దిగిన తర్వాత పార్వతీశాన్ని పలుకరించిన వ్యక్తి ( )
అ) టామస్‌కుక్ కంపెనీ వ్యక్తి ఆ) మార్సెల్సులోని బండివాడు
ఇ) స్టీమరుపోర్టరు ఈ) హోటల్ యజమాని

2. మార్సెల్సు హోటల్‌లోని చిన్నకటకటాల గది హఠాత్తుగా ఎగిరిన మార్గం ( )
అ) భూమార్గం ఆ)రైలుమార్గం ఇ)అంతరిక్షమార్గం ఈ)జలమార్గం

3. పార్వతీశం హోటల్ గదిలోని బొత్తామును నొక్కగానే వచ్చినవారు ( )
అ)హోటల్ యజమాని ఆ)బంట్రోతు ఇ)కుక్‌కంపెనీ వ్యక్తి ఈ)పక్కగదిలోనివారు

4. హోటల్ బంట్రోతు నిర్లక్ష్యంగా పార్వతీశం ముందుపెట్టినది ( )

అ) ఖరీదైన ఆహారం ఆ)ద్రవాహారం ఇ)మాంసాహారం ఈ)శాకాహారం

5. మార్సెల్సు వీధుల్లో పార్వతీశానికి గమ్మత్తుగా తోచినది ( )
అ) పరిశుభ్రంగా ఉన్న రోడ్లు ఆ)విశాలమైన పచ్చికబయళ్ళు
ఇ)అద్దాలమేడ ఈ)ఎత్తైన మేడలు

**జవాబులు** : 1-అ, 2-ఇ, 3-ఆ, 4-ఈ, 5-ఇ.

## కీలక భావనలు

1.1 వేమూరి పార్వతీశం పశ్చిమగోదావరి జిల్లాలోని మొగలితుర్రు గ్రామంలో నివసించాడు.

1.2 పార్వతీశం తండ్రి రామచంద్రయ్య. వ్యవసాయదారుడు.

1.3. మొగలితుర్రు ప్రక్కన నరసాపురంలో పార్వతీశం అయిదవఫారం (10వ తరగతి) వరకు చదివాడు.

1.4 ఉపాధ్యాయులు చెప్పేవిషయం అర్థంకావడంలేదని పార్వతీశం తర్వాత బడిమానేశాడు.

1.5 స్నేహితుడొకడు పార్వతీశం దగ్గరకు వచ్చి ఇంగ్లండుకువెళ్లి చదువుకోమన్నాడు.

1.6 పార్వతీశం బారిష్టర్ చదవటంకోసం ఇంగ్లండు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నాడు.

1.7 ప్రయాణంలో పార్వతీశం తాను కంగారుపడి అందర్నీ కంగారుపెట్టాడు.

2.1 చెన్నపట్నం రైల్వేస్టేషను బయట బండ్లవాళ్లుపార్వతీశానికి చికాకు కలిగించారు.

2.2 పార్వతీశం చెన్నపట్నంలోని రామసామి మొదలి సత్రంలో బసచేశాడు.

2.3 సత్రంలో అందరూ భోజనంచేసే పద్ధతి నచ్చకపోయినా, ఆకలికి తట్టుకోలేక పార్వతీశం అక్కడే భోజనం చేశాడు.

2.4 మంగలిషాపులో పార్వతీశం జుట్టు తీయించుకున్నాడు.

2.5 టోపీల దుకాణంలో పార్వతీశం ఆడవాళ్లటోపీ కొనుక్కుని పెట్టుకోవడంతో అందరూ అతనిని చూసి నవ్వారు.

3.1 తాను రైల్లో కూర్చున్న సెకండ్ క్లాస్ కంపార్టుమెంటులోకి మరికొందరు ఎక్కుతూండగా పార్వతీశం వాళ్లతో గొడవపెట్టుకున్నాడు.

3.2 గార్డుకు రూపాయి లంచమిచ్చి పార్వతీశం రెండోతరగతి పెట్టెలో ఎక్కాడనే విషయాన్ని ఊహించిన నలుగురు కుర్రాళ్లు కంపార్టుమెంటులో ఆవిషయమే చెప్పుకున్నారు.

3.3 మిగిలిన వాళ్లు దిగిపోయాక కంపార్టుమెంట్లోకి ఎక్కిన మరో పెద్దమనిషి పార్వతీశాన్ని పరిశీలనగా చూశాడు.

3.4 తనది తిరుచునాపల్లి అనీ, తను ఇంగ్లండులో చదువుకుని, మనదేశానికి వచ్చిన తరువాత తెలుగు ప్రాంతంలో ఉద్యోగం చేశాననీ పెద్దమనిషి పార్వతీశానికి చెప్పాడు.

3.5 ఇంగ్లండు ప్రయాణం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పెద్దమనిషి పార్వతీశానికి చెప్పాడు.

3.6 పార్వతీశం నిద్రపోయి లేచేటప్పటికి తూత్తుకుడి స్టేషన్ వచ్చింది.

4.1 రైల్వేస్టేషన్ బయట కొలంబో పోయేవాళ్ళంతా ఇక్కడ దిగండి అన్న కేకలు పార్వతీశానికి వినిపించాయి.

4.2 గేటు దగ్గర ఒక అధికారి సామానులు పరీక్షించాలని పార్వతీశంతో చెప్పాడు.

4.3 కూలివాడి సలహామేరకు పార్వతీశం అధికారికి అర్ధరూపాయి లంచమిచ్చాడు.

4.4 సముద్రతీరం చేరిన పార్వతీశం స్టీమర్ ఎక్కాడు.

4.5 స్టీమర్లో కొలంబోకు ప్రయాణం చేసేటప్పుడు పార్వతీశానికి నేపాల్ వెళ్ళేపెద్ద మనిషితో పరిచయం ఏర్పడింది.

4.6 ప్రయాణంలో కొంత అనారోగ్యానికిలోనై తర్వాత తేరుకుని పార్వతీశం కొలంబో చేరాడు.

5.1 కొలంబోలో పార్వతీశం ఒక సత్రం చేరుకుని అక్కడ భోజనంచేసి కొంతసేపు విశ్రాంతి తీసుకున్నాడు.

5.2 ఇంగ్లండుకు వెళ్లే స్టీమరు గురించి, దారిలో కనిపించిన కుంభకోణం పెద్దమనిషిని పార్వతీశం అడిగాడు.

5.3 ఆ పెద్దమనిషి పార్వతీశాన్ని టామస్‌కుక్ కంపెనీకి వెళ్లమన్నాడు.

5.4 కుక్ కంపెనీ వారి సహకారంతో పార్వతీశం లండన్‌కు టిక్కెట్టు కొన్నాడు.

5.5 బారిష్టర్ చదవటానికి ఇంగ్లండుకు వెళుతున్నాననీ, చెప్పకుండా బయలుదేరినందుకు క్షమించమనీ, 500 రూపాయలు టెలిగ్రాఫ్ మనీ ఆర్డర్ ద్వారా పంపమనీ, పార్వతీశం కొలంబో నుండి తండ్రికి ఉత్తరం రాశాడు.

5.6 పార్వతీశం మార్సెయిల్సుకు వెళ్లే ఓడలో ప్రవేశించాడు .

6.1 స్టీమర్ ప్రయాణంలో పార్వతీశానికి శాకాహారం దొరకడం కష్టమైంది.

6.2 ప్రయాణం చేసేటప్పుడు పార్వతీశానికి ఇద్దరు చైనా కుర్రాళ్లు పరిచయమయ్యారు.

6.3 వారం రోజుల తర్వాత పార్వతీశానికి జ్వరం వచ్చింది.

6.4 ఓడ సూయజ్ కెనాల్ ప్రాంతానికి చేరింది. ఓడ పైకెక్కి, పార్వతీశం సూయెజ్ కెనాలు అందాలను చూశాడు.

6.5 పార్వతీశం ప్రయాణిస్తున్న స్టీమరు పోర్ట్‌సెడ్ అనే ఊళ్లో ఓ పూట ఆగింది.

6.6 పార్వతీశం ఆ ఊళ్లోనే టామస్‌కుక్ కంపెనీ కార్యాలయం చూశాడు.

6.7 తండ్రికి మరోసారి తనక్షేమం తెలుపుతూ పార్వతీశం ఉత్తరం రాశాడు.

6.8 కొలంబో నుండి బయలుదేరిన పార్వతీశం 15వ రోజు మార్సెయిల్సుకు చేరాడు.

7.1 మార్సెయిల్సు ఓడరేవులో టామస్ కుక్ కంపెని మనిషి వచ్చి పార్వతీశాన్ని కలుసుకున్నాడు

7.2 కుక్‌కంపెనీ మనిషి సహాయంతో పార్వతీశం మార్సెయిల్స్‌లో పెద్దహోటలుకు చేరాడు.

7.3 హోటల్లో లిఫ్టు ఎక్కడం పార్వతీశానికి విచిత్రమనిపించింది.

7.4 హార్ట్‌సెడ్‌లో కొన్న మెడపట్టీని మెడకు చుట్టుకొని, పార్వతీశం తిరుగుతున్నప్పుడు, అది అడవాళ్లు పెట్టుకునేది అవటంచేత, అందరూ అతనిని చూసి నవ్వారు.

7.5 తండ్రి పంపించిన 500రూపాయలను టామస్ కుక్ కంపెనీవారి నుండి పార్వతీశం తీసుకున్నాడు.

7.6 మార్సెయిల్స్‌లో ఫోక్‌స్టనుకు టిక్కెట్టుకొని పార్వతీశం పారిస్ నగరం చేరాడు.

7.7 పారిస్ రైల్వేస్టేషనులో, అడవాళ్ల కంపార్టుమెంటు ఎక్కిన పార్వతీశానికి నచ్చచెప్పి, గార్డు మరొక కంపార్టుమెంటులో ఎక్కమని చెప్పాడు.

7.8 బోలెన్ రేవు పట్టణంచేరి, స్టీమర్లో రెండుగంటలు ప్రయాణంచేసి, పార్వతీశం ఫోక్‌స్టన్ (ఇంగ్లండు)లో అడుగుపెట్టాడు.

## కొన్ని పదాలకు అర్థాలు వివరణలు

1. బారిష్టరు - లాయరు, వకీలు (స్వాతంత్ర్యానికి ముందు బారిష్టరు చదవడానికి ఇంగ్లండ్ వెళ్తూ ఉండేవారు)
2. అంగవస్త్రాలు - ధోవతి, ఉత్తరీయం
3. చాదు - అగరుబొట్టు
4. సీనారేకు - అల్యూమినియం రేకు - సత్తురేకు
5. సాతాళింపు - ఉడికించి పోపున పెట్టటం
6. అరవవాళ్లు - తమిళులు
7. చెన్నపట్నం - నేటి 'చెన్నై' నగరం, మద్రాస్
8. లఘుశంక - మూత్రవిసర్జన
9. అణాద - అణా మాత్రమే. (ఒకప్పుడు రూపాయికి పదహారణాలు, 'దా' అంటే మాత్రమే అని అర్థం)
10. బేడా, పావలా - రెండు అణాలు బేడ, నాల్గు అణాలు పావలా
11. దుడ్డు - (తమిళంలో) డబ్బు
12. మూణు - (తమిళంలో) మూడు
13. ఎప్పదా - ఎట్లా
14. పరిషించు - భోజనం చేసే ముందు విస్తరి చుట్టూ మంత్రంతో నీళ్ళుచల్లు ఓ ఆచారం.
15. కాలణా - అణాలో నాల్గో భాగం

16. అష్టా - అట్లానా

17. కుంచె - బ్రష్

18. అరఖు - ద్రవం (పాంపు)

19. జాతివాళ్ళు - తెల్లదొరలు, ఇంగ్లీషువారు

20. అంజేకాలణా - ఐదు కాలణాలు

21. సెకండుక్లాసు - ఒకప్పుడు రైల్లో 'మూడుక్లాసులు' ఉండేవి. అవి ఫస్టు, సెకండ్, థర్డ్ క్లాసులు

22. సరిదా - సరే ('దా' తమిళంలో అవధారణార్థకం)

23. వాయి - (తమిళంలో) నోరు

24. బ్రిటిష్ మ్యూజియం - ఇది ఇంగ్లండు దేశంలో ఉంది. లండన్ నగరంలోని ప్రసిద్ధమైన వస్తుప్రదర్శనశాల

25. బొంత - పాతగుడ్డలన్నీ మడత వేసి చిన్నచిన్న కుట్లతో ఒకటిగాచేసి వాడుకొనే వస్త్రవిశేషం.

26. సావిళ్ళు - వసారా, ఇంటి ముందరి చావిడి, సావిడి

27. టామస్‌కుక్ అండ్ కంపెనీ - పర్యాటకులకు ప్రయాణ సౌకర్యాలు కల్పించే ఒక సంస్థ. ప్రపంచ దేశాల్లోని ప్రధాన నగరాల్లో ఈ సంస్థ శాఖలున్నాయి. ప్రయాణీకులకు టిక్కెట్లు కొనిపెట్టడం. ఆయా ప్రాంతాల్లో వారికి వసతి సౌకర్యాలు సమకూర్చడం ఈ సంస్థ చేస్తోంది.

28. మార్సెల్సు (మార్సెయిల్స్) - ఫ్రాన్సు దేశంలోని ఒక నగరం పేరు

29. అచ్చుచీటి - విజిటింగ్ కార్డు

30. రూ.1-14 - ఒకరూపాయి 14 అణాలు అంటే నేడు సుమారు ఒకరూపాయి 88 పైసలు.

31. మ॥ స॥ - 'మహాలక్ష్మీ సమానురాలైన' అనే పదాలకు కుదించిన (సూక్ష్మ) రూపం.

32. మల్లుపంచె - మిల్లులో నేసిన సన్నని ధోవతి

33. పగ్గుబియ్యం - సాబుదానా

34. క్షీరాన్నం - పరమాన్నం, పాయసం

35. సూయజు - సూయజుకాలువ

36. పోర్టుసెద్ - 'పోర్టు సయ్యద్' (ఈజిప్టులోని రేవుపట్టణం)

37. హార్బరు - సముద్రపు ఓడరేవు

38. మెడపట్టీలు - 'టై'ల వంటి వస్త్రవిశేషాలు, ఆడవాడు ధరించేవి

39. కుదురెబండి - గుర్రపు బండి
40. ఓవరుకోటు - నిలువెత్తుకోటు
41. అవశిష్టాలు - పోగా మిగిలినవి అని ఒక అర్థం.ఈ నవలలో 'కాలకృత్యాలు'అని అర్థం.
42. దూటబిళ్ళ - అరటి దవ్వను గుండ్రంగా తరిగితే ఆ బిళ్ళలను దూట అంటారు. రూపాయిని దూటతో పోల్చుట.
43. అణా కాసు - అణా నాణెం
44. కాసు - 'తులం బంగారం' మరో అర్థంలో
45. నాటుపురము - నాగరికతలేని పల్లె మనిషి
46. పండుకొని తూంగు అయ్యా - ముడుచుకొని పడుకోవయ్యా
47. పారిస్ - 'ఫ్రాన్స్' దేశపు ముఖ్యపట్టణం
48. బోలెను - 'ఫ్రాన్స్' దేశంలోని ఒక రేవు పట్టణం
49. ఫోక్స్టన్ - బ్రిటన్‌లోని ఒక (రేవు) పట్టణం
50. డెస్‌దేమ్సు - స్త్రీలు (ఎక్కే రైలుపెట్టె)

## అభ్యాసవేదిక

**అ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి ఐదారు మాటల్లో జవాబులు రాయండి.**

1. స్నేహితుడు పార్వతీశానికి ఏమని హితోపదేశం చేశాడు?
2. పార్వతీశం నిడదవోలుకు ఎలా చేరాడు?
3. పార్వతీశం తనసామానును గొలునుకు కట్టడంవల్ల ఏం జరిగింది?
4. చెన్నపట్నం రైలు స్టేషనులో బండివాళ్లు పార్వతీశాన్ని ఏ విధంగా ఆహ్వానించారు?
5. చెన్నపట్నం పరిసరాల్లో చిన్నచిన్న రైలుస్టేషన్లు చూసి పార్వతీశం ఏమనుకున్నాడు?
6. కొలంబోలో ఇంగ్లండుకు వెళ్లటానికి పార్వతీశం ఎవరిని ఆశ్రయించాడు?
7. పారిస్‌లో రైలు ఎక్కేటప్పుడు పార్వతీశానికి కొందరు ఎందుకు అడ్డుతగిలారు?

**ఆ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి యాభై మాటల్లో జవాబులు రాయండి.**

1. పార్వతీశం చదువుమానేసి ఇంటిదగ్గర కుర్చుని ఏమాలోచించేవాడు?
2. పార్వతీశం ఇంగ్లండుకు ఎందుకు వెళదామనుకున్నాడు?
3. ఇంగ్లండ్ ప్రయాణానికి పార్వతీశం ముందుగా చేసుకున్న ఏర్పాట్లేవి?
4. నిడదవోలు రైలు స్టేషనులో పార్వతీశం టిక్కెట్టు కొన్నతీరును వివరించండి?
5. నిడదవోలులో రైలు ఎక్కుతున్నప్పుడు పార్వతీశానికి కలిగిన అనుభవమేమిటి?

6. మద్రాసుకు వెళ్లే రైల్లో పార్వతీశం అనుభవాలేమిటి?
7. చెన్నపట్నంలోని సత్రంలో పార్వతీశం భోజనంచేసిన విధానాన్ని వివరించండి?
8. చెన్నపట్నం నుండి ట్యుటికొరిన్ రైలు ప్రయాణంలో పార్వతీశానికి పెద్దమనిషికి జరిగిన సంభాషణను వివరించండి ?
9. ట్యుటికొరిన్ నుండి కొలంబోకు చేసిన స్టీమరు ప్రయాణంలో పార్వతీశం ఎలా ప్రవర్తించాడు?
10. కొలంబో నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాశాడు?
11. మార్సెయిల్సు - సూయజ్ కాలువ మధ్య స్టీమరు ప్రయాణంలో పార్వతీశం అనుభవాలేమిటి?
12. మార్సెయిల్సు హోటల్లో పార్వతీశం అనుభవాలేమిటి?
13. పార్వతీశం చెన్నపట్నంలో కొన్న టోపీతో పడిన ఇబ్బందులేమిటి?
14. టామస్‌కుక్ కంపెనీవారు పార్వతీశానికి కల్పించిన సౌకర్యాలేమిటి?

**ఇ) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి వంద మాటల్లో జవాబులు రాయండి.**

1. ఇంగ్లండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని పార్వతీశం ఊహించాడు?
2. పార్వతీశం చేసిన రైలు ప్రయాణంలోని ఒక హాస్యసన్నివేశాన్ని వర్ణించండి?
3. రైల్లో చెన్నపట్నం నుండి తోడుగా ప్రయాణించిన పెద్దమనిషి పార్వతీశాన్ని గురించి ఏమనుకున్నాడు?
4. హోటల్లో భోజనం చేసే సమయంలో పాటించాల్సిన మర్యాదలను వివరించండి?
5. పార్వతీశం దృష్టిలో లక్ష్మీప్రసన్నత (లంచమివ్వడం) వల్ల లాభాలేమిటి?
6. మనదేశ పరిస్థితులను ఏవిధంగా బాగుపరచాలని పార్వతీశం అనుకున్నాడు?
7. మనవాళ్లు తెల్లదొరలకన్న తక్కువ స్థాయిలో ఉన్నారని పార్వతీశం ఎందుకు అనుకున్నాడు?
8. పార్వతీశం వ్యక్తిత్వం ఎటువంటిది?
9. బారిష్టర్ పార్వతీశం నవలలోని హాస్యసన్నివేశాల ప్రత్యేకత ఎట్టిది.
10. మీరు చేసిన బస్సు ప్రయాణం లేక రైలు ప్రయాణాన్ని గురించి రాయండి.

# తెలుగు

గరిష్ఠ మార్కులు : 100] [సమయం : 3 గంటలు

గమనిక : i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించడమైనది.

iii) ప్రతి బహుళైచ్ఛిక ప్రశ్నకు ఒక్కొక్క మార్కు.

iv) నిర్దేశిత సమయంలోనే సమాధానాలు పూర్తి చెయ్యాలి. 10 × 1 = 10 మార్కులు

---

1 'దేశభక్తి' గేయ రచయిత
(అ) శ్రీశ్రీ
(ఆ) రాయప్రోలు
(ఇ) చిలకమర్తి
(ఈ) గురజాడ

2. మహేంద్రోదయం' రచయిత ఎవరు?
(అ) దాశరథి కృష్ణమాచార్య
(ఆ) కాళోజి నారాయణరావు
(ఇ) దాశరథి రంగాచార్య
(ఈ) బోయి భీమన్న

3 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్న పేరు పొందిన భాష
(అ) తమిళం
(ఆ) కన్నడం
(ఇ) తెలుగు
(ఈ) మలయాళం

4. ఆంధ్ర కవితా పితామహుడు' ఎవరు?
(అ) శ్రీనాథుడు
(ఆ) తిక్కన
(ఇ) తిమ్మన
(ఈ) పెద్దన

5 మీరు చదివిన తాళ్ళపాక తిమ్మక్క రచనలోని ఛందస్సు
(అ) ద్విపద
(ఆ) మంజరీ ద్విపద
(ఇ) సీసము
(ఈ) కందము

6. కవికోకిల' బిరుదు పొందిన కవి
(అ) విశ్వనాథ సత్యనారాయణ
(ఆ) సి. నారాయణరెడ్డి
(ఇ) శ్రీనాథుడు
(ఈ) గుర్రం జాషువా

7 దారువు' అనే పదానికి అర్థం
(అ) లోహం
(ఆ) కొయ్య
(ఇ) రాయి
(ఈ) మట్టి

8. 'సౌపర్ణో పాఖ్యానము' భారతములోని ఏ భాగంలోనిది?
(అ) మందర కాండము
(ఆ) ఆదిపర్వము
(ఇ) షష్ఠమస్కంధము
(ఈ) శాంతిపర్వము

9. 'ఉపజ్ఞ' అనే పదానికి అర్థం
(అ) ఉపాధి
(ఆ) ప్రతిభ
(ఇ) బలము
(ఈ) ఉగాది

10. పోతన రచించిన పాఠ్యభాగం ఏది?
(అ) సీతాస్వయంవరము
(ఆ) ప్రహ్లాద చరిత్రము
(ఇ) సుభాషితములు
(ఈ) తుల్యభాగ జననం

11. వంచకులను వంచనతోనే జయించాలనే నీతిని వివరించే కథ రాయండి

లేదా

శివతాండవాన్ని వర్ణించండి. 5 మార్కులు

12. మీ పాఠ్యం ఆధారంగా గరుత్మంతుని గొప్పతనాన్ని ప్రశంసించండి

లేదా

శ్రీరాముడు సీతను వరించిన విధం వివరించండి. 5 మార్కులు

13. ఎల్లభాగావది వైశిష్ట్యాన్ని వివరించండి

లేదా

మీ పాఠ్యభాగం ఆధారంగా దాశరథి ఆదర్శాన్ని ప్రకటించండి 4 మార్కులు

14. దుర్గాబాయి సంఘసేవని విపులీకరించండి

లేదా

లలిత కళల ప్రాముఖ్యాన్ని తెలియజేయండి 1 మార్కులు

15. వేమకూర వెంకటకవి తిమ్మక్కను అనుసరించిన ఘట్టాల్ని వర్ణించండి.

లేదా

అన్నింటికీ సంపూర్ణత గల భాష తెలుగు' - సమర్థిస్తూ రాయండి. 4 మార్కులు

16. ఈ క్రింది వాటిల్లో ఆరింటికి సమాధానాలు రాయండి. 6 × 3 = 18 మార్కులు

అ) పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు వివరించండి.

ఆ) మీరు చదివిన సుమతిశతక పద్యాల భావాన్ని సంగ్రహించండి.

ఇ) మానవుడికి శాస్త్రదృష్టి ఆవశ్యకాన్ని విపులీకరించండి.

ఈ) విజయనగర రాజుల కాలం నుంచి ఈ నాటికీ కొనసాగుతున్న రెండు ఆచారాల్ని వివరించండి.

ఉ) జాషువా పొందిన బిరుదులు, సత్కారాలు వర్ణించండి.

ఊ) హిమక్రీడలను గురించి తెలియ జెయ్యండి.

ఎ) స్వభాష ప్రాముఖ్యాన్ని ప్రస్తుతించండి.

ఏ) ప్రహ్లాదుడు తాను చదివిన చదువును తండ్రికి వివరించిన తీరు వివరించండి.

ఐ) గరుత్మంతుడు దేవతలకు కలిగించిన నష్టాల్ని వర్ణించండి.

ఒ) రామచంద్రయ్యను వెంకటేశ్వరరావు మోసగించిన తీరు చెప్పండి

17. ఈ క్రింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి. 5 మార్కులు

అ) చోద్యం బయ్యెడు నింతకాల మరిగెన్ శోధించి యేమేమి సం
వేద్యాంశంబులు సెప్పిరో? గురువులే వెంటంబఠింపించిరో?
విద్యాసార మెఱుంగఁగొరెద భవద్విజ్ఞాత శాస్త్రంబులోఁ
బద్యం బొక్కటి చెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా

లేదా

ఆ) వితతోల్కాశని పుంజ మొక్కొయనఁగా విస్ఫీథి వితిష్టప
క్షతివాతాహతిఁ దూలి తూల శకలాకారంబులై వారిద
ప్రతతుల్ సాల్పడి నల్గడం జెదరఁగా బాతెన్ మనోవేగుఁడై
పతగేంద్రుండమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయంబందగన్

18. బారిస్టర్ పార్వతీశం రైలు ప్రయాణ విశేషాలు తెల్పండి.

లేదా

దేశపరిస్థితుల్ని పార్వతీశం ఏ విధంగా సంస్కరించాలనుకున్నాడో వివరించండి. 5 మార్కులు

19. థామస్ కుక్ కంపెనీతో పార్వతీశం అనుభవాలు పేర్కొనండి.

లేదా

6 ంబో నుండి పార్వతీశం తండ్రికి రాసిన లేఖాంశాల్ని విశదీకరించండి. 4 మార్కులు

20. ఈ క్రింది వాటిలో రెండింటికి సమాధానాలు రాయండి. 2 × 3 = 6 మార్కులు

అ) మార్సెయిల్స్ హోటల్లో పార్వతీశం అనుభవాలు ఏమిటి?

ఆ) పార్వతీశం విదవోలు చెరిన విధం వివరించండి.

ఇ) చెన్నపట్టణం సత్రంలో పార్వతీశం భోజన సమయంలో పొందిన అనుభవాలు

ఈ) పార్వతీశం ఇంగ్లండుకు ఎందుకు వెళ్ళాలనుకున్నాడు?

21. ఈ క్రింది వాటిలో ఒకదానికి పది వాక్యాలకు మించని సమాధానం రాయండి. 3 మార్కులు

విద్యుత్ సరఫరాలో ఎదురైన అంతరాయాల్ని నివరించడానికి సంబంధిత అధికారికి
ఒక విన్నపం (అర్జి) రాయండి

లేదా

మీ యింట్లో జరిగే ఒక శుభకార్యానికి రాలేని కారణాన్ని వివరిస్తూ మీ తండ్రికి ఒక లేఖ రాయండి.

లేదా

సయోజన విద్యపై ఒక లఘు వ్యాసాన్ని రాయండి.

22. ఈ క్రింది పద్యానికి భావం రాయండి 3 మార్కులు

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ

లేదా

ఈ క్రింది వ్యాసభాగమును చదివి, దాని క్రింద వున్న ప్రశ్నలకి సమాధానాలు రాయండి.

ప్రప్రథమమున కవులు కవితాధార నలవరచుకొన శతకరచనమునకు బూనుకొనువారేని యొక ప్రతీతి. విమర్శకలోకమున బ్రాకిపోయినది. అందువలననే కాబోలు వారు తక్కిన వారివలె మహాకవులుగ బరిగణింపబడలేదు. 'కవిజీవితములు' వ్రాసిన వీరేశలింగం పంతులు, గురజాడ రామమూర్తిగారు ఒక్కశతక కవిని గూర్చియైన దమ గ్రంథములలో దడవలేదు. ఆంధ్రమున బ్రామాణికముగ నంగీకరింపబడిన శబ్దరత్నాకరకారుడగు బహుజనపల్లి సీతారామాచార్యులును ఒక్క శతకకవి ప్రయోగమునైన దన నిఘంటువున నుదాహరింపలేదు. సంస్కృతమున శతకములు రచించిన భర్తృహరి, శంకరులు, మూకకవి మొదలైవారును, తెలుగున వ్రాసిన తిక్కన, ధూర్జటి, కూచిమంచి తిమ్మన మున్నగువారును కవితా భ్యాసమునకు శతకములు వ్రాసినారనుట పరిహాసాస్పదము! విశేష ధీశక్తి, లోకజ్ఞత, విమర్శనాశక్తి లేని వారు శతకములు వ్రాయలేరన్న విషయము సాహిత్య విద్యార్థులు గ్రహింపవలసి యున్నది.

ప్రశ్నలు :

అ) శతక కవులు మహాకవులుగ పరిగణింపబడక పోవటానికి కారణమేమిటి?

ఆ) బహుజనపల్లి వారు రాసిన గ్రంథం పేరు ఏమిటి?

ఇ) సాహిత్యం చదివేవారు తెలుసుకోవాల్సిన అంశం ఏమిటి?

23. ఈ క్రింది జాతీయాలలో రెంటింటికి అర్థవివరణ చేసి మీ సొంత వాక్యాలలో ఉపయోగించండి. 2 × 2 = 4 మార్కులు

అ) ఒక తాటిపై నిలవటం ఆ) కాకతాళీయం

ఇ) నడుముకట్టు ఈ) దాసోహమను

లేదా

ఈ క్రింది వాటికి వివరణలు వ్రాసి ఉదాహరణలు పేర్కొనండి.

క) నామవాచకం చ) సమాపక క్రియ

ట) అవ్యయం త) క్రియారహిత వాక్యం

24. ఉపమాలంకారాన్ని గాని, రూపకాలంకారాన్ని గాని సోదాహరణగా వివరించండి. 2 మార్కులు

25. 'తరుణీ మందర దంతఘట్టనలసత్ తాంబూలరాగ ప్రభా' ఈ పాదాన్ని గణవిభజన చేసి, ఇందులో యతిస్థానాన్ని గుర్తించి, ఇది ఏ పద్యపాదమో వివరించండి. 3 మార్కులు

లేదా

కందపద్యలక్షణాన్ని ఉదాహరణతో తెలపండి.

26. ఈ క్రింది వాటిలో రెండు సమాసాల్ని విశదీకరించండి. 2 మార్కులు

అ) భరత వర్షము ఆ) సీతా స్వయం వరము

ఇ) శక్తిసామర్థ్యాలు ఈ) ముసలి కొంగ

27. ఈ క్రింది పదాల్లో రెండింటికి సంధి విశేషాలు వివరించండి. 2 మార్కులు

క) ప్రత్యక్షము చ) కేశవాచార్యులు

ట) ముందుండు త) సన్మార్గము

లేదా

ఈ క్రింది వాక్యంలో కర్త, కర్మ, క్రియ, విశేషణం - గుర్తించండి.

తిరుమలరావుకు మీరు మీ విలువైన ఓటు ఇవ్వండి'

28. ఈ క్రింది వాటిలో ఒక దానికి వ్యుత్పత్తి రాయండి. 1 మార్కు

అ) ఖగము ఆ) వార్థి ఇ) అమరులు

లేదా

ఈ క్రింద ఉన్న రెండు వాక్యాల్ని ఒకే వాక్యంగా రాయండి.

'ఢిల్లీ భారతదేశానికి రాజధాని. ఢిల్లీ చాలా సుందరమైన విశాల నగరం

29. క్రింది శబ్దాలలో ప్రకృతులకు వికృతులు, వికృతులకు ప్రకృతులు రాయండి. 2 మార్కులు

అ) ఆశ్చర్యము చ) వ్యాకోచము

ట) బుుతము త) ధర్మము

30. ఈ క్రింది పదాల్లో రెండింటికి నానార్థాలు తెలపండి. 2 మార్కులు

అ) మిత్రుడు ఆ) వర్షము

ఇ) గుణము ఈ) వక్షము

లేదా

ఈ క్రింది వాటిల్లో రెండింటికి పర్యాయ పదాలు రాయండి.

అ) ఇల　　　　　ఆ) పుష్పము

ఇ) నృపతి　　　　ఈ) స్త్రీ

31. ఈ క్రింది వాక్యాలలో ఖాళీలను మీ పాఠ్యభాగాల ఆధారంగా పూరించండి. 3 మార్కులు

అ) బ్రతికియుండిన .................................. బడయవచ్చు.

ఆ) గిరిజనుల వేషధారణలో ఒక .................................. ఉంది.

ఇ) విద్య .................................. గుప్తమగు విత్తము.

32. ఈ క్రింది పదాల్ని నిఘంటు క్రమంలో రాసి అర్థాల్ని వివరించండి. 3 మార్కులు

అ) స్పర్ధ　　　　ఆ) ఆవాపము

ఇ) బకము　　　　ఈ) ఉర్వర

ఉ) నూపురము　　　ఊ) మృత్తిక

* * *

# తెలుగు

## మార్కుల విభజనం (పాఠ్య ప్రణాళికానుసారం)

ప్రధాన వాచకం :85 మార్కులు

ఉప వాచకం :15 మార్కులు

మొదటి ప్రశ్న (బహుళైచ్ఛిక ప్రశ్నలు 10)

(1 నుంచి 10 వరకు) 10 మార్కులు

| | | |
|---|---|---|
| 11. | 5 మార్కులు లఘు వ్యాసరూపం | |
| 12. | 5 మార్కులు | " |
| 13. | 4 మార్కులు | " |
| 14. | 4 మార్కులు | " |
| 15. | 4 మార్కులు | " |
| 16. | లఘు ప్రశ్నలు 6 వ్రాయాలి. 6×3=18 మార్కులు | |
| 17. | ప్రతిపదార్థం | 5 మార్కులు |
| 18. | ఉపవాచకం | 5 మార్కులు |
| 19. | ఉపవాచకం | 4 మార్కులు |
| 20. | రెండు ప్రశ్నలు 2×3=6 మార్కులు | |
| 21. | లేఖ, అర్జీ, వ్యాసం | 3 మార్కులు |
| 22. | పద్యభాగం, వ్యాసభాగం | 3 మార్కులు |
| 23. | సొంత వాక్యాలు,పారిభాషికపదం | 4 మార్కులు |
| 24. | అలంకారం | 2 మార్కులు |
| 25. | ఛందస్సు | 3 మార్కులు |
| 26. | సమాసం | 2 మార్కులు |
| 27. | సంధులు, వ్యాకరణ విభజన | 2 మార్కులు |
| 28. | వ్యుత్పత్తి / ఒకే వాక్యంగా రాయడం | 1 మార్కు |
| 29. | ప్రకృతులు / వ్యతిరేకాలు | 2 మార్కులు |
| 30. | నానార్థాలు / పర్యాయపదాలు | 2 మార్కులు |
| 31. | ఖాళీలు | 2 మార్కులు |
| 32 | నిఘంటువు | 2 మార్కులు |

## FUNDAMENTAL DUTIES

### Part IV A (Article 51 A)

It shall be the duty of every citizen of India -

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence;

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement.

## GENDER POLICY OF NIOS

The success of education, including open schooling, largely depends on satisfaction of its learners, not only in terms of the quality of academic support they receive but also the extent to which they are empowered during the learning process. The endeavour is to ensure all round development of the students, making them good human being and useful members of the society/nation, who believe in gender equity, equality and justice, which should be evident from their actions and behaviour. In order to ensure equitable gender outcomes, a positive discrimination for the disadvantaged genders (women and other disadvantaged groups) has to be put in place.

India is committed to work towards gender equality and women's empowerment along with other nations who have consented to fulfil these goals. Today, there is a greater awareness towards all genders as a human rights issue. Research clearly indicates that our socio-cultural milieu has dominantly impacted the gender status in the country- the sex ratio, the figures on gender violence, dropout rates, work participation rates, literacy rates, socio-cultural impediments, problems of disadvantaged and minority groups, humans with special needs, adolescent and health issues and other gender related issues need to be examined for immediate action. It is now time to change the mindset of the globalised society so that every human being has the right to live and let live. India is one of the signatories to The Convention on the Elimination of all forms of Discrimination amongst Women (CEDAW), adopted in 1979 by the UN General Assembly.

The gender vision of NIOS is " **Comprehensive gender inclusive learning environment with universal and flexible access leading to gender equity, equality, justice and empowerment in open schooling**".

**Website:** www.nios.ac.in • **Toll Free No.:** 1800 180 9393

**NOT FOR SALE**